# పాఠం: 1

# రాయల్టీలు

## (ROYALTIES)

**నిర్మాణము (లేదా) ముఖ్యాంశాలు**

- **1.1** రాయల్టీలు - పరిచయం
- **1.2** కనీసపు అద్దె
- **1.3** తరుగు మొత్తాలు - మిగులు రాయల్టీ
- **1.4** తరుగు మొత్తాల భర్తీ
- **1.5** ఉపకౌలు
- **1.6** రాయల్టీ - వివిధ ఖాతాలు
  - **1.6.1** కౌలుదారు పుస్తకాలో వివిధ రకాల ఖాతాలు
  - **1.6.2** భూస్వామి పుస్తకాల ఖాతాలో వివిధ రకాల ఖాతాలు
- **1.7** రాయల్టీ లెక్కలు వ్రాయు విధానము
- **1.8** ప్రశ్నలు
- **1.9** అభ్యాసము

**లక్ష్యం (Objectives): ఈ పాఠంను చదువుట ద్వారా మీరు**

1. రాయల్టీ అంటే ఏమిటి ? దాని ప్రాధాన్యత ఏమిటి ?
2. రాయల్టీకి సంబంధించి వివిధ ఖాతాలు ఏమిటి ?
3. రాయల్టీల ఖాతాలు, లెక్కలు ఏ విధానంలో రాయాలి ?

**అనే విషయాలను గురించి తెలుసుకొనగలరు.**

## రాయల్టీలు (Royalties)

### 1.1. రాయల్టీలు - పరిచయము:

భూమి హక్కుదారునికి ఆ భూమిలో నిక్షిప్తమైయున్న ఖనిజ సంపదను వెలికి తీసి అమ్ముకునే హక్కు ఉంటుంది. ఒక రచయితకు తన రచనలను ముద్రించి అమ్ముకునే హక్కు ఉంటుంది. అదే విధంగా శాస్త్రవేత్తకు తన పరిశోధన మీద తయారీ మరియు అమ్మకపు హక్కు ఉంటుంది. భూస్వామి, రచయిత, శాస్త్రజ్ఞులకు తమకు చెందిన అంశముల మీద ప్రత్యేకమైన హక్కులు ఉంటాయి. అలాంటి ప్రత్యేక హక్కును ఉపయోగించుకుని కొంత నిర్ణీత శాతమును ప్రతిఫలంగా పొందే మొత్తాన్ని “రాయల్టీ”గా వ్యవహరిస్తారు.

ఒక ప్రత్యేక హక్కును కలిగిన వ్యక్తి లేదా సంస్థ ఆ ప్రత్యేక హక్కును మరొకరికి బదలాయించినపుడు, ఆ హక్కును వినియోగించుకున్న వ్యక్తి, హక్కుదారునికి చెల్లించే ప్రతిఫలాన్ని “రాయల్టీ” అని నిర్వచించవచ్చును.

అంటే భూస్వామికి - కౌలుదారు, రచయితకు - ప్రచురణకర్త, శాస్త్రజ్ఞునికి - ఉత్పత్తిదారు చెల్లించే ప్రతిఫలమే "రాయల్టీ" అన్నమాట.

హక్కును మరొకరికి యిచ్చిన వానిని భూస్వామి కౌలుకు ఇచ్చినవాడు **(Lessor)** అనీ, కౌలును తీసుకున్న వారిని "కౌలుదారు" **(Lessee)** అనీ వారిరువురి మధ్య కుదిరిన ఒప్పందాన్ని "కౌలు" **(Lease)** అని వ్యవహరించుతారు.

ప్రస్తుత వ్యాపార వ్యవస్థలో రాయల్టీలకు సంబంధించి క్రింది వాటిని ప్రధానంగా చెప్పవచ్చును.

1. **మైనింగ్ వ్యాపారంలో:** భూమి నుండి ఖనిజ సంపదను త్రవ్వి అమ్ముకునే హక్కును భూ స్వామి నుండి కౌలుదారు పొందుతాడు, ఆ హక్కును పొందినందుకు కౌలుదారు భూస్వామికి రాయల్టీ చెల్లించుతాడు. దీనిని మైనింగ్ రాయల్టీ అందురు.

2. **ప్రింటింగ్ వ్యాపారంలో:** రచయితకు ప్రచురణకర్తలు రాయల్టీ చెల్లించుతారు. దీనిని ప్రింటింగ్ రాయల్టీ అందురు.

3. **పరిశోధనరంగంలో:** శాస్త్రజ్ఞుని పరిశోధనకుగాను ఉత్పత్తిదారుడు రాయల్టీ చెల్లించుతాడు. దీనిని పేటెంటు రాయల్టీ అందురు.

**రాయల్టీ లెక్కింపు:** ఈ రాయల్టీని ఉత్పత్తి మీదగాని అమ్మకాలు మీదగాని లెక్కించుతారు. ఉత్పత్తి మీద లెక్కించేటపుడు ఇది ఉత్పత్తి వ్యయము. అమ్మకాల మీద లెక్కించే సమయంలో అమ్మకపు వ్యయంగా పరిగణించబడుతుంది. ఉత్పత్తి వ్యయంగా పరిగణించినపుడు వర్తకపు ఖాతాకు, అమ్మకపు వ్యయంగా పరిగణించినపుడు లాభ నష్టాల ఖాతాకు మళ్ళించాలి.

### 1.2 కనీసపు అద్దె: (Minimum Rent)

ఒప్పందపు ప్రారంభ దశలో ఉత్పత్తి లేదా అమ్మకాలు సహజంగా తక్కువగా ఉంటాయి. అందువలన హక్కుదారునికి వచ్చే ఆదాయం (రాయల్టీ) బహు తక్కువగా ఉంటుంది. అందుచేత కనీసంగా చెల్లించవలసిన మొత్తాన్ని నిర్ణయించుతారు. దీనినే కనీసపు అద్దె అంటారు. ఒప్పందము ప్రకారము ఏ సంవత్సరములోనైనా చెల్లించవలసిన అసలు రాయల్టీ కనీసపు అద్దె మొత్తం కన్న తక్కువైన పక్షంలో కనీసపు అద్దె మొత్తాన్ని చెల్లించాలి. రాయల్టీ కనీసపు అద్దె మొత్తం కన్న ఎక్కువగా ఉన్న యెడల అసలు రాయల్టీ చెల్లించాలి. అంటే అసలు రాయల్టీ కనీసపు అద్దె మొత్తాలలో ఏది ఎక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లించవలయును. ఈ కనీసపు అద్దెనే స్థిరమైన అద్దె (Dead Rent) అని కూడా అందురు.

**సమ్మెలు, లాకౌట్లు మరియు ప్రకృతివైపరీత్యాల కాలాలలో కనీసపు అద్దె:** సమ్మె మొదలైన సమయాలలో ఉత్పత్తి లేదా అమ్మకాలు కుంటుపడతాయి కనుక భూస్వామి మరియు కౌలుదారుల మధ్య కుదిరిన ఒప్పందంలో సమ్మె కాలానికి కనీసపు అద్దెను దామాషా పద్ధతిలో తగ్గించాలనే నిబంధన సహజంగా ఉంటుంది. కనుక సమ్మె జరిగిన సంవత్సరములో కనీసపు అద్దెను సమ్మె జరిగిన కాలానికి దామాషాగా తగ్గించుతారు. ఆ విధంగా కనీసపు అద్దెను వాస్తవముగా పని చేసిన కాలానికి మాత్రమే లెక్కించుతారు. ఆ విధంగా లెక్కించగా వచ్చిన మొత్తాన్ని, రాయల్టీతో పోల్చి ఆ సంవత్సరానికి రాయల్టీ, కనీసపు అద్దెలలో ఏది ఎక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లించుతారు.

### 1.3 తరుగు మొత్తాలు (Short Workings):

కొరత త్రవ్వకాలు ప్రారంభ కాలములో అసలు రాయల్టీ తక్కువగా ఉన్నప్పటికినీ కౌలు ఒప్పందంలోని నియమాల ప్రకారము కనీసపు అద్దె మొత్తాన్ని చెల్లించాలి. చెల్లించవలసిన అసలు రాయల్టీ కన్న అదనంగా చెల్లించిన మొత్తము కౌలుదారునికి నష్టమవుతుంది. దీనినే "తరుగు మొత్తము" అంటారు. కనీసపు అద్దె, అసలు రాయల్టీ కన్న ఎంత ఎక్కువగా ఉంటుందో ఆ ఎక్కువ మొత్తమును తరుగు మొత్తంగా లెక్కిస్తారు.

**మిగులు రాయల్టీ (Surplus Royalty):** ఒక సంవత్సరంలో కనీసపు అద్దె కన్నా ఎక్కువగా ఉన్న రాయల్టీ మొత్తాన్ని మిగులు అంటారు. ఆ మిగులు రాయల్టీ కాలం చెల్లిన తరుగు మొత్తాలను భర్తీ చేసుకోవడానికి ఉపయోగించుతారు. భర్తీ అనంతరం మిగులు ఉన్నట్లైతే దానిని భూస్వామి చెల్లించుతారు.

## 1.4. తరుగు మొత్తాల భర్తీ (Recoupement of short workings):

ప్రారంభములో తరుగు మొత్తాల వలన ఏర్పడే నష్టాన్ని భర్తీ చేసుకోవడానికి సర్వ సాధారణముగా కౌలులో అవకాశం ఉంటుంది. ప్రారంభ దశలో కనీసపు అద్దెను చెల్లించడము వలన ఏర్పడిన నష్టాన్ని (తరుగు మొత్తాన్ని) తదుపరి సంవత్సరాలలో మిగులు రాయల్టీలతో (Surplus Royalty) భర్తీ చేసుకునే వీలుంటుంది. కాలక్రమములో ఈ తరుగు మొత్తాలను భర్తీ చేసుకునే అవకాశము ఉండడము చేతనే దీనిని విడిపించుకోదగిన స్థిరమైన అద్దె (Redeemable Minimum Rent)గా వ్యవహరించుతారు.

ఈ తరుగు మొత్తాలను భర్తీ చేసుకోవడానికి కాల పరిమితి ఉంటుంది. ఆ కాలపరిమితి సాధారణంగా క్రింది విధముగా ఉంటుంది.

**1. కౌలు ఒప్పందం ప్రారంభమైన తేది నుండి ఒక నిర్ణీత కాలంలోపు మాత్రమే తరుగు మొత్తాలను భర్తీ చేసుకునే అవకాశం:** ఈ కాల పరిమితి తరువాత ఇంకను మిగిలి ఉన్న తరుగు మొత్తాలను నష్టముగా భావించి లాభ నష్టాల ఖాతాకు మళ్ళించాలి.

ఉదా: తరుగు మొత్తాలను మొదటి నాలుగు సంవత్సరాలలో మాత్రమే భర్తీ చేసుకోవాలి అనే నియమం ఉన్నట్లైతే ఏ సంవత్సరం తరుగు మొత్తం అయినా సరే దానిని 4 సంవత్సరములలోపు మాత్రమే భర్తీ చేసుకొనవలెను.

**2. ఏ సంవత్సరములోనైనా ఏర్పడిన తరుగు మొత్తమును ఆ తదుపరి వచ్చే నిర్ణీత కాలములోపుననే భర్తీ చేసుకునే అవకాశము:** ఉదా: తరుగు మొత్తాన్ని అట్లాంటి తరుగు మొత్తం ఏర్పడిన తదుపరి 3 సంవత్సరాలలోపు భర్తీ చేసుకోవాలి అనే నియమం ఉన్నపుడు మొదటి సంవత్సరం ఏర్పడిన తరుగు మొత్తాన్ని 4వ సంవత్సరములోపు, 2వ సంవత్సరములో ఏర్పడిన తరుగు మొత్తాన్ని 5వ సంవత్సరములోపు భర్తీ చేసుకోవాలి. ఈ 3 సంవత్సరాల కాలపరిమితి దాటిన తరువాత ఇంకను మిగిలిన తరుగు మొత్తాలను నష్టంగా పరిగణించి లాభ నష్టాల ఖాతాకు మళ్ళించాలి.

## 1.5. ఉపకౌలు (Sub Lease):

ఒక్కొక్కసారి కౌలుదారు తాను తీసుకున్న భూమిని లేదా మరొకరికి సంబంధించి హక్కును ఇంకొకరికి ఉపయోగించుకొనేందుకు కౌలుకు యివ్వ వచ్చును. దీనినే ఉపకౌలు అందురు. కౌలుదారు తాను తీసుకున్న మొత్తము భూమిని గాని అందులో కొత్త భాగాన్ని గాని ఉపకౌలుకు యివ్వవచ్చును. సాధారణంగా తాను చెల్లించే రాయల్టీ రేటు కన్న తాను పుచ్చుకునే రాయల్టీ రేటు ఎక్కువగా ఉండటానికి అవకాశం ఉన్న సందర్భాలలో మాత్రమే ఇట్లాంటి సబ్ లీజ్‌కు ఇచ్చే అవకాశం గురించి స్పష్టంగా ఉంటుంది. ఇలాంటి సబ్‌లీజ్‌లు పేటెంట్లు మొదలైన వాటికి కూడా వర్తించుతాయి.

కౌలుదారు, సబ్‌లీజ్‌కు యిచ్చినట్లైతే రాయల్టీ విషయంలో అతని స్థితి రెండు రకాలుగా ఉంటుంది.

అసలు భూస్వామి తాను కౌలుదారుగా, ఉపకౌలుదారునకు భూస్వామిగా ఉంటుంది.

## 1.6. రాయల్టీ - వివిధ ఖాతాలు:

కౌలుదారు మరియు భూస్వామి పుస్తకాలలో రాయల్టీకి సంబంధించి వివిధ ఖాతాలు వాటి నిర్వహణ గురించి క్రింద తెలుసుకుందాము.

**1.6.1. కౌలుదారు పుస్తకాలలో వివిధ రకాల ఖాతాలు:**

**1. రాయల్టీ ఖాతా (Royalty Account):** ఈ ఖాతా నామమాత్రపు ఖాతా. కౌలుదారుడు భూస్వామికి చెల్లించే రాయల్టీ మొత్తాన్ని ఈ ఖాతాలో వ్రాస్తారు. రాయల్టీ కన్న కనీసపు అద్దె ఎక్కువగా ఉన్న సందర్భాలలో ఈ రాయల్టీ మొత్తాన్ని కనీసపు అద్దె ఖాతాలో క్రెడిట్ వైపున, రాయల్టీ ఖాతాలో డెబిట్ వైపున నమోదు చేస్తారు. రాయల్టీ కనీసపు అద్దెకన్న ఎక్కువగా ఉన్న సందర్భాలలో నేరుగా రాయల్టీ ఖాతాలో డెబిట్ వైపున భూస్వామికి చెల్లించవలసిన మొత్తాన్ని, మరియు తరుగు మొత్తాల భర్తీని నమోదు చేస్తారు. సంవత్సరాంతానికి రాయల్టీ ఖాతాలోని నిల్వను వర్తకపు ఖాతా లేదా లాభ నష్టాల ఖాతాలను మళ్ళించడం ద్వారా రాయల్టీఖాతాను ముగింపు చేస్తారు.

**2. కనీసపు అద్దె ఖాతా (Minimum Rent Account):** ఇది నామ మాత్రపు ఖాతా. రాయల్టీ కన్న కనీసపు అద్దె ఖాతా ఎక్కువగా ఉన్న సంవత్సరాలలో మాత్రమే ఈ ఖాతా నిర్వహణకు వస్తుంది. ఈ ఖాతా డెబిట్ నిల్వ చూపుతుంది. ఈ ఖాతాలో మొదట కనీసపు అద్దె బకాయిని డెబిట్ వైపున నమోదు చేస్తారు. తరువాత కనీసపు అద్దెలో భాగాలైన తరుగు మొత్తాలను, రాయల్టీలను ఈ ఖాతాలో క్రెడిట్ వైపున నమోదు చేస్తారు. ఈ విధంగా సంవత్సరాంతానికి ఈ ఖాతా ముగుస్తుంది.

**3. భూస్వామి ఖాతా (Lessor Account):** ఈ ఖాతా వ్యక్తిగత ఖాతా. భూస్వామికి చెల్లించవలసిన కనీసపు అద్దె లేదా రాయల్టీ మొత్తాలను ఈ ఖాతాలో వ్రాస్తారు. కనీసపు అద్దె రాయల్టీ కన్న ఎక్కువగా ఉన్నపుడు కనీసపు అద్దె మొత్తాన్ని, రాయల్టీ కనీసపు అద్దెకన్నా హెచ్చుగా ఉన్నపుడు రాయల్టీ మొత్తాన్ని ఈ ఖాతాలో క్రెడిట్ వైపున నమోదు చేస్తారు. కనీసపు అద్దె లేదా రాయల్టీ చెల్లింపులో ఈ ఖాతా ముగుస్తుంది.

**4. తరుగు మొత్తాల ఖాతా (Short Workings Account):** ప్రతి సంవత్సరము ఏర్పడిన తరుగు మొత్తాలను ఈ ఖాతాలో డెబిట్ వైపున వ్రాస్తారు. భర్తీ చేసుకున్న సందర్భాలలో భర్తీ మొత్తాన్ని ఈ ఖాతాలో క్రెడిట్ వైపున నమోదు చేస్తారు. భర్తీ కాలపరిమితి అయిపోయిన తరువాత ఖాతాలోని భర్తీకాని తరుగు మొత్తాన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్లించుతారు.

**1.6.2. పుస్తకాలలో వివిధ ఖాతాలు:**

**1. రావలసిన రాయల్టీ ఖాతా (Royalty Receivable Account):** ఈ ఖాతా నామ మాత్రపు ఖాతా. కౌలుదారు నుండి రావలసిన రాయల్టీ మొత్తాన్ని ఈ ఖాతాలో వ్రాస్తారు. ఈ ఖాతాలో రావలసిన రాయల్టీ మొత్తాన్ని, తరుగు మొత్తాల భర్తీని క్రెడిట్ వైపున నమోదు చేస్తారు. ప్రతి సంవత్సరము ఈ ఖాతాలోని నిల్వను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించడం ద్వారా ముగించుతారు.

**2. కౌలుదారు ఖాతా (Lessee Account):** ఈ ఖాతా వ్యక్తిగత ఖాతా. కౌలుదారు నుండి రావలసిన కనీసపు అద్దె లేదా రావలసినవి రాయల్టీ మొత్తాలను ఖాతాలో డెబిట్ పైన వ్రాస్తారు. రాయల్టీ కన్న కనీసపు అద్దె ఎక్కువగా ఉన్నప్పుడు రాయల్టీ మరియు తరుగు మొత్తాల అనామతు ఖాతాలతో ఆయా మొత్తాల మేరకు ఈ ఖాతాలో డెబిట్ వైపున నమోదు వ్రాస్తారు. ఆయా మొత్తాలు కౌలుదారు నుండి వసూలైనపుడు ఈ ఖాతా ముగుస్తుంది.

**3. తరుగు మొత్తాల అనామతు ఖాతా:** ఈ ఖాతాలో కౌలుదారు భూస్వామికి రాయల్టీ కన్న అదనంగా చెల్లించిన మొత్తాన్ని వ్రాస్తారు. ప్రతి సంవత్సరం కౌలుదారు చెల్లించే అదనపు మొత్తాన్ని క్రెడిట్ వైపున నమోదు చేస్తారు. తరుగు మొత్తాలను భర్తీ చేసుకున్నపుడు భర్తీ చేసిన తరుగు మొత్తాలను ఈ ఖాతాలో డెబిట్ వైపున నమోదు చేస్తారు. కాలపరిమితిలోగా భర్తీ చేయలేని మొత్తాన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్ళించుతారు (ఆదాయ వ్యయాల ఖాతాకు).

తరుగు మొత్తాల అనామతు ఖాతాను రాయల్టీ నిధి ఖాతాగా కూడా వ్రాయు విధానము ఆచరణలో ఉంది.

### 1.7. రాయల్టీ లెక్కలను వ్రాయు విధానము:

కాలపరిమితి, రాయల్టీ, కనీసపు అద్దె, తరుగు మొత్తాలు, తరుగు మొత్తాల భర్తీ మొదలగు అంశాలను దృష్టిలో ఉంచుకొని రాయల్టీ లెక్కలను క్రింది విధాలుగా వ్రాయవచ్చును.

I. రాయల్టీ, కనీసపు అద్దె కన్న తక్కువగా ఉన్నప్పుడు.

II. రాయల్టీ కనీసపు అద్దెకన్న ఎక్కువగా ఉండి, తరుగు మొత్తాలను భర్తీ చేసుకునే అవకాశము ఉన్నపుడు.

III. రాయల్టీ కనీసపు అద్దె కన్నా ఎక్కువై, తరుగు మొత్తాలను భర్తీ చేసుకునే హక్కు లేనపుడు.

**I రాయల్టీ, కనీసపు అద్దె కన్న తక్కువగా ఉన్నపుడు:**

**కౌలుదారు పుస్తకాలలో చిట్టా పద్దులు:**

1. రాయల్టీ చెల్లించవలసి ఉన్నపుడు

| | | | |
|---|---|---|---|
| రాయల్టీ ఖాతా | Dr. | ××× | |
| (అసలు రాయల్టీతో) | | | |
| తరుగు మొత్తాల ఖాతా | Dr. | ××× | |
| (తరుగు మొత్తంతో) | | | |
| To భూస్వామి ఖాతా | | | ××× |
| (కనీసపు అద్దె మొత్తంలో) | | | |

2. కనీసపు అద్దె మొత్తాన్ని చెల్లించినపుడు

| | | | |
|---|---|---|---|
| భూస్వామి ఖాతా | Dr. | ××× | |
| To బాంకు ఖాతా | | | |

3. రాయల్టీ ఖాతాను, వర్తకపు ఖాతా లేదా లాభ నష్టాల ఖాతాకు మళ్లించినపుడు

| | | | |
|---|---|---|---|
| వర్తకపు ఖాతా / లాభనష్టాల ఖాతా | | | |
| To రాయల్టీ ఖాతా | Dr. | | |

ఒక పర్యాయం కౌలుదారు పుస్తకాలలో కనీసపు అద్దె ఖాతాను ప్రత్యేకంగా చూపవలెనని కోరతారు. అలాంటి సందర్భములో చెల్లించవలసిన అసలు రాయల్టీ కనీసపు అద్దె కన్నా తక్కువగా ఉన్నపుడు కనీసపు అద్దె ఖాతాను ప్రత్యేకముగా చూపవలెను.

1. రాయల్టీ చెల్లించవలసియున్నపుడు

   కనీసపు అద్దె ఖాతా Dr.

   To భూస్వామి ఖాతా

2. అసలు రాయల్టీ మరియు తరుగు మొత్తాలను పరిగణనలోనికి తీసుకొని కనీసపు అద్దెను రద్దు చేయుటను

   రాయల్టీ ఖాతా Dr.

   తరుగు మొత్తాల ఖాతా Dr.

   To కనీసపు అద్దె ఖాతా

3. భూస్వామికి కనీసపు అద్దె మొత్తం చెల్లించినపుడు

   భూస్వామి ఖాతా Dr.

   To బాంకు ఖాతా

4. రాయల్టీ ఖాతా నిల్వను, లాభ నష్టాల ఖాతాకు మళ్లించుటను

   వర్తకపు/లాభ నష్టాల ఖాతా Dr.

   To రాయల్టీ ఖాతా

**భూస్వామి పుస్తకాలలో చిట్టా పద్దులు:**

1. కౌలుదారునుండి కనీసపు అద్దె రావలసి యున్నపుడు

   కౌలుదారు ఖాతా Dr.

   To రావలసిన రాయల్టీ ఖాతా

   To తరుగు మొత్తాల అనామతు ఖాతా

2. కనీసపు అద్దె మొత్తం వసూలైనపుడు

   బ్యాంకు ఖాతా Dr.

   To కౌలుదారు ఖాతా

3. రావలసిన రాయల్టీ ఖాతాకు మళ్లించినపుడు

   రావలసిన రాయల్టీ ఖాతా Dr.

   To లాభ నష్టాల ఖాతా / ఆదాయ వ్యయాల ఖాతా

**II రాయల్టీ, కనీసపు అద్దెకన్న ఎక్కువగా ఉండి, తరుగు మొత్తాలను భర్తీ చేసుకునే అవకాశము ఉన్నప్పుడు**

**కౌలుదారు పుస్తకాలలో**

1. రాయల్టీలు చెల్లించవలసియున్నపుడు

   రాయల్టీల ఖాతా Dr.

   To తరుగు మొత్తాల ఖాతా

   (భర్తీ చేసిన తరుగు మొత్తాలలో)

   To భూస్వామి ఖాతా

   (కనీసపు అద్దె మొత్తంతో)

2. రాయల్టీల మొత్తం చెల్లించినపుడు

   భూ స్వామి ఖాతా Dr.

   To బ్యాంకు ఖాతా

3. ముగింపు లెక్కల సమయంలో రాయల్టీ ఖాతా నిల్వను మళ్ళించినపుడు

   వర్తకపు / లాభనష్టాల ఖాతా Dr.

   To రాయల్టీల ఖాతా

**సూచన:** మొదటి సంవత్సరాలలో కనీసపు అద్దెను చెల్లించడం వలన ఏర్పడిన తరుగు మొత్తాలను తదుపరి సంవత్సరాలలో భర్తీ చేసుకునే వీలుంటుంది. నిర్ణీత గడువులోగా భర్తీ చేసుకోలేని తరుగు మొత్తాలను నష్టంగా పరిగణించి లాభ నష్టాల ఖాతాకు మళ్లించవలెను.

4. గడువు లోగా భర్తీ చేయలేని తరుగుమొత్తాలను నష్టంగా పరిగణించి లాభ నష్టాల ఖాతాకు మళ్లించినపుడు

   లాభ నష్టాల ఖాతా Dr.

   (భర్తీ చేయలేని తరుగు మొత్తాలలో)

   To తరుగు మొత్తాల ఖాతా

**భూస్వామి పుస్తకాలలో**

1. రాయల్టీ రావలసి యున్నపుడు

   కౌలుదారు ఖాతా Dr.

   తరుగు మొత్తాల అనామతు ఖాతా Dr.

   (భర్తీ చేసిన తరుగు మొత్తంలో)

   To రావలసిన రాయల్టీ ఖాతా

   (అసలు రాయల్టీ మొత్తంతో)

2. రాయల్టీ మొత్తం వసూలైనపుడు

బ్యాంకు ఖాతా Dr.

To కౌలుదారు ఖాతా

3. రావలసిన రాయల్టీ ఖాతా నిల్వను మళ్ళించినందున

రావలసిన రాయల్టీ ఖాతా Dr.

To ఆదాయ వ్యయాల ఖాతా

**సూచన:** మొదటి సంవత్సరాలలో కనీసపు అద్దె వసూలు కావడం వలన రాయల్టీ కన్న అధికంగా వసూలు అయిన మొత్తాన్ని (తరుగు మొత్తాల అనామతు ఖాతా నిల్వను) భర్తీ చేసుకోవడానికి ఉన్న గడువు లోగా భర్తీ చేసుకొనలేకపోయిన మొత్తాన్ని లాభం క్రింద పరిగణించి లాభ నష్టాల ఖాతాకు మళ్లించవలెను.

4. భర్తీ చేసుకొనలేని తరుగు మొత్తాల అనామతు ఖాతా నిల్వకు లాభ నష్టాల ఖాతాను మళ్ళించినపుడు

తరుగు మొత్తాల అనామతు ఖాతా Dr.

To లాభ నష్టాల ఖాతా

### III. రాయల్టీలు, కనీసపు అద్దెకన్న ఎక్కువగా ఉండి తరుగు మొత్తాలను భర్తీ చేసుకునే హక్కు లేనపుడు

### కౌలుదారుని పుస్తకాలలో చిట్టాపద్దులు

1. రాయల్టీ మొత్తము చెల్లించవలసియున్నపుడు

రాయల్టీ ఖాతా Dr.

To భూస్వామి ఖాతా

2. రాయల్టీ మొత్తమును చెల్లించినపుడు

భూస్వామి ఖాతా Dr.

To బ్యాంకు ఖాతా

3. ముగింపు లెక్కలు వ్రాసే సందర్భములో రాయల్టీ ఖాతా నిల్వను మళ్ళించడానికి

వర్తకపు / లాభ నష్టాల ఖాతా Dr.

To రాయల్టీల ఖాతా

### భూస్వామి పుస్తకాలలో చిట్టా పద్దులు

1. కౌలుదారునుండి రాయల్టీ మొత్తం రావలసినపుడు

కౌలుదారు ఖాతా Dr.

To రావలసిన రాయల్టీ ఖాతా

2. రాయల్టీ మొత్తము వసూలైనపుడు

బ్యాంకు ఖాతా Dr.

To కౌలుదారు ఖాతా

3. రావలసిన రాయల్టీ ఖాతా నిల్వను మళ్ళించినపుడు

రావలసిన రాయల్టీ ఖాతా Dr.

ఆదాయ వ్యయాల ఖాతా / లాభ నష్టాలు

**ఉదా: 1** - శ్రీ సాయినాధ్ అండ్ కో వారు ఒక గనిని కాంతారావు అను భూస్వామి నుండి 10 సంవత్సరములకు కౌలుకు తీసుకొనెను. కనీసపు అద్దె సంవత్సరానికి రూ. 16,000/-లు. త్రవ్వి తీసిన ప్రతి టన్ను మన్నుకు రాయల్టీ రూ. 4/- లు చెల్లించవలయును. అసలు రాయల్టీ కన్న అధికంగా చెల్లించిన తరుగు మొత్తాలను మొదటి 4 సంవత్సరాలలో మాత్రమే భర్తీ చేసుకునే వీలు ఉంది.

ఉత్పత్తులు క్రింది విధంగా ఉన్నాయి.

| **సంవత్సరం** | **ఉత్పత్తి టన్నులలో** |
|---|---|
| 1995 | 2000 |
| 1996 | 30000 |
| 1997 | 40000 |
| 1998 | 60000 |
| 1999 | 8000 |

పై వ్యవహారములకు ఇరువురి పుస్తకాలలో పద్దులు మరియు అవసరమైన ఖాతాలు చూపండి.

**సూచన:** రాయల్టీల విషయంలో క్రింది విధంగా వివరణ పట్టీని తయారు చేయడం ప్రాబ్లమ్‌ను సులభంగా అర్థం చేసుకోవడానికి, చిట్టాపద్దులు వ్రాయడానికి, మరియు నమోదుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

| సంవత్సరము | ఉత్పత్తి టన్నులలో | రాయల్టీ రూ. | కనీసపు అద్దె | చెల్లించిన మొత్తం | తరుగు మొత్తాలు | భర్తీ చేసిన మొత్తము | భర్తీ చేయని మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1995 | 2000 | 8000 | 16000 | 16000 | 8000 | - | - |
| 1996 | 3000 | 12000 | 16000 | 16000 | 4000 | - | - |
| 1997 | 4000 | 16000 | 16000 | 16000 | - | 8000 | 4000 |
| 1998 | 6000 | 24000 | 16000 | 16000 | - | - | - |
| 1999 | 8000 | 32000 | 16000 | 32000 | - | - | - |

**జవాబు: శ్రీ సాయినాథ్ అండ్ కో పుస్తకాలలో చిట్టా పద్దులు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1995 | 1. | కనీసపు అద్దె ఖాతా | Dr. | 16000 | |
| సం॥ | | To కాంతారావు ఖాతా | | | 16000 |
| | | కనీసపు అద్దె మొత్తం చెల్లించాల్సినందున | | | |
| | 2. | రాయల్టీ ఖాతా | Dr. | 8000 | |
| | | తరుగు మొత్తాల ఖాతా | Dr. | 8000 | |
| | | To కనీసపు అద్దె ఖాతా | | | 16000 |
| | | (రాయల్టీ, తరుగు మొత్తాన్ని కనీసపు అద్దె ఖాతాకు సర్దుబాటు చేసినందున | | | |
| | 3. | కాంతారావు ఖాతా | Dr. | 16000 | |
| | | To బ్యాంకు ఖాతా | | | 16000 |
| | | (కనీసపు అద్దె మొత్తం చెల్లించినందున | | | |
| | 4. | లాభ నష్టాల ఖాతా | Dr. | 8000 | |
| | | To రాయల్టీల ఖాతా | | | 8000 |
| | | (రాయల్టీ ఖాతా బదిలీ) | | | |
| 1996 | 1. | కనీసపు అద్దె ఖాతా | Dr. | 16000 | |
| సం॥ | | To కాంతారావు ఖాతా | | | 16000 |
| | | (కనీసపు అద్దె మొత్తం చెల్లించాల్సినందున) | | | |
| | 2. | రాయల్టీల ఖాతా | Dr. | 12000 | |
| | | తరుగు మొత్తాల ఖాతా | Dr. | 4000 | |
| | | To కనీసపు అద్దె ఖాతా | | | 16000 |
| | | (రాయల్టీ, తరుగు మొత్తాలను కనీసపు అద్దెకు సర్దుబాటు చేసినందున) | | | |
| | 3. | కాంతారావు ఖాతా | Dr. | 16000 | |
| | | To బ్యాంకు ఖాతా | | | 1600 |
| | | (కనీసపు అద్దె మొత్తం చెల్లించినందున) | | | |
| | 4. | లాభ నష్టాల ఖాతా | Dr. | 12000 | |
| | | To రాయల్టీ ఖాతా | | | 12000 |
| | | (రాయల్టీ ఖాతా బదిలీ) | | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1997 | 1. | రాయల్టీ ఖాతా | Dr. | 16000 | |
| సం॥ | | To కాంతారావు ఖాతా | | | 16000 |
| | | (రాయల్టీ చెల్లించాల్సినందున) | | | |
| | 2. | కాంతారావు ఖాతా | Dr. | 16000 | |
| | | To బాంకు ఖాతా | | | 16000 |
| | | (రాయల్టీ చెల్లించినందున) | | | |
| | 3. | లాభ నష్టాల ఖాతా | Dr. | 16000 | |
| | | To రాయల్టీ ఖాతా | | | 16000 |
| | | (రాయల్టీ ఖాతా బదిలీ) | | | |
| 1998 | 1. | రాయల్టీ ఖాతా | Dr. | 24000 | |
| సం॥ | | To తరుగు మొత్తాల ఖాతా | | | 8000 |
| | | To కాంతారావు ఖాతా | | | 16000 |
| | | (భూ స్వామికి చెల్లించాల్సిన కనీసపు అద్దె, భర్తీ చేసుకున్న తరుగు మొత్తాలు) | | | |
| | 2. | కాంతారావు ఖాతా | Dr. | 16000 | |
| | | To బాంకు ఖాతా | | | 16000 |
| | | (భూ స్వామికి కనీసపు అద్దె మొత్తం చెల్లించినందున) | | | |
| | | లాభ నష్టాల ఖాతా | | | |
| | 3. | To రాయల్టీ ఖాతా | | | 24000 |
| | | To తరుగు మొత్తాల ఖాతా | Dr. | 28000 | 4000 |
| | | (రాయల్టీ, భర్తీ కాని తరుగు మొత్తాలను బదిలీ చేసినందున) | | | |
| 1999 | 1. | రాయల్టీ ఖాతా | Dr. | 32000 | |
| సం॥ | | To కాంతారావు ఖాతా | | | 32000 |
| | | (రాయల్టీ మొత్తం చెల్లించాల్సినందున) | | | |
| | 2. | కాంతారావు ఖాతా | Dr. | 32000 | |
| | | To బ్యాంకు ఖాతా | | | 32000 |
| | | (రాయల్టీ చెల్లించినందున) | | | |
| | 3. | లాభ నష్టాల ఖాతా | Dr. | 32000 | |
| | | To రాయల్టీ ఖాతా | | | 32000 |
| | | (రాయల్టీ ఖాతా బదిలీ చేసినందున) | | | |

**శ్రీ సాయినాథ్ అండ్ కో ఆవర్జా**

**కనీసపు అద్దె ఖాతా**

Dr. Cr.

| తేది | వివరాలు | మొత్తం | తేది | వివరాలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1995 సం॥ | To కాంతారావు ఖాతా | 16000 | 1995 సం॥ | By రాయల్టీ ఖాతా | 8000 |
| | | | | By తరుగు మొత్తాల ఖాతా | 8000 |
| | | **16000** | | | **16000** |
| 1996 సం॥ | To కాంతారావు ఖాతా | 16000 | 1996 సం॥ | By రాయల్టీ ఖాతా | 12000 |
| | | | | By తరుగు మొత్తాల ఖాతా | 4000 |
| | | **16000** | | | **16000** |

**తరుగు మొత్తాల ఖాతా**

Dr. Cr.

| తేది | వివరాలు | మొత్తం | తేది | వివరాలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1995 సం॥ | To కనీసపు అద్దె ఖాతా | 8000 | 1995 సం॥ | By తేల్చిన నిల్వ | 8000 |
| | | **8000** | | | **8000** |
| 1996 సం॥ | To తెచ్చిన నిల్వ | 8000 | 1996 సం॥ | By తేల్చిన నిల్వ | 12000 |
| | To కనీసపు అద్దె ఖాతా | 4000 | | | |
| | | **12000** | | | **12000** |
| 1997 సం॥ | To తెచ్చిన నిల్వ | 12000 | 1997 | By తేల్చిన నిల్వ | 12000 |
| | | **12000** | | | **12000** |
| 1998 సం॥ | To తెచ్చిన నిల్వ | 12000 | 1998 సం॥ | By రాయల్టీ ఖాతా | 8000 |
| | | | | By లాభ నష్టాల ఖాతా | 4000 |
| | | **12000** | | | **12000** |

**రాయల్టీ ఖాతా**

Dr. Cr.

| తేది | వివరాలు | మొత్తం | తేది | వివరాలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1995 సం॥ | To కనీసపు అద్దె ఖాతా | 8000 | 1995 సం॥ | By లాభ నష్టాల ఖాతా | 8000 |
| | | **8000** | | | **8000** |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1996 సం॥ | To కనీసపు అద్దె ఖాతా | 12000 | 1996 సం॥ | By లాభ నష్టాల ఖాతా | 12000 |
| | | **12000** | | | **12000** |
| 1997 సం॥ | To కాంతారావు ఖాతా | 16000 | 1997 సం॥ | By లాభ నష్టాల ఖాతా | 16000 |
| | | **16000** | | | **16000** |
| 1998 సం॥ | To తరుగు మొత్తాల ఖాతా<br>To కాంతారావు ఖాతా | 8000<br>16000 | 1998 సం॥ | By లాభ నష్టాల ఖాతా | 24000 |
| | | **24000** | | | **24000** |
| 1999 సం॥ | To కాంతారావు ఖాతా | 32000 | 1999 సం॥ | By లాభ నష్టాల ఖాతా | 32000 |
| | | **32000** | | | **32000** |

**కాంతారావు ఖాతా**

**Dr.** **Cr.**

| **తేది** | **వివరాలు** | **మొత్తం** | **తేది** | **వివరాలు** | **మొత్తం** |
|---|---|---|---|---|---|
| 1995 సం॥ | To బాంకు ఖాతా | 16000 | 1995 సం॥ | By కనీసపు అద్దె ఖాతా | 16000 |
| | | **16000** | | | **16000** |
| 1996 సం॥ | To బాంకు ఖాతా | 16000 | 1996 సం॥ | By కనీసపు అద్దె ఖాతా | 16000 |
| | | **16000** | | | **16000** |
| 1997 సం॥ | To బాంకు ఖాతా | 16000 | 1997 సం॥ | By రాయల్టీ ఖాతా | 16000 |
| | | **16000** | | | **16000** |
| 1998 సం॥ | To బాంకు ఖాతా | 16000 | 1998 సం॥ | By రాయల్టీ ఖాతా | 16000 |
| | | **16000** | | | **16000** |
| 1999 సం॥ | To బాంకు ఖాతా | 32000 | 1999 సం॥ | By రాయల్టీ ఖాతా | 32000 |
| | | **32000** | | | **32000** |

**కాంతారావు పుస్తకాలలో చిట్టా పద్దులు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1995 | 1. | శ్రీ సాయినాథ్ అండ్ కో ఖాతా | Dr. | 16000 | |
| సం॥ | | To రావలసిన రాయల్టీ ఖాతా | | | 8000 |
| | | To తరుగు మొత్తాల అనామతు ఖాతా | | | 8000 |
| | | (కౌలుదారునుండి కనీసపు అద్దె రావలసినందున) | | | |
| | 2. | బాంకు ఖాతా | Dr. | 16000 | |
| | | To శ్రీ సాయినాథ్ అండ్ కో ఖాతా | | | 16000 |
| | | (కనీసపు అద్దె మొత్తం వచ్చినందున) | | | |
| | 3. | రావలసిన రాయల్టీ ఖాతా | Dr. | 8000 | |
| | | To ఆదాయ వ్యయాల ఖాతా | | | 8000 |
| | | (రాయల్టీలకు మళ్ళించినందున) | | | |
| 1996 | 1. | శ్రీ సాయినాథ్ అండ్ కో ఖాతా | Dr. | 16000 | |
| సం॥ | | To తరుగు మొత్తాల అనామతు ఖాతా | | | 12000 |
| | | To రావలసిన రాయల్టీ | | | 4000 |
| | | (కౌలుదారు నుండి కనీసపు అద్దె రావలసినందున) | | | |
| | 2. | బాంకు ఖాతా | Dr. | 16000 | |
| | | To శ్రీ సాయినాథ్ అండ్ కో ఖాతా | | | 16000 |
| | | కనీసపు అద్దె మొత్తం వచ్చినందున | | | |
| | 3. | రావలసిన రాయల్టీ ఖాతా | Dr. | 12000 | |
| | | To ఆదాయ వ్యయాల ఖాతా / లాభ నష్టాల ఖాతా | | | 12000 |
| | | (రావలసిన రాయల్టీలను మళ్ళించినందున) | | | |
| 1997 | 1. | శ్రీ సాయినాథ్ అండ్ కో ఖాతా | Dr. | 16000 | |
| సం॥ | | To రావలసిన రాయల్టీ ఖాతా | | | 16000 |
| | | (రాయల్టీ రావలసి యున్నందున) | | | |
| | 2. | బాంకు ఖాతా | Dr. | 16000 | |
| | | To రావలసిన రాయల్టీ ఖాతా | | | 16000 |
| | | (రాయల్టీ మొత్తం వసూలైనందున) | | | |
| | 3. | రావలసిన రాయల్టీల ఖాతా | Dr. | 16000 | |
| | | To ఆదాయ వ్యయాల ఖాతా / లాభ నష్టాల ఖాతా | | | 16000 |
| | | (రావలసిన రాయల్టీలను మళ్ళించినందున) | | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1998 సం॥ | 1. | శ్రీ సాయినాథ్ అండ్ కో ఖాతా | Dr. | 16000 | |
| | | తరుగు మొత్తాల అనామతు ఖాతా | Dr. | 8000 | |
| | | To రావలసిన రాయల్టీ ఖాతా | | | 24000 |
| | | (రావలసిన కనీసపు అద్దె, భర్తీ చేసుకున్న తరుగు మొత్తాలకు) | | | |
| | 2. | బాంకు ఖాతా | Dr. | 16000 | |
| | | To శ్రీ సాయినాథ్ అండ్ కో ఖాతా | | | 16000 |
| | | (కనీసపు అద్దె మొత్తం వసూలైనందున) | | | |
| | 3. | రావలసిన రాయల్టీ ఖాతా | Dr. | 16000 | |
| | | తరుగు మొత్తాల అనామతు ఖాతా | Dr. | 4000 | |
| | | To ఆదాయ వ్యయాల ఖాతా / లాభ నష్టాల ఖాతా | | | 20000 |
| | | (రావలసిన రాయల్టీ ఖాతాను మళ్ళించినందున) | | | |
| 1999 సం॥ | 1. | శ్రీ సాయినాథ్ అండ్ కో ఖాతా | Dr. | 32000 | |
| | | To రావలసిన రాయల్టీ ఖాతా | | | 32000 |
| | | (రాయల్టీ రావలసినందున) | | | |
| | 2. | బ్యాంకు ఖాతా | Dr. | 32000 | |
| | | To సాయినాథ్ అండ్ కో ఖాతా | | | 32000 |
| | | (రాయల్టీ మొత్తం వసూలైనందున) | | | |
| | 3. | రావలసిన రాయల్టీ ఖాతా | Dr. | 32000 | |
| | | To ఆదాయ వ్యయాలు ఖాతా / లాభ నష్టాల ఖాతా | | | 32000 |
| | | (రాయల్టీలకు మళ్ళించినందున) | | | |

**కాంతారావు ఆవర్జా ఖాతాలు**

**తరుగు మొత్తాల అనామతు ఖాతా**

Dr. Cr.

| తేది | వివరాలు | మొత్తం | తేది | వివరాలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1995 సం॥ | To తేల్చిన నిల్వ | 8000 | 1995 సం॥ | By శ్రీ సాయినాధ్ అండ్ కో ఖాతా | 8000 |
| 1996 సం॥ | To తేల్చిన నిల్వ | 12000 | 1996 సం॥ | By తెచ్చిన నిల్వ<br>By శ్రీ సాయినాధ్ అండ్ కో ఖాతా | 8000<br>4000 |
| | | **12000** | | | **12000** |
| 1997 సం॥ | To తేల్చిన నిల్వ | 12000 | 1997 సం॥ | By తెచ్చిన నిల్వ | 12000 |
| | | **12000** | | | **12000** |
| 1998 సం॥ | To రావలసిన రాయల్టీ ఖాతా<br>To ఆదాయ వ్యయాల ఖాతా | 8000<br>4000 | 1998 సం॥ | By తెచ్చిన నిల్వ | 12000 |
| | | **12000** | | | **12000** |

**రావలసిన రాయల్టీ ఖాతా**

Dr. Cr.

| తేది | వివరాలు | మొత్తం | తేది | వివరాలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1995 సం॥ | To లాభ నష్టాల ఖాతా | 8000 | 1995 సం॥ | By శ్రీ సాయినాధ్ అండ్ కో ఖాతా | 8000 |
| 1996 సం॥ | To లాభ నష్టాలఖాతా | 12000 | 1996 సం॥ | By శ్రీ సాయినాధ్ అండ్ కో ఖాతా | 12000 |
| | | **12000** | | | **12000** |
| 1997 సం॥ | To లాభ నష్టాల ఖాతా | 16000 | 1997 సం॥ | By శ్రీ సాయినాధ్ అండ్ కో ఖాతా | 16000 |
| | | **16000** | | | **16000** |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1998 సం॥ | To లాభ నష్టాల ఖాతా | 24000 | 1998 సం॥ | By శ్రీ సాయినాధ్ అండ్ కో ఖాతా<br>By తరుగుమొత్తాల అనామతు ఖాతా | 16000<br><br>8000 |
| | | **24000** | | | **24000** |
| 1999 సం॥ | To లాభ నష్టాల ఖాతా | 32000 | 1999 | By శ్రీ సాయినాధ్ అండ్ కో ఖాతా | 32000 |
| | | **32000** | | | **32000** |

**సాయినాధ్ అండ్ కో ఖాతా**

**Dr.** **Cr.**

| **తేది** | **వివరాలు** | **మొత్తం** | **తేది** | **వివరాలు** | **మొత్తం** |
|---|---|---|---|---|---|
| 1995 సం॥ | To రావలసిన రాయల్టీ ఖాతా<br>To తరుగు మొత్తాల అనామతు ఖాతా | 8000<br><br>8000 | 1995 సం॥ | By బాంకు ఖాతా | 16000 |
| | | **16000** | | | **16000** |
| 1996 సం॥ | To రావలసిన రాయల్టీ ఖాతా<br>To తరుగు మొత్తాల అనామతు ఖాతా | 12000<br><br>4000 | 1996 సం॥ | By బాంకు ఖాతా | 16000 |
| | | **16000** | | | **16000** |
| 1997 సం॥ | To రావలసిన రాయల్టీ ఖాతా | 16000 | 1997 సం॥ | By బాంకు ఖాతా ఖాతా | 16000 |
| | | **16000** | | | **16000** |
| 1998 సం॥ | To రావలసిన రాయల్టీ ఖాతా | 16000 | 1998 సం॥ | By బాంకు ఖాతా | 16000 |
| | | **16000** | | | **16000** |
| 1999 సం॥ | To రావలసిన రాయల్టీ ఖాతా | 32000 | 1999 సం॥ | By బాంకు ఖాతా | 32000 |
| | | **32000** | | | **32000** |

**ఉదాహరణ:** జయభారత్ కోల్ కంపెనీ ఒక బొగ్గు గనిని టన్నుకు రూ. 0.50 ప్రకారము రాయల్టీ చెల్లించుటను మరియు కనీసపు అద్దెగా రూ. 17,000/-లకు అంగీకరించినది. అసలు రాయల్టీకన్న కనీసపు అద్దె మొత్తం అధికంగా ఉన్నట్లయితే చెల్లించే తరుగు మొత్తాలను అది ఏర్పడిన తదుపరి మూడు సంవత్సరాలలో భర్తీ చేసుకొనవచ్చును. ఏ సంవత్సరములోనైనా సమ్మె, ప్రమాదాలు కారణంగా కనీసపు అద్దె పరిమితిని చేరుకోలేని పక్షంలో కనీసపు అద్దెకు ఉత్పత్తి నిలిచి పోయిన కాలాన్ని బట్టి ఆ మేరకు తగ్గించవలెనని కౌలు ఒప్పందంలో విశదపరచారు. బొగ్గు గనికి దయాకర్ అనునాతడు యజమాని.

**ఉత్పత్తులు దిగువ విధంగా ఉన్నాయి.**

| సంవత్సరము | ఉత్పత్తి టన్నులలో |
|---|---|
| 1995 | 4000 |
| 1996 | 28000 |
| 1997 | 30000 |
| 1998 | 46000 |
| 1999 | 30000 (సమ్మె) |
| 2000 | 50000 |

1999 సంవత్సరములో 3 నెలల పాటు సమ్మె వలన ఉత్పత్తి ఆగి పోయినది. పై వివరాల నుండి జయభారత్ కోల్ కంపెనీ పుస్తకాలలో అవసరమైన చిట్టా పద్దులు వ్రాయండి.

| సంవత్సరము | ఉత్పత్తి | రాయల్టీ అద్దె | కనీసపు మొత్తం | చెల్లించిన మొత్తం | తరుగు | భర్తీ చేసిన తరుగుమొత్తం | భర్తీ చేయలేని తరుగు మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1995 | 4000 | 2000 | 17000 | 17000 | 15000 | - | - |
| 1996 | 28000 | 14000 | 17000 | 17000 | 3000 | - | - |
| 1997 | 30000 | 15000 | 17000 | 17000 | 2000 | - | - |
| 1998 | 46000 | 23000 | 17000 | 17000 | - | 6000 | 9000 |
| 1999 | 30000 (9 నెలలకు) | 15000 | 12750 | 12750 | - | 2250 | 750 |
| 2000 | 50000 | 25000 | 17000 | 23000 | - | 2000 | - |

**సూచన:** 1999 సంవత్సరములో 3 నెలల పాటు సమ్మె జరిగింది. సమ్మె కాలాన్ని బట్టి దామాషాలో కనీసపు అద్దెను తగ్గించాలి.

సంవత్సరమునకు కనీసపు అద్దె రూ. 17000/-

3 నెలల సమ్మె కాలానికి తగ్గించవలసిన **కనీసపు అద్దె** $17000 \times \frac{3}{12} = 4250$

1999 సం॥రానికి కనీసపు అద్దె 12750/-

## జయభారత్ కోల్ కంపెనీ పుస్తకాలలో చిట్టా పద్దులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1995 | 1. | రాయల్టీ ఖాతా | Dr. | 2000 | |
| సం॥ | | తరుగు మొత్తాల ఖాతా | Dr. | 15000 | |
| | | To దయాకర్ ఖాతా | | | 17000 |
| | | (కనీసపు అద్దె మొత్తం చెల్లించాల్సినందున) | | | |
| | 2. | దయాకర్ ఖాతా | Dr. | 17000 | |
| | | To రాయల్టీ ఖాతా | | | 12000 |
| | | (కనీసపు అద్దెను చెల్లించినందున) | | | |
| | 3. | వర్తకపు ఖాతా | Dr. | 2000 | |
| | | To బాంకు ఖాతా | | | 17000 |
| | | (రాయల్టీని వర్తకపు ఖాతాకు మళ్లించినందున) | | | |
| 1996 | 1. | రాయల్టీ ఖాత | Dr. | 14000 | |
| సం॥ | | తరుగు మొత్తాల ఖాతా | Dr. | 3000 | |
| | | To దయాకర్ ఖాతా | | | 17000 |
| | | (కనీసపు అద్దె మొత్తం చెల్లించాల్సినందున) | | | |
| | 2. | దయాకర్ ఖాతా | Dr. | 17000 | |
| | | To బాంకు ఖాతా | | | 17000 |
| | | (కనీసపు అద్దెను చెల్లించినందున) | | | |
| | 3. | వర్తకపు ఖాతా | Dr. | 14000 | |
| | | To రాయల్టీ ఖాతా | | | 14000 |
| | | (రాయల్టీని వర్తకపు ఖాతాకు మళ్లించినందున) | | | |
| 1997 | 1. | రాయల్టీ ఖాతా | Dr. | 15000 | |
| సం॥ | | తరుగు మొత్తాల ఖాతా | Dr. | 2000 | |
| | | To దయాకర్ ఖాతా | | | 17000 |
| | | (కనీసపు అద్దెను చెల్లించాల్సినందున) | | | |
| | 2. | దయాకర్ ఖాతా | Dr. | 17000 | |
| | | To బాంకు ఖాతా | | | 17000 |
| | | (కనీసపు అద్దెను చెల్లించినందున) | | | |
| | 3. | వర్తకపు ఖాతా | Dr. | 15000 | |
| | | To బాంకు ఖాతా | | | 15000 |
| | | (రాయల్టీని వర్తకపు ఖాతాకు మళ్లించినందున) | | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1998 | 1. | రాయల్టీ ఖాతా | Dr. | 23000 | |
| సం॥ | | To దయాకర్ ఖాతా | | | 17000 |
| | | To తరుగు మొత్తాల ఖాతా | | | 6000 |
| | | (చెల్లించవలసిన కనీసపు అద్దె, మరియు మిగులు రాయల్టీని తరుగు మొత్తాల ఖాతాకు మళ్ళించినందున) | | | |
| | 2. | దయాకర్ ఖాతా | Dr. | 17000 | |
| | | To బాంకు ఖాతా | | | 17000 |
| | | (కనీసపు అద్దె మొత్తం చెల్లించినందున) | | | |
| | 3. | వర్తకపు ఖాతా | Dr. | 23000 | |
| | | To రాయల్టీ ఖాతా | | | 23000 |
| | | (రాయల్టీ ఖాతాను వర్తకపు ఖాతాకు మళ్ళింపు) | | | |
| | 4. | లాభ నష్టాల ఖాతా | Dr. | 9000 | |
| | | To తరుగు మొత్తాల ఖాతా | | | 9000 |
| | | (ఏర్పడిన తదుపరి 3 సం॥ భర్తీ చేయలేని తరుగు మొత్తాన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్ళించి నందున) | | | |
| 1999 | 1. | రాయల్టీ ఖాతా | Dr. | 15000 | |
| సం॥ | | To దయాకర్ ఖాతా | | | 12750 |
| | | To తరుగు మొత్తాల ఖాతా | | | 2250 |
| | | (చెల్లించవలసిన కనీసపు అద్దె మరియు తరుగు మొత్తాల భర్తీకిగాను) | | | |
| | 2. | దయాకర్ ఖాతా | Dr. | 12750 | |
| | | To బాంకు ఖాతా | | | 12750 |
| | | (కనీసపు అద్దె మొత్తం చెల్లించినందున) | | | |
| | 3. | వర్తకపు ఖాతా | Dr. | 15000 | |
| | | To రాయల్టీ ఖాతా | | | 15000 |
| | | (రాయల్టీ ఖాతాను మళ్ళించినందున) | | | |
| | 4. | లాభ నష్టాల ఖాతా | Dr. | 750 | |
| | | To తరుగు మొత్తాల ఖాతా | | | 750 |
| | | (భర్తీ చేయలేని తరుగు మొత్తాన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్ళించి నందున) | | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2000 | 1. | రాయల్టీ ఖాతా | Dr. | 25000 | |
| సం॥ | | To దయాకర్ ఖాతా | | | 23000 |
| | | To తరుగు మొత్తాల ఖాతా | | | 2000 |
| | | (చెల్లించవలసిన కనీసపు అద్దె మరియు తరుగు మొత్తాల భర్తీని పరిగణనలోనికి తీసుకున్నందున) | | | |
| | 2. | దయాకర్ ఖాతా | Dr. | 23000 | |
| | | To బాంకు ఖాతా | | | 23000 |
| | | (చెల్లించవలసిన రాయల్టీని చెల్లించినందున) | | | |
| | 3. | వర్తకపు ఖాతా | Dr. | 25000 | |
| | | To రాయల్టీ ఖాతా | | | 25000 |
| | | (రాయల్టీని వర్తకపు ఖాతాకు మళ్ళించినందున) | | | |

**ఉదా:** సైన్సు పరికరములు తయారు ఆటో మోటివ్స్ అను సంస్థ నుండి రియల్ ఇంజనీర్స్ అను సంస్థవారు ఒక పరికరము ఉత్పత్తి మరియు అమ్మకమునకై రాయల్టీ పద్ధతి మీద ఒప్పందం కుదుర్చుకున్నారు. అమ్మిన ప్రతి పరికరము ఒక్కొంటికి రూ. 2/- చొప్పున లెక్క కడుతూ సంవత్సరానికి కనీసపు అద్దెగా రూ. 10000/- చెల్లించడానికి అంగీకరించినారు. కనీసపు అద్దె చెల్లించడము వలన ఏర్పడే నష్టాన్ని మరుసటి 2 సంవత్సరములలో భర్తీ చేసుకొనవలయును.

**క్రింది సమాచారము ఆధారముగా రియల్ ఇంజనీర్స్ పుస్తకాలలో చిట్టాపద్దులు మరియు ముఖ్యమైన ఖాతాలు చూపండి.**

| సంవత్సరము | ఉత్పత్తి చేసిన పరికరాల సంఖ్య | ముగింపు సరుకు |
|---|---|---|
| **1997** | 2500 | 500 |
| 1998 | 3500 | 800 |
| 1999 | 4500 | 800 |
| 2000 | 6000 | 1000 |
| 2001 | 8000 | 1500 |

**జవాబు:** రాయల్టీ లెక్కింపు అమ్మిన పరికరాల మీద కావున ముందుగా ప్రతి సంవత్సరము అమ్మిన పరికరాల సంఖ్య కనుగొనవలయును.

| సంవత్సరము | ప్రారంభ సరుకు | ఉత్పత్తి | మొత్తం సరుకు | ముగింపు సరుకు | అమ్మకాలు |
|---|---|---|---|---|---|
| 1997 | | 2500 | 2500 | 500 | 2000 |
| 1998 | 500 | 3500 | 4000 | 800 | 3200 |
| 1999 | 800 | 4500 | 5300 | 800 | 4500 |
| 2000 | 800 | 6000 | 6800 | 1000 | 5800 |
| 2001 | 1000 | 8000 | 9000 | 1500 | 7500 |

## రాయల్టీ లెక్కింపు

| సంవత్సరం | అమ్మిన వాటి సంఖ్య | అసలు రాయల్టీ | కనీసపు అద్దె | చెల్లించిన మొత్తము | తరుగు మొత్తాలు | భర్తీపై మిగులు మొత్తం | తరుగు మొత్తాల నిల్వ | భర్తీకాని తరుగు మొత్తాలు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1997 | 2000 | 4000 | 10000 | 10000 | 6000 | - | 6000 | |
| 1998 | 3200 | 6400 | 10000 | 10000 | 3600 | - | 1997- 6000<br>98-3600 | |
| 1999 | 4500 | 9000 | 10000 | 10000 | 1000 | | 98- 3600<br>99-1000 | 97-6000 |
| 2000 | 5800 | 11600 | 10000 | 10000 | - | 1600 | 99-1000 | 98-3600<br>- 1600<br>2000 |
| 2001 | 7500 | 15000 | 10000 | 14000 | | 1000 | - | - |

## చిట్టాపద్దులు

| | | | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|---|---|
| 1997 సం॥ | 1. | కనీసపు అద్దె ఖాతా Dr.<br>To ఆటోమోటివ్స్ ఖాతా<br>(కనీసపు అద్దెను చెల్లించవలసినందున) | 10000 | <br>10000 |
| | 2. | రాయల్టీ ఖాతా Dr.<br>తరుగు మొత్తాల ఖాతా Dr.<br>To కనీసపు అద్దె ఖాతా<br>(కనీసపు అద్దె ఖాతా నిల్వను తరుగు మొత్తాలు రాయల్టీ ఖాతాలకు మళ్ళించినందున) | 4000<br>6000 | <br><br>10000 |
| | 3. | ఆటోమోటివ్స్ ఖాతా Dr.<br>To బాంకు ఖాతా<br>(కనీసపు అద్దె మొత్తం చెల్లించినందున) | 10000 | <br>10000 |
| | 4. | లాభ నష్టాల ఖాతా Dr.<br>To రాయల్టీల ఖాతా<br>(రాయల్టీలను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందున) | 4000 | <br>4000 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1998 సం॥ | 1. | కనీసపు అద్దె ఖాతా | Dr. | 10000 | |
| | | To ఆటోమోటివ్స్ ఖాతా | | | 1000 |
| | | (కనీసపు అద్దెను చెల్లించవలసినందున) | | | |
| | 2. | రాయల్టీ ఖాతా | Dr. | 6400 | |
| | | తరుగు మొత్తాల ఖాతా | Dr. | 3600 | |
| | | To కనీసపు అద్దె ఖాతా | | | 10000 |
| | | (కనీసపు అద్దె ఖాతా రద్దు చేసినందున) | | | |
| | 3. | ఆటోమోటివ్స్ ఖాతా | Dr. | 10000 | |
| | | To బాంకు ఖాతా | | | 10000 |
| | | (కనీసపు అద్దె చెల్లింపు) | | | |
| | 4. | లాభ నష్టాల ఖాతా | Dr. | 6400 | |
| | | To రాయల్టీల ఖాతా | | | 6400 |
| | | (రాయల్టీ ఖాతాను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందున) | | | |
| 1999 సం॥ | 1. | కనీసపు అద్దె ఖాతా | Dr. | 10000 | |
| | | To ఆటోమోటివ్స్ ఖాతా | | | 10000 |
| | | (కనీసపు అద్దె చెల్లించాల్సినందున) | | | |
| | 2. | రాయల్టీ ఖాతా | Dr. | 9000 | |
| | | తరుగు మొత్తాల ఖాతా | Dr. | 1000 | |
| | | To కనీసపు అద్దె ఖాతా | | | 10000 |
| | | (కనీసపు అద్దె ఖాతాను, రాయల్టీ, తరుగు మొత్తాల ఖాతాలకు మళ్ళించినందున) | | | |
| | 3. | ఆటోమోటివ్స్ ఖాతా | Dr. | 10000 | |
| | | To బాంకు ఖాతా | | | 10000 |
| | | (సొమ్ము చెల్లించినందున) | | | |
| | 4. | లాభ నష్టాల ఖాతా | Dr. | 9000 | |
| | | To రాయల్టీల ఖాతా | | | 9000 |
| | | (రాయల్టీని లాభ నష్టాల ఖాతాకు మళ్ళింపు) | | | |
| | 5. | లాభ నష్టాల ఖాతా | Dr. | 6000 | |
| | | To తరుగు మొత్తాల ఖాతా | | | |
| | | (భర్తీ కాని తరుగు మొత్తాలను లాభనష్టాల ఖాతాకు మళ్ళించినందున) | | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2000 సం॥ | 1. | రాయల్టీ ఖాతా | Dr. | 11600 | |
| | | To ఆటోమోటివ్స్ ఖాతా | | | 10000 |
| | | To తరుగు మొత్తాల ఖాతా | | | 1600 |
| | | (చెల్లించవలసిన కనీసపు అద్దె భర్తీ చేసిన తరుగు మొత్తం) | | | |
| | 2. | ఆటోమోటివ్స్ ఖాతా | Dr. | 10000 | |
| | | To బ్యాంకు ఖాతా | | | 10000 |
| | | (సొమ్ము చెల్లించినందున) | | | |
| | 3. | లాభ నష్టాల ఖాతా | Dr. | 11600 | |
| | | To రాయల్టీల ఖాతా | | | 11600 |
| | | (రాయల్టీలనుఏ లాభ నష్టాల ఖాతాకు మళ్లింపు) | | | |
| | 4. | లాభ నష్టాల ఖాతా | Dr. | 2000 | |
| | | To తరుగు మొత్తాల ఖాతా | | | 2000 |
| | | (భర్తీ చేయలేని తరుగు మొత్తాన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్ళింపు) | | | |
| 2001 సం॥ | 1. | రాయల్టీ ఖాతా | Dr. | 15000 | |
| | | To ఆటోమోటివ్స్ ఖాతా | | | 14000 |
| | | To తరుగు మొత్తాల ఖాతా | | | 1000 |
| | | (చెల్లించవలసిన రాయల్టీ, భర్తీ చేసిన తరుగు మొత్తం నమోదు) | | | |
| | 2. | ఆటోమోటివ్స్ ఖాతా | Dr. | 14000 | |
| | | To బ్యాంకు ఖాతా | | | 14000 |
| | | (రాయల్టీ చెల్లించినందున) | | | |
| | 3. | లాభ నష్టాల ఖాతా | Dr. | 15000 | |
| | | To రాయల్టీ ఖాతా | | | 15000 |
| | | (రాయల్టీలు లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందున) | | | |

## ఆవర్జా ఖాతాలు

### కనీసపు అద్దె ఖాతా

Dr. Cr.

| తేది | వివరాలు | మొత్తం | తేది | వివరాలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1997 సం॥ | To ఆటోమోటివ్స్ ఖాతా | 10000 | 1997 సం॥ | By రాయల్టీ ఖాతా | 4000 |
| | | | | By తరుగు మొత్తాల ఖాతా | 6000 |
| | | **10000** | | | **10000** |
| 1998 సం॥ | To ఆటోమోటివ్స్ ఖాతా | 10000 | 1998 సం॥ | By రాయల్టీ ఖాతా | 6400 |
| | | | | By తరుగు మొత్తాల ఖాతా | 3600 |
| | | **10000** | | | **10000** |
| 1999 సం॥ | To ఆటో మోటివ్స్ ఖాతా | 10000 | 1999 సం॥ | By రాయల్టీ ఖాతా | 9000 |
| | | | | By తరుగు మొత్తాల ఖాతా | 1000 |
| | | **10000** | | | **10000** |

### ఆటోమోటివ్స్ ఖాతా

Dr. Cr.

| తేది | వివరాలు | మొత్తం | తేది | వివరాలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1997 సం॥ | To బాంకు ఖాతా | 10000 | 1997 సం॥ | By కనీసపు అద్దె ఖాతా | 10000 |
| | | **10000** | | | **10000** |
| 1998 సం॥ | To బాంకు ఖాతా | 10000 | 1998 సం॥ | By కనీసపు అద్దె ఖాతా | 10000 |
| | | **10000** | | | **10000** |
| 1999 | To బాంకు ఖాతా | 10000 | 1999 సం॥ | By కనీసపు అద్దె ఖాతా | 10000 |
| | | **10000** | | | **10000** |
| 2000 సం॥ | To బాంకు ఖాతా | 10000 | 2000 సం॥ | By కనీసపు అద్దె ఖాతా | 10000 |
| | | **10000** | | | **10000** |
| 2001 | To బాంకు ఖాతా | 10000 | 2001 సం॥ | By కనీసపు అద్దె ఖాతా | 10000 |
| | | **10000** | | | **10000** |

**రాయల్టీల ఖాతా**

Dr. Cr.

| తేది | వివరాలు | మొత్తం | తేది | వివరాలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1997 సం॥ | To కనీసపు అద్దె ఖాతా | 4000 | 1997 సం॥ | By లాభ నష్టాల ఖాతా | 4000 |
| | | **4000** | | | **4000** |
| 1998 సం॥ | To కనీసపు అద్దె ఖాతా | 6400 | 1998 సం॥ | By లాభ నష్టాల ఖాతా | 6400 |
| | | **6400** | | | **6400** |
| 1999 సం॥ | To కనీసపు అద్దె ఖాతా | 9000 | 1999 సం॥ | By లాభ నష్టాల ఖాతా | 9000 |
| | | **9000** | | | **9000** |
| 2000 సం॥ | To కనీసపు అద్దె ఖాతా | 10000 | 2000 సం॥ | By లాభ నష్టాల ఖాతా | 11600 |
| | To తరుగు మొత్తాల ఖాతా | 1600 | | | |
| | | **11600** | | | **11600** |
| 2001 సం॥ | To కనీసపు అద్దె ఖాతా | 14000 | 2001 సం॥ | By లాభ నష్టాల ఖాతా | 15000 |
| | To తరుగు మొత్తాల ఖాతా | 1000 | | | |
| | | **15000** | | | **15000** |

**తరుగు మొత్తాల ఖాతా**

Dr. Cr.

| తేది | వివరాలు | మొత్తం | తేది | వివరాలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1997 సం॥ | To కనీసపు అద్దె ఖాతా | 6000 | 1997 సం॥ | By తేల్చిన నిల్వ | 6000 |
| | | **6000** | | | **6000** |
| 1998 సం॥ | To తెచ్చిన నిల్వ | 6000 | 1998 సం॥ | By తేల్చిన నిల్వ | 9600 |
| | To కనీసపు అద్దె ఖాతా | 3600 | | | |
| | | **9600** | | | **9600** |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1999 సం॥ | To తెచ్చిన నిల్వ<br>To కనీసపు అద్దె ఖాతా | 9600<br>1000 | 1999 సం॥ | By లాభ నష్టాల ఖాతా<br>By తేల్చిన నిల్వ | 6000<br>4600 |
| | | **10600** | | | **10600** |
| 2000 సం॥ | To తెచ్చిన నిల్వ | 4600 | 2000 సం॥ | By రాయల్టీల ఖాతా<br>By లాభ నష్టాల ఖాతా<br>By తేల్చిన నిల్వ | 1600<br>2000<br>1000 |
| | | **4600** | | | **4600** |
| 2001 సం॥ | To తెచ్చిన నిల్వ | 1000 | 2001 సం॥ | By రాయల్టీ ఖాతా | 1000 |
| | | **1000** | | | **1000** |

## 1.8 ప్రశ్నలు

1. రాయల్టీ అనగానేమి ? రాయల్టీ ఒప్పందము అనగానేమి ?
2. క్రింది వాటిని గురించి క్లుప్తముగా వ్రాయుము ?
    1. రావలసిన రాయల్టీలు
    2. ఉపకౌలు
    3. తరుగు మొత్తాల అనామతు
    4. తరుగు మొత్తాల భర్తీ
    5. తరుగు మొత్తాలు
3. రాయల్టీల విషయమై కౌలుదారు పుస్తకాలలో నమూనా పద్దులను వ్రాయుము ?
4. కనీసపు అద్దెను నిర్వచించి, కౌలు ఒప్పందములో కనీసపు అద్దెకు వుండే ప్రాముఖ్యమును వివరింపుము ?
5. ఉపకౌలు అనగానేమి ? అందుకు సంబంధించిన వివిధ అంశములను వివరింపుము ?

## 1.9 అభ్యాసము

1. జయ కంపెనీ లి. ప్రతి టన్ను ఉత్పత్తికి రు. 0.50 రాయల్టీతో సంవత్సరానికి రూ. 20000/- కనీసపు అద్దెగా ఒప్పందం చేసుకుని ఒక గనిని 1998 జనవరి 1 న కౌలుకు తీసుకున్నది. తరుగు మొత్తాలను మొదటి నాలుగు సంవత్సరాలలో మాత్రమే భర్తీ చేసుకునే వీలున్నది. ఉత్పత్తి వివరములు క్రింది విధంగా ఉన్నాయి.

| సంవత్సరాలు | ఉత్పత్తి (టన్నులలో) |
|---|---|
| 1998 | 5000 |
| 1999 | 24000 |
| 2000 | 48000 |
| 2001 | 60000 |
| 2002 | 80000 |

2. పేటెంటు హక్కు గలిగిన దేవేంద్రనాథ్ వాటిని వినియోగించుకునేందుకు రమాకాంత్ అనువానికి 15 సంవత్సరములకు కౌలుకు యివ్వడము జరిగినది. వివరాలు యిలా ఉన్నాయి.

| **సంవత్సరము** | **కనీసపు అద్దె (రూ)** | **రాయల్టీ (రూ)** |
|---|---|---|
| 1995 | 3500 | 3000 |
| 1996 | 4000 | 3600 |
| 1997 | 4500 | 3800 |
| 1998 | 5000 | 3500 |
| 1999 | 6000 | 7500 |

ఏ సంవత్సరములోనైనా తరుగు మొత్తం ఏర్పడితే, వాటిని తరువాత వచ్చే రెండు సంవత్సరాలలో భర్తీ చేసుకొనవచ్చును. రమాకాంత్ పుస్తకాలలో చిట్టా పద్దులు వ్రాసి అవసరమైన ఖాతాలను చూపుము.

3. రామనాథ శాస్త్రి రసాయనిక శాస్త్రములో ఒక పుస్తకాన్ని వ్రాయగా దానిని కీర్తి పబ్లికేషన్స్ వారు ముద్రణ మరియు అమ్మే హక్కును తీసుకున్నారు. ముద్రించిన ధరపై అమ్మిన ఒక్కొక్క ప్రతిపై 15 శాతము రాయల్టీ. కనీసపు అద్దె సంవత్సరానికి రూ. 18000 చెల్లించాలి. ముద్రించిన, అమ్మిన పుస్తకాల వివరాలు యిలా ఉన్నాయి.

| **సంవత్సరము** | **అమ్మిన పుస్తకాలు** | **ముద్రించిన ధర** |
|---|---|---|
| 1998 | 3000 | 25 |
| 1999 | 7200 | 25 |
| 2000 | 9000 | 25 |
| 2001 | 3600 | 30 |
| 2002 | 10900 | 32 |

కీర్తి పబ్లికేషన్స్ పుస్తకాలలో పద్దులు వ్రాసి, ఖాతాలను చూపుము.

4. కృష్ణ లిమిటెడ్ వారు అనంతయ్య అను వాని నుండి గనిని కౌలుకు తీసుకున్నది. టన్నుకు రాయల్టీ రూ. 6/-లు సంవత్సరానికి కనీసపు అద్దె రూ. 8000/- తరుగు మొత్తాలను అలాంటి తరుగు మొత్తం ఏర్పడిన తరువాత వచ్చే అయిదు సంవత్సరాలలో రాబట్టుకొనవచ్చును. సమ్మె జరిగిన కాలములో వాస్తవముగా పని జరిగిన కాలము దామాషాగా కనీసపు అద్దెను చెల్లించిన చాలును.

ఉత్పత్తులు దిగువ విధముగా ఉన్నాయి.

| **సంవత్సరము** | **అసలు రాయల్టీలు రూ.** |
|---|---|
| 1992 | లేవు |
| 1993 | 2600 |
| 1994 | 7400 |
| 1995 | 9000 |
| 1996 | 14000 |
| 1997 (సమ్మె నాలుగు నెలల పాటు) | 4800 |
| 1998 | 12000 |

రాయల్టీ, కనీసపు అద్దె, తరుగు మొత్తాల ఖాతాలను చూపుము.

5. గుజరాత్ మ్యాన్యుఫ్యాక్చరర్స్ ఒక పేటెంటు హక్కును రసూల్ అనువాని నుండి మోటార్లను తయారు చేయుటకు 20 సంవత్సరాల కాలమునకు తీసుకున్నారు.

**ఒప్పందపు అంశాలు:**

(ఎ) అమ్మిన ప్రతి మోటారుపై రాయల్టీ రూ. 150

(బి) కనీసపు అద్దె రూ. 15000/-

(సి) తరుగు మొత్తాలను మొదటి 3 సంవత్సరాలలోగా భర్తీ చేసుకొనవలయును.

(డి) సమ్మె జరిగిన సంవత్సరములో కనీసపు అద్దెను 50% తగ్గించవలయును.

ఉత్పత్తి దిగువ విధముగా ఉంది.

| **సంవత్సరము** | **ఉత్పత్తి (మెషీన్ల సంఖ్య)** | **ముగింపు సరుకు (మెషీన్ల సంఖ్య)** |
|---|---|---|
| 1 వ సంవత్సరము | 90 | 15 |
| 2 వ సంవత్సరము | 110 | 30 |
| 3 వ సంవత్సరము | 165 | 25 |
| 4 (సమ్మె 6 నెలలు) | 100 | 40 |

గుజరాత్ మ్యాన్యుఫ్యాక్చరర్స్ పుస్తకాలలో అవసరమైన ఖాతాలను చూపుము.

పాఠం: 2

# అద్దె కొనుగోలు మరియు వాయిదా కొనుగోలు పద్ధతులు

## (HIRE PURCHASE AND INSTALMENT PURCHASE SYSTEMS)

**లక్ష్యం** (Objectives): **ఈ అధ్యాయమును చదువుట ద్వారా మీరు**

1. వివిధ కొనుగోలు మరియు అమ్మకాలు పద్ధతులు.
2. అద్దె కొనుగోలు పద్ధతి
3. వాయిదా కొనుగోలు పద్ధతి
4. అద్దె కొనుగోలు పద్ధతిలో ఖాతాల నిర్వహణ
5. వాయిదా కొనుగోలు పద్ధతిలో ఖాతాల నిర్వహణ
6. వాయిదాలు చెల్లించక పోతే వుండే స్థితి

అనే విషయాలను తెలుసుకొనగలరు.

**నిర్మాణము (లేదా) ముఖ్యాంశాలు** (Structure)

2.1 వివిధ కొనుగోలు మరియు అమ్మకాల పద్ధతులు
2.2 అద్దె కొనుగోలు పద్ధతి - ఒప్పందము
2.3 అద్దె కొనుగోలు చట్టము 1972
2.4 వాయిదాల విశ్లేషణ
2.5 తగినంత విలువ కలిగిన వస్తువుల విషయంలో ఖాతాల నిర్వహణ
2.6. వాయిదాలను చెల్లించనందున వస్తువును తిరిగి స్వాధీన పరచుకొనుట
2.7. స్వల్ప విలువ కలిగిన వస్తువుల విషయంలో ఖాతాల నిర్వహణ
2.8. వాయిదా కొనుగోలు పద్ధతి
2.9 అద్దె కొనుగోలు పద్ధతి మరియు వాయిదా కొనుగోలు పద్ధతుల మధ్య వ్యత్యాసాలు
2.10. వాయిదాల విశ్లేషణ
2.11. వాయిదా కొనుగోలు పద్ధతిలో ఖాతాల నిర్వహణ
2.12. వడ్డీ రేటును ఇవ్వనపుడు
2.13. నగదు మూల్యంను ఇవ్వనపుడు
2.14. సారాంశము
2.15. ప్రశ్నలు
2.16. అభ్యాసములు

## 2.1. వివిధ కొనుగోలు మరియు అమ్మకాల పద్ధతులు:

వినియోగదార్లు వివిధ వస్తువులను కొనుటలోను, అమ్మకపుదారులు వాటిని అమ్ముటలోను దిగువ తెలిపిన పద్ధతి అమలులో ఉన్నది.

### 2.1.1. నగదు కొనుగోలు మరియు అమ్మకము:

ఈ పద్ధతిలో కొనుగోలుదారుడు తాను కొన్న వస్తువు ధరను వెంటనే అమ్మకపుదారుకు నగదులో చెల్లించవలెను. ఈ పద్ధతిలో అమ్మకాల టర్నోవర్ చాలా పరిమితంగా వుంది. లాభాలు కూడా తక్కువగానే వుండును.

### 2.1.2. అరువు కొనుగోళ్ళు మరియు అమ్మకాలు:

ఈ పద్ధతిలో కొనుగోలుదారుడు తాను కొన్న వస్తువు మూల్యమును వెంటనే అమ్మకపుదారుకు చెల్లించనవసరం లేదు. నిర్ణీత కాలం తరువాత చెల్లించవచ్చును. ఈ పద్ధతిలో అమ్మకాల టర్నోవర్ అధికంగా వుండును మరియు లాభాలు కూడ ఎక్కువగానే వుండును. అయితే రాని బాకీల నష్ట భయం వుండును.

### 2.1.3. వాయిదాల పద్ధతిలో కొనుగోళ్ళు మరియు అమ్మకాలు:

మొదటి రెండు పద్ధతులలోను ఇమిడి ఉన్న పరిమిత అమ్మకాలు మరియు రాని బాకీల నష్టభయము అనే లోపములను నివారించి, కొనుగోలుదారు మరియు అమ్మకపుదారుకు అనువుగా వుండుటకు వీలుగా వాయిదాల పద్ధతులు అమలులోనికి వచ్చినవి. ఈ పద్ధతుల వలన కొనుగోలుదారు మరియు అమ్మకపుదారుకు ఈ క్రింది రకాల ప్రయోజనములున్నవి.

(ఎ) వస్తువు ధరలో కొంత మొత్తమును మాత్రమే చెల్లించి, వస్తువును కొనుగోలు చేసి దానిని వినియోగించుకొంటూ మిగతా మొత్తమును సులభ వాయిదాలలో చెల్లించే సౌకర్యము కొనుగోలుదారుకు లభించును.

(బి) వాయిదాల పద్ధతి వలన అమ్మకాల టర్నోవర్ పెరుగును. రాని బాకీల ఇబ్బంది ఉండదు. అమ్మిన వస్తువుల ధర క్రమ పద్ధతిలో వసూలు చేసుకొంటూ అధిక లాభాలు ఆర్జించే అవకాశం అమ్మకపుదారుకు వుండును.

ప్రస్తుతము ఈ వాయిదా పద్ధతులు చాలా ప్రాముఖ్యతను కలిగియున్నవి. ఎక్కువ మన్నిక కలిగిన వాహనాలు, యంత్రాలు, ఫర్నిచర్, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగు అనేక రకాల వస్తువులు వాయిదాల పద్ధతిలో కొనుగోలు చేయబడుట మనకు తెలిసిన విషయమే.

వాయిదాలలో కొనుగోలు పద్ధతులను దిగువ తెలిపిన రెండు రకములుగా ఉపవిభజన చేయవచ్చును.

(ఎ) అద్దె కొనుగోలు పద్ధతి (Hire purchase system)

(బి) వాయిదా కొనుగోలు పద్ధతి (Instalment purchase system)

## 2.2. అద్దె కొనుగోలు పద్ధతి: ఒప్పందము

ఈ పద్ధతిలో కొనుగోలుదారు మరియు అమ్మకపుదారు మధ్య అద్దె కొనుగోలు ఒప్పందము (Hire purchase contract) కుదురును. ఈ కాంట్రాక్టు ప్రకారము వస్తువు కొనుగోలు మరియు అమ్మకాలకు ఈ క్రింది షరతులు వర్తించును.

(i) కాంట్రాక్టు కుదిరిన వెంటనే అమ్మకపుదారు వస్తువులను కొనుగోలుదారుకు డెలివరీ ఇవ్వవలెను.

(ii) వస్తువు ధర కొన్ని వాయిదాలలో చెల్లించబడును.

(iii) అన్ని వాయిదాలను చెల్లించిన తరువాతనే వస్తువులపై స్వత్వ హక్కు (Ownership) కొనుగోలుదారుకు సంక్రమించును.

(iv) కొనుగోలుదారు ఏ వాయిదానైనా చెల్లించకపోతే వస్తువును తిరిగి స్వాధీనపరుచుకొనే హక్కు (Right of repossession) అమ్మకపుదారుకు వుండును. అంతవరకు కొనుగోలుదారు చెల్లించిన మొత్తాలను వస్తువును వాడుకొన్నందుకు కొనుగోలుదారు చెల్లించిన అద్దెగా పరిగణించుట జరుగును.

## 2.3. అద్దె కొనుగోలు చట్టము 1972 (Hire Purchase Act-1972)

మనదేశంలో అద్దె కొనుగోలు ఒప్పందాలు అద్దె కొనుగోలు చట్టము 1972 నిబంధనల ప్రకారము జరుగును. జమ్ము మరియు కాశ్మీర్ మినహా భారతదేశం మొత్తమునకు ఈ చట్టము వర్తించును. 01-09-1973 నుండి ఈ చట్టము అమలులోనికి వచ్చినది. ఈ చట్టములోని ముఖ్యమైన అంశములను దిగువ వివరించడమైనది.

### 2.3.1 నిర్వచనములు (Definitions)

అద్దె కొనుగోలు చట్టము కొన్ని ముఖ్యమైన అంశాలను ఈ క్రింది విధంగా నిర్వచించినది.

**(a) అద్దె కొనుగోలు పార్టీలు (Parties to Hire Purchase):** అద్దె కొనుగోలు ఒప్పందమునకు పార్టీలు ఇద్దరు.

(i) కొనుగోలుదారు (Hirer) మరియు (ii) అమ్మకపుదారు (Hire vendor) వీరిద్దరు అద్దె కొనుగోలు ఒప్పంద షరతులకు బద్ధులై ఉండవలెను.

**(b) నగదు మూల్యము (Cash Price):**

వస్తువును నగదుకు కొనుగోలు చేస్తే ఎంత చెల్లించవలసి యుండునో దానినే నగదు మూల్యము అందురు.

**(c) అద్దె కొనుగోలు మూల్యము (Hire Purchase Price):**

అద్దె కొనుగోలు పద్ధతిలో కొనుగోలు చేసిన వస్తువు కోసం అన్ని వాయిదాలలోను కొనుగోలుదారు చెల్లించే మొత్తముల మొత్తమును "అద్దె కొనుగోలు మూల్యము" అందురు. ఇది నగదు మూల్యము కంటే ఎక్కువ ఉండును.

**(d) నికర నగదు మూల్యము (Net Cash Price)**

నగదు మూల్యము నుండి తక్షణ చెల్లింపు పోను మిగతా మొత్తమునే నికర నగదు మూల్యము అందురు.

**(e) అద్దె కొనుగోలు ఛార్జీలు (Hire Purchase Charges)**

అద్దె కొనుగోలు మూల్యంలో దిగువ తెలిపిన అద్దె కొనుగోలు ఛార్జీలు కూడా ఇమిడియుండవచ్చును.

(i) వస్తువులను కొనుగోలుదారుడు డెలివరీ చేయుటకు అయ్యే ఖర్చులు.

(ii) అమ్మిన వస్తువుల రిజిస్ట్రేషను మరియు ఇతరత్రా మార్పులకు అవసరమైన ఫీజులు.

(iii) వస్తువులపై భీమా ప్రీమియం మొ॥నవి.

**(f) నికర అద్దె కొనుగోలు మూల్యము (Net Hire Purchase Price)**

అద్దె కొనుగోలు మూల్యం నుండి అద్దె కొనుగోలు ఛార్జీలను తగ్గించగా వచ్చే మొత్తమే నికర అద్దె కొనుగోలు మూల్యము.

**(g) మొత్తము వడ్డీ (Total Interest)**

నికర అద్దె కొనుగోలు మూల్యము మరియు నగదు మూల్యమునకు వ్యత్యాసమే మొత్తము వడ్డీకి సమానము.

**(h) తక్షణ చెల్లింపు (Cash down or Initial payment)**

అద్దె కొనుగోలు ఒప్పందము జరిగిన వెంటనే కొనుగోలుదారు నగదు మూల్యంలో కొంతభాగమును అమ్మకపుదారుకు చెల్లించవలెను. తక్షణ చెల్లింపు పోను మిగతా నగదు ధరనే నికర నగదు మూల్యము అందురు.

## 2.3.2. అద్దె కొనుగోలు ఒప్పందములోని అంశములు: (Contents of Hire Purchase Agreement)

అద్దె కొనుగోలు ఒప్పందము వ్రాత పూర్వకంగా వుండవలెను. దీనిపై రెండు పార్టీలు సంతకాలు చేయవలెను. ఈ ఒప్పందములో ఈ క్రింది అంశాలు వ్రాయబడి యుండును.

(ఎ) వస్తువు యొక్క అద్దె కొనుగోలు మూల్యము.

(బి) వస్తువు యొక్క నగదు మూల్యము.

(సి) అగ్రిమెంటు అమలు ప్రారంభ తేది.

(డి) తక్షణ చెల్లింపు.

(ఇ) వాయిదాల సంఖ్య మరియు వాయిదా మొత్తములు.

(ఎఫ్) వడ్డీ రేటు

(జి) వాయిదాల గడువు తేదీలు మొ ॥ నవి.

## 2.4. వాయిదాల విశ్లేషణ (Analysis of Instalments)

అద్దె కొనుగోలు మూల్యమును కొన్ని వాయిదాలలో చెల్లించవలెను. తక్షణ చెల్లింపు పోను మిగతా మూల్యమును నిర్ణీత వాయిదాలుగా విభజించెదరు. ప్రతివాయిదా మొత్తములోను నగదు మూల్యపు వాయిదా మరియు ఆ వాయిదా వరకు వడ్డీ కలిసి యుండును. తక్షణ చెల్లింపు మొత్తములో వడ్డీ కలిసి యుండును. అద్దె కొనుగోలు వ్యవహారాలను రికార్డు చేయుటకు వీలుగా ప్రతి వాయిదా మొత్తమును అసలు + వడ్డీగా విశ్లేషించవలసియుండును. వివిధ వాయిదాలలో చెల్లింపులను ఈ క్రింది విధంగా విశ్లేషించవచ్చును.

(ఎ) తక్షణ చెల్లింపు+ వివిధ నగదు మూల్యపు వాయిదాల వెరసి = నగదు మూల్యము

(బి) తక్షణ చెల్లింపు + వివిధ అద్దె కొనుగోలు వాయిదాల వెరసి = అద్దె కొనుగోలు మూల్యము

(సి) అద్దె కొనుగోలు మూల్యము - నగదు మూల్యము = మొత్తము వడ్డీ

(డి) అద్దె కొనుగోలు వాయిదాల

(ఇ) వివిధ వాయిదాల వడ్డీల వెరసి = మొత్తము వడ్డీ

**ఉదా:** గోపాల్ అండ్ కో వారు జనవరి 1, 2000న మోడరన్ కంపెనీ నుండి ఒక యంత్రమును అద్దె కొనుగోలు పద్ధతిలో కొన్నారు. దీని నగదు మూల్యం రూ. 40000 లు తక్షణ చెల్లింపు రు. 10000 మిగతా మొత్తమును మూడు సమాన వార్షిక వాయిదాలలో 6% వడ్డీని కలిపి చెల్లించ వలెను. ఈ ఉదాహరణలో వాయిదాలను ఈ క్రింది విధంగా విశ్లేషించ వచ్చును.

| వాయిదా సంఖ్య | వాయిదా తేది | వాయిదాకు పూర్వం నగదు మూల్యనిల్వ | అద్దెకొనుగోలు వాయిదా | నగదు మూల్యం వాయిదా | వడ్డీ | వాయిదా తర్వాత నగదు మూల్యం నిల్వ |
|---|---|---|---|---|---|---|
| తక్షణ చెల్లింపు | 1.1.2000 | 40,000 | 10,000 | 10,000 | - | 30,000 |
| 1 | 31.12.2000 | 30,000 | 11,800 | 10,000 | 1800 | 20,000 |
| 2 | 31.12.2001 | 20,000 | 11,200 | 10,000 | 1200 | 10,000 |
| 3 | 31.12.2002 | 10,000 | 10,000 | 10,000 | 600 | |
| | | **మొత్తం** | **43,600** | **40,000** | **3,600** | |

పై ఉదాహరణంలో నగదు మూల్యం వాయిదాలు సమానంగాను, అద్దె కొనుగోలు వాయిదాలు క్రమశిక్షణ పద్ధతిలో వున్నవి. వడ్డీ క్రమశిక్షణ పద్ధతిలో వున్నది.

**ఉదా:2** రామ్ & కోవారు ఒజార్ కంపెనీ నుండి జనవరి 1, 2000న ఒక యంత్రమును అద్దెకొనుగోలు పద్ధతిపై కొన్నారు. దీని నగదు మూల్యం రూ. 40000 తక్షణ చెల్లింపు రూ. 10000 లో మిగతా మొత్తమును 5% వడ్డీ తో సహా మూడు సమాన వార్షిక వాయిదాల వాయిదా 1కి రూ. 11000 ల చొ॥న చెల్లించవలెను.

ఈ ఉదాహరణలో వాయిదాలను ఈ క్రింది విధంగా విశ్లేషించ వచ్చును.

| వాయిదా సంఖ్య | వాయిదా తేది | వాయిదాకు పూర్వం నగదు మూల్యనిల్వ | అద్దెకొనుగోలు వాయిదా (వాయిదా మొత్తం) | నగదు మూల్యం (వాయిదా అసలు) | వడ్డీ | వాయిదా తర్వాత నగదు మూల్యం నిల్వ |
|---|---|---|---|---|---|---|
| తక్షణ చెల్లింపు | 1.1.2000 | 40,000 | 10,000 | 10,000 | | 30,000 |
| 1 | 31.12.2000 | 30,000 | 11,000 | 9500 | 1500 | 20,500 |
| 2 | 31.12.2001 | 20,500 | 11,000 | 9975 | 1025 | 10,525 |
| 3 | 31.12.2002 | 10,000 | 10,000 | 10525 | 475 | - |
| | | **మొత్తము** | 43000 | 40000 | 3000 | |

పై ఉదాహరణలో వడ్డీ క్రమ శిక్షణ పద్ధతిలోను, అద్దె కొనుగోలు వాయిదాలు సమానంగాను వున్నవి. అయితే నగదు మూల్యం వాయిదాలు క్రమంగా పెరుగుచున్నవి.

## 2.5. తగినంత ఎక్కువ విలువ కలిగిన వస్తువుల విషయంలో ఖాతాల నిర్వహణ.

అద్దె కొనుగోలు పద్ధతిలో క్రయ విక్రయాలు జరిగే వస్తువులు తగినంత ఎక్కువ విలువ కలిగినవి గాని లేదా స్వల్ప విలువ కలిగినవి కాని కావచ్చును. తగినంత ఎక్కువ విలువ కలిగిన ఆస్తి క్రయ విక్రయాలను రికార్డు చేయుటకు రెండు పార్టీ పుస్తకాలలో అవసరమైన ఖాతాలు ఈ క్రింది విధంగా వుండును.

| <u>కొనుగోలు దారు పుస్తకాలలో</u> | <u>అమ్మకపుదారు పుస్తకాలలో</u> |
|---|---|
| 1. ఆస్తి ఖాతా | 1. కొనుగోలుదారు ఖాతా |
| 2. అమ్మకపుదారు ఖాతా | 2. వడ్డీ ఖాతా |
| 3. వడ్డీ ఖాతా | |
| 4. తరుగుదల ఖాతా | |

### 2.5.1. కొనుగోలుదారు పుస్తకాలలో చిట్టాపద్దులు:

అద్దె కొనుగోలు వ్యవహారాలను కొనుగోలుదారు పుస్తకాలలో రికార్డు చేయుటకు అవసరమైన చిట్టాపద్దులను దిగువ తెలిపిన రెండు పద్ధతులలో వ్రాయవచ్చును.

**మొదటి పద్ధతి:**

ఈ పద్ధతిలో ప్రతివాయిదాలోను నగదు మూల్యం కోసం చెల్లించిన మొత్తముతోనే ఆస్తి ఖాతా డెబిట్ చేయబడును. అనగా నగదు మూల్యపు వాయిదా మేరకు మాత్రమే ఆస్తి ప్రాప్తించినట్లుగా పరిగణించుట జరుగును. ఈ పద్ధతిలో ఈ క్రింది పద్దులు అవసరమగును.

1. కొనుగోలు ఒప్పందము జరిగిన తేదీన ఈ క్రింది రెండు చిట్టా పద్దులు అవసరమగును.

(ఎ) తక్షణ చెల్లింపు చేయవలసినందుకు

| | | | |
|---|---|---|---|
| ఆస్తి ఖాతా | Dr. | xxxxx | |
| To అమ్మకపుదారు ఖాతా | | | xxxxx |

(బి) తక్షణ చెల్లింపు చేసినందుకు

| | | | |
|---|---|---|---|
| అమ్మకపుదారు ఖాతా | Dr. | xxxxx | |
| To బాంకు ఖాతా | | | xxxxx |

2. ప్రతి వాయిదా గడువు తేదీన ఈ క్రింది పద్దులు అవసరమగును.

(ఎ) వాయిదా చెల్లించవలసినందుకు

| | | | |
|---|---|---|---|
| ఆస్తి ఖాతా | Dr. | xxxxx | |
| వడ్డీ ఖాతా | Dr. | xxxxx | |
| To అమ్మకపుదారు ఖాతా | | | xxxxx |

(బి) వాయిదా చెల్లించినందుకు

| | | | |
|---|---|---|---|
| అమ్మకపుదారు ఖాతా | Dr. | xxxxx | |
| To బ్యాంకు ఖాతా | | | xxxxx |

(సి) తరుగుదలను ఏర్పాటు చేసినందుకు

| | | | |
|---|---|---|---|
| తరుగుదల ఖాతా | Dr. | xxxxx | |
| To ఆస్తి ఖాతా | | | xxxxx |

(డి) వడ్డీ మరియు తరుగుదల ఖాతాలను ముగించినందుకు

| | | | |
|---|---|---|---|
| లాభ నష్టాలు ఖాతా | Dr. | xxxxx | |
| To వడ్డీ ఖాతా | | | xxxxx |
| To తరుగుదల ఖాతా | | | xxxxx |

**రెండవ పద్ధతి**:

ఈ పద్ధతిలో కొనుగోలు ఒప్పందము జరిగిన రోజునే మొత్తము నగదు మూల్యముతో ఆస్తి ఖాతా డెబిట్ చేయబడును. ప్రతి వాయిదా గడువు తేదీన వడ్డీకి మాత్రమే బాకీ పద్దు మరియు వాయిదా చెల్లింపు పద్దులు వ్రాయబడును. ఈ పద్ధతిలో పద్దులు ఈ క్రింది విధంగా వుండును.

1. కొనుగోలు ఒప్పందం జరిగిన తేదీన ఈ క్రింది పద్దులు వ్రాయబడును.

(ఎ) ఆస్తిని కొన్నందుకు

| | | | |
|---|---|---|---|
| ఆస్తి ఖాతా | Dr. | xxxxx | |
| To అమ్మకపుదారు ఖాతా | | | xxxxx |

(బి) తక్షణ చెల్లింపు చేసినందుకు

| | | | |
|---|---|---|---|
| అమ్మకపుదారు ఖాతా | Dr. | xxxxx | |
| To బ్యాంకు ఖాతా | | | xxxxx |

2. ప్రతి వాయిదా గడువు తేదీన ఈ క్రింది పద్దులు అవసరమగును.

(ఎ) వడ్డీ చెల్లించవలసినందుకు

| | | | |
|---|---|---|---|
| వడ్డీ ఖాతా | Dr. | xxxxx | |
| To అమ్మకపుదారు ఖాతా | | | xxxxx |

(బి) వాయిదా మొత్తము చెల్లించినందుకు

| | | | |
|---|---|---|---|
| అమ్మకపుదారు ఖాతా | Dr. | xxxxx | |
| To బ్యాంకు ఖాతా | | | xxxxx |

(సి) తరుగుదలను ఏర్పాటు చేసినందుకు

| | | | |
|---|---|---|---|
| తరుగుదల ఖాతా | Dr. | xxxxx | |
| To ఆస్తి ఖాతా | | | xxxxx |

(డి) వడ్డీ మరియు తరుగుదల ఖాతాలను ముగించినందుకు

| | | | |
|---|---|---|---|
| లాభ నష్టాల ఖాతా | Dr. | xxxxx | |
| To వడ్డీ ఖాతా | | | xxxxx |
| To తరుగుదల ఖాతా | | | xxxxx |

**సూచన:** ప్రత్యేకంగా అడగనపుడు పై రెండింటిలో ఏ పద్ధతినైనా అవలంభించవచ్చును. సాధారణంగా రెండవ పద్ధతిని అనుసరించెదరు. అయితే ఈ పద్ధతిలో ప్రతి సంవత్సరాంతంలోను ఆస్తి ఖాతా నిల్వ నుండి అమ్మకపుదారు ఖాతా నిల్వను తగ్గించి నికర మొత్తమునే ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తిగా చూపించవలెను.

**2.5.2. అమ్మకపుదారు పుస్తకాలలో చిట్టా పద్దులు:**

అద్దె కొనుగోలు వ్యవహారాలను అమ్మకపుదారు పుస్తకాలలో రికార్డు చేయుటకు ఈ క్రింది పద్దులు అవసరమగును.

1. కొనుగోలు ఒప్పందము జరిగిన తేదీన ఈ క్రింది చిట్టా పద్దులు వ్రాయబడును.

(ఎ) వస్తువులను అమ్మినందుకు

| | | | |
|---|---|---|---|
| కొనుగోలుదారు ఖాతా | Dr. | xxxxx | |
| To అమ్మకాల ఖాతా | | | xxxxx |

(బి) తక్షణ చెల్లింపు వచ్చినందుకు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr. | xxxxx | |
| To కొనుగోలుదారు ఖాతా | | | xxxxx |

2. ప్రతి వాయిదా గడువు తేదీన ఈ క్రింది పద్దులు వ్రాయబడును.

(ఎ) వడ్డీ రావలసినందుకు

| | | | |
|---|---|---|---|
| కొనుగోలుదారు ఖాతా | Dr. | xxxxx | |
| To వడ్డీ ఖాతా | | | xxxxx |

(బి) వాయిదా మొత్తము వసూలైనందుకు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr. | xxxxx | |
| To కొనుగోలుదారు ఖాతా | | | xxxxx |

(సి) వడ్డీ ఖాతాను ముగించినందుకు

| | | | |
|---|---|---|---|
| వడ్డీ ఖాతా | Dr. | xxxxx | |
| To లాభ నష్టాల ఖాతా | | | xxxxx |

**ఉదా:3** కృష్ణా అండ్ కో వారు జనవరి 1, 2000న సుధీర్ అండ్ కో వారి నుండి అద్దె కొనుగోలు పద్ధతిలో ఒక యంత్రమును కొన్నారు. దీని నగదు ధర రు. 50,000లు. తక్షణ చెల్లింపు రు. 10,000లు పోను మిగతా మొత్తమును నాలుగు సమాన వాయిదాలలో ప్రతి డిసెంబరు 31న నిల్వపై 8% చొ॥న వడ్డీని కలిపి చెల్లించవలెను. కృష్ణా అండ్ కో వారు యంత్రాల ఖరీదుపై 10% చొ॥న తరుగుదలను ఏర్పాటు చేయుదురు. రెండు పార్టీల పుస్తకాలలోను అన్ని సంవత్సరాలకు అవసరమైన చిట్టా పద్దులు వ్రాసి ఆవర్జా ఖాతాలను తయారు చేయుము.

**జవాబు:**

**వాయిదాల విశ్లేషణ**

| వాయిదా సంఖ్య | వాయిదా తేది | వాయిదాకు పూర్వం మూల్యం నిల్వ | వాయిదా మొత్తము | వాయిదా అసలు | వడ్డీ 80% | వాయిదా తర్వాత మూల్యం నిల్వ | తరుగుదల | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | ఆస్తి ఖరీదు | వార్షిక తరుగుదల | ఆస్తి తగ్గించిన విలువ |
| తక్షణ చెల్లింపు | 1-1-2000 | 50000 | 10000 | 10000 | - | 40000 | - | - | - |
| 1 | 31-12-2000 | 40000 | 13200 | 10000 | 3200 | 30000 | 50000 | 5000 | 45000 |
| 2 | 31-12-2001 | 3000 | 12400 | 10000 | 2400 | 20000 | 50000 | 5000 | 40000 |
| 3 | 31-12-2002 | 20000 | 11600 | 10000 | 1600 | 10000 | 50000 | 5000 | 35000 |
| 4 | 31-12-2003 | 10000 | 10800 | 10000 | 800 | - | 50000 | 5000 | 30000 |
| | | మొత్తము | **58000** | **5000** | **8000** | | | | |

**<u>మొదటి పద్ధతి:</u>**

**కృష్ణ&కో పుస్తకాలలో చిట్టాపద్దులు**

| తేది 2000 | వివరాలు | | ఆ. పు సంఖ్య | డెబిట్ రూ | క్రెడిట్ రూ |
|---|---|---|---|---|---|
| **జ.1** | (ఎ) యంత్రాల ఖాతా | Dr | | 10,000 | |
| | To సుధీర్ & కో ఖాతా | | | | 10,000 |
| | (తక్షణ చెల్లింపు చేయవలసినందుకు) | | | | |
| | (బి) సుధీర్ & కో ఖాతా | Dr | | 10,000 | |
| | To బ్యాంకు ఖాతా | | | | 10,000 |
| | (తక్షణ చెల్లింపు చేసినందుకు) | | | | |
| **2000** | | | | | |
| **డి.31** | (ఎ) యంత్రాల ఖాతా | Dr | | 10,000 | |
| | వడ్డీ ఖాతా | Dr | | 3,200 | |
| | To సుధీర్ & కో ఖాతా | | | | 13,200 |
| | (మొదటి వాయిదా చెల్లించ వలసినందుకు) | | | | |
| | (బి) సుధీర్ & కో ఖాతా | Dr | | 13,200 | |
| | To బ్యాంకు ఖాతా | | | | 13,200 |
| | (మొదటి వాయిదా చెల్లించినందుకు) | | | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | (సి) | తరుగుదల ఖాతా | Dr | 5,000 | |
| | | To యంత్రాల ఖాతా | | | 5,000 |
| | | (తరుగుదల ఏర్పాటు చేసినందుకు) | | | |
| | (డి) | లాభనష్టాల ఖాతా | Dr | 8,200 | |
| | | To వడ్డీ ఖాతా | | | 3,200 |
| | | To తరుగుదల ఖాతా | | | 5,000 |
| | | (వడ్డీ మరియు తరుగుదల ఖాతాను ముగించినందుకు) | | | |
| **2001** | | | | | |
| **డి.31** | (ఎ) | యంత్రాల ఖాతా | Dr | 10,000 | |
| | | వడ్డీ ఖాతా | Dr | 2,400 | |
| | | To సుధీర్ & కో ఖాతా | | | 12,400 |
| | | (రెండవ వాయిదా చెల్లించవలసినందుకు) | | | |
| | (బి) | సుధీర్ & కో ఖాతా | Dr | 12,400 | |
| | | To బ్యాంకు ఖాతా | | | 12,400 |
| | | (రెండవ వాయిదా చెల్లించినందుకు) | | | |
| | (సి) | తరుగుదల ఖాతా | Dr | 5,000 | |
| | | To యంత్రాల ఖాతా | | | 5,000 |
| | | (తరుగుదలను ఏర్పాటు చేసినందుకు) | | | |
| | (డి) | లాభనష్టాల ఖాతా | Dr | 7,400 | |
| | | To వడ్డీ ఖాతా | | | 2,400 |
| | | To తరుగుదల ఖాతా | | | 5,000 |
| | | (వడ్డీ మరియు తరుగుదల ఖాతాలను ముగించినందుకు) | | | |
| **2002** | | | | | |
| **డి.31** | (ఎ) | యంత్రాల ఖాతా | Dr | 10,000 | |
| | | వడ్డీ ఖాతా | Dr | 1,600 | |
| | | To సుధీర్ & కో ఖాతా | | | 11,600 |
| | | (మూడవ వాయిదా చెల్లించవలసినందుకు) | | | |
| | (బి) | సుధీర్ & కో ఖాతా | Dr | 11,600 | |
| | | To బ్యాంకు ఖాతా | | | 11,600 |
| | | (మూడవ వాయిదా చెల్లించినందుకు) | | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | (సి) | తరుగుదల ఖాతా Dr | | 5,000 | |
| | | To యంత్రాల ఖాతా | | | 5,000 |
| | | (తరుగుదలను ఏర్పాటు చేసినందుకు) | | | |
| | (డి) | లాభనష్టాల ఖాతా Dr | | 6,600 | |
| | | To వడ్డీ ఖాతా | | | 1,600 |
| | | To తరుగుదల ఖాతా | | | 5,000 |
| | | (వడ్డీ మరియు తరుగుదల ఖాతాలను ముగించినందుకు) | | | |
| **2003** | | | | | |
| **డి. 31** | (ఎ) | యంత్రాల ఖాతా Dr | | 10,000 | |
| | | వడ్డీ ఖాతా Dr | | 800 | |
| | | To సుధీర్ & కో ఖాతా | | | 10,800 |
| | | (నాల్గవ వాయిదా చెల్లించ వలసినందుకు) | | | |
| | (బి) | సుధీర్ & కో ఖాతా Dr | | 10,800 | |
| | | To బ్యాంకు ఖాతా | | | 10,800 |
| | | (నాల్గవ వాయిదా చెల్లించినందుకు) | | | |
| | (సి) | తరుగుదల ఖాతా Dr | | 5,000 | |
| | | To యంత్రాల ఖాతా | | | 5,000 |
| | | (తరుగుదల ఏర్పాటు చేసినందుకు) | | | |
| | (డి) | లాభనష్టాల ఖాతా Dr | | 5,800 | |
| | | To వడ్డీ ఖాతా | | | 800 |
| | | To తరుగుదల ఖాతా | | | 5,000 |
| | | (వడ్డీ మరియు తరుగుదల ఖాతాలను ముగించినందుకు) | | | |

## కృష్ణా అండ్ కో పుస్తకాలలో ఆవర్జా ఖాతాలు

### యంత్రాల ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| **2000** | | | **2000** | | |
| జ. 31 | To సుధీర్ & కో | 10,000 | డి. 31 | By తరుగుదల | 5,000 |
| డి. 31 | To సుధీర్ & కో | 10,000 | | By తేల్చిన నిల్వ | 15,000 |
| | | **20,000** | | | **20,000** |
| 2001 | | | 2001 | | |
| జ. 31 | To తెచ్చిన నిల్వ | 15,000 | డి. 31 | By తరుగుదల | 5,000 |
| డి. 31 | To సుధీర్ & కో ఖాతా | 10,000 | | By తేల్చిన నిల్వ | 20,000 |
| | | **25,000** | | | **25,000** |
| 2002 | | | 2002 | | |
| జ. 31 | To తెచ్చిన నిల్వ | 20,000 | డి. 31 | By తరుగుదల | 5,000 |
| డి. 31 | To సుధీర్ & కో | 10,000 | | By తేల్చిన నిల్వ | 25,000 |
| | | **30,000** | | | **30,000** |
| 2003 | | | 2003 | | |
| జ. 31 | To తెచ్చిన నిల్వ | 25,000 | డి. 31 | By తరుగుదల | 5,000 |
| డి. 31 | To సుధీర్ & కో | 10,000 | | By తేల్చిన నిల్వ | 30,000 |
| | | **35,000** | | | **35,000** |

### సుధీర్ అండ్ కో ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| **2000** | | | **2000** | | |
| జ. 31 | To బ్యాంకు | 10,000 | జ. 31 | By యంత్రాలు | 10,000 |
| డి. 31 | To బ్యాంకు | 13,200 | డి. 31 | By యంత్రాలు | 10,000 |
| | | | | By వడ్డీ | 3,200 |
| | | **23,200** | | | **23,200** |
| 2001 | | | 2001 | | |
| డి. 31 | To బ్యాంకు | 12,400 | డి. 31 | By యంత్రాలు | 10,000 |
| | | | | By వడ్డీ | 2,400 |
| | | **12,400** | | | **12,400** |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2002 | | | 2002 | | |
| డి. 31 | To బ్యాంకు | 11,600 | డి. 31 | By యంత్రాలు | 10,000 |
| | | | | By వడ్డీ | 1,600 |
| | | **11,600** | | | **11,600** |
| 2003 | | | 2003 | | |
| డి. 31 | To బ్యాంకు | 10,800 | డి. 31 | By యంత్రాలు | 10,000 |
| | | | | By వడ్డీ | 800 |
| | | **10,800** | | | **10,800** |

**వడ్డీ ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2000 | | | 2000 | | |
| డి. 31 | To సుధీర్ & కో | 3,200 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 3,200 |
| 2001 | | | 2001 | | |
| డి. 31 | To సుధీర్ & కో | 2,400 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 2,400 |
| 2002 | | | 2002 | | |
| డి. 31 | To సుధీర్ & కో | 1,600 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 1,600 |
| 2003 | | | 2003 | | |
| డి. 31 | To సుధీర్ & కో | 800 | డి. 31 | By లాభ నష్టాల ఖాతా | 800 |

**తరుగుదల ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2000 | | | 2000 | | |
| డి. 31 | To యంత్రాలు | 5,000 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 5,000 |
| 2001 | | | 2001 | | |
| డి. 31 | To యంత్రాలు | 5,000 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 5,000 |
| 2002 | | | 2002 | | |
| డి. 31 | To యంత్రాలు | 5,000 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 5,000 |
| 2003 | | | 2003 | | |
| డి. 31 | To యంత్రాలు | 5,000 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 5,000 |

**రెండవ పద్ధతి:**

**కృష్ణా అండ్ కో పుస్తకాలలో చిట్టాపద్దులు**

| తేది 2000 | | వివరాలు | | ఆ. పు సంఖ్య | డెబిట్ రూ | క్రెడిట్ రూ |
|---|---|---|---|---|---|---|
| జ.1 | (ఎ) | యంత్రాల ఖాతా | Dr | | 50,000 | |
| | | To సుధీర్ & కో ఖాతా | | | | 50,000 |
| | | (అద్దె కొనుగోలు పై యంత్రమును కొన్నందుకు) | | | | |
| | (బి) | సుధీర్ & కో ఖాతా | Dr | | 10,000 | |
| | | To బ్యాంకు ఖాతా | | | | 10,000 |
| | | (తక్షణ చెల్లింపు చేసినందుకు) | | | | |
| **2000** | | | | | | |
| డి.31 | (ఎ) | వడ్డీ ఖాతా | Dr | | 3,200 | |
| | | To సుధీర్ & కో ఖాతా | | | | 3,200 |
| | | (మొదటి వాయిదా వడ్డీ చెల్లించవలసినందుకు) | | | | |
| | (బి) | సుధీర్ & కో ఖాతా | Dr | | 13,200 | |
| | | To బ్యాంకు ఖాతా | | | | 13,200 |
| | | (మొదటి వాయిదాను చెల్లించినందుకు) | | | | |
| | (సి) | తరుగుదల ఖాతా | Dr | | 5,000 | |
| | | To యంత్రాల ఖాతా | | | | 5,000 |
| | | (తరుగుదల ఏర్పాటు చేసినందుకు) | | | | |
| | (డి) | లాభనష్టాల ఖాతా | Dr | | 8,200 | |
| | | To వడ్డీ ఖాతా | | | | 3,200 |
| | | To తరుగుదల ఖాతా | | | | 5,000 |
| | | (వడ్డీ మరియు తరుగుదల ఖాతాలను ముగించినందుకు) | | | | |
| **2001** | | | | | | |
| డి. 31 | (ఏ) | వడ్డీ ఖాతా | Dr | | 2400 | |
| | | To సుధీర్ & కో ఖాతా | | | | 2400 |
| | | (రెండవ వాయిదా వడ్డీ చెల్లించవలసినందుకు) | | | | |
| | (బి) | సుధీర్ & కో ఖాతా | Dr | | 12,400 | |
| | | To బ్యాంకు ఖాతా | | | | 12,400 |
| | | (రెండవ వాయిదా చెల్లించినందుకు) | | | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | (సి) | తరుగుదల ఖాతా Dr | | 5,000 | |
| | | To యంత్రాల ఖాతా | | | 5,000 |
| | | (తరుగుదల ఏర్పాటు చేసినందుకు) | | | |
| | (డి) | లాభనష్టాల ఖాతా Dr | | 7400 | |
| | | To వడ్డీ ఖాతా | | | 2400 |
| | | To తరుగుదల ఖాతా | | | 5,000 |
| | | (వడ్డీ మరియు తరుగుదల ఖాతాలను ముగించినందుకు) | | | |
| **2002** | | | | | |
| డి. 31 | (ఎ) | వడ్డీ ఖాతా Dr | | 1,600 | |
| | | To సుధీర్ & కో ఖాతా | | | 1,600 |
| | | (మూడవ వాయిదా వడ్డీ చెల్లించవలసినందుకు) | | | |
| | (బి) | సుధీర్ & కో ఖాతా Dr | | 11,600 | |
| | | To బ్యాంకు ఖాతా | | | 11,600 |
| | | (మూడవ వాయిదా మొత్తమును చెల్లించినందుకు) | | | |
| | (సి) | తరుగుదల ఖాతా Dr | | 5,000 | |
| | | To యంత్రాల ఖాతా | | | 5,000 |
| | | (తరుగుదలను ఏర్పాటు చేసినందుకు) | | | |
| | (డి) | లాభనష్టాల ఖాతా Dr | | 6,600 | |
| | | To వడ్డీ ఖాతా | | | 1,600 |
| | | To తరుగుదల ఖాతా | | | 5,000 |
| | | (వడ్డీ మరియు తరుగుదల ఖాతాలను ముగించినందుకు) | | | |
| **2003** | | | | | |
| **డి. 31** | (ఎ) | వడ్డీ ఖాతా Dr | | 800 | |
| | | To సుధీర్ అండ్ కో ఖాతా | | | 800 |
| | | (నాల్గవ వాయిదా వడ్డీని చెల్లించవలసినందుకు) | | | |
| | (బి) | సుధీర్ & కో ఖాతా Dr | | 10,800 | |
| | | To బ్యాంకు ఖాతా | | | 10,800 |
| | | (నాల్గవ వాయిదా చెల్లించినందుకు) | | | |
| | (సి) | తరుగుదల ఖాతా Dr | | 5,000 | |
| | | To యంత్రాల ఖాతా | | | 5,000 |
| | | (తరుగుదల ఏర్పాటు చేసినందుకు) | | | |
| | (డి) | లాభనష్టాల ఖాతా Dr | | 5,800 | |
| | | To వడ్డీ ఖాతా | | | 800 |
| | | To తరుగుదల ఖాతా | | | 5,000 |
| | | (వడ్డీ మరియు తరుగుదల ఖాతాలను ముగించినందుకు) | | | |

## కృష్ణ & కో పుస్తకాలలో ఆవర్జా ఖాతాలు

### యంత్రాల ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2000 | | | 2000 | | |
| జ.1 | To సుధీర్ & కో | 50,000 | డి. 31 | By తరుగుదల | 5,000 |
| | | | | By తేల్చిన నిల్వ | 45,000 |
| | | **50,000** | | | **50,000** |
| 2001 | | | 2001 | | |
| జ.1 | To తెచ్చిన నిల్వ | 45,000 | డి. 31 | By తరుగుదల | 5,000 |
| | | | | By తేల్చిన నిల్వ | 40,000 |
| | | **45,000** | | | **45,000** |
| 2002 | | | 2002 | | |
| జ.1 | To తెచ్చిన నిల్వ | 40,000 | డి. 31 | By తరుగుదల | 5,000 |
| | | | | By తేల్చిన నిల్వ | 35,000 |
| | | **40,000** | | | **40,000** |
| 2003 | | | 2003 | | |
| జ.1 | To తెచ్చిన నిల్వ | 35,000 | డి. 31 | By తరుగుదల | 5,000 |
| | | | | By తేల్చిన నిల్వ | 30,000 |
| | | **35,000** | | | **35,000** |

### సుధీర్ & కో ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2000 | | | 2000 | | |
| జ.1 | To బ్యాంకు | 10,000 | జ. 31 | By యంత్రాలు | 50,000 |
| డి.31 | To బ్యాంకు | 13,200 | డి. 31 | By వడ్డీ | 3,200 |
| | To తేల్చిన నిల్వ | 30,000 | | | |
| | | **53,200** | | | **53,200** |
| 2001 | | | 2001 | | |
| డి. 31 | To బ్యాంకు | 12,400 | జ. 31 | By తెచ్చిన నిల్వ | 30,000 |
| | To తేల్చిన నిల్వ | 20,000 | డి. 31 | By వడ్డీ | 2,400 |
| | | **32,400** | | | **32,400** |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2002 | | | 2002 | | |
| డి.31 | To బ్యాంకు | 11,600 | జ. 1 | By తెచ్చిన నిల్వ | 20,000 |
| | To తేల్చిన నిల్వ | 10,000 | డి. 31 | By వడ్డీ | 1,600 |
| | | **21,600** | | | **21,600** |
| 2003 | | | 2003 | | |
| డి.1 | To బ్యాంకు | 10,800 | జ. 1 | By తెచ్చిన నిల్వ | 10,000 |
| | | | డి. 31 | By వడ్డీ | 800 |
| | | **10,800** | | | **10,800** |

**వడ్డీ ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2000 | | | 2000 | | |
| డి.31 | To సుధీర్ & కో ఖాతా | 3,200 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 3,200 |
| 2001 | | | 2001 | | |
| డి.31 | To సుధీర్ & కో ఖాతా | 2,400 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 2,400 |
| 2002 | | | 2002 | | |
| డి.31 | To సుధీర్ & కో ఖాతా | 1,600 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 1,600 |
| 2003 | | | 2003 | | |
| డి.31 | To సుధీర్ & కో ఖాతా | 800 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 800 |

**తరుగుదల ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2000 | | | 2000 | | |
| డి.31 | To యంత్రాలు | 5,000 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 5,000 |
| 2001 | | | 2001 | | |
| డి.31 | To యంత్రాలు | 5,000 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 5,000 |
| 2002 | | | 2002 | | |
| డి.31 | To యంత్రాలు | 5,000 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 5,000 |
| 2003 | | | 2003 | | |
| డి.31 | To యంత్రాలు | 5,000 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 5,000 |

**సుధీర్ అండ్ కో పుస్తకాలలో**

**చిట్టాపద్దులు**

| **తేది 2000** | | **వివరాలు** | | **ఆ. పు సంఖ్య** | **డెబిట్ రూ** | **క్రెడిట్ రూ** |
|---|---|---|---|---|---|---|
| జ.1 | (ఎ) | కృష్ణా & కో ఖాతా | Dr | | 50,000 | |
| | | To అమ్మకాల ఖాతా | | | | 50,000 |
| | | (అద్దె కొనుగోలు పద్ధతిపై సరుకు అమ్మినందుకు) | | | | |
| | (బి) | బ్యాంకు ఖాతా | Dr | | 10,000 | |
| | | To కృష్ణా & కో ఖాతా | | | | 10,000 |
| | | (తక్షణ చెల్లింపు వసూలైనందుకు) | | | | |
| 2000 డి.31 | (ఎ) | కృష్ణా & కో ఖాతా | Dr | | 3,200 | |
| | | To వడ్డీ ఖాతా | | | | 3,200 |
| | | (మొదటి వాయిదా వడ్డీ రావలసినందుకు) | | | | |
| | (బి) | బ్యాంకు ఖాతా | Dr | | 13,200 | |
| | | To కృష్ణా & కో ఖాతా | | | | 13,200 |
| | | (మొదటి వాయిదా మొత్తం వసూలైనందుకు) | | | | |
| | (సి) | వడ్డీ ఖాతా | Dr | | 3,200 | |
| | | To లాభనష్టాల ఖాతా | | | | 3,200 |
| | | (వడ్డీ ఖాతాను ముగించినందుకు) | | | | |
| 2001 డి.31 | (ఎ) | కృష్ణా & కో ఖాతా | Dr | | 2,400 | |
| | | To వడ్డీ ఖాతా | | | | 2,400 |
| | | (రెండవ వాయిదా వడ్డీ రావలసినందుకు) | | | | |
| | (బి) | బ్యాంకు ఖాతా | Dr | | 12,400 | |
| | | To కృష్ణా & కో ఖాతా | | | | 12,400 |
| | | (రెండవ వాయిదా మొత్తం వసూలైనందుకు) | | | | |
| | (సి) | వడ్డీ ఖాతా | Dr | | 2,400 | |
| | | To లాభనష్టాల ఖాతా | | | | 2,400 |
| | | (వడ్డీ ఖాతాను ముగించినందుకు) | | | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2002 | | | | | |
| డి.31 | (ఎ) | కృష్ణా & కో ఖాతా | Dr | 1,600 | |
| | | To వడ్డీ ఖాతా | | | 1,600 |
| | | (మూడవ వాయిదా వడ్డీ రావలసినందుకు) | | | |
| | (బి) | బ్యాంకు ఖాతా | Dr | 11,600 | |
| | | To కృష్ణా & కో ఖాతా | | | 11,600 |
| | | (మూడవ వాయిదా మొత్తం వసూలైనందుకు) | | | |
| | (సి) | వడ్డీ ఖాతా | Dr | 1,600 | |
| | | To లాభనష్టాల ఖాతా | | | 1,600 |
| | | (వడ్డీ ఖాతాను ముగించినందుకు) | | | |
| 2003 | | | | | |
| డి.31 | (ఎ) | కృష్ణా & కో ఖాతా | Dr | 800 | |
| | | To వడ్డీ ఖాతా | | | 800 |
| | | (నాల్గవ వాయిదా వడ్డీ రావలసినందుకు) | | | |
| | (బి) | బ్యాంకు ఖాతా | Dr | 10,800 | |
| | | To కృష్ణా & కో ఖాతా | | | 10,800 |
| | | (నాల్గవ వాయిదా మొత్తం వసూలైనందుకు) | | | |
| | (సి) | వడ్డీ ఖాతా | Dr | 800 | |
| | | To లాభనష్టాల ఖాతా | | | 800 |
| | | (వడ్డీ ఖాతాను ముగించినందుకు) | | | |

**సుధీర్ & కో పుస్తకాలలో ఆవర్జా ఖాతాలు**

**కృష్ణా & కో ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2000 | | | 2000 | | |
| జ. 1 | To అమ్మకాలు | 50,000 | జ. 1 | By బ్యాంకు | 10,000 |
| డి. 31 | To వడ్డీ | 3,200 | డి. 31 | By బ్యాంకు | 13,200 |
| | | | | By తేల్చిన నిల్వ | 30,000 |
| | | **53,200** | | | **53,200** |
| 2001 | | | 2001 | | |
| జ. 1 | To తెచ్చిన నిల్వ | 30,000 | డి. 31 | By బ్యాంకు | 12,400 |
| డి. 31 | To వడ్డీ | 2,400 | | By తేల్చిన నిల్వ | 20,000 |
| | | **32,400** | | | **32,400** |
| 2002 | | | 2002 | | |
| జ. 1 | To తెచ్చిన నిల్వ | 20,000 | డి. 31 | By బ్యాంకు | 11,600 |
| డి. 31 | To వడ్డీ | 1,600 | | By తేల్చిన నిల్వ | 10,000 |
| | | **21,600** | | | **21,600** |
| 2003 | | | 2003 | | |
| జ. 1 | To తెచ్చిన నిల్వ | 10,000 | డి. 31 | By బ్యాంకు | 10,800 |
| | To వడ్డీ | 800 | | | |
| | | **10,800** | | | **10,800** |

**వడ్డీ ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2000 | | | 2000 | | |
| డి. 31 | To లాభనష్టాల ఖాతా | 3,200 | డి. 31 | By కృష్ణా & కో | 3,200 |
| 2001 | | | 2001 | | |
| డి. 31 | To లాభనష్టాల ఖాతా | 2,400 | డి. 31 | By కృష్ణా & కో | 2,400 |
| 2002 | | | 2002 | | |
| డి. 31 | To లాభనష్టాల ఖాతా | 1,600 | డి. 31 | By కృష్ణా & కో | 1,600 |
| 2003 | | | 2003 | | |
| డి. 31 | To లాభనష్టాల ఖాతా | 800 | డి. 31 | By కృష్ణా & కో | 800 |

**స్వాధీన పరచుకొనుట (Default and Repossession of Goods):**

అద్దె కొనుగోలు పద్ధతిలో చివరి వాయిదాను కూడ చెల్లించిన తరువాతనే వస్తువుపై స్వత్వ (Ownership) హక్కు కొనుగోలు దారుకు సంక్రమించును అనేది ముఖ్యమైన న్యాయ సూత్రము. ఈ నిబంధన ప్రకారము కొనుగోలుదారు, ఏ వాయిదానైనా చెల్లించక పోతే అమ్మకపుదారు వస్తువును తిరిగి స్వాధీన పరచుకొనే హక్కును కలిగి యుండును. అంతవరకు కొనుగోలు దారు చెల్లించిన మొత్తాలను వస్తువును వాడుకొన్నందుకు అతని నుండి వచ్చిన అద్దె (Hire) గా పరిగణించుట జరుగును.

సరుకును తిరిగి స్వాధీన పరచుకొనుట దిగువ తెలిపిన రెండు రకములుగా నుండును.

## 2.6.1 సరుకు మొత్తమును తిరిగి స్వాధీన పరచుకొనుట: (Complete Repossession)

అమ్మిన వస్తువులను విడగొట్టుటకు వీలు లేనపుడు ఆసరుకును పూర్తిగా తిరిగి స్వాధీన పరచుకొనుట జరుగును. అమ్మిన వస్తువులను తిరిగి స్వాధీన పరచుకొనుటలో కొనుగోలు దారు మరియు అమ్మకపు దారు తమ తమ పుస్తకాలలో ఈ క్రింది క్రమమును పాటించవలెను.

**కొనుగోలు దారు పుస్తకాలలో :**

1 రెండవ పద్ధతి ఆధారంగా చేసుకొని చెల్లించని వాయిదా తేదీ వరకు అవసరమైన అన్ని పద్దులు వ్రాయవలెను.

2. చెల్లించని వాయిదా తేదీన మాత్రము వడ్డీకి మాత్రమే బాకీ పద్దు వ్రాయవలెను. వాయిదా చెల్లింపు పద్దు వ్రాయకూడదు.

3. అమ్మకపుదారు వస్తువును తిరిగి స్వాధీన పరచుకొన్నపుడు అమ్మకపుదారు ఖాతాలోని క్రెడిట్ నిల్వను ఆస్తి ఖాతాకు మళ్ళించి అమ్మకపుదారు ఖాతాను ముగించవలెను.

4. ఆస్తి ఖాతాలో ఇంకా మిగిలివున్న నిల్వను నష్టంగా పరిగణిస్తూ లాభనష్టాల ఖాతాకు మళ్ళించి ఆస్తి ఖాతాను కూడ ముగించవలెను.

**అమ్మకపుదారు పుస్తకాలలో :**

1. వసూలు కాని వాయిదా తేది వరకు అన్ని వాయిదాలకు అవసరమైన పద్దులు మామూలుగానే వ్రాయవలెను.

2. వసూలు కాని వాయిదాలో రావలసిన వడ్డీకి కూడా బాకీ పద్దు వ్రాయవలెను. వాయిదా వసూలు పద్దు వ్రాయకూడదు.

3. కొనుగోలుదారు ఖాతాలోని డెబిట్ నిల్వను "తిరిగి స్వాధీన పరచుకొన్న సరుకు ఖాతా" (Goods Reposessed) కు మళ్ళిస్తూ కొనుగోలు దారు ఖాతాను ముగించవలెను.

4. తిరిగి స్వాధీన పరచుకొన్న సరుకును తగిన విధంగా మరమ్మత్తులు చేయించి, తిరిగి మరొకరికి అమ్మవచ్చును. అలాంటపుడు మరమ్మత్తులు మొదలగు ఖర్చులను "తిరిగి స్వాధీన పరచుకొన్న సరుకు ఖాతాకు డెబిట్ చేయవలెను మరియు అమ్మకపు ధరను క్రెడిట్ చేయవలెను. ఆ సరుకు ఖాతాలోని నిల్వను తిరిగి అమ్మకముపై లాభము లేదా నష్టంగా లాభనష్టాల ఖాతాకు మళ్ళిస్తూ "తిరిగి స్వాధీన పరుచుకొన్న సరుకు ఖాతా"ను ముగించవలెను.

## 2.6.2 అమ్మిన వస్తువులో కొంత భాగమును మాత్రమే తిరిగి స్వాధీన పరచుకొనుట (Partial Repssession)

అమ్మిన వస్తువులను విడగొట్టుటకు వీలైనపుడు చెల్లించని వాయిదాల విషయమై వస్తువులో కొంత భాగమును మాత్రమే తిరిగి స్వాధీన పరచుకొన వచ్చును. ఈ పద్ధతిలో కొనుగోలు దారు మరియు అమ్మకపుదారు పుస్తకాలలో ఈక్రింది క్రమమును పాటించవలెను.

**కొనుగోలు దారు పుస్తకాలలో:**

1. అమ్మకపుదారు వస్తువులో తిరిగి స్వాధీన పరచుకొనే భాగపు "తిరిగి స్వాధీన విలువ" (Repossessed value) నునిర్ణయించే విధానం తెలియచేయబడి వుంటుంది. ఆ విలువతో అమ్మకపుదారు ఖాతాను డెబిట్ చేస్తూ ఆస్తి ఖాతాను క్రెడిట్ చేయవలెను.
2. అమ్మకపుదారు ఖాతా మరియు ఆస్తి ఖాతాలు ముగించబడవు. తిరిగి స్వాధీన పరచుకోకుండా మిగిలిన ఆస్తి మేరకు ఈ రెండు ఖాతాలు కొనసాగించబడును.
3. ఆస్తిలో కొనసాగుతున్న భాగము మేరకు తగ్గించిన విలువ (Written Down Value) ను కనుగొని దానిని ఆస్తి ఖాతా నిల్వగా చూపిస్తూ వ్యత్యాసమును నష్టంగా లాభనష్టాల ఖాతాకు మళ్ళించవలెను.
4. ఆస్తిలో కొనసాగే భాగం మేరకు ఇంకా చెల్లించవలసిన మొత్తము అమ్మకపు దారు ఖాతాలో క్రెడిట్ నిల్వగా కనిపించును.

**అమ్మకపుదారు పుస్తకాలలో:**

1. ఆస్తిలో తిరిగి స్వాధీన పరచుకొనే భాగమునకు నిర్ణయించిన "తిరిగి స్వాధీన విలువతో" "తిరిగి స్వాధీన పరుచుకున్న సరుకు ఖాతా"ను డెబిట్ చేస్తూ, కొనుగోలు దారు ఖాతాను క్రెడిట్ చేయవలెను.
2. సరుకులో తిరిగి స్వాధీన పరచుకొనని భాగము మేరకు ఇంకా రావలసిన మొత్తము కొనుగోలు దారు ఖాతా నిల్వగా కనుపించును.
3. తిరిగి స్వాధీన పరుచుకొన్న సరుకును తగిన మరమ్మత్తులు చేయించి తిరిగి మరొకరికి అమ్మవచ్చును. అలాంటపుడు ఖర్చులను "తిరిగి స్వాధీన పరుచు కొన్న సరుకు ఖాతా"కు డెబిట్ చేస్తూ, అమ్మకపు ధరను క్రెడిట్ చేయవలెను. తిరిగి అమ్మకముపై లాభనష్టాలను లాభనష్టాల ఖాతాకు మళ్ళిస్తూ ఈ ఖాతాను ముగించవలెను.

## 2.6.3 వస్తువుల తిరిగి స్వాధీనంపై నమూనా పద్దులు:

వస్తువును పూర్తిగా తిరిగి స్వాధీన పరుచుకొన్నాలేక పాక్షికంగా తిరిగి స్వాధీన పరుచుకొన్నా అవసరమైన పద్దులులో వ్యత్యాస మేమీ వుండదు. రెండు పార్టీల పుస్తకాలలోను వస్తువుల తిరిగి స్వాధీనానికి సంబంధించిన పద్దులు ఈ క్రింది విధంగా వుండును.

**కొనుగోలుదారు పుస్తకాలలో:**

1. చెల్లించని వాయిదాలో వడ్డీ చెల్లించ వలసినందుకు

| | | | |
|---|---|---|---|
| వడ్డీ ఖాతా | Dr. | xxxxx | |
| To అమ్మకపుదారు ఖాతా | | | xxxxx |

2. తరుగుదలను ఏర్పాటు చేసినందుకు

| | | | |
|---|---|---|---|
| తరుగుదల ఖాతా | Dr. | xxxxx | |
| To ఆస్తి ఖాతా | | | xxxxx |

3. వడ్డీ మరియు తరుగుదల ఖాతాలను ముగించినందుకు

| | | | |
|---|---|---|---|
| లాభనష్టాల ఖాతా | Dr. | xxxxx | |
| To వడ్డీ ఖాతా | | | xxxxx |
| To తరుగుదల ఖాతా | | | xxxxx |

4. అమ్మకపుదారు ఆస్తిని తిరిగి స్వాధీన పరచుకొన్నందుకు

| | | | |
|---|---|---|---|
| అమ్మకపుదారు ఖాతా | Dr. | xxxxx | |
| To ఆస్తి ఖాతా | | | xxxxx |

5. తిరిగి స్వాధీనంపై ఆస్తి ఖాతాలోని నష్టమును రద్దు పరిచినందుకు

| | | | |
|---|---|---|---|
| లాభనష్టాల ఖాతా | Dr. | xxxxx | |
| To ఆస్తి ఖాతా | | | xxxxx |

**అమ్మకపుదారు పుస్తకాలలో:**

1. వసూలు కాని వాయిదా వడ్డీ రావలసినందుకు

| | | | |
|---|---|---|---|
| కొనుగోలుదారు ఖాతా | Dr. | xxxxx | |
| To వడ్డీ ఖాతా | | | xxxxx |

2. వడ్డీ ఖాతాను ముగించినందుకు

| | | | |
|---|---|---|---|
| వడ్డీ ఖాతా | Dr. | xxxxx | |
| To లాభనష్టాల ఖాతా | | | xxxxx |

3. సరుకును తిరిగి స్వాధీన పరచుకొన్నందుకు

| | | | |
|---|---|---|---|
| తిరిగి స్వాధీన పరచుకొన్న సరుకు ఖాతా | Dr. | xxxxx | |
| To కొనుగోలుదారు ఖాతా | | | xxxxx |

4. తిరిగి స్వాధీన పరచుకొన్న సరుకునకు మరమ్మత్తులు చేయించినందుకు

| | | | |
|---|---|---|---|
| తిరిగి స్వాధీన పరచుకొన్న సరుకు ఖాతా | Dr. | xxxxx | |
| To బ్యాంకు ఖాతా | | | xxxxx |

5. తిరిగి స్వాధీన పరచుకొన్న సరుకును మరలా అమ్మినందుకు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr. | xxxxx | |
| To తిరిగి స్వాధీన పరచుకొన్న సరుకు ఖాతా | | | xxxxx |

6. మరలా అమ్మకముపై లాభము లేక నష్టమును లాభనష్టాల ఖాతాకు మళ్ళించినందుకు

(ఎ) లాభమయితే

| | | | |
|---|---|---|---|
| తిరిగి స్వాధీన పరచుకొన్న సరుకు ఖాతా | Dr. | xxxxx | |
| To లాభనష్టాల ఖాతా | | | xxxxx |

(బి) నష్టమయితే

| | | | |
|---|---|---|---|
| లాభనష్టాల ఖాతా | Dr. | xxxxx | |
| To తిరిగి స్వాధీన పరచుకొన్న సరుకు ఖాతా | | | xxxxx |

ఉదా : 4 శ్రీకాంత్ జనవరి 1, 2001న ఒక యంత్రమును కిశోర్ & కో నుండి అద్దె కొనుగోలు పద్ధతిలో కొనుగోలు చేశాడు. దీని నగదు మూల్యం రూ. 20,000. తక్షణ చెల్లింపు రూ. 5,000 మిగిలిన మొత్తమును ప్రతి సంవత్సరాంతములో రూ. 6,000ల చొప్పున మూడు వాయిదాలలో చెల్లించవలెను. అమ్మకపుదారు తనకు రావలసిన మొత్తముపై సంవత్సరమునకు 10% వడ్డీ విధించును. కొనుగోలుదారు ఆస్తి తగ్గుచున్న నిల్వలపై సంవత్సరానికి 10% చొ॥న తరుగుదలను ఏర్పాటు చేయును.

కొనుగోలు దారు మొదటి వాయిదాను చెల్లించినాడు. కాని కొన్ని ఇబ్బందుల వలన రెండవ వాయిదాను చెల్లించలేక పోయాడు. అందుచేత అమ్మకపుదారు యంత్రమును స్వాధీన పరచుకొనిరి. మరమ్మత్తులకు రూ. 1,000లు ఖర్చు చేసి తిరిగి దానిని రూ. 13,000లకు అమ్మె వేయుట జరిగినది.

ఉభయుల పుస్తకాలలో అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

## శ్రీ కాంత్ పుస్తకాలలో

### యంత్రాల ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2001 | | | 2001 | | |
| జ. 1 | To కిశోర్ & కో | 20,000 | డి. 31 | By తరుగుదల | 2,000 |
| | | | | By తేల్చిన నిల్వ | 18,000 |
| | | **20,000** | | | **20,000** |
| 2002 | | | 2002 | | |
| జ. 1 | To తెచ్చిన నిల్వ | 18,000 | డి. 31 | By తరుగుదల | 1,800 |
| | | | | By కిశోర్ & కో | 11,550 |
| | | | | By లాభనష్టాల ఖాతా | 4,650 |
| | | **18,000** | | | **18,000** |

### కిశోర్ & కో ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2001 | | | 2001 | | |
| జ. 1 | To బ్యాంకు | 5,000 | జ. 31 | By యంత్రాలు | 20,000 |
| డి. 31 | To బ్యాంకు | 6,000 | డి.31 | By వడ్డీ 15,000×10/100 | 1,500 |
| | To తేల్చిననిల్వ | 10,500 | | | |
| | | **21,500** | | | **21,500** |
| 2002 | | | 2002 | | |
| డి. 31 | To యంత్రాలు | 11,550 | జ. 1 | By తెచ్చిన నిల్వ | 10,500 |
| | | | | By వడ్డీ 10,500×10/100 | 1,050 |
| | | **11,550** | | | **11,550** |

**కిశోర్ & కో పుస్తకాలలో**
**శ్రీకాంత్ ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2001 | | | 2001 | | |
| జ. 1 | To అమ్మకాలు | 20,000 | జ. 1 | By బ్యాంకు | 5,000 |
| డి. 31 | To వడ్డీ 15,000 × 10/100 | 1,500 | డి.31 | By బ్యాంకు | 6,000 |
| | | | | By తేల్చిన నిల్వ | 10,500 |
| | | 21,500 | | | 21,500 |
| 2002 | | | 2002 | | |
| జ. 1 | To తెచ్చిన నిల్వ | 10,500 | డి.31 | By తిరిగి స్వాధీన పరుచుకొన్న సరుకు | 11,550 |
| డి. 31 | To వడ్డీ 10,500 × 10/100 | 1,050 | | | |
| | | 11,550 | | | 11,550 |

**తిరిగి స్వాధీన పరచుకొన్న సరుకు ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2002 | | | 2002 | | |
| డి. 31 | To శ్రీకాంత్ | 11,550 | డి. 31 | By బ్యాంకు | 13,000 |
| | To బ్యాంకు - మరమ్మత్తులు | 1,000 | | | |
| | To లాభనష్టాల ఖాతా | 450 | | | |
| | | 13,000 | | | 13,000 |

**ఉదా 5:** నవీన్ స్టోర్స్ వారు జనవరి 1, 2001న వినోద్ అండ్ కో వారి నుండి 5 యంత్రములను అద్దె కొనుగోలు పద్ధతిలో కొనుగోలు చేశారు. ఒక్కొక్క యంత్రము నగదు మూల్యం రూ. 20,000 చెల్లింపు షరతులు ఈ క్రింది విధంగా వున్నవి.

(ఎ) నగదు మూల్యంలో 20% తక్షణ చెల్లింపు

(బి) నగదు మూల్యంలో 20% + 8% వడ్డీ చొప్పున 4 వార్షిక వాయిదాలలో చెల్లింపు.

కొనుగోలుదారు యంత్రాల తగ్గుచున్న నిల్వలపై 10% చొ॥న తరుగుదలను ఏర్పాటు చేయును. 2002, డిసెంబర్ 31 నాటి వాయిదాను కొనుగోలుదారు చెల్లించలేకపోయినందున అమ్మకపుదారు మూడు యంత్రాలను వదలి వేసి రెండు యంత్రాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. స్థిరవాయిదాలలో 10% చొ॥న తరుగుదలను ఏర్పాటు చేస్తూ ఈ రెండు యంత్రాల తిరిగి స్వాధీన విలువను నిర్ణయించడమైనది.

**జవాబు :**

**కొనుగోలుదారు పుస్తకాలలో**

**3 యంత్రాల ఖాతా నిల్వ గణన**

| | |
|---|---|
| 1.1.2001న 3 యంత్రాల ఖరీదు | రూ. 60,000 |
| Less: 31.12.2001 వరకు తరుగుదల | |
| 60,000 × 10/100 | 6,000 |
| 1.1.2002న తగ్గించిన విలువ | 54,000 |
| Less: 31.12.2002 నాటికి తరుగుదల | |
| 54,000 × 10/100 | 5,400 |
| 31.12.2002న యంత్రాల ఖాతా నిల్వ | 48,600 |

**అమ్మకపుదారు పుస్తకాలలో**

**2 యంత్రాల తిరిగి స్వాధీన విలువ**

| | |
|---|---|
| 1.1.2001న రెండు యంత్రాల ఖరీదు | రూ. 40,000 |
| Less:31.12.2001 వరకు తరుగుదల | |
| 40,00 × 10/100 | 4,000 |
| 1.1.2002న తగ్గించిన విలువ | 36,000 |
| Less:31.12.2002 వరకు తరుగుదల | |
| 40,000 × 10/100 | 4,000 |
| 31.12.2002న 2యంత్రాల తిరిగి స్వాధీనవిలువ | 32,000 |

## నవీన్ స్టోర్సు పుస్తకాలలో

### యంత్రాల ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2001 | | | 2001 | | |
| జ. 1 | To వినోద్ & కో | 1,00,000 | డి. 31 | By తరుగుదల 1,00,000×10/100 | 10,000 |
| | | | | By తేల్చిన నిల్వ | 90,000 |
| | | 1,00,000 | | | 1,00,000 |
| 2002 | | | 2002 | | |
| జ. 1 | To తెచ్చిన నిల్వ | 90,000 | డి. 31 | By తరుగుదల 90,000×10/100 | 9,000 |
| | | | | By వినోద్ & కో | 32,000 |
| | | | | By లాభనష్టాల ఖాతా | 400 |
| | | | | By తేల్చిన నిల్వ | 4,860 |
| | | 90,000 | | | 90,000 |

### వినోద్ & కో ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2001 | | | 2001 | | |
| జ. 1 | To బ్యాంకు | 20,000 | జ. 1 | By యంత్రాలు | 1,00,000 |
| డి. 31 | To బ్యాంకు (20,000+6,400) | 26,400 | డి.31 | By వడ్డీ 80,000×8/100 | 6,400 |
| | To తేల్చిన నిల్వ | 60,000 | | | |
| | | 1,06,400 | | | 1,06,400 |
| 2002 | | | 2002 | | |
| డి. 31 | To యంత్రాలు | 32,000 | జ. 1 | By తెచ్చిన నిల్వ | 60,000 |
| | To తేల్చిన నిల్వ | 32,800 | డి.31 | By వడ్డీ 60,000×8/100 | 4,800 |
| | | 64,800 | | | 64,800 |

**వినోద్ & కో పుస్తకాలలో**
**నవీన్ స్టోర్సు ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2001 | | | 2001 | | |
| జ. 1 | To అమ్మకాలు | 1,00,000 | జ. 1 | By బ్యాంకు | 20,000 |
| డి. 31 | To వడ్డీ 80,000 × 8/100 | 6,400 | డి.31 | By బ్యాంకు | 26,400 |
| | | | | By తేల్చిన నిల్వ | 60,000 |
| | | **1,06,400** | | | **1,06,400** |
| 2002 | | | 2002 | | |
| జ. 1 | To తెచ్చిన నిల్వ | 60,000 | డి. 31 | By తిరిగి స్వాధీన పరుచుకొన్న సరుకు | 32,000 |
| డి. 31 | To వడ్డీ 60,000 × 8/100 | 4,800 | | By తేల్చిన నిల్వ | 32,800 |
| | | **64,800** | | | **64,800** |

**తిరిగి స్వాధీన పరచుకొన్న సరుకు ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2002 | | | 2002 | | |
| డి. 31 | To నవీన్ స్టోర్సు | 3,200 | డి. 31 | By తేల్చిన నిల్వ | 32,000 |

## 2.7 స్వల్ప విలువ కలిగిన వస్తువుల విషయంలో ఖాతాల నిర్వహణ:

ఒక అమ్మకపుదారు స్వల్ప విలువ కలిగిన వివిధ రకాలైన వస్తువులను అనేక మంది ఖాతాదారులకు అద్దె కొనుగోలు పద్ధతిపై అమ్మవచ్చును. అలాంటపుడు ప్రతి ఖాతాదారుని పేరుతోను ప్రత్యేక ఖాతాను యేర్పాటు చేయుట సాధ్యపడదు. "అద్దె కొనుగోలు అమ్మకాల పుస్తకము"ను తయారు చేసి అందులో వివిధ ఖాతాదార్ల పేర్లు, అమ్మిన సరుకు నగదు మూల్యం, అద్దె కొనుగోలు మూల్యం, తక్షణ చెల్లింపు, చెల్లించవలసిన వాయిదాల సంఖ్య, వసూలైన వాయిదాలు, రావలసిన మరియు వసూలు కాని వాయిదాలు మొదలగు వివరాలను వ్రాస్తారు. వాయిదాలు వసూలు కానందున తిరిగి స్వాధీనం చేసుకొన్న సరుకు వివరాలను కూడ ఈ పుస్తకంలో రికార్డు చేయుదురు. ఇటువంటి సందర్భంలో అమ్మకపుదారు తన పుస్తకాలలో "అద్దె కొనుగోలు వర్తకపు ఖాతా"ను తయారు చేసి ఈ వ్యవహారాలపై లాభనష్టాలను కనుగొనుట జరుగును. ఈ పద్ధతిలో అద్దె కొనుగోలు వ్యవహారాలకు అమ్మకపుదారు పుస్తకాలలో ఈక్రింది చిట్టా పద్దులు అవసరమగును.

1. సంవత్సర ప్రారంభంలో గడువు ముగిసినా ఇంకా వసూలుకాని వాయిదాలకు

| | | | |
|---|---|---|---|
| అద్దె కొనుగోలు వర్తకపు ఖాతా | Dr. | xxxxx | |
| To రావలసిన వాయిదాల ఖాతా / ఋణగ్రస్తుల ఖాతా | | | xxxxx |

2. సంవత్సర ప్రారంభంలో గడువు ముగియని వాయిదాల విషయంలో ఖాతాదారుల వద్ద నిల్వ వున్న సరుకునకు

| | | | |
|---|---|---|---|
| అద్దె కొనుగోలు వర్తకపు ఖాతా | Dr. | xxxxx | |
| To అద్దె కొనుగోలు సరుకు నిల్వ ఖాతా (అద్దె కొనుగోలు మూల్యంతో) | | | xxxxx |

3. సంవత్సరంలో అద్దె కొనుగోలు పద్ధతిలో అమ్మిన సరుకునకు

| | | | |
|---|---|---|---|
| అద్దె కొనుగోలు వర్తకపు ఖాతా | Dr. | xxxxx | |
| To అద్దె కొనుగోలుపై అమ్మిన సరుకు ఖాతా (అద్దె కొనుగోలు మూల్యంతో) | | | xxxxx |

4. సంవత్సరంలో వసూలైన వాయిదాలకు

| | | | |
|---|---|---|---|
| నగదు ఖాతా | Dr. | xxxxx | |
| To అద్దె కొనుగోలు వర్తకపు ఖాతా | | | xxxxx |

5. వాయిదాలు చెల్లించనందున తిరిగి స్వాధీనం చేసుకున్న సరుకునకు

| | | | |
|---|---|---|---|
| తిరిగి స్వాధీనం చేసుకొన్న సరుకు ఖాతా | Dr. | xxxxx (అంచనా విలువతో) | |
| To అద్దె కొనుగోలు వర్తకపు ఖాతా | | | xxxxx |

6. సంవత్సరాంతంలో గడువు ముగిసినా ఇంకా వసూలు కాని వాయిదాలకు

| | | | |
|---|---|---|---|
| రావలసిన వాయిదాల ఖాతా / ఋణగ్రస్తుల ఖాతా | Dr. | xxxxx | |
| To అద్దె కొనుగోలు వాయిదా ఖాతా | | | xxxxx |

7. సంవత్సరాంతంలో గడువు ముగియని వాయిదాల విషయంలో ఖాతాదారుల వద్ద నిల్వ వున్న సరుకునకు

| | | | |
|---|---|---|---|
| అద్దె కొనుగోలు సరుకు నిల్వ ఖాతా | Dr. | (అద్దె కొనుగోలు మూల్యంతో) | |
| To అద్దె కొనుగోలు వర్తకపు ఖాతా | | | |

**గమనిక:** సంవత్సర ప్రారంభంలో అద్దె కొనుగోలు సరుకు నిల్వ, అద్దె కొనుగోలుపై అమ్మిన సరుకు మరియు సంవత్సరాంతములో అద్దె కొనుగోలు సరుకు నిల్వ అనే మూడు వ్యవహారములు అద్దె కొనుగోలు ధరలలో వ్రాయబడును. అద్దె కొనుగోలు ధర నగదు ధర కంటె నిర్ణీత శాతము ఎక్కువగా వుండును. ఈ హెచ్చు మొత్తమునే "లోడింగ్" (Loading) అందురు. మూడు వ్యవహారములులోని లోడింగ్‌ను సర్దుబాటు చేసిన తరువాతనే లాభనష్టాలను తేల్చుటకు వీలగును. లోడింగ్ సర్దుబాటు పద్దులు ఈ క్రింది విధంగా వుండును.

8. ప్రారంభ సరుకు విలువలోని లోడింగ్‌ను సర్దుబాటు చేయుటకు

| | | | |
|---|---|---|---|
| సరుకు నిల్వ నిధి ఖాతా | Dr. | ××××× | |
| To అద్దె కొనుగోలు వర్తకపు ఖాతా | | | ××××× |

9. అద్దె కొనుగోలు పై అమ్మిన సరుకు విలువలోని లోడింగ్‌ను సర్దుబాటు చేయుటకు

| | | | |
|---|---|---|---|
| అద్దె కొనుగోలు పై అమ్మిన సరుకు ఖాతా | Dr. | ××××× | |
| To అద్దె కొనుగోలు వర్తకపు ఖాతా | | | ××××× |

10. ముగింపు సరుకు విలువలోని లోడింగ్‌ను సర్దుబాటు చేయుటకు

| | | | |
|---|---|---|---|
| అద్దె కొనుగోలు వర్తకపు ఖాతా | Dr. | ××××× | |
| To సరుకు నిల్వ నిధి ఖాతా | | | ××××× |

11. అద్దె కొనుగోలు వర్తకముపై లాభనష్టాలకు

(ఎ) లాభమైతే

| | | | |
|---|---|---|---|
| అద్దె కొనుగోలు వర్తకపు ఖాతా | Dr. | ××××× | |
| To లాభ నష్టాల ఖాతా | | | ××××× |

(బి) నష్టమైతే

| | | | |
|---|---|---|---|
| లాభనష్టాల ఖాతా | Dr. | ××××× | |
| To అద్దె కొనుగోలు వర్తకపు ఖాతా | | | ××××× |

12. అద్దె కొనుగోలుపై అమ్మిన సరుకు ఖాతాను ముగించినందుకు

| | | | |
|---|---|---|---|
| అద్దె కొనుగోలు పై అమ్మిన సరుకు ఖాతా | Dr. | ××××× | |
| To కొనుగోలు ఖాతా / వర్తకపు ఖాతా | | | ××××× |

**అద్దె కొనుగోలు వర్తకపు ఖాతా నమూనా**

| | | | |
|---|---|---|---|
| To రావలసిన వాయిదాలు / ఋణగ్రస్తులు (ప్రారంభంలో) | xxxxx | By సరుకు నిల్వ నిధి (ప్రారంభ సరుకులో లోడింగ్) | xxxxx |
| To అద్దె కొనుగోలు సరుకు నిల్వ (ప్రారంభంలో) | xxxxx | By తిరిగి స్వాధీనం చేసుకొన్న సరుకు | xxxxx |
| To అద్దెకొనుగోలుపై అమ్మిన సరుకు | xxxxx | By అద్దె కొనుగోలుపై అమ్మిన సరుకు (అమ్మిన సరుకులో లోడింగ్) | xxxxx |
| To సరుకు నిల్వ నిధి (ముగింపు సరుకు విలువలో లోడింగ్) | xxxxx | By రావలసిన వాయిదాలు / ఋణగ్రస్తులు (ముగింపులో) | xxxxx |
| To లాభనష్టాల ఖాతా (లాభము) | xxxxx | By అద్దె కొనుగోలు సరుకు నిల్వ (ముగింపులో) | xxxxx |
| | | By లాభనష్టాల ఖాతా (నష్టము) | xxxxx |
| | xxxxx | | xxxxx |

**ఉదా: 6** రఘునాథ్ & కో వారు సరుకును ఖరీదుపై 50% లాభం వుండునట్లుగా అమ్మకపు ధరను నిర్ణయించి అద్దె కొనుగోలు పద్ధతిపై సరుకును అమ్ముచుందురు. 2003వ సంవత్సరమునకు వారి "అద్దె కొనుగోలు పై అమ్మకాల పుస్తకం"లో ఈ క్రింది వివరాలు లభ్యమగుచున్నవి.

| | |
|---|---|
| 1.1.2003న అద్దె కొనుగోలు సరుకు నిల్వ (అమ్మకపు ధర) | 9,000 |
| 1.1.2003న రావలసిన వాయిదాలు | 5,000 |
| సంవత్సరంలో అద్దె కొనుగోలుపై అమ్మిన సరుకు (అమ్మకపు ధర) | 87,000 |
| సంవత్సరంలో వసూలైన వాయిదాలు | 60,000 |
| తిరిగి స్వాధీనం చేసుకొన్న సరుకు (బకాయి పడిన వాయిదాలు రూ. 2,000) అంచనా విలువ | 500 |
| 31.12.2003న అద్దె కొనుగోలు సరుకు నిల్వ (అమ్మకపు ధర) | 30,000 |
| 31.12 2003న రావలసిన వాయిదాలు | 9,000 |

2003వ సంవత్సరమునకు ఆర్జించిన లాభనష్టాలను తెలియజేస్తూ రఘునాథ్ & కో వారి పుస్తకాలలో అద్దె కొనుగోలు వర్తకపు ఖాతాను తయారు చేయండి.

**రఘునాథ్ & కో పుస్తకాలలో**

**అద్దె కొనుగోలు వర్తకపు ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2003 | | | 2003 | | |
| జ. 1 | To రావలసిన వాయిదాలు | 5,000 | జ. 1 | By సరుకు నిల్వ నిధి (ప్రారంభం) | 3,000 |
| | To అద్దె కొనుగోలు సరుకు నిల్వ | 9,000 | డి.31 | By నగదు | 60,000 |
| | To అద్దె కొనుగోలుపై అమ్మిన సరుకు | 87,000 | | By తిరిగి స్వాధీనం చేసుకొన్న సరుకు | 500 |
| | To సరుకు నిల్వ నిధి (ముగింపు) | 10,000 | | By అద్దె కొనుగోలుపై అమ్మిన సరుకు (లోడింగ్) | 29,000 |
| | To లాభనష్టాల ఖాతా -(లాభం) | 20,500 | | By రావలసిన వాయిదాలు | 9,000 |
| | | | | By అద్దె కొనుగోలు సరుకునిల్వ | 30,000 |
| | | **1.31.500** | | | **1,31,500** |

**గమనిక:** అమ్మకపు ధరను ఖరీదుపై 50% లాభమును కలిపి నిర్ణయించుట జరిగినది. ప్రారంభ సరుకు, ముగింపు సరుకు మరియు సంవత్సరంలో అద్దె కొనుగోలు పై అమ్మిన సరుకు అనే మూడు అంశములు అమ్మకపు ధర ప్రకారము నమోదయి వున్నవి. అందుచేత ఆయా అంశములలో కలిసి యున్న అధిక మొత్తములను “లోడింగ్” అనే పేరుతో సర్దుబాటు చేయవలెను. లోడింగ్‌ను ఈ క్రింది విధంగా గణన చేయవచ్చును.

ఖరీదు రూ. 100 లు అయితే లోడింగ్ రూ. 50

మరియు అమ్మకపుధర 100+50 రూ.150

అమ్మకపు ధరలో లోడింగ్ నిష్పత్తి = 50/150 = 1/3

ఈ నిష్పత్తి ప్రకారం గణన చేయగా

ప్రారంభ సరుకు విలువలో లోడింగ్ 9,000 ×1/3 = రూ.3,000

అద్దె కొనుగోలుపై అమ్మిన సరుకు విలువల

లోడింగ్ 87,000 × 1/3 = రూ. 29,000

ముగింపు సరుకు విలువలో లోడింగ్= 30,000 × 1/3 =రూ. 10,000

## 2.8 వాయిదా కొనుగోలు పద్ధతి (Instalment Purchase System)

వాయిదా కొనుగోలు పద్ధతి దాదాపు అద్దె కొనుగోలు పద్ధతి వంటిదే కాని కొనుగోలుదారు ఏ వాయిదా మొత్తమునైనా చెల్లించకపోతే అమ్మిన వస్తువును తిరిగి స్వాధీన పరచుకొనే వీలు వాయిదా కొనుగోలు పద్ధతిలో వుండదు. అమ్మకపుదారు తనకు రావలసిన మొత్తమును కోర్టు ద్వారా రాబట్టు కొనవలసినదే కాని, వస్తువులను తిరిగి స్వాధీన పరచుకొనే హక్కును కలిగియుండదు.

**2.9 అద్దె కొనుగోలు మరియు వాయిదా కొనుగోలు పద్ధతుల మధ్య వ్యత్యాసములు :**

| అద్దె కొనుగోలు పద్ధతి | వాయిదా కొనుగోలు పద్ధతి |
|---|---|
| **1. కాంట్రాక్టు స్వభావము** | |
| ఇది వస్తువును అద్దెకు ఇచ్చుటకు సంబంధించిన ఒప్పందము. | ఇది వస్తువు కొనుగోలుకు సంబంధించిన ఒప్పందము. |
| **2. స్వత్వ హక్కు** | |
| ఈ పద్ధతిలో అమ్మిన వస్తువుపై స్వత్వహక్కు చివరి వాయిదా హక్కు చెల్లించే వరకు అమ్మకపుదారుకే వుండును. | కొనుగోలు ఒప్పందం జరిగిన వెంటనే అమ్మిన వస్తువుపై స్వత్వ కొనుగోలుదారుకు సంక్రమించును. |
| **3. తిరిగి స్వాధీనము** | |
| కొనుగోలుదారు ఏ వాయిదా నైనా చెల్లించకపోతే అమ్మకపుదారు ఆ వస్తువును తిరిగి స్వాధీనం చేసుకొనవచ్చును. | కొనుగోలుదారు ఏ వాయిదానైనా చెల్లించకపోతే అమ్మకపుదారు మొత్తమును చట్టరీత్యా వసూలు చేసుకొనే చర్యలను పాటించవలెనే గాని, వస్తువును తిరిగి స్వాధీన పరుచుకొన జాలడు. |
| **4. సరుకు వాపసు** | |
| కొనుగోలుదారు మిగతా వాయిదాలను చెల్లించుటకు ఇష్టపడక పోతే కొన్న వస్తువును అమ్మకపుదారుకు వాపసు చేయవచ్చును. | అమ్మకపుదారు విషయంలో ఏదైనా తప్పిదం వుంటే తప్ప కొనుగోలు దారు వస్తువును వాపసు చేయజాలడు. |
| **5. వస్తువును అమ్మేహక్కు** | |
| చివరి వాయిదా చెల్లించే వరకు కొనుగోలు దారు వస్తువును మరొకరికి అమ్ముటకుగాని, తాకట్టు పెట్టుటకుగాని లేక నాశనం చేయుటకుగాని హక్కును కలిగియుండడు. | అన్ని వాయిదాలు చెల్లించియుండకపోయినా కొనుగోలుదారు వస్తువును మరొకరికి అమ్మవచ్చును లేదా తాకట్టు పెట్ట వచ్చును లేదా నాశనం చేయవచ్చును. |

## 2.10 వాయిదాల విశ్లేషణ:

వాయిదా కొనుగోలు పద్ధతిలో వాయిదాల విశ్లేషణ అద్దె కొనుగోలు పద్ధతిలో వలెనే వుండును. నగదు మూల్యము, వాయిదా కొనుగోలు మూల్యము, తక్షణ చెల్లింపు, వాయిదా మొత్తములో అసలు + వడ్డీ, వాయిదాల సంఖ్య మొదలగు అంశాల విషయంలో వ్యత్యాసమేమీ వుండదు. నగదు మూల్యంలో తక్షణ చెల్లింపు పోను మిగతా మొత్తమును ఒప్పందము ప్రకారము వడ్డీతో సహా నిర్ణీత వాయిదాలలో చెల్లించవలసి యుండును.

## 2.11 వాయిదా కొనుగోలు పద్ధతిలో ఖాతాల నిర్వహణ:

అమ్మిన వస్తువుపై స్వత్వ హక్కు కొనుగోలు ఒప్పందము జరిగిన వెంటనే కొనుగోలు దారుకు సంక్రమించును కనుక దానికి తగినట్లుగానే వస్తువు నగదు మూల్యము మరియు మొత్తము వడ్డీకి ఒప్పందము తేదీననే బాకీపద్దు వ్రాయుట జరుగును. ఆ తరువాత తక్షణ చెల్లింపు మరియు వాయిదా చెల్లింపులకు పద్దులు వ్రాయబడును. వాయిదా కొనుగోలు పద్ధతిలో కొనుగోలుదారు మరియు అమ్మకపుదారు పుస్తకాలలో ఈ క్రింది ఖాతాలు అవసరమగును.

**కొనుగోలుదారు పుస్తకాలలో**

1. ఆస్తి ఖాతా
2. అమ్మకపుదారు ఖాతా
3. వడ్డీ అనామత్తు ఖాతా
4. వడ్డీ ఖాతా
5. తరుగుదల ఖాతా

**అమ్మకపు దారు పుస్తకాలలో**

1. కొనుగోలు దారు ఖాతా
2. వడ్డీ అనామత్తు ఖాతా
3. వడ్డీ ఖాతా

**2.11.1 పైన తెలిపిన వివిధ ఖాతాలను తయారు చేయుటకు వీలుగా రెండు పార్టీల పుస్తకాలలోను అవసరమైన చిట్టాపద్దులు ఈ క్రింది విధంగా వుండును.**

**కొనుగోలు దారు పుస్తకాలలో నమూనా పద్దులు**

**I కొనుగోలు ఒప్పందము జరిగిన తేదీన ఈ క్రింది రెండు పద్దులు అవసరమగును.**

| | | | | |
|---|---|---|---|---|
| (ఎ) | ఆస్తిని కొన్నందుకు | | | |
| | ఆస్తి ఖాతా (నగదు మూల్యం) | Dr. | xxxxx | |
| | వడ్డీ అనామతు ఖాతా (మొత్తం వడ్డీ) | Dr. | | xxxxx |
| | To అమ్మకపుదారు ఖాతా (నగదుమూల్యం +మొత్తం వడ్డీ) | | | xxxxx |
| (బి) | తక్షణ చెల్లింపు చేసినందుకు | | | |
| | అమ్మకపుదారు ఖాతా | Dr. | xxxxx | |
| | To బ్యాంకు ఖాతా | | | xxxxx |

**II. ప్రతి వాయిదా గడువు తేదీన ఈ క్రింది పద్దులు అవసరమగును.**

| | | | | |
|---|---|---|---|---|
| (ఎ) | వాయిదా మొత్తమును చెల్లించినందుకు | | | |
| | అమ్మకపుదారు ఖాతా | Dr. | xxxxx | |
| | To బ్యాంకు ఖాతా | | | xxxxx |
| (బి) | వాయిదా వడ్డీని సర్దుబాటు చేసినందుకు | | | |
| | వడ్డీ ఖాతా | Dr. | xxxxx | |
| | To వడ్డీ అనామత్తు ఖాతా | | | xxxxx |
| (సి) | ఆస్తిపై తరుగుదలను ఏర్పాటు చేసినందుకు | | | |
| | తరుగుదల ఖాతా | Dr. | xxxxx | |
| | To ఆస్తి ఖాతా | | | xxxxx |
| (డి) | వడ్డీ మరియు తరుగుదల ఖాతాలను ముగించినందుకు | | | |
| | లాభనష్టాల ఖాతా | Dr. | xxxxx | |
| | To వడ్డీ ఖాతా | | | xxxxx |
| | To తరుగుదల ఖాతా | | | xxxxx |

ఆస్తి ఖాతా తరుగుదల పోను నిల్వ తేల్చబడుచుండును. అమ్మకపుదారు ఖాతా మరియు వడ్డీ అనామత్తు ఖాతాలు క్రమంగా నిల్వలు తగ్గుచూ చివరి వాయిదా తేదీకి పూర్తిగా రద్దు అగును. వడ్డీ మరియు తరుగుదల ఖాతా నిల్వలు ఎప్పటికప్పుడు ముగించబడును.

**అమ్మకపు దారు పుస్తకాలలో నమూనా పద్దులు**

**I. అమ్మకపు ఒప్పందము జరిగిన తేదీన ఈ క్రింది రెండు పద్దులు అవసరమగును.**

(ఎ) వాయిదా కొనుగోలుపై సరుకును అమ్మినందుకు

| | | | |
|---|---|---|---|
| కొనుగోలుదారు ఖాతా | Dr. | (నగదు మూల్యం + మొత్తం వడ్డీ) | |
| To అమ్మకాల ఖాతా | | | (నగదు మూల్యం) |
| To వడ్డీ అనామత్తు ఖాతా | | | (మొత్తం వడ్డీ) |

(బి) తక్షణ చెల్లింపు వసూలైనందుకు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr. | xxxxx | |
| To కొనుగోలుదారు ఖాతా | | | xxxxx |

**II. ప్రతి వాయిదా గడువు తేదీన ఈక్రింది పద్దులు అవసరమగును.**

(ఎ) వాయిదా మొత్తం వసూలైనందుకు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr. | xxxxx | |
| To కొనుగోలుదారు ఖాతా | | | xxxxx |

(బి) వాయిదా వడ్డీని సర్దుబాటు చేసినందుకు

| | | | |
|---|---|---|---|
| వడ్డీ అనామత్తు ఖాతా | Dr. | xxxxx | |
| To వడ్డీ ఖాతా | | | xxxxx |

(సి) వడ్డీ ఖాతాను ముగించినందుకు

| | | | |
|---|---|---|---|
| వడ్డీ ఖాతా | Dr. | xxxxx | |
| To లాభనష్టాల ఖాతా | | | xxxxx |

కొనుగోలుదారు ఖాతా మరియు వడ్డీ అనామత్తు ఖాతా నిల్వలు క్రమంగా తగ్గుచూ చివరి వాయిదాతో ముగించబడును. వడ్డీ ఖాతా ఎప్పటి కప్పుడు ముగించబడును.

**ఉదా: 7** అశోక్ అనే వ్యక్తి 2001 జనవరి 1న జయా ఆటో ట్రేడర్స్ నుండి వాయిదా కొనుగోలు పద్ధతిపై ఒక మోటారు వ్యాన్‌ను కొనుగోలు చేయుట జరిగినది. ఒప్పందంపై సంతకాలు చేయునపుడు రూ. 10,000లు చెల్లించి మిగిలిన మొత్తమును మూడు వార్షిక వాయిదాలలో వాయిదా 1 కి రూ. 10,000ల చొప్పున చెల్లించవలెను. వ్యాన్ నగదు ధర రూ. 37,250. జయా ఆటో ట్రేడర్స్ వారు రావలసిన మొత్తాలపై సంవత్సరానికి 5% చొప్పున వడ్డీని విధిస్తారు. అశోక్ వ్యాన్‌పై తగ్గుచున్న నిల్వల పద్ధతిలో 10% చొప్పున తరుగుదలను ఏర్పాటు చేయును.

ఇరువురి పుస్తకాలలోను అన్ని సంవత్సరాలకు అవసరమైన చిట్టాపద్దులు వ్రాసి తగిన ఆవర్జా ఖాతాలను చూపించండి.

**జవాబు :**

**వాయిదాల విశ్లేషణ**

| వాయిదా సంఖ్య | వాయిదా తేది | వాయిదాకు పూర్వం మూల్యం నిల్వ | వాయిదా మొత్తము | వాయిదా అసలు | వడ్డీ 80% | వాయిదా తర్వాత మూల్యం నిల్వ | తరుగుదల | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | ఆస్తి ఖరీదు | వార్షిక తరుగుదల | ఆస్తి తగ్గించిన విలువ |
| తక్షణ చెల్లింపు | 1-1-2001 | 37250 | 10000 | 10000 | - | 27250 | - | - | - |
| 1 | 31-12-2000 | 27250 | 10000 | 8637 | 1363 | 18613 | 37250 | 3725 | 33525 |
| 2 | 31-12-2001 | 18613 | 10000 | 9069 | 931 | 9544 | 33525 | 3353 | 30172 |
| 3 | 31-12-2002 | 9544 | 10000 | 9544 | 456 | - | 30172 | 3017 | 27155 |
| | | మొత్తము | **40000** | **37250** | **2750** | | | | |

**అశోక్ పుస్తకాలలో చిట్టా పద్దులు**

| తేది 2001 | వివరాలు | | ఆ.పు సంఖ్య | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|---|---|---|
| జ. 1 | (ఎ) మోటారు వ్యాన్ ఖాతా | Dr | | 37,250 | |
| | వడ్డీ అనామతు ఖాతా | Dr. | | 2,750 | |
| | To జయా ఆటో ట్రేడర్స్ ఖాతా | | | | 40,000 |
| | (వాయిదా కొనుగోలుపై వ్యాన్ కొన్నందుకు) | | | | |
| | (బి) జయా ఆటో ట్రేడర్స్ ఖాతా | Dr | | 10,000 | |
| | To బ్యాంకు ఖాతా | | | | 10,000 |
| | (తక్షణ చెల్లింపు చేసినందుకు) | | | | |
| 2001 డి. 31 | (ఎ) జయా ఆటో ట్రేడర్స్ ఖాతా | Dr | | 10,000 | |
| | To బ్యాంకు ఖాతా | | | | 10,000 |
| | (మొదటి వాయిదా చెల్లించినందుకు) | | | | |

| | | | | |
|---|---|---|---|---|
| | (బి) వడ్డీ ఖాతా | Dr | 1,363 | |
| | To వడ్డీ అనామత్తు ఖాతా | | | 1,363 |
| | (మొదటి వాయిదా వడ్డీని సర్దుబాటు చేసినందుకు | | | |
| | (సి) తరుగుదల ఖాతా | Dr | 3,725 | |
| | To మోటారు వ్యాన్ ఖాతా | | | 3,725 |
| | (తరుగుదలను ఏర్పాటు చేసినందుకు) | | | |
| | (డి) లాభనష్టాల ఖాతా | Dr | 5,088 | |
| | To వడ్డీ ఖాతా | | | 1,363 |
| | To తరుగుదల ఖాతా | | | 3,725 |
| | (వడ్డీ మరియు తరుగుదల ఖాతాలను ముగించినందుకు) | | | |
| 2002 డి.31 | (ఎ) జయా ఆటో ట్రేడర్స్ ఖాతా | Dr | 10,000 | |
| | To బ్యాంకు ఖాతా | | | 10,000 |
| | (రెండవ వాయిదా చెల్లించినందుకు) | | | |
| | (బి) వడ్డీ ఖాతా | Dr | 931 | |
| | To వడ్డీ అనామత్తు ఖాతా | | | 931 |
| | (రెండవ వాయిదా వడ్డీని సర్దుబాటు చేసినందుకు) | | | |
| | (సి) తరుగుదల ఖాతా | Dr | 3,353 | |
| | To మోటార్ వ్యాన్ ఖాతా | | | 3,353 |
| | (తరుగుదల ఏర్పాటు చేసినందుకు) | | | |
| | (డి) లాభనష్టాల ఖాతా | Dr | 4,284 | |
| | To వడ్డీ ఖాతా | | | 931 |
| | To తరుగుదల ఖాతా | | | 3,353 |
| | (వడ్డీ మరియు తరుగుదల ఖాతాలను ముగించినందుకు) | | | |
| 2003 డి. 31 | (ఎ) జయా ఆటో ట్రేడర్స్ ఖాతా | Dr | 10,000 | |
| | To బ్యాంకు ఖాతా | | | 10,000 |
| | (మూడవ వాయిదా చెల్లించినందుకు) | | | |
| | (బి) వడ్డీ ఖాతా | Dr | 456 | |
| | To వడ్డీ అనామత్తు ఖాతా | | | 456 |
| | (మూడవ వాయిదా వడ్డీని సర్దుబాటు చేసినందుకు) | | | |
| | (సి) తరుగుదల ఖాతా | Dr | 3,017 | |
| | To మోటారు వ్యాన్ ఖాతా | | | 3,017 |
| | (తరుగుదలను ఏర్పాటు చేసినందుకు) | | | |
| | (డి) లాభనష్టాల ఖాతా | Dr | 3,473 | |
| | To వడ్డీ ఖాతా | | | 456 |
| | To తరుగుదల ఖాతా | | | 3,017 |
| | (వడ్డీ మరియు తరుగుదల ఖాతాలను ముగించినందుకు) | | | |

## అశోక్ పుస్తకాలలో ఆవర్జా ఖాతాలు

### మోటార్ వ్యాన్ ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2001 | | | 2001 | | |
| జ. 1 | To జయా ఆటో ట్రేడర్స్ | 37,250 | డి. 31 | By తరుగుదల | 3,725 |
| | | | | By తేల్చిన నిల్వ | 33,525 |
| | | **37,250** | | | **37,250** |
| 2002 | | | 2002 | | |
| జ. 1 | To తెచ్చిన నిల్వ | 33,525 | డి. 31 | By తరుగుదల | 3,353 |
| | | | | By తేల్చిన నిల్వ | 30,172 |
| | | **33,525** | | | **33,525** |
| 2003 | | | 2003 | | |
| జ. 1 | To తెచ్చిన నిల్వ | 30,172 | డి. 31 | By తరుగుదల | 3,017 |
| | | | | | 27,155 |
| | | **30,172** | | | **30,172** |

### జయా ఆటో ట్రేడర్స్ ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2001 | | | 2001 | | |
| జ. 1 | To బ్యాంకు | 10,000 | జ. 1 | By మోటార్ వ్యాన్ | 37,250 |
| డి. 31 | To బ్యాంకు | 10,000 | | By వడ్డీ అనామత్తు ఖాతా | 2,750 |
| | To తేల్చిన నిల్వ | 20,000 | | | |
| | | **40,000** | | | **40,000** |
| 2002 | | | 2002 | | |
| డి. 31 | To బ్యాంకు | 10,000 | జ. 1 | By తెచ్చిన నిల్వ | 20,000 |
| | To తేల్చిన నిల్వ | 10,000 | | | |
| | | **20.000** | | | **20,000** |
| 2003 | | | 2003 | | |
| డి. 31 | To బ్యాంకు | 10,000 | జ. 1 | By తెచ్చిన నిల్వ | 10,000 |

**వడ్డీ అనామత్తు ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2001 | | | 2001 | | |
| జ. 1 | To జయా ఆటో ట్రేడర్స్ ఖాతా | 2,750 | డి. 31 | By వడ్డీ ఖాతా | 1,363 |
| | | | | By తేల్చిన నిల్వ | 1,387 |
| | | **2,750** | | | **2,750** |
| 2002 | | | 2002 | | |
| జ. 1 | To తెచ్చిన నిల్వ | 1,387 | డి. 31 | By వడ్డీ ఖాతా | 931 |
| | | | | By తేల్చిన నిల్వ | 456 |
| | | **1,387** | | | **1,387** |
| 2003 | | | 2003 | | |
| జ. 1 | To తెచ్చిన నిల్వ | 456 | డి. 31 | By వడ్డీ ఖాతా | 456 |

**వడ్డీ ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2001 | | | 2001 | | |
| డి. 31 | To వడ్డీ అనామత్తు ఖాతా | 1,363 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 1,363 |
| 2002 | | | 2002 | | |
| డి. 31 | To వడ్డీ అనామత్తు ఖాతా | 931 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 931 |
| 2003 | | | 2003 | | |
| డి. 31 | To వడ్డీ అనామత్తు ఖాతా | 456 | డి. 31 | By లాభనష్టాల ఖాతా | 456 |

**జయా ఆటో ట్రేడర్స్ పుస్తకాలలో**

**చిట్టా పద్దులు**

| తేది 2001 | | వివరాలు | | ఆ.పు సంఖ్య | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|---|---|---|---|
| జ. 1 | (ఎ) | అశోక్ ఖాతా | Dr. | | 40,000 | |
| | | To అమ్మకాల ఖాతా | | | | 37,250 |
| | | To వడ్డీ అనామత్తు ఖాతా | | | | 2,750 |
| | | (వాయిదా కొనుగోలుపై సరుకును అమ్మినందుకు) | | | | |
| | (బి) | బ్యాంకు ఖాతా | Dr. | | 10,000 | |
| | | To అశోక్ ఖాతా | | | | 10,000 |
| | | (తక్షణ చెల్లింపు వసూలైనందుకు) | | | | |
| 2002 డి. 31 | (ఎ) | బ్యాంకు ఖాతా | Dr. | | 10,000 | |
| | | To అశోక్ ఖాతా | | | | 10,000 |
| | | (మొదటి వాయిదా వసూలైనందుకు) | | | | |
| | (బి) | వడ్డీ అనామత్తు ఖాతా | Dr. | | 1,363 | |
| | | To వడ్డీ ఖాతా | | | | 1,363 |
| | | (మొదటి వాయిదా వడ్డీని సర్దుబాటు చేసినందుకు) | | | | |
| | (సి) | వడ్డీ ఖాతా | Dr. | | 1,363 | |
| | | To లాభనష్టాల ఖాతా | | | | 1,363 |
| | | (వడ్డీ ఖాతాను ముగించినందుకు) | | | | |
| 2002 డి. 31 | (ఎ) | బ్యాంకు ఖాతా | Dr. | | 10,000 | |
| | | To అశోక్ ఖాతా | | | | 10,000 |
| | | (రెండవ వాయిదా వసూలైనందుకు) | | | | |
| | (బి) | వడ్డీ అనామత్తు ఖాతా | Dr. | | 931 | |
| | | To వడ్డీ ఖాతా | | | | 931 |
| | | (రెండవ వాయిదా వడ్డీని సర్దుబాటు చేసినందుకు) | | | | |
| | (సి) | వడ్డీ ఖాతా | Dr. | | 931 | |
| | | To లాభనష్టాల ఖాతా | | | | 931 |
| | | (వడ్డీ ఖాతాను ముగించినందుకు) | | | | |

| | | | | |
|---|---|---|---|---|
| 2003 | | | | |
| డి. 31 | (ఎ) బ్యాంకు ఖాతా | Dr. | 10,000 | |
| | To అశోక్ ఖాతా | | | 10,000 |
| | (మూడవ వాయిదా వసూలయినందుకు) | | | |
| | (బి) వడ్డీ అనామత్తు ఖాతా | Dr. | 456 | |
| | To వడ్డీ ఖాతా | | | 456 |
| | (మూడవ వాయిదా వడ్డీని సర్దుబాటు చేసినందుకు) | | | |
| | (సి) వడ్డీ ఖాతా | Dr. | 456 | |
| | To లాభనష్టాల ఖాతా | | | 456 |
| | (వడ్డీ ఖాతాను ముగించి నందుకు) | | | |

## జయా ఆటోట్రేడర్స్ పుస్తకాలలో

## ఆవర్జా ఖాతాలు

## అశోక్ ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2001 | | | 2001 | | |
| జ. 1 | To అమ్మకాలు | 37,250 | డి. 31 | By బ్యాంకు | 10,000 |
| | To వడ్డీ అనామత్తు ఖాతా | 2,750 | | By బ్యాంకు | 10,000 |
| | | | | By తేల్చిన నిల్వ | 20,000 |
| | | **40,000** | | | **40,000** |
| 2002 | | | 2002 | | |
| జ. 1 | To తెచ్చిన నిల్వ | 20,000 | డి. 31 | By బ్యాంకు | 10,000 |
| | | | | By తేల్చిన నిల్వ | 10,000 |
| | | **20,000** | | | **20,000** |
| 2003 | | | 2003 | | |
| జ. 1 | To తెచ్చిన నిల్వ | **10,000** | డి. 31 | By బ్యాంకు | **10,000** |

**వడ్డీ అనామత్తు ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2001 | | | 2001 | | |
| డి. 31 | To వడ్డీ ఖాతా | 1,363 | జ. 1 | By అశోక్ ఖాతా | 2,750 |
| | To తేల్చిన నిల్వ | 1,387 | | | |
| | | **2,750** | | | **2,750** |
| 2002 | | | 2002 | | |
| డి. 31 | To వడ్డీ ఖాతా | 931 | జ. 1 | By తెచ్చిన నిల్వ | 1,387 |
| | To తేల్చిన నిల్వ | 456 | | | |
| | | **1,387** | | | **1,387** |
| 2003 | | | 2003 | | |
| డి. 31 | To వడ్డీ ఖాతా | **456** | జ. 1 | By తెచ్చిన నిల్వ | **456** |

**వడ్డీ ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2001 | | | 2001 | | |
| డి. 31 | To లాభనష్టాల ఖాతా | 1,363 | డి. 31 | By వడ్డీ అనామత్తు ఖాతా | 1,363 |
| 2002 | | | 2002 | | |
| డి. 31 | To లాభ నష్టాల ఖాతా | 931 | డి. 31 | By వడ్డీ అనామత్తు ఖాతా | 931 |
| 2003 | | | 2003 | | |
| డి. 31 | To లాభనష్టాల ఖాతా | 456 | డి. 31 | By వడ్డీ అనామత్తు ఖాతా | 456 |

## 2.12 వడ్డీ రేటును ఇవ్వనపుడు:

ప్రతి వాయిదాలోను వడ్డీ ఎంతో కనుగొనుటకు వడ్డీ రేటు అవసరమగును. కొన్ని అభ్యాసములలో వడ్డీ రేటును ఇవ్వక పోవచ్చును. అయితే నగదు మూల్యం మరియు వడ్డీతో సహా వాయిదాల మొత్తములు ఇవ్వబడి యుండును. అలాంటపుడు ప్రతి వాయిదాలోని వడ్డీని కనుగొనుటకు ఈ క్రింది క్రమమును పాటించవలెను.

1. తక్షణ చెల్లింపుతో సహా వివిధ వాయిదాల మొత్తములను కూడి అద్దె కొనుగోలు మూల్యమును తెలుసుకొనవలెను.

   ∴ తక్షణ చెల్లింపు + వివిధ వాయిదాల మొత్తములు = అద్దె కొనుగోలు మూల్యము.

2. అద్దె కొనుగోలు మూల్యము మరియు నగదు మూల్యముల వ్యత్యాసమును మొత్తము వడ్డీగా పరిగణించవలెను.

   ∴ అద్దె కొనుగోలు మూల్యము - నగదు మూల్యము = మొత్తము వడ్డీ

3. మొత్తము వడ్డీని వివిధ వాయిదాల నాటికి బాకీలు వున్న మొత్తముల నిష్పత్తిలో పంపిణీ చేసినట్లయితే ప్రతి వాయిదా యొక్క వడ్డీని కనుగొనవచ్చును.

4. ప్రతి వాయిదా మొత్తము నుండి ఆవాయిదాలలోని వడ్డీని తగ్గిస్తే ఆ వాయిదాలోని అసలు ఎంతో తెలుస్తుంది.

∴ వాయిదా మొత్తము - వడ్డీ = అసలు.

ఈ క్రింది ఉదాహరణ ద్వారా వడ్డీ రేటు ఇవ్వనపుడు వడ్డీని ఏవిధంగా గణన చేయవచ్చునో తెలుసుకొనవచ్చును.

**ఉదా: 8** అద్దె కొనుగోలు ఒప్పందంపై కొన్న ఒక ఆస్తి నగదు మూల్యం రూ. 32,000 తక్షణ చెల్లింపు రూ. 8,000లు మిగిలిన మొత్తమును వాయిదా 1కి రూ. 10,000ల చొప్పున మూడు సమాన వార్షిక వాయిదాలలో చెల్లించవలెను.

ఈ ఉదాహరణ లోని ప్రతి వాయిదా వడ్డీని ఈ క్రింది విధంగా గణన చేయవచ్చును.

| | |
|---|---|
| అద్దె కొనుగోలు మూల్యం = 8,000 + 10,000 + 10,000 + 10,000 | రూ. 38,000 |
| తీ : నగదు మూల్యం | 32,000 |
| మొత్తము వడ్డీ | 6,000 |
| తక్షణ చెల్లింపునకు పూర్వం మొత్తం బాకీ | 38,000 |
| తీ : తక్షణ చెల్లింపు | 8,000 |
| మొదటి వాయిదాకు పూర్వం మొత్తం బాకీ | 30,000 |
| తీ : మొదటి వాయిదాకు చెల్లింపు | 10,000 |
| రెండవ వాయిదాకు పూర్వ మొత్తం బాకీ | 20,000 |
| తీ : రెండవ వాయిదాకు చెల్లింపు | 10,000 |
| మూడవ వాయిదాకు పూర్వం మొత్తం బాకీ | 10,000 |
| మూడు వాయిదాలకు పూర్వం బాకీ వున్న మొత్తముల నిష్పత్తి | = 30,000 : 20,000 : 10,000 |
| | 3 : 2: 1 |

**ఈ నిష్పత్తిలో మొత్తము వడ్డీని పంపిణీ చేయగా:**

| | |
|---|---|
| మొదటి వాయిదా వడ్డీ = 6,000 × 3/6 | = రూ. 3,000 |
| రెండవ వాయిదా వడ్డీ = 6,000 × 2/6 | = రూ. 2,000 |
| మూడవ వాయిదా వడ్డీ = 6,000 × 1/6 | = రూ. 1,000 |
| మొత్తం వడ్డీ | రూ. 6,000 |

**నగదు మూల్యం నిరూపణ:**

| | |
|---|---|
| తక్షణ చెల్లింపు | రూ. 8,000 |
| కూ: మొదటి వాయిదా అసలు = 10,000 - 3,000 | = రూ. 7,000 |
| రెండవ వాయిదా అసలు = 10,000 - 2,000 | = రూ. 8,000 |
| మూడవ వాయిదా అసలు = 10,000 - 1,000 | = రూ. 9,000 |
| నగదు మూల్యం | రూ. 32,000 |

**గమనిక :** వివిధ వాయిదాల మధ్య వ్యవధులు సమానంగా లేకపోతే సాధారణ నిష్పత్తిని కాల వ్యవధులతో గుణించగా వచ్చిన విలువల భారిత నిష్పత్తిలో వడ్డీని పంపిణీ చేయవలెను.

## 2.13 నగదు మూల్యంను ఇవ్వనపుడు:

అద్దె కొనుగోలు / వాయిదా కొనుగోలు ఒప్పందపు తేదీన ఆస్తి కొనుగోలు మరియు అమ్మకమునకు చిట్టాపద్దును వ్రాయుటకు నగదు మూల్యం అవసరమగును. అయితే కొన్ని అభ్యాసములలో నగదు మూల్యంను ఇచ్చి యుండకపోవచ్చును. అయితే తక్షణ చెల్లింపు, వాయిదాల మొత్తముల మరియు వడ్డీరేటు ఇవ్వబడి యుండును. అలాంటపుడు చివరి వాయిదాతో ప్రారంభించి ప్రతివాయిదాలోని అసలు భాగములను కనుగొంటూ, ప్రతి వాయిదాకు పూర్వం నగదు మూల్యం నిల్వను కనుగొనవలెను. మొదటి వాయిదాకు పూర్వం నగదు మూల్యం నిల్వకు తక్షణ చెల్లింపును కలపగా వచ్చే మొత్తమే నగదు మూల్యం అగును.

ఈక్రింది ఉదాహరణ ద్వారా నగదు మూల్యంను గణన చేయు విధానమును సులభంగా అర్థం చేసుకొనవచ్చును.

**ఉదా 9:** ఒక వ్యాపారి 2001, జనవరి 1న అద్దె కొనుగోలు పద్ధతిలో ఒక యంత్రమును కొన్నాడు. తక్షణ చెల్లింపు రూ. 5,000లు. మిగిలిన మొత్తమును ప్రతి డిసెంబరు 31న మూడు వార్షిక వాయిదాలలో వరుసగా రూ. 13,000లు, రూ. 12,000లు మరియు రూ. 11,000లు చొ॥న చెల్లించవలెను. ప్రతి వాయిదా మొత్తములోను సంవత్సరమునకు 10% చొప్పున వడ్డీ కూడ కలిసియున్నది. యంత్రము నగదు మూల్యమును కనుగొనండి.

| | రూ. |
|---|---|
| జవాబు : మూడవ వాయిదా మొత్తము : | 11,000 |
| తీ : దీనిలో ఇమిడి యున్న వడ్డీ = 11,000 × 10/110 = | 1,000 |
| మూడవ వాయిదాకు పూర్వం నగదు మూల్యం నిల్వ | 10,000 |
| కూ : రెండవ వాయిదా మొత్తము | 12,000 |
| రెండవ వాయిదా నాటికి మొత్తం బాకీ | 22,000 |
| తీ : దీనిలో ఇమిడి యున్న వడ్డీ = 22,000 × 10/110 = | 2,000 |
| రెండవ వాయిదాకు పూర్వం నగదు మూల్యం నిల్వ | 20,000 |
| కూ : మొదటి వాయిదా మొత్తము | 13,000 |
| మొదటి వాయిదా నాటికి మొత్తము బాకీ | 33,000 |
| తీ : దీనిలో ఇమిడి యున్న వడ్డీ = 33,000 × 10/110 = | 3,000 |
| మొదటి వాయిదాకు పూర్వం నగదు మూల్యం నిల్వ | 30,000 |
| కూ : తక్షణ చెల్లింపు | 5,000 |
| నగదు మూల్యం | 35,000 |

**గమనిక:** వాయిదాల మధ్య వ్యవధి సంవత్సరం కంటె తక్కువ లేదా ఎక్కువ వున్నట్లయితే కాలాన్ని బట్టి వడ్డీరేటును వుపయోగించవలెను.

ఉదాహరణకు సంవత్సరకాలమునకు వడ్డీని కనుగొనుటకు 10/110 రేటును వినియోగిస్తే, అర్ధ సంవత్సర వ్యవధికి 5/105 రేటును, రెండు సంవత్సరాల వ్యవధికి 20/120 రేటును వుపయోగించవలెను.

## 2.14 సారాంశము:

1. వాయిదాల పద్ధతి వలన తగినంత నగదు లేక పోయినా వినియోగదారుడు వస్తువును కొనుగోలు చేయవచ్చును.
2. వస్తువు ధరను సులభ వాయిదాలలో చెల్లించే అవకాశం వినియోగదారుకు లభించును.
3. అమ్మకపుదారు తాను అమ్మిన సరుకు మూల్యమును ఒక క్రమపద్ధతిలో వడ్డీతో సహా రాబట్టుకొనవచ్చును.
4. అద్దె కొనుగోలు పద్ధతిలో కొనుగోలుదారు ఏ వాయిదానైనా చెల్లించకపోతే అమ్మకపుదారు వస్తువును వాపసు తీసుకొనవచ్చును. వాయిదా కొనుగోలు పద్ధతిలో ఈ అవకాశం వుండదు.
5. అద్దె కొనుగోలు పద్ధతిలో కొనుగోలుదారు వస్తువును అమ్మకపుదారుకు వాపసు చేసి ఒప్పందమును రద్దు చేసుకొనవచ్చును. వాయిదా కొనుగోలు పద్ధతిలో ఇది వీలు కాదు.
6. వస్తువు యొక్క నగదు ధరకు మరియు అద్దె కొనుగోలు / వాయిదా కొనుగోలు ధరకు వున్న వ్యత్యాసమును మొత్తం వడ్డీగా పరిగణించవలెను.
7. కొనుగోలు ఒప్పందము జరిగిన తేదీన నగదు మూల్యంలో కొంత భాగమును చెల్లించవలెను. దీనిని తక్షణ చెల్లింపు అందరు.
అందరు.
8. తక్షణ చెల్లింపు పోను మిగిలిన మొత్తమును నిర్ణీత వాయిదాలలో వడ్డీతో సహా చెల్లించుట జరుగును.
9. ప్రతి వాయిదా మొత్తమును అసలు + వడ్డీ అని రెండు భాగములుగా విశ్లేషించవలెను.

## 2.15 : ప్రశ్నలు

### I లఘు సమాధాన ప్రశ్నలు (Short Answer Questions)

1. అద్దె కొనుగోలు పద్ధతి అనగా నేమి?
2. వాయిదా కొనుగోలు పద్ధతి అనగానేమి?
3. అద్దె కొనుగోలు మరియు వాయిదా కొనుగోలు పద్ధతుల మధ్య వ్యత్యాసములేమి?
4. నగదు మూల్యం, అద్దె కొనుగోలు మూల్యం మరియు తక్షణ చెల్లింపులను వివరించండి?
5. వడ్డీ రేటును ఇవ్వనపుడు వడ్డీని ఎట్లు గణన చేయుదురు?
6. నగదు మూల్యంను ఇవ్వనపుడు దానిని ఎట్లు కనుగొనెదరు?

### II దీర్ఘ సమాధాన ప్రశ్నలు : (Long Answer Questions)

1. వాయిదాలపై కొనుగోలు పద్ధతులను వివరిస్తూ వాటి ప్రయోజనములను తెలియజేయండి?
2. అద్దె కొనుగోలు పద్ధతి అనగానేమి? అద్దె కొనుగోలు మరియు వాయిదా కొనుగోలు పద్ధతుల మధ్య వ్యత్యాసములను వివరించండి.
3. అద్దె కొనుగోలు చట్టము 1972 లోని ముఖ్యాంశములను వివరించండి?
4. అద్దె కొనుగోలు పద్ధతిలో కొనుగోలు దారు మరియు అమ్మకపు దారు పుస్తకాలలో అవసరమైన పద్దులను, ఖాతాలను వివరించండి?
5. వాయిదా కొనుగోలు పద్ధతిలో కొనుగోలుదారు మరియు అమ్మకపుదారు పుస్తకాలలో అవసరమైన చిట్టాపద్దులను మరియు ఖాతాలను వివరించండి?
6. అమ్మిన వస్తువులను "తిరిగి స్వాధీనం చేసుకొనుట" ఎప్పుడు జరుగును? ఆ సందర్భంలో రెండు పార్టీల పుస్తకాలలో వ్రాయవలసిన చిట్టా పద్దులను వివరించండి?
7. స్వల్ప విలువ కలిగిన వస్తువులను అద్దె కొనుగోలు పద్ధతిలో అమ్ముచున్నపుడు అమ్మకపుదారు అనుసరించే ఖాతా విధానమును వివరించండి?

## 2.16 అభ్యాసములు: (అద్దె కొనుగోలు మరియు వాయిదా కొనుగోలు పద్ధతులు రెండింటికి వుపయోగపడును)

### I లఘు సమాధాన అభ్యాసములు (Short Answer Exercises)

1. ఒక ఆస్తి యొక్క నగదు మూల్యం రూ. 8,000లు. తక్షణ చెల్లింపు రూ. 2,000. మిగిలిన మొత్తమును మూడు వార్షిక వాయిదాలలో వాయిదా 1కి రూ. 2,000 + 61 వడ్డీ చొప్పున చెల్లించవలెను. మూడు వాయిదాలలో కలిసి యుండి వడ్డీలను మరియు వాయిదా మొత్తములను కనుగొనండి.

   (జవాబు : వడ్డీ రూ. 360 ; రూ. 240 ; రూ. 120. వాయిదా మొత్తము : రూ. 2,360 ; రూ. 2,240; రూ. 2,120)

2. ఒక ఆస్తి నగదు మూల్యం రూ. 2980. తక్షణ చెల్లింపు రూ. 800లు మిగిలిన మొత్తమును మూడు సమాన వార్షిక వాయిదాలలో 5% వడ్డీతో సహా వాయిదా 1కి రూ. 800 చొప్పున చెల్లించవలెను. ప్రతి వాయిదాలోని వడ్డీ మరియు అసలు భాగములను కనుగొనండి.

   (జవాబు : వడ్డీ రూ. 109 ; రూ. 74 ; రూ. 38. అసలు , రూ. 691 ; రూ. 726; రూ. 762)

3. ఒక అద్దె కొనుగోలు ఒప్పందమునకు సంబంధించిన ఈ క్రింది వివరాలతో మూడు వాయిదాలలోని వడ్డీలను గణన చేయండి.

   ఆస్తి నగదు మూల్యం 22,350
   తక్షణ చెల్లింపు రూ. 6,000
   మిగిలిన మొత్తమును మూడు వార్షిక వాయిదాలలో వాయిదా 1కి రూ. 6,000

   (జవాబు : మొత్తం వడ్డీ రూ. 1650. వాయిదాల వారీగా రూ. 825 ; రూ. 550 ; రూ. 275.)

4. ఒక అద్దె కొనుగోలు ఒప్పందమునకు సంబంధించిన ఈ క్రింది వివరాలతో ప్రతి వాయిదాలోని వడ్డీని మరియు అసలు భాగములను కనుగొనండి.

   కొనుగోలు తేది 1.1.2003
   నగదు మూల్యం రూ. 6,400
   తక్షణ చెల్లింపు రూ. 1,000
   మిగిలిన మొత్తమును మూడు వాయిదాలలో ఈ క్రింది విధంగా చెల్లించవలెను.
   మొదటి వాయిదా 30.6.2003న రూ. 1,000
   రెండవ వాయిదా 30.9. 2003న రూ. 2,000
   మూడవ వాయిదా 31.12.2003న రూ. 3,000

   (జవాబు : మొత్తం వడ్డీ రూ. 600 ; మొదటి వాయిదా రూ. 360, రెండవ వాయిదా రూ. 150 ; మూడవ వాయిదా రూ.90. అసలు భాగాలు : రూ. 640 ; రూ. 1,850 ; రూ. 2,910)

5. ఒక ఆస్తిని అద్దె కొనుగోలు పద్ధతిపై కొనుగోలు చేయుట జరిగినది. చెల్లింపులు ఈ క్రింది విధంగా వున్నవి.

   తక్షణ చెల్లింపు రూ. 2,000
   మొదటి సంవత్సరాంతమున రూ. 2,800
   రెండవ సంవత్సరాంతమున రూ. 2,600
   మూడవ సంవత్సరాంతమున రూ. 2,400
   నాల్గవ సంవత్సరాంతమున రూ. 2,200
   సాలుసరి వడ్డీ రేటు 10% చొప్పున ఆస్తి యొక్క నగదు మూల్యంను గణన చేయండి.

   (జవాబు : నగదు మూల్యం రూ. 10,000)

6. ఒక వాయిదా కొనుగోలుకు సంబధించిన ఈ క్రింది వివరాలతో ఆస్తి యొక్క నగదు మూల్యంను గణన చేయండి.

1.1.2001న తక్షణ చెల్లింపు రూ. 6,000

31.12.2001న మొదటి వాయిదా రూ. 6,400

31.12.2002న రెండవ వాయిదా రూ. 8,900

31.12.2003న మూడవ వాయిదా రూ. 8,800

వడ్డీ రేటు సంవత్సరమునకు 10%

(జవాబు : నగదు మూల్యం రూ. 25,785)

## II దీర్ఘ సమాధాన అభ్యాసములు (Long Answer Exercises)

1. 1999, జనవరి 1న అరుణా & కో వారు అద్దె కొనుగోలు పద్ధతిపై పయనీర్ కంపెనీ నుండి ఒక యంత్రమును కొన్నారు. దీని నగదు మూల్యం రూ. 25,000 ఒప్పందం తేదీన రూ. 5,000 చెల్లించవలెను. మిగిలిన మొత్తమును ప్రతి సంవత్సరాంతమున రూ. 4,000 చొప్పున సంవత్సరానికి 5% వడ్డీని కలిపి చెల్లించవలెను. అరుణ & కో వారు యంత్రాలపై స్థిర వాయిదాల పద్ధతిలో 10% చొప్పున వార్షిక తరుగుదలను ఏర్పాటు చేయుదురు.

   రెండు పార్టీల పుస్తకాలలోను అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

   (జవాబు : వడ్డీ రూ. 1,000; రూ. 800 ; రూ. 600 ; రూ. 400 ; రూ. 200)

2. జనవరి 1, 1999 నాడు హరి & కో వారు అద్దె కొనుగోలు పద్ధతిపై గిరి & కో వారి నుండి ఒక యంత్రమును కొన్నారు. ఈ యంత్రము యొక్క నగదు మూల్యం రూ. 20,000. ఒప్పందంపై సంతకాలు జరిగేటపుడు రూ. 8,000లు చెల్లించవలెను. మిగిలిన మొత్తమును ప్రతి సంవత్సరాంతంలో రూ. 4,000 చొప్పున 6% వడ్డీని కలిపి మూడు వాయిదాలలో చెల్లించవలెను. గిరి అండ్ కో వారు స్థిర వాయిదాల పద్ధతిలో సంవత్సరానికి 10% చొప్పున యంత్రాలపై తరుగుదలను ఏర్పాటు చేయుదురు.

   కొనుగోలు దారు మరియు అమ్మకపు దారు పుస్తకాలలో అన్ని వాయిదాలకు అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

   (జవాబు : వడ్డీ రూ. 720 ; రూ. 480 ; రూ. 240)

3. శివా ట్రాన్‌పోర్టు కంపెనీ వారు 2001, జనవరి 1న అద్దెకొనుగోలు పద్ధతిపై ఇంద్రామోటార్ కంపెనీ నుండి రెండు ట్రక్కులను కొనుగోలు చేశారు. వీటి నగదు మూల్యం రూ. 56,000. తక్షణ చెల్లింపు రూ. 15,000 మిగిలిన మొత్తమును మూడు సమాన వార్షిక వాయిదాలతో వాయిదా 1కి రూ. 15,000ల చొప్పున చెల్లించవలెను. అమ్మకపుదారు తనకు రావలసిన మొత్తంపై సంవత్సరానికి 5% వడ్డీని విధించును. కొనుగోలు దారు ట్రక్కులపై సంవత్సరానికి 20% చొప్పున క్రమ శిక్షణ వాయిదాల పద్ధతిలో తరుగుదలను ఏర్పాటు చేయును. రెండు కంపెనీల పుస్తకాలలో అవసరమైన ఖాతాలను తయారు చేయండి.

   (జవాబు : వడ్డీ రూ. 2,050 ; రూ. 1,403 ; రూ. 547)

4. జనవరి 1, 1999న ABC కంపెనీవారు అద్దె కొనుగోలు పద్ధతిలో XYZ కంపెనీ నుండి ఒక మోటారు వ్యాను కొన్నారు. దీనిని నగదు ధర రూ. 45,000 తక్షణ చెల్లింపు రూ. 6,000. మిగిలిన మొత్తమును ప్రతి సంవత్సరాంతమున రూ. 9,000ల చొప్పున ఐదు సమాన వాయిదాలలో చెల్లించవలెను. అమ్మకపుదారు వార్షిక నిల్వపై 5% వడ్డీ విధించును. క్రమక్షీణ వాయిదాల పద్ధతిలో సంవత్సరమునకు 10% తరుగుదలను ఏర్పాటు చేస్తూ ఐదు సంవత్సరాలకు రెండు సంస్థల పుస్తకాలలో అవసరమైన ఖాతాలను తయారు చేయండి.

(జవాబు : వడ్డీ రూ. 1,950 ; రూ. 1,598 ; రూ. 1,227 ; రూ. 839 ; రూ. 386)

5. జనవరి 1, 2000న క్వాలిటీ ప్రింటర్స్ వారు జాన్సన్ & కో వారి నుండి ఒక ముద్రణ యంత్రమును అద్దె కొనుగోలు పద్ధతిలో కొన్నారు. దీని నగదు మూల్యం రూ. 27,300. వెంటనే రూ. 6,000 చెల్లించి మిగిలిన మొత్తమును రూ. 6,000ల చొప్పున నాలుగు వాయిదాలలో ప్రతి సంవత్సరాంతమున చెల్లించవలెను. అమ్మకపుదారు చెల్లించని నిల్వ మీద సాలుసరి 5% వడ్డీని రాబట్టు కొంటారు. యంత్రము మీద 10% చొప్పున తగ్గుచున్న నిల్వల పద్ధతిలో తరుగుదలను రద్దు పరచవలెను. కొనుగోలుదారు పుస్తకాలలో అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

(జవాబు : వడ్డీ రూ. 1,065 ; రూ. 818 ; రూ. 559 ; రూ. 258)

6. మోహన్ అనే వ్యక్తి అద్దె కొనుగోలు పద్ధతిపై ఒక యంత్రాన్ని కొన్నాడు. దీని నగదు మూల్యం రూ. 12,500లు 2001, జనవరి 1న ఒప్పందం చేసుకొంటూ రూ. 4,500లు చెల్లించి మిగిలిన మొత్తమును ఆరునెలల కొకసారి రూ. 2,000+116% చొప్పున వడ్డీతో నాలుగు వాయిదాలలో చెల్లించవలెను. యంత్రముపై తగ్గుచున్న నిల్వల పద్ధతిలో సంవత్సరానికి 10% చొప్పున తరుగుదలను ఏర్పాటు చేయవలెను. ప్రతి సంవత్సరము డిసెంబరు 31న అకౌంటింగ్ సంవత్సరము ముగియునని బావిస్తూ 31.12.2002తో అంతమయ్యే రెండు సంవత్సరాలకు మోహన్ పుస్తకాలలో అవసరమైన ఖాతాలను తయారు చేయండి.

(జవాబు : వడ్డీ రూ. 240; రూ. 180 ; రూ. 120 ; 60)

7. 2002 ఏప్రిల్ 1న సదరన్ ట్రాన్స్ పోర్టు కంపెనీ వారు రూ. 25,000ల నగదు ధర గల ఒక మోటారు వ్యాన్‌ను అద్దెకొనుగోలు పద్ధతిపై కొన్నారు. తక్షణ చెల్లింపు లేదు. మొదటి వాయిదా చెల్లింపు 30.6.2002న జరుగునట్లు, వాయిదాకు రూ. 3300 చొప్పున మూడు నెలల కొకసారి ఎనిమిది వాయిదాలలో చెల్లించునట్లు ఒప్పందము కుదిరినది. వడ్డీంటు సంవత్సరానికి 5% తరుగుదల రేటు స్థిర వాయిదా పద్ధతిలో సంవత్సరానికి 10% 2004, మార్చి 31తో అంతమయ్యే రెండు సంవత్సరాలకు కొనుగోలు దారు పుస్తకాలలో అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

(జవాబు : వడ్డీ రూ. 313 ; రూ. 275 ; రూ. 237 ; రూ. 199 ; రూ. 160 ; రూ. 121; రూ. 81 ; రూ. 14)

8. మోహన్ & కో వారు జనవరి 1, 2001న రాయల్ మోటారు కంపెనీ నుండి ఒక మోటారు కారును వాయిదా కొనుగోలు పద్ధతిపై కొనుగోలు చేశారు. నగదు మూల్యం రూ. 74,500. ఒప్పందంపై సంతకాలు జరిగిన వెంటనే రూ. 20,000లు చెల్లించి మిగిలిన మొత్తమును రూ. 20,000 చొప్పున మూడు సమాన వాయిదాలలో ప్రతి డిసెంబర్ 31న చెల్లించవలెను. అమ్మకపు దారు విధించే వడ్డీ సంవత్సరానికి 5% తగ్గుతున్న నిల్వల పద్ధతిలో సం॥కు 10% చొప్పున తరుగుదలను ఏర్పాటు చేస్తూ రెండు పార్టీల పుస్తకాలలో అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

(జవాబు : వడ్డీ రూ. 2,725 ; రూ. 1,861 ; రూ. 914)

9. ఆంధ్రాట్రాన్స్‌పోర్టు కంపెనీ వారు 2001, ఏప్రిల్ 1న భారత్ మోటార్ కంపెనీ నుండి వాయిదా కొనుగోలు పద్ధతిపై రూ. 40,000ల నగదు ధర గల ఒక మోటారు లారీని కొనుగోలు చేశారు. వెంటనే రూ. 10,000లు చెల్లించి, మిగిలిన మొత్తంలో రూ. 10,000 లు 31 మార్చి 2002న, రూ. 1000లు 31 మార్చి 2003న మరియు రూ. 13,204లు 31 మార్చి 2004న చెల్లించునట్లుగా ఒప్పందం కుదిరినది. అమ్మకపుదారు విధించిన వడ్డీ సంవత్సరమునకు 5% మరియు కొనుగోలుదారు ఏర్పాటు చేసే తరుగుదల స్థిర వాయిదాల పద్ధతిపై సంవత్సరానికి 15%.

ఇరువురి పుస్తకాలలోను అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

(జవాబు : వడ్డీ రూ 1,500 ; రూ. 1,075 ; రూ. 629)

10. 1999, జనవరి 1న రామా & కో వారు వాయిదా కొనుగోలు పద్ధతిపై మార్టిన్ & కో వారి నుండి ఒక డెలివరీ వ్యానును కొనుగోలు చేశారు. దీని నగదు మూల్యం రూ. 1,50,000. తక్షణ చెల్లింపు రూ. 20,000లు మరియు మిగతా మొత్తం వాయిదా 1కి రూ. 30,000ల చొప్పున ఐదు సమాన వార్షిక వాయిదాలలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న చెల్లించవలెను. అమ్మకపుదారు సాంవత్సరిక నిల్వలపై 5% వడ్డీని విధించును. కొనుగోలు దారు వ్యాను తగ్గుతున్న నిల్వలపై 10% చొప్పున వార్షిక తరుగుదలను ఏర్పాటు చేయును. ఉభయుల పుస్తకాలలో అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

(జవాబు : వడ్డీ రూ. 6,500; రూ. 5,325 ; రూ. 4,091 ; రూ. 2,796 ; రూ. 1,288)

## C. సరుకు తిరిగి స్వాధీనమునకు చెందిన అభ్యాసములు:

11. 2001, జనవరి 1న రాజేంద్ర అనే వ్యాపారి గజేంద్ర & కో నుండి రూ. 60,000ల నగదు ధర గల ఒక యంత్రమును అద్దె కొనుగోలు పద్ధతిపై కొనుగోలు చేశాడు. తక్షణ చెల్లింపు రూ. 15,000. మిగిలిన మొత్తమును ప్రతి సంవత్సరాంతంలోను రూ. 18,000ల చొప్పున మూడు వాయిదాలలో చెల్లించవలెను. అమ్మకపుదారు విధించే వడ్డీ సంవత్సరానికి 10% కొనుగోలుదారు యంత్రము తగ్గుతున్న నిల్వలపై 10% చొప్పున తరుగుదలను ఏర్పాటు చేయును.

కొనుగోలు దారు మొదటి వాయిదాను చెల్లించగలిగినాడు. ఆ తరువాత కొన్ని ఆర్థిక ఇబ్బందుల వలన మిగతా వాయిదాలను చెల్లించలేకపోయాడు. అందుచేత అమ్మకపుదారు యంత్రమును తిరిగి స్వాధీన పరుచుకొని, మరమ్మత్తులకై రూ. 2,000లు ఖర్చుచేసి, ఆ యంత్రమును తిరిగి రూ. 38,500లకు అమ్మివేయుట జరిగినది.

ఇరువురి పుస్తకాలలోను ఆస్తి తిరిగి స్వాధీనమునకు అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

(జవాబు : ఆస్తి ఖాతాకు మళ్ళించి అమ్మకపుదారు ఖాతా నిల్వ రూ. 34,650. ఆస్తి ఖాతా నుండి లాభనష్టాల ఖాతాకు మళ్ళించిన నష్టం రూ. 13,950. ఆస్తిని తిరిగి అమ్ముట ద్వారా లాభము రూ. 1,850)

12. వాణీ & కో వారు 2001, జనవరి 1న శిరోషా మెటారు కంపెనీవారు నుండి ఒక్కొక్కటి రూ. 30,000ల ఖరీదు చేసే 4 మోటారు కార్లను అద్దె కొనుగోలు చేశారు. 4 కార్ల అద్దె కొనుగోలు ధర రూ. 1,50,000 తక్షణ చెల్లింపు రూ. 30,000. మిగిలిన మొత్తమును ప్రతి సంవత్సరాంతమున రూ. 40,000ల చొప్పున మూడు వాయిదాలలో చెల్లించవలెను. అమ్మకపుదారు విధించే వడ్డీ సంవత్సరమునకు 8% కొనుగోలు దారు ఏర్పాటు చేసే తరుగుదల స్థిర వాయిదాల పద్ధతిపై సం॥కు 10%

తక్షణ చెల్లింపు మరియు మొదటి వాయిదా చెల్లించబడినది. కొనుగోలుదారు రెండవ వాయిదాను చెల్లించలేకపోయినందున అమ్మకపు దారు మూడు కార్లను సంవత్సరానికి 20% చొప్పున తగ్గుతున్న నిల్వల పద్ధతిపై తరుగుదలను లెక్కకట్టగా వచ్చిన విలువకు తిరిగి స్వాధీనపరచుకొన్నారు. కొనుగోలుదారు వద్ద ఒక కారు వదిలి వేయబడినది.

తిరిగి స్వాధీనం చేసుకొన్న కార్లపై మరమ్మత్తులకు రూ. 2,400 లు ఖర్చుచేసి వాటిని అమ్మకపుదారు తిరిగి రూ. 63,000లకు అమ్మినారు. ఇరువురి పుస్తకాలలో ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

(జవాబు : మూడు కార్ల తిరిగి స్వాధీన విలువ రూ. 57,600 ఆస్తి ఖాతా నుండి లాభనష్టాల ఖాతాకు మళ్ళించిన నష్టము రూ. 14,400 తిరిగి అమ్మకముపై లాభము రూ. 3,000)

**డి. అద్దె కొనుగోలు వర్తకపు ఖాతాకు చెందిన అభ్యాసములు:**

13. దీపక్ & కో వారికి అద్దె కొనుగోలు విభాగము కలదు. వీరు ఖరీదుపై 60% కలిపిన ధరకు సరుకును అమ్ముచుందురు. ఈ క్రింది వివరాలతో దీపక్ & కో పుస్తకాలలో "అద్దె కొనుగోలు వర్తకపు ఖాతా"ను తయారు చేయండి.

| 2001 | | రు. |
|---|---|---|
| జ. 1 | అద్దె కొనుగోలు సరుకు నిల్వ (అమ్మకపు ధర) | 80,000 |
| | (గడువు తీరని వాయిదాలు) | |
| | **సంవత్సరంలో జరిగిన వ్యవహారాలు:** | |
| | అద్దె కొనుగోలు పై అమ్మిన సరుకు | 4,00,000 |
| | వసూలైన నగదు | 2,80,000 |
| | వాయిదాలు చెల్లించనందున తిరిగి వాపసు తీసుకొన్న సరుకు అంచనావిలువ | |
| | (బకాయి పడిన వాయిదాలు రూ. 10,000) | 1,500 |
| డి. 31 | గడువు తీరి, రావలసిన వాయిదాలు | 10,000 |
| | అద్దె కొనుగోలు సరుకు నిల్వ (అమ్మకపు ధర) | |
| | (గడువు తీరని వాయిదాలు) | 1,80,000 |

(జవాబు : లాభం రూ. 1,04,000)

14. మోడరన్ లిమిటెడ్ వారికి అద్దె కొనుగోలు విభాగము వున్నది. ఖరీదుపై 50% కలిపిన ధరకు అద్దె కొనుగోలుపై సరుకును అమ్ముతారు. ఈ క్రింది వివరాలతో కంపెనీ పుస్తకాలలో అద్దె కొనుగోలు వర్తకపు ఖాతాను తయారు చేయండి.

| 2002 | | **రు.** |
|---|---|---|
| జ. 1 | అద్దె కొనుగోలు సరుకు నిల్వ (అమ్మకపు ధర) | 60,000 |
| | (గడువు తీరని వాయిదాలు) | |
| | గడువు తీరి, ఇంకా రావలసిన వాయిదాలు | 8,000 |
| | సంవత్సరంలో జరిగిన వ్యవహారాలు : | |
| | అద్దె కొనుగోలుపై అమ్మిన సరుకు | 3,24,000 |
| | వాయిదాలపై వసూలైన నగదు | 2,32,000 |
| | తిరిగి వాపసు తీసుకొన్న సరుకు అంచనా విలువ | |
| | (చెల్లించని వాయిదాలు రూ. 16,000) | 2,000 |
| డి. 31 | అద్దె కొనుగోలు సరుకు నిల్వ (అమ్మకపు ధర) | 1,20,000 |
| | గడువు తీరి, ఇంకా రావలసిన వాయిదాలు | ? |

(జవాబు : లాభం రూ. 74,000 ; ముగింపులో గడువు తీరి రావలసిన వాయిదాలు రూ. 24,000)

15. మారుతీ & కో వారికి అద్దె కొనుగోలు విభాగం వున్నది. వీరు సరుకును ఖరీదుపై 60% కలిపిన ధరకు అద్దె కొనుగోలు పద్ధతిలో అమ్ముచుందురు. ఈ క్రింది వివరాలతో అద్దె కొనుగోలు వర్తకపు ఖాతాను తయారు చేయండి.

| 2003 | | రు. |
|---|---|---|
| జ. 1 | అమ్మకపు ధరపై ఖాతాదారుల వద్ద వున్న సరుకు | 10,000 |
| | (గడువు తీరని వాయిదాలు) | |
| | గడువు తీరినా, ఇంకా రావలసిన వాయిదాలు | 1,000 |
| | సంవత్సరంలో జరిగిన వ్యవహారాలు : | |
| | అద్దె కొనుగోలు పై అమ్మిన సరుకు | 43,560 |
| | ఖాతాదారుల నుండి వసూలైన నగదు | 28,860 |
| డి. 31. | అమ్మకపు ధరపై ఖాతాదారుల వద్ద వున్న సరుకు | 24,000 |
| | (గడువు తీరని వాయిదాలు) | |
| | గడువు తీరి, ఇంకా రావలసిన వాయిదాలు | 2,500 |

(జవాబు : లాభం రూ. 11,385)

**BIBLIOGRAPHY :**


1. Advanced Accountancy - M.C.Shukla & T.S. Grawal
2. Advanced Accountancy - R. L. Gupta & M.Radhaswami
3. Advanced Accountancy - S.P.Jain & K.L Narang
4. Advanced Accountancy - Dr. S.N. Maheswari
5. Financial Accounting - S.P. Jain & K.L. Narang
6. Advanced Accounting - K.R. Pall.

పాఠము - 3

# ఒంటి పద్దు విధానము

## SINGLE ENTRY SYSTEM

**3.0 లక్ష్యం:** ఈ పాఠం చదువుట వలన మీరు దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములు తెలుసుకోవచ్చును.

1 ఒంటి పద్దు విధానం అంటే ఏమిటి? దాని యొక్క లక్షణాలు ఏవి?

2. ఒంటి పద్దు విధానంలో ఉండే లోపాలు ఏవి?

3. ఒంటి పద్దు విధానమునకు, జంట పద్దు విధానమునకు మధ్య గల వ్యత్యాసాలు ఎలా ఉంటాయి?

4. ఒంటి పద్దు విధానంలో లాభనష్టాలను నిర్ణయించే పద్ధతులు ఏవి?

**ముఖ్యాంశాలు**

**ఈ పాఠం ఈ క్రింది చూపిన శీర్షికల వారీగా చర్చించబడినది.**

3.1 ఒంటి పద్దు విధానము - స్వభావము

3.2 ఒంటి పద్దు విధానము - లోపాలు

3.3 ఒంటి పద్దు విధానము - జంట పద్దు విధానము - వ్యత్యాసాలు

3.4 లాభనష్టాలను కనుగొనుట (I & II)

**I.** అసలైన ఒంటి పద్దు విధానం **(Crude Method)**

(a) వ్యవహార నివేదిక

(b) వ్యవహార నివేదిక Vs ఆస్థి అప్పుల పట్టీ

(c) లాభనష్టాల నివేదిక

(d) ఉదాహరణలు

3.4 **II** మార్పిడి పద్ధతి **(Conversion method)**

(a) ఒంటి పద్దు విధానంలో ఉన్న ఖాతాలను జంట పద్దులోనికి మార్చడానికి తీసుకోవలసిన చర్యలు

(b) ఉదాహరణలు

3.5 సంగ్రహ ప్రశ్నలు

3.6 అభ్యాసాలు

## పరిచయము:

వ్యాపార గణక శాస్త్రమును గురించి మొదటిగా నేర్చుకొనేటప్పుడు శాస్త్రీయమైన, సమగ్రమైన అకౌంటింగ్ విధానంగా "జంటపద్దు విధానం" గురించి తెలుసుకొని ఉంటారు. జంటపద్దు విధానంలో ప్రతి వ్యాపార వ్యవహారానికి ఇవ్వడము, పుచ్చుకోవడము అనే రెండు అంశాలను రెండు వేర్వేరు ఖాతాలలో వ్రాస్తాము. అయితే గణక శాస్త్ర పరిజ్ఞానము లేని అనేక మంది చిన్న చిన్న వ్యాపారస్తులు తమకు తోచిన పద్ధతిలో దైనందిన వ్యాపార వ్యవహారాలను ఖాతా పుస్తకాలలో వ్రాస్తుంటారు. అలాంటి అసంపూర్ణమైన అకౌంటింగ్ విధానమే "ఒంటి పద్దు విధానము".

## 3.1 ఒంటి పద్దు విధానము - స్వభావము:

ఈ పేరు సూచించినట్లు ప్రతి వ్యవహారానికి ఒకే పద్దు ఉంటుందని అర్థము కాదు. ఇది ఒక నిర్దిష్ట పద్ధతి కాదు. ఈ విధానానికి ప్రత్యేకమైన ప్రతి పద్దు లేదు. దీనిలో కొన్ని వ్యవహారాలకు జంట పద్దు విధానాలు అవలంభిస్తూ, కొన్ని వ్యవహారాలను వదిలివేస్తూ, మరి కొన్నిటికి ఒక అంశము మాత్రమే వ్రాస్తారు. సాధారణంగా వ్యక్తిగత ఖాతాలకు జంట పద్దు విధానము ఉపయోగిస్తారు. నగదు ఖాతాను నిర్వహిస్తారు.

**ఉదా:** ఋణగ్రస్తుల నుండి వసూళ్ళు, ఋణదాతలకు చెల్లింపులు మొ॥వి దీని వలన తమకు ఇతరుల నుండి రావలసిన, ఇతరులకు తాము చెల్లించవలసిన మొత్తము తెలుసుకోనగలరు. కొన్ని వ్యాపార వ్యవహారాలను పాక్షికంగా వ్రాయటము జరుగుతుంది.

**ఉదా:** నగదుపై కొనుగోలు చేస్తే నగదు ఖాతాలో క్రెడిట్ వైపున వ్రాసి ఆవర్జాలో కొనుగోలు ఖాతాను ఏర్పాటు చేయరు. మరి కొన్ని వ్యాపార వ్యవహారాలను అసలు వ్రాయడం జరుగదు. **ఉదా :-**రానిబాకీలు, తరుగుదల మొ॥వి అందుకే దీనిని అసంపూర్ణ జంట పద్దు విధానం అనవచ్చును.

## నిర్వచనము:

"కార్టర్ " ప్రకారం జంటపద్దు ప్రభావాన్ని పరిగణించకుండా, వ్యాపార సంస్థ యొక్క ఆర్థిక స్థితిని తెలుసుకొనే సమాచారాన్ని ఇవ్వలేని పద్ధతిగా ఒంటి పద్దు విధానమును నిర్వచించినారు. కార్టర్ ఉద్దేశ్యములో ఈ పద్ధతి జంట పద్దు విధానము వలె ఒక శాస్త్రీయమైన విధానము మీద ఆధారపడినది కాదు. అందుకని ఇటీవల కాలంలో దీనిని అసంపూర్తి పుస్తకాల నుండి ఖాతాలు తయారు చేయుటగావర్ణించినారు. ( Accounts from incomplete records)

## 3.2 ఒంటి పద్దు విధానములలోని లోపాలు:

1. వ్యాపార వ్యవహారములోని రెండు అంశాలను వ్రాయరు కనుక శాస్త్రీయమైన గణక శాస్త్ర విధానము కాదు.
2. పై కారణము వలన అంకణాను తయారు చేయుట సాధ్యము కాదు. కనుక ఖాతా పుస్తకాల అంకగణితపు ఖచ్చితము రుజువు కాదు.
3. నామ మాత్రపు ఖాతాలు వ్రాయనందువలన వర్తకపు లాభనష్టాల ఖాతాలు తయారు చేయుట సాధ్యం కాదు.
4. వాస్తవిక ఖాతాలు లేనందువలన ఆస్తి అప్పుల పట్టీని తయారు చేసి ఆర్థిక స్థితిని తెలుసుకొనుట వీలుకాదు.మోసాలకు, నగదు అపహరణకు, వంచనకు, ఇతర ఆస్తుల దుర్వినియోగానికి, పరస్పర అనుమానాలకు దారితీస్తాయి.
6. అసంపూర్ణంగా వ్రాసిన లెక్కలు బయటి వ్యక్తులకు నమ్మకాన్ని కల్గించలేవు.
7. యజమాని ఎప్పుడైనా వ్యాపారాన్ని అమ్మదలుచుకుంటే, గుడ్‌విల్‌ను కానీ,(Good will) వ్యాపార విలువను కానీ నిర్ణయించుట కష్టము.
8. ఒంటి పద్దు విధానంలో ప్రారంభ మరియు ముగింపు మూలధనాలు పోల్చి లాభము నిర్ణయించే పద్ధతి అశాస్త్రీయమైనది.

పై లోపాల వలన ఒంటి పద్దు విధానము అశాస్త్రీయమైనది,అసంపూర్ణమైనది అని తెలుసుకొన్నప్పటికీ, మన దేశములో

అనేక చిన్న సంస్థలు దీనిని అనుసరించటానికి కారణాలను క్రింది విధంగా చెప్పవచ్చును.

1. వారి యొక్క ఆర్ధిక వనరులు తక్కువగా ఉండటము కావచ్చు.
2. ఉత్పత్తి అమ్మకాలను పెంచడానికి ఇచ్చే ప్రాధాన్యత ఖాతాలను నిర్వహించటానికి ఇవ్వకపోవడము కావచ్చు.
3. అకౌంటింగ్ పరిజ్ఞానము లేకపోయినా ఆస్తులను, ఖర్చులను, ఆదాయాలను చక్కగా నిర్వహించగలమని ధీమా కావచ్చు.

**ఒంటి పద్దు విధానమునకు-జంట పద్దు విధానమునకు మధ్య గల వ్యత్యాసాలు**

| **అంశాలు** | **ఒంటి పద్దు విధానం** | **జంట పద్దు విధానం** |
|---|---|---|
| స్వభావము | వ్యాపార వ్యవహారాలను అసంపూర్తిగా రికార్డు చేస్తారు. | శాస్త్రీయమైన పద్ధతిలో వ్యాపార వ్యవహారాలను రికార్డు చేస్తారు. |
| పరధి | వ్యక్తిగత ఖాతాలను కొన్నిసార్లు జంట పద్దుతో, మరి కొన్నిసార్లు అసంపూర్తిగా నిర్వహిస్తారు. | అన్ని రకాలైన ఖాతాలను అనగా వ్యక్తిగతమరియు అవ్యక్తిగత ఖాతాలను జంట పద్దు విధానము ప్రకారం నిర్వహిస్తారు. |
| విశ్వాసము | నిర్దిష్ట సూత్రలు, నియమాలు లేవు. కనుక నమ్మటానికి సంశయిస్తారు. | శాస్త్రీయమైన నిబంధనలు, సూత్రాలపై ఆధారపడినవి. కాబట్టి దీనిని పూర్తిగా నమ్ముతారు. |
| అంకణా మరియు ఖచ్చితత్వము | అంకణాను తయారు చేయటానికి వీలు పడదు. కనుక అంకగణిత ఖచ్చితత్వాన్ని నిరూపించడం సాధ్యం కాదు. | అంకణాను తయారు చేయవచ్చు. కనుక అంకగణిత ఖచ్చితత్వాన్ని నిరూపించవచ్చును. |
| వర్తకపు లాభనష్టాల ఖాతా | వర్తకపు లాభనష్టాలఖాతాను ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయటానికి వీలు పడదు. | అన్ని రకాలైన ఖాతాలను నిర్వహిస్తుంది. కాబట్టి వర్తకపు లాభనష్టాలఖాతాను, ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయవచ్చును. |

## 3.4 ఒంటి పద్దు విధానములో వ్రాసిన పుస్తకాల నుండి లాభనష్టాలను కనుగొనుట:

ఖాతాలను పూర్తిగాను, ఖచ్చితంగాను నిర్వహించక పోయినప్పటికీ వ్యాపారస్తుడు తన వర్తక ఫలితాన్ని, సంస్థ ఆర్థిక స్థితిని తెలుసుకోవాలని ఆశిస్తాడు. ఒంటి పద్దు విధానములో వ్రాసిన పుస్తకాల నుండి లాభనష్టాలను తేల్చటానికి రెండు పద్ధతులు ఉన్నాయి. వాటిని వరుసగా చర్చించటమైనది.

I. అసలైన ఒంటి పద్దు విధానము (Crude Method)

II. ఒంటి పద్దు ఖాతా పుస్తకాలను జంట పద్దు విధానములోకి మార్చటము ద్వారా (Conversion Method)

### 3.4.I. అసలైన ఒంటి పద్దు విధానము: (Crude Method)

దీనినే మూలధన పోలిక (Capital Comparision)లేదా వ్యవహారాల నివేదిక (Statement of affairs) లేదా నికరవిలువ పద్ధతి (Net Worth Method) అని కూడా పిలుస్తారు.

సంవత్సర ప్రారంభములోను, సంవత్సరము చివరలో ఉన్న ఆస్తి-అప్పులు, సొంత వాడకాలు, పెట్టుబడి, అదనపు పెట్టుబడిని గురించిన సమాచారము లభ్యమయితే అసలైన ఒంటి పద్దు విధానము ప్రకారము లాభనష్టాలు నిర్ణయించవచ్చు. క్రింది నివేదికలను తయారు చేసి లాభనష్టాలను కనుగొనవచ్చును.

(a) సంవత్సర ప్రారంభాన ఉన్న వ్యవహారాల నివేదిక. (Statement of Affairs at the Beginning of the year)

(b) సంవత్సరము ఆఖరున ఉన్న వ్యవహారాల నివేదిక. (Statement of Affairs at the End of the year)

(c) లాభనష్టాల నివేదిక. (Statement of Profit and Loss)

### 3.4.I. a. వ్యవహారాల నివేదిక:

ఆస్తి అప్పుల పట్టీకి మరి యొక పేరే వ్యవహారాల నివేదిక. జంట పద్దు విధానమును ఉపయోగించి తయారు చేసినది కాదు కనుక ఆస్తి అప్పుల పట్టీ అనకుండా వ్యవహారాల నివేదిక అని పిలుస్తారు. ఆస్తి అప్పుల పట్టిక వలె కుడి వైపున ఆస్తులు, ఎడమ వైపున అప్పులు వ్రాయవలెను. ఆస్తుల మొత్తము నుండి అప్పుల మొత్తమును తీసివేయగా వచ్చిన దానిని నికర మూల్యము అంటారు. ఇది మూలధనాన్ని సూచిస్తుంది.

### వ్యవహారాల నివేదిక Vs ఆస్తి అప్పుల పట్టీ

ఇవి రెండూ ఒకే రకంగా కనిపించనప్పటికీ ప్రాథమికంగా వీటి మధ్య కొన్ని వ్యత్యాసాలు కలవు.

| | వ్యవహారాల నివేదిక | ఆస్తి అప్పుల పట్టీ |
|---|---|---|
| 1. | ఇది అంచనాల మీద, వర్తకుడిని అడిగి తెలుసుకున్న వివరాల మీద ఆధారపడి ఉంటుంది కనుక విశ్వసించదగినది కాదు | శాస్త్రీయమైన, సంపూర్ణమైన అకౌంటింగ్ విధానము మీద ఆధారపడినది కనుక పూర్తిగా విశ్వసించదగినది. |
| 2. | దీనిలో ఆస్తులను కుడిచేతి వైపు అప్పులను ఎడమచేతి వైపు వ్రాసి వ్యత్యాసాన్ని మూలధనము పేరుతో అప్పుల వైపు చూపి సమానము చేయుట జరుగుతుంది. కనుక దీనిని విశ్వసనీయమైన నివేదికగా భావించటానికి వీలులేదు. | జంటపద్దు విధానము ప్రకారము అంకణాను తయారుచేసి ఖచ్చితత్వాన్ని నిరూపించిన తరువాత, ఆ ఖాతా నిల్వలతో తయారుచేస్తారు కనుక పూర్తిగా ఆధారపడదగిన నివేదిక. మూలధనము ఖాతా ప్రత్యేకంగా ఉంటుంది. కనుక ఆస్తుల |
| 3. | నిల్వలలో తేడాను మూలధనమని అంటున్నారు. కనుక ఆస్తులు మొత్తము అప్పుల మొత్తానికి సమానంగా ఉండకపోవచ్చు. | మొత్తము అప్పుల మొత్తానికి ఎప్పుడూ సమానంగా ఉంటుంది |
| 4. | పుస్తకాలలో నుండి ఏదైనా ఒక ఆస్తి నిల్వను గాని అప్పు నిల్వను కానీ వదిలివేయటము జరిగితే, దానిని కనుగొనుట కష్టము. | ఏ ఒక్క ఆస్తి ఖాతా కానీ, అప్పు కానీ వదిలివేసినట్లయితే, ఆస్తి అప్పుల పట్టీ సమానము కాదు. |
| 5. | దీనిలో ఆస్తులను ఏ పద్ధతి ప్రకారము విలువ కట్టినది చూపటము జరగదు. | దీనిలో ఆస్తి, అప్పుల విలువలను ఖచ్చితమైనది మరియు యదార్థమైనవిగా (True and Correct) చెప్పవచ్చును. ఎందుకనగా ఖాతాల నిల్వలు అన్ని వ్యవహారాలను రికార్డు చేసిన తరువాత తేల్చినవి. |

### 3.4.II (c) లాభనష్టాల నివేదిక:

సంవత్సరము ఆఖరున తేల్చిన నికరమూల్యము, సంవత్సరము ప్రారంభాన తేల్చిన ఆస్తులు నికర మూల్యము పోల్చి లాభనష్టాలు తేల్చడానికి తయారుచేసే నివేదిక లాభనష్టాల నివేదిక. లాభము వలన ఆస్తుల నికర మూల్యము పెరుగుతుంది. నష్టము వలన తగ్గుతుంది. కాబట్టి సంవత్సరము ఆఖరున ఉన్న నికర మూల్యము సంవత్సర ప్రారంభమున ఉన్న ఆస్తుల నికర మూల్యము కంటే ఎక్కువైతే లాభము, తక్కువైతే నష్టము, సొంత వాడకాలు, అదనపు పెట్టుబడి ఉంటే ఆ మేరకు లాభనష్టాలను కొంత సవరించవలసి ఉంటుంది.

**లాభము లేదా నష్టమును కనుగొనుటకు అనసరించవలసిన క్రమము:**

Step 1. ప్రారంభ వ్యవహార నివేదికను తయారుచేసి సంవత్సర ప్రారంభములోని మూలధనమును తెలుసుకొనవలెను.

Step 2. అదే విధంగా సంవత్సరాంతములోని విలువలతో వ్యవహార నివేదికను తయారుచేసి ముగింపు మూలధనమును తెలుసుకొనవలెను.

Step 3. సంవత్సరాంతమున ఉన్న మూలధనమునకు వ్యాపారస్తుడు సంవత్సరములో తీసుకొన్న సొంతవాడకాలను కలుపవలెను.

Step 4. వ్యాపారస్తుడు సంవత్సరములో అదనపు మూలధనమును ప్రవేశపెట్టిన యెడల, ముగింపు మూలధనము నుండి అదనపు మూలధనమును తీసివేయవలెను.

Step 5. అదనపు మూలధనము తీసివేసిన తరువాత మిగిలిన మూలధనము నుండి ప్రారంభపు మూలధనము తీసివేసిన యెడల సంవత్సరములో వచ్చిన లాభము తెలుస్తుంది. దీనికి విరుద్ధంగా ప్రారంభ మూలధనము కంటే ముగింపు మూలధనము తక్కువ ఉన్న యెడల నష్టమని గ్రహించవలెను.

Step 6. మూలధనం పై వడ్డీ, సొంత వాడకాలపై వడ్డీ ఏదైనా ఉంటే పై ఫలితమునకు సర్దుబాటు చేయవలెను.

పై విధానాన్ని క్రింది సూత్రము ద్వారా తెలియపరచవచ్చును.

నికర ఆదాయము = (ముగింపు మూలధనము + సొంత వాడకాలు -అదనపు మూలధనము) - ప్రారంభపు మూలధనము.

**వ్యవహార నివేదిక నమూనా: ................. తేదిన**

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | **రూ.** |
|---|---|---|---|
| అప్పులు | xxx | ఆస్తులు | xxx |
| మూలధనము | xxx | | |
| (Balancing figure) | | | |

**లాభనష్టాల నివేదిక నమూనా**

| | **Rs.** |
|---|---|
| ముగింపు తేది నాటి నికర విలువలేదా మూలధనము | xxx |
| Add సొంత వాడకాలో | xxx |
| | **xxx** |
| Less అదనపు మూలధనము | xxx |
| సర్దుబాటు చేసిన మూలధనము | xxx |
| Less ప్రారంభపు తేదీన ఉన్న మూలధనము | xxx |
| నికర లాభము/ నికర నష్టము | **xxx** |

**3.4.I.d. ఉదాహరణలు:**

**I. ప్రారంభపు మూలధనము ఇచ్చినప్పుడు:**

(1) శ్రీరామ్ ఒంటి పద్దు విధానములో తన పుస్తకాలను నిర్వహిస్తున్నాడు. అతను 1.1.1990 న రూ.10,000 ల తో వ్యాపారము ప్రారంభించినాడు. 1990 డిసెంబర్ 31 న అతని ఆర్థిక పరిస్థితి క్రింది విధముగా ఉన్నది.

**ఆస్తులు:** చేతిలో నగదు 250, బ్యాంకులో నగదు 500 , ఫర్నిచర్ 1250, ప్లాంట్ 5,000, ఋణగ్రస్తులు 2,500, సరుకు 4500, వసూలు బిల్లులు 500.

**అప్పులు:** ఋణదాతలు 2000, చెల్లింపు బిల్లులు 250, చెల్లించవలసిన వ్యయాలు 250.

1990 సంవత్సరానికి శ్రీరామ్ పొందిన లాభము లేదా నష్టాన్ని తెలియజేయండి.

**1990 డిసెంబర్ 31 న ఉన్న వ్యవహారాల నివేదిక**

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 2,000 | చేతిలో నగదు | 250 |
| చెల్లింపు బిల్లులు | 250 | బ్యాంకులో నగదు | 500 |
| చెల్లించవలసిన వ్యయాలు | 250 | ఫర్నిచర్ | 1,250 |
| మూలధనము | | ప్లాంటు | 5,000 |
| (Balancing Figure) | 12,000 | ఋణగ్రస్తులు | 2,500 |
| | | సరుకు | 4,500 |
| | | వసూలు బిల్లులు | 500 |
| | **14,500** | | **14,500** |

**1990 డిసెంబర్ 31 తో అంతమయ్యే సంవత్సరానికి శ్రీరామ్ యొక్క లాభనష్టాల నివేదిక**

| | |
|---|---|
| ముగింపు మూలధనము (31-12-1990) | 12,000 |
| ప్రారంభ మూలధనము (1-1-1990) | 10,000 |
| నికరలాభము | 2,000 |

**లెక్కలో మూలధనాలు ఇవ్వనప్పుడు:**

జయంత్ అనే వ్యాపారస్తుడు తన ఖాతా పుస్తకాలను ఒంటి పద్దు విధానము ప్రకారము వ్రాస్తాడు. క్రింది సమాచారము నుండి 1998 డిసెంబర్ 31 వ తేదిలో అంతమయ్యే సం॥నికి అతని లాభనష్టాల నివేదిక తయారుచేయండి.

| | **1-1-1998** | **31-12-1998** |
|---|---|---|
| నగదు | 900 | 1200 |
| సరుకు | 6000 | 7500 |
| ఋణగ్రస్తులు | 12600 | 20400 |
| ఋణదాతలు | 10500 | 11400 |
| వసూలు బిల్లులు | 3600 | 1800 |
| చెల్లింపు బిల్లులు | 1500 | 2700 |
| ఫర్నిచర్ | 600 | 1800 |

**జవాబు:** 1998 జనవరి 1 వ తేదిన ఉన్న వ్యవహార నివేదిక

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | **రూ.** |
|---|---|---|---|
| ఋణదాతలు | 10,500 | నగదు | 900 |
| చెల్లింపు బిల్లులు | 1,500 | సరుకు | 6,000 |
| మూలధనము * | 11,700 | ఋణగ్రస్తులు | 12,600 |
| (అప్పుల వెరశి మీద ఆస్తులు | | వసూలు బిల్లులు | 3,600 |
| వెరశి మిగులు) | | ఫర్నిచర్ | 600 |
| | **23,700** | | **23,700** |

**అప్పులు 31-12-1998 న ఉన్న వ్యవహార నివేదిక**

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | **రూ.** |
|---|---|---|---|
| ఋణదాతలు | 11,400 | నగదు | 1,200 |
| చెల్లింపు బిల్లులు | 2,700 | సరుకు | 7,500 |
| మూలధనము * | 18,600 | ఋణగ్రస్తులు | 20,400 |
| | | వసూలు బిల్లులు | 1,800 |
| | | ఫర్నిచర్ | 1,800 |
| | **32,700** | | **32,700** |

**31-12-1998 తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల నివేదిక**

| | రూ. |
|---|---|
| ముగింపు మూలధనము (31-12-1998) | 18,600 |
| **Less:** ప్రారంభపు మూలధనం (1-1-1998) | 11,700 |
| 1998 సం॥నికి నికరలాభము | 6,900 |

(3) సునీల్ 1-1-1999 న రూ.20,000 తో వ్యాపారము ప్రారంభించినాడు ఇందులో రూ.18,000 నగదు రూపంలో మరియు మిగిలినది ఫర్నిచర్‌గా తీసుకువచ్చినాడు. సంవత్సరము మధ్యలో రూ.8,000 అదనంగా సంస్థలో ప్రవేశపెట్టినాడు. ఇందులో రూ.5000/- భార్య నుండి అప్పుగా తీసుకున్నాడు. నెలకు రూ.600 చొ॥న సొంతానికి వాడుకున్నాడు.

31-12-1999 న అతని ఆర్ధిక స్థితి క్రింది విధముగా ఉన్నది.

**ఆస్తులు:** సరుకు రూ.12,000, ఋణగ్రస్తులు రూ.10,000 , ఫర్నిచర్ 2000, వసూలు బిల్లులు రూ.1,800, ప్లాంట్ 11,000

**అప్పులు:** ఋణదాతలు 8,000, భార్య అప్పు 5,000

**1999 తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల నివేదికను చూపండి.**

**జవాబు:**

**సూచన:** ఈ సంవత్సరమే వ్యాపారము ప్రారంభించినాడు. కనుక ప్రారంభ మూలధనము రూ.20,000. ప్రారంభపు వ్యవహార నివేదిక తయారుచేయవలసిన పనిలేదు.

**31-12-1999 న వ్యవహార నివేదిక**

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 8,000 | చేతిలో నగదు | 200 |
| భార్య అప్పు | 5,000 | బ్యాంకులో నగదు | 3,000 |
| మూలధనము * | 27,000 | సరుకు | 12,000 |
| (Balancing Figure) | | ఋణగ్రస్తులు | 10,000 |
| | | ఫర్నిచర్ | 2,000 |
| | | వసూలు బిల్లులు | 1,800 |
| | | ప్లాంటు | 11,000 |
| | **40,000** | | **40,000** |

***Note:*** భార్య నుండి అప్పు అదనపు మూలధనము కాదు.

**31-12-1999 తో అంతమయ్యే సం॥నికి లాభనష్టాల నివేదిక** **రూ.**

| | |
|---|---|
| ముగింపు మూలధనము | 27,000 |
| Add సొంత వాడకాలు (600×12) | 7,200 |
| | 34,200 |
| Less అదనపు మూలధనము | 3,000 |
| సర్దుబాటు చేసిన ముగింపు మూలధనము | 31,200 |
| Less ప్రారంభ మూలధనము | 20,000 |
| లాభము | 11,200 |

**III Model: సర్దుబాట్లతో**

**(4) దిగువ ఇచ్చిన వివరాల నుండి 31-3-1981 తో అంతమయ్యే సం॥నికి లాభనష్టాల నివేదికను మరియు ఆ తేది నాటి వ్యవహార నివేదిక తయారుచేయండి.**

| | **1-4-1980** | **31-3-1981** |
|---|---|---|
| చేతిలో నగదు | 5350 | 5400 |
| ఓవర్ డ్రాఫ్ట్ | 45,000 | 40,000 |
| సరుకు | 59,350 | 62,200 |
| ఋణదాతలు | 38,600 | 37,200 |
| ఋణగ్రస్తులు | 30,200 | 29,800 |
| వసూలు బిల్లులు | 42,400 | 40,800 |
| భూమి భవనాలు | 53,000 | 53,000 |
| ఫర్నిచర్ | 4,600 | 4,600 |
| చెల్లింపు బిల్లులు | 62,000 | 58,000 |

ఈ సంవత్సరములో సొంతవాడకాలు రూ.6,000 భూమి భవనాలపై 2% ఫర్నిచర్ పై 10% తరుగుదలను లెక్కించండి. రాని బాకీల రిజర్వును 2 1/2 % ఏర్పాటు చేయండి.

**జవాబు:**

**1-4-1980 న వ్యవహార నివేదిక**

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఓవర్ డ్రాఫ్ట్ | 45,000 | చేతిలో నగదు | 5,350 |
| ఋణదాతలు | 38,600 | సరుకు | 59,350 |
| చెల్లింపు బిల్లులు | 62,000 | ఋణగ్రస్తులు | 30,200 |
| మూలధనము * | 49,300 | వసూలు బిల్లులు | 42,400 |
| | | ఫర్నిచర్ | 4,600 |
| | | భూమి, భవనాలు | 53,000 |
| | **1,94,900** | | **1,94,900** |

**31-3-1981 న వ్యవహార నివేదిక**

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఓవర్ డ్రాఫ్ట్ | 40,000 | చేతిలో నగదు | 5,400 |
| చెల్లింపు బిల్లులు | 58,000 | సరుకు | 62,200 |
| ఋణదాతలు | 37,200 | వసూలు బిల్లులు | 40,800 |
| మూలధనము * | 60,600 | ఋణగ్రస్తులు | 29,800 |
| | | ఫర్నిచర్ | 4,600 |
| | | భూమి, భవనాలు | 53,000 |
| | **1,95,800** | | **1,95,800** |

**లాభనష్టాల నివేదిక (31-3-1981 తో అంతమయ్యే సం॥నికి)**

| | | |
|---|---|---|
| ముగింపు మూలధనము | | 60,600 |
| Add సొంత వాడకాలు | | 6,000 |
| | | 66,600 |
| Less ప్రారంభపు మూలధనము | | 49,300 |
| సర్దుబాట్లకు ముందు లాభము | | **17,300** |
| Less తరుగుదల: భూమి, భవనాలపై | 53000× 2/100 = 1060 | |
| ఫర్నిచర్ పై | 4600 × 10/100 = 460 | |
| రాని బాకీల రిజర్వు | 29800 × 5/200 = 745 | 2,265 |
| నికర లాభము | | 15,035 |

**31-3-1981 న వ్యవహార నివేదిక (సర్దుబాట్లతో)**

| అప్పులు | | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|---|
| ఓవర్ డ్రాఫ్టు | | 40,000 | చేతిలో నగదు | | 5,400 |
| చెల్లింపు బిల్లులు | | 58,000 | సరుకు | | 62,200 |
| ఋణదాతలు | | 37,200 | వసూలు బిల్లులు | | 40,800 |
| మూలధనము: | 49,300 | | ఋణగ్రస్తులు | 29,800 | |
| Add నికరలాభము | 15,035 | | Less రిజర్వ్ | 745 | 29,055 |
| | 64,335 | | ఫర్నిచర్ | 4,600 | |
| Less సొంత వాడకాలు | 6,000 | 58,335 | Less తరుగుదల | 460 | 4,140 |
| | | | భూమి, భవనాలు | 53,000 | |
| | | | Less తరుగుదల | 1,060 | 51,940 |
| | | **1,93,535** | | | **1,93,535** |

**(5) ఆనంద్ అనే వ్యాపారస్తుడు దిగువ సమాచారాన్ని ఇచ్చి, 1996 డిసెంబర్ 31 తో అంతమయ్యే సంవత్సరానికి వ్యాపార ఫలితాన్ని చూపమని కోరినాడు.**

**1-1-1986 న నిల్వలు:** చేతిలో నగదు 1,000, సరుకు 3,000, వసూలు బిల్లులు 5,600, ఫర్నిచర్ 1,400, యంత్రాలు 9,000, చెల్లింపు బిల్లులు 3,000, స్నేహితుడి నుండి అప్పు 2,000

**31-12-1986 న నిల్వలు:** చేతిలో నగదు 1,500, సరుకు 2,500, వసూలు బిల్లులు 6,000, ఫర్నిచర్ 1,400, యంత్రాలు 8,600, చెల్లింపు బిల్లులు 2,000.

పై సంవత్సరములో అతను 2,500 అదనపు మూలధనము ప్రవేశపెట్టినాడు. నెలకు 250 చొ॥న సొంతానికి తీసుకున్నాడు. స్నేహితుడు అప్పుపై వడ్డీ రూ.60 ఇంకా చెల్లించలేదని తెలియజేస్తున్నాడు. సంశయాత్మక బాకీలకు 5% నిధిని ఏర్పాటు చేయవలెను.

**జవాబు:**

**1-1-1986 న వ్యవహార నివేదిక**

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| చెల్లింపు బిల్లులు | 3,000 | చేతిలో నగదు | 1,000 |
| స్నేహితుడి నుండి అప్పు | 2,000 | సరుకు | 3,000 |
| మూలధనము * | 15,000 | వసూలు బిల్లులు | 5,600 |
| | | ఫర్నిచర్ | 1,400 |
| | | యంత్రాలు | 9,000 |
| | **20,000** | | **20,000** |

**31-12-1986 న వ్యవహార నివేదిక**

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| చెల్లింపు బిల్లులు | 2,000 | చేతిలో నగదు | 1,500 |
| మూలధనము * | 18,000 | సరుకు | 2,500 |
| | | వసూలు బిల్లులు | 6,000 |
| | | ఫర్నిచర్ | 1,400 |
| | | యంత్రాలు | 8,600 |
| | 20,000 | | 20,000 |

**31-12-1986 తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల నివేదిక** రూ

| | | |
|---|---|---|
| ముగింపు మూలధనము | | 18,000 |
| Add సొంత వాడకాలు | | 3,000 |
| | | 21,000 |
| Less అదనపు మూలధనము | | 2,500 |
| | | 18,500 |
| Less ప్రారంభ మూలధనము | | 15,000 |
| సర్దుబాట్లకు ముందు మూలధనము | | 3,500 |
| Less అప్పు పై వడ్డీ 60 | | |
| రానిబాకీల రిజర్వ్ 300 | 360 | 360 |
| నికర లాభం | | **3,140** |

**(6) మహేష్ తన ఖాతాలను ఒంటిపద్దు విధానములో నిర్వహిస్తున్నాడు. 31-10-1982 తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల నివేదిక ను తయారుచేయండి.**

| ఆస్తులు, అప్పులు | 1-11-1981 | 31-10-1982 |
|---|---|---|
| బ్యాంకు నిల్వ | 560 Cr | 350 |
| చేతిలో నగదు | 10 | 50 |
| ఋణగ్రస్తులు | 4,500 | 3,600 |
| ఋణదాతలు | 2,650 | 3,000 |
| సరుకు | 2,700 | 2,900 |
| ప్లాంటు | 4,000 | 4,000 |
| ఫర్నిచర్ | 1,000 | 1,000 |

పై సంవత్సరములో అతన 2000 రూపాయలు సొంతానికి వాడుకున్నాడు. 1-7-1982 న అదనపు మూలధనము రూ.4200 ప్రవేశపెట్టినాడు. ఋణగ్రస్తుపై 5% సంశయాత్మక బాకీల రిజర్వును ఉంచండి.

ప్లాంటు పై 10% మరియు ఫర్నిచర్ పై 15% తరుగుదల లెక్కించండి. మూలధనము పై 53 (p.a) వడ్డీ లెక్కించండి.

**జవాబు:**

**1-11-1981 న వ్యవహార నివేదిక**

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఓవర్ డ్రాఫ్టు | 560 | చేతిలో నగదు | 10 |
| ఋణదాతలు | 2,650 | ఋణగ్రస్తులు | 4,500 |
| మూలధనము * | 9,000 | సరుకు | 2,700 |
| (Balancing Figure) | | ప్లాంట్ | 4,000 |
| | | ఫర్నిచర్ | 1,000 |
| | **12,210** | | **12,210** |

**31-12-1982 న వ్యవహార నివేదిక**

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 3,000 | చేతిలో నగదు | 50 |
| మూలధనము * | 8,900 | బ్యాంకులో నగదు | 350 |
| | | ఋణగ్రస్తులు | 3,600 |
| | | సరుకు | 2,900 |
| | | ప్లాంట్ | 4,000 |
| | | ఫర్నిచర్ | 1,000 |
| | **11,900** | | **11,900** |

| **31-10-1982 తో అంతమయ్యే సం॥నికి లాభనష్టాల నివేదిక** | **రూ** |
|---|---|
| ముగింపు మూలధనము | 8,900 |
| Add సొంత వాడకాలు | 2,000 |
| | 10,900 |
| Less అదనపు మూలధనము | 4,200 |
| | 6,700 |
| Less ప్రారంభపు మూలధనము | 9,000 |
| నష్టము | 2,300 |

**సర్దుబాట్లు:**

| | | | | |
|---|---|---|---|---|
| Add. | రానిబాకీల రిజర్వు 3600 × 5/100 = | 180 | | |
| | ప్లాంట్ పై తరుగుదల 4000×10/100 = | 400 | | |
| | ఫర్నిచర్ పై తరుగుదల 1000×15/100 = | 150 | | |
| | మూలధనము పై వడ్డీ | 520 | | 1,250 |
| | (a) 9000 × 5/100 | 450 | | |
| | (b) 4200 × 5/100 × 4/12 | 70 | నికర నష్టం | 3,550 |

**7. రాజేష్ ఇచ్చిన వివరాల నుండి 1988 సంవత్సరములో వచ్చిన లాభము లేదా నష్టమును చూపండి.**

| | 1-1-1988 | 31-12-1988 |
|---|---|---|
| బ్యాంకు నిల్వ | 740Cr | 400 |
| చేతిలో నగదు | - | 10 |
| ఋణగ్రస్తులు | 5,300 | 8,800 |
| ఋణదాతలు | 1,500 | 1,950 |
| సరుకు | 1,700 | 1,900 |
| ప్లాంట్ | 2,000 | 2,000 |
| ఫర్నిచర్ | 140 | 140 |

పై సంవత్సరములో అతను రూ. 3,000 సొంతానికి వాడుకున్నాడు మరియు 1-7-1988 న రూ. 600 అదనపు మూలధనం గా తీసుకున్నాడు. ఋణగ్రస్తులపై 5% నిధిని ఏర్పాటు చేయవలెను. ప్లాంట్ పై 5% తరుగుదల లెక్కించవలెను. మూలధనము పై వడ్డీ 5% లెక్కించండి.

**జవాబు:**

**1-1-1988 న వ్యవహార నివేదిక**

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఓవర్ డ్రాఫ్టు | 740 | ఋణగ్రస్తులు | 5,300 |
| ఋణదాతలు | 1,500 | సరుకు | 1,700 |
| మూలధనము * | 6,900 | ప్లాంట్ | 2,000 |
| | | ఫర్నిచర్ | 140 |
| | **9,140** | | **9,140** |

### 31-12-1988 న వ్యవహార నివేదిక

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 1,950 | చేతిలో నగదు | 10 |
| మూలధనము * | 11,300 | బ్యాంకులో నగదు | 400 |
| | | ఋణగ్రస్తులు | 8,800 |
| | | సరుకు | 1,900 |
| | | ప్లాంట్ | 2,000 |
| | | ఫర్నిచర్ | 140 |
| | 13,250 | | 13,250 |

### 31-12-1988 తో అంతమయ్యే సం॥నికి లాభనష్టాల నివేదిక

| | | రూ |
|---|---|---|
| ముగింపు మూలధనము | | 11,300 |
| Add సొంత వాడకాలు | | 3,000 |
| | | 14,300 |
| Less: అదనపు మూలధనము | | 600 |
| | | 13,700 |
| Less: ప్రారంభపు మూలధనము | | 6,900 |
| సర్దుబాట్లకు ముందు లాభము | | 6,800 |
| Less రానిబాకీల రిజర్వు | 440 | |
| ప్లాంట్ పై తరుగుదల | 100 | |
| మూలధనం పై వడ్డీ | 360 | 900 |
| 6900 × 5/100 = 345 | | |
| 600 × 5/100 × 6/12 = 15 | | |
| నికర లాభము | | 5,900 |

**గమనిక:**

1) మూలధనము పై వడ్డీ : ప్రారంభ మూలధనము = 6,900
సంవత్సర వడ్డీ = 6900 × 5/100 345
అదనపు మూలధనము = 600
1-7-1988 న (అనగా 6 మాసాలకు) = 600 × 5/100 × 6/12 = 15

2) రాని బాకీల రిజర్వు = 8800 × 5/100 = 440

3) తరుగుదల ప్లాంట్ పై = 2000 × 5/100 = 100

**(8) ఒక వ్యాపారి తన ఖాతా పుస్తకాలను ఒంటి పద్దు పద్ధతిపై వ్రాసాడు. 31 డిసెంబర్ 2002 న అతని పరిస్థితి క్రింది విధంగా ఉన్నది. బ్యాంకులో నగదు 9000, సరుకునిల్వ 60000, ఋణగ్రస్తులు 90,000, యంత్రాలు 1,50,000 , ఋణదాతలు 69,000. 31 డిసెంబర్ 2003 న అతని పరిస్థితి క్రింది విధముగా ఉన్నది. బ్యాంకులో నగదు 12,000, సరుకు 75,000, ఋణగ్రస్తులు 1,35,000 యంత్రాలు 1,35,000, ఋణదాతలు 75,000. ఆ సంవత్సరములో మరికొంత అదనముగా రూ. 30,000 లను మూలధనముగా ప్రవేశపెట్టి నెలకు 900 చొ॥న సొంత వాడకాలను తీసుకొనెను. పైన ఇచ్చిన వివరముల నుండి 31-12-2003 తో అంతమయ్యే సంవత్సరమునకు ఆ వ్యాపారికి వచ్చిన లాభము లేదా నష్టమును కనుగొనండి.**

**జవాబు:**

**31-12-2002 నాటి వ్యవహార నివేదిక**

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 69,000 | బాంకులో నగదు | 9,000 |
| మూలధనము* | 2,40,000 | సరుకు | 60,000 |
| | | ఋణగ్రస్తులు | 90,000 |
| | | యంత్రాలు | 1,50,000 |
| | 3,09,000 | | 3,09,000 |

**31.12.2003 నాటి వ్యవహార నివేదిక**

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 75,000 | బాంకులో నగదు | 12,000 |
| మూలధనం * | 2,82,000 | ఋణగ్రస్తులు | 1,35,000 |
| | | యంత్రాలు | 1,35,000 |
| | 3,57,000 | | 3,57,000 |

| 31.12.2003 తో అంతమయ్యే సం॥నికి లాభనష్టాల నివేదిక | రూ. |
|---|---|
| ముగింపు మూలధనం | 2,82,000 |
| Add సొంతవాడకాలు(900×12) | 10,800 |
| | 2,92,800 |
| Less అదనపు మూలధనం | 30,000 |
| | 2,62,800 |
| Less ప్రారంభపు మూలధనం | 2,40,000 |
| లాభము | 22,800 |

**సూచన:** సొంతవాడకాలు నెలకు 900 అనగా సం॥నికి 900×12=10,800.

**9.1.4.1994 న దినేష్ వ్యవహార నివేదిక క్రింది విధంగా ఉన్నది**

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 16,500 | నగదు | 7,450 |
| చెల్లించవలసిన వ్యయాలు | 3,500 | ఋణగ్రస్తులు | 25,350 |
| మూలధనం | 50,000 | సరుకు | 30,300 |
| | | ఫర్నిచర్ | 6,900 |
| | **70,000** | | **70,000** |

1995 మార్చి 31 తో అంతమయ్యే సం॥నికి అతని సొంతవాడకాలు 15,000. ఇంకా అతను 600ల సరుకును సొంతానికి వాడుకున్నాడు. 1.10.1994 న తన ఇంటిలోని ఫర్నిచర్‌ను 2,100ల విలువకు వ్యాపారం లోనికి మళ్ళించాడు.

**31.3.1995 న ఆస్తులు, అప్పులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.**

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| చెల్లించవలసిన వ్యయాలు | 4,300 | నగదు | 6,580 |
| ఋణదాతలు | 18,600 | ఋణగ్రస్తులు | 36,900 |
| | | సరుకు | 40,320 |
| | | ఫర్నిచర్ | 9,000 |
| | | ముందుగా చెల్లించిన అద్దె | 400 |

1. ఫర్నిచర్ పై 10% తరుగుదల లెక్కించాలి.

2. రానిబాకీల నిధిని ఋణగ్రస్తులపై ఏర్పాటు చేయండి.

3. మూలధనం పై 5% వడ్డీని లెక్కించాలి.

**31.3.1995 తో అంతమయ్యే సం॥నికి లాభనష్టాల నివేదికను మరియు ఆ తేది నాటి వ్యవహారాల నివేదికను తయారు చేయండి.**

**జవాబు:** ముగింపు మూలధనం (31.3.1995)

= ఆస్తులు - అప్పులు

= 93,200 - 22,900 = 70,300.

| **31.3.1995తో అంతమయ్యే సం॥నికి లాభనష్టాల నివేదిక** | | రు. |
|---|---|---|
| ముగింపు మూలధనం | | 70,300 |
| Add సొంతవాడకాలు (నగదు 15,000, సరుకు 600) | | 15,600 |
| | | 85,900 |
| Less అదనపు మూలధనం (ఫర్నిచర్ విలువ) | | 2,100 |
| | | 83,800 |
| Less ప్రారంభపు మూలధనం | | 50,000 |
| సర్దుబాట్లకు ముందు లాభము | | 33,800 |
| Less రానిబాకీల రిజర్వు | 1,845 | |
| తరుగుదల (690 + 105) | 795 | |
| మూలధనంపై వడ్డీ | 2,500 | 5,140 |
| నికర లాభం | | 28,660 |

**31.3.1995 న వ్యవహారాల నివేదిక (సర్దుబాట్లతో)**

| **అప్పులు** | | Rs. | **ఆస్తులు** | | Rs. |
|---|---|---|---|---|---|
| చెల్లించవలసిన వ్యయాలు | | 4,300 | నగదు | | 6,580 |
| ఋణదాతలు | | 18,600 | సరుకు | | 40,320 |
| మూలధనం | 50,000 | | ఋణగ్రస్తులు | 36,900 | |
| Add నికర లాభం | 28,660 | | Less రిజర్వు | 1,845 | 35,055 |
| Add అదనపు మూలధనం | 2,100 | | ముందుగా చెల్లించిన అద్దె | | 400 |
| Add వడ్డీ | 2,500 | | ఫర్నిచర్ | 6,900 | |
| | 83,260 | | Add చేర్పులు | 2,100 | |
| Less సొంతవాడకాలు | 15,600 | 67,660 | | 9,000 | |
| | | | Less తరుగుదల | 795 | 8,205 |
| | | **90,560** | | | **90,560** |

**గమనిక:**

1. రానిబాకీల రిజర్వు= 36,900 × 5/100 = 1,845
2. ఫర్నిచర్ పై తరుగుదల= 6,900 × 10/100 = 690
   అదనంగా చేర్చిన ఫర్నిచర్= 2,100 × 10/100 × 6/12 = 105 **795 (1-10-94 అంటే 6 మాసాలకు)**
3. మూలధనం పై వడ్డీ= 50,000 × 5/100 = 2,500.

### 3.4.II ఒంటి పద్దు ఖాత పుస్తకాలను జంట పద్దు విధానములోకి మార్చుటకు లేదా మార్పిడి పద్ధతి (Conversion of Single Entry upto Double Entry):

నికర విలువ పద్ధతి స్థూల లాభము మరియు నికర లాభమును కనుగొనటానికి కావలసిన వివరాలను ఇవ్వలేదు. వ్యాపారస్తునకు సంస్థ అభివృద్ధికి అవసరమయ్యే సమాచారాన్ని కూడా ఈ పద్ధతి ఇవ్వలేకపోయింది. అందుకని ఇవ్వని సమాచారము కనుక్కొని అంకణాను తయారుచేసి, ముగింపు లెక్కలను తయారుచేయవచ్చు. దీనిని మార్పిడి పద్ధతి అంటారు.

ఒంటి పద్దు విధానములో ఖాతాలు వ్రాయటానికి సార్వజనీనమైన పద్ధతి ఏదీ లేదు. వివిధ వర్తకులు వివిధ పద్ధతులు అవలంభిస్తారు. అందువలన ఈ ఖాతాలను జంట పద్దు విధానములోకి మార్చటానికి తీసుకోవలసిన చర్యలు ఒంటి పద్దు విధానములో అనుసరించిన పద్ధతి మీద ఆధారపడి ఉంటాయి. అసలైన ఒంటి పద్దు విధానములో వ్యక్తిగత ఖాతాలు మాత్రమే వ్రాస్తారు. మిగిలిన అంశాలు అనగా ఆస్తులు, అప్పులు, పెట్టుబడి, సొంతవాడకాలు, కొనుగోలు, అమ్మకాలు మొదలైన సమాచారాన్ని పుస్తకాల నుండి వర్తకుడిని అడిగి కానీ సేకరించుకొనవలెను.

### 3.4.II.a ఒంటి పద్దు ఖాతాలను జంట పద్దులోనికి మార్చటానికి క్రింది చర్యలు తీసుకొనవలెను.

1. ప్రారంభపు వ్యవహారాల నివేదిక: సంవత్సర ప్రారంభాన ఉన్న ఆస్తులు, అప్పులు తీసుకొని వ్యవహారాల నివేదిక తయారుచేయవలెను. అప్పుల వెరశి మీద ఆస్తులు మిగులును పెట్టుబడిగా భావించాలి. చాలా సందర్భాలలో దీనిలోని కొన్ని అంశాలను ఇవ్వకపోవచ్చు.

**ఉదా:** ఋణగ్రసుల, ఋణదాతల ఖాతా ప్రారంభ నిల్వ లేదా చేతిలో నగదు ప్రారంభ నిల్వ మొదలైనవి. అయితే ఇచ్చిన వివరాలతో వ్యవహారాల నివేదికను అసంపూర్తిగా అయినప్పటికీ తయారుచేసినట్లయితే ఇవ్వని వివరాలు ఏవీ అనేది అవగాహన కలుగుతుంది.

**2. నగదు పుస్తకాన్ని తయారుచేయవలెను.**

ఇది చాలా ప్రాధాన్యత కలిగిన అంశము. ఎట్టి పరిస్థితులలోను నగదు పుస్తకాన్ని తయారుచేయటము మర్చిపోకూడదు.

ఇవ్వని నగదు లేదా బ్యాంకు ప్రారంభ నిల్వలు గానీ ముగింపు నిల్వలను కానీ కనుక్కోవచ్చు . ఈ రెండు అంశాలను ఇచ్చినప్పటికీ నగదు పుస్తకాన్ని తయారుచేయవలెను. ఏదైనా వ్యత్యాసముంటే (డెబిట్ కన్నా క్రెడిట్ తక్కువగా ఉంటే When credit is shorter than debit) వివిధ ఖర్చులు గానీ, నగదు కొనుగోలు కానీ సొంత వాడకాలు కానీ వెల్లడి చేస్తుంది.

అలాగే డెబిట్ మొత్తము క్రెడిట్ కన్నా తక్కువగా ఉన్నప్పుడు (When debit is shorter they credit) నగదు అమ్మకాలు ఆదాయాలు కానీ, అదనపు మూలధనమును కానీ వెల్లడిచేయవచ్చు.

**3. అరువు అమ్మకాలను కనుగొనుటకు మొత్తము ఋణగ్రస్తుల ఖాతాను తయారుచేయవలెను:**

ఋణగ్రస్తుల ఖాతా నమూనా క్రింది విధంగా ఉంటుంది.

**Dr** **ఋణగ్రస్తుల ఖాతా** **Cr**

| వివరాలు | రూ. | వివరాలు | రూ. |
|---|---|---|---|
| To ప్రారంభపు నిల్వ | xxx | By నగదు వసూళ్ళు | xxx |
| To అరువు అమ్మకాలు | xxx | By ఇచ్చిన డిస్కౌంట్ | xxx |
| To అనాదరించిన బిల్లులు, చెక్కులు | xxx | By అమ్మకాల వాపస్‌లు | xxx |
| To మళ్ళింపులు(ఏవైనా ఉంటే) | xxx | By వసలూలు బిల్లులు | xxx |
| | | By రాని బాకీలు | xxx |
| | xxx | By తేల్చిన నిల్వ (ముగింపు నిల్వ) | xxx |

పై ఖాతాలో సంబంధిత ఏ ఒక్క అంశము ఇవ్వకపోయినా, ఇచ్చిన అంశాలను ఖాతాలో వ్రాసి, నిల్వ తేలిస్తే ఆ వ్యత్యాసము ఇవ్వని అంశము అవుతుంది. వాస్తవంగా ఋణగ్రస్తుల ఖాతాలో పై అంశాలన్నీ ఉండవచ్చు కానీ ఆచరణలో మనము లెక్కలు చేసేటప్పుడు క్లుప్తంగా కొద్ది అంశాలను ఇస్తారు. ఇచ్చిన వివరాలతో చిన్న ఖాతాను 'T shape' తో వేసుకుంటే ఇవ్వని అంశాన్ని కనుక్కోవచ్చు.

**ఉదా:** ఋణగ్రస్తుల ప్రారంభనిల్వ 100, నగదు వసూలు 200, ముగింపు నిల్వ 300 అని ఇచ్చారు అనుకోండి. ఇక్కడ అరువు అమ్మకాలు ఇవ్వలేదు. దానిని కనుగొనుటకు ఋణగ్రస్తుల ఖాతా తయారుచేయాలి.

**ఋణగ్రస్తుల ఖాతా**

| | | | |
|---|---|---|---|
| ప్రారంభ నిల్వ | 100 | వసూలైన నగదు | 200 |
| అరువు అమ్మకాలు | 400 | ముగింపు నిల్వ | 300 |
| | 500 | | 500 |

ఇక్కడ కనుగొన్న అరువు అమ్మకాలు 400 ను Balancing Figure అంటారు. సాధారణంగా ఋణగ్రస్తులకు సంబంధించి పై నాలుగు అంశాలలో ఏవైనా మూడింటిని ఇస్తారు. ఇవ్వని అంశాన్ని పై విధంగా కనుక్కోవాలి. ఋణగ్రస్తుల ఖాతా డెబిట్ నిల్వ చూపుతుంది కనుక ప్రారంభనిల్వను డెబిట్ వైపు చూపాలి. ముగింపు నిల్వను, వసూలైన నగదును క్రెడిట్ వైపు చూపవలెను. వ్యత్యాసము అరువు అమ్మకాలు అవుతుంది.

అరువు కొనుగోళ్ళు:- ఈ అంశము కనుక్కోవటానికి మొత్తము ఋణదాతల ఖాతా తయారుచేయవలెను. మొత్తము ఋణదాతల ఖాతా క్రింది విధంగా ఉంటుంది.

**ఋణదాతల ఖాతా**

**Dr.** **Cr.**

| వివరాలు | రూ. | వివరాలు | రూ. |
|---|---|---|---|
| To నగదు చెల్లింపులు | | By ప్రారంభ నిల్వ | xxx |
| To వచ్చిన డిస్కౌంట్ | xxx | By అరువు కొనుగోలు | xxx |
| To కొనుగోలు వాపస్‌లు | xxx | By అనాదరణ చేసిన చెల్లిపు బిల్లులు | xxx |
| To చెల్లింపు బిల్లులు | xxx | By మళ్ళింపులు | xxx |
| To మళ్ళింపులు (ఏవైనా ఉంటే) | xxx | | |
| To ముగింపు నిల్వ | xxx | | |
| | xxx | | xxx |

సాధారణంగా పరీక్షలలో ఋణదాతల ఖాతాకు సంబంధించిన ప్రధాన అంశాలు 4 లో మూడు ఇస్తారు. ప్రారంభ నిల్వ, ముగింపు నిల్వ ఋణదాతలకు నగదు చెల్లింపు, అరువు కొనుగోళ్ళు. ఈ నాల్గింటిలో ఏ ఒక్క అంశమైనా ఇవ్వకపోతే . మిగిలిన మూడు అంశాలలో ఖాతా వేసి ఇవ్వని అంశాన్ని కనుక్కోవచ్చు.

**ఉదా:** ఋణదాతలు ప్రారంభనిల్వ 1,000
ఋణదాతలకు చెల్లించిన నగదు 4,000
ఋణదాతల ముగింపు నిల్వ 2,000
అరువు కొనుగోళ్ళు ?

**ఋణదాతల ఖాతా**

| | | | |
|---|---|---|---|
| To నగదు | 4,000 | By ప్రారంభ నిల్వ | 1,000 |
| To ముగింపు నిల్వ | 2,000 | By అరువు కొనుగోళ్ళు | 5,000 |
| | 6,000 | | 6,000 |

**5. వసూలు బిల్లులకు సంబంధించిన సమాచారము : వసూల బిల్లు ఖాతాలో క్రింది అంశాలు ఉంటాయి.**

**వసూలు బిల్లుల ఖాతా**

| Dr. | | | Cr. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ (ప్రారంభనిల్వ) | xxx | By నగదు(బిల్లుల ఆదరణ ద్వారా వచ్చిన నగదు) | xxx |
**ఋణగ్రస్తుల ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 15,610 | By నగదు | 70,800 |
| To అమ్మకాలు | 74,090 | By తేల్చిన నిల్వ | 18,900 |
| | **89,700** | | **89,700** |

(c)

**ఋణదాతల ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| To బ్యాంకు | 30,120 | By తెచ్చిన నిల్వ | 3,070 |
| To తేల్చిన నిల్వ | 5,350 | By కొనుగోలు | 32,400 |
| | **35,470** | | **35,470** |

**31.12.2000 తో అంతమయ్యే సం॥నికి వర్తకపు లాభనష్టాల ఖాతా**

| Dr | | Cr | |
|---|---|---|---|
| To కొనుగోలు | 32,400 | By అమ్మకాలు | 74,090 |
| To స్థూల లాభం * | 41,690 | | |
| | 74,090 | | 74,090 |
| To జీతాలు | 6,100 | By స్థూల లాభం | 41,690 |
| To అద్దె | 3,150 | | |
| To వివిధ ఖర్చులు | 1,280 | | |
| To నికర లాభం * | 31,160 | | |
| | **41,690** | | **41,690** |

**31.12.2000 న ఉన్న ఆస్తి అప్పుల పట్టీ**

| **అప్పులు** | | **రూ.** | **ఆస్తులు** | **రూ.** |
|---|---|---|---|---|
| ఋణదాతలు | | 5,350 | బ్యాంకులో నగదు | 7,710 |
| మూలధనం | 27,610 | | ఋణగ్రస్తులు | 18,900 |
| Add నికర లాభం | 31,160 | | ఫర్నిచర్ | 10,850 |
| | 58,770 | | | |
| Less సొంతవాడకాలు | 27,200 | 31,570 | | |
| | | **36,920** | | **36,920** |

**19. వివేక్ ఒంటి పద్దు విధానములో లెక్కలు వ్రాస్తాడు. అతను 60,000 ల పెట్టుబడితో 1.1.1994న ఒక వ్యాపారాన్ని కొనుగోలు చేసినాడు. ఈ ధరలో గుడ్‌విల్ 10,000, ఫర్నిచర్ 4,000, సరుకు 30,000, లకు చూపి మిగిలిన దానిని బ్యాంకులో వేసినాడు.**

ఆ సం॥రంలో నగదు అమ్మకాలు 2,30,000 కాగా, అందులో 2,17,000 బ్యాంకులో వేసినాడు. మిగిలినదానిని నగదు చెల్లింపులకు ఉపయోగించినాడు.

బ్యాంకు నుండి మరియు నగదు నుండి చేసిన చెల్లింపులు క్రింది విధంగా కలవు.

| | **రూ.** |
|---|---|
| కొనుగోలు | 1,63,000 |
| జీతాలు | 16,000 |
| పరోక్ష వేతనాలు | 6,200 |
| వర్తకపు ఖర్చులు | 7,000 |

| | |
|---|---|
| అద్దె, పన్నులు :- వ్యాపారానికి | 6,200 |
| సొంతానికి | 2,900 |
| సొంతానికి చెల్లించినవి | 2,000 |
| సొంతవాడకాలు | 24,500 |

సం॥రంలో వివేక్ సరుకు 39,000, ఋణగ్రస్తులు 16,000, ఋణదాతలు 13,000, మరియు బ్యాంకులో నగదు 8,600ల వరకు కలవు. ఫర్నిచర్ పై 5% తరుగుదల, మూలధనం పై 5% వడ్డీ లెక్కించవలెను. రానిబాకీల కొరకు 2,000లు నిధిని ఏర్పాటు చేయండి. 31.12.1994తో అంతమయ్యే సం॥నికి వర్తకపు లాభనష్టాల ఖాతాను, నగదు ఖాతాను, బ్యాంకు ఖాతాను, మరియు ఆ తేదీన ఆస్తి ఉన్న అప్పుల పట్టీని తయారు చేయండి.

జవాబు:-

**సూచన:**

వ్యాపారస్తుడు నగదు నుండి మరియు బ్యాంకు నుండి చేసిన మొత్తము చెల్లింపులు 2,36,400 ఉన్నవి. కానీ బ్యాంకులో వేసిన మొత్తము 2,33,000 కలదు. కనుక ఈ తేడా 3,400 నగదు నుండి చెల్లింపు చేసాడు. చేతిలో నగదు మొత్తము 13,000 కలదు. దీని నుండి 3,400 చెల్లిస్తే చేతిలో నగదు నిల్వ మిగిలిన 9,600 అవుతుంది.

**31.12.1994 తో అంతమయ్యే సం॥నికి వర్తకపు లాభనష్టాల ఖాతా**

| Dr | | | | | | Cr |
|---|---|---|---|---|---|---|
| To ప్రారంభపు సరుకు | | 30,000 | By అమ్మకాలు : అరువు | 16,000 | | |
| To కొనుగోలు :అరువు | 13,000 | | నగదు | 2,30,000 | | 2,46,000 |
| నగదు | 1,63,000 | 1,76,000 | By ముగింపు సరుకు | | | 39,000 |
| To స్థూల లాభం | | 79,000 | | | | |
| | | 2,85,000 | | | | 2,85,000 |
| To జీతాలు | | 16,000 | By సూల లాభం | | | 79,000 |
| To వేతనాలు (పరోక్ష) | | 6,200 | | | | |
| To అద్దె, పన్నులు (వ్యాపారానికి) | | 6,200 | | | | |
| To వర్తకపు ఖర్చులు | | 7,000 | | | | |
| To మూలధనం పై వడ్డీ (60,000×5/100) | | 3,000 | | | | |
| To తరుగుదల :- | | | | | | |
| To ఫర్నిచర్ పై (4,000×5/100) | | 200 | | | | |
| To రానిబాకీల రిజర్వు | | 2,000 | | | | |
| To నికర లాభం(మూలధనం ఖా॥మళ్ళింపు) | | 38,400 | | | | |
| | | **79,000** | | | | **79,000** |

**31.12.1994 న ఉన్న ఆస్తి అప్పుల పట్టీ**

| అప్పులు | | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|---|
| ఋణదాతలు | | 13,000 | చేతిలో నగదు * | | 9,600 |
| మూలధనం | 60,000 | | బ్యాంకులో నగదు | | 8,600 |
| Add వడ్డీ | 3,000 | | ఋణగ్రస్తులు | 16,000 | |
| | 38,400 | | Less రానిబాకీల నిధి | 2,000 | 14,000 |
| Add లాభాలు | 1,01,400 | | సరుకు | | 39,000 |
| Less సొంతవాడకాలు | 29,400 | 72,000 | ఫర్నిచర్ | 4,000 | |
| (2,900+24,500+2,000) | | | Less తరుగుదల | 200 | 3,800 |
| | | | గుడ్‌విల్ | | 10,000 |
| | | **85,000** | | | **85,000** |

## 3.5 సంగ్రహ ప్రశ్నలు

1. ఒంటి పద్దు విధానము అనగా నేమి?
2. ఒంటి పద్దు విధానములలోని లోపాలను వివరించండి.
3. ఒంటి పద్దు విధానము మరియు జంట పద్దు విధానముల మధ్య గల వ్యత్యాసాలను వ్రాయుము.
4. ఒంటి పద్దు విధానము ప్రకారం లాభనష్టాలను తెలునుకొనే పద్ధతిని వివరించండి.
5. వ్యవహారాల నివేదిక అనగా ఏమిటి? ఆస్తి అప్పుల పట్టికకు, దీనికి మధ్య గల వ్యత్యాసాలను వ్రాయండి.
6. ఒంటి పద్దు విధానములో గల ఖాతాలను జంట పద్దు విధానములోకి మార్చుటకు అనుసరించే పద్ధతిని వివరించండి.

## 3.6 అభ్యాసాలు

**నికర విలువుల పద్ధతి: (Crude Method)**

**1. శ్రీకాంత్ తన పుస్తకాల నుండి దిగువ సమాచారంను ఇస్తున్నాడు.**

| | రూ. |
|---|---|
| **1.1.2000** న మూలధనం | 8,000 |
| 1.1.2001 న మూలధనం | 9,000 |
| ఈ సం॥రం లో సొంతవాడకాలు | 2,500 |
| ఆగస్ట్ 2000లో ప్రవేశ పుట్టిన మూలధనం | 1,500 |

అతను సంపాదించిన లాభాన్ని కనుగొనండి.

**జవాబు: 2,000రు.లు**

**2. జయరామ్ అనే వ్యాపారస్తుడు సం॥ర ప్రారంభములోను, అంతములోను తయారు చేసిన వ్యవహారాల నివేదికలు ఇచ్చి, తను సంపాదించిన లాభాన్ని కనుగొనమని అడుగు చున్నాడు.**

**1.1.1998 న వ్యవహారాల నివేదిక**

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | **రూ.** |
|---|---|---|---|
| ఋణదాతలు | 15,000 | చేతిలో నగదు | 3,650 |
| మూలధనం | 12,200 | ఋణగ్రస్తులు | 12,300 |
| | | సరుకు | 10,500 |
| | | ఫర్నిచర్ | 750 |
| | **27,200** | | **27,200** |

ఈ సం॥లో సంస్థ నగదు నుండి రు.3,600 తీసి జయరామ్ తన సొంతానికి వాడుకొన్నాడు. సంస్థలోకి అదనపు మూలధనంగా 5,000 తీసుకువచ్చినాడు.

**31.12.1998 న వ్యవహారాల నివేదిక**

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | **రూ.** |
|---|---|---|---|
| చెల్లింపు బిల్లులు | 2,400 | చేతిలో నగదు | 3,000 |
| ఋణదాతలు | 13,500 | వసూలు బిల్లులు | 1,500 |
| మూలధనం | 16,400 | ఋణగ్రస్తులు | 14,450 |
| | | సరుకు | 12,700 |
| | | ఫర్నిచర్ | 650 |
| | **32,300** | | **32,300** |

**జవాబు:** నికర లాభం 2,800రూ. లు

**3. ఆనంద్ తన పుస్తకాలను ఒంటి పద్దు విధానములో నిర్వహిస్తున్నాడు. 2002 జనవరి,1 న అతని ఆర్థిక స్థితి దిగువ విధంగా ఉన్నది. చేతిలో నగదు 3,200, సరుకు 20,000, ఋణగ్రస్తులు 8,500, ఫర్నిచర్ 1,800, యంత్రాలు 15,000, ఋణదాతలు 22,000, పై సం॥లో అతను తన స్వంతానికి నెలకు 750రూ.లు తీసుకున్నాడు. 5,000రూ. వ్యాపారములో అదనపు మూలధనంగా ప్రవేశపెట్టినాడు.**

31.12.2002 న అతని ఆర్థిక స్థితి క్రింది విధంగా ఉన్నది.

చేతిలో నగదు 2,300, ఋణగ్రస్తులు 14,000, సరుకు 19,000, యంత్రాలు 27,000, ఫర్నిచర్ 1,500, ఋణదాతలు 29,000, పై వివరాల నుండి 2002 డిసెంబర్ 31తో అంతమయ్యే సం॥నికి లాభనష్టాల నివేదికను తయారు చేయండి.

**జవాబు:** నికర లాభం 12,300లు.

**4. రామారావు తన పుస్తకాలను ఒంటి పద్దు విధానంలో తయారు చేస్తాడు. 1-5-1990న అతని ఆర్థిక పరిస్థితి క్రింది విధంగా ఉన్నది.**

చేతిలో నగదు 250, బ్యాంకులో నగదు 3,000, సరుకు 7,500, ఫర్నిచర్ 350, ఋణగ్రస్తులు 9,800, యంత్రాలు 15,100, మరియు ఋణదాతలు 9,000.

ఈ సం॥లో వ్యాపారము నుండి 5,900 నగదు తీసి సొంతానికి వాడుకొన్నాడు. 30-4-1991న అతని ఆర్థిక పరిస్థితి క్రింది విధంగా వుంది. ఋణదాతల 7,500; యంత్రాలు 18,100; ఫర్నిచర్ 320,

ఋణగ్రస్తులు 13,300, సరుకు 14,000, చేతిలో నగదు 150, బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్ 2,600. వ్యవహార నివేదికలు మరియు లాభనష్టాల నివేదికను తయారు చేయండి.

**జవాబు:**

| | |
|---|---|
| ప్రారంభపు మూలధనము | 27,000 |
| ముగింపు మూలధనం | 35,770 |
| లాభము | 14,670 |

**5. ఒక వ్యాపారస్తుడు ఒంటి పద్దు విధానంను అనుసరిస్తున్నాడు. దిగువ ఇచ్చిన సమాచారం నుండి అతను సంపాదించిన లాభాన్ని కనుగొనండి.**

(1) స్థిరాస్తులపై తరుగుదల 5% చొప్పున లెక్కించవలెను.

(2) సరుకు మరియు ఋణగ్రస్తులను 10% తగ్గించండి.

| **వివరాలు** | **1-1-1990** | **31-12-1990** |
|---|---|---|
| | **రూ.** | **రూ.** |
| ఋణదాతలు | 1,50,000 | 1,60,000 |
| చెల్లింపు బిల్లులు | 40,000 | 30,000 |
| ప్లాంట్ | 1,00,000 | 1,50,000 |
| యంత్రాలు | 3,00,000 | 2,80,000 |
| సరుకు | 1,00,000 | 1,10,000 |
| ఋణగ్రస్తులు | 1,50,000 | 1,40,000 |
| నగదు | 10,000 | 15,000 |

**జవాబు:** నికర నష్టము 11,500

**6. శరత్ తన పుస్తకాలను ఒంటి పద్దు విధానంలో వ్రాస్తాడు. అతను దిగువ సమాచారమును అందిస్తున్నాడు.**

| **వివరాలు** | **31-3-95.** | **31-3-96.** |
|---|---|---|
| | **రూ.** | **రూ.** |
| బ్యాంకు నిల్వ | 600 | 1,000 |
| చేతిలో నగదు | 100 | 150 |
| సరుకు | 5,000 | 6,000 |
| ఋణగ్రస్తులు | 6,000 | 4,000 |
| ఫర్నిచర్ | 2,000 | 2,000 |
| భవనాలు | 10,000 | 10,000 |
| ఋణదాతలు | 3,500 | 4,000 |

1-7-1995న అదనపు మూలధనము రు.5,000. సం॥లో అతని సొంతవాడకాలు 2,500. మూలధనంపై 5% వడ్డీ లెక్కకట్టవలెను. భవనాలపై 5%, ఫర్నిచర్ పై 10% తరుగుదల లెక్కించండి. ఋణగ్రస్తులపై 5% నిధిని ఏర్పాటు చేయవలెను. శరత్ పుస్తకాలలో 31-3-1996 తో అంతమయ్యే సం॥నికి లాభము లేదా నష్టము కనుగొనండి.

**జవాబు:**

| | **రూ.** |
|---|---|
| ప్రారంభపు మూలధనం | 20,200 |
| ముగింపు మూలధనం | 18,250 |
| నికర నష్టము | 5,460 |

**7. ప్రకాష్ ఒంటి పద్దు విధానములో తన ఖాతా పుస్తకాలను నిర్వహిస్తున్నాడు. 1.1.2002న అతని ఆర్థిక స్థితి క్రింది విధంగా ఉన్నది. ఋణదాతలు 10,000, చేతిలో నగదు 150, బ్యాంకులో నగదు 5,250, ఋణగ్రస్తులు 20,000, సరుకు 5,000, యంత్రాలు 10,000.**

31.12.2002 న అతని ఆర్థిక పరిస్థితి దిగువ విధంగా ఉంది.

ఋణదాతలు 17,500, చేతిలో నగదు 250, బ్యాంకులో నగదు 11,000, ఋణగ్రస్తులు 24,500, సరుకు 6,000, యంత్రాలు 22,500, నెలకు 250రూ.ల చొప్పున సొంతవాడకాలు తీసుకున్నాడు. అదనంగా 12,500రూ.ల మూలధనమును ప్రవేశపెట్టాడు. ప్లాంటు పై 10% తరుగుదల లెక్కించండి. ఋణగ్రస్తులపై 2 1/2% రిజర్వును ఏర్పాటు చేయండి.

31.12.2002 తో అంతమయ్యే సం॥రానికి లాభనష్టాల నివేదికను మరియు సం॥రాంతములోని వ్యవహార నివేదికను తయారు చేయండి.

**గమనిక:** ప్లాంటు చేర్పులపై 6 మాసాలకు తరుగుదల లెక్కించండి.

**జవాబు:** నికర లాభము 4,613రూ.లు

**8. 1.1.1995 న గోపాల్ రూ.12,000ల మూలధనముతో వ్యాపారము ప్రారంభించినాడు. అతను 1,200లకు ఫర్నిచర్, 2,000లకు యంత్రాలు కొనుగోలు చేసినాడు. ఆ సం॥రములో నెలకు రు.200ల చొప్పున గోపాల్ వాడుకున్నాడు. రు.1,600 అదనపు మూలధనంను తీసుకు వచ్చినాడు.**

31.12.1995 న అతని ఆర్థిక స్థితి క్రింది విధంగా ఉన్నది.

చేతిలో నగదు 300, బ్యాంకులో నగదు 3,200, ఋణగ్రస్తులు 5,300, సరుకు 5,600, వసూలు బిల్లులు 2,400, ఋణదాతలు 800, చెల్లించవలసిన అద్దె 100, ఫర్నిచర్ మరియు యంత్రాలపై 10% తరుగుదల లెక్కించండి.

1995 సం॥రంలో అతను సంపాదించిన లాభము లేదా నష్టాన్ని లెక్కించండి.

**జవాబు :-** నికర లాభము 7,580.

9. గీత మరియు సీత ఒక వ్యాపారములో సమాన భాగస్తులు. వారు ఒంటి పద్దు విధానంలో పుస్తకాలను వ్రాస్తారు. 1995 జనవరి 1న వారి పరిస్థితి ఈ క్రింది విధంగా వుంది.

| **అప్పులు** | | **రూ.** | **ఆస్తులు** | **రూ.** |
|---|---|---|---|---|
| ఋణదాతలు | | 20,290 | నగదు | 270 |
| చెల్లింపు బిల్లులు | | 6,460 | బ్యాంకు నిల్వ | 2,200 |
| మూలధనాలు : | | | వసూలు బిల్లులు | 4,070 |
| గీత | 73,400 | | ఋణగ్రస్తులు | 48,680 |
| సీత | 73,400 | 1,46,800 | సరుకు | 32,850 |
| | | | ఫర్నిచర్ | 5,300 |
| | | | యంత్రాలు | 80,180 |
| | | **1,73,550** | | **1,73,550** |

1995 డిసెంబర్ 31న వారి పరిస్థితి క్రింది విధంగా వుంది.

నగదు 400, వసూలు బిల్లులు 6,840, బ్యాంకు 5,840, సరుకు 36,730, ఋణగ్రస్తులు 56,290, ఋణదాతలు 21,470, చెల్లింపు బిల్లులు 5,950.

సం॥ర కాలంలో భాగస్తులు ఒక్కొక్కరు రు.4,500ల చొప్పున సొంతానికి తీసుకున్నారు. వారి మూలధనాలపై 5% వడ్డీ వ్రాయవలెను. యంత్రాలపై 10% మరియు ఫర్నిచర్ పై 5% తరుగుదల ఏర్పాటు చేసి, 1995 డిసెంబరు 31 తో అంతమయ్యే సం॥నికి లాభనష్టాల నివేధికను తయారు చేసి, తుది వ్యవహార నివేదికను చూపండి.

**జవాబు :-** నికర లాభము 10,737.

ఆస్తి అప్పుల పట్టీ 1,83,297.

**మార్పిడి పద్ధతి**

**10. దిగువ ఇచ్చిన వివరాల నుండి మొత్తము ఋణగ్రస్తుల ఖాతాను తయారు చేయండి.**

| | **రూ.** |
|---|---|
| ఋణగ్రస్తుల ప్రారంభపు నిల్వ | 3,000 |
| నగదు అమ్మకాలు | 6,000 |
| కొనుగోలు వాపసులు | 200 |
| పొందిన వసూలు బిల్లులు | 800 |
| అరువు అమ్మకాలు | 9,000 |
| అమ్మకాల వాపసులు | 300 |
| ఇచ్చిన డిస్కౌంట్ | 200 |
| ఋణగ్రస్తుల నుండి వసులైన నగదు | 5,000 |

**జవాబు :-** ఋణగ్రస్తుల ముగింపు నిల్వ రు.5,700.

**11. క్రింది ఇచ్చిన వివరాల నుండి మొత్తము ఋణదాతల ఖాతాను తయారు చేయండి.**

| | **రూ.** |
|---|---|
| ఋణదాతల ప్రారంభపు నిల్వ | 3,000 |
| నగదు కొనుగోలు | 5,500 |
| అమ్మకాల వాపసులు | 180 |
| అంగీకరించిన చెల్లింపు బిల్లులు | 800 |
| అరువు కొనుగోలు | 9,000 |
| కొనుగోలు వాపసులు | 250 |
| వచ్చిన డిస్కౌంట్ | 150 |
| ఋణదాతలకు చెల్లింపు | 5,000 |

**జవాబు :-** ఋణదాతల ముగింపు నిల్వ రు.5,800.

**12. దిగువ వివరాల నుండి అరువు కొనుగోలును, అరువు అమ్మకాలను కనుగొనండి.**

| **వివరాలు** | **1.1.1998** | **31.12.1998** |
|---|---|---|
| | **రూ.** | **రూ.** |
| ఋణగ్రస్తులు | 12,800 | 9,800 |
| ఋణదాతలు | 7,600 | 9,030 |
| ఋణగ్రస్తుల నుండి వసూలైన నగదు | 6,400 | |
| ఋణదాతలకు చెల్లించిన నగదు | 1,750 | |
| ఇచ్చిన డిస్కౌంట్ | 350 | |
| వచ్చిన డిస్కౌంట్ | 250 | |
| ఋణగ్రస్తుల నుండి పొందిన బిల్లులు | 2,500 | |
| ఋణదాతలకు ఇచ్చిన స్వీకృతులు | 5,870 | |
| రానిబాకీలు | 300 | |
| ఋణగ్రస్తులచే అనాదరణ పొందిన బిల్లులు | 400 | |

**జవాబు :-** అరువు కొనుగోలు రు.9,300

అరువు అమ్మకాలు రు.6,150.

**13. దిగువ వివరాల నుండి లాభనష్టాల ఖాతాను, ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.**

| **వివరాలు** | **1.1.1997** | **31.12.1997** |
|---|---|---|
| | **రూ.** | **రూ.** |
| సరుకు | 25,000 | 12,500 |
| ఋణగ్రస్తులు | 62,500 | 87,500 |
| నగదు | 6,250 | 10,000 |
| ఫర్నిచర్ | 2,500 | 2,500 |
| ఋణదాతలు | 37,500 | 43,750 |

మిగిలిన వివరాలు:

రానిబాకీలు 1,250, వచ్చిన డిస్కౌంట్ 3,750, ఇచ్చిన డిస్కౌంట్ 2,500, వివిధ ఖర్చులు 7,500, ఋణదాతలకు చెల్లింపులు 1,12,500, ఋణగ్రస్తుల నుండి వసూలైనది 1,33,750, సొంతవాడకాలు 10,000, అమ్మకాల వాపసులు 3,750, కొనుగోలు వాపసులు 1,250, ఫర్నిచర్ పై 5% తరుగుదలను లెక్కించండి.

**జవాబు:**

| | **రూ.** |
|---|---|
| స్థూల లాభం | 27,500 |
| నికర లాభం | 19,875 |
| ఆస్థి అప్పుల పట్టీ | 1,12,375 |

**14. క్రింది ఇచ్చిన సమాచారం నుండి 30.6.1996 తో అంతమయ్యే సం॥నికి లాభనష్టాల ఖాతాను, ఆ తేదీ నాటి ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.**

| **వివరాలు** | **1.7.1995** | **30.6.1996** |
|---|---|---|
| | **రూ.** | **రూ.** |
| ఋణగ్రస్తులు | 4,000 | 3,750 |
| ఋణదాతలు | 1,500 | 1,200 |
| చెల్లించవలసిన అద్దె | 25 | 15 |
| నగదు | 375 | 1,625 |
| సరుకు | 3,750 | 4,000 |
| ప్లాంటు | 2,500 | 3,000 |

**నగదు వ్యవహారాలు:**

**వసూళ్ళు:** నగదు అమ్మకాలు రూ. 250, ఋణగ్రస్తులు రూ. 17,750,

చెల్లింపులు :ప్లాంటు కొనుగోలు రూ. 500, అద్దె రూ. 310, నగదు కొనుగోళ్ళు రూ. 500, ఋణదాతలకు చెల్లింపు రూ. 7,800, జీతాలు రూ. 5,000, వేతనాలు రూ.1,500, విద్యుత్ రూ.500, రానిబాకీలపై రద్దు చేసినవి రూ. 50, ప్లాంటు పై 10% తరుగుదలను లెక్కించండి.

**జవాబు:**

స్థూల లాభం రూ.8,550, నికర లాభం రూ.2,450, సొంతవాడకాలు రూ.640, ప్రారంభపు మూలధనం రూ.9,100, ఆస్తి అప్పుల పట్టిక మొత్తము రూ.12,125.

15. ఒంటి పద్దు విధానములో ఖాతాలను నిర్వహించే ఒక వ్యాపారస్తుడు తన పుస్తకాల నుండి తీసుకున్న సమాచారము. ఈ క్రింది విధంగా ఇచ్చాడు.

| **వివరాలు** | **1.1.1996** | **31.12.1996** |
|---|---|---|
| | **రూ.** | **రూ.** |
| ఋణగ్రస్తులు | 26,500 | 44,000 |
| ఋణదాతలు | 7,500 | 9,750 |
| సరుకు | 8,500 | 9,500 |
| స్థిరాస్తులు | 10,700 | 8,700 |

**ఇతర వివరాలు :-**

మొత్తం అమ్మకాలు (నగదు అమ్మకాలు రూ. 2,500లతో కలిపి) 50,000

మొత్తం కొనుగోలు ( నగదు కొనుగోలు రూ. 10,250లతో కలిపి) 22,500

| | **రూ.** |
|---|---|
| సాధారణ ఖర్చులు | 5,000 |
| సొంతవాడకాలు | 1,500 |
| నగదు (31.12.1996) | 2,050 |
| స్థిరాస్తుల కొనుగోలు | 2,500 |

సరుకు నుండి రు.2,500 విలువ కలిగిన దానిని స్వంతానికి ఉపయోగించినాడు. మరియు రు.250 విలువ గల మెటీరియల్‌ను ప్లాంటు నిర్మాణానికి వినియోగించినాడు. మూలధనంపై సం॥నికి 5% చొప్పున వడ్డీ లెక్కకట్టవలెను. 31.12.1996 తో అంతమయ్యే సం॥నికి వర్తకపు లాభనష్టాల ఖాతాను మరియు ఆనాటి ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

**జవాబు:**

| | రూ. |
|---|---|
| స్థూల లాభం | 31,250 |
| నికర లాభం | 18,390 |
| ఆస్తి అప్పుల పట్టీ | 64,250 |

**సూచన:**

ఋణగ్రస్తుల నుండి వసూలైన నగదు, ఋణదాతలకు చెల్లింపులు వారి ఖాతాలు వేసి కనుగొనవలెను. దీనిని నగదు ఖాతాలోనికి తీసుకురావలెను. నగదు ఖాతాలో ఉన్న వ్యత్యాసము నష్టపోయిన నగదును 1,200లు తెలియ చేయును.

**16. నరేష్ అసంపూర్తి భావాలతో ఒక వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. అతను నగదు పుస్తకము, అమ్మకాల ఆవర్జా మరియు కొనుగోలు ఆవర్జాలను వ్రాస్తాడు. సం॥రాంతాన ఆస్తి అప్పుల రికార్డులను తయారు చేయండి.**

నగదు పుస్తకం ఈ క్రింది విధంగా ఉంది.

**నగదు పుస్తకము క్రింది విధముగా ఉన్నది.**

| **వసూళ్ళు** | **రూ.** | **చెల్లింపులు** | **రూ.** |
|---|---|---|---|
| ఋణగ్రస్తుల నుండి వసూళ్ళు | 17,625 | కొత్త ప్లాంటు కొనుగోలు | 625 |
| నగదు అమ్మకాలు | 4,125 | సొంతవాడకాలు | 1,500 |
| అదనపు మూలధనం | 2,500 | వేతనాలు | 6,,725 |
| | | జీతాలు | 1,125 |
| | | చెల్లించిన వడ్డీ | 75 |
| | | టెలిఫోన్ | 125 |
| | | అద్దె | 1,200 |
| | | ఇంధనము | 475 |
| | | చిల్లర ఖర్చులు | 2,125 |
| | | ఋణదాతలు | 7,625 |
| | **24,250** | | **21,600** |

అతని ఆస్తి అప్పులు క్రింది విధంగా ఉన్నాయి.

| వివరాలు | 31.12.1995 | 31.12.1996 |
|---|---|---|
| | **రూ.** | **రూ.** |
| ఋణదాతలు | 2,525 | 2,400 |
| ఋణగ్రస్తులు | 3,750 | 6,125 |
| బ్యాంకు నిల్వ | 625 | ? |
| సరుకు | 6,250 | 3,125 |
| ప్లాంటు | 7,500 | 7,315 |

అతను వసూళ్ళు, చెల్లింపులను బ్యాంకు ద్వారానే చేసాడు. పై వివరాల నుండి 31.12.1996 తో అంతమయ్యే సం॥నికి వర్తకపు లాభనష్టాల ఖాతాను, ఆ తేది నాటి ఆస్తి అప్పుల పట్టీని చూపండి.

**జవాబు:**

| | |
|---|---|
| స్థూల లాభం | 6,300 |
| నికర లాభం | 840 |
| ఆస్తి అప్పుల పట్టీ | 19,840 |

**పాఠం: 4**

# వ్యాపారేతర సంస్థల ఖాతాలు

## (ACCOUNTS OF NON TRADING CONCERNS)

ఈ పాఠం చదువుట వలన మీరు దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములు తెలుసుకొనగలరు.

1. వ్యాపారేతర సంస్థలు అనగా ఏమిటి ? వాటి ధ్యేయాలు ?
2. ఈ సంస్థలు తయారు చేసే ముగింపు లెక్కలు ఏవి ?
3. పెట్టుబడి - రాబడి వర్గీకరణ ఎలా చేస్తారు ?
4. వ్యాపారేతర సంస్థ నిర్వహణలో ఎదురయ్యే ప్రత్యేక అంశాలను ఎలా పరిగణిస్తారు?

**ముఖ్యాంశాలు**

**ఈ పాఠంను దిగువ ఇచ్చిన అంశాల వారీగా విభజించి చర్చించుట జరిగింది**

**4.1** లక్ష్యం

**4.2** నిర్వహణ

**4.3** వసూలు చెల్లింపుల ఖాతా

**4.4** పెట్టుబడి - రాబడి వర్గీకరణ

**4.5** ఆదాయ వ్యయాల ఖాతా

**4.6** వసూళ్లు చెల్లింపుల ఖాతాకు ఆదాయ వ్యయాల ఖాతాకు కల వ్యత్యాసాలు

**4.7** ఆస్తి అప్పుల పట్టిక

**4.8** ముఖ్యమైన అంశాలపై వివరణ

**4.9** నమూనాలు: (ఎ) వసూళ్ళు చెల్లింపుల ఖాతా
(బి) ఆదాయ వ్యయాల ఖాతా
(సి) ఆస్తి అప్పుల పట్టీ

**4.10** వసూళ్ళు చెల్లింపుల ఖాతాను తయారు చేయటానికి తీసుకోవలసిన చర్యలు.

**4.11** ఆదాయ వ్యయాల ఖాతాను తయారు చేయటానికి తీసుకోవలసిన చర్యలు.

**4.12** ఉదాహరణలు

**4.13** సంగ్రహ ప్రశ్నలు

**4.14** అభ్యాసాలు

## 4.1. ఉద్దేశ్యము:

సమాజములో వ్యాపార అభివృద్ధి, లాభార్జన ధ్యేయంగా సాగించే సంస్థలతోపాటు, సహకార సిద్ధాంతాన్ని, సమైక్య జీవన విధానాన్ని అనుసరించి, సేవాభావంతో పనిచేసే కొన్ని స్వచ్ఛంద సంస్థలు కూడా మనకు కన్పిస్తాయి. మిషనరీ సంస్థలు, వాణిజ్య మండలి, క్లబ్బులు, హాస్పిటల్స్, వర్తక సంఘాలు, పబ్లిక్ లైబ్రరీ, స్కూలు, కేశశాలలు, అనాథ శరణాలయములు, దేవాలయములు, చర్చ్, మసీదు మొదలైనవి,

లాభ ధ్యేయంతో పని చేయవు. వీటి ముఖ్య ధ్యేయము లాభార్జన కాదు, ప్రజలకు సేవ చేయుట వీటి యొక్క ముఖ్య ధ్యేయము అందువలన వీటిని "వ్యాపారేతర సంస్థలు" అని పిలుస్తారు.

**ఆవశ్యకత:** ఆర్థికాభివృద్ధికి వ్యాపార సంస్థలు ఎంత అవసరమో, అలాగే సమాజములో సాహిత్య, సాంస్కృతిక వికాసానికి, క్రీడాభివృద్ధికి మానవుని వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే స్వచ్ఛంద సంస్థలు కూడా అంతే అవసరము.

ఈ సంస్థలు తమ నిర్వహణకు కావలసిన ఆదాయ వనరులను సభ్యుల నుండి వచ్చే చందాలు, దాతలు ఇచ్చే విరాళాలు, ప్రభుత్వం ఇచ్చే నిధులు, ఎండోమెంట్స్ మొదలైన వాటి నుండి సమకూర్చుకుంటాయి.

## 4.2 నిర్వహణ:

వీటి నిర్వహణ ట్రస్టీలు అనే వ్యక్తులకు అప్పగించటము జరుగుతుంది. రోజువారీ వ్యవహారాలను నియంత్రించుటకు ఒక సెక్రటరీని లేదా మేనేజర్‌ను నియమించటము జరుగుతుంది. ఈ సంస్థల నిధులు దాతలు సమకూర్చగా, నిర్వహణ వేరే వ్యక్తుల ద్వారా జరుగుతుంది. దీని వలన నిధులు దుర్వినియోగమవటానికి అవకాశము ఉంటుంది. కావున ఈ సంస్థల వ్యవహారాలకు సక్రమమైన రికార్డులను నిర్వహించి ఆడిట్ చేయించుట తప్పనిసరి. ఈ సంస్థలు లాభార్జన కోసము పని చేయనప్పటికీ, సమకూరిన నిధులు సక్రమంగా వినియోగపడుతున్నదీ లేనిదీ చూపటానికి ఖాతా పుస్తకాలు నిర్వహించాలి. సేకరించిన నిధులు దుర్వినియోగము కాకుండా సమాజములో అవసరమైన వ్యక్తులకు ఉపయోగ పడుతుంటే, రానున్న కాలములో ప్రభుత్వము నుండి, ప్రజల నుండి, సభ్యుల నుండి సంస్థకు మరింత ఆర్థిక సహాయము లభించగలదు.

**చట్టపరమైన నిబంధనలు:** వ్యాపారేతర సంస్థలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరికాదు. రిజిష్టర్ చేయటమా, చేయకపోవటమా అనేది సంస్థ ఇష్టానికే వదిలి వేయటము జరిగింది. రిజిష్టర్ చేసిన సంస్థలకు చట్టము కొన్ని ప్రత్యేక సదుపాయాలు, బాధ్యతలు కల్పించింది. రిజిష్టర్ అయిన సంస్థలు ఖాతా పుస్తకాలను నిర్వహించటమే కాకుండా, సంవత్సరము చివరలో ముగింపు లెక్కలు తయారు చేసి, ఆడిట్ చేయించి, వార్షిక సమావేశములో సభ్యులకు ఇవ్వవలసి ఉంటుంది. వాటి కాపీలను రిజిస్ట్రారుకు పంపించవలసి ఉంటుంది.

**ముగింపు లెక్కలు:** వ్యాపారేతర సంస్థలలో ముగింపు లెక్కలు క్రింది విధంగా ఉంటాయి.

1. వసూలు చెల్లింపుల ఖాతా : Receipts and Payments Account
2. ఆదాయ వ్యయాల ఖాతా : Income and Expenditure Account
3. ఆస్తి అప్పుల పట్టీ: Balance Sheet

పై వానిలో ఒక్కొక్కదాని గురించి వివరంగా తెలుసుకుందాము.

## 4.3. వసూలు చెల్లింపుల ఖాతా: Receipts and Payments Account

ఇది వాస్తవిక ఖాతా సంస్థలోకి ప్రవేశించే అంశమును డెబిట్, సంస్థ నుండి వెళ్ళిపోయే అంశమును క్రెడిట్ చేయవలెను అనే జంట పద్దు విధానములోని సూత్రము ప్రకారము ఈ ఖాతాను తయారు చేయాలి. ఇది నగదు చిట్టా సంగ్రహ స్వరూపము. (Summary of Cash Book)

1. ఈ ఖాతాలో ప్రారంభపు నిల్వ ఆ సంవత్సరపు ప్రారంభములోని చేతిలో నగదు, బ్యాంకులో నిల్వ మరియు ముగింపు నిల్వ సంవత్సరము చివర ఉన్న చేతిలో నగదు బ్యాంకు నిల్వను సూచిస్తుంది.
2. అన్ని వసూళ్ళు, చెల్లింపులు ఏ కాలనికైనా (అనగా గత సంవత్సరానికైనా, ప్రస్తుత, రాబోయే సంవత్సరాలకైనా) మూలధన మరియు రాబడి స్వభావానికైనా ఈ ఖాతాలో వ్రాస్తారు.

3. నగదు/బ్యాంకు వసూళ్ళు డెబిట్ వైపునా, చెల్లింపులు క్రెడిట్ వైపునా ఉంటాయి.

4. దీనిని ఒక నిర్దిష్ట కాలానికి అనగా ఒక నెలకు లేదా ఒక సంవత్సరానికి తయారు చేస్తారు. సాధారణంగా సంవత్సర కాలానికి తయారు చేస్తారు. ఒక్కొక్క వర్గానికి చెందినవి కలిపి ఒక అంశంగా వ్రాస్తారు. ఉదా: వసూలైన మొత్తము చందాలను "చందాలు" అనే అంశము క్రింద, విరాళాలను ఒక అంశముగాను, ప్రతి నెల చెల్లించిన అద్దె మొత్తాలను కలిపి అద్దె అంశము క్రింద చూపిస్తారు. సంవత్సరం అంతములో ఈ ఖాతాలో సాధారణంగా డెబిట్ నిల్వ ఉంటుంది. ఒక వేళ క్రెడిట్ నిల్వ ఉంటే అది ఓవర్ డ్రాఫ్ట్‌ని సూచిస్తుంది.

4.4. ఈ సందర్భంగా పెట్టుబడి - రాబడి వర్గీకరణ గురించి క్లుప్తంగా వివరణ ఇవ్వటము జరిగింది.




ఒక నిర్ణీత కాలములో సంస్థ సంపాదించిన లాభనష్టాలను నిర్ణయించటానికి, సంవత్సరాంతములో ఆస్తుల విలువను నిర్ణయించుటలో పెట్టుబడి-రాబడి వర్గీకరణ చాలా ప్రాధాన్యత కలిగి ఉన్నది. ఈ రెండింటి మధ్య సంబంధము వృక్షానికి, దాని ఫలానికి ఉన్న సంబంధము లాంటిది. వృక్షాలు ఇచ్చిన ఫలాలను మనము వినియోగిస్తాము. వృక్షాన్ని సంరక్షిస్తే ఎక్కువ ఫలాలను పొందవచ్చు. అదే విధంగా పెట్టుబడి నుండి రాబడిని పొందుతాము. రాబడికి మూలము పెట్టుబడి.

**పెట్టుబడి వ్యయము:** వ్యాపార సంస్థకు ఒక వ్యాపార సంవత్సరము కంటే ఎక్కువ కాలము ఉపయోగపడే ఆస్తుల కొనుగోలుకు అయ్యే వ్యయాన్ని పెట్టుబడి వ్యయము అంటారు. ఒక ఆస్తిని కొనుగోలు చేసినా లేదా ఉన్న ఆస్తిని అభివృద్ధిని చేసినా పెట్టుబడి వ్యవహారమనవచ్చు. సాధారణ వ్యాపార క్రమములో ఈ ఆస్తులు అమ్మటానికి ఉద్దేశించినవి కావు.

**పెట్టుబడి వ్యయమును గుర్తించటానికి కొన్ని సూత్రాలు:**

ఒక వ్యయము క్రింది ఉపయోగాలకు చేసినట్లయితే దానిని పెట్టుబడి వ్యయము అనవచ్చును.

1. ఒక వ్యాపారం సంవత్సరము కంటే ఎక్కువ కాలము ఉపయోగపడే దీర్ఘకాల ఆస్తులను కొనటానికి అయిన వ్యయము.
   ఉదా: భవనాలు, యంత్రాలు మొదలైన ఆస్తులను కొనుగోలు చేయుట.
2. కొన్ని స్థిరాస్తులను ఉపయోగించటానికి అనువుగా చేసేందుకు అయ్యే వ్యయాలు.
   ఉదా: కొన్ని యంత్రాల స్థాపనా ఖర్చులు.

3. సంస్థ ఆర్జనా శక్తిని పెంచే విధంగా ఉన్న ఆస్తుల సామర్థ్యాన్ని పెంచటానికి అయ్యే వ్యయాలు.

ఉదా: ఒక సినిమా థియేటర్‌లో తెరను సినిమా స్కోపు తెరగా మార్చినందుకు అయిన వ్యయము.

4. వ్యవస్థాపనకు అయ్యే ప్రాథమిక ఖర్చులు

## రాబడి వ్యయము:

పెట్టుబడి వ్యయంగా పరిగణించలేని వ్యయాన్ని రాబడి వ్యయంగా చెప్పవలెను. వ్యాపార నిర్వహణ కోసము వర్తమాన సంవత్సరములో పెట్టే ఖర్చులే రాబడి వ్యయము.

ఉదాం జీతాలు, వేతనాలు, అద్దె-పన్నులు, భీమా, వినియోగిత స్టోర్సు, కోర్టు ఖర్చులు, మొదలైనవి.

## విలంచిత రాబడి వ్యయము:

కొన్ని రాబడి వ్యయాలు వర్తమాన సంవత్సరములో అయినప్పటికీ, ఆ వ్యయాల ప్రభావము లాభార్జన మీద కొన్ని సంవత్సరాల తరబడి ఉంటుంది. ఉదా: భారీ ప్రకటన వ్యయము. ఈ వ్యయాల ఫలితము ఒక సంవత్సరానికే పరిమితము కాకుండా అనేక సంవత్సరాల పాటు ఉంటుంది. వీటిని ఒక ఆర్థిక సంవత్సరములోనే ఖర్చు వ్రాయటము సమంజసము కాదు. ఈ వ్యయము వలన సంస్థకు ప్రయోజనము ఎన్ని సంవత్సరాలపాటు కలుగుతుందో, ఆ మొత్తము వ్యయాన్ని అన్ని సంవత్సరాలకు, సమానంగా ఖర్చు వ్రాయలి. వర్తమాన సంవత్సరములో వ్రాసిన వ్యయాన్ని రాబడి వ్యయంగానూ, మిగిలిన దానిని ఆస్తిగా (విలంచిత రాబడి వ్యయంగా) చూపి, తరువాత సంవత్సరాలలో రద్దు చేయాలి.

## మూలధన మరియు రాబడి వసూళ్ళు:

## మూలధన వసూళ్ళు:

యజమాని వ్యాపార నిమిత్తము సమకూర్చిన మూలధనమును పెట్టుబడి లేదా మూలధన వసూళ్ళుగా భావించవచ్చును. తరువాత సంస్థలో యజమాని కానీ భాగస్థులు కానీ అదనంగా తెచ్చిన మూలధనము, ఆస్తులు తనిఖీపై గానీ, లేకుండా చేసిన దీర్ఘకాలిక ఋణాలు, స్థిరాస్తుల అమ్మకము వలన వచ్చిన వసూళ్ళు మొదలైనవన్నీ మూలధన వసూళ్ల క్రిందకు వస్తాయి. ఇవి కాక వ్యాపారేతర సంస్థలలో ఒక నిర్దిష్ట ప్రయోజనానికి, లక్ష్యానికి సేకరించిన విరాళాలు మొదలైనవి కూడా మూలధన వసూళ్ళుగానే పరిగణిస్తారు.

## రాబడి వసూళ్ళు:

సాధారణ వ్యాపార ప్రక్రియలో వర్తమాన సంవత్సరములో చేసిన అమ్మకాల వలన కానీ, అందించిన సేవల వలన కానీ వసూలైన ఆదాయాన్ని రాబడి వసూళ్ళుగా పరిగణిస్తారు.

## 4.5. ఆదాయ వ్యయాల ఖాతా: (Income and Expenditure Account)

ఇది నామ మాత్రపు ఖాతా. వ్యాపార సంస్థలు తయారు చేసే లాభ నష్టాల ఖాతా వలె ఉంటుంది. వ్యయాలను డెబిట్ వైపు, ఆదాయాలను క్రెడిట్ వైపు చూపవలెను. ఇందులో ప్రారంభపు నిల్వ ఏమీ ఉండదు. కానీ ముగింపు నిల్వ "మిగులును" అనగా వ్యయముపై ఆదాయము మిగులును లేదా "మిగులును" అనగా వ్యయముపై ఆదాయము మిగులును లేదా "లోటును" అనగా ఆదాయం పై వ్యయము మిగులును సూచిస్తుంది. దీనిని మూలధన నిధి ఖాతాకు మళ్ళించాలి. ఈ ఖాతాలో రాబడి అంశాలు మాత్రమే వ్రాయాలి. పెట్టుబడి అంశాలను వదిలి వేయాలి. వర్తమాన సంవత్సరమునకు సంబంధించిన అంశాలను వదిలివేయాలి. వర్తమాన సంవత్సరమునకు సంబంధించిన అంశాలను మాత్రమే వ్రాయాలి. గత సంవత్సరము మరియు రాబోయే సంవత్సరాలకు సంబంధించిన అంశాలను వదలివేయవలెను. దీనికి అనుసరించే పద్ధతి (Mercantile System) కనుక చెల్లించవలసిన వ్యయాలు, ముందుగా చెల్లించిన వ్యయాలు, రావలసిన ఆదాయాలు, తరుగుదల, మొదలైన సర్దుబాట్లు చేయవలసి ఉంటుంది.

**మూలధన నిధి:**

దీనినే Campus Fund అని కూడా అంటారు. వర్తక సంస్థలలోని మూల ధనానికి బదులుగా వ్యాపారేతర సంస్థలలో దీనిని మూలధన నిధిగా లేదా సాధారణ నిధిగా పిలుస్తారు. వ్యాపారేతర సంస్థలలో వర్తక సంస్థలలో వలె మూలధనము అంటూ ఉండదు. కావన అనేక సంవత్సరాలలోని మిగులును, ఆ సంవత్సరములో మూలధనీకరించిన మూలధన వసూళ్ళను మూలధన నిధిగా ఏర్పాటు చేసి ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపు చూపిస్తారు.

## 4.6. వసూళ్ళ చెల్లింపుల ఖాతాకు ఆదాయ వ్యయాల ఖాతాకు గల వ్యత్యాసాలు:

పై రెండు రకాల ఖాతాల లక్షణాలను చదివిన తరువాత, వాటి మధ్యగల వ్యత్యాసాలను క్రింది విధంగా పొందుపరచవచ్చును.

| అంశము | వసూళ్ళ చెల్లింపుల ఖాతా | ఆదాయ వ్యయాల ఖాతా |
|---|---|---|
| 1. స్వభావము | ఇది వాస్తవిక ఖాతా | ఇది నామ మాత్రపు ఖాతా |
| 2. పోలిక | వ్యాపార సంస్థలలోని నగదు ఖాతాకు బదులుగా వ్యపారేతర సంస్థలు దీనిని తయారు చేస్తాయి | వ్యాపారేతర సంస్థలు దీనిని లాభ నష్టాల ఖాతాకు బదులుగా తయారు చేస్తాయి. |
| 3. స్వరూపము | ఇందులో వసూళ్ళు డెబిట్ వైపున చెల్లింపులు క్రెడిట్ వైపున ఉంటాయి. | ఇందులో వ్యయాలు డెబిట్ వైపున ఆదాయాలు క్రెడిట్ వైపున ఉంటాయి. |
| 4. అంశాలు | ఇందులో పెట్టుబడి మరియు రాబడి అంశాలు ఉంటాయి. | ఇందులో కేవలము రాబడి అంశాలు మాత్రమే ఉంటాయి. |
| 5. ఉద్దేశ్యము | ఇది ఒక నిర్ణీత కాలానికి సంబంధించిన నగదు/ బాంకు వ్యవహారాల సంగ్రహము. | ఇది ఒక నిర్ణీత కాలానికి సంబంధించిన ఆదాయ వ్యయాల సంగ్రహము. |
| 6. కాలము | ఇందులో ఏ కాలానికి సంబంధించినవైనా వ్రాస్తారు. అనగా ప్రస్తుత సంవత్సర అంశాలు మాత్రమే కాకుండా గత సంవత్సరము మరియు రాబోయే సంవత్సరానివి కూడా ఉండవచ్చు. | ఇందులో ప్రస్తుత సంవత్సరము అంశాలు మాత్రమే ఉంటాయి. |
| **7. ప్రారంభ నిల్వ** | ఇది నగదు / బాంకు ప్రారంభపు నిల్వతో మొదలవుతుంది. | ప్రారంభపు నిల్వ ఏమీ ఉండదు. |
| **8. ఆస్తి అప్పుల పట్టిక:** | ఈ ఖాతాకు ఆస్తి అప్పుల పట్టికకు జత పరచనవసరము లేదు. | ఈ ఖాతా వెంట ఆస్తి అప్పుల పట్టిక తప్పక ఉండాలి. |
| **9. ముగింపు నిల్వ:** | ఈ ఖాతాలో ముగింపు నిల్వ సంవత్సరం చివరలో చేతిలో కానీ బ్యాంకులో కానీ ఉన్న నగదు నిల్వను చూపుతుంది. | ఈ ఖాతా ముగింపులో వ్యయంపై ఆదాయం మిగులును కానీ, ఆదాయంపై వ్యయం మిగులు కానీ, చూపుతుంది. |
| 10. | సంవత్సర అంతములో సర్దుబాట్లు ఏమీ చేయరు. | సంవత్సర అంతములో అవసరమైన చోట్ల సర్దుబాట్లను చేస్తారు. |
| 11. | ఇది నగదు ప్రాతిపదిక కలిగిన అకౌంటింగ్ పద్ధతి. | ఇది మార్కంటైల్ పద్ధతి మీద ఆధారపడి ఉంది. |

## 4.7. ఆస్తి అప్పుల పట్టిక:

వ్యాపార సంస్థలలో తయారు చేసే విధంగానే ఇక్కడ కూడా ఆస్తి అప్పుల పట్టీని తయారు చేస్తారు. తయారు చేసే తేదీన ఆస్తుల, అప్పుల విలువలను ఇది వెల్లడి చేస్తుంది. లాభ నష్టాల ఖాతాలో చూపిన నికర లాభాన్ని మూలధనానికి కలుపుతారని, నికర నష్టమయితే మూలధనము నుండి తీసివేస్తారని మనకు తెలుసు. అలాగే వ్యాపారేతర సంస్థలలో, ఆదాయ వ్యయాల ఖాతా సూచించే ఆదాయం మిగులును ఆస్తి అప్పుల పట్టీలో మూలధన నిధికి కలపాలి. వ్యయము మిగులును మూలధన నిధినుండి తీసివేయాలి. దీనితోపాటు రావలసిన ఆదాయాలు, ముందుగా చెల్లించిన వ్యయాలు ఆస్తుల వైపున, ముందుగా వసూలైన ఆదాయాలను, చెల్లించవలసిన వ్యయాలను అప్పుల వైపున చూపాలి. వసూళ్ళు-చెల్లింపుల ఖాతాలోని నగదు/బ్యాంకు ముగింపు నిల్వలను ముగింపు ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపున, "ఓవర్ డ్రాఫ్ట్" (Over Draft) అయితే అప్పుల వైపున చూపాలి. ప్రశ్నలో మూలధన నిధి లేదా పెట్టుబడి నిధి ఇవ్వకపోతే ప్రారంభపు తేదీన ఉన్న ఆస్తుల, అప్పుల నిల్వలతో ఆస్తి అప్పుల పట్టీని తయారు చేసి కనుగొనవలెను. అప్పుల మీద ఆస్తులు ఎంత మిగులుగా ఉన్నాయో, ఆ వ్యత్యాసాన్ని పెట్టుబడి నిధి అంటారు.

**గమనిక:** వ్యాపారేతర సంస్థల ఖాతాలు తయారు చేసేటపుడు కొన్ని ముఖ్యమైన అంశాలపై ప్రశ్నలో వివరణ విశదంగా ఇవ్వకపోవచ్చు. అటువంటి ప్రశ్నలలో అంశాలను ఏ విధంగా పరిగణించాలి అనేది నిర్ణయించటానికి ఆయా అంశాల స్వభావము తెలుసుకుంటే విద్యార్థులు తేలికగా సమాధానము వ్రాయవచ్చును. అందుకని కొన్ని ముఖ్యమైన అంశాలపై వివరణ ఇవ్వటము జరిగింది.

### 1. విరాళాలు: (Donations)

వ్యాపారేతర సంస్థలలో సభ్యులు కానీ, సమాజములో ఇతర వ్యక్తులు కానీ వ్యాపారేతర సంస్థలకు బహుమతిగా ఇచ్చే మొత్తాన్ని "విరాళాలు" అంటారు. వీనిని వసూళ్ళు-చెల్లింపుల ఖాతాలో డెబిట్ వైపున వ్రాస్తారు. విరాళాలు రెండు రకాలు. అవి: (ఎ) సాధారణ విరాళాలు (బి) ప్రత్యేక విరాళాలు.

(ఎ) **సాధారణ విరాళాలు (General Donations):** విరాళమిచ్చే వ్యక్తి ఆ మొత్తాన్ని ఏ ప్రయోజనానికి ఉపయోగించావో నిర్దేశించకపోతే దానిని సాధారణ విరాళమంటారు.

(1) తక్కువ మొత్తము ఉన్న సాధారణ విరాళాన్ని రాబడి అంశంగా పరిగణించి, ఆదాయ వ్యయాల ఖాతాలో క్రెడిట్ వైపున చూపాలి.

(2) పెద్ద మొత్తము ఉన్న సాధారణ విరాళాలు తరచూ రావటము జరగదు. కాబట్టి మూలధనీకరించాలి. అనగా ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపు చూపవలెను.

(బి) **ప్రత్యేక విరాళాలు (Specific Donations):** వచ్చిన విరాళము ఒక ప్రత్యేక ప్రయోజనానికి మాత్రమే ఉపయోగించాలని 'దాత' సూచించినట్లయితే, దానిని ప్రత్యేక విరాళమంటారు.

**ఉదా:** పెవిలియన్ నిర్మాణానికి విరాళాలు, టోర్నమెంట్ నిర్వహణకు విరాళాలు మొదలైనవి.

ప్రత్యేక విరాళాలు చిన్నమొత్తమైనా, పెద్ద మొత్తమైనా మూలధనీకరించి అప్పులవైపు చూపాలి.

**2. వారసత్వాలు (Legacies)**: వ్యాపారేతర సంస్థలకు విల్లు ద్వారా బహుమతిగా వచ్చే వ్యక్తిగత ఆస్తిని వారసత్వము అంటారు. దాతలు తమ మరణానంతరము తను ఆస్తిని సంస్థకు చెందే విధంగా విల్లు వ్రాస్తారు. ఇటువంటి వసూళ్ళు చాలా అరుదుగా వస్తాయి. అందువలన దీనిని పెట్టుబడి వసూలుగా భావించాలి. ఆదాయ వ్యయాల ఖాతాలో వ్రాయకూడదు. ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపు చూపించాలి. అయితే కొంతమంది గణక శాస్త్ర నిపుణులు చిన్న మొత్తాలలో వచ్చిన వారసత్వాలను రాబడి ఆదాయంగా పరిగణించి, ఆదాయ వ్యయాల ఖాతాలో క్రెడిట్ వైపు వ్రాయవచ్చని సూచిస్తున్నారు. అయితే ప్రశ్నలో సరైన సూచన లేకపోతే వారసత్వాలను మూలధనీకరించాలి.

**3. ప్రవేశ రుసుము (Entrance Fee):** వ్యాపారేతర సంస్థలలో సభ్యులు చేరేముందు ప్రవేశ రుసుమును చెల్లిస్తారు. చేరిన తరువాత నిర్ణీత కాలానికి సభ్యత్వ చందా చెల్లిస్తారు. ప్రవేశరుసుమును ప్రతి సభ్యుడు తన జీవితములో ఒక్కసారి మాత్రమే చెల్లిస్తాడు. అనగా తరచూ వచ్చే ఆదాయము కాదు. కనుక మూలధన వసూలుగా పరిగణించాలని కొందరి వాదన అనగా ఆస్తి అప్పుల పట్టికలో అప్పుల

వైపు చూపించాలి.

అయితే ఒక సభ్యుడు ఒక్కసారి మాత్రమే చెల్లిస్తాడు అనే వాదన నిజమైనప్పటికీ, సంస్థలో ప్రతి సంవత్సరము ఎంతో కొంతమంది సభ్యులు కొత్తగా చేరుతూనే ఉంటారు. వారి నుండి ప్రవేశ రుసుము వసూలు అవుతుంది. కనుక దీనిని రాబడి ఆదాయంగా పరిగణించి, ఆదాయ వ్యయాల ఖాతాలో క్రెడిట్ వైపున వ్రాయాలి అని కొందరి అభిప్రాయం. అయితే సమస్యలో ఎలా పరిగణించాలి అనే దానిపై సూచన ఇస్తే దాని ప్రకారము చేయవచ్చు. సూచన లేకపోతే పై రెండు పద్ధతులలో ఏ విధంగా అయినా చేయవచ్చును. అయితే ఎందుకు ఆ పద్ధతిని ఉపయోగించారో చివరలో నోట్ వ్రాస్తే మంచిది.

**4. జీవిత సభ్యత్వ రుసుము:** ఈ అంశము వసూళ్ళు-చెల్లింపుల ఖాతాలో వసూలు వైపు వస్తుంది. క్లబ్బులో కానీ, సొసైటీలలోగానీ జీవితాంతము సభ్యులుగా ఉండాలనుకునే వారు ఒకేసారి పెద్ద మొత్తములో ఫీజు చెల్లిస్తారు. ఇటువంటి సభ్యులు ప్రతి సంవత్సరము చెల్లించే వార్షిక చందాలు చెల్లించనవసరము లేదు. కనుక ఇలా లభించే మొత్తాన్ని ఒక ఖాతాలో ఉంచి, ప్రతి సంవత్సరము సముచితమైన మొత్తాన్ని (Fair Amount) రాబడి ఆదాయంగా ఆదాయ వ్యయాల ఖాతాలో క్రెడిట్ చేస్తే సమంజసంగా ఉంటుంది. అయితే ప్రశ్నలో ఎంత భాగాన్ని ఆదాయ వ్యయాల ఖాతాకు మళ్ళించాలి అనేది ఇవ్వకపోతే, మొత్తాన్ని మూలధనీకరణ చేయుట మంచిది.

**5. చందాలు (Subscriptions):** ఈ అంశము వసూళ్ళు చెల్లింపుల ఖాతాలో వసూళ్ళ వైపు వస్తుంది. ఇది రాబడి ఆదాయము, కావున ఆదాయ వ్యయాల ఖాతాలో క్రెడిట్ చేస్తారు. అయితే చందాల విషయంలో అత్యంత జాగ్రత్త వహించాలి. ఏ సంవత్సరానికైతే ముగింపు లెక్కలు తయారు చేస్తున్నామో ఆ కాలానికి సంబంధించిన చందాలను మాత్రమే ఆదాయ వ్యయాల ఖాతాకు క్రెడిట్ చేయాలి. సాధారణంగా చందాల గురించి ప్రశ్నలో అనేక సర్దుబాట్లు అవసరమయ్యే విధంగా ఇవ్వటము జరుగుతుంది. పై సూచనను అర్ధము చేసుకుంటే విద్యార్థులు చందాలను గురించి సరైన విధంగా చేయగలుగుతారు.

దిగువ ఉదాహరణను పరిశీలించండి.

| | | | |
|---|---|---|---|
| | ప్రస్తుత సంవత్సరములో చందాల ద్వారా వార్షిక ఆదాయం | | xxx |
| | (వసూళ్ళు చెల్లింపుల ఖాతా ప్రకారము) | | |
| Add: | రావలసిన ప్రస్తుత సంవత్సరము చందాలు | xxx | |
| | గత సంవత్సరము పొందిన ప్రస్తుత సంవత్సరం చందాలు | xxx | xxx |
| | | | xxx |
| Less: | ప్రస్తుత సంవత్సరములో వసూలైన గత సంవత్సరము చందాలు | xxx | |
| | ప్రస్తుత సంవత్సరములో వసూలైన రాబోయే సంవత్సరం చందాలు | xxx | xxx |
| | ఆదాయ వ్యయాల ఖాతాకు క్రెడిట్ చేయవలసిన చందాల మొత్తము | | xxx |

6. **ఆస్తుల అమ్మకము:** ఆస్తుల అమ్మకము ద్వారా వచ్చిన మొత్తము వసూళ్ళు-చెల్లింపుల ఖాతాలో డెబిట్ వైపున కన్పిస్తుంది. ఆస్తుల అమ్మకము అనేది పెట్టుబడి వసూలు, ఆస్తి అమ్మకపు విలువను, ఆ ఆస్తియొక్క పుస్తకపు విలువతో పోల్చి చూసి, లాభమా లేదా నష్టమా అనేది తెలుసుకొనవలెను. లాభమైతే దానిని ఆదాయ వ్యయాల ఖాతాలో క్రెడిట్ వైపు, నష్టమైతే డెబిట్ వైపు ఆ నష్టాన్ని చూపవలెను. అమ్మిన ఆస్తి విలువను ఆస్తి అప్పుల పట్టీలో సంబంధిత ఆస్తి నుండి తగ్గించి చూపవలెను.

7. **పాత వార్తా పత్రికల అమ్మకము:** ఇది రాబడి ఆదాయము కనుక ఆదాయ వ్యయాల ఖాతాలో క్రెడిట్ వైపున చూపవలెను.

8. **పాత ఆట పరికరాల అమ్మకము:** స్పోర్ట్స్ క్లబ్బులు, సొసైటీలు ఉపయోగించిన ఆట పరికరాలను అనగా బ్యాట్లు, బాల్స్, నెట్స్ మొదలైన వాటిని రెండు లేదా మూడు సంవత్సరాలకు ఒకసారి వేలము వేసి అమ్ముటము జరుగుతుంది. ఈ ఆదాయము రాబడి ఆదాయము కనుక ఆదాయ వ్యయాల ఖాతాలో క్రెడిట్ వైపున చూపవలెను.

9. **ప్రత్యేక నిధులు:** కొన్ని ప్రత్యేక ప్రయోజనాల కోసము నిధులను ఏర్పాటు చేయటము జరుగుతుంది. ఉదా: భవన నిర్మాణ

నిధి, ప్రైజ్ ఫండ్, టోర్నమెంట్ నిధి మొదలైనవి. ఈ నిధులను నిర్దిష్ట ప్రయోజనాల కోసమే వాడవలెను. ఈ కార్యకలాపాల నిర్వహణకు ఖర్చులు ఉంటాయి. నిధి ద్వారా వడ్డీ వలన ఆదాయ వస్తుంది. నిజానికి ఇవి రాబడి అంశాలే అయినప్పటికీ ఒక ప్రత్యేక అంశానికి సంబంధించినవి కనుక ఆ వ్యయాలను ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపు నిధినుండి తీసివేయాలి. నిధికి సంబంధించిన వడ్డీని కూడా ఆ నిధి మొత్తానికి కలపాలి.

**10. ఎండోమెంట్ ఫండ్:** 'కోహ్లార్' నిర్వచనము (Eric L. Kohler) కోహ్లార ఒక నిర్దిష్ట ప్రయోజనానికి ఉపయోగించటానికి కొంత ఆదాయము వచ్చే విధంగా సంస్థకు వచ్చిన బహుమతుల నుండి ఏర్పాటు చేసిన నిధిని ఎండోమెంట్ ఫండ్‌గా వర్ణించినాడు. ఒక వ్యక్తికి కానీ, సంస్థకు కానీ శాశ్వతంగా ఆదాయ వనరులు వచ్చే విధంగా ఏర్పాటు చేసిన నిధిని ఎండోమెంట్ నిధి అనవచ్చు. ఇది పెట్టుబడి వసూలు, ఆస్తి, అప్పుల పట్టీలో అప్పుల వైపు చూపాలి.

**11. గౌరవ వేతనము (Honorarium):** సంస్థలో ఉద్యోగి కాని వ్యక్తికి అతని సేవలకుగాను చెల్లించిన ప్రతిఫలాన్ని గౌరవ వేతనము అంటారు. ఉదా: ఒక డాక్టరు ఒక అనాధ ఆశ్రమంలో వారానికి ఒకరోజు తన సేవలను అందిస్తున్నాడు. అతను సంస్థలో ఉద్యోగి కాడు. జీతము తీసుకోడు. కనుక అతను చేస్తున్న ప్రత్యేక తరహా (Specialised) సేవలకుగాను చెల్లిస్తున్న మొత్తమును గౌరవ వేతనము అని అంటారు. దీనిని ఆదాయ వ్యయాల ఖాతాలో డెబిట్ వైపున చూపవలెను.

### 4.9(ఎ) ............... తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్ళ చెల్లింపుల ఖాతా - నమూనా.

Dr | Cr

| తేది | వసూళ్ళు | మొత్తము | తేది | చెల్లింపులు | మొత్తము |
|---|---|---|---|---|---|
| | | రూ. | | | రూ |
| జనవరి 1 | To ప్రారంభ నిల్వ ; | | డిసెంబరు 31 | By మూలధన చెల్లింపులు ; | |
| | చేతిలో నగదు | xxx | | By ఆస్తుల కొనుగోలు | xxx |
| | బ్యాంకులో నగదు | xxx | | By ఋణాలు | xxx |
| | | | | By రాబడి చెల్లింపులు ; | |
| డిసెంబరు 31 | To మూలధనం వసూళ్ళు ; | | | జీతాలు | xxx |
| | విరాళాలు | xxx | | అద్దె | xxx |
| | వారసత్వాలు | xxx | | వడ్డీ | xxx |
| | జీవిత సభ్యత్వ రుసుము | xxx | | వార్తా పత్రికలకు చందాలు | xxx |
| | ప్రవేశ రుసుము | xxx | | By ముగింపు నిల్వ | |
| | ఆస్తుల అమ్మకము | xxx | | | |
| | టోర్నమెంట్ నిధి | xxx | | చేతిలో నగదు | xxx |
| | To రాబడి వసూళ్ళు ; | | | బ్యాంకులో నగదు | xxx |
| | చందాలు | xxx | | | |
| | వడ్డీ | xxx | | | |
| | పచ్చిక అమ్మకము | xxx | | | |
| | పాత వార్తాపత్రికల అమ్మకము | xxx | | | |
| | డివిడెండ్ల వసూలు | xxx | | | |
| | ఆటలనుండి ఆదాయము | xxx | | | |
| | ఉపన్యాసాల నుండి వసూళ్ళు | xxx | | | |
| | ఇతర వసూళ్ళు | xxx | | | |
| | | xxx | | | xxx |

**4.9(బి) ............... తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ వ్యయాల ఖాతా - నమూనా.**

Dr Cr

| తేది | వ్యయాలు | మొత్తము | తేది | ఆదాయాలు | మొత్తము |
|---|---|---|---|---|---|
| | | రూ | | | రూ |
| | To జీతాలు | xxx | | By చందాలు | xxx |
| | To గౌరవ వేతనము | xxx | | By సాధారణ విరాళాలు (తక్కువ మొత్తము) | xxx |
| | To వేతనాలు | xxx | | By ప్రభుత్వ గ్రాంట్లు | xxx |
| | To ముద్రణ, స్టేషనరీ | xxx | | By పెట్టుబడి పై వడ్డీ | xxx |
| | To పోస్టేజి | xxx | | By డిపాజిట్లపై వడ్డీ | xxx |
| | To టెలిఫోన్ ఖర్చులు | xxx | | By వినోదాల వలన వసూళ్ళు | xxx |
| | To లైటింగ్ ఖర్చులు | xxx | | By లెక్చర్ హాలు అద్దె | xxx |
| | To బ్యాంకు ఖర్చులు | xxx | | By పాత వార్తా పత్రికల అమ్మకం | xxx |
| | To సాధారణ ఖర్చులు | xxx | | By పచ్చిక అమ్మకము | xxx |
| | To దానాలు | xxx | | By ఇతర వసూళ్ళు | xxx |
| | To అద్దె, రేట్లు, పన్నులు | xxx | | By ఆదాయం పై వ్యయం మిగులు | xxx |
| | To వినోదపు ఖర్చులు | xxx | | | |
| | To తరుగుదల | xxx | | | |
| | To వార్తా పత్రికలకు చందాలు | xxx | | | |
| | To మరమ్మత్తులు | xxx | | | |
| | To ఆస్తుల అమ్మకంపై నష్టం | xxx | | | |
| | To వ్యయముపై ఆదాయం మిగులు | xxx | | | |
| | | xxx | | | xxx |

**గమనిక:** ఆదాయ, వ్యయాల ఖాతాలో తేల్చిన నిల్వ ఆదాయంపై వ్యయం మిగులు కానీ, వ్యయంపై ఆదాయం మిగులు కానీ ఏదో ఒక్కటే ఉంటుంది. రెండూ ఉండవు.

## 4.9.(సి) ఆస్తి అప్పుల పట్టిక నమూనా ...............న ఉన్న ఆస్తి, అప్పుల పట్టీ

| అప్పులు | | మొత్తము | ఆస్తులు | మొత్తము |
|---|---|---|---|---|
| ముందుగా వచ్చిన ఆదాయము | | xxx | చేతిలో నగదు | xxx |
| చెల్లించవలసిన వ్యయాలు | | xxx | బ్యాంకులో నగదు | xxx |
| బాంక్ ఓవర్ డ్రాఫ్ట్ | | xxx | ఫిక్స్డ్ డిపాజిట్లు | xxx |
| ప్రత్యేక విరాళాలు | | xxx | రావలసిన చందాలు | xxx |
| ప్రత్యేక నిధులు Less ఖర్చులు | | xxxx | ముందుగా చెల్లించిన వ్యయాలు | xxx |
| వారసత్వాలు | | xxx | పెట్టుబడులు | xxx |
| జీవిత సభ్యత్వ రుసుము | | xxx | పుస్తకాలు | xxx |
| మూలధన నిధి | xxx | | ఫర్నిచర్ | xxx |
| Add: వ్యయంపై ఆదాయం | | | భూమి భవనాలు | xxx |
| మిగులు | xxx | | | |
| లేదా | | | | |
| Less: ఆదాయం పై వ్యయం | xxx | xxx | | |
| మిగులు | | | | |
| | | xxx | | xxx |

### 4.10. వసూలు-చెల్లింపుల ఖాతాను తయారు చేయటానికి తీసుకోవలసిన చర్యలు:

Step 1. చేతిలో నగదు, బ్యాంకులో నగదుల ప్రారంభపు నిల్వను తీసుకొని వాటిని డెబిట్ వైపు వ్రాయవలెను.

Step 2. అన్ని వసూళ్ళను (పెట్టుబడి మరియు రాబడి ) డెబిట్ వైపు వ్రాయాలి.

Step 3. అన్ని చెల్లింపులను (పెట్టుబడి మరియు రాబడి) క్రెడిట్ వేపు వ్రాయవలెను.

Step 4. బకాయిల వసూలును ముందుగా చేసిన చెల్లింపులను వ్రాయాలి. అలాగే ముందుగా వచ్చిన ఆదాయాలను కూడా వ్రాస్తారు.

Step 5. చెల్లించ వలసిన వ్యయాలను, రావలసిన ఆదాయాలను వదిలి వేయవలెను.

Step 6. డెబిట్ వైపు కూడి, నిల్వ తేల్చి, ఆ తేడాను నగదు లేదా బ్యాంకు ముగింపు నిల్వగా భావించి క్రెడిట్ వైపు వ్రాయవలెను. ఒక్కొక్కసారి ఓవర్ డ్రాఫ్ట్ నిల్వ కూడా ఉండవచ్చును.

**ఉదాహరణలు:**

**1. దిగువ ఇచ్చిన వివరాల నుండి వసూళ్ళు-చెల్లింపుల ఖాతాను తయారు చేయండి.**

| | రూ. |
|---|---|
| చేతిలో నగదు | 100 |
| బ్యాంకులో నగదు | 500 |
| కొనుగోలు చేసిన పెట్టుబడులు | 1000 |
| సాధారణ ఖర్చులు | 210 |
| ఇతర ఖర్చులు | 30 |
| వసూలైన చందాలు | 4300 |
| వసూలైన విరాళాలు | 1260 |
| చెల్లించిన అద్దె | 400 |
| పోస్టేజి | 170 |
| చేతిలో నగదు ముగింపు నిల్వ | 200 |

**జవాబు: ............... తో అంతమయ్యే సం॥నికి వసూళ్ళు చెల్లింపు ఖాతా**

| వసూళ్ళు | రూ. | చెల్లింపులు | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | | By పెట్టుబడులు | 1,000 |
| చేతిలో నగదు | 100 | By సాధారణ ఖర్చులు | 210 |
| బ్యాంకులో నగదు | 500 | By ఇతర ఖర్చులు | 30 |
| చందాలు | 4,300 | By అద్దె | 400 |
| విరాళాలు | 1,260 | By పోస్టేజి | 170 |
| | | By తేల్చిన నిల్వ | |
| | | చేతిలో నగదు | 200 |
| | | బ్యాంకులో నగదు | 4,150 |
| | **6,160** | | **6,160** |

**2. దిగువ ఇచ్చిన వివరాల నుండి 1991తో అంతమయ్యే సంవత్సరమునకు వసూళ్ళు చెల్లింపుల ఖాతాను తయారు చేయుము.**

| | రూ. |
|---|---|
| 1-1-1991 న చేతిలో నగదు | 12,000 |
| 1-1-1991 న బ్యాంకులో నగదు | 28,000 |
| 1991 లో వసూలైన చందాలు | 84,000 |
| (1992 సం॥ 4000 లతో కలిపి) | |
| 31-12-1990 నరావలసిన చందాలు | 10,000 |
| 1991లో కొన్న భూమి | 6,000 |
| 1991లో ఉన్న పెట్టుబడులు | 20,000 |
| 1991 లో కొన్న పెట్టు బడులు | 4,000 |
| పెట్టుబడులపై వడ్డీ | 3,000 |
| 1991 లో కొన్న ఫర్నిచర్ | 17,600 |
| 1991 లో చెల్లించిన అద్దె | 2,000 |
| 31-12-1991న చెల్లించవలసిన అద్దె | 400 |
| 31-12-1991న చేతిలో నగదు | 17,400 |

**31-12-1991తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్ళు చెల్లింపుల ఖాతా**

Dr | Cr

| తేది | వసూళ్ళు | మొత్తము | తేది | చెల్లింపులు | మొత్తము |
|---|---|---|---|---|---|
| | | రూ | | | రూ |
| 1-1-91 | To తెచ్చిన నిల్వ | | డిసెంబరు 31 | By ఫర్నిచర్ | 17,600 |
| | చేతిలో నగదు | 12,000 | | By పెట్టుబడులు | 4,000 |
| | బాంకులో నగదు | 28,000 | | By భూమి కొనుగోలు | 6,000 |
| 3-12-91 | To చందాలు | 84,000 | | By అద్దె | 2,000 |
| | పెట్టుబడులపై వడ్డీ | 3,000 | | By తేల్చిన నిల్వ | |
| | | | | చేతిలో నగదు | 17,400 |
| | | | | బ్యాంకులో నగదు | 80,000 |
| | | 1,27,000 | | | 1,27,000 |

**వివరణ:**

1. చందాలు 4000, 1992 వి అయినప్పటికీ ఈ సంవత్సరము వసూలైనవి కనుక తీసుకోవాలి.
2. 1991లో ఉన్న పెట్టుబడులు ఇదివరకే కొన్నవి కనుక రావు.
3. చెల్లించవలసిన అద్దె ఈ ఖాతాలో రాదు.
4. ముగింపు నిల్వలో చేతిలోనగదు 17,400 లెక్కలో ఇచ్చినారు కనుక అది తేల్చిన నిల్వలో వ్రాసి మిగిలినది బ్యాంకులో నగదుగా తీసుకొనవలెను

## 4.11 వసూళ్ళు-చెల్లింపుల ఖాతా నుండి ఆదాయ వ్యయాల ఖాతాను తయారు చేయు విధానము.

Step 1. ఆదాయ వ్యయాల ఖాతాలో డెబిట్ వైపున వ్యయాలను, క్రెడిట్ వైపున ఆదాయము వ్రాయవలెను.

Step 2. వసూళ్ళు, చెల్లింపుల ఖాతాలోని ప్రారంభపు ముగింపు నగదు నిల్వలను వదిలి వేయవలెను.

Step 3. వసూళ్ళు చెల్లింపుల ఖాతాలోని పెట్టుబడి వసూళ్ళు, పెట్టుబడి వ్యయాలను వదలి వేయవలెను. రాబడి ఆదాయాలను క్రెడిట్ వైపున, రాబడి చెల్లింపులను డెబిట్ వైపున వ్రాయవలెను.

Step 4. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంశాలను మాత్రమే వ్రాయవలెను. అంటే గత సం॥నికి గానీ, తరువాత సంవత్సరాలకు గానీ సంబంధించిన వసూళ్ళు, చెల్లింపులు ప్రస్తుతపు వసూళ్ళు చెల్లింపుల ఖాతాలో ఉంటే వాటిని వదలి వేయవలెను.

Step 5. ఆస్తులపై తరుగుదల, చెల్లించవలసిన వ్యయాలు, ముందుగా చెల్లించిన ఖర్చులు, రావలసిన ఆదాయాలు, ముందుగా వచ్చిన ఆదాయాలకు సంబంధించిన సర్దుబాట్లు వసూళ్ల చెల్లింపుల ఖాతాలో ఉండవు. ఇటువంటి అవసరమైన సర్దుబాట్లను ఆదాయ వ్యయాల ఖాతాలో చేయవలెను.

Step 6. స్థిరాస్తుల అమ్మకంలో లాభము ఉంటే ఆదాయాలలో, నష్టము వస్తే వ్యయాలలో వ్రాయవలెను.

Step 7. ఆదాయ వ్యయాల ఖాతాను ముగించి నిల్వ తేల్చవలెను. క్రెడిట్ మొత్తము ఎక్కువగా ఉంటే డెబిట్ వైపు నిల్వ తేల్చి దానిని వ్యయం మీద ఆదాయం మిగులు అని వ్రాయవలెను. దీనికి విరుద్ధంగా డెబిట్ మొత్తము ఎక్కువగా ఉంటే అది లోటును (Deficit)ను సూచిస్తుంది. క్రెడిట్ వైపు నిల్వ తేల్చి దానికి ఎదురుగా ఆదాయంపై వ్యయము మిగులు అని వ్రాయవలెను.

**సాధారణంగా వ్యాపారేతర సంస్థలు తయారు చేసే ముగింపు లెక్కలను క్రింది విధంగా విభజించవచ్చును.**

1. అంకణా మరియు అవసరమైన సమాచారము ఇచ్చినపుడు ఆదాయ, వ్యయాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టీ తయారు చేయుట.
2. గత సంవత్సరము ఆస్తి అప్పుల పట్టీ, ప్రస్తుత సంవత్సరపు వసూళ్ళు-చెల్లింపుల ఖాతా ఇచ్చి ముగింపు లెక్కలు తయారు చేయమనుట.
3. వసూళ్ళ-చెల్లింపుల ఖాతా, సమాచారము ఇస్తే ఆదాయ వ్యయాల ఖాతాను ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయుట. ఈ పద్ధతిని ఎక్కువగా పరీక్షలలో ఇస్తూ ఉంటారు.
4. ప్రారంభపు మరియు ముగింపు ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయుట.
5. ఆదాయ వ్యయాల ఖాతా మరియు ఇచ్చిన సమాచారము నుండి వసూళ్ళు చెల్లింపుల ఖాతా తయారు చేయుట.

పై పద్ధతులను ఉదాహరణల ద్వారా ఇవ్వటమైనది.

## 4.12. ఉదాహరణలు:

1. క్రింది వివరాల నుండి 1990 సంవత్సరానికి "చందాలు" అనే అంశము క్రింద వచ్చిన ఆదాయమును కనుగొనండి.

| | రూ. |
|---|---|
| 1990 లో వసూలైన చందాలు | 50,000 |
| (1989 సం॥నికి 800 కలిపి) | |
| 1989 డిసెంబర్ 31న రావలసిన చందాలు | 1,000 |
| 1990 డిసెంబర్ 31న రావలసిన చందాలు | 3,600 |
| 1989 డిసెంబరు 31న ముందుగా వచ్చిన చందాలు | 6,000 |
| 1990 డిసెంబర్ 31న ముందుగా వచ్చిన చందాలు | 2,400 |

**జవాబు:**

| | |
|---|---|
| 1990 లో వసూలైన చందాలు | 50,000 |
| Less: ఇందులో కలిసి ఉన్న 1989 సం॥వి | 800 |
| | 49,200 |
| Add: ఈ సం॥ రావలసిన చందాలు | 3,600 |
| | 52,800 |
| Add: ఈ సం॥ చందాలు గత సంవత్సరమే వసూలైనవి | 6,000 |
| | 58,800 |
| Less: రాబోయే సంవత్సర చందాలు | 2,400 |
| ఈ ఏడాది చందాలు (1990 సం॥) | 56400 |

2. 1987లో ఒక క్లబ్బులో వసూలైన చందాలు రూ. 39,000 వీనిలో 1986 వి 800, 1988వి 1200 కలిసి ఉన్నవి. 1986 డిసెంబర్ 31 నాటికి రావలసిన చందాలు రు. 1200. అదే సంవత్సరములో ముందుగా వచ్చిన చందాలు రూ. 2000. 1987 సంవత్సరానికి రావలసిన చందాలు రూ. 1000/- 1987 సంవత్సరానికి ఆదాయ వ్యయాల ఖాతాలో "చందాలు" ఎంత చూపవలెనో తెలియ చేయండి.

జవాబు:

| | రూ. |
|---|---|
| 1987 లో వసూలైన చందాలు | 39,000 |
| Less: ఇందులో కలిసి ఉన్న 1986 సం॥వి | 800 |
| | 38,200 |
| 1988 వి | 1,200 |
| | 37,000 |
| Add: 1986 లో వసూలైన 1987వి | 2,000 |
| | 39,000 |
| Add: 1987లో రావలసిన చందాలు | 1,000 |
| 1987 లో చందాలు | 40,000 |

3. 1984 డిసెంబరు 31న స్టేషనరీ అనే అంశము క్రింద ఎంత వ్యయముగా వ్రాయవలెనో చూపండి.

| | రూ. |
|---|---|
| 1-1-1984 న స్టేషనరీ నిల్వ | 300 |
| 1-1-1984 న స్టేషనరీకి ఋణదాతలు | 200 |
| 1984లో స్టేషనరీకి చెల్లించిన నగదు | 1,080 |
| 1984 డిసెంబర్ 31న స్టేషనరీ నిల్వ | 50 |
| 1984 డిసెంబర్ 31న స్టేషనరీకి ఋణదాతలు | 130 |

**జవాబు:**

| | రూ. |
|---|---|
| స్టేషనరీ ప్రారంభ నిల్వ | 300 |
| Add: ఈ సం॥ చెల్లించినది | 1080 |
| | 1,380 |
| Less: గత సంవత్సరము ఋణదాతలు | 200 |
| | 1,180 |
| Less: ఈ సంవత్సరము ముగింపు నిల్వ | 50 |
| | 1,130 |
| Add: ఈ సంవత్సరాంతాన ఋణదాతలు | 130 |
| స్టేషనరీ ఖర్చు | 1260 |

4. 1992 సంవత్సరములో స్టేషనరీకి చెల్లించిన మొత్తాన్ని కనుగొనండి.

| | రూ. |
|---|---|
| ఆదాయ వ్యయాల ఖాతాలో స్టేషనరీకి 1992 సం॥నికి వ్రాసిన వ్యయము | 6,400 |
| 1992 డిసెంబరు 31 న స్టేషనరీ నిల్వ | 1,200 |
| 1-1-92న స్టేషనరీ నిల్వ | 640 |

**జవాబు:**

| | రూ. |
|---|---|
| ఆదాయ వ్యయాల ఖాతాలో స్టేషనరీకి వ్రాసిన వ్యయము | 6,400 |
| Add: 1992 డిసెంబర్ 31 న ఉన్న నిల్వ | 1,200 |
| | 7,600 |
| Less: 1992 జనవరి 1న ఉన్న నిల్వ | 640 |
| స్టేషనరీకి చెల్లించినది | 6,960 |

5. **దిగువ ఇచ్చిన వివరాల నుండి ప్రారంభ ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి. సూచన: 1-1-2000 నాడు ఉన్న ఆస్తులను, అప్పులను తీసుకొనవలెను.**

**సూచన:** 1-1-2000నాడు ఉన్న ఆస్తులను అప్పులను తీసుకొనవలెను.

| | | |
|---|---|---|
| 1-1-2000 న చేతిలో నగదు | | 8,000 |
| 31-12-2000న చేతిలో నగదు | | 2,000 |
| 1-1-2000 న ఫర్నిచర్ | | 2,000 |
| 1-1-2000 న పుస్తకాలు | | 24,000 |
| 1-1-2000న పెట్టుబడులు | | 16,000 |
| 2000 సం॥లో కొనుగోలు చేసిన పెట్టుబడులు | | 4,000 |
| 2000 సం॥లో చెల్లించిన అద్దె (1999 కి రు. 1000తో సహా) 10,000. | | |
| 2000 సం॥లో వసూలైన చందాలు: | 1999 వి | 10,000 |
| | 2000 వి | 40,000 |
| | 2001 వి | 10,000 |
| 2000 సం॥లో చెల్లించిన అద్దె (1999 కి రూ. 1,000తో సహా) | | 10,000 |

జవాబు:

## 1-1-2000న ఆస్తి అప్పుల పట్టీ

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| చెల్లించవలసిన అద్దె | 1,000 | చేతిలో నగదు | 8,000 |
| | | ఫర్నిచర్ | 2,000 |
| మూలధన నిధి | 59,000 | పుస్తకాలు | 24,000 |
| | | పెట్టుబడులు | 16,000 |
| | | రావలసిన చందాలు | 10,000 |
| | **60,000** | | **60,000** |

**6. దిగువ ఇచ్చిన వివరాల నుండి ఆదాయ వ్యయాల ఖాతాను తయారు చేయండి.**

| | రు. |
|---|---|
| వసూలైన చందాలు (గత సం॥ 3000లతో కలిపి) | 28,000 |
| ఈ సంవత్సరానికి రావలసిన చందాలు | 5,000 |
| చెల్లించిన జీతాలు (గత సం॥ 300తో కలిపి) | 2,400 |
| చెల్లించవలసిన జీతాలు | 400 |
| వినోదాల ఖర్చులు | 500 |
| టోర్నమెంట్ ఖర్చులు | 500 |
| టోర్నమెంట్ నిధి | 1,000 |
| ప్రయాణపు ఖర్చులు | 2,800 |
| పుస్తకము మరియు వార పత్రికల కొనుగోలు | 3,000 |
| (పుస్తకాలు 2000 తో కలిపి) | |
| అద్దె | 1,200 |
| పోస్టేజి | 1700 |
| ముద్రణ మరియు స్టేషనరీ | 500 |
| వసూలైన విరాళాలు | 800 |

జవాబు:

## ఆదాయ వ్యయాల ఖాతా

Dr. Cr.

| వ్యయాలు | | | రూ. | ఆదాయాలు | | రూ. |
|---|---|---|---|---|---|---|
| To | జీతాలు | 2,400 | | By చందాలు | 28,000 | |
| Less: | గత సం॥వి | 300 | | Less: గత సం॥వి | 3,000 | |
| | | 2,100 | | | | 25,000 |
| Add: | చెల్లించవలసినవి | 400 | 2,500 | Add: రావలసినవి | 5,000 | 30,000 |
| Add: | వినోదాల ఖర్చులు | | 500 | | | |
| Add: | ప్రయాణపు ఖర్చులు | | 2,800 | విరాళాలు | | 800 |
| Add: | పుస్తకాలు, వార పత్రికలు | 3,000 | | | | |
| Less: | పుస్తకాలు | 2,000 | 1,000 | | | |
| | అద్దె | | 1,200 | | | |
| | పోస్టేజి | | 1,700 | | | |
| | ముద్రణ, స్టేషనరీ | | 500 | | | |
| To: | వ్యయంపై ఆదాయము | | 20,600 | | | |
| | మిగులు | | 30,800 | | | 30,800 |

**7.** **దిగువ ఇచ్చిన వివరాల నుండి ఆదాయ వ్యయాల ఖాతాను తయారు చేయుము.**

**వసూళ్ళ చెల్లింపుల ఖాతా**

Dr. Cr.

| | వసూళ్ళు | రూ. | చెల్లింపులు | రూ. |
|---|---|---|---|---|
| To | తెచ్చిన నిల్వ | 400 | By ఆట స్థలాల నిర్వహణ (ఎ) | 4,000 |
| To | చందాలు | 7,200 | By వేతనాలు | 4,500 |
| To | ప్రవేశ రుసుము | 460 | By అద్దె | 150 |
| To | పెట్టుబడులపై వడ్డీ | 1,200 | By ముద్రణ (బి) | 650 |
| To | ఉపన్యాసాల వలన వసూళ్ళు | 2,000 | By పోస్టేజి | 60 |
| | | | By తేల్చిన నిల్వ | 1,900 |
| | | **11,260** | | **11,260** |

'ఎ' అంశములో గత సంవత్సరపు రు. 500/- కలదు.

'బి' అంశములో గత సంవత్సరపు రు. 150/- కలదు.

ప్రవేశ రుసుమును మూలధనీకరించవలెను.

**సంవత్సరాంతమున వివరాలు:**

(1) చెల్లించవలసిన ముద్రణ రు. 300/-

(2) చెల్లించవలసిన వేతనాలు రు. 500/-

(3) రావలసిన చందాలు రు. 300/-

(4) ఈ సంవత్సరములో వసూలైన గత సంవత్సరపు చందాలు రు. 500/-

**జవాబు:**

## ఆదాయ వ్యయాల ఖాతా

**Dr.** **Cr.**

| | వ్యయాలు | | రూ. | ఆదాయాలు | | రూ. |
|---|---|---|---|---|---|---|
| To | ఆట స్థలాల నిర్వహణ | 4,000 | | By చందాలు | 7,200 | |
| Less: | గత సం॥ ఖర్చు | 500 | 3,500 | Add: రావలసినవి | 300 | |
| Less: | వేతనాలు | 4,500 | | Less: గత సం॥వి | 7,500 | |
| Add: | చెల్లించవలసినవి | 500 | 5,000 | | 500 | 7,000 |
| Add: | అద్దె | | 150 | Less: పెట్టుబడులపై వడ్డీ | | 1,200 |
| Add: | ముద్రణ | 650 | | Less: ఉపన్యాసాల వలన వసూళ్ళు | | 2,000 |
| Less: | గత సం॥ | 150 | | | | |
| | | 500 | | | | |
| Add: | చెల్లించవలసినవి | 300 | 800 | | | |
| To | పోస్టేజి | | 60 | | | |
| To | వ్యయంపై ఆదాయం మిగులు | | 690 | | | |
| | | | 10,200 | | | 10,200 |

**సూచన:**

1. ప్రవేశ రుసుమును మూలధనీకరించవలెను అని ఇచ్చినారు అంటే ఆస్తి అప్పుల పట్టీలో చూపవలెను.

2. వసూలైన చందాలలో గత సంవత్సరపు చందాలు 500 కూడ కలిసి ఉన్నవి. అవి ఆదాయ వ్యయాల ఖాతాలో వ్రాయకూడదు. కనుక చందాల నుండి తీసివేయటమైనది.

8. క్రింది సమాచారము నుండి 1987 సంవత్సరానికి ఆదాయ వ్యయాల ఖాతాను తయారు చేయండి

Dr. Cr.

| | వసూళ్ళు | రూ. | చెల్లింపులు | | రూ. |
|---|---|---|---|---|---|
| To | తెచ్చిన నిల్వ | | By జీతాలు | | 4,800 |
| | చేతిలో నగదు | 200 | By అద్దె | | 500 |
| | బ్యాంకులో నగదు | 1,600 | By స్టేషనరీ | | 200 |
| To | చందాలు | | By సైకిల్ కొనుగోలు | | 300 |
| | 1986 | 500 | By పెట్టుబడులు | | 3,000 |
| | 1987 | 8,300 | By పేద విద్యార్థులకు సహాయము | | 2,000 |
| | 1988 | 600 | By తేల్చిన నిల్వ | | |
| To | పెట్టుబడుల అమ్మకము | 2,000 | చేతిలో నగదు | 300 | |
| To | పాత ఫర్నిచర్ అమ్మకము | 300 | బ్యాంకులో నగదు | 2,400 | 2,700 |
| | (పుస్తకపు విలువ 400) | | | | |
| | | **13,500** | | | **13,500** |

1987 సం॥నికి రావలసిన చందాలు రు. 700. ఈ సంవత్సరము కొన్ని పెట్టుబడులపై రావలసిన వడ్డీ రు. 100. చెల్లించవలసిన అద్దె 60.

జవాబు: **31-12-1983 లో అంతమయ్యే సం॥నికి ఆదాయ వ్యయాల ఖాతా**

Dr. Cr.

| | వ్యయాలు | | రూ. | ఆదాయాలు | | రూ. |
|---|---|---|---|---|---|---|
| To | జీతాలు | | 4,800 | ( ) చందాలు | 8,300 | |
| To | అద్దె | 500 | | Add: రావలసినవి | 700 | 9,000 |
| Add: | చెల్లించవలసినవి | 60 | 560 | Add: రావలసిన వడ్డీ | | 100 |
| Add: | స్టేషనరీ | | 200 | | | |
| Add: | పేద విద్యార్థుల సహాయము | | 2,000 | Less: పెట్టుబడులపై వడ్డీ | | 1,200 |
| Add: | ఫర్నిచర్ అమ్మకంలో నష్టము400 | | | | | |
| | | -300 | 100 | | | |
| To | వ్యయముపై ఆదాయం మిగులు | 1,440 | | | | |
| | | | **9,100** | | | **9,100** |

**I. Model:**

9. అంకణా మరియు అవసరమైన సమాచారము ఇస్తే ఆదాయ వ్యయాల ఖాతాను, ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయుట.

**1999 మార్చి 31న ఒక క్లబ్ యొక్క అంకణా క్రింది విధంగా ఉంది.**

| | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|
| | రు. | రు. |
| సంవత్సరానికి అద్దె | 5,000 | |
| పన్నులు సంవత్సరానికి | 4,360 | |
| 5% వడ్డీతో అప్పు | | 3,000 |
| ఋణ దాతలు | | 10,220 |
| ప్రవేశ రుసుము | | 3,500 |
| చేతిలో నగదు | 320 | |
| సెక్రటరీ పారితోషికము | 1,500 | |
| ఋణ గ్రస్తులు | 1,180 | |
| ముందుగా వసూలైన చందాలు | | 1,600 |
| ఫర్నిచర్ | 12,000 | |
| వేతనాలు | 6,000 | |
| భవనము | 10,000 | |
| స్టేషనరీ | 1,450 | |
| కోర్టు ఖర్చులు | 180 | |
| వార్షిక చందాలు | | 21,730 |
| బిలియర్డ్ రూమ్ వసూళ్ళు | | 1,230 |
| మరమ్మత్తులు | 5,160 | |
| సిగరెట్లు, వైన్ అమ్మకము ద్వారా వసూళ్ళు | | 4,330 |
| ఇతర ఖర్చులు | 950 | |
| సిగరెట్లు, వైన్ కొనుగోలు | 3,410 | |
| సిగరెట్లు నిల్వ (1-4-1998) | 150 | |
| అప్పుపై వడ్డీ | 60 | |
**31-12-1995తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్ళు చెల్లింపు ఖాతా**

Dr Cr

| వసూళ్ళు | రూ. | చెల్లింపులు | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 1,500 | By జీతాలు | 1,500 |
| To చందాలు 1994 | 100 | By వినోదాలపై ఖర్చులు | 800 |
| 1995 | 2,000 | By సాధారణ ఖర్చులు | 300 |
| 1996 | 200 | By పెట్టుబడులు | 1,000 |
| To వినోదాలపై వసూళ్ళు | 1,040 | By ప్రింటింగ్ | 700 |
| To పాత ఫర్నిచర్ అమ్మకం | 60 | By ఫర్నిచర్ | 300 |
| (కొన్న విలువ 100) | | By తేల్చిన నిల్వ | 300 |
| | **4,900** | | **4,900** |

చెల్లించిన జీతాలలో 1994కు గాను 100 మరియు 1996కు గాను 150/- కలిసి ఉన్నవి. చెల్లించవలసిన జీతాలు 1995కు గాను 200. 1-1-1995న క్లబ్బు తన సొంతంగా 10,000/- విలువగల భూమి మరియు భవనాలు మరియు 1100/- విలువ గల ఫర్నిచర్‌ను కలిగి ఉన్నది. సంవత్సరానికి 6% చొప్పున పెట్టుబడులపై వడ్డీ 3 నెలలకు రావలసి ఉన్నది.

సంవత్సరానికి ఒక్కొక్కరు రూ. 10/- చొప్పున చెల్లించే 250 మంది సభ్యులు కలరు. 1994కి రావలసిన చందాలు 50. 1994లో 10 మంది సభ్యులు 1995కి గాను చందా చెల్లించి ఉన్నారు.

**జవాబు :**

| | |
|---|---|
| ప్రారంభ మూలధనము | 12,550 |
| వ్యయముపై ఆదాయం మిగులు | 265 |
| ఆస్తి అప్పుల పట్టీ మొత్తము | 13,215 |

# భాగస్వామ్య ఖాతాలు - పూర్వపు సర్దుబాట్లు, పూచీలు

**Partnership Accounts - Past Adjustments and Guarantees**

**లక్ష్యాలు (Objectives):**

**ఈ అధ్యాయము చదువుట వలన మీరు**

1. భాగస్వామ్య సంస్థ- అర్థం
2. భాగస్వామ్య ఒప్పందం యొక్క స్వరూప, స్వభావము గురించి
3. భాగస్వామ్య వ్యాపారంలో సాధారణముగా వచ్చే సర్దుబాట్ల గురించి
4. భాగస్తుల మూలధన ఖాతాలు తయారు చేసే పద్ధతుల గురించి.

వివరంగా తెలుసుకొనగలరు.

**నిర్మాణము లేదా ముఖ్యాంశాలు (Structure)**

5.1 భాగస్వామ్య సంస్థ, పరిచయం.

5.2 భాగస్వామ్య సంస్థ ముఖ్య లక్షణాలు

5.3.1 భాగస్వామ్య ఒప్పందము

5.3.2 భాగస్వామ్య ఒప్పందములోని అంశాలు

5.3.3 భాగస్వామ్య ఒప్పందము లేనపుడు వర్తించే నియమాలు

5.4 భాగస్వామ్య వ్యాపారంలో సాధారణముగా వచ్చే సర్దుబాట్లు

5.5 మూలధన ఖాతాలు

  **a)** స్థిర మూలధన పద్ధతి

  **b)** అస్థిర మూలధన పద్ధతి

5.6 పూర్వపు సర్దుబాట్లు

5.7 పూచీ (**Guarantee**)

5.8 ప్రశ్నలు

## 5.1. భాగస్వామ్య సంస్థ - పరిచయం

ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు ఒక వ్యాపార సంస్థను స్థాపించి, సమిష్టిగా గాని, వ్యష్టిగా గాని నిర్వహించుచూ, దాని లాభ నష్టాలను నిర్ణీతమైన నిష్పత్తిలో పంచుకొనుటకు ఒప్పందము చేసుకొనిన అట్టి సంస్థను 'భాగస్వామ్య సంస్థ' అంటారు. మన దేశంలో భాగస్వామ్య సంస్థలు "భారత భాగస్వామ్య చట్టం 1932" ప్రకారం ఏర్పడి వ్యాపారాలు కొనసాగించుచున్నవి.

భారత భాగస్వామ్య చట్టం 1932 భాగస్వామ్యమును సెక్షన్ 4 లో క్రింది విధంగా నిర్వచించడం జరిగింది.

"సమిష్టిగా గాని లేదా అందరి తరపున ఒకరు గాని వ్యాపారాన్ని నిర్వహిస్తూ వ్యాపారంలో వచ్చిన లాభాలను పంచుకోవడానికి అంగీకరించిన వ్యక్తుల మధ్య సంబంధము"

పై నిర్వచనమును బట్టి భాగస్వామ్యము అంటే లాభములు ఆర్జించుటకు కలిసి వ్యాపారం చేయు వారి మధ్య వుండు సంబంధము అని తెలుస్తుంది. భాగస్వామ్య వ్యాపారం చేయు వారిని విడిగా "భాగస్థులు" అంటారు, ఏ పేరుతో వీరు వ్యాపారం నిర్వహిస్తారో దానిని సంస్థ పేరుగా వ్యవహరిస్తారు.

## 5.2 ముఖ్య లక్షణాలు (Main Features)

ఈ క్రింది వివరించినవి భాగస్వామ్య సంస్థకుండే ముఖ్యలక్షణాలుగా చెప్పవచ్చును.

1) **వ్యక్తుల సంఖ్య:** భాగస్వామ్య వ్యాపారాన్ని చేయుటకు కనీసము ఇద్దరు వ్యక్తులుండవలెను. బ్యాంకింగ్ వ్యాపారమును చేయునపుడు భాగస్థుల సంఖ్య 10 మందికి మించకూడదని, ఇతర వ్యాపారములను చేయునపుడు భాగస్థుల సంఖ్య 20 మందికి మించరాదని నిబంధనలున్నవి.

2) **ఒప్పందం :** భాగస్తుల మధ్య ఒప్పందము వల్ల భాగస్వామ్యము ఏర్పడుతుంది. అంటే భాగస్థుల మధ్య ఒప్పందముండవలెను. ఈ ఒప్పందము నోటి మాటల ద్వారా గాని లేదా వ్రాత పూర్వకంగా గాని ఉండవచ్చును.

3) **లాభాల పంపిణీ:** భాగస్వామ్య సంస్థ లాభార్జన కోసమే ఏర్పడవలెను. వ్యాపారం చేయగా వచ్చిన లాభనష్టాలను భాగస్తులు పంచుకొనుట అనేది భాగస్వామ్య వ్యాపార ముఖ్య లక్ష్యము.

4) **న్యాయబద్దమైన వ్యాపారం :** భాగస్వామ్య సంస్థ న్యాయాత్మక వ్యాపారాన్ని నిర్వహిస్తూ వుండాలి.

5) **వ్యాపార నిర్వహణ :** భాగస్వామ్య సంస్థ నిర్వహణ భాగస్థులందరూ సమిష్టిగా నిర్వహించవచ్చును లేదా అందరి తరపున ఒక భాగస్థుడు నిర్వహించవచ్చును

## 5.3.1. భాగస్వామ్య ఒప్పందం: (Partnership Deed)

భాగస్వామ్య వ్యాపారంలో ఇద్దరు కాని అంతకంటే ఎక్కువ గానీ వ్యక్తులుంటారు. ఈ వ్యక్తుల మధ్య అనేక విషయాలపై ఒప్పందం కుదరవలెను. ఈ ఒప్పందం వ్యాపారాన్ని ఏ షరతుల మీద ప్రారంభించి కొనసాగించుచున్నారో తెలియజేసే ఒక ప్రకటన, భాగస్వామ్య వ్యాపార నిర్వహణకు సంబంధించిన నియమ నిబంధనలు కల్గి వుండే పత్రమే భాగస్వామ్య ఒప్పందము. ఈ ఒప్పందము నోటి మాటల రూపములో గాని, లేదా వ్రాత పూర్వకంగా గాని ఉండవచ్చును. ఒప్పందంలో భాగస్తుల హక్కులు, బాధ్యతలు, విధులు మొదలైన అంశములను నిర్దిష్టంగా స్పష్టంగా, విపులంగా పేర్కొనటం జరుగుతుంది. భవిష్యత్‌లో భాగస్తుల మధ్య అభిప్రాయ భేదాలు, మనస్పర్ధలు వచ్చినప్పుడు వాటి పరిష్కారములకు ఈ ఒప్పందం ఉపయోగపడుతుంది.

### 5.3.2 సాధారణంగా భాగస్వామ్య ఒప్పందములో ఈ క్రింది విషయాలు వుంటాయి:

a) భాగస్వామ్య సంస్థ పేరు

b) భాగస్తుల పేర్లు, నివాసము, మొదలగు వివరములు

c) భాగస్వామ్య సంస్థ చేయదలచుకున్న వ్యాపారం

d) భాగస్తుల పెట్టుబడి వివరాలు

e) భాగస్తుల లాభనష్టాల పంపిణీ వివరాలు

f) మూలధనంపై వడ్డీకి సంబంధించిన వివరాలు

g) సొంత వాడకాలు, సొంత వాడకాలపై భాగస్తులు చెల్లించవలసిన వడ్డీ శాతము

h) ప్రతి భాగస్తుని హక్కులు మరియు బాధ్యతలు

i) భాగస్వామ్య వ్యాపారం యొక్క గుడ్‌విల్‌ను లెక్క కట్టే విధానము

j) భాగస్వామ్య సంస్థ కాలపరిమితి

k) నిర్వహణ భాగస్తునికి యిచ్చే ప్రతిఫలం

l) సంస్థ ఖాతాలను తయారు చేయు పద్ధతి మరియు ఆడిట్‌కు సంబంధించిన వివరాలు

m) భాగస్తుని ప్రవేశము, విరమణ, మరణము జరిగిన సందర్భములో అనుసరించవలసిన విధానము.

n) భాగస్తులు సంస్థకి యిచ్చిన అప్పుపై వడ్డీ.

o) భాగస్తుని దివాలా సందర్భంలో అనుసరించే విధానం.

p) సంస్థ రద్దు అయినపుడు అనుసరించే విధానము.

q) భాగస్తుల మధ్య తగాదాలను పరిష్కరించే విధానము.

r) ఒప్పందము సమయంలో భాగస్తుల అంగీకరించిన మరే యితర విషయాలు.

### 5.3.3 భాగస్వామ్య ఒప్పందం లేనపుడు వర్తించే నియమాలు:

i) భాగస్తులు లాభనష్టాలను సమానంగా పంచుకోవాలి.

ii) భాగస్తుల మూలధనంపై వడ్డీ కట్టరాదు. ఒకవేళ భాగస్తుల అందరి అంగీకారం ఉంటే సంస్థ లాభాల నుంచే వడ్డీ చెల్లించాలి. అదే విధంగా భాగస్తుల సొంత వాడకాలపై కూడా వడ్డీ కట్టరాదు.

iii) భాగస్తులు సంస్థకిచ్చిన అప్పులపై సంవత్సరానికి 6% వడ్డీ కట్టవలెను.

iv) నిర్వహణ భాగస్తునికి అదనపు భత్యం నీయరాదు.

v) సంస్థ పుస్తకాలు, పత్రాలు, కేంద్ర కార్యాలయం వద్ద ఉంచవలెను. వాటిని ప్రతి భాగస్తుడు పరిశీలించవచ్చు.

vi) ఇతర భాగస్తుల అనుమతి లేనిదే ఏ భాగస్తుడు మరో క్రొత్త భాగస్తుని చేర్చుకో వీలులేదు.

vii) ప్రతి భాగస్తుడు వ్యాపార నిర్వహణలో పాలు పంచుకోవలెను.

## 5.4 భాగస్వామ్య ఖాతాలలో సాధారణముగా వచ్చే సర్దుబాట్లు:

భాగస్వామ్య వ్యాపారంలో మూలధనంపై వడ్డీ, సొంతవాడకముపై వడ్డీ, భాగస్తుల జీతము లేదా కమీషన్ మొదలైన వాటికి సంబంధించిన సర్దుబాట్లను సంస్థ నికరలాభం తేల్చిన తర్వాత లాభనష్టాల వినియోగిత ఖాతాను తయారు చేసి అందులో చూపించవలెను. మిగిలిన లాభాన్ని వాని లాభనష్టాల నిష్పత్తిలో భాగస్తులు పంచుకుంటారు. ఆ సందర్భంలో అవసరాన్ని బట్టి వ్రాయవలసిన చిట్టా పద్దులు ఈ క్రింది విధంగా ఉంటాయి.

**మూలధనంపై వడ్డీకి**

లాభనష్టాల వినియోగిత ఖాతా Dr

To భాగస్తుల మూలధనం / కరెంటు ఖాతాలు

**భాగస్తులకు చెల్లించవలసిన జీతం లేదా కమీషన్**

లాభష్టాల వినియోగితా ఖాతా Dr

To భాగస్తుల మూలధనం / కరెంటు ఖాతాలు

**సొంత వాడకాలపై వడ్డీకి**

భాగస్తుల మూలధనం / కరెంటు ఖాతాలు Dr

To లాభానష్టాల వినియోగిత ఖాతా

**లాభం పంపిణీకి**

లాభనష్టాల వినియోగిత ఖాతా Dr

To భాగస్తుల మూలధనం / కరెంటు ఖాతాలు

**నష్టం పంపిణీకి**

భాగస్తుల మూలధనం / కరెంటు ఖాతాలు Dr

To లాభనష్టాల వినియోగిత ఖాతా

**ఉదా:** 1-1-2003న A మరియు B భాగస్వామ్య వ్యాపారాన్ని ప్రారంభించి వరుసగా రూ 40,000 మరియు రూ 30,000 మూలధనంగా సమకూర్చారు. వారి లాభనష్టాల నిష్పత్తి 3:2 సంవత్సరానికి B కి రూ.4,000 జీతము ఇవ్వవలె. మూలధనాలపై సంవత్సరానికి 6% వడ్డీ కట్టవలె. ఆ సంవత్సరంలో A రూ 6000 మరియు B రూ 12,000 సొంతానికి వాడుకున్నారు. వాటిపై వడ్డీ వరుసగా రూ 100 మరియు రూ 140 గా లెక్క కట్టడమైనది. పై సర్దుబాట్లు చేయకముందు 2003 సంవత్సరానికి సంస్థకు రూ. 21160 లాభం వచ్చింది. పై వివరాలు ఆధారంగా లాభాన్ని ఏ విధంగా పంచవలెనో చూపుము.

31-12-2003 లో అంతమయ్యే సంవత్సరానికి

లాభనష్టాల వినియోగిత ఖాతా

| Dr | | రూ | | Cr | రూ |
|---|---|---|---|---|---|
| To | మూలధనం ఖాతా (జీతం) | 4,000 | By | లాభం | 21,160 |
| To | మూలధనం ఖాతాలు (వడ్డీ) | | By | మూలధనం ఖాతాలు | |
| | A 2400 | | | సొంతవాడకాలపై వడ్డీ | |
| | B 1800 | 4,200 | | A 100 | |
| To | మూలధనం ఖాతాలు (లాభం) | | | B 140 | 240 |
| | A 6720 | | | | |
| | B 4480 | 11,200 | | | |
| | | **21,400** | | | **21,400** |

**5.5 మూలధనం ఖాతా**

భాగస్తుల మూలధనం ఖాతాలను రెండు పద్ధతులలో నిర్వహించవచ్చును అవి స్థిర మూలధన పద్ధతి, అస్థిర మూలధన పద్ధతి.

**a)** **స్థిర మూలధన పద్ధతి: (Fixed Capital Method) :** ఈ పద్ధతిలో మూలధనం ఖాతాకు సంబంధించిన అన్ని సర్దుబాట్లను మూలధనం ఖాతాకు చేయకుండా భాగస్తుని పేరున ఏర్పాటు చేసిన కరెంటు ఖాతాకు చేయడం జరుగుతుంది. అనగా ప్రతి భాగస్తుని పేరున మూలధనం ఖాతా మరియు కరెంటు ఖాతా తయారు చేయబడతాయి. లాభనష్టాలు, మూలధనంపై వడ్డీ, భాగస్తుల జీతాలు, సొంత వాడకాలు మొదలైన సర్దుబాట్లు అన్నియు కరెంటు ఖాతాకు చేయడం జరుగుతుంది. మూలధనం ఖాతాలలో సర్దుబాట్లు ఏమియు చేయకపోవడం చేత అవి స్థిరంగా ఉంటాయి. అందుచేత ఈ పద్ధతిని స్థిర మూలధన పద్ధతి అంటారు.

**b)** అస్థిరమూలధన పద్ధతి: **(Fluctuating Capital Method):** ఈ పద్ధతిలో మూలధనానికి సంబంధించిన అన్ని సర్దుబాట్లు నేరుగా మూలధనం ఖాతాలో చేయబడతాయి. అందుచేత మూలధనం ఖాతాలో ప్రతి సంవత్సరం మార్పు కన్పిస్తుంది. అందుచేత దీనిని అస్థిర మూలధన పద్ధతి అంటారు.

**ఉదా:** 1-1-2003 న A మరియు B భాగస్వామ్య వ్యాపారాన్ని ప్రారంభించి వరుసగా రూ 20000 మరియు రూ 10000 మూలధనంగా సమకూర్చారు. లాభనష్టాల నిష్పత్తి 3:2 సంవత్సరానికి A కి రూ 4000 జీతము ఇవ్వవలె. మూలధనాలపై సంవత్సరానికి 6% వడ్డీ కట్టవలె. సంవత్సరంలో A రూ 3000 మరియు B రూ 6000 సొంతానికి వాడుకున్నారు. వాటిపై వడ్డీ వరుసగా రూ 50 మరియు రూ 70 గా లెక్కకట్టడమైనది. పై సర్దుబాట్లు చేయకముందు 2003 సంవత్సరానికి సంస్థకి రూ 10580 లాభం వచ్చినది. పై వ్యవహారాలకు లాభాల పంపిణీ మరియు మూలధన ఖాతాలు (a) అస్థిర మూలధన పద్ధతిలో (b) స్థిర మూలధన పద్ధతిలో క్రింది విధంగా ఉంటాయి.

**31-12-2003 తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల వినియోగిత ఖాతా**

Dr | Cr

| | | రూ | | | రూ |
|---|---|---|---|---|---|
| To | B జీతం ఖాతా | 4,000 | By | లాభం | 10,580 |
| To | మూలధనంపై వడ్డీ | | By | సొంతవాడకాలపై వడ్డీ ఖాతాలు | |
| | A 1200 | | | | |
| | B 600 | 1,800 | | A 50 | |
| To | మూలధనం ఖాతాలు (లాభం) | | | B 70 | 120 |
| | A 2940 | | | | |
| | B 1960 | 4,900 | | | |
| | | **10,700** | | | **10,700** |

## మూలధన ఖాతాలు

### (a) అస్థిర మూలధన పద్ధతిలో

### <u>(A) మూలధనం ఖాతా</u>

Dr | Cr

| | | రూ | | | రూ |
|---|---|---|---|---|---|
| To | సొంత వాడకాల ఖాతా | 3000 | By | బ్యాంకు ఖాతా | 20000 |
| To | సొంతవాడకాలపై వడ్డీ ఖాతా | 50 | By | మూలధనంపై వడ్డీ ఖాతా | 1200 |
| To | తేల్చిన నిల్వ | 21090 | By | లాభనష్టాల వినియోగిత ఖాతా | 2940 |
| | | **24140** | | | **24140** |
| | | | By | తెచ్చిన నిల్వ | 21090 |

**(B) మూలధనం ఖాతా**

Dr Cr

| | రూ | | రూ |
|---|---|---|---|
| To సొంత వాడకాల ఖాతా | 6,000 | By బ్యాంకు ఖాతా | 10,000 |
| To సొంతవాడకాలపై వడ్డీ ఖాతా | 70 | By మూలధనంపై వడ్డీ ఖాతా | 600 |
| To తేల్చిన నిల్వ | 10,490 | By జీతం ఖాతా | 4,000 |
| | | By లాభనష్టాల వినియోగత ఖాతా | 1,960 |
| | **16,560** | | **16,560** |
| | | By తేల్చిన నిల్వ | **10,490** |

**స్థిరమూలధన పద్ధతి**

**(A) మూలధనం ఖాతా**

Dr Cr

| రూ | | | రూ |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 20000 | By బ్యాంకు ఖాతా | 20000 |
| | **20000** | | **20000** |
| | | By తెచ్చిన నిల్వ | 20000 |

Dr **(B) మూలధనం ఖాతా** Cr

| | రూ | | రూ |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 10000 | By బ్యాంకు ఖాతా | 10000 |
| | **10000** | | **10000** |
| | | By తెచ్చిన నిల్వ | 10000 |

Dr (A) కరెంటు ఖాతా Cr

| | | రూ | | | రూ |
|---|---|---|---|---|---|
| To | సొంత వాడకాల ఖాతా | 3000 | By | మూలధనంపై వడ్డీ ఖాతా | 1200 |
| To | సొంతవాడకాలపై వడ్డీ ఖాతా | 50 | By | లాభనష్టాల వినియోగిత ఖాతా | 2940 |
| To | తేల్చిన నిల్వ | 1090 | | | |
| | | **4140** | | | **4140** |
| | | | By | తెచ్చిన నిల్వ | 1090 |

Dr (B) కరెంటు ఖాతా Cr

| | | రూ | | | రూ |
|---|---|---|---|---|---|
| To | సొంత వాడకాల ఖాతా | 6,000 | By | మూలధనంపై వడ్డీ ఖాతా | 600 |
| To | సొంతవాడకాలపై వడ్డీ ఖాతా | 70 | By | జీతం ఖాతా | 4,000 |
| To | తేల్చిన నిల్వ | 490 | By | లాభనష్టాల వినియోగిత ఖాతా | 1,960 |
| | | **6,560** | | | **6,560** |
| | | | By | తెచ్చిన నిల్వ | 490 |

## 5.6 పూర్వపు సర్దుబాట్లు (Past Adjustments)

భాగస్వామ్య సంస్థ ఖాతాలను ముగించిన తర్వాత కొన్ని సందర్భాలలో ఖాతాలలో కొన్ని లోపాలు లేదా తప్పులు కనుగొనవచ్చు. ఉదాహరణకు మూలధనంపై వడ్డీ వదిలి వేయడం లేదా ఎక్కువ లేక తక్కువగా ఛార్జ్ చేయడం. అదే విధంగా సొంత వాడకాలపై వడ్డీ వదిలి వేయడం లేక ఎక్కువ లేక తక్కువ ఛార్జి చేయడం. లాభనష్టాలను భాగస్తులకు తప్పు నిష్పత్తిలో పంచడం మొదలైనవి. ఈ విధమైన దోషాలను సరిదిద్దటానికి మామూలు సందర్భాల్లో వ్రాసే సర్దుబాటు పద్దులు వ్రాయాలి.

## 5.7 హామీ (Guarantee)

కొన్ని సందర్భాల్లో భాగస్వామ్య సంస్థలోకి ఒక భాగస్తుడిని కొంత మొత్తం లాభం హామీతో చేర్చుకొవచ్చు. భాగస్వామ్య సంస్థకు లాభాలు లేకున్నా లేదా భాగస్తుని వాటా లాభం హామీ యిచ్చిన మొత్తానికి తక్కువగా వున్న ఒప్పందము ప్రకారం హామీ మొత్తం లాభంగా ఆ భాగస్తునికి ఇవ్వవలసి వుంటుంది. ఈ హామీని కొత్త భాగస్తునికి పాత భాగస్తులలో ఒక్కరు గాని లేదా అందరు కాని ఇవ్వవచ్చు. అక్కౌంటింగ్ కొరకు మొత్తం లాభాల నుండి హామీగా ఇచ్చిన మొత్తమును తగ్గించి మిగిలిన మొత్తాన్ని మిగతా భాగస్తులు వారి లాభనష్టాల నిష్పత్తిలో పంచుకుంటారు.

## 5.8 ప్రశ్నలు

1. ఈ క్రింది వాటిని సంగ్రహ వ్యాఖ్యలు వ్రాయండి.

   (ఎ) భాగస్వామ్యం యొక్క లక్షణాలు

   (బి) భాగస్వామ్య ఒప్పందము

   (సి) స్థిర, అస్థిర మూలధనాలు

2. భాగస్వామ్య ఒప్పందములోని అంశాలను తెలియచేయండి.
3. భాగస్వామ్య ఒప్పందము లేనపుడు వర్తించే నియమాలు తెలియచేయండి.

*Chapter - 6*

# పాఠం - 6

# భాగస్వామ్య ఖాతాలు - భాగస్తుని ప్రవేశము

## Partnership Accounts - Admission of a Partner

లక్ష్యాలు (Objectives): ఈ అధ్యాయము చదవటం వలన మీరు

1. భాగస్వామ్య వ్యాపారంలోనికి కొత్త భాగస్తుడు ప్రవేశిస్తున్నపుడు అనుసరించే విధానం గురించి
2. గుడ్‌విల్ (Goodwill) మరియు పంచుకొనని లాభనష్టాల(Undistributed Profits and Losses) పంపిణీ గురించి వివరంగా తెలుసుకొనగలరు.

నిర్మాణము లేదా ముఖ్యాంశాలు (Structure)

6.1 భాగస్తుని ప్రవేశం

6.2 కొత్త లాభనష్టాల నిష్పత్తిని కనుగొనుట

6.3 ఆస్తి అప్పులను తిరిగి విలువ కట్టుట (పునర్మూల్యాంకనం)

6.4 భాగస్తుడు ప్రవేశించినపుడు గుడ్‌విల్ కు సంబంధించి అకౌంటింగ్ విధానం

ఎ) ప్రయివేటుగా సర్దుబాటు చేయడం

బి) నగదు తీసుకోని రావడం - త్యాగ నిష్పత్తి

సి) గుడ్‌విల్ సృష్టించడం

డి) పుస్తకాలలో గుడ్‌విల్ కనిపిస్తున్నపుడు

ఇ) కొత్త భాగస్తుడు తన వాటా గుడ్‌విల్‌కు తగినంత నగదు తీసుకురానపుడు.

6.5 పంచుకొనని లాభ నష్టాలకు సంబంధించిన సర్దుబాట్లు

6.6 లాభ నష్టాల నిష్పత్తి ఆధారంగా మూలధనాలను సర్దుబాటు చేయుట

6.7 ఉదాహరణలు

6.8 ప్రశ్నలు

6.9 అభ్యాసాలు

భాగస్తుని ప్రవేశం :

6.1 భాగస్తులందరూ అంగీకరించిన భాగస్వామ్య సంస్థలోకి కొత్త భాగస్తుని చేర్చుకొనుటకు అవకాశం ఉండును. కొత్త భాగస్తుడు భాగస్వామ్య సంస్థలో భాగస్తునిగా చేరిన వెంటనే అతనికి భాగస్వామ్య సంస్థ యొక్క ఆస్తులలో మరియు లాభంలో వాటా పొందుటకు హక్కువస్తుంది. సంస్థ ఆస్తులలో భాగం పొందటానికి గాను కొత్త భాగస్తుడు తన వంతు వాటా మూలధనం తీసుకొని రావలెను. ఆ మొత్తాన్ని అతని మూలధనం ఖాతాకు క్రెడిట్ చేయడం జరుగుతుంది. భాగస్వామ్య సంస్థలోనికి కొత్త భాగస్తుని చేర్చుకొనేటప్పుడు క్రింది విషయాలను పరిశీలించవలెను.

I. కొత్త లాభ నష్టాల నిష్పత్తి కనుగొనుట

II. సంస్థ ఆస్తి, అప్పులను తిరిగి విలువకట్టుట (పునర్మూల్యాంకనం)

III. గుడ్‌విల్‌కు సంబంధించిన విధానము.

IV. పంచుకోని లాభనష్టాలకు సంబంధించిన సర్దుబాట్లు.

V. లాభనష్టాల నిష్పత్తి ఆధారంగా మూలధనాలను సర్దుబాటు చేయుట

6.2 కొత్త లాభనష్టాల నిష్పత్తిని కనుగొనుట :

*Chapter - 6*

ఉదా: A మరియు B లాభనష్టాలను 3:2 నిష్పత్తిలో పంచుకుంటున్నారు. వారు C ని $\frac{1}{5}$ వాటా ఇచ్చి కొత్త భాగస్తునిగా చేర్చుకుంటున్నారు. వారి కొత్త లాభనష్టాల నిష్పత్తిని కనుగొనుట.

A మరియు B పాత నిష్పత్తి = 3:2 లేక $\frac{3}{5}:\frac{2}{5}$

C వాటా = $\frac{1}{5}$

మిగిలినవి = 1 - $\frac{1}{5}$ = $\frac{4}{5}$

A కొత్త వాటా = $\frac{4}{5} X \frac{3}{5} = \frac{12}{25}$

B కొత్త వాటా = $\frac{4}{5} X \frac{2}{5} = \frac{8}{25}$

C వాటా = $\frac{1}{5}$ లేక $\frac{5}{25}$

A,B మరియు C ల కొత్త నిష్పత్తి = $\frac{12}{25}:\frac{8}{25}:\frac{5}{25}$ = 12:8:5

ఉదా : 2

A మరియు B లాభనష్టాలను 3:2 నిష్పత్తిలో పంచుకొంటున్నారు. వారు C కి $\frac{1}{5}$ వాటా యిచ్చి భాగస్తునిగా చేర్చుకున్నారు.

C తన వాటాను A నుండి $\frac{1}{10}$ B నుండి $\frac{1}{10}$ పొందినాడు. A,B,C ల కొత్త నిష్పత్తి కనుగొనుట

A, B ల పాత నిష్పత్తి 3:2 లేక $\frac{3}{5}:\frac{2}{5}$

A పాత వాటా = $\frac{3}{5}$

C కి ఇచ్చినది = $\frac{1}{10}$

మిగిలినది = $\frac{3}{5}-\frac{1}{10}=\frac{6-1}{10}=\frac{5}{10}$

B పాత వాటా = $\frac{2}{5}$

C కి ఇచ్చినది = $\frac{1}{10}$

మిగిలినది = $\frac{2}{5}-\frac{1}{10}=\frac{4-1}{10}=\frac{3}{10}$

C వాటా = $\frac{1}{5}$ లేక $\frac{2}{10}$

A,B,C ల కొత్త నిష్పత్తి = $\frac{5}{10}:\frac{3}{10}:\frac{2}{10}$ లేక 5:3:2

6.3 ఆస్తి, అప్పులను తిరిగి విలువకట్టుట (పునర్మూల్యాంకనం)

భాగస్వామ్య సంస్థలోనికి కొత్త భాగస్తుడు ప్రవేశించునపుడు ఆ తేది నాటి సంస్థ యొక్క ఆస్తి అప్పుల వాస్తవ విలువను తెలుసుకొనుటకు ఆస్తి అప్పులను తిరిగి విలువ కట్టవలసి ఉంటుంది. ఇందుకొరకు పునర్మూల్యాంకన ఖాతా లేదా లాభనష్టాల సర్దుబాటు ఖాతా తయారు చేసి ఆస్తి అప్పుల పెరుగుదల లేక తగ్గుదలను అందులో నమోదు చేస్తారు. పునర్మూల్యాంకనము లో వచ్చిన లాభాన్ని లేదా నష్టాన్ని పాత భాగస్తుల ఖాతాలకు బదిలీ చేస్తారు. ఆస్తి అప్పులను తిరిగి విలువ కట్టేటప్పుడు వ్రాయవలసిన చిట్టాపద్దులు ఇలా ఉంటాయి.

❖ ఆస్తుల విలువ పెరిగినపుడు
వివిధ ఆస్తుల ఖాతా Dr
To లాభనష్టాల సర్దుబాటు ఖాతా

❖ ఆస్తుల విలువ తగ్గినప్పుడు
లాభనష్టాల సర్దుబాటు ఖాతా Dr
To వివిధ ఆస్తులు

❖ అప్పుల విలువ పెరిగినప్పుడు
లాభనష్టాల సర్దుబాటు ఖాతా Dr
To వివిధ అప్పులు

❖ అప్పుల విలువ తగ్గినపుడు
వివిధ అప్పుల ఖాతా Dr
To లాభనష్టాల సర్దుబాటు ఖాతా

❖ పునర్మూల్యాంకనములో లాభం వస్తే
లాభనష్టాల సర్దుబాటు ఖాతా Dr
To పాత భాగస్తుల మూలధనాల ఖాతాలు

❖ పునర్మూల్యాంకనములో నష్టం వస్తే
పాత భాగస్తుల మూలధనాల ఖాతాలు Dr
To లాభ నష్టాల సర్దుబాటు ఖాతా

గుడ్‌విల్: కాలక్రమేణా ఒక వ్యాపార సంస్థ కొంత పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తుంది. పేరు ప్రఖ్యాతులు ఎక్కువ స్థాయిలో ఉన్నపుడు ఆ సంస్థ శాశ్వతమైన ఖాతాదారులను ఆకట్టుకొంటుంది. ఇది స్పర్శ, దృష్టి, భావనలకు అతీతమైనది. కాని చాలా విలువైన ఆస్తి. ఇది అభౌతికమైనదే (Intangible) గాని కల్పితమైన (Fictitious) ఆస్తి కాదు. దీనినే గుడ్‌విల్ అంటారు. ఒక సంస్థకున్న పేరు ప్రతిష్టల విలువగా గుడ్‌విల్‌ను నిర్వచించవచ్చు. భవిష్యత్‌లో సంపాదించే అధిక లాభాల ప్రస్తుత విలువ గుడ్‌విల్. గుడ్‌విల్‌ను ఖాతా పుస్తకాలలో కనిపించని ఆస్తిగా పరిగణిస్తారు. ఒక ఆస్తికి ఉండాల్సిన ప్రధాన లక్షణాలలో ఒకటి అది సంస్థకు లాభాన్ని తెచ్చిపెట్టడం. ఇతర ఆస్తుల లాగే గుడ్‌విల్ అనేది భవిష్యత్ రాబడికి ఖజానా అని చెప్పవచ్చు.

6.4 భాగస్తుడు ప్రవేశించినపుడు గుడ్‌విల్ కు సంబంధించి అకౌంటింగ్ విధానం : కొత్త భాగస్తుడు సంస్థలోనికి ప్రవేశించునపుడు గుడ్‌విల్‌కు సంబంధించిన అకౌంటింగ్ విధానం క్రింది విధంగా ఉంటుంది.

(ఎ) గుడ్‌విల్ మొత్తాన్ని ప్రయివేటుగా పాత భాగస్తులకు చెల్లింపు చేయడం : ఈ వ్యవహారాన్ని వ్యాపార వ్యవహారంగా, పరిగణించరు. అందుచేత పుస్తకాలలో చిట్టాపద్దు ఉండదు.

(బి) గుడ్‌విల్ మొత్తాన్ని క్రొత్త భాగస్తుడు నగదు రూపంలో సంస్థలోకి తీసుకురావడం : ఈ పద్ధతిలో చిట్టా పద్దులు క్రింది విధంగా ఉంటాయి.

(i) గుడ్‌విల్‌గా నగదు తెచ్చినపుడు

నగదు ఖాతా Dr

To గుడ్‌విల్ ఖాతా

(ii) గుడ్‌విల్ మొత్తాన్ని పాతభాగస్తులు పంచుకొన్నప్పుడు

గుడ్‌విల్ ఖాతా Dr

To పాత భాగస్తుల మూలధనాల ఖాతాలు

Note: క్రొత్త భాగస్తుడు నగదుగా తెచ్చిన గుడ్‌విల్ మొత్తాన్ని తప్పని సరిగా పాత భాగస్తులు త్యాగ నిష్పత్తిలో పంచుకుంటారు.

త్యాగనిష్పత్తి : క్రొత్త భాగస్తుని ప్రవేశము వలన పాత భాగస్తులు కొంతవాటా త్యాగం చేయవలసి వస్తుంది. అలా త్యాగం చేసే నిష్పత్తి ని త్యాగ నిష్పత్తి అంటారు.

త్యాగం చేసే వాటా = పాత వాటా - క్రొత్త వాటా

(iii) గుడ్‌విల్ మొత్తాన్ని పాతభాగస్తులు సంస్థ నుండి తీసుకున్నపుడు

పాతభాగస్తుల మూలధనాల ఖాతాలు Dr

To నగదు

(సి) క్రొత్త భాగస్తుడు గుడ్‌విల్‌ను నగదు రూపంలో తీసుకు రాకపోతే గుడ్‌విల్‌ను సృష్టించవచ్చు. చిట్టా పద్దు క్రింది విధంగా ఉంటుంది.

(I) గుడ్‌విల్‌ను సృష్టించినపుడు

గుడ్‌విల్ ఖాతా Dr

To పాత భాగస్తుల మూలధనం ఖాతాలు

(II) సృష్టించిన గుడ్‌విల్ రద్దుచేయడానికి

భాగస్తుల మూలధనాల ఖాతాలు Dr (కొత్త భాగస్తునితో సహా)

To గుడ్‌విల్ ఖాతా

(డి) పుస్తకాలలో అంతకు ముందే గుడ్‌విల్ కనిపిస్తున్నపుడు: ఒక్కొక్క సారి సంస్థ పుస్తకాలలో గుడ్‌విల్ ఖాతా కనిపిస్తుంటుంది. అటువంటప్పుడు

పుస్తకాలలో గుడ్‌విల్ విలువ ఎక్కువగా చూపినపుడు : ప్రస్తుతపు విలువ కంటే ఎక్కువగా ఉన్న గుడ్‌విల్ మొత్తాన్ని పాత భాగస్తుల మూలధనం ఖాతాలకు పాత నిష్పత్తిలో డెబిట్ చేసి గుడ్‌విల్ ఖాతాకు క్రెడిట్ చేయవలెను. దీనితో గుడ్‌విల్ విలువ పుస్తకాలలో ప్రస్తుతపు విలువతో కన్పిస్తుంది.

పుస్తకాలలో గుడ్‌విల్ విలువను తక్కువగా చూపినపుడు : ఈ సందర్భములో పుస్తకంలో చూపిన గుడ్‌విల్ కంటే ప్రస్తుత వాస్తవ గుడ్‌విల్ ఎంత ఎక్కువగా ఉంటే ఆ ఎక్కువ మొత్తాన్ని పాత భాగస్తుల మూలధనం ఖాతాలకు పాత నిష్పత్తిలో క్రెడిట్ చేసి గుడ్‌విల్ ఖాతాకు డెబిట్ చేయవలెను.

కొన్ని సందర్భాలలో కొత్త భాగస్తుడు తన వాటాకు సరిపోను నగదు తీసుకొని రాకపోవచ్చు మరియు ఆస్తి అప్పుల పట్టీలో గుడ్‌విల్

కనిపిస్తూ ఉండవచ్చు. ఆ సందర్భంలో మొదటగా ఆస్తి అప్పుల పట్టీలో కనిపించే గుడ్‌విల్‌ను భాగస్తుల మూలధనాల ఖాతాలకు డెబిట్ చేసి రద్దుచేయవలెను. తరువాత మొత్తం విలువతో గుడ్‌విల్‌ను పాత నిష్పత్తిలో పాత భాగస్తుల మూలధనం ఖాతాలకు క్రెడిట్ చేయవలెను. ఈ గుడ్‌విల్ మొత్తాన్ని క్రొత్త భాగస్తునితో సహా మొత్తం భాగస్తుల మూలధనం ఖాతాలకు డెబిట్ చేసి రద్దు చేయాలి. గుడ్‌విల్ కొరకు కొత్త భాగస్తుడు తెచ్చిన నగదును అతని మూలధనం ఖాతాకు క్రెడిట్ చేయవచ్చు.

6.5 పంచుకోని లాభాలకు సంబంధించిన సర్దుబాట్లు :

కొత్త భాగస్తుడు ప్రవేశించే ముందుగా ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపున ఉన్న లాభనష్టాల ఖాతాగాని రిజర్వు నిధి గాని ఉంటే వాటిని పాత భాగస్తులకు పంచవలె. లాభ నష్టాల ఖాతా ఆస్తుల వైపు ఉంటే అది నష్టం దానిని కూడా పాత భాగస్తులకు పంచవలె. లాభాన్ని, రిజర్వు నిధిని భాగస్తులకు పంచటానికి క్రింది చిట్టాపద్దు వ్రాయవలె.

లాభ నష్టాల ఖాతా Dr
రిజర్వు నిధి ఖాతా Dr
To పాత భాగస్తుల మూలధనాల ఖాతాలు

నష్టాన్ని పంచడానికి
పాత భాగస్తుల మూలధనాల ఖాతాలు Dr
To లాభ నష్టాల ఖాతా

6.6 లాభనష్టాల నిష్పత్తి ఆధారంగా మూలధనాలను సర్దుబాటు చేయుట:

భాగస్తుని ప్రవేశ సమయంలో వారి లాభనష్టాలకు అనుగుణంగా అందరి భాగస్తుల మూలధనాలను దామాషా ప్రకారం ఉంచటానికి ఒప్పందం కుదరవచ్చు. కొత్త భాగస్తుని మూలధనం ప్రాతిపదికగా పాత భాగస్తుల మూల ధనాలను సర్దుబాటు చేయవచ్చు లేక క్రొత్త భాగస్తుడే సంస్థ లాభాల లోని అతని వాటా మేరకు మూలధనం తేవలెనని నిర్ణయించవచ్చు. క్రొత్త భాగస్తుని మూలధనం ఆధారంగా పాత భాగస్తుల మూలధనాలను సర్దుబాటు చేసినపుడు ఒక భాగస్తుని అసలు మూలధనం అతని దామాషా మూలధనం కంటే ఎక్కువగా ఉంటే ఆ తేడాను ఒప్పందం ప్రకారం నగదు చెల్లించడం గాని కరెంటు ఖాతాకు క్రెడిట్ చేయడం గాని చేయవచ్చు. దామాషా మూలధనం కంటే అసలు మూలధనం తక్కువగా ఉంటే నగదు తీసుకొని రావడం కాని కరెంట్ ఖాతాకు డెబిట్ చేయడం కాని చేయవలె.

**6.7.1 ఉదాహరణలు**

ఉదా:

1. జూన్ 1, 2003 న A, B మరియు C ల ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉన్నది.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ |
|---|---|---|---|
| చెల్లింపు బిల్లులు | 3,300 | నగదు | 600 |
| ఋణ దాతలు | 6,000 | ఋణగ్రస్తులు | 10,800 |
| మూలధనం : | | సరుకు | 11,400 |
| A | 16,800 | ఫర్నీచర్ | 2,400 |
| B | 12,600 | భూమి, భవనాలు | 19,500 |
| C | 6,000 | | |
| | **44,700** | | **44,700** |

వారు క్రింది షరతులతో X ను భాగస్తునిగా చేర్చుకోవటానికి ఒప్పుకున్నారు.

(ఎ) X తన మూలధనంగా రూ 15,000, గుడ్‌విల్‌గా రూ 9,000 తీసుకురావలె.

(బి) గుడ్‌విల్ మొత్తాన్ని వ్యాపారంలో ఉంచకూడదు.

(సి) సరుకును, ఫర్నీచర్‌ను 10% తగ్గించవలె.

(డి) ఋణగ్రస్తులపై 5% సంశయాత్మక బాకీల నిధి ఏర్పాటు చేయవలె.

(ఇ) భూమి, భవనాల విలువ రూ 27,000 లకు పెంచవలె.

పై వ్యవహారాలకు చిట్టా పద్దులు, ఆవర్జా ఖాతాలు క్రొత్త ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంటాయి.

జవాబు:

| | చిట్టాపద్దులు | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1. | నగదుఖాతా | Dr | 24,000 | |
| | To X మూలధనం ఖాతా | | | 15,000 |
| | To గుడ్‌విల్ ఖాతా | | | 9,000 |
| | (మూలధనం క్రింద గుడ్‌విల్ క్రింద X నగదు తెచ్చినందున) | | | |
| 2. | గుడ్‌విల్ ఖాతా | Dr | 9,000 | |
| | To A మూలధనం ఖాతా | | | 3,000 |
| | To B మూలధనం ఖాతా | | | 3,000 |
| | To C మూలధనం ఖాతా | | | 3,000 |
| | (గుడ్‌విల్‌ను పాత భాగస్తులు పంచుకొన్నందున) | | | |
| 3. | A మూలధనం ఖాతా | Dr | 3,000 | |
| | B మూలధనం ఖాతా | Dr | 3,000 | |
| | C మూలధనం ఖాతా | Dr | 3,000 | |
| | To నగదు ఖాతా | | | 9,000 |
| | (గుడ్‌విల్ మొత్తాన్ని పాత భాగస్తుల నగదుగా తీసుకొని వెళ్ళినందున) | | | |
| 4. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 1,920 | |
| | To సరుకు ఖాతా | | | 1,140 |
| | To ఫర్నీచర్ ఖాతా | | | 240 |
| | To రాని బాకీల నిధి ఖాతా | | | 540 |
| | (ఆస్తుల విలువ తగ్గించినందున) | | | |
| 5. | భవనాల ఖాతా | Dr | 7,500 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 7,500 |
| | (భవనాల విలువ పెంచినందున) | | | |
| 6. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 5,580 | |
| | To A మూలధనం ఖాతా | | | 1,860 |
| | To B మూలధనం ఖాతా | | | 1,860 |
| | To C మూలధనం ఖాతా | | | 1,860 |
| | (లాభనష్టాల సర్దుబాటు ఖాతాలో వచ్చిన లాభాన్ని పాత భాగస్తులు పంచుకొన్నందున) | | | |

**Dr** **A మూలధనం ఖాతా** **Cr**

| | రూ | | రూ |
|---|---|---|---|
| To నగదు ఖాతా | 3,000 | By తెచ్చిన నిల్వ | 16,800 |
| To తేల్చిన నిల్వ | 18,660 | By గుడ్‌విల్ ఖాతా | 3,000 |

| | | | |
|---|---|---|---|
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 1,860 |
| | 21,660 | | 21,660 |
| | | By తెచ్చిన నిల్వ | 18,660 |

**Dr** **B మూలధనం ఖాతా** **Cr**

| | రూ | | రూ |
|---|---|---|---|
| To నగదు ఖాతా | 3,000 | By తెచ్చిన నిల్వ | 12,600 |
| To తేల్చిన నిల్వ | 14,460 | By గుడ్‌విల్ | 3,000 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 1,860 |
| | 17,460 | | 17,460 |
| | | By తెచ్చిన నిల్వ | 14,460 |

**Dr** **C మూలధనం ఖాతా** **Cr**

| | రూ | | రూ |
|---|---|---|---|
| To నగదు ఖాతా | 3,000 | By తెచ్చిన నిల్వ | 6,000 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 3,000 |
| To తేల్చిన నిల్వ | 7,860 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 1,860 |
| | 10,860 | | 10,860 |
| | | By తెచ్చిన నిల్వ | 7,860 |

**Dr** **X మూలధనం ఖాతా** **Cr**

| | రూ | | రూ |
|---|---|---|---|
| | | By నగదు ఖాతా | 15,000 |

**Dr** **నగదు ఖాతా** **Cr**

| | రూ | | రూ |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 600 | By A మూలధనం ఖాతా | 3,000 |
| To X మూలధనం ఖాతా | 15,000 | By B మూలధనం ఖాతా | 3,000 |
| To గుడ్‌విల్ ఖాతా | 9,000 | By C మూలధనం ఖాతా | 3,000 |
| | | By తేల్చిన నిల్వ | 15,600 |
| | 24,600 | | 24,600 |
| To తెచ్చిన నిల్వ | 15,600 | | |

**Dr** **లాభనష్టాల సర్దుబాటు ఖాతా** **Cr**

| | | రూ | | రూ |
|---|---|---|---|---|
| To సరుకు ఖాతా | | 1,140 | By భూమి, భవనాలు | 7,500 |
| To ఫర్నీచర్ ఖాతా | | 240 | | |
| To రాని బాకీల నిధి ఖాతా | | 540 | | |
| To A మూలధనం ఖాతా | 1860 | | | |
| To B మూలధనం ఖాతా | 1860 | | | |

| | | | | |
|---|---|---|---|---|
| To C మూలధనం ఖాతా | 1860 | 5,580 | | |
| | | 7,500 | | 7,500 |

జూన్ 1, 2003 నాటి A, B, C మరియు X ల ఆస్తి అప్పుల పట్టీ

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | | **రూ** |
|---|---|---|---|---|
| | | నగదు | | 15,600 |
| | | ఋణగ్రస్తులు | 10,800 | |
| చెల్లింపు బిల్లులు | 3,300 | Less: రాని బాకీల నిధి | 540 | 10,260 |
| ఋణదాతలు | 6,000 | సరుకు | 11,400 | |
| | | Less: తరుగుదల | 1140 | 10,260 |
| మూలధనం: A | 18,660 | ఫర్నీచర్ | 2,400 | |
| B | 14,460 | Less: తరుగుదల | 240 | 2,160 |
| C | 7,860 | భూమి, భవనాలు | 19,500 | |
| X | 15,000 | Add: పెరుగుదల | 7,500 | 27,000 |
| | **65,280** | | | **65,280** |

ఉదా 2. లాభ నష్టాలు 2:1 నిష్పత్తిలో పంచుకొనే A మరియు B ల ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉన్నది.

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | **రూ** |
|---|---|---|---|
| మూలధనం: | | స్వాధీన ఆస్తి | 20,000 |
| A | 40,000 | ఫర్నీచర్ | 6,000 |
| B | 30,000 | సరుకు | 12,000 |
| సాధారణ రిజర్వు | 24,000 | ఋణగ్రస్తులు | 60,000 |
| ఋణదాతలు | 16,000 | నగదు | 12,000 |
| | 1,10,000 | | 1,10,000 |

వారు C ని భాగస్తునిగా చేర్చుకొనుటకు నిశ్చయించినారు. షరతులు ఇవి :

(ఎ) C రూ 21,000 నగదు తెస్తాడు. అందులో 9000 గుడ్‌విల్‌గా పరిగణిస్తారు.

(బి) సాధారణ రిజర్వులో 50% రాని బాకీల కొరకు ఉంచవలె.

(సి) ఫర్నీచర్‌ను 5% తగ్గించవలె.

(డి) సరుకు రూ 10,500 కు తిరిగి విలువ కట్టవలె.

పై వివరాలకు చిట్టా పద్దులు ఆవర్జా ఖాతాలు కొత్త ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంటాయి.

జవాబు:

| | చిట్టాపద్దులు | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1. | నగదు ఖాతా | Dr | 21,000 | |
| | To C మూలధనం ఖాతా | | | 12,000 |
| | To గుడ్‌విల్ ఖాతా | | | 9,000 |
| | (C మూలధనంగా మరియు గుడ్‌విల్‌గా నగదు తెచ్చినందున) | | | |

| | | | | |
|---|---|---|---|---|
| 2. | గుడ్‌విల్ ఖాతా | Dr | 9,000 | |
| | To A మూలధనం ఖాతా | | | 6,000 |
| | To B మూలధనం ఖాతా | | | 3,000 |
| | (గుడ్‌విల్ మొత్తాన్ని పాతభాగస్తులు పంచుకొన్నందున) | | | |
| 3. | సాధారణ రిజర్వు ఖాతా | Dr | 12,000 | |
| | To రాని బాకీల నిధి ఖాతా | | | 12,000 |
| | (రిజర్వులో సగాన్ని రాని బాకీల నిధి కొరకు ఏర్పాటు చేసినందున) | | | |
| 4. | సాధారణ రిజర్వు ఖాతా | Dr | 12,000 | |
| | To A మూలధనం ఖాతా | | | 8,000 |
| | To B మూలధనం ఖాతా | | | 4,000 |
| | (రిజర్వును పాత భాగస్తులు పంచుకొన్నందున) | | | |
| 5. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 1,800 | |
| | To ఫర్నీచర్ ఖాతా | | | 300 |
| | To సరుకు ఖాతా | | | 1500 |
| | (ఆస్తుల విలువ తగ్గించినందున) | | | |
| 6. | A మూలధనం ఖాతా | Dr | 1,200 | |
| | B మూలధనం ఖాతా | Dr | 600 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 1,800 |
| | (లాభనష్టాల సర్దుబాటు ఖాతాలో వచ్చిన నష్టం పాత భాగస్తులు పంచుకొన్నందున) | | | |

Dr లాభనష్టాల సర్దుబాటు ఖాతా Cr

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To ఫర్నీచర్ ఖాతా | 300 | By A మూలధనం ఖాతా | 1,200 |
| To సరుకు ఖాతా | 1,500 | By B మూలధనం ఖాతా | 600 |
| | 1,800 | | 1,800 |

Dr A మూలధనం ఖాతా Cr

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 1,200 | By తెచ్చిన నిల్వ | 40,000 |
| To తేల్చిన నిల్వ | 52,800 | By రిజర్వు ఖాతా | 8,000 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 6,000 |
| | 54,000 | | 54,000 |

| | | | |
|---|---|---|---|
| | | By తెచ్చిన నిల్వ | 52,800 |

**B మూలధనం ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 600 | By తెచ్చిన నిల్వ | 30,000 |
| To తేల్చిన నిల్వ | 36,400 | By రిజర్వు ఖాతా | 4,000 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 3,000 |
| | 37,000 | | 37,000 |
| | | By తెచ్చిన నిల్వ | 36,400 |

**C మూలధనం ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To తేల్చిన నిల్వ | 12,000 | By నగదు ఖాతా | 12,000 |
| | 12,000 | | 12,000 |
| | | By తెచ్చిన నిల్వ | 12,000 |

**నగదు ఖాతా**

| | | | |
|---|---|---|---|
| | **రూ.** | | |
| To తెచ్చిన నిల్వ | 12,000 | By తేల్చిన నిల్వ | 33,000 |
| To మూలధనం ఖాతా | 12,000 | | |
| To గుడ్‌విల్ ఖాతా | 9,000 | | |
| | 33,000 | | 33,000 |
| To తెచ్చిన నిల్వ | 33,000 | | |

A, B మరియు C ల ఆస్తి అప్పుల పట్టీ

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| మూలధనం : | | స్వాధీన ఆవరణాలు | | 20,000 |
| A | 52,800 | ఫర్నీచర్ | 6000 | |
| B | 36,400 | Less. తరుగుదల | 300 | 5,700 |
| C | 12,000 | ఋణగ్రస్తులు | 60,000 | |
| ఋణదాతలు | 16,000 | Less.రాని బాకీల నిధి | 12,000 | 48,000 |
| | | సరుకు | 12,000 | |
| | | Less: తరుగుదల | 1500 | 10,500 |
| | | నగదు | | 33,000 |
| | **1,17,200** | | | **1,17,200** |

ఉదా 3. 6:5:3 నిష్పత్తిలో లాభనష్టాలు పంచుకొనే A, B మరియు C ల ఆస్తి అప్పుల పట్టీ 31-3-2003 న క్రింది విధంగా ఉంది.

| అప్పులు | రూ | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఋణ దాతలు | 18,900 | నగదు | 1,890 |
| చెల్లింపు బిల్లులు | 6,300 | ఋణగ్రస్తులు | 26,460 |
| సాధారణ రిజర్వు | 10,500 | సరుకు | 29,400 |
| A మూలధనం | 35,400 | ఫర్నీచర్ | 7,350 |
| B మూలధనం | 29,850 | భూమి, భవనాలు | 45,150 |
| C మూలధనం | 14,550 | గుడ్‌విల్ | 5,250 |
| | 1,15,500 | | 1,15,500 |

1/8 వంతు వాటా ఇచ్చివారు ' D ' ని క్రింద షరతులతో 1-4-2003 భాగస్తునిగా చేర్చుకుంటున్నారు.

1. ఫర్నీచర్ ను రూ 920 చేత తగ్గించవలెను.
2. సరుకు 10% తగ్గించవలె.
3. చెల్లించవలసిన మరమత్తులకు రూ 1320 ఏర్పాటు చేయవలె.
4. భూమి, భవనాలను రూ 59,150 కు పెంచాలి.
5. గుడ్‌విల్ విలువను రూ 14,070 కి పెంచవలె.
6. D తన మూలధనంగా రూ 14,700 తేవాలి

పైన చూపిన అన్ని సర్దుబాట్లు తర్వాత D మూలధనం ఆధారంగా చేసికొని పాత భాగస్తుల మూలధనం ఖాతాలను సర్దుబాటు చేయవలె. ఎక్కువ వుంటే తీసుకెళ్ళాలి, తక్కువవుంటే తీసుకురావలె.

పై వివరాలకు చిట్టా పద్దులు, ఆవర్జా ఖాతాలు, కొత్త ఆస్తి, అప్పుల పట్టీ క్రింది విధంగా వుంటాయి.

**చిట్టాపద్దులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 5,180 | |
| | To ఫర్నీచర్ ఖాతా | | | 920 |
| | To సరుకు ఖాతా | | | 2,940 |
| | To చెల్లించవలసిన మరమత్తుల బిల్లు ఖాతా | | | 1,320 |
| | (ఆస్తుల విలువ తగ్గించినందున) | | | |
| 2. | భూమి భవనాల ఖాతా | Dr | 14,000 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 14,000 |
| | (భవనాల విలువ పెంచినందున) | | | |
| 3. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 8,820 | |
| | To A మూలధనం ఖాతా | | | 3,780 |
| | To B మూలధనం ఖాతా | | | 3,150 |
| | To C మూలధనం ఖాతా | | | 1,890 |
| | (లాభనష్టాల సర్దుబాటు ఖాతాలోని లాభాన్ని | | | |

| | | | | |
|---|---|---|---|---|
| | భాగస్తులకు పంచినందున) | | | |
| 4. | సాధారణ రిజర్వు ఖాతా | Dr | 10,500 | |
| | To A మూలధనం ఖాతా | | | 4,500 |
| | To B మూలధనం ఖాతా | | | 3,750 |
| | To C మూలధనం ఖాతా | | | 2,250 |
| | (రిజర్వును పాత భాగస్తులకు పంచినందున) | | | |
| 5. | గుడ్‌విల్ ఖాతా | Dr | 8,820 | |
| | To A మూలధనం ఖాతా | | | 3,780 |
| | To B మూలధనం ఖాతా | | | 3,150 |
| | To C మూలధనం ఖాతా | | | 1,890 |
| | (గుడ్‌విల్ ఖాతాను సృష్టించినందున) | | | |
| 6. | నగదు ఖాతా | Dr | 14,700 | |
| | To D మూలధనం ఖాతా | | | 14,700 |
| | (D మూలధనం తెచ్చినందున) | | | |
| 7. | నగదు ఖాతా | Dr | 1,470 | |
| | To C మూలధనం ఖాతా | | | 1,470 |
| | (భాగస్తుడు మూలధనం తెచ్చినందున) | | | |
| 8. | A మూలధనం ఖాతా | Dr | 3,360 | |
| | B మూలధనం ఖాతా | Dr | 3,150 | |
| | To నగదు | | | 6,510 |
| | భాగస్తులకు నగదు చెల్లించినందున | | | |

Dr లాభనష్టాల సర్దుబాటు ఖాతా Cr

| | | రూ. | | రూ. |
|---|---|---|---|---|
| To ఫర్నీచర్ ఖాతా | | 920 | By భవనాల ఖాతా | 14,000 |
| To సరుకు ఖాతా | | 2,940 | | |
| To చెల్లించవలసిన మరమత్తుల బిల్లు ఖాతా | | 1,320 | | |
| To A మూలధనం ఖాతా | 3780 | | | |
| To B మూలధనం ఖాతా | 3150 | | | |
| To C మూలధనం ఖాతా | 1890 | 8,820 | | |
| | | 14,000 | | 14,000 |

Dr A మూలధనం ఖాతా Cr

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To నగదు ఖాతా | 3,360 | By తెచ్చిన నిల్వ | 35,400 |
| To తేల్చిన నిల్వ | 44,100 | By లాభనష్టాల సర్దుబాటుఖాతా | 3,780 |
| | | By సాధారణ రిజర్వు | 4,500 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 3,780 |
| | 47,460 | | 47,460 |
| | | By తెచ్చిన నిల్వ | 44,100 |

Dr B మూలధనం ఖాతా Cr

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To నగదు | 3,150 | By తెచ్చిన నిల్వ | 29,850 |
| To తేల్చిన నిల్వ | 36,750 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 3,150 |
| | | By సాధారణ రిజర్వు ఖాతా | 3,750 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 3,150 |
| | 39,900 | | 39,900 |
| | | By తెచ్చిన నిల్వ | 36,750 |

**Dr C మూలధనం ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 22,050 | By తెచ్చిన నిల్వ | 14,550 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాత | 1,890 |
| | | By సాధారణ రిజర్వు ఖాతా | 2,250 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 1,890 |
| | | By నగదు | 1,470 |
| | 22,050 | | 22,050 |
| | | By తెచ్చిన నిల్వ | 22,050 |

**Dr D మూలధనం ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 14,700 | By నగదు ఖాతా | 14,700 |
| | 14,700 | | 14,700 |
| | | By తెచ్చిన నిల్వ | 14,700 |

**Dr నగదు ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 1,890 | By A మూలధనం ఖాతా | 3,360 |
| To D మూలధనం ఖాతా | 14,700 | By C మూలధనం ఖాతా | 3,150 |

| | | | | |
|---|---|---|---|---|
| To B మూలధనం ఖాతా | 1,470 | By తేల్చిన నిల్వ | | 11,550 |
| | 18,060 | | | 18,060 |
| To తెచ్చిన నిల్వ | 11,550 | | | |

**1-4-2003 నాటి A, B, C మరియు D ఆస్తి అప్పుల పట్టీ**

| అప్పులు | రూ. | అస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 18,900 | నగదు | | 11,550 |
| చెల్లింపు హుండీలు | 6,300 | ఋణగ్రస్తులు | 26,460 | |
| మూలధనం: | | సరుకు | 29,400 | |
| A | 44,100 | Less: తరుగుదల | 2,940 | 26,460 |
| B | 36,750 | ఫర్నీచర్ | 7,350 | |
| C | 22,050 | Less: తరుగుదల | 920 | 6,430 |
| D | 14,700 | భవనాలు | 45,150 | |
| చెల్లించవలసిన మరమత్తుల బిల్లు | 1,320 | Add: పెరుగుదల | 14,000 | 59,150 |
| | | గుడ్‌విల్ (5250 + 8820) | | 14,070 |
| | 1,44,120 | | | 1,44,120 |

కొత్త లాభనష్టాల నిష్పత్తిని కనుగొనుట

A, B మరియు C ల పాత నిష్పత్తి $\frac{6}{14}:\frac{5}{14}:\frac{3}{14}$

D వాటా = $\frac{1}{8}$

మిగిలినది = $1-\frac{1}{8} = \frac{7}{8}$

A వాటా = $\frac{7}{8}x\frac{6}{14}=\frac{6}{16}$

B వాటా = $\frac{7}{8}x\frac{5}{14}=\frac{5}{16}$

C వాటా = $\frac{7}{8}x\frac{3}{14}=\frac{3}{16}$

D వాటా = $\frac{1}{8}$ లేక $\frac{2}{16}$

A, B, C మరియు D ల కొత్త నిష్పత్తి = $\frac{6}{16}:\frac{5}{16}:\frac{3}{16}:\frac{2}{16}$ లేక 6:5:3:2

2 వాటాలకు D మూలధనం = 14,700

1 వాటాకు = 7,350

6 వాటాలకు A మూలధనం = 7350 × 6 = 44,100

5 వాటాలకు B మూలధనం = 7350 × 5 = 36,750

3 వాటాలకు C మూలధనం = 7350 × 3 = 22,050

ఉదా 4 :

మరియు A, B, C లు లాభనష్టాలను $\frac{6}{14}:\frac{5}{14}:\frac{3}{14}$ నిష్పత్తిలో పంచుకుంటున్నారు. 31-12-2003 న వారి ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది.

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | **రూ.** |
|---|---|---|---|
| ఋణదాతలు | 18,900 | భూమి, భవనాలు | 50,400 |
| చెల్లింపు హుండీలు | 6,300 | ఫర్నీచర్ | 7,350 |
| రిజర్వు | 7,000 | సరుకు | 29,400 |
| మూలధనం: | | ఋణగ్రస్తులు | 26,460 |
| A | 39,900 | నగదు | 8,890 |
| B | 33,600 | | |
| C | 16,800 | | |
| | **1,22,500** | | **1,22,500** |

వారు D ని $\frac{1}{8}$ వంతు భాగస్తునిగా క్రింది షరతులపై చేర్చుకుంటున్నారు.

1. D మూలధనంగా రూ. 16,000 తీసుకురావలె.
2. ఫర్నీచర్ రూ. 920 చేత సరుకు 10% తగ్గించవలె.
3. చెల్లించవలసిన మరమత్తుల బిల్లులకు రూ. 1320 ఏర్పాటు చేయవలె.
4. వ్యాపారపు గుడ్‌విల్ రూ. 8820 గా విలువ కట్టినారు.
5. భూమి, భవనాల విలువ రూ.65,100 కు పెంచవలె.
6. మూలధనం ఆధారంగా A, B మరియు C ల మూలధనాలను సర్దుబాటు చేయవలె. సర్దుబాటు కరెంటు ఖాతాల ద్వారా జరుగవలె. పై వివరాల నుండి చిట్టా పద్దులు, ఆవర్జా ఖాతాలు క్రొత్త ఆస్తి అప్పులు పట్టీ క్రింది విధంగా ఉంటాయి.

కొత్త లాభ నష్టాల నిష్పత్తిని కనుగొనుట

A, B , C ల పాత నిష్పత్తి $\frac{6}{14}:\frac{5}{14}:\frac{3}{14}$

D కి ఇచ్చిన వాటా = $\frac{1}{8}$

మిగిలినది = $1-\frac{1}{8} = \frac{7}{8}$

A కొత్త వాటా = $\frac{7}{8} x \frac{6}{14} = \frac{6}{16}$

B కొత్త వాటా = $\frac{7}{8} x \frac{5}{14} = \frac{5}{16}$

C కొత్త వాటా = $\frac{7}{8} x \frac{3}{14} = \frac{3}{16}$

D వాటా = $\frac{1}{8}$ లేక $\frac{2}{16}$

A, B, C ,D ల కొత్త నిష్పత్తి = $\frac{6}{16} : \frac{5}{16} : \frac{3}{16} : \frac{2}{16}$ లేక 6:5:3:2

2 వాటాలకు D మూలధనం = 16,000

1 వాటాకు = 8,000

6 వాటాలకు A మూలధనం = 6 × 8000 = 48,000

5 వాటాలకు B మూలధనం = 5 × 8000 = 40,000

3 వాటాలకు C మూలధనం = 3 × 8000 = 24,000

**చిట్టావద్దులు**

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 5,180 | |
| | To ఫర్నిచర్ ఖాతా | | | 920 |
| | To సరుకు ఖాతా | | | 2,940 |
| | To చెల్లించవలసిన మరమత్తుల బిల్లు ఖాతా | | | 1,320 |
| | (ఆస్తుల విలువ తగ్గించినందున) | | | |
| 2. | భూమి భవనాల ఖాతా | Dr | 14,700 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 14,700 |
| | (భవనాల విలువ పెంచినందున) | | | |
| 3. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 9,520 | |
| | To A మూలధనం ఖాతా | | | 4,080 |
| | To B మూలధనం ఖాతా | | | 3,400 |
| | To C మూలధనం ఖాతా | | | 2,040 |
| | (లాభనష్టాల సర్దుబాటు ఖాతాలో వచ్చిన లాభాన్ని భాగస్తులకు పంచినందున) | | | |
| | | | **రూ.** | **రూ.** |
| 4. | రిజర్వు ఖాతా | Dr | 7,000 | |
| | To A మూలధనం ఖాతా | | | 3,000 |

| | | | | |
|---|---|---|---|---|
| | To B మూలధనం ఖాతా | | | 2,500 |
| | To C మూలధనం ఖాతా | | | 1,500 |
| | (రిజర్వును పాత భాగస్తులకు పంచినందున) | | | |
| 5. | గుడ్‌విల్ ఖాతా | Dr | 8,820 | |
| | To A మూలధనం ఖాతా | | | 3,780 |
| | To B మూలధనం ఖాతా | | | 3,150 |
| | To C మూలధనం ఖాతా | | | 1,890 |
| | (గుడ్‌విల్ ఖాతాను సృష్టించినందున) | | | |
| 6. | నగదు ఖాతా | Dr | 16,000 | |
| | To D మూలధనం ఖాతా | | | 16,000 |
| | (D మూలధనం తెచ్చినందున) | | | |
| 7. | A మూలధనం ఖాతా | Dr | 2,760 | |
| | To A కరెంటు ఖాతా | | | 2,760 |
| | (మూలధనం ఖాతాలో ఎక్కువ మొత్తాన్ని కరెంటు ఖాతాకు మళ్ళించినందున) | | | |
| 8. | B మూలధనం ఖాతా | Dr | 2,650 | |
| | To B కరెంటు ఖాతా | | | 2,650 |
| | (మూలధనం ఖాతాలో ఎక్కువ మొత్తాన్ని కరెంటు ఖాతాకు మళ్ళించినందున) | | | |
| 9. | C కరెంటు ఖాతా | Dr | 1,770 | 1,770 |
| | To C మూలధనం ఖాతా | | | |
| | (మూలధనం ఖాతాలో తక్కువ మొత్తాన్ని కరెంటు ఖాతా నుండి భర్తీ చేసినందున) | | | |

**Dr** **లాభనష్టాల సర్దుబాటు ఖాతా** **Cr**

| | | రూ. | | రూ. |
|---|---|---|---|---|
| To ఫర్నీచర్ ఖాతా | | 920 | By భూమి, భవనాల ఖాతా | 14,700 |
| To సరుకు ఖాతా | | 2,940 | | |
| To చెల్లించవలసిన మరమత్తుల బిల్లు ఖాతా | | 1,320 | | |
| To A మూలధనం ఖాతా | 4080 | | | |
| To B మూలధనం ఖాతా | 3400 | | | |
| To C మూలధనం ఖాతా | 2040 | 9,520 | | |
| | | 14,700 | | 14,700 |

| Dr | A మూలధనం ఖాతా | | | Cr |
|---|---|---|---|---|
| | | రూ. | | రూ. |
| | To A కరెంటు ఖాతా | 2,760 | By తెచ్చిన నిల్వ | 39,900 |
| | To తేల్చిన నిల్వ | 48,000 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 4,080 |
| | | | By రిజర్వుఖాతా | 3,000 |
| | | | By గుడ్‌విల్ ఖాతా | 3,780 |
| | | 50,760 | | 50,760 |
| | | | By తెచ్చిన నిల్వ | 48,000 |

| Dr | B మూలధనం ఖాతా | | | Cr |
|---|---|---|---|---|
| | | రూ. | | రూ. |
| | To B కరెంటు ఖాతా | 2,650 | By తెచ్చిన నిల్వ | 33,600 |
| | To తేల్చిన నిల్వ | 40,000 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 3,400 |
| | | | By రిజర్వు ఖాతా | 2,500 |
| | | | By గుడ్‌విల్ ఖాతా | 3,150 |
| | | 42,650 | | 42,650 |
| | | | By తెచ్చిన నిల్వ | 40,000 |

| Dr | C మూలధనం ఖాతా | | | Cr |
|---|---|---|---|---|
| | | రూ. | | రూ. |
| | To తేల్చిన నిల్వ | 24,000 | By తెచ్చిన నిల్వ | 16,800 |
| | | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 2,040 |
| | | | By రిజర్వు ఖాతా | 1,500 |
| | | | By గుడ్‌విల్ ఖాతా | 1,890 |
| | | | By నగదు | 1,770 |
| | | 24,000 | | 24,000 |

| Dr | D మూలధనం ఖాతా | | | Cr |
|---|---|---|---|---|
| | | రూ. | | రూ. |
| | To తేల్చిన నిల్వ | 16,000 | By నగదు ఖాతా | 16,000 |
| | | 16,000 | | 16,000 |
| | | | By తెచ్చిన నిల్వ | 16,000 |

| Dr | A కరెంటు ఖాతా | Cr |
|---|---|---|

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 2,760 | By A మూలధనం ఖాతా | 2,760 |
| | 2,760 | | 2,760 |
| | | By తెచ్చిన నిల్వ | 2,760 |

**Dr** **B కరెంటు ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 2,650 | By B మూలధనం ఖాతా | 2,650 |
| | 2,650 | | 2,650 |
| | | By తెచ్చిన నిల్వ | 2,650 |

**Dr** **C కరెంటు ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To C మూలధనం ఖాతా | 1,770 | By తేల్చిన నిల్వ | 1,770 |
| To తేల్చిన నిల్వ | 1,770 | | 1,770 |

**Dr** **నగదు ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 8,890 | By తేల్చిన నిల్వ | 24,890 |
| To D మూలధనం | 16,000 | | |
| | 24,890 | | 24,890 |
| To తెచ్చిన నిల్వ | 24,890 | | |

**31-12-2003 నాటి A, B, C మరియు D ఆస్తి అప్పుల పట్టీ**

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | | **రూ.** |
|---|---|---|---|---|
| | | గుడ్‌విల్ | | 8,820 |
| ఋణదాతలు | 18,900 | భూమి, భవనాలు | 50,400 | |
| చెల్లింపు హుండీలు | 6,300 | Add: పెరుగుదల | 14,700 | 65,100 |
| చెల్లించవలసిన మరమత్తుల బిల్లు | 1,320 | ఫర్నీచర్ | 7,350 | |
| A కరెంటు ఖాతా | 2,760 | Less: తరుగుదల | 920 | 6,430 |
| B కరెంటు ఖాతా | 2,650 | సరుకు | 29,400 | |
| మూలధనం: | | Less: తరుగుదల | 2,940 | 26,460 |
| A | 48,000 | ఋణగ్రస్తులు | | 26,460 |
| B | 40,000 | నగదు | | 24,890 |

| | | | |
|---|---|---|---|
| C | 24,000 | C కరెంటు ఖాతా | 1,770 |
| D | 16,000 | | |
| | 1,59,930 | | 1,59,930 |

ఉదా 5

క్రింది ఆస్తి అప్పుల పట్టీ సీత మరియు గీత లది వారు లాభనష్టాలు 3:2 లో పంచుకుంటారు.

| **అప్పులు** | **రూ** | **ఆస్తులు** | **రూ** |
|---|---|---|---|
| సీత మూలధనం | 10,000 | భవనాలు | 8,000 |
| గీత మూలధనం | 8,000 | ప్లాంటు | 10,000 |
| సాధారణ రిజర్వు | 16,000 | సరుకు | 12,000 |
| కార్మికుల నష్టపరిహార నిధి | 4,000 | ఋణగ్రస్తులు | 11,000 |
| ఋణదాతలు | 12,000 | నగదు | 9,000 |
| | 50,000 | | 50,000 |

క్రింది షరతులతో వారు నీతను చేర్చుకోవటానికి ఒప్పుకున్నారు.

(ఎ) భవనాలు విలువ రూ.18000 కు పెంచటానికి

(బి) సరుకు విలువను రూ.16,000 కు పెంచటానికి

(సి) కార్మికుల నష్టపరిహార నిధికి సంబంధించిన ఋణబాధ్యత రూ.2,000 గా నిర్ణయించడమైనది.

(డి) నీత గుడ్‌విల్ గా రూ.10,000 నగదు తీసుకువస్తుంది.

(ఇ) అన్ని సర్దుబాట్లు చేసిన తరువాత సీత మరియు గీతల మొత్తం మూలధనంలో 20% నీత మూలధనంగా నగదు తీసుకొని వస్తుంది.

పై వివరాలకు చిట్టాపద్దులు, ఆవర్జా ఖాతాలు, క్రొత్త సంస్థ ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంటాయి.

చిట్టాపద్దులు

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1. | భవనాల ఖాతా | Dr | 10,000 | |
| | సరుకు ఖాతా | Dr | 4,000 | |
| | కార్మికుల నష్టపరిహారం నిధి ఖాతా | Dr | 2,000 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 16,000 |
| | (ఆస్తుల విలువ పెంచడానికి మరియు కార్మికుల నష్ట పరిహార బాధ్యతను తగ్గించడానికి ) | | | |
| 2. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 16,000 | |
| | To సీత మూలధనం ఖాతా | | | 9,600 |
| | To గీత మూలధనం ఖాతా | | | 6,400 |
| | (లాభ నష్టాల సర్దుబాటు ఖాతాలో వచ్చిన లాభాన్ని పాత భాగస్తులకు పంచినందున) | | | |
| 3. | సాధారణ రిజర్వు ఖాతా | Dr | 16,000 | |

| | | | | |
|---|---|---|---|---|
| | To సీత మూలధనం ఖాతా | | | 9,600 |
| | To గీత మూలధనం ఖాతా | | | 6,400 |
| | (సాధారణ రిజర్వును పాత భాగస్తులకు పంచినందున) | | | |
| 4. | నగదు ఖాతా | Dr | 10,000 | |
| | To గుడ్‌విల్ ఖాతా | | | 10,000 |
| | (నీత గుడ్‌విల్ గా నగదు తెచ్చినందున) | | | |
| 5. | గుడ్‌విల్ ఖాతా | Dr | 10,000 | |
| | To సీత మూలధనం ఖాతా | | | 6,000 |
| | To గీత మూలధనం ఖాతా | | | 4,000 |
| | (గుడ్‌విల్‌ను పాత భాగస్తులు పంచుకున్నందున) | | | |
| 6. | నగదు ఖాతా | Dr | 12,000 | |
| | To నీత మూలధనం ఖాతా | | | 12,000 |
| | (నీత మూలధనం తెచ్చినందున) | | | |

**Dr** **లాభనష్టాల సర్దుబాటు ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To సీత మూలధనం ఖాతా | 9.600 | By భవనాల ఖాతా | 10,000 |
| To నీత మూలధనం ఖాతా | 6,400 | By సరుకు ఖాతా | 4,000 |
| | | By కార్మికుల నష్ట పరిహార నిధిఖాతా | 2,000 |
| | **16,000** | | **16,000** |

**Dr** **సీత మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 35,200 | By తెచ్చిన నిల్వ | 10,000 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 9,600 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 6,000 |
| | | By సాధారణ రిజర్వుఖాతా | 9,600 |
| | 35,200 | | 35,200 |
| | | By తెచ్చిన నిల్వ | 35,200 |

**Dr** **గీత మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 24,800 | By తెచ్చిన నిల్వ | 8,000 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 6,400 |

| | | | |
|---|---|---|---|
| | | By గుడ్‌విల్ ఖాతా | 4,000 |
| | | By సాధారణ రిజర్వు ఖాతా | 6,400 |
| | 24,800 | | 24,800 |
| | | By తెచ్చిన నిల్వ | 24,800 |

**Dr** **నీత మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 12,000 | By నగదు ఖాతా | 12,000 |
| | 12,000 | | 12,000 |
| | | By తెచ్చిన నిల్వ | 12,000 |

**Dr** **నగదు ఖాతా** **Cr**

| | | | |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 9,000 | By తేల్చిన నిల్వ | 31,000 |
| To గుడ్‌విల్ ఖాతా | 10,000 | | |
| To నీత మూలధనం ఖాతా | 12,000 | | |
| | 31,000 | | 31,000 |
| To తెచ్చిన నిల్వ | 31,000 | | |

**సీత, గీత మరియు నీతల ఆస్తి అప్పుల పట్టీ**

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | | **రూ.** |
|---|---|---|---|---|
| సీత మూల ధనం | 35,200 | భవనాలు | 8,000 | |
| గీత మూలధనం | 24,800 | Add.పెరుగుదల | 10,000 | 18,000 |
| నీత మూలధనం | 12,000 | ప్లాంటు | | 10,000 |
| ఋణదాతలు | 12,000 | సరుకు | 12,000 | |
| కార్మికుల నష్ట పరిహార నిధి | 2,000 | Add.పెరుగుదల | 4,000 | 16,000 |
| | | ఋణగ్రస్తులు | | 11,000 |
| | | నగదు | | 31,000 |
| | **86,000** | | | **86,000** |

నీత తీసుకురావలసిన మూలధనం క్రింది విధంగా లెక్క కట్టవలె.

| | |
|---|---|
| సీత మూలధనం | 35,200 |
| గీత మూలధనం | 24,800 |
| సర్దుబాట్లు తర్వాత సీత మరియు గీతల మొత్తం మూలధనం | 60,000 |

నీత మూలధనం = 60,000 × 20/100 = 12,000

ఉదా 6:

లాభనష్టాలను సమానంగా పంచుకొనే A, B మరియు C ల ఆస్తి అప్పులపట్టీ 31-12-2005 న క్రింది విధంగా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| చెల్లింపు హుండీలు | 6,600 | నగదు | 1,200 |
| ఋణదాతలు | 12,000 | ఋణగ్రస్తులు | 21,600 |
| మూలధనం: | | సరుకు | 22,800 |
| A | 33,600 | ఫర్నీచర్ | 4,800 |
| B | 25,200 | భవనాలు | 39,000 |
| C | 12,000 | | |
| | 89,400 | | 89,400 |

వారు H ని భాగస్తునిగా చేర్చుకొని 1/4 వంతు వాటా ఇవ్వడానికి నిర్ణయించినారు.

(ఎ) H మూలధనంగా రూ.30,000, గుడ్‌విల్‌గా రూ.18,000 తీసుకురావలె.
(బి) గుడ్‌విల్ లో సగాన్ని పాత భాగస్తులు వాడుకుంటారు.
(సి) సరుకును, ఫర్నీచర్ ను 10% తగ్గించవలె.
(డి) రాని బాకీల నిధి 5% ఏర్పాటు చేయవలె.
(ఇ) డిస్కౌంటు చేసిన హుండీలపై బాధ్యత 2160 ఏర్పాటు చేయవలె.
(ఎఫ్) భవనాల విలువ రూ.54,000 కు పెంచవలె.
(జి) నగదు మినహా ఇతర ఆస్తులు అప్పుల విలువలు మార్చకూడదని నిర్ణయమైనది.

పై వివరాలకు చిట్టాపద్దులు, ఆవర్జా ఖాతాలు, క్రొత్త సంస్థ ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంటాయి.

జవాబు

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1. | మెమొరాండం లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 9,000 | |
| | To A మూలధనం ఖాతా | | | 3,000 |
| | To B మూలధనం ఖాతా | | | 3,000 |
| | To C మూలధనం ఖాతా | | | 3,000 |
| | (పునర్మూల్యాంక లాభాన్ని భాగస్తులకు పంచినందున) | | | |
| 2. | A మూలధనం ఖాతా | Dr | 2,250 | |
| | B మూలధనం ఖాతా | Dr | 2,250 | |
| | C మూలధనం ఖాతా | Dr | 2,250 | |
| | H మూలధనం ఖాతా | Dr | 2,250 | |
| | To మెమొరాండం లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 9,000 |

(పునర్మూల్యాంక నష్టాన్ని భాగస్తులకు పంచినందున)

| | | | | |
|---|---|---|---|---|
| 3. | నగదు ఖాతా | Dr | 48,000 | |
| | To H మూలధనం ఖాతా | | | 30,000 |
| | To గుడ్‌విల్ ఖాతా | | | 18,000 |

(H మూలధనం మరియు గుడ్‌విల్ నగదుగా తెచ్చినందున)

| | | | | |
|---|---|---|---|---|
| 4. | గుడ్‌విల్ ఖాతా | Dr | 18,000 | |
| | To A మూలధనం ఖాతా | | | 6,000 |
| | To B మూలధనం ఖాతా | | | 6,000 |
| | To C మూలధనం ఖాతా | | | 6,000 |

(గుడ్‌విల్‌ను పాత భాగస్తులకు పంచినందున)

| | | | | |
|---|---|---|---|---|
| 5. | A మూలధనం ఖాతా | Dr | 3,000 | |
| | B మూలధనం ఖాతా | Dr | 3,000 | |
| | C మూలధనం ఖాతా | Dr | 3,000 | |
| | To నగదు ఖాతా | | | 9,000 |

(గుడ్‌విల్ లో సగాన్ని పాత భాగస్తులు వాడుకున్నందున)

**Dr** **మెమొరాండం లాభనష్టాల సర్దుబాటు ఖాతా** **Cr**

| | | రూ. | | రూ. |
|---|---|---|---|---|
| To సరుకు ఖాతా | | 2,280 | By భూమి, భవనాల ఖాతా | 15,000 |
| To ఫర్నీచర్ ఖాతా | | 480 | | |
| To రాని బాకీల నిధి | | 1,080 | | |
| To డిస్కౌంటు చేసిన హుండీలపై బాధ్యత | | 2,160 | | |
| To A మూలధనం ఖాతా | 3000 | | | |
| To B మూలధనం ఖాతా | 3000 | | | |
| To C మూలధనం ఖాతా | 3000 | 9,000 | | |
| | | **15,000** | | **15,000** |

| | | | | |
|---|---|---|---|---|
| To భూమి, భవనాల ఖాతా | 15,000 | By సరుకు ఖాతా | | 2,280 |
| | | By ఫర్నీచర్ ఖాతా | | 480 |
| | | By రాని బాకీల నిధి | | 1,080 |
| | | By డిస్కౌంటు చేసిన హుండీలపై బాధ్యత | | 2,160 |
| | | By A మూలధనం ఖాతా | 2,250 | |
| | | By B మూలధనం ఖాతా | 2,250 | |
| | | By C మూలధనం ఖాతా | 2,250 | |
| | | By H మూలధనం ఖాతా | 2,250 | 9,000 |
| | **15,000** | | | **15,000** |

**Dr** **A మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To మెమొరాండం లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 2,250 | By తెచ్చిన నిల్వ | 33,600 |
| To నగదు ఖాతా | 3,000 | By మెమొరాండం లాభనష్టాల సర్దుబాటుఖాతా | 3,000 |
| To తేల్చిన నిల్వ | 37,350 | By గుడ్‌విల్ ఖాతా | 6,000 |
| | 42,600 | | 42,600 |
| | | By తెచ్చిన నిల్వ | 37,350 |

**Dr** **B మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To మెమొరాండం లాభనష్టాల సర్దుబాటు | 2,250 | By తెచ్చిన నిల్వ | 25,200 |
| To నగదు ఖాతా | 3,000 | By మెమొరాండం లాభనష్టాల సర్దుబాటుఖాతా | 3,000 |
| To తేల్చిన నిల్వ | 28,950 | By గుడ్‌విల్ ఖాతా | 6,000 |
| | 34,200 | | 34,200 |
| | | By తెచ్చిన నిల్వ | 28,950 |

**Dr** **C మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To మెమొరాండం లాభనష్టాల సర్దుబాటుఖాతా | 2,250 | By తెచ్చిన నిల్వ | 12,000 |
| To నగదు ఖాతా | 3,000 | By మెమొరాండం లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 3,000 |
| To తేల్చిన నిల్వ | 15,750 | By గుడ్‌విల్ ఖాతా | 6,000 |
| | 21,000 | | 21,000 |
| | | By తెచ్చిన నిల్వ | 15,750 |

**Dr** **H మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To మెమొరాండం లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 2,250 | By నగదు ఖాతా | 30,000 |
| To తేల్చిన నిల్వ | 27,750 | | |
| | 30,000 | | 30,000 |
| | | By తెచ్చిన నిల్వ | 27,750 |

**Dr** **నగదు ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 1,200 | By A మూలధనం ఖాతా | 3,000 |
| To మూలధనం ఖాతా | 30,000 | By B మూలధనం ఖాతా | 3,000 |
| To గుడ్‌విల్ ఖాతా | 18,000 | By C మూలధనం ఖాతా | 3,000 |
| | | By తేల్చిన నిల్వ | 40,200 |

| | | | |
|---|---|---|---|
| | 49,200 | | 49,200 |
| To తెచ్చిన నిల్వ | 40,200 | | |

**31-12-2003 నాటి A, B, C మరియు H ల ఆస్తి అప్పుల పట్టీ**

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | **రూ.** |
|---|---|---|---|
| చెల్లింపు హుండీలు | 6,600 | నగదు | 40,200 |
| ఋణదాతలు | 12,000 | ఋణగ్రస్తులు | 21,600 |
| A మూలధనం | 37,350 | సరుకు | 22,800 |
| B మూలధనం | 28,950 | ఫర్నీచర్ | 4,800 |
| C మూలధనం | 15,750 | భవనాలు | 39,000 |
| H మూలధనం | 27,750 | | |
| | **1,28,400** | | **1,28,400** |

**Note:** ఆస్తి అప్పుల విలువలు మార్చరాదు అని ఇచ్చినపుడు మెమొరాండం లాభ నష్టాల సర్దుబాటు ఖాతాను తయారు చేయవలెను.

ఉదా 7

A మరియు B లు 5:3 నిష్పత్తిలో లాభ నష్టాలు పంచుకొంటారు. 31-3-2002 న వారి ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది.

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | **రూ.** |
|---|---|---|---|
| మూలధనం : | | | |
| A | 30,000 | ప్లాంటు | 40,000 |
| B | 20,000 | సరుకు | 30,000 |
| ఋణ దాతలు | 15,000 | ఋణగ్రస్తులు | 20,000 |
| బ్యాంకు ఓవర్‌డ్రాఫ్ట్ | 42,500 | వసూలు హుండీలు | 10,000 |
| | | నగదు | 7,500 |
| | **1,07,500** | | **1,07,500** |

పై తేదీన వారు C ని భాగస్తునిగా చేర్చుకున్నారు. అతనికి భవిష్యత్ లాభాలలో 3/4 వంతు ఇస్తారు. మిగిలిన లాభాన్ని A, B లు 5:3 నిష్పత్తిలో పంచుకుంటారు. C తన మూలధనంగా రూ.40,000 నగదుగా తెస్తాడు మరియు ఓవర్ డ్రాఫ్ట్‌ను కూడా తీర్చుకుంటాడు. వ్యాపారపు గుడ్‌విల్ ప్రీమియంగా రూ.4,000 చెల్లిస్తాడు. ఈ మొత్తం వ్యాపారంలో ఉంటుంది. ప్లాంటు 10% తగ్గించడానికి, ఋణగ్రస్తులపై రాని బాకీల నిధిని 5% ఏర్పాటు చేయటానికి భాగస్తులు అంగీకరించినారు.

పై వివరాలకు చిట్టాపద్దులు, ఆవర్జా ఖాతాలు, క్రొత్త ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంటాయి.

జవాబు: చిట్టాపద్దులు

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 5,000 | |
| | To ప్లాంటు ఖాతా | | | 4,000 |
| | To రాని బాకీల నిధి ఖాతా | | | 1,000 |

| | | | | |
|---|---|---|---|---|
| | (ఆస్తుల విలువ తగ్గించినందున) | | | |
| 2. | A మూలధనం ఖాతా | Dr | 3,125 | |
| | B మూలధనం ఖాతా | Dr | 1,875 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 5,000 |
| | (లాభ నష్టాల సర్దుబాటు ఖాతాలో వచ్చిన నష్టాన్ని భాగస్తులకు పంచినందున) | | | |
| 3. | నగదు ఖాతా | Dr | 44,000 | |
| | To C మూలధనం ఖాతా | | | 40,000 |
| | To గుడ్‌విల్ ఖాతా | | | 4,000 |
| | (C మూలధనంగా మరియు గుడ్‌విల్ గా నగదు తెచ్చినందున) | | | |
| 4. | గుడ్‌విల్ ఖాతా | Dr | 4,000 | |
| | To A మూలధనం ఖాతా | | | 2,500 |
| | To B మూలధనం ఖాతా | | | 1,500 |
| | (గుడ్‌విల్‌ను పాత భాగస్తులు పంచుకొన్నందున) | | | |
| 5. | బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్ ఖాతా | Dr | 42,500 | |
| | To C మూలధనం ఖాతా | | | 42,500 |
| | (ఓవర్ డ్రాఫ్ట్‌ను C తీసుకున్నందున) | | | |

**Dr లాభనష్టాల సర్దుబాటు ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To ప్లాంటు ఖాతా | 4,000 | By A మూలధనం ఖాతా | 3,125 |
| To రాని బాకీల నిధి | 1,000 | By B మూలధనం ఖాతా | 1,875 |
| | 5,000 | | 5,000 |

**Dr A మూలధనం ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 3,125 | By తెచ్చిన నిల్వ | 30,000 |
| To తేల్చిన నిల్వ | 29,375 | By గుడ్‌విల్ ఖాతా | 2,500 |
| | 32,500 | | 32,500 |
| | | By తెచ్చిన నిల్వ | 29,375 |

**Dr B మూలధనం ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 1,875 | By తెచ్చిన నిల్వ | 20,000 |
| To తేల్చిన నిల్వ | 19,625 | By గుడ్‌విల్ ఖాతా | 1,500 |
| | 21,500 | | 21,500 |
| | | By తెచ్చిన నిల్వ | 19,625 |

**Dr** **C మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 82,500 | By నగదు ఖాతా | 40,000 |
| | | By ఓవర్ డ్రాఫ్ట్ ఖాతా | 42,500 |
| | 82,500 | | 82,500 |
| | | By తెచ్చిన నిల్వ | 82,500 |

**Dr** **నగదు ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 7,500 | By తెచ్చిన నిల్వ | 51,500 |
| To C మూలధనం ఖాతా | 40,000 | | |
| To గుడ్‌విల్ ఖాతా | 4,000 | | |
| | 51,500 | | 51,500 |
| To తెచ్చిన నిల్వ | 51,500 | | |

**31-3-2002 న A, B మరియు C ల ఆస్తి అప్పుల పట్టీ**

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | | **రూ.** |
|---|---|---|---|---|
| A మూలధనం | 29,375 | ప్లాంటు | 40,000 | |
| B మూలధనం | 19,625 | Less.తరుగుదల | 4,000 | 36,000 |
| C మూలధనం | 82,500 | సరుకు | | 30,000 |
| ఋణదాతలు | 15,000 | ఋణగ్రస్తులు | 20,000 | |
| | | Less రాని బాకీల నిధి | 1,000 | 19,000 |
| | | వసూలు హుండీలు | | 10,000 |
| | | నగదు | | 51,500 |
| | **1,46,500** | | | **1,46,500** |

భాగస్తుల కొత్త నిష్పత్తిని కనుగొనుట

A, B ల పాత నిష్పత్తి 5:3 లేక 5/8: 3/8

C కి ఇచ్చిన వాటా = 3/4

మిగిలినది = 1-3/4 = 1/4

A కొత్త వాటా = 1/4 × 5/8 = 5/32

B కొత్త వాటా = 1/4 × 3/8 = 3/32

C వాటా = 3/4 లేక 24/32

A, B మరియు C కొత్త నిష్పత్తి = 5/32 : 3/32 : 24/32 లేక 5:3:24

ఉదా 8.

శ్రీరామ్ మరియు కృష్ణమూర్తి లాభనష్టాలను వరుసగా 75%, 25% చొప్పున పంచుకుంటారు. వారి ఆస్తి అప్పుల పట్టీ

31-12-2003 న క్రింది విధంగా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 20,000 | ప్లాంటు | 40,000 |
| శ్రీరామ్ మూలధనం | 50,000 | సరుకు | 10,000 |
| కృష్ణమూర్తి మూలధనం | 30,000 | ఋణగ్రస్తులు | 30,000 |
| | | నగదు | 20,000 |
| | 1,00,000 | | 1,00,000 |

పై తేదిన నాయర్‌ను భాగస్తునిగా చేర్చుకుంటున్నారు. నాయర్ రూ.20,000 గుడ్‌విల్‌గా చెల్లిస్తాడు. ప్లాంటును 20% సరుకు 10% తగ్గించి, ఋణగ్రస్తులపై 10% రాని బాకీల నిధి ఏర్పాటు చేసిన తరువాత ఇద్దరు పాత భాగస్తులకు ఉన్న మొత్తం మూలధనంలో సగం నాయర్ మూలధనంగా తెస్తాడు.

కొత్త భాగస్తునికి 1/4 వంతు వాటా ఇవ్వబడుతుంది. పై వివరాలకు చిట్టా పద్దులు, ఆవర్జా ఖాతాలు, కొత్త ఆస్తి అప్పులు పట్టీ క్రింది విధంగా ఉంటాయి.

జవాము: చిట్టాపద్దులు

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 12,000 | |
| | To ప్లాంటు ఖాతా | | | 8,000 |
| | To సరుకు ఖాతా | | | 1,000 |
| | To రాని బాకీల నిధి ఖాతా | | | 3,000 |
| | (ఆస్తుల విలువ తగ్గించినందున) | | | |
| 2. | శ్రీరామ్ మూలధనం ఖాతా | Dr | 9,000 | |
| | కృష్ణమూర్తి మూలధనం ఖాతా | Dr | 3,000 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 12,000 |
| | (లాభనష్టాల సర్దుబాటు ఖాతా నష్టాన్ని భాగస్తులకు పంచినందున) | | | |
| 3. | నగదు ఖాతా | Dr | 20,000 | |
| | To గుడ్‌విల్ ఖాతా | | | 20,000 |
| | (నాయర్ గుడ్‌విల్ తెచ్చినందున) | | | |
| 4. | గుడ్‌విల్ ఖాతా | Dr | 20,000 | |
| | To శ్రీరామ్ మూలధనం ఖాతా | | | 15,000 |
| | To కృష్ణమూర్తి మూలధనం ఖాతా | | | 5,000 |
| | (గుడ్‌విల్ ను పాత భాగస్తులు పంచుకొన్నందున) | | | |
| 5. | నగదు ఖాతా | Dr | 44,000 | |
| | To నాయర్ మూలధనం ఖాతా | | | 44,000 |
| | (నాయర్ మూలధనం తెచ్చినందున) | | | |

**Dr** **లాభనష్టాల సర్దుబాటు ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To ప్లాంటు ఖాతా | 8,000 | By శ్రీరామ్ మూలధనం ఖాతా | 9,000 |
| To సరుకు ఖాతా | 1,000 | By కృష్ణమూర్తి మూలధనం ఖాతా | 3,000 |
| To రాని బాకీల నిధి ఖాతా | 3,000 | | |
| | 12,000 | | 12,000 |

**Dr** **శ్రీరామ్ మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 9,000 | By తెచ్చిన నిల్వ | 50,000 |
| To తేల్చిన నిల్వ | 56,000 | By గుడ్‌విల్ ఖాతా | 15,000 |
| | 65,000 | | 65,000 |
| | | By తెచ్చిన నిల్వ | 56,000 |

**Dr** **కృష్ణమూర్తి మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 3,000 | By తెచ్చిన నిల్వ | 30,000 |
| To తేల్చిన నిల్వ | 32,000 | By గుడ్‌విల్ ఖాతా | 5,000 |
| | 35,000 | | 35,000 |
| | | By తెచ్చిన నిల్వ | 32,000 |

**Dr** **నాయర్ మూలధనం ఖాతా** **Cr**

| | **రూ.** | | **రూ.** |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 44,000 | By నగదు ఖాతా | 44,000 |
| | 44,000 | | 44,000 |
| | | By తెచ్చిన నిల్వ | 44,000 |

**Dr** **నగదు ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 20,000 | By తెచ్చిన నిల్వ | 84,000 |
| To గుడ్‌విల్ ఖాతా | 20,000 | | |
| To నాయర్ మూలధనం ఖాతా | 44,000 | | |
| | 84,000 | | 84,000 |
| To తెచ్చిన నిల్వ | 84,000 | | |

31-12-2003 న శ్రీరామ్, కృష్ణమూర్తి మరియు నాయర్‌ల ఆస్తి అప్పుల పట్టీ

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|

| | | | | |
|---|---|---|---|---|
| శ్రీరామ్ మూలధనం | 56,000 | ప్లాంటు | 40,000 | |
| కృష్ణమూర్తి మూలధనం | 32,000 | Less: తరుగుదల | 8,000 | 32,000 |
| నాయర్ మూలధనం | 44,000 | సరుకు | 10,000 | |
| ఋణదాతలు | 20,000 | Less: తరుగుదల | 1,000 | 9,000 |
| | | ఋణగ్రస్తులు | 30,000 | |
| | | రాని బాకీల నిధి | 3,000 | 27,000 |
| | | నగదు | | 84,000 |
| | **1,52,000** | | | **1,52,000** |

సర్దుబాట్లు చేసిన తరువాత

| | |
|---|---|
| శ్రీరామ్ మూలధనం | 56,000 |
| కృష్ణమూర్తి మూలధనం | 32,000 |
| మొత్తం మూలధనం | 88,000 |

నాయర్ మూలధనం = 88,000 × 1/2 = 44,000

ఉదా 9

క్రింది ఆస్తి అప్పుల పట్టీ రాజు, రమేష్‌లకు సంబంధించినది 31-12-2003న వారు లాభనష్టాలను 3:2 నిష్పత్తిలో పంచుకొంటారు.

| | | | | |
|---|---|---|---|---|
| | | రూ. | | రూ. |
| ఋణదాతలు | | 31,000 | నగదు | 2,500 |
| మూలధనం : | | | ఋణగ్రస్తులు | 22,500 |
| రాజు | 17,500 | | సరుకు | 10,250 |
| రమేష్ | 17,500 | 35,000 | ఫర్నీచర్ | 750 |
| | | | యంత్రాలు | 17,500 |
| | | | భవనాలు | 12,500 |
| | | 66,000 | | 66,000 |

వారు క్రింది షరతులకు లోబడి జనవరి 1, 2004 న రఘును భాగస్తునిగా చేర్చుకున్నారు. రఘు రూ.2,500 గుడ్‌విల్ చెల్లించుటకు గాను, ఆ మొత్తాన్ని సంస్థలో ఉంచుటకు గాను మరియు లాభంలో 4వ వంతుకు అతను చెల్లించవలసిన మూలధనమును రూ.7,500 గా నిర్ణయించిరి. కొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి 2:1:1

రఘు ప్రవేశము సందర్భముగా క్రింది మూల్యాంకనము అవసరమైనది.

భవనాలు రూ. 15,000 లుగా విలువకట్టిరి. యంత్రాలు మరియు ఫర్నీచరులపై 10% తరుగుదల కట్టవలె. ఋణగ్రస్తులపై 5% సంశయాత్మక నిధిని ఏర్పాటు చేయవలె. సరుకు రూ. 12,500 గా విలువకట్టిరి.

కొత్త సంస్థలో ఉన్న లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ప్రకారం రాజు మరియు రమేష్ ఖాతాలను నిర్వహించి ఏమైనా ఎక్కువ మొత్తం ఉంటే ఈ మొత్తాన్ని భాగస్తుల అప్పు ఖాతాలకు బదిలీ చేయవలె.

పై వివరాల ఆధారంగా ఆవర్జా ఖాతాలు మరియు కొత్త సంస్థ ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంటాయి.

**జవాబు:**

*Chapter - 6*

(1) త్యాగం చేసే నిష్పత్తిని కనుగొనుట:

రాజు, రమేష్‌ల లాభనష్టాల నిష్పత్తి = 3:2 లేక $\frac{3}{5}:\frac{2}{5}$

రాజు, రమేష్ మరియు రఘుల లాభనష్టాల నిష్పత్తి = 2:1:1 లేక $\frac{2}{4}:\frac{1}{4}:\frac{1}{4}$

రఘు ప్రవేశము వలన రాజు నష్టపోయినది = $\frac{3}{5}-\frac{2}{4}=\frac{12-10}{20}=\frac{2}{20}$

రఘు ప్రవేశము వలన రమేష్ నష్టపోయినది = $\frac{2}{5}-\frac{1}{4}=\frac{8-5}{20}=\frac{3}{20}$

(త్యాగ నిష్పత్తి) నష్టపోయే నిష్పత్తి = $\frac{2}{20}:\frac{3}{20}$ లేక 2:3

గుడ్‌విల్ మొత్తాన్ని రాజు, రమేష్‌లకు 2:3 నిష్పత్తిలో క్రెడిట్ చేయవలెను.

(2) కొత్త లాభనష్టాల నిష్పత్తి 2:1:1

రఘు 1 వాటాకు గాను రూ.7,500 మూలధనం సమకూర్చాడు.

రాజుకు 2 వాటాలు ఉన్నాయి కనుక రూ.15,000 మూలధనం ఉంచవలెను. అంతకన్నా ఎక్కువగా ఉన్న మొత్తాన్ని అప్పు ఖాతాకు మళ్ళించవలెను.

రమేష్ కి 1 వాటా కనుక రూ.7,500 మూలధనంగా ఉంచాలి. అంతకంటే ఎక్కువగా ఉన్న మొత్తాన్ని అప్పు ఖాతాకు మళ్ళించాలి.

**Dr** **లాభనష్టాల సర్దుబాటు ఖాతా** **Cr**

| | | రూ. | | రూ. |
|---|---|---|---|---|
| To యంత్రాల ఖాతా | | 1,750 | By భవనాల ఖాతా | 2,500 |
| To ఫర్నీచర్ ఖాతా | | 75 | By సరుకు ఖాతా | 2,250 |
| To సంశయాత్మక నిధి ఖాతా | | 1,125 | | |
| To రాజు మూలధనం ఖాతా | 1,080 | | | |
| To రమేశ్ మూలధనం ఖాతా | 720 | 1,800 | | |
| | | 4,750 | | 4,750 |

**Dr** **రాజు మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To రాజు అప్పు ఖాతా | 4,580 | By తెచ్చిన నిల్వ | 17,500 |
| To తేల్చిన నిల్వ | 15,000 | By గుడ్‌విల్ ఖాతా | 1,000 |
| | | By లాభ నష్టాల సర్దుబాటు ఖాతా | 1,080 |
| | 19,580 | | 19,580 |
| | | By తెచ్చిన నిల్వ | 15,000 |

| Dr | **రమేష్ మూలధనం ఖాతా** | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To రమేష్ అప్పు ఖాతా | 12,220 | By తెచ్చిన నిల్వ | 17,500 |
| To తేల్చిన నిల్వ | 7,500 | By గుడ్విల్ ఖాతా | 1,500 |
| | | By లాభ నష్టాల సర్దుబాటు ఖాతా | 720 |
| | 19,720 | | 19,720 |
| | | By తెచ్చిన నిల్వ | 7,500 |

| Dr | **రఘు మూలధనం ఖాతా** | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To తేల్చిన నిల్వ | 7,500 | By నగదు ఖాతా | 7,500 |
| | 7,500 | | 7,500 |
| | | By తెచ్చిన నిల్వ | 7,500 |

| Dr | **రాజు అప్పు ఖాతా** | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To తేల్చిన నిల్వ | 4,580 | By రాజు మూలధనం ఖాతా | 4,580 |
| | 4,580 | | 4,580 |
| | | By తెచ్చిన నిల్వ | 4,580 |

| Dr | **రమేష్ అప్పు ఖాతా** | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To తేల్చిన నిల్వ | 12,220 | By రమేష్ మూలధనం ఖాతా | 12,220 |
| | 12,220 | | 12,220 |
| | | By తెచ్చిన నిల్వ | 12,220 |

| Dr | **గుడ్విల్ ఖాతా** | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To రాజు మూలధనం ఖాతా | 1,000 | By నగదు ఖాతా | 2,500 |
| To రమేష్ మూలధనం ఖాతా | 1,500 | | |
| | 2,500 | | 2,500 |

| Dr | **నగదు ఖాతా** | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To తెచ్చిన నిల్వ | 2,500 | By తేల్చిన నిల్వ | 12,500 |
| To రఘు మూలధనం ఖాతా | 7,500 | | |

| | | | | |
|---|---|---|---|---|
| To గుడ్‌విల్ ఖాతా | 2,500 | | | |
| | 12,500 | | | 12,500 |
| To తెచ్చిన నిల్వ | 12,500 | | | |

1-1-2004 నాటి రాజు, రమేష్ మరియు రఘుల ఆస్తి అప్పుల పట్టీ

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | | **రూ.** |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 31,000 | నగదు | | 12,500 |
| రాజు అప్పు ఖాతా | 4,580 | ఋణగ్రస్తులు | 22,500 | |
| రమేష్ అప్పు ఖాత | 12,220 | Less: సంశయాత్మక నిధి | 1,125 | 21,375 |
| మూలధనం : | | సరుకు | 10,250 | |
| రాజు | 15,000 | Add: పెరుగుదల | 2,250 | 12,500 |
| రమేష్ | 7,500 | ఫర్నీచర్ | 750 | |
| రఘు | 7,500 | Less: తరుగుదల | 75 | 675 |
| | | యంత్రాలు | 17,500 | |
| | | Less: తరుగుదల | 1,750 | 15,750 |
| | | భవనాలు | 12,500 | |
| | | Add: పెరుగుదల | 2,500 | 15,000 |
| | **77,800** | | | **77,800** |

6.8 ప్రశ్నలు

1. గుడ్‌విల్ అనగానేమి ? క్రొత్త భాగస్తుడు ప్రవేశించేటప్పుడు గుడ్‌విల్‌ను ఏ విధంగా అకౌంటింగ్ పద్దులలో చూపుతారు.
2. లాభనష్టాల సర్దుబాటు ఖాతా (పునర్మూల్యాంకనం ఖాతా) గూర్చి వివరించుము.

6.9 అభ్యాసాలు

X మరియు Y లు లాభనష్టాలను 60% మరియు 40% చొప్పున పంచుకుంటున్నారు. 1-1-2004న వారి ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది.

| అప్పులు | | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|---|
| ఋణదాతలు | | 15,000 | ప్లాంటు, యంత్రాలు | 30,000 |
| మూలధనం : | X | 30,000 | సరుకు | 20,000 |
| | Y | 25,000 | ఋణగ్రస్తులు | 18,000 |
| | | | నగదు | 2,000 |
| | | 70,000 | | 70,000 |

క్రింది షరతులపై 2 ని భాగస్తునిగా చేర్చుకోవటానికి ఒప్పుకున్నారు.

(ఎ) 2 తన 1/4 వంతు వాటాకు మూలధనంగా రూ.20,000 గుడ్‌విల్‌గా రూ.10,000 చెల్లిస్తాడు.

(బి) ప్లాంటు, యంత్రాలు రూ.20,000 కు తగ్గించి, సరుకు 10% తగ్గించి, రాని బాకీల నిధిని 6 1/4% ఏర్పరచవలె.

చిట్టాపద్దులు వ్రాసి ఆవర్జా ఖాతాలు నూతన ఆస్తి అప్పుల పట్టీ తయారుచేయండి.

జవాబు : (నష్టం రూ. 13,125 ఆస్తి అప్పుల పట్టీ రూ.86,875)

లాభనష్టాలను 3:2 నిష్పత్తిలో పంచుకొనే A మరియు B ల ఆస్తి అప్పుల పట్టీ 31-12-2003 న క్రింది విధంగా ఉంది.

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | | **రూ.** |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 4,500 | నగదు | | 1,500 |
| సాధారణ రిజర్వు | 3,000 | ఋణగ్రస్తులు | 7,500 | |
| మూలధనం : A | 24,000 | Less: రాని బాకీల నిధి | 1,500 | 6,000 |
| B | 10,500 | సరుకు | | 10,500 |
| | | ప్లాంటు | | 13,500 |
| | | భవనాలు | | 10,500 |
| | **42,000** | | | **42,000** |

వారు C ని $\frac{1}{5}$ వంతు భాగస్తునిగా చేర్చుకోవడానికి క్రింది షరతులపై అంగీకరించినారు.

(ఎ) సరుకును రూ.17,100 కు, భవనాలను రూ.4,500 చేత పెంచవలె.

(బి) గుడ్‌విల్ రూ 6,000 కు విలువకట్టవలె.

(సి) ప్లాంటును రూ.1,350 చేత తగ్గించవలె.

(డి) రాని బాకీల నిధి అవసరము లేదు. కాబట్టి రద్దు చేయవలె.

(ఇ) పై సంస్థ బాట్ల తర్వాత సంస్థ మొత్తం మూలధనంలో $\frac{1}{5}$ వంతు C తన మూలధనంగా తీసుకురావలె. ఆవర్జా ఖాతాలు, నూతన ఆస్తి అప్పుల పట్టీ తయారుచేయండి.

జవాబు: (లాభం రూ.11,250 ఆస్తి అప్పుల పట్టీ రూ.72,938 A మూలధనం రూ. 36,150 , B మూలధనం రూ.18,600 C మూలధనం రూ.13,688)

Note: సంస్థ మొత్తం మూలధనంలో $\frac{1}{5}$ వంతు C తీసుకురావలె. మిగిలినది $1-\frac{1}{5}=\frac{4}{5}$ వంతు A మరియు B లది.

$\frac{4}{5}$ వంతుకు A మరియు B ల మొత్తం మూలధనం = 36,150+18,600 = 54,750

4 వాటాలకు 54,750

1 వాటాకు 54,750/4 = 1,36,875

3. దిగువ 31-3-2003 వ తేదీన A,Bల ఆస్తి అప్పుల పట్టీ ఇవ్వబడినది. ఈ తేదిన C ని భాగస్తునిగా చేర్చుకోవడమైనది.

ఆస్తి అప్పుల పట్టీ

| | **రూ.** | | **రూ.** |
|---|---|---|---|

| | | | |
|---|---|---|---|
| A మూలధనం | 20,000 | భూమి, భవనాలు | 16,000 |
| B మూలధనం | 16,000 | ప్లాంటు, యంత్రాలు | 20,000 |
| ఋణదాతలు | 24,000 | ఋణగ్రస్తులు | 22,000 |
| సాధారణ రిజర్వు | 32000 | సరుకు | 24,000 |
| కార్మికుల నష్టపరిహార నిధి | 8000 | నగదు | 18,000 |
| | 1,00,000 | | 1,00,000 |

A,B లు లాభ నష్టాలను 3:2 నిష్పత్తిలో పంచుకొంటున్నారు. C భాగస్తునిగా చేరేటప్పుడు క్రింది షరతులపై ఒప్పందము కుదిరింది.

1. భూమి, భవనాలు రూ 36000లకు సరుకు రూ32000లకు విలువ కట్టడమైనది.
2. కార్మికుల నష్టపరిహారము యొక్క బాధ్యత రూ 4,000.
3. C తన వాటా గుడ్‌విల్ క్రింద రూ 20,000 నగదు రూపంలో తేవాలి.
4. పై సర్దుబాట్లు చేసిన తరువాత A,B ల మొత్తం మూలధనంలో 20% తనవాటా మూలధనం క్రింద నగదు రూపంలో తేవాలి.

భవిష్యత్ లాభనష్టాల నిష్పత్తి A-2/5, B-2/5, C-1/5.

చిట్టాపద్దులు వ్రాసి ఆవర్జా ఖాతాలు చూపుతూ క్రొత్త ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

జవాబు : (లాభం రూ 32,000, ఆస్తి అప్పుల పట్టీ రూ 1,72,000)

Note : C ప్రవేశము వలన B వాటాలో మార్పులేదు. అందుచేత గుడ్‌విల్ మొత్తాన్ని A మూలధనం ఖాతాకు క్రెడిట్ చేయవలె.

ఒక వ్యాపారంలో భాగస్తులుగా ఉన్న A మరియు Bలు లాభనష్టాలను 3:1 నిష్పత్తిలో పంచుకొంటున్నారు.31-12-2003న వారి ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉన్నది.

| అప్పులు | రూ | ఆస్తులు | రూ |
|---|---|---|---|
| ఋణ దాతలు | 37,500 | బ్యాంకు | 22,500 |
| సాధారణ రిజర్వు | 4,000 | వసూలు హుండీలు | 3,000 |
| మూలధనాలు | | ఋణగ్రస్తులు | 16,000 |
| A | 30,000 | సరుకు | 20,000 |
| B | 16,000 | ఫర్నీచర్ | 1,000 |
| | | భవనాలు | 25,000 |
| | 87,500 | | 87,500 |

1-1-2004న వారు C ని క్రింది షరతులకు లోబడి చేర్చికో నిశ్చయించినారు:

(1) 1/5 వంతు వాటాకు రూ 10,000 మూలధనం తేవలెను.

(2) రూ 20,000లకు గుడ్‌విల్ ఖాతాను సృష్టించవలెను.

(3) సరుకు మరియు ఫర్నీచర్ పై 10% తగ్గించవలెను రానిబాకీల నిమిత్తం 5% నిధిని ఏర్పాటు చేయవలెను.

(4) భవనాల విలువ 20% పెంచవలెను.

(5) భాగస్తులందరి మూలధనాలను వారి లాభనష్టాల నిష్పత్తి ప్రకారం సర్దుబాటు చేసి అదనముగా ఉన్న మొత్తాలను వారి కరెంటు ఖాతాలకు క్రెడిట్ చేయవలెరు.

లాభ నష్టాల సర్దుబాటు ఖాతా మూలధనాల ఖాతాలు తెరిచి భాగస్వామ్యపు ఆస్తి అప్పుల పట్టీ తయారు చేయండి.

జవాబు : (లాభం 2,100 ఆస్తి అప్పుల పట్టీ 1,19,600 A కరెంటు ఖాతా 19,575, B కరెంటు ఖాతా12,525)

A మరియు Bలు భాగస్తులు వారు లాభ నష్టాలను 3:1 నిష్పత్తిలో పంచుకుంటున్నారు. 31-12-2003న వారి ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది.

| **అప్పులు** | **రూ** | **ఆస్తులు** | **రూ** |
|---|---|---|---|
| ఋణదాతలు | 41,500 | నగదు | 22,500 |
| మూలధనం :A | 30,000 | వసూలు హుండీలు | 3,000 |
| B | 16,000 | ఋణగ్రస్తులు | 16,000 |
| | | సరుకు | 20,000 |
| | | ఫర్నీచర్ | 1,000 |
| | | భూమి, భవనాలు | 25,000 |
| | **87,500** | | **87,500** |

1-1-2004న క్రింది షరతుల మీద వారు C ని భాగస్తునిగా చేర్చుకుంటున్నారు.

(1) C తన 1/5 వంతు వాటాకు మూలధనంగా రూ 10,000 తీసుకురావలె.

(2) C గుడ్‌విల్‌గా రూ 5000 చెల్లిస్తాడు. ఇందులో సగాన్ని A , B లు సొంతానికి వాడుకుంటారు.

(3) సరుకును, ఫర్నీచర్‌ను 10% తగ్గించవలె. ఋణగ్రస్తులు మరియు వసూలు హుండీల మీద సంశయాత్మక బాకీల నిధిని 5%గా ఏర్పాటు చేయవలె.

(4) భూమి, భవనాల విలువ 20% పెంచవలె.

(5) చెల్లించవలసిన మరమత్తుల బిల్లులకు రూ 1000 ఏర్పాటు చేయవలె.

(6) ఋణదాతలలో కలిసి వున్న రూ 650 పై క్లెయిమ్ లేదు. కనుక రద్దు చేయవలె.

చిటా, పద్దులు వ్రాసి ఆవర్జా ఖాతాలు మరియు ఆస్తి అప్పుల పట్టీ తయారు చేయండి.

(జవాబు : లా.న.సం లాభం 1600. ఆస్తి అప్పుల పట్టీ మొత్తం రూ1,01,950 A మూలధనం నిల్వ 33,075, B మూలధనం నిల్వ 17,025)

పాఠం -7

# భాగస్వామ్య ఖాతాలు - భాగస్తుని విరమణ, మరణము

Partnership Accounts-Retirement and Death

**లక్ష్యాలు** (Objectives): ఈ అధ్యాయము చదవడం వలన మీరు

1. భాగస్వామ్యం నుంచి ఒక భాగస్తుడు విరమించినపుడు అనుసరించే గణక పద్ధతి గురించి
2. భాగస్వామ్యంలోని ఒక భాగస్తుడు మరణించినపుడు అనుసరించే గణక పద్ధతి గురించి వివరముగా తెలుసుకొనగలరు.

**నిర్మాణము లేదా ముఖ్యాంశాలు** (Structure)

**7.1 భాగస్తుని విరమణ**

**7.2 ఆస్తి అప్పులను తిరిగి విలువ కట్టుట (పునర్మూల్యాంకనం)**

**7.3 పంచుకోని లాభాలకు సంబంధించిన సర్దుబాట్లు**

**7.4 గుడ్‌విల్‌కు సంబంధించిన విధానం**

**(ఎ) గుడ్‌విల్‌ను సృష్టించడం**

**(బి) గుడ్‌విల్‌ను సృష్టించి రద్దు చేయడం**

**(సి) విరమించే భాగస్తుని వాటా మేరకే గుడ్‌విల్‌ను సృష్టించడం**

**7.5.1 విరమించే భాగస్తునికి చెల్లించవలసిన మొత్తాన్ని లెక్కించుట**

**7.5.2 విరమించే భాగస్తునికి చెల్లించవలసిన మొత్తాన్ని పరిష్కరించుట**

**7.6 ఉదాహరణలు**

**7.7 భాగస్తుని మరణము**

**7.8 ఉదాహరణలు**

**7.9 ప్రశ్నలు**

**7.10 అభ్యాసాలు**

## భాగస్తుని విరమణ:

భాగస్తులలో ఒకరు భాగస్వామ్యము నుండి వైదొలగటాన్ని భాగస్తుని విరమణ అంటారు. భాగస్తుని విరమణ సమయంలో పరిష్కరించవలసిన సమస్యలు చాలావరకు భాగస్తుడు ప్రవేశించేటప్పుడు ఉత్పన్నమయ్యే సమస్యలను పోలివుంటాయి. భాగస్తుని విరమణ సమయంలో ఈ క్రింది విషయాలపై దృష్టి కేంద్రీకరించవలెను.

1. సంస్థ ఆస్తి అప్పులను తిరిగి విలువకట్టుట (పునర్మూల్యాంకనం)
2. పంచుకోని లాభాలకు సంబంధించిన సర్దుబాట్లు
3. గుడ్‌విల్‌కు సంబంధించిన విధానము
4. విరమించే భాగస్తునికి బాకీవున్న మొత్తాన్ని లెక్కించుట.
5. విరమణ చెందే భాగస్తునికి చెల్లించవలసిన మొత్తాన్ని పరిష్కరించుట.

## 7.2 ఆస్తి అప్పులను తిరిగి విలువ కట్టుట (పునర్మూల్యాంకనం) :

భాగస్తుని ప్రవేశం సమయంలో అనుసరించిన పద్ధతి వలెనే భాగస్తుని విరమణ సమయంలో కూడా ఆస్తి అప్పులను తిరిగి విలువ కట్టవలెను. పునర్మూల్యాంకనం లాభం లేదా నష్టాన్ని అందరి భాగస్తులకు (విరమించే భాగస్తునితో సహా) వారి లాభనష్టాల నిష్పత్తిలో పంచవలెను.

## 7.3 పంచుకోని లాభాలకు సంబంధించిన సర్దుబాట్లు:

భాగస్తుడు విరమించుకుంటున్నప్పుడు సంస్థ ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపున ఉన్న లాభనష్టాల ఖాతా, రిజర్వునిధిని అందురు భాగస్తుల మూలధనం ఖాతాలకు వారి లాభనష్టాల నిష్పత్తిలో క్రెడిట్ చేయవలెను. ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు లాభనష్టాల ఖాతా ఉంటే దానిని అందరి భాగస్తుల మూలధన ఖాతాలకు డెబిట్ చేయవలెను.

## 7.4 గుడ్‌విల్‌కు సంబంధించిన విధానము :

భాగస్వామ్య ప్రవేశములో చర్చించినట్లుగా భాగస్వామ్య ఒప్పందమును అనుసరించి గుడ్‌విల్‌ను లెక్కించవచ్చు. ఈ క్రింది పద్ధతులను అనుసరించవచ్చు.

(1) సంస్థపుస్తకాలలో మొత్తం గుడ్‌విల్ సృష్టించడం :

చిట్టాపద్దు క్రింది విధంగా ఉంటుంది.

గుడ్‌విల్ ఖాతా Dr

To అందరి భాగస్తుల మూలధనాల ఖాతాలు

Note: సృష్టించిన గుడ్‌విల్‌ను ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులవైపు చూపవలె.

(2) గుడ్‌విల్‌ను సంస్థ పుస్తకాలలో సృష్టించి రద్దు చేయుట

(ఎ) గుడ్‌విల్‌ను సృష్టించినపుడు

గుడ్‌విల్ ఖాతా Dr

To అందరి భాగస్తుల మూలధనం ఖాతాలు

(బి) గుడ్‌విల్‌ను రద్దుచేసినపుడు

మిగిలిన భాగస్తుల మూలధనం ఖాతాలు Dr (క్రొత్త నిష్పత్తిలో)

To గుడ్‌విల్ ఖాతా

(3) విరమించే భాగస్తుని వాటా మేరకే గుడ్‌విల్ సృష్టించడం

(ఎ) గుడ్‌విల్ సృష్టించినపుడు

గుడ్‌విల్ ఖాతా Dr

To విరమించే భాగస్తుని మూలధనం ఖాతా

(బి) గుడ్‌విల్‌ను రద్దుచేసినప్పుడు

మిగతా భాగస్తుల మూలధనం ఖాతాలు Dr

To గుడ్‌విల్ ఖాతా (Gaining Ratio లో )

పై రెండు పద్దులను కలిపితే

మిగిలిన భాగస్తుల మూలధనం ఖాతాలు Dr

To విరమించుకొనే భాగస్తుని (Gaining Ratio లో )

మూలధనం ఖాతా

### 7.5.1 విరమించే భాగస్తునికి చెల్లించవలసిన మొత్తాన్ని లెక్కించుట:

విరమించే భాగస్తునికి చెల్లించే మొత్తంలో ఈ క్రింది అంశాలు ఉంటాయి. (1) గత ఆస్తి అప్పుల పట్టీ ప్రకారం అతని మూలధనం (2) మూలధనంపై వడ్డీ లేదా జీతము ఏమైనా చెల్లించవలసి వుంటే ఆ మొత్తం (3) విరమించుకొనే తేది వరకు లాభనష్టాల ఖాతాలో వాటా (4) సంస్థ గుడ్‌విల్ లో వాటా (5) ఆస్తి, అప్పుల పునర్మూల్యాంకన ద్వారా లాభ నష్టాలలో వాటా (6) పంచుకోని లాభాలలో వాటా మొదలైనవి. ఆమొత్తాన్ని విరమించుకొనే భాగస్తుని అప్పు ఖాతాకు మళ్ళించవలెను. అందుకు చిట్టాపద్దు క్రింది విధంగా ఉంటుంది.

విరమించే భాగస్తుని మూలధనం ఖాతా Dr
To విరమించే భాగస్తుని అప్పు ఖాతా

### 7.5.2 విరమణ చెందే భాగస్తునికి చెల్లించవలసిన మొత్తాన్ని పరిష్కరించుట :

విరమించే భాగస్తుడు తనకు రావలసిన మొత్తాన్ని వెంటనే చెల్లించమని అడగవచ్చు. అంత మొత్తం సంస్థ వద్ద లేకపోవచ్చు. అప్పుడు కొంత భాగం వెంటనే చెల్లించి మిగతా మొత్తాన్ని అప్పు ఖాతాకు మళ్ళిస్తారు. అప్పుపై వడ్డీ కూడా సంస్థ చెల్లిస్తుంది. అప్పు ఖాతా పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపు చూపవలె.

## 7.6 ఉదాహరణలు

ఉదా 1. C, D మరియు E లు లాభనష్టాలను 2 2 a వాటాలలో పంచుకుంటున్నారు. 31-3-2003న వారి ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 19,000 | నగదు | | 2,500 |
| చెల్లింపు హుండీలు | 5,000 | ఋణగ్రస్తులు | 16,000 | |
| రిజర్వు నిధి | 12,000 | Less: రానిబాకీల నిధి | 500 | 15,500 |
| మూలధనం : | | సరుకు | | 25,000 |
| C | 40,000 | మోటారు వాహనాలు | | 8,000 |
| D | 30,000 | ప్లాంటు, యంత్రాలు | | 35,000 |
| E | 25,000 | భవనాలు | | 45,000 |
| | 1,31,000 | | | 1,31,000 |

క్రింది షరతుల మీద D భాగస్వామ్యము నుండి విరమించినాడు.

1. వ్యాపారపు గుడ్‌విల్ రూ.18,000 కు విలువ కట్టవలె.
2. ప్లాంటు విలు 10%, వాహనాల విలువ 15% తగ్గించవలె.
3. సరుకు విలువ 20%, భవనాల విలువ 10% పెంచవలె.
4. రాని బాకీల నిధి రూ.1,950 చేత పెంచవలె.
5. కార్మిక నష్ట పరిహార బాధ్యత రూ. 1,650 ఏర్పాటు చేయవలె.

పై వ్యవహారాలకు చిట్టాపద్దులు, ఆవర్జా ఖాతాలు, క్రొత్త ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంటాయి.

| జవాబు : | చిట్టావద్దులు | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 8,300 | |
| | To ప్లాంటు యంత్రాల ఖాతా | | | 3,500 |
| | To మోటారు వాహనాల ఖాతా | | | 1,200 |
| | To రాని బాకీల నిధి ఖాతా | | | 1,950 |
| | To కార్మిక నష్టపరిహార బాధ్యత ఖాతా | | | 1,650 |
| | (ఆస్తుల విలువ తగ్గించి నందున మరియు రాని బాకీల నిధి, నష్ట పరిహార బాధ్యత ఏర్పాటు చేసినందున) | | | |
| 2. | సరుకు ఖాతా | Dr | 5,000 | |
| | భవనాల ఖాతా | Dr | 4,500 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 9,500 |
| | (ఆస్తుల విలువ పెంచినందున) | | | |
| 3. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 1,200 | |
| | To C మూలధనం ఖాతా | | | 600 |
| | To D మూలధనం ఖాతా | | | 400 |
| | To E మూలధనం ఖాతా | | | 200 |
| | (లాభనష్టాల సర్దుబాటు ఖాతా లాభాన్ని భాగస్తులకు పంచినందున) | | | |
| 4. | రిజర్వు నిధి ఖాతా | Dr | 12,000 | |
| | To C మూలధనం ఖాతా | | | 6,000 |
| | To D మూలధనం ఖాతా | | | 4,000 |
| | To E మూలధనం ఖాతా | | | 2,000 |
| | (రిజర్వు నిధిని భాగస్తులకు పంచినందున) | | | |
| 5. | గుడ్‌విల్ ఖాతా | Dr | 18,000 | |
| | To C మూలధనం ఖాతా | | | 9,000 |
| | To D మూలధనం ఖాతా | | | 6,000 |
| | To E మూలధనం ఖాతా | | | 3,000 |
| | (గుడ్‌విల్ ఖాతాను సృష్టించినందున) | | | |
| 6. | D మూలధనం ఖాతా | Dr | 40,400 | |
| | To D అప్పు ఖాతా | | | 40,400 |
| | (D మూలధనం ఖాతాలోని నిల్వను అప్పు ఖాతాకు మళ్ళించినందున) | | | |

**Dr — లాభనష్టాల సర్దుబాటు ఖాతా — Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To ప్లాంటు,యంత్రాల ఖాతా | 3,500 | By సరుకు ఖాతా | 5,000 |
| To మోటారు వాహనాల ఖాతా | 1,200 | By భూమి, భవనాల ఖాతా | 4,500 |
| To రాని బాకీల నిధి ఖాతా | 1,950 | | |
| To కార్మిక నష్టపరిహార బాధ్యత | 1,650 | | |
| To C మూలధనం 600 | | | |
| To D మూలధనం 400 | | | |
| To E మూలధనం 200 | 1,200 | | |
| | **9,500** | | **9,500** |

**Dr — C మూలధనం ఖాతా — Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 55,600 | By తెచ్చిన నిల్వ | 40,000 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 600 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 6,000 |
| | | | 9,000 |
| | 55,600 | | 55,600 |
| | | By తెచ్చిన నిల్వ | 55,600 |

**Dr — D మూలధనం ఖాతా — Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To D అప్పు ఖాతా | 40,400 | By తెచ్చిన నిల్వ | 30,000 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 400 |
| | | By రిజర్వునిధి ఖాతా | 4,000 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 6,000 |
| | 40,400 | | 40,400 |

**Dr — E మూలధనం ఖాతా — Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 30,200 | By తెచ్చిన నిల్వ | 25,000 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 200 |
| | | By రిజర్వునిధి ఖాతా | 2,000 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 3,000 |
| | 30,200 | | 30,200 |
| | | By తెచ్చిన నిల్వ | 30,200 |

Dr **D అప్పు ఖాతా** Cr

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 40,400 | By D మూలధనం ఖాతా | 40,400 |
| | 40,400 | | 40,400 |
| | | By తెచ్చిన నిల్వ | 40,400 |

**31-3-2003 నాటి C మరియు E ల ఆస్తి అప్పుల పట్టీ**

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 19,000 | నగదు | | 2,500 |
| చెల్లింపు హుండీలు | 5,000 | ఋణగ్రస్తులు | 16,000 | |
| కార్మిక నష్ట పరిహార బాధ్యత | 1,650 | Less. రాని బాకీల నిధి | 2,450 | 13,550 |
| D అప్పు | 40,400 | సరుకు | 25,000 | |
| | | Add.పెరుగుదల | 5,000 | 30,000 |
| మూలధనం | | మోటారు వాహనాలు | 8,000 | |
| C | 55,600 | Less.తరుగుదల | 1,200 | 6,800 |
| E | 30,200 | ప్లాంటు, యంత్రాలు | 35,000 | |
| | | Less. తరుగుదల | 3,500 | 31,500 |
| | | భవనాలు | 45,000 | |
| | | Add. పెరుగుదల | 4,500 | 49,500 |
| | | గుడ్‌విల్ | | 18,000 |
| | **1,51,850** | | | **1,51,850** |

ఉదా 2:

A, B మరియు C లు 3:2:1 నిష్పత్తిలో లాభనష్టాలు పంచుకొనే భాగస్తులు. 31-12-2003 న వారి ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 25,000 | భవనాలు | | 50,000 |
| అప్పులు | 15,000 | ప్లాంటు, యంత్రాలు | | 40,000 |
| రిజర్వు | 16,000 | ఫర్నిచర్ | | 10,000 |
| మూలధన ఖాతా నిల్వ | | సరుకులు | | 25,000 |
| A | 30,000 | ఋణగ్రస్తులు | 18,000 | |
| B | 40,000 | Less : నిధి | 500 | 17,500 |
| C | 25,000 | నగదు | | 8,500 |
| | **1,51,000** | | | **1,51,000** |

31-12-2003 న C విరమించుకుంటున్నాడు. క్రింది సర్దుబాట్లకు అంగీకరించిరి.

(ఎ) గుడ్‌విల్ ఖాతాను రూ.24,000 చే సృష్టించుటకు

(బి) ప్లాంటు, యంత్రాలను 10% చేత, ఫర్నిచర్ ను 5% చేత తగ్గించుటకు

(సి) సరుకును 15% చేత, భవనాలను 10% చేత ఎక్కువ చేయుటకు

(డి) సంశయాత్మక బాకీల నిధిని రూ.2,000 కు పెంచుటకు నిర్ణయించిరి.

పై వివరాలకు చిట్టా పద్దులు, ఆవర్జా ఖాతాలు మరియు C విరమణ తరువాత ఆస్తి, అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంటాయి.

| జవాబు : | చిట్టావద్దులు | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 6,000 | |
| | To ప్లాంటు యంత్రాల ఖాతా | | | 4,000 |
| | To ఫర్నిచర్ ఖాతా | | | 500 |
| | To రాని బాకీల నిధి ఖాతా | | | 1,500 |
| | (ఆస్తుల విలువ తగ్గించినందున) | | | |
| 2. | భవనాల ఖాతా | Dr | 5,000 | |
| | సరుకు ఖాతా | Dr | 3,750 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 8,750 |
| | (ఆస్తుల విలువ పెంచినందున) | | | |
| 3. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 2,750 | |
| | To A మూలధనం ఖాతా | | | 1,375 |
| | To B మూలధనం ఖాతా | | | 917 |
| | To C మూలధనం ఖాతా | | | 458 |
| | (లాభనష్టాల సర్దుబాటు ఖాతా లాభాన్ని భాగస్తులకు పంచినందున) | | | |
| 4. | రిజర్వు ఖాతా | Dr | 16,000 | |
| | To A మూలధనం ఖాతా | | | 8,000 |
| | To B మూలధనం ఖాతా | | | 5,333 |
| | To C మూలధనం ఖాతా | | | 2,667 |
| | (రిజర్వును భాగస్తులకు పంచినందున) | | | |
| 5. | గుడ్‌విల్ ఖాతా | Dr | 24,000 | |
| | To A మూలధనం ఖాతా | | | 12,000 |
| | To B మూలధనం ఖాతా | | | 8,000 |
| | To C మూలధనం ఖాతా | | | 4,000 |
| | (గుడ్‌విల్ ఖాతాను సృష్టించినందున) | | | |
| 6. | C మూలధనం ఖాతా | Dr | 32,125 | |
| | To C అప్పు ఖాతా | | | 32,125 |
| | (C మూలధనం ఖాతాలోని నిల్వను అప్పు ఖాతాకు మళ్ళించినందున) | | | |

**Dr లాభనష్టాల సర్దుబాటు ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To ప్లాంటు,యంత్రాల ఖాతా | 4,000 | By భవనాల ఖాతా | 5,000 |
| To ఫర్నిచర్ ఖాతా | 500 | By సరుకు ఖాతా | 3,750 |
| To రాని బాకీల నిధి ఖాతా | 1,500 | | |
| To A మూలధనం 1375 | | | |
| To B మూలధనం 917 | | | |
| To C మూలధనం 458 | 2,750 | | |
| | **8,750** | | **8,750** |

**Dr A మూలధనం ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 51,375 | By తెచ్చిన నిల్వ | 30,000 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 1,375 |
| | | By రిజర్వు ఖాతా | 8,000 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 12,000 |
| | 51,375 | | 51,375 |
| | | By తెచ్చిన నిల్వ | 51,375 |

**Dr B మూలధనం ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 54,250 | By తెచ్చిన నిల్వ | 40,000 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 917 |
| | | By రిజర్వు ఖాతా | 5,333 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 8,000 |
| | 54,250 | | 54,250 |
| | | By తెచ్చిన నిల్వ | 54,250 |

**Dr C మూలధనం ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To C అప్పు ఖాతా | 32,125 | By తెచ్చిన నిల్వ | 25,000 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 458 |
| | | By రిజర్వు ఖాతా | 2,667 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 4,000 |
| | 32,125 | | 32,125 |

**Dr C అప్పు ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 32,125 | By C మూలధనం ఖాతా | 32,125 |
| | 32,125 | | 32,125 |
| | | By తెచ్చిన నిల్వ | 32,125 |

**31-12-2003 నాటి A మరియు B ల ఆస్తి అప్పుల పట్టీ**

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| | | గుడ్‌విల్ | | 24,000 |
| ఋణదాతలు | 25,000 | భవనాలు | 50,000 | |
| అప్పులు | 15,000 | Add. పెరుగుదల | 5,000 | 55,000 |
| C అప్పు | 32,125 | ప్లాంటు, యంత్రాలు | 40,000 | |
| A మూలధనం | 51,375 | Less.తరుగుదల | 4,000 | 36,000 |
| B మూలధనం | 54,250 | ఫర్నిచర్ | 10,000 | |
| | | Less.తరుగుదల | 500 | 9,500 |
| | | సరుకులు | 25,000 | |
| | | Add. పెరుగుదల | 3,750 | 28,750 |
| | | ఋణగ్రస్తులు | 18,000 | |
| | | Less. రాని బాకీల నిధి | 2,000 | 16,000 |
| | | నగదు | | 8,500 |
| | 1,77,750 | | | 1,77,750 |

ఉదా 3.

రాము, కృష్ణ మరియు గోపాల్ ఒక భాగస్వామ్య సంస్థలో లాభాలు సమానంగా పంచుకొంటున్న భాగస్తులు. 31-12-2003 న వారి ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 10,000 | భూమి, భవనాలు | 60,000 |
| చెల్లింపు బిల్లులు | 20,000 | ప్లాంటు, యంత్రాలు | 40,000 |
| రిజర్వు నిధి | 30,000 | సరుకు | 30,000 |
| | | ఋణగ్రస్తులు | 20,000 |
| మూలధనాలు : | | నగదు | 10,000 |
| రాము | 40,000 | బ్యాంకు | 50,000 |
| కృష్ణ | 50,000 | | |
| గోపాల్ | 60,000 | | |
| | 2,10,000 | | 2,10,000 |

పై తేదీన రాము భాగస్వామ్యము నుండి విరమించదలచినాడు. భాగస్తులు క్రింది వాటికి అంగీకరించారు.

(ఎ) స్థిరాస్తులు 10% పెంచుటకు

(బి) సరుకు రూ.25,000 లకు తగ్గించుటకు

(సి) ఋణగ్రస్తులపై 10% రాని బాకీలకై ఏర్పరుచుటకు.

(డి) రూ. 30,000లకు గుడ్‌విల్ ఖాతా తెరుచుటకు.

(ఇ) విరమించే భాగస్తునికివ్వవలసిన దానిలో సగం చెల్లించి మిగిలిన మొత్తం అతని అప్పుఖాతాకు మళ్ళించుటకు.

పై వివరాలకు చిట్టాపద్దులు, ఆవర్జా ఖాతాలు భాగస్తుని విరమణ తరువాత ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంటాయి.

| జవాబు : | చిట్టాపద్దులు | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1. | భూముల, భవనాల ఖాతా | Dr | 6,000 | |
| | ప్లాంటు, యంత్రాల ఖాతా | Dr | 4,000 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 10,000 |
| | (ఆస్తుల విలువ పెంచినందున) | | | |
| 2. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 7,000 | |
| | To సరుకు ఖాతా | | | 5,000 |
| | To రాని బాకీల నిధి ఖాతా | | | 2,000 |
| | (ఆస్తుల విలువ తగ్గించినందున) | | | |
| 3. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 3,000 | |
| | To రాము మూలధనం ఖాతా | | | 1,000 |
| | To కృష్ణమూలధనం ఖాతా | | | 1,000 |
| | To గోపాల్ మూలధనం ఖాతా | | | 1,000 |
| | (లాభనష్టాల సర్దుబాటు ఖాతాలో లాభాన్ని భాగస్తులకు పంచినందున) | | | |
| 4. | రిజర్వు ఖాతా | Dr | 30,000 | |
| | To రాము మూలధనం ఖాతా | | | 10,000 |
| | To కృష్ణ మూలధనం ఖాతా | | | 10,000 |
| | To గోపాల్ మూలధనం ఖాతా | | | 10,000 |
| | (రిజర్వు ఖాతాను భాగస్తులకు పంచినందున) | | | |
| 5. | గుడ్‌విల్ ఖాతా | Dr | 30,000 | |
| | To రాము మూలధనం ఖాతా | | | 10,000 |
| | To కృష్ణ మూలధనం ఖాతా | | | 10,000 |
| | To గోపాల్ మూలధనం ఖాతా | | | 10,000 |
| | (గుడ్‌విల్ ఖాతాను సృష్టించినందున) | | | |
| 6. | రాము మూలధనం ఖాతా | Dr | 30,500 | |
| | To బ్యాంకు ఖాతా | | | 30,500 |
| | ( విరమించే భాగస్తునికివ్వవలసిన మొత్తంలో సగం చెల్లించి నందున) | | | |
| 7. | రాము మూలధనం ఖాతా | Dr | 30,500 | |
| | To రాము అప్పు ఖాతా | | | 30,500 |
| | (విరమించే భాగస్తుని మూలధనం ఖాతాలో నిల్వను అప్పు ఖాతాకు మళ్ళించినందున) | | | |

**లాభనష్టాల సర్దుబాటు ఖాతా**

| Dr | రూ. | | Cr రూ. |
|---|---|---|---|
| To సరుకు ఖాతా | 5,000 | By భూములు, భవనాలు | 6,000 |
| To రాని బాకీల నిధి ఖాతా | 2,000 | By ప్లాంటు, యంత్రాలు | 4,000 |
| To రాము మూలధనం 1000 | | | |
| To కృష్ణ మూలధనం 1000 | | | |
| To గోపాల్ మూలధనం 1000 | 3,000 | | |
| | **10,000** | | **10,000** |

**రాము మూలధనం ఖాతా**

| Dr | రూ. | | Cr రూ. |
|---|---|---|---|
| To బ్యాంకు ఖాతా | 30,500 | By తెచ్చిన నిల్వ | 40,000 |
| రాము అప్పు ఖాతా | 30,500 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 1,000 |
| | | By రిజర్వు ఖాతా | 10,000 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 10,000 |
| | **61,000** | | **61,000** |

**కృష్ణ మూలధనం ఖాతా**

| Dr | రూ. | | Cr రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 71,000 | By తెచ్చిన నిల్వ | 50,000 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 1,000 |
| | | By రిజర్వు ఖాతా | 10,000 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 10,000 |
| | 71,000 | | 71,000 |
| | | By తెచ్చిన నిల్వ | 71,000 |

**గోపాల్ మూలధనం ఖాతా**

| Dr | రూ. | | Cr రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 81,000 | By తెచ్చిన నిల్వ | 60,000 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 1,000 |
| | | By రిజర్వు ఖాతా | 10,000 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 10,000 |
| | 81,000 | | 81,000 |
| | | By తెచ్చిన నిల్వ | 81,000 |

Dr **రాము అప్పు ఖాతా** Cr

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 30,500 | By రాము మూలధనం ఖాతా | 30,500 |
| | 30,500 | | 30,500 |
| | | By తెచ్చిన నిల్వ | 30,500 |

Dr **బ్యాంకు ఖాతా** Cr

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 50,000 | By రాము మూలధనం ఖాతా | 30,500 |
| | | By తేల్చిన నిల్వ | 19,500 |
| | 50,000 | | 50,000 |
| By తెచ్చిన నిల్వ | 19,500 | | |

31-12-2003 నాటి కృష్ణ మరియు గోపాల్ ల ఆస్తి అప్పుల పట్టీ

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | | **రూ.** |
|---|---|---|---|---|
| | | గుడ్‌విల్ | | 30,000 |
| ఋణదాతలు | 10,000 | భూమి, భవనాలు | 60,000 | |
| చెల్లింపు బిల్లులు | 20,000 | Add. పెరుగుదల | 6,000 | 66,000 |
| రాము అప్పు | 30,500 | ప్లాంటు, యంత్రాలు | 40,000 | |
| కృష్ణ మూలధనం | 71,000 | Add.తరుగుదల | 4,000 | 44,000 |
| గోపాల్ మూలధనం | 81,000 | సరుకు | 30,000 | |
| | | Less.తరుగుదల | 5,000 | 25,000 |
| | | ఋణగ్రస్తులు | 20,000 | |
| | | Less. రాని బాకీల నిధి | 2,000 | 18,000 |
| | | నగదు | | 10,000 |
| | | బ్యాంకు | | 19,500 |
| | **2,12,500** | | | **2,12,500** |

ఉదా 4

C, P మరియు S లు $\frac{2}{5}, \frac{3}{10}, \frac{3}{10}$ వాటాలలో పంచుకుంటున్నారు. 31-12-99న వారి ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది.

| Dr | రూ. | | | Cr రూ. |
|---|---|---|---|---|
| మూలధనం | | భవనాలు | | 18,000 |
| C | 16,000 | ప్లాంటు | | 14,000 |
| P | 12,000 | మోటారు కారు | | 4,000 |
| S | 10,000 | సరుకు | | 10,000 |
| రిజర్వు | 5,000 | ఋణగ్రస్తులు | 7,000 | |
| చెల్లింపు హుండీలు | 2,000 | Less: రాని బాకీల నిధి | 1,000 | 6,000 |
| ఋణదాతలు | 8,000 | నగదు | | 1,000 |
| | 53,000 | | | 53,000 |

1-1-2000 న క్రింది షరతుల మీద P విరమిస్తున్నాడు.

1. వ్యాపారపు గుడ్‌విల్ రూ 7,000 విలువ కట్టవలె.
2. సరుకును, భవనాలను 10% పెంచవలె.
3. ప్లాంటును, మోటారు కారును 10% తగ్గించవలె.
4. కార్మికులకు చెల్లించవలసిన గ్రాట్యూటీ బాధ్యత రూ.2,000 ఏర్పాటు చేయవలె.
5. రాని బాకీల నిధి అవసరము లేదు.
6. గుడ్‌విల్ ఖాతా పుస్తకాలలో కొనసాగుకూడదని నిర్ణయించారు.
7. P కి చెల్లించవలసిన మొత్తాన్ని మూడు సమాన సాంవత్సరిక వాయిదాలలో 10% వడ్డీ కలిపి చెల్లించవలె.

ఆవర్జా ఖాతాలు, కొత్త ఆస్తి అప్పుల పట్టీ, రద్దు అయ్యేవరకు P ఖాతా క్రింది విధంగా ఉంటాయి.

**జవాబు**

**లాభనష్టాల సర్దుబాటు ఖాతా**

| Dr | రూ. | | Cr రూ. |
|---|---|---|---|
| To ప్లాంటు ఖాతా | 1,400 | By సరుకు ఖాతా | 1,000 |
| To మోటారు కారు ఖాతా | 400 | By భవనాలు ఖాతా | 1,800 |
| To కార్మిక గ్రాట్యూటీ బాధ్యత | 2,000 | By రాని బాకీల నిధి ఖాతా | 1,000 |
| | 3,800 | | 3,800 |

**గుడ్‌విల్ ఖాతా**

| Dr | రూ. | | Cr రూ. |
|---|---|---|---|
| To C మూలధనం ఖాతా | 2,800 | By C మూలధనం ఖాతా | 4,000 |
| To P మూలధనం ఖాతా | 2,100 | By S మూలధనం ఖాతా | 3,000 |
| To S మూలధనం ఖాతా | 2,100 | | |
| | 7,000 | | 7,000 |

**Dr** **C మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To గుడ్‌విల్ ఖాతా | 4,000 | By తెచ్చిన నిల్వ | 16,000 |
| To తేల్చిన నిల్వ | 16,800 | By రిజర్వు ఖాతా | 2,000 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 2,800 |
| | 20,800 | | 20,800 |
| | | By తెచ్చిన నిల్వ | 16,800 |

**Dr** **P మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To P అప్పు ఖాతా | 15,600 | By తెచ్చిన నిల్వ | 12,000 |
| | | By రిజర్వు ఖాతా | 1,500 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 2,100 |
| | **15,600** | | **15,600** |

**Dr** **S మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To గుడ్‌విల్ ఖాతా | 3,000 | By తెచ్చిన నిల్వ | 10,000 |
| To తేల్చిన నిల్వ | 10,600 | By రిజర్వు ఖాతా | 1,500 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 2,100 |
| | 13,600 | | 13,600 |
| | | By తెచ్చిన నిల్వ | 10,600 |

**1-1-2000 నాటి C మరియు S ఆస్తి అప్పుల పట్టీ**

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| మూలధనం: C | 16,800 | భవనాలు | 18,000 | |
| S | 10,600 | Add.పెరుగుదల | 1,800 | 19,800 |
| P అప్పు ఖాతా | 15,600 | ప్లాంటు | 14,000 | |
| చెల్లింపు హుండీలు | 2,000 | Less.తగ్గుదల | 1,400 | 12,600 |
| ఋణదాతలు | 8,000 | మోటారు కారు | 4,000 | |
| కార్మిక గ్రాట్యూటీ బాధ్యత | 2,000 | Less. తరుగుదల | 400 | 3,600 |
| | | సరుకు | 10,000 | |
| | | Add.పెరుగుదల | 1,000 | 11,000 |
| | | ఋణగ్రస్తులు | | 7,000 |
| | | నగదు | | 1,000 |
| | **55,000** | | | **55,000** |

**P అప్పు ఖాతా**

| Dr | | | | | Cr |
|---|---|---|---|---|---|
| | | రూ. | | | రూ. |
| 31-12-2000 | To నగదు (5200+1560) | 6,760 | 1-1-2000 | By P మూలధనం ఖాతా | 15,600 |
| | To తేల్చిన నిల్వ | 10,400 | 31-12-2000 | By వడ్డీ (10%) | 1,560 |
| | | 17,160 | | | 17,160 |
| 31-12-2001 | To నగదు (5200+1040) | 6,240 | 1-1-2001 | By తెచ్చిన నిల్వ | 10,400 |
| | To తేల్చిన నిల్వ | 5,200 | 31-12-2001 | By వడ్డీ (10%) | 1,040 |
| | | 11,440 | | | 11,440 |
| 31-12-2002 | To నగదు (5200+520) | 5,720 | 1-1-2002 | By తెచ్చిన నిల్వ | 5,200 |
| | | | 31-12-2002 | By వడ్డీ (10%) | 520 |
| | | 5,720 | | | 5,720 |

Note: (1) విరమించిన భాగస్తునికి చెల్లించవలసినది రూ.15,600లు, 3 సమాన వార్షిక వాయిదాలలో వాయిదాకు రూ.5,200 చొప్పున 10% వడ్డీకలిపి చెల్లించవలెను. వడ్డీని బాకీ నిల్వపై లెక్కించవలె.

(2) గుడ్‌విల్ ఖాతాను ముందుగా సృష్టించి, తిరిగి రద్దు చేయవలెను. సృష్టించునపుడు ముగ్గురు భాగస్తుల మూలధన ఖాతాలకు క్రెడిట్ చేయవలెను. రద్దు చేయునప్పుడు మిగిలిన భాగస్తులు C మరియు S లకు మాత్రమే డెబిట్ చేయవలెను.

**ఉదా 5 :** దానయ్య, గోపయ్య మరియు సుబ్బయ్యలు లాభనష్టాలను 2:2:1 నిష్పత్తిలో పంచుకొనే భాగస్తులు. 31-12-2003 న సుబ్బయ్య భాగస్వామ్యము నుండి విరమించుకుంటున్నాడు. ఆ రోజున వారి ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 2,300 | చేతిలో నగదు | 500 |
| సాధారణ రిజర్వు | 2,500 | బ్యాంకులో నగదు | |
| | | | 3,000 |
| లాభనష్టాల ఖాతా | 500 | ఋణగ్రస్తులు | 6,000 |
| మూలధనం : | | సరుకు | 10,000 |
| దానయ్య | 10,000 | భవనాలు | 8,000 |
| గోపయ్య | 8,000 | ఫర్నిచర్ | 2,000 |
| సుబ్బయ్య | 7,200 | గుడ్‌విల్ | 1,000 |
| | 30,500 | | 30,500 |

క్రింది సర్దుబాట్లు చేయవలె.

(ఎ) భవనాలు రూ. 10,000 లకు తిరిగి విలువ కట్టవలె. సరుకు విలువ రూ. 9,000 గా భావించాలి

(బి) రూ.400 రాని బాకీల నిధి ఏర్పాటు చేయవలె

(సి) ఫర్నిచర్ రూ.1,800 లకు తిరిగి విలువ కట్టవలె.

(డి) గుడ్‌విల్ ఖాతా పూర్తిగా రద్దు చేయవలె.

(ఇ) ఋణదాతలకు పూర్తి పరిష్కారంగా రూ.2,000 మాత్రమే చెల్లించటానికి అంగీకారమైనది.

(ఎఫ్) బ్యాంకులో నగదుని సుబ్బయ్యకి చెల్లించి ఇంకనూ అతనికి చెల్లించవలసిన మొత్తాన్ని అతని అప్పు ఖాతాకు మళ్ళించవలె.

పై వ్యవహారాలకు చిట్టా పద్దులు, ఆవర్జా ఖాతాలు మరియు భాగస్తుని విరమణ తరువాత ఆస్తి, అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంటాయి.

| జవాబు : | చిట్టావద్దులు | | రూ. | రూ |
|---|---|---|---|---|
| 1. | భవనాల ఖాతా | Dr | 2,000 | |
| | ఋణదాతల ఖాతా | Dr | 300 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 2,300 |
| | (భవనాల విలువ పెంచడానికి మరియు ఋణదాతలను తగ్గించడానికి ) | | | |
| 2. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 1,600 | |
| | To సరుకు ఖాతా | | | 1,000 |
| | To రాని బాకీల నిధి ఖాతా | | | 400 |
| | To ఫర్నిచర్ ఖాతా | | | 200 |
| | (ఆస్తుల విలువ తగ్గించినందున) | | | |
| 3. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 700 | |
| | To దానయ్య మూలధనం ఖాతా | | | 280 |
| | To గోపయ్య మూలధనం ఖాతా | | | 280 |
| | To సుబ్బయ్య మూలధనం ఖాతా | | | 140 |
| | (లాభనష్టాల సర్దుబాటు ఖాతాలో లాభాన్ని భాగస్తులకు పంచినందున) | | | |
| 4. | సాధారణ రిజర్వు ఖాతా | Dr | 2,500 | |
| | To దానయ్య మూలధనం ఖాతా | | | 1,000 |
| | To గోపయ్య మూలధనం ఖాతా | | | 1,000 |
| | To సుబ్బయ్య మూలధనం ఖాతా | | | 500 |
| | (సాధారణ రిజర్వును భాగస్తులకు పంచినందున) | | | |
| 5. | లాభనష్టాల ఖాతా | Dr | 500 | |
| | To దానయ్య మూలధనం ఖాతా | | | 200 |
| | To గోపయ్య మూలధనం ఖాతా | | | 200 |
| | To సుబ్బయ్య మూలధనం ఖాతా | | | 100 |
| | (లాభ నష్టాల ఖాతాను భాగస్తులకు పంచినందున) | | | |
| 6. | దానయ్య మూలధనం ఖాతా | Dr | 400 | |
| | గోపయ్య మూలధనం ఖాతా | Dr | 400 | |
| | సుబ్బయ్య మూలధనం ఖాతా | Dr | 200 | |
| | To గుడ్‌విల్ ఖాతా | | | 1,000 |
| | (గుడ్‌విల్ ఖాతాను రద్దు చేసినందున) | | | |

| | | | |
|---|---|---|---|
| 7. | సుబ్బయ్య మూలధనం ఖాతా Dr | 3,000 | |
| | To బ్యాంకు ఖాతా | | 3,000 |
| | (బ్యాంకులో ఉన్న నగదు సుబ్బయ్య కు చెల్లించినందున) | | |
| 8. | సుబ్బయ్య మూలధనం ఖాతా Dr | 4,740 | |
| | To సుబ్బయ్య అప్పు ఖాతా | | 4,740 |
| | (మూలధనం ఖాతాను అప్పు ఖాతాకు మళ్ళించినందున) | | |

**Dr లాభనష్టాల సర్దుబాటు ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To సరుకు ఖాతా | 1,000 | By భవనాల ఖాతా | 2,000 |
| To రాని బాకీల నిధి ఖాతా | 400 | By ఋణదాతల ఖాతా | 300 |
| To ఫర్నిచర్ ఖాతా | 200 | | |
| To దానయ్య మూలధనం 280 | | | |
| To గోపయ్య మూలధనం 280 | | | |
| To సుబ్బయ్య మూలధనం 140 | 700 | | |
| | **2,300** | | **2,300** |

**Dr దానయ్య మూలధనం ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To గుడ్‌విల్ ఖాతా | 400 | By తెచ్చిన నిల్వ | 10,000 |
| To తేల్చిన నిల్వ | 11,080 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 280 |
| | | By రిజర్వు ఖాతా | 1,000 |
| | | By లాభనష్టాల ఖాతా | 200 |
| | 11,480 | | 11,480 |
| | | By తెచ్చిన నిల్వ | 11,480 |

**Dr గోపయ్య మూలధనం ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To గుడ్‌విల్ ఖాతా | 400 | By తెచ్చిన నిల్వ | 8,000 |
| To తేల్చిన నిల్వ | 9,080 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 280 |
| | | By రిజర్వు ఖాతా | 1,000 |
| | | By లాభనష్టాల ఖాతా | 200 |
| | 9,480 | | 9,480 |
| | | By తెచ్చిన నిల్వ | 9,080 |

| Dr | సుబ్బయ్య మూలధనం ఖాతా | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To గుడ్‌విల్ ఖాతా | 200 | By తెచ్చిన నిల్వ | 7,200 |
| To బ్యాంకు ఖాతా | 3,000 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 140 |
| To సుబ్బయ్య అప్పు ఖాతా | 4,740 | By రిజర్వు ఖాతా | 500 |
| | | By లాభనష్టాల ఖాతా | 100 |
| | 7,940 | | 7,940 |

| Dr | సుబ్బయ్య అప్పు ఖాతా | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To తేల్చిన నిల్వ | 4,740 | By సుబ్బయ్య మూలధనం ఖాతా | 4,740 |
| | 4,740 | | 4,740 |
| | | By తెచ్చిన నిల్వ | 4,740 |

31-12-2003 న దానయ్య మరియు గోపయ్యల ఆస్తి అప్పుల పట్టీ

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| ఋణదాతలు(2300-300) | 2,000 | చేతిలో నగదు | | 500 |
| | | ఋణగ్రస్తులు | 6,000 | |
| | | Less.రానిబాకీల నిధి | 400 | 5,600 |
| సుబ్బయ్య అప్పు | 4,740 | సరుకు | 10,000 | |
| దానయ్య మూలధనం | 11,080 | Less.తరుగుదల | 1,000 | 9,000 |
| గోపయ్య మూలధనం | 9,080 | భవనాలు | 8,000 | |
| | | Add: పెరుగుదల | 2,000 | 10,000 |
| | | ఫర్నిచర్ | 2,000 | |
| | | Less. తరుగుదల | 200 | 1,800 |
| | **26,900** | | | **26,900** |

ఉదా 6 : A, B మరియు C లు మూలధనాల నిష్పత్తిలో లాభనష్టాలు పంచుకుంటున్నారు. 31-12-2003న వారి ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది.

| అప్పులు | | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|---|
| ఋణదాతలు | | 6,900 | నగదు | | 5,500 |
| మూలధనాలు : | | | ఋణగ్రస్తులు | 5,000 | |
| A | 20,000 | | Less.రాని బాకీల నిధి | 100 | 4,900 |
| B | 15,000 | | సరుకు | | 8,000 |
| C | 10,000 | 45,000 | ప్లాంటు | | 8,500 |
| | | | భవనాలు | | 25,000 |
| | | 51,900 | | | 51,900 |

పై తేదీన క్రింది షరతులకు లోబడి B వ్యాపారం నుండి విరమిస్తున్నాడు.

(1) సరుకు 6% తగ్గించవలె. రాని బాకీల నిధి 5% ఏర్పాటు చేయవలె.

(2) భవనాల విలువ 20% పెంచవలె.

(3) వెచ్చించ వలసిన(Legal) ఖర్చులకు రూ. 770 లు ఏర్పాటు చేయవలె.

(4) వ్యాపారపు గుడ్‌విల్ రూ 10,800లుగా విలువ కట్టి, అందులో B వాటాను A మరియు C ల మూలధన ఖాతాలలో సర్దుబాటు చేయవలె. A మరియు C లు భవిష్యత్ లాభాలను 5:3 నిష్పత్తిలో పంచుకుంటారు.

(5) కొత్త సంస్థ మొత్తం మూలధనం రూ. 28,000లు ఉంచి దానిని A మరియు C లు 5:3 నిష్పత్తిలో కలిగి వుండే విధంగా నగదులో సర్దుబాటు చేయవలెను.

పై వివరాలకు చిట్టాపద్దులు, ఆవర్జా ఖాతాలు మరియు A మరియు C ల ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంటాయి.

**జవాబు:**

సంస్థ గుడ్‌విల్ = 10,800

అందులో B వాటా = 10800 × 3/9 = 3,600

B వాటా గుడ్‌విల్‌ను B మూలధనం ఖాతాకు క్రెడిట్ చేసి Gaining Ratio లో A మరియు C ల మూలధనం ఖాతాలకు డెబిట్ చేయవలెనను.

Gaining Ratio= కొత్త వాటా - పాత వాటా

A, B మరియు C ల నిష్పత్తి = 4: 3:2 లేక $\frac{4}{9}:\frac{3}{9}:\frac{2}{9}$

A మరియు C ల నిష్పత్తి = 5:3 లేక $\frac{5}{8}:\frac{3}{8}$

A's Gain = $\frac{5}{8}:\frac{4}{9} = \frac{45-32}{72} = \frac{13}{72}$

C's Gain = $\frac{3}{8}-\frac{2}{9} = \frac{27-16}{72} = \frac{11}{72}$

A, C ల Gaining Ratio = 13:11

భాగస్తుల మూలధనాలను కనుగొనుట:

కొత్త సంస్థ మొత్తం మూలధనం = 28,000

A వాటా = 28,000 × 5/8 = 17,500

C వాటా = 28,000 × 3/8 = 10,500

చిట్టాపద్దులు

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 1,400 | |
| | To సరుకు ఖాతా | | | 480 |
| | To రాని బాకీల నిధి ఖాతా | | | 150 |
| | To చెల్లించవలసిన లీగల్ ఖర్చుల ఖాతా | | | 770 |
| | (ఆస్తుల విలువ తగ్గించినందున) | | | |
| 2. | భవనాల ఖాతా | Dr | 5,000 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 5,000 |
| | (భవనా విలువ పెంచినందున) | | | |
| 3. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 3,600 | |
| | To A మూలధనం ఖాతా | | | 1,600 |
| | To B మూలధనం ఖాతా | | | 1,200 |
| | To C మూలధనం ఖాతా | | | 800 |
| | (లాభనష్టాల సర్దుబాటు ఖాతాలో వచ్చిన లాభాన్ని భాగస్తులకు పంచినందున) | | | |
| 4. | A మూలధనం ఖాతా | Dr | 1,950 | |
| | C మూలధనం ఖాతా | Dr | 1,650 | |
| | To B మూలధనం ఖాతా | | | 3,600 |
| | (B వాటా గుడ్‌విల్‌ను B ఖాతాకు క్రెడిట్ చేసి A,C ల ఖాతాకు డెబిట్ చేసినందున) | | | |
| 5. | B మూలధనం ఖాతా | Dr | 19,800 | |
| | To B అప్పు ఖాతా | | | 19,800 |
| | (B మూలధనంఖాతా నిల్వను అతని అప్పు ఖాతాకు మళ్ళించినందున) | | | |
| 6. | నగదు ఖాతా | Dr | 1,350 | |
| | To C మూలధనం ఖాతా | | | 1,350 |
| | (C తన వాటాకు తక్కువగా ఉన్న మూలధనాన్ని నగదుగా తెచ్చినందున) | | | |
| 7. | A మూలధనం ఖాతా | | 2,150 | |
| | To నగదు ఖాతా | | | 2,150 |
| | (A కి వాటా కంటే ఎక్కువగా ఉన్న మూలధనాన్ని నగదుగా చెల్లించినందున) | | | |

**లాభనష్టాల సర్దుబాటు ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To సరుకు ఖాతా | 480 | By భవనాల ఖాతా | 5,000 |
| To రాని బాకీల నిధి ఖాతా | 150 | | |
| To చెల్లించవలసిన లీగల్ ఖర్చుల ఖాతా | 770 | | |
| To A మూలధనం ఖాతా 1600 | | | |
| To B మూలధనం ఖాతా 1200 | | | |
| To C మూలధనం ఖాతా 800 | 3,600 | | |
| | **5,000** | | **5,000** |

**A మూలధనం ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To B మూలధనం ఖాతా | 1,950 | By తెచ్చిన నిల్వ | 20,000 |
| To నగదు ఖాతా | 2,150 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 1,600 |
| To తేల్చిన నిల్వ | 17,500 | | |
| | 21,600 | | 21,600 |
| | | By తెచ్చిన నిల్వ | 17,500 |

**B మూలధనం ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To B అప్పు ఖాతా | 19,800 | By తెచ్చిన నిల్వ | 15,000 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 1,200 |
| | | By A మూలధనం ఖాతా | 1,950 |
| | | By C మూలధనం ఖాతా | 1,650 |
| | 19,800 | | 19,800 |

**C మూలధనం ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To B మూలధనం ఖాతా | 1,650 | By తెచ్చిన నిల్వ | 10,000 |
| To తేల్చిన నిల్వ | 10,500 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 800 |
| | | By నగదు ఖాతా | 1,350 |
| | 12,150 | | 12,150 |

**Dr** **నగదు ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 5,500 | By A మూలధనం ఖాతా | 2,150 |
| To C మూలధనం ఖాతా | 1,350 | By తేల్చిన నిల్వ | 4,700 |
| | 6,850 | | 6,850 |
| To తెచ్చిన నిల్వ | 4,700 | | |

**Dr** **B అప్పుఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 19,800 | By B మూలధనం ఖాతా | 19,800 |
| | 19,800 | | 19,800 |
| | | By తెచ్చిన నిల్వ | 19,800 |

31-12-2003 నాటి **A** మరియు **C** ల ఆస్తి అప్పుల పట్టీ

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 6,900 | నగదు | | 4,700 |
| B అప్పు | 19,800 | ఋణగ్రస్తులు | 5,000 | |
| చెల్లించవలసిన లీగల్ ఖర్చులు | 770 | Less.రాని బాకీల నిధి | 250 | 4,750 |
| A మూలధనం | 17,500 | సరుకు | 8,000 | |
| B మూలధనం | 10,500 | Less.తరుగుదల | 480 | 7,520 |
| | | ప్లాంటు | | 8,500 |
| | | భవనాలు | 25,000 | |
| | | Add.పెరుగుదల | 5,000 | 30,000 |
| | **55,470** | | | **55,470** |

ఉదా 7 : 4:3:2 నిష్పత్తిలో లాభనష్టాలు పంచుకొనే X, Y మరియు Z ల ఆస్తి అప్పుల పట్టీ 31-12-2003 న క్రింది విధంగా ఉంది.

Dr. Cr.

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | | **రూ.** |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 4,140 | నగదు | | 3,300 |
| మూలధనం: | | ఋణగ్రస్తులు | 3,045 | |
| | | Less.రాని బాకీల నిధి | 105 | 2,940 |
| X | 12,000 | సరుకు | | 4,800 |
| Y | 9,000 | ప్లాంటు | | 5,100 |
| Z | 6,000 | భవనాలు | | 15,000 |
| | **31,140** | | | **31,140** |

Y ఆ రోజున భాగస్వామ్యము నుండి విరమిస్తున్నాడు. పుస్తకాలలో క్రింది సర్దుబాట్లు చేయడానికి ఒప్పందం అయ్యింది.

1. భూమి, భవనాలు విలువ 10%, సరుకు విలువ 20% పెంచవలె.
2. రాని బాకీల నిధి అవసరము లేదు.
3. గతంలో Y ఖాతా రూ840 చేత పొరపాటున క్రెడిట్ చేయబడి X ఖాతాకు 420 చేత Z ఖాతాకు 390 చేత పొరపాటున డెబిట్ చేయబడ్డాయి. ఆ తప్పులను ఇప్పుడు సవరించవలె.
4. వ్యాపారపు గుడ్‌విల్ రూ 5400 లకు విలువ కట్టి అందులో Y వాటాను X మరియు Z ల ఖాతాకు డెబిట్ చేయవలె. X, Z లు ఇక మీదట లాభనష్టాలను 2:1 లో పంచుకుంటారు.

కొత్త సంస్థ మొత్తం మూలధనం X మరియు Z ల మధ్య 2:1 నిష్పత్తిలో ఉంచవలె. అందుకు అవసరమైన సర్దుబాట్లు నగదుగా చేయవలె.

పై వ్యవహారాలకు చిట్టాపద్దులు, ఆవర్జా ఖాతాలు మరియు కొత్త ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంటుంది.

జవాబు: చిట్టాపద్దులు

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1. | భూమి, భవనాల ఖాతా | Dr | 1,500 | |
| | సరుకు ఖాతా | Dr | 960 | |
| | రాని బాకీల నిధి ఖాతా | Dr | 105 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 2,565 |
| | (ఆస్తుల విలువ పెంచినందున) | | | |
| 2. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 2,565 | |
| | To X మూలధనం ఖాతా | | | 1,140 |
| | To Y మూలధనం ఖాతా | | | 855 |
| | To Z మూలధనం ఖాతా | | | 570 |
| | (లాభనష్టాల సర్దుబాటు ఖాతాలోని లాభాన్ని భాగస్తులకు పంచినందున) | | | |
| 3. | Y మూలధనం ఖాతా | Dr | 810 | |
| | To X మూలధనం ఖాతా | | | 420 |
| | To Z మూలధనం ఖాతా | | | 390 |
| | ( గతంలో చేసిన అప్పును సవరించడానికి) | | | |
| 4. | X మూలధనం ఖాతా | Dr | 1,200 | |
| | Z మూలధనం ఖాతా | Dr | 6000 | |
| | To Y మూలధనం ఖాతా | | | 1,800 |
| | (Y వాటా గుడ్‌విల్‌ను అతని ఖాతాకు క్రెడిట్ చేసి X మరియు Z ఖాతాలకు డెబిట్ చేసినందున) | | | |
| 5. | Y మూలధనం ఖాతా | Dr | 10,845 | |
| | To Y అప్పు ఖాతా | | | 10,845 |
| | (Y మూలధనం ఖాతా నిల్వను అతని అప్పు ఖాతాకు మళ్ళించినందున) | | | |

| | | | |
|---|---|---|---|
| 6. | నగదు ఖాతా Dr | 120 | |
| | To X మూలధనం ఖాతా | | 120 |
| | (X తన వాటాకు తగ్గిన మూలధనం తెచ్చినందున) | | |
| 7. | Z మూలధనం ఖాతా Dr | 120 | |
| | To నగదు ఖాతా | | 120 |
| | (Z మూలధనం ఖాతాలో ఎక్కువగా ఉన్న మొత్తం చెల్లించినందున) | | |

**Dr లాభనష్టాల సర్దుబాటు ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To X మూలధనం ఖాతా | 1,140 | By భూమి, భవనాల ఖాతా | 1,500 |
| To Y మూలధనం ఖాతా | 855 | By సరుకు ఖాతా | 960 |
| To Z మూలధనం ఖాతా | 570 | By రాని బాకీల నిధి ఖాతా | 105 |
| | 2,565 | | 2,565 |

**Dr X మూలధనం ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To Y మూలధనం ఖాతా | 1,200 | By తెచ్చిన నిల్వ | 12,000 |
| To తేల్చిన నిల్వ | 12,480 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 1,140 |
| | | By Y మూలధనం ఖాతా | 420 |
| | | By నగదు ఖాతా | 120 |
| | 13,680 | | 13,680 |
| | | By తెచ్చిన నిల్వ | 12,480 |

**Dr Y మూలధనం ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To X మూలధనం ఖాతా | 420 | By తెచ్చిన నిల్వ | 9,000 |
| To Z మూలధనం ఖాతా | 390 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 855 |
| To Y అప్పు ఖాతా | 10,845 | By X మూలధనం ఖాతా | 1,200 |
| | | By Z మూలధనం ఖాతా | 600 |
| | 11,655 | | 11,655 |

**Dr** **Z మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To Y మూలధనం ఖాతా | 600 | By తెచ్చిన నిల్వ | 6,000 |
| To నగదు ఖాతా | 120 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 570 |
| To తేల్చిన నిల్వ | 6,240 | By Y మూలధనం ఖాతా | 390 |
| | 6,960 | | 6,960 |
| | | By తెచ్చిన నిల్వ | 6,240 |

**Dr** **Y అప్పుఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 10,845 | By Y మూలధనం ఖాతా | 10,845 |
| | 10,845 | | 10,845 |
| | | By తెచ్చిన నిల్వ | 10,845 |

**Dr** **నగదు ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 3,300 | By Z మూలధనం ఖాతా | 120 |
| To X మూలధనం ఖాతా | 120 | By తేల్చిన నిల్వ | 3,300 |
| | 3,420 | | 3,420 |
| To తెచ్చిన నిల్వ | 3,300 | | |

**31-12-2003 నాటి X మరియు Z ల ఆస్తి అప్పుల పట్టీ**

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 4,140 | నగదు | | 3,300 |
| Y అప్పు | 10,845 | ఋణగ్రస్తులు | | 3,045 |
| X మూలధనం | 12,480 | సరుకు | 4,800 | |
| Z మూలధనం | 6,240 | Add.పెరుగుదల | 960 | 5,760 |
| | | ప్లాంటు | | 5,100 |
| | | భవనాలు | 15,000 | |
| | | Add.పెరుగుదల | 1,500 | 16,500 |
| | **33,705** | | | **33,705** |

**Note:** క్రొత్త సంస్థ మొత్తం మూలధనం రూ.18,720

X మూలధనం = 18,720 × 2/3 = 12,480

Z మూలధనం = 18,720 ×1/3 = 6,240

| | | X మూలధనం | | Z మూలధనం |
|---|---|---|---|---|
| | | 12,000 | | 6,000 |
| | | 1,140 | | 570 |
| | | 420 | | 390 |
| | | 13,560 | | 6,960 |
| | - | 1,200 | | 600 |
| | | 12,360 | | 6,360 |
| X తేవలసిన నగదు | + | 120 | | |
| Z కి చెల్లించవలసిన నగదు | | | - | 120 |
| | | 12,480 | | 6,240 |

ఉదా 8 : A, B మరియు C లు లాభనష్టాలను 3:2:1 నిష్పత్తిలో పంచుకుంటున్నారు. 31-12-2003న వారి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది.

Dr. Cr.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 10,000 | నగదు | 3,000 |
| బ్యాంకు ఓవర్ డ్రాఫ్టు | 4,000 | పేటెంట్లు | 2,000 |
| మూలధనం: | | వసూలు హుండీలు | 6,000 |
| A | 15,000 | సరుకు | 9,000 |
| B | 10,000 | ఋణగ్రస్తులు | 10,000 |
| C | 5,000 | ప్లాంటు, యంత్రాలు | 14,000 |
| | **44,000** | | **44,000** |

1-1-2004 న A వ్యాపారం నుండి క్రింది షరతుల మీద విరమిస్తున్నాడు.

1. B పేటెంట్లను రూ 2500 కు తీసుకుంటాడు.
2. రానిబాకీల నిధి 5% ఏర్పరిచి, ప్లాంటు, యంత్రాలను రూ 2,400 చే పెంచవలె.
3. గడచిన 4 సంవత్సరాల మొత్తం లాభంలో 2 1/2 సంవత్సరాలు సగటు కొనుగోలును వ్యాపారపు గుడ్‌విల్‌గా పరిగణించవలె. గత 4 సంవత్సరాల లాభాలు వరుసగా 2000 రూ 11,400, 2001 రూ15,000, 2002 రూ 13,000, 2003 రూ 17,000

పై వ్యవహారాలకు చిట్టా పద్దులు, ఆవర్జా ఖాతాలు, క్రొత్త ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంటాయి.

**జవాబు:**

గుడ్‌విల్: గత 4 సంవత్సరాల లాభం = 11,400+15,000+13,000+17,000 = 56,400

1 సంవత్సరపు సగటు లాభం = 56,400/4 = 14,100

గుడ్‌విల్ = 2 1/2 సంవత్సరాల సగటు లాభం

14,100 × 2 1/2 = 14,1000 × 5/2 = 35,250

చిట్టాపద్దులు

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1. | పేటెంట్ల ఖాతా | Dr | 500 | |
| | ప్లాంటు, యంత్రాల ఖాతా | Dr | 2,400 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 2,900 |
| | (ఆస్తుల విలువ పెంచినందున) | | | |
| 2. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 500 | |
| | To రాని బాకీల నిధి ఖాతా | | | 500 |
| | (రాని బాకీల నిధి ఏర్పాటు చేసినందున) | | | |
| 3. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 2,400 | |
| | To A మూలధనం ఖాతా | | | 1,200 |
| | To B మూలధనం ఖాతా | | | 800 |
| | To C మూలధనం ఖాతా | | | 400 |
| | (లాభనష్టాల సర్దుబాటు ఖాతా లాభాన్ని భాగస్తులకు పంచినందున) | | | |
| 4. | గుడ్‌విల్ ఖాతా | Dr | 35,250 | |
| | To A మూలధనం ఖాతా | | | 17,625 |
| | To B మూలధనం ఖాతా | | | 11,750 |
| | To C మూలధనం ఖాతా | | | 5,875 |
| | (గుడ్‌విల్ ఖాతా సృష్టించినందున) | | | |
| 5. | B మూలధనం ఖాతా | Dr | 2,500 | |
| | To పేటెంట్ల ఖాతా | | | 2,500 |
| | (B పేటెంట్లను తీసుకున్నందు వలన) | | | |
| 6. | A మూలధనం ఖాతా | | 33,825 | |
| | To A అప్పు ఖాతా | | | 33,825 |
| | (A మూలధనం ఖాతాలోని నిల్వను అప్పుఖాతాకు మళ్ళించినందున) | | | |

**Dr లాభనష్టాల సర్దుబాటు ఖాతా Cr**

| | | | |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To రాని బాకీల నిధి ఖాతా | 500 | By పేటెంట్లు ఖాతా | 500 |
| To A మూలధనం 1200 | | By ప్లాంటు, యంత్రాలు | 2,400 |
| To B మూలధనం 800 | | | |
| To C మూలధనం 400 | 2,400 | | |
| | 2,900 | | 2,900 |

**Dr A మూలధనం ఖాతా Cr**

| | | | |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| A అప్పు ఖాతా | 33,825 | By తెచ్చిన నిల్వ | 15,000 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 1,200 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 17,625 |
| | **33,825** | | **33,825** |

**Dr B మూలధనం ఖాతా Cr**

| | | | |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To పేటెంట్ల ఖాతా | 2,500 | By తెచ్చిన నిల్వ | 10,000 |
| To తేల్చిన నిల్వ | 20,050 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 800 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 11,750 |
| | 22,550 | | 22,550 |
| | | By తెచ్చిన నిల్వ | 20,050 |

**Dr C మూలధనం ఖాతా Cr**

| | | | |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To తేల్చిన నిల్వ | 11,275 | By తెచ్చిన నిల్వ | 5,000 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 400 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 5,875 |
| | 11,275 | | 11,275 |
| | | By తెచ్చిన నిల్వ | 11,275 |

**A అప్పుఖాతా**

| Dr | రూ. | | Cr రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 33,825 | By A మూలధనం ఖాతా | 33,825 |
| | 33,825 | | 33,825 |
| | | By తెచ్చిన నిల్వ | 33,825 |

**1-1-2004 నాటి B మరియు C ల ఆస్తి అప్పుల పట్టీ**

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 10,000 | నగదు | | 3,000 |
| బ్యాంకు ఓవర్ డ్రాఫ్టు | 4,000 | వసూలు హుండీలు | | 6,000 |
| A అప్పు | 33,825 | సరుకు | | 9,000 |
| B మూలధనం | 20,050 | ఋణగ్రస్తులు | 10,000 | |
| C మూలధనం | 11,275 | Less.రాని బాకీల నిధి | 500 | 9,500 |
| | | ప్లాంటు, యంత్రాలు | 14,000 | |
| | | Add.పెరుగుదల | 2,400 | 16,400 |
| | | గుడ్‌విల్ | | 35,250 |
| | **79,150** | | | **79,150** |

ఉదా.9 : A, B మరియు C లు సమాన భాగస్తులు. వారి ఆస్తి అప్పుల పట్టీ 31-12-2002 న క్రింది విధంగా ఉంది.

| **అప్పులు** | **రూ.** | **ఆస్తులు** | | **రూ.** |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 12,900 | నగదు | | 1,000 |
| రిజర్వు | 4,000 | బ్యాంకు | | 4,000 |
| పెట్టుబడి మార్పుల నిధి | 1,200 | ఋణగ్రస్తులు | 10,000 | |
| మూలధనం: | | Less. రాని బాకీల నిధి | 800 | 9,200 |
| A | 30,000 | సరుకు | | 10,000 |
| B | 20,000 | పెట్టుబడులు(ఖరీదు) | | 5,000 |
| C | 20,000 | భూమి, భవనాలు | | 40,000 |
| | | గుడ్‌విల్ | | 18,900 |
| | **88,100** | | | **88,100** |

31-3-2003 న C విరమిస్తున్నాడు. C కి చెల్లించవలసిన మొత్తాన్ని కనుగొనుటకు క్రింది సర్దుబాట్లు చేయవలె.

1. భూమి, భవనాలు రూ 50,000 లకు విలువ కట్టవలె.
2. పెట్టుబడి మార్పుల నిధి 500 కు తగ్గించవలె.
3. రాని బాకీల నిధి అవసరము లేదు.
4. సరుకు విలువ రూ 9,400 కు విలువ కట్టవలె.
5. గత 5 సంవత్సరాల సగటు లాభాన్ని వ్యాపారపు గుడ్‌విల్‌గా పరిగణించాలి.
6. విరమించే తేదీ వరకు వచ్చిన C వాటా లాభాన్ని గత 3 సంవత్సరాల సగటు లాభం ఆధారంగా లెక్కించవలె.
7. గత 5 సంవత్సరాల లాభాలు ఇలా ఉన్నాయి.

1998-11,500; 1999-14,000; 2000-9,000; 2001-8,000; 2002-10,000.

చిట్టా పద్దులు, ఆవర్జా ఖాతాలు, క్రొత్త ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంటాయి.

జవాబు : గుడ్‌విల్ లెక్కించుట

గుడ్‌విల్ : గత 5 సంవత్సరాల సగటు లాభం

5 సంవత్సరాల మొత్తం లాభం = 11,500+14,000+9,000+8,000+10,000

= 52,500

సగుటు లాభం = 52,500 / 5 = 10,500

గుడ్‌విల్ = 10,500

ఆస్తి అప్పుల పట్టీలో 18,900 గుడ్‌విల్ ఉన్నది. గుడ్‌విల్ రూ.10,500 ఉంటే చాలు. అందుచేత రూ8,400 రద్దు చేయవలెను.

ఆస్తి అప్పుల పట్టీ తేది 31-12-2002 కాని C విరమించిన తేది 31-3-2003. అనగా ఆస్తి అప్పుల పట్టీ తయారు చేసిన తరువాత 3 నెలలకు C విరమించినాడు. ఈ 3 నెలల కాలానికి C వాటా లాభాన్ని కనుగొనవలె.

గత మూడు సంవత్సరాల మొత్తం లాభం = 9,000+8,000+10,000 = 27,000

గత మూడు సంవత్సరాల సగటు లాభం = 27,000 /3 = 9,000

విరమించుకొనే తేది వరకు C వాటా లాభం = 9,000 × 3/12 × 1/3 = రూ. 750.

చిట్టాపద్దులు

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1. | భూమి, భవనాల ఖాతా | Dr | 10,000 | |
| | పెట్టుబడుల మార్పు ఖాతా | Dr | 700 | |
| | రాని బాకీల నిధి ఖాతా | Dr | 800 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 11,500 |
| | (ఆస్తుల విలువ పెంచినందున) | | | |
| 2. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 600 | |
| | To సరుకు ఖాతా | | | 600 |
| | (సరుకు విలువ తగ్గించినందున) | | | |
| 3. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 10,900 | |
| | To A మూలధనం ఖాతా | | | 3,633 |
| | To B మూలధనం ఖాతా | | | 3.633 |
| | To C మూలధనం ఖాతా | | | 3,634 |
| | (లాభనష్టాల సర్దుబాటు ఖాతా లాభాన్ని పంచినందున) | | | |
| 4. | రిజర్వు ఖాతా | Dr | 4,000 | |
| | To A మూలధనం ఖాతా | | | 1,333 |
| | To B మూలధనం ఖాతా | | | 1,333 |
| | To C మూలధనం ఖాతా | | | 1,334 |
| | (రిజర్వును పంచినందున) | | | |

| | | | | |
|---|---|---|---|---|
| 5. | A మూలధనం ఖాతా | Dr | 2,800 | |
| | B మూలధనం ఖాతా | Dr | 2,800 | |
| | C మూలధనం ఖాతా | Dr | 2,800 | |
| | To గుడ్‌విల్ ఖాతా | | | 8,400 |
| | (గుడ్‌విల్ ఖాతాలో రూ 8,400 రద్దు చేసినందున) | | | |
| 6. | లాభనష్టాల అనామత్ ఖాతా | Dr | 750 | |
| | To C మూలధనం ఖాతా | | | 750 |
| | (2003 లో 3 నెలల లాభంలో వాటా పంచినందున) | | | |
| 7. | C మూలధనం ఖాతా | Dr | 22,918 | |
| | To C అప్పు ఖాతా | | | 22,918 |
| | (C మూలధనం ఖాతాను అతని అప్పుఖాతాకు మళ్ళించినందున) | | | |

**Dr** **లాభనష్టాల సర్దుబాటు ఖాతా** **Cr**

| | | రూ. | | రూ. |
|---|---|---|---|---|
| To సరుకు ఖాతా | | 600 | By భూమి, భవనాల ఖాతా | 10,000 |
| To A మూలధనం ఖాతా | 3633 | | By పెట్టుబడుల మార్పు నిధి ఖాతా | 700 |
| To B మూలధనం ఖాతా | 3633 | | By రాని బాకీల నిధి | 800 |
| To C మూలధనం ఖాతా | 3634 | 10,900 | | |
| | | 11,500 | | 11,500 |

**Dr** **A మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To గుడ్‌విల్ ఖాతా | 2,800 | By తెచ్చిన నిల్వ | 30,000 |
| To తేల్చిన నిల్వ | 32,166 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 3,633 |
| | | By రిజర్వు ఖాతా | 1,333 |
| | 34,966 | | 34,966 |
| | | By తెచ్చిన నిల్వ | 32,166 |

**Dr** **B మూలధనం ఖాతా** **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To గుడ్‌విల్ ఖాతా | 2,800 | By తెచ్చిన నిల్వ | 20,000 |
| To తేల్చిన నిల్వ | 22,166 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 3,633 |
| | | By రిజర్వు ఖాతా | 1,333 |
| | 24,966 | | 24,966 |
| | | By తెచ్చిన నిల్వ | 22,166 |

**C మూలధనం ఖాతా**

| Dr | రూ. | Cr | రూ. |
|---|---|---|---|
| To గుడ్‌విల్ ఖాతా | 2,800 | By తెచ్చిన నిల్వ | 20,000 |
| To C అప్పు ఖాతా | 22,918 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 3,634 |
| | | By రిజర్వు ఖాతా | 1,334 |
| | | By లాభనష్టాల అనామత్ ఖాతా | 750 |
| | 25,718 | | 25,718 |

**C అప్పుఖాతా**

| Dr | రూ. | Cr | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 22,918 | By C మూలధనం ఖాతా | 22,918 |
| | 22,918 | | 22,918 |
| | | By తెచ్చిన నిల్వ | 22,918 |

**31-3-2003 నాటి A మరియు B ల ఆస్తి అప్పుల పట్టీ**

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 12,900 | నగదు | | 1,000 |
| C అప్పు | 22,918 | బ్యాంకు | | 4,000 |
| పెట్టుబడి మార్పు నిధి | 500 | ఋణగ్రస్తులు | | 10,000 |
| మూలధనం: A | 32,166 | సరుకు | 10,000 | |
| B | 22,166 | Less.తరుగుదల | 600 | 9,400 |
| | | పెట్టుబడు | | 5,000 |
| | | భూమి, భవనాలు | 40,000 | |
| | | Add.పెరుగుదల | 10,000 | 50,000 |
| | | గుడ్‌విల్ | | 10,500 |
| | | లాభనష్టాల అనామత్ ఖాతా | | 750 |
| | **90,650** | | | **90,650** |

ఉదా 10 : P, Q మరియు R లు సమాన భాగస్తులు 31-12-2003న వారి ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 11,000 | నగదు | | 3,000 |
| కరెంటు ఖాతాలు: P | 2,000 | R కరెంటు ఖాతా | | 2,500 |
| Q | 3,000 | వసూలు హుండీలు | | 5,000 |
| మూలధనం : P | 10,000 | ఋణగ్రస్తులు | 20,000 | |
| Q | 15,000 | Less.రాని బాకీల నిధి | 1,000 | 19,000 |
| R | 10,000 | సరుకు | | 18,000 |
| | | ఫర్నిచర్ | | 3,500 |
| | 51,000 | | | 51,000 |

పై తేదీన R విరమించుకుంటున్నాడు. క్రింది సర్దుబాట్లకు వారు అంగీకరించారు.

(1) గుడ్‌విల్ రూ 12,000 కు విలువకట్టవలె.

(2) ఫర్నిచర్‌ను 5% తగ్గించవలె.

(3) సరుకు 10% పెంచవలె.

(4) రాని బాకీల నిధి రూ 500 చే పెంచవలె.

పై వ్యవహారాలకు చిట్టాపద్దులు, ఆవర్జా ఖాతాలు, క్రొత్త ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంటాయి.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 675 | |
| | To ఫర్నిచర్ ఖాతా | | | 175 |
| | To రాని బాకీల నిధి ఖాతా | | | 500 |
| | (ఆస్తుల విలువ తగ్గించినందున) | | | |
| 2. | సరుకు ఖాతా | Dr | 1,800 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 1,800 |
| | (సరుకు విలువ పెంచినందున) | | | |
| 3. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 1,125 | |
| | To P కరెంటు ఖాతా | | | 375 |
| | To Q కరెంటు ఖాతా | | | 375 |
| | To R కరెంటు ఖాతా | | | 375 |
| | (లాభనష్టాల సర్దుబాటు ఖాతా లాభాన్ని పంచినందున) | | | |
| 4. | గుడ్‌విల్ ఖాతా | Dr | 12,000 | |
| | To P కరెంటు ఖాతా | | | 4,000 |
| | To Q కరెంటు ఖాతా | | | 4,000 |
| | To R కరెంటు ఖాతా | | | 4,000 |
| | (గుడ్‌విల్ ఖాతా సృష్టించినందున) | | | |

| | | | |
|---|---|---|---|
| 5. | R కరెంటు ఖాతా Dr | 1,875 | |
| | To R మూలధనం ఖాతా | | 1,875 |
| | (R కరెంటు ఖాతా నిల్వను R మూలధనం ఖాతాకు మళ్ళించినందున) | | |
| 6. | R మూలధనం ఖాతా Dr | 11,875 | |
| | To R అప్పు ఖాతా | | 11,875 |
| | (R మూలధనం ఖాతాలోని నిల్వను అప్పుఖాతాకు మళ్ళించినందున) | | |

**Dr — లాభనష్టాల సర్దుబాటు ఖాతా — Cr**

| | | రూ. | | రూ. |
|---|---|---|---|---|
| To ఫర్నిచర్ ఖాతా | | 175 | By సరుకు ఖాతా | 1,800 |
| To రాని బాకీల నిధి ఖాతా | | 500 | | |
| To P కరెంటు ఖాతా | 375 | | | |
| To Q కరెంటు ఖాతా | 375 | | | |
| To R కరెంటు ఖాతా | 375 | 1,125 | | |
| | | **1,800** | | **1,800** |

**Dr — P కరెంటు ఖాతా — Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 6,375 | By తెచ్చిన నిల్వ | 2,000 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 375 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 4,000 |
| | 6,375 | | 6,375 |
| | | By తెచ్చిన నిల్వ | 6,375 |

**Dr — Q కరెంటు ఖాతా — Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 7,375 | By తెచ్చిన నిల్వ | 3,000 |
| | | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 375 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 4,000 |
| | 7,375 | | 7,375 |
| | | By తెచ్చిన నిల్వ | 7,375 |

**Dr R కరెంటు ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 2,500 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 375 |
| To R మూలధనం ఖాతా | 1,875 | By గుడ్‌విల్ ఖాతా | 4,000 |
| | **4,375** | | **4,375** |

**Dr R మూలధనం ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To R అప్పు ఖాతా | 11,875 | By తెచ్చిన నిల్వ | 10,000 |
| | | By R కరెంటు ఖాతా | 1,875 |
| | 11,875 | | 11,875 |

**Dr R అప్పుఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 11,875 | By R మూలధనం ఖాతా | 11,875 |
| | 11,875 | | 11,875 |
| | | By తెచ్చిన నిల్వ | 11,875 |

**31-12-2003 నాటి P మరియు Q ల ఆస్తి అప్పుల పట్టీ**

| అప్పులు | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 11,000 | నగదు | | 3,000 |
| R అప్పు | 11,875 | వసూలు హుండీలు | | 5,000 |
| కరెంటు ఖాతాలు : | | ఋణగ్రస్తులు | 20,000 | |
| P | 6,375 | Less.రాని బాకీల నిధి | 1,500 | 18,500 |
| Q | 7,375 | సరుకు | 18,000 | |
| మూలధనం: | | Add.పెరుగుదల | 1,800 | 19,800 |
| P | 10,000 | ఫర్నిచర్ | 3,500 | |
| Q | 15,000 | Less.తరుగుదల | 175 | 3,325 |
| | | గుడ్‌విల్ | | 12,000 |
| | **61,625** | | | **61,625** |

**7.7 భాగస్తుని మరణము :** భాగస్వామ్య సంస్థలో భాగస్తుడు మరణించినప్పుడు వచ్చే సమస్యలు, భాగస్తుడు విరమించు కొనేటప్పుడు వచ్చే సమస్యలు, ఒకే రకంగా ఉంటాయి. తేడా ఏమంటే భాగస్తుడు సంవత్సరంలో ఎప్పుడైనా చనిపోవచ్చును కాని సాధారణముగా ముగింపు లెక్కలు తయారుచేసిన తేదీన భాగస్తుని విరమణ జరుగుతుంది. భాగస్తుడు మరణించినపుడు అతని

వారసులకు చెల్లించవలసిన మొత్తాన్ని కనుగొనటానికి ఈ క్రింది అంశాలు లెక్కలోకి తీసుకోవలె.

(ఎ) గత ఆస్తి అప్పుల పట్టీ ప్రకారం అతని మూలధనం

(బి) గత ఆస్తి అప్పుల పట్టీలోని సంచిత లాభాలలో వాటా

(సి) మరణించిన తేదీ వరకు మూలధనం పై వడ్డీ

(డి) మరణించిన తేదీన గుడ్‌విల్‌ను లెక్కించి అందులో అతని వాటా

(ఇ) మరణించిన సంవత్సరంలో మరణించే తేదీ వరకు (జీవించి వున్న కాలానికి) లాభాలలో వాటా

(ఎఫ్) మరణించే తేదీ వరకు అతని సొంత వాడకాలు, దానిమీద వడ్డీ.

భాగస్తుని మరణం సంభవించినపుడు మణించిన తేదీన అతని మూలధనం ఖాతా తయారుచేసి అతనికి నికరంగా చెల్లించవలసిన మొత్తాన్ని అతని వారసుల ఖాతాకు మళ్ళించవలెను. ఈ వారసుల ఖాతా వ్యాపారానికి అప్పుగా ఉంటుంది. ఈ అప్పును సాధారణముగా వాయిదాలలో చెల్లిస్తారు.

### 7.8.1 ఉదాహరణలు

ఉదా.1

A, B లు భాగస్తులు వారి భాగస్వామ్య ఒప్పందంలో క్రింది అంశాలు ఉన్నాయి.

1. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న ఖాతా నిల్వలు తేల్చవలె.
2. లాభనష్టాల నిష్పత్తి A 1/2: B 1/3 రిజర్వు 1/6
3. ఒక భాగస్తుడు మరణించినప్పుడు ఆ సంవత్సరం లాభాన్ని గత మూడు సంవత్సరాల సగటు లాభం ఆధారంగా లెక్కించవలె.
4. గత మూడు సంవత్సరాల మొత్తం లాభాన్ని గుడ్‌విల్‌గా పరిగణించవలె.
5. 31-12-2002 న వారి ఆవర్జా నిల్వలు ఇలా ఉన్నాయి.

| | Dr | Cr |
|---|---|---|
| A మూలధనం | | 90,000 |
| B మూలధనం | | 60,000 |
| రిజర్వు | | 30,000 |
| ఋణదాతలు | | 30,000 |
| వసూలు హుండీలు | 20,000 | |
| పెట్టుబడులు | 50,000 | |
| నగదు | 1,40,000 | |
| | 2,10,000 | 2,10,000 |

గత మూడు సంవత్సరాల లాభాలు వరుసగా

| | |
|---|---|
| 2002 - | 42,000 |
| 2001 - | 39,000 |
| 2000 - | 45,000 |

B 1-5-2003 న మరణించినాడు.

పై వివరాలతో B వారసుల ఖాతా తయారుచేస్తే క్రింది విధంగా ఉంటుంది.

జవాబు :

**B మూలధనం ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To B వారసుల ఖాతా | 1,28,000 | By తెచ్చిన నిల్వ | 60,000 |
| | | By రిజర్వు ఖాతా | 12,000 |
| | | By లాభనష్టాల అనామత్ ఖాతా | 5,600 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 50,400 |
| | 1,28,000 | | 1,28,000 |

**B వారసుల ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| | | By B మూలధనం ఖాతా | 1,28,000 |

లాభనష్టాల నిష్పత్తి = A 1/2 , B 1/3 లేక = 3:2

చనిపోయే తేదీ వరకు B వాటా లాభం కనుగొనుట

గత మూడు సంవత్సరాల మొత్తం లాభం = 42,000+39,000+45,000 = 1,26,000

గత మూడు సంవత్సరాల సగటు లాభం = 1,26,000/3 = 42,000

చనిపోయే తేదీ వరకు (4 నెలలకు) B వాటా లాభం = 42,000× 4/12 × 2/5 = 5,600

గుడ్‌విల్ : గత మూడు సంవత్సరాల మొత్తం లాభం = 1,26,000

B వాటా గుడ్‌విల్ = 1,26,000 × 2/5 = 50,400

రిజర్వులో వాటా = 30,000 × 2/5 = 12,000

ఉదా 2 :

A, B మరియు C లు 1/2, 1/3, 1/6 వాటాలలో లాభనష్టాలు పంచుకుంటున్నారు. 31-12-2002 నాటి ఆస్తి అప్పుల పట్టీ ప్రకారం వారి మూలధనం వరుసగా రూ 10,400, రూ 5,000, రూ 3,000. 28-2-2003 న A మరణించినాడు. క్రింది వివరాల నుండి A వారసునికి సమర్పించవలసిన ఖాతా తయారు చేయండి.

1. సంస్థ భాగస్తుల జీవితాలను ఉమ్మడిగా భీమా చేసింది. A -9000, B-4800, C-2400. వాటిపై ప్రీమియంలు లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేసినారు. 28-2-2003న పాలసీ రద్దు విలువ 1/4 వంతులో సమానము.
2. మూలధనం పై 5% వడ్డీ ఇవ్వవలె.
3. 1-1-2003 నుండి చనిపోయే తేదీ వరకు A సొంత వాడకాలు రూ1,200.
4. మరణించిన సంవత్సరంలో అతను జీవించి ఉన్న కాలపు లాభాలలో అతని వాటాను గడచిన మూడు సంవత్సరాల లాభం ఆధారంగా లెక్కించవలె. మరియు 2 సం॥రాల ఆసగటును గుడ్‌విల్‌గా పరిగణించవలె. గత మూడు సంవత్సరాల లాభాలు రూ. 9,200; రూ. 7,400; రూ. 8,600.

పై వివరాలతో A వారసుల ఖాతా తయారు చేస్తే క్రింది విధంగా ఉంటుంది.

**Dr A మూలధనం ఖాతా Cr**

| | | | |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To సొంత వాడకాలు | 1,200 | By తెచ్చిన నిల్వ | 10,400 |
| To A వారసుల ఖాతా | 23,787 | By మూలధనం పై వడ్డీ | 87 |
| | | By ఉమ్మడి జీవిత భీమా పాలసీ | 5,400 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 8,400 |
| | | By లాభనష్టాల అనామత్ ఖాతా | 700 |
| | **24,987** | | **24,987** |

**Dr A వారసుల ఖాతా Cr**

| | | | |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| | | By A మూలధనం ఖాతా | 23,787 |

Notes:

1. ఉమ్మడి జీవిత భీమా పాలసీలు : A మరణించినాడు కనుక ఆ పాలసీపై రూ.9,000 సంస్థకు వసూలు అవుతుంది. B మరియు C ల పాలసీలపై రద్దు విలువ అనగా పాలసీ మొత్తంలో 1/4 వంతు వసూలు అవుతుంది.

మొత్తం వసూలు :

| | |
|---|---|
| A | 9,000 |
| B 4,800 × 1/4 | 1,200 |
| C 2,400× 1/4 | 600 |
| | 10,800 |
| అందులో A వాటా = 10,800 × 1/2 = | 5,400 |

2. మూలధనం పై చనిపోయే తేదీ వరకు అనగా 2 నెలలకు వడ్డీ లెక్కించవలె

10,400 × 2/12 × 5/100 = 87

3. 2003 లో A వాటా లాభం

గత మూడు సంవత్సరాల మొత్తం లాభం = 9,200+7,400+8,600 = 25,200

సగటు లాభం = 25,200 / 3 = 8,400

చనిపోయే తేదీ వరకు A వాటా లాభం = 8,400 × 2/12 ×1/2 = 700

4. గుడ్‌విల్ 2 సంవత్సరాల సగటు లాభం

8,400 × 2 = 16,800

A వాటా = 16,800 × 1/2 = 8,400

ఉదా 3

A, B మరియు C లు 5:4:1 నిష్పత్తిలో లాభనష్టాలు పంచుకుంటున్నారు. 31-12-99న వారి ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| చెల్లింపు హుండీలు | 25,000 | నగదు | 6,000 |
| మూలధనం | | ఋణగ్రస్తులు | 20,000 |
| A | 20,000 | సరుకు | 10,000 |
| B | 15,000 | ప్లాంటు | 20,000 |
| C | 10,000 | గుడ్‌విల్ | 14,000 |
| | 70,000 | | 70,000 |

31-3-2000 న A మరణించినాడు. అతని వారసులకు చెల్లించవలసిన మొత్తం లెక్కించడానికి ఈ క్రింది అంశాలు లెక్కలోకి తీసుకోవలె.

1. మూలధనంపై 6%, సొంత వాడకాలపై 5% వడ్డీ కట్టవలె.
2. గడచిన నాలుగు సంవత్సరాల సగటు లాభంలో రెండు సంవత్సరాల సరాసరిని గుడ్‌విల్‌గా భావించవలె. గత నాలుగు సంవత్సరాల లాభాలు 1999- రూ.20,000 , 1998-రూ.15,000(నష్టం) 1997-రూ.40,000 , 1996 - రూ. 15,000
3. గడచిన మూడు సంవత్సరాల సరాసరి లాభం ఆధారంగా మరణించిన సంవత్సరంలో అతని వాటా లాభం ఇవ్వవలె.
4. మరణించిన తేదీ వరకు అతను రూ 4,000 సొంతానికి వాడుకున్నాడు.
5. ఆ సంవత్సరాంతములో రూ 10,000 + వడ్డీ చెల్లించి మిగిలినది మూడు సమాన వాయిదాలలో 5% వడ్డీ కలిపి చెల్లించవలె.

పై వివరాలతో A వారసుల ఖాతా తయారుచేస్తే ( పూర్తి పరిష్కారం అయ్యేవరకు) క్రింది విధంగా ఉంటుంది.

**Dr — A మూలధనం ఖాతా — Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To సొంత వాడకాల ఖాతా | 4,000 | By తెచ్చిన నిల్వ | 20,000 |
| To సొంత వాడకాలపై వడ్డీ | | By మూలధనం పై వడ్డీ | |
| 4,000 × 5/100 × 3/12 | 50 | 20,000 × 6/100 × 3/12 | 300 |
| To A వారసుల ఖాతా | 26,125 | By గుడ్‌విల్ | 8,000 |
| | | By లాభనష్టాల అనామత్ ఖాతా | 1,875 |
| | 30,175 | | 30,175 |

**Dr — A వారసుల ఖాతా — Cr**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 31-12-2000 | To నగదు(10,000+980) | 10,980 | 31-3-2000 | By A మూలధనం | 26,125 |
| | To తేల్చిన నిల్వ | 16,125 | 31-12-2000 | By వడ్డీ ఖాతా(9నెలలకు) | 980 |
| | | 27,105 | | | 27,105 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 31-12-2001 | To నగదు (5375+806) | 6,181 | 1-1-2001 | By తెచ్చిన నిల్వ | 16,125 |
| | To తేల్చిన నిల్వ | 10,750 | 31-12-2001 | By వడ్డీ (సంవత్సరానికి) | 806 |
| | | 16,931 | | | 16,931 |
| 31-12-2002 | To నగదు(5375+538) | 5,913 | 1-1-2002 | By తెచ్చిన నిల్వ | 10,750 |
| | To తేల్చిన నిల్వ | 5,375 | 31-12-2002 | By వడ్డీ (సంవత్సరానికి) | 538 |
| | | 11,288 | | | 11,288 |
| 31-12-2003 | To నగదు | 5,644 | 1-1-2003 | By తెచ్చిన నిల్వ | 5,375 |
| | | | | By వడ్డీ (సంవత్సరానికి) | 269 |
| | | 5,644 | | | 5,644 |

Note: వారసులకు బాకీ 26,125

Less.31-12-2000న చెల్లించినది 10,000

16,125

3 సమాన వాయిదాలలో చెల్లించినది 16,125

వాయిదా 1 కి 16,125 / 3 = 5,375

గుడ్‌విల్ కనుగొనుట

గత 4 సంవత్సరాల మొత్తం లాభం 20,000+40,000+15,000-15,000

(లాభాలు కూడి, నష్టం తీసివేయవలె)= 60,000

సగటు లాభం = 60,000 / 4 = 15,000

మొత్తం గుడ్‌విల్ 2 × 15,000 = 30,000

Less.ఆస్తి అప్పుల పట్టీలోని గుడ్‌విల్ 14,000

గుడ్‌విల్ విలువలో పెరుగుదల 16,000

A వాటా = 16,000 × 5/ 10 = 8,000

చనిపోయే తేదీ వరకు లాభం

గత 3 సంవత్సరాల మొత్తం లాభం = 20,000 +40,000 - 15,000

= 45,000

సగటు లాభం = 45,000 /3 = 15,000

చనిపోయిన తేదీ నాటి వరకు A వాటా లాభం = 15,000 × 3/12 × 5/10 = 1,875

మూలధనం పైన, సొంత వాడకాల పైన 3 నెలలకు మాత్రమే వడ్డీ లెక్కించవలె.

ఉదా 4

సరోజ, జలజ, నీరజ అనేవారు లాభనష్టాలను 3:2:1 లో పంచుకుంటున్నారు. 31-12-2002 న వారి ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 8,000 | గుడ్‌విల్ | 6,000 |
| సాధారణ రిజర్వు | 9,000 | భవనాలు | 20,000 |
| మూలధనం | | పేటెంట్లు | 5,000 |
| సరోజ | 35,000 | యంత్రాలు | 15,000 |
| జలజ | 20,000 | సరుకు | 8,000 |
| నీరజ | 15,000 | ఋణగ్రస్తులు | 8,000 |
| | | నగదు | 25,000 |
| | **87,000** | | **87,000** |

1-7-2003 న జలజ మరణించినది. ఆమె వారసులకు చెల్లించవలసిన మొత్తాన్ని క్రింది అంశాల ఆధారంగా లెక్కించవలె.

1. గత మూడు సంవత్సరాల సగటు లాభానికి 1 1/2 సం॥ సగటు కొనుగోలును గుడ్‌విల్‌గా పరిగణించవలె. లాభాలు 2000-రూ 16,000 , 2001-రూ 8,000, 2002-రూ.12,000
2. పేటెంట్లు రూ 8,000లకు భవనాలు రూ.25,000 లకు యంత్రాలు రూ.24,000 లకు విలువ కట్టినారు. రాని బాకీల నిధి 1,000 గా ఏర్పాటు చేయవలె.
3. గత మూడు సంవత్సరాల సగటు లాభం ఆధారంగా మరణించిన సంవత్సరంలో జలజ వాటా లాభం లెక్కించవలె.
4. మూలధనం పై 5% వడ్డీ ఇవ్వవలె.
5. జలజ వారసులకు వెంటనే రూ.7,500 చెల్లించి మిగిలింది 6% వడ్డీతో 2 సమాన వార్షిక వాయిదాలలో చెల్లించవలె.
6. చనిపోయిన తేదీ వరకు జలజ సొంత వాడకాలు రూ. 4,000

పై వ్యవహారాలకు చిట్టా పద్దులు, జలజ మూలధనం క్రింది విధంగా ఉంటాయి.

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1. | పేటెంట్ల ఖాతా | Dr | 3,000 | |
| | భవనాల ఖాతా | Dr | 5,000 | |
| | యంత్రాల ఖాతా | Dr | 9,000 | |
| | To లాభనష్టాల సర్దుబాటు ఖాతా | | | 17,000 |
| | (ఆస్తుల విలువ పెంచినందున) | | | |
| 2. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 1,000 | |
| | To రాని బాకీల నిధి ఖాతా | | | 1,000 |
| | (రాని బాకీల నిధి ఏర్పాటు చేసినందున) | | | |
| 3. | లాభనష్టాల సర్దుబాటు ఖాతా | Dr | 16,000 | |
| | To సరోజ మూలధనం ఖాతా | | | 8,000 |
| | To జలజ మూలధనం ఖాతా | | | 5,333 |
| | To నీరజ మూలధనం ఖాతా | | | 2,667 |
| | (లాభనష్టాల సర్దుబాటు ఖాతాలోని లాభాన్ని భాగస్తులకు పంచినందున) | | | |

| | | | | |
|---|---|---|---|---|
| 4. | రిజర్వు ఖాతా | Dr | 3,000 | |
| | To జలజ ఖాతా | | | 3,000 |
| | (రిజర్వులో జలజ వాటాను పంచినందున) | | | |
| 5. | గుడ్‌విల్ ఖాతా | Dr | 12,000 | |
| | To సరోజ మూలధనం ఖాతా | | | 6,000 |
| | To జలజ మూలధనం ఖాతా | | | 4,000 |
| | To నీరజ మూలధనం ఖాతా | | | 2,000 |
| | (గుడ్‌విల్‌ను సృష్టించినందున) | | | |
| 6. | లాభనష్టాల అనామత్ ఖాతా | Dr | 2,000 | |
| | To జలజ మూలధనం ఖాతా | | | 2,000 |
| | (చనిపోయే తేదీ వరకు జలజ వాటా లాభాన్ని పంచినందున) | | | |
| 7. | మూలధనం పై వడ్డీ ఖాతా | Dr | 500 | |
| | To జలజ మూలధనం ఖాతా | | | 500 |
| | (6 నెలలకు వడ్డీని లెక్కించినందున) | | | |
| 8. | జలజ మూలధనం ఖాతా | Dr | 30,833 | |
| | To జలజ వారసుల ఖాతా | | | 30,833 |
| | (జలజ మూలధనం ఖాతా ఆమె వారసుల ఖాతాకు బదిలీ చేసినందున) | | | |
| 9. | జలజ వారసుల ఖాతా | Dr | 7,500 | |
| | To నగదు ఖాతా | | | 7,500 |
| | (వారసులకు కొంతమేర నగదు చెల్లించినందున) | | | |

**Dr జలజ మూలధనం ఖాతా Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To సొంత వాడకాల ఖాతా | 4,000 | By తెచ్చిన నిల్వ | 20,000 |
| To జలజ వారసుల ఖాతా | 30,833 | By లాభనష్టాల సర్దుబాటు ఖాతా | 5,333 |
| | | By రిజర్వు ఖాతా | 3,000 |
| | | By గుడ్‌విల్ ఖాతా | 4,000 |
| | | By లాభనష్టాల అనామత్ ఖాతా | 2,000 |
| | | By మూలధనం పై వడ్డీ ఖాతా | 500 |
| | **34,833** | | **34,833** |

**Dr** జలజ వారసుల ఖాతా **Cr**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To నగదు ఖాతా | 7,500 | By జలజ మూలధనం ఖాతా | 30,833 |

జలజ 1-7-2003 న మరణించినది. అనగా 2003 లో 6 నెలలు జీవించి వున్నది. 6 నెలలకు మూలధనం పై వడ్డీ మరియు లాభం చెల్లించవలె.

గుడ్‌విల్ : 3 సంవత్సరాల మొత్తం లాభం = 16,000+8,000+12,000 = 36,000

సగటు లాభం = 36,000 /3 = 12,000

గుడ్‌విల్ = 12,000 × 1 1/2 = 18,000

Less.ఆస్తి అప్పుల పట్టీలో ఉన్నది 6,000

సృష్టించవలసినది 12,000

చనిపోయే తేదీ వరకు జలజ వాటా లాభం = 12,000 × 6/12 × 1/3 = 2,000

మూలధనం పై వడ్డీ = 20,000 × 6/12 × 5/100 = 500

## 7.9 ప్రశ్నలు :

భాగస్తుడు విరమణ చెందినపుడు గుడ్‌విల్‌ను సంస్థ పుస్తకాలలో ఏ విధంగా పరిగణిస్తారు. ?

## 7.10 అభ్యాసాలు

1. సురేష్, దినేష్ మరియు ప్రకాష్ భాగస్తులుగా వ్యాపారం కొనసాగిస్తూ లాభనష్టాలను 3:2:1 నిష్పత్తిలో పంచుకొంటున్నారు 31-12-2003 న సంస్థ యొక్క ఆస్తి అప్పుల పట్టీ దిగువనీయబడింది.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 13,400 | బ్యాంకులో నగదు | 5,900 |
| రిజర్వు నిధి | 3,600 | ఋణగ్రస్తులు | 9,000 |
| మూలధనం ఖాతాలు | | యంత్రాలు | 12,100 |
| సురేష్ | 18,000 | సరుకు | 7,500 |
| దినేష్ | 14,000 | భవనాలు | 26,500 |
| ప్రకాష్ | 12,000 | | |
| | **61,000** | | **61,000** |

పై తేదీన దిగువ షరతుల ప్రకారం ప్రకాష్ విరమించాడు.

1. భవనాల విలువ రూ.5,000 ల చేత పెంచవలె.
2. యంత్రాల విలువను 10% తగ్గించవలె.
3. ఋణగ్రస్తుల మీద సంశయాత్మక బాకీలపై 5% ఏర్పాటు చేయవలె.
4. సంస్థ యొక్క గుడ్‌విల్ రూ.9,000 గా విలువ కట్టి ఆ మొత్తాన్ని గుడ్‌విల్ ఖాతా సృష్టించకుండానే సర్దుబాటు చేయవలె.
5. ప్రకాష్‌కు తక్షణం రూ. 5,000లు చెల్లించి మిగిలిన మొత్తాన్ని అతని అప్పు ఖాతాకు మళ్ళించవలె.

పై వ్యవహారాలను నమోదు చేయడానికి అవసరమైన చిట్టాపద్దులను వ్రాసి ప్రకాష్ విరమణ తరువాత సంస్థ ఆస్తి అప్పుల పట్టీని చూపండి.

జవాబు: (లాభం రూ.3,340. ఆస్తి అప్పుల పట్టీ 59,340)

2. A, Bమరియు Cలు 3:2:1 నిష్పత్తిలో లాభనష్టాలు పంచుకొనే భాగస్తులు. 31-12-2003న వారి ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది.

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| ఋణదాతలు | 13,590 | నగదు | 5,900 |
| మూలధనం | | ఋణగ్రస్తులు | 8,000 |
| A | 15,000 | సరుకు | 11,690 |
| B | 10,000 | భవనాలు | 23,000 |
| C | 10,000 | | |
| | 48,590 | | 48,590 |

పై తేదిన B క్రింది షరతులతో విరమించుకుంటున్నాడు.

1. భవనాలను రూ. 7,000 చేత పెంచవలె.
2. ఋణగ్రస్తులపై 5% రాని బాకీలను ఏర్పాటు చేయాలి.
3. సంస్థ గుడ్‌విల్ రూ. 9,000 గా లెక్కకట్టాలి.
4. రూ. 5,000 తక్షణమే చెల్లించి మిగిలిన మొత్తంను 6% అప్పు ఖాతాకు మళ్ళించాలి.

అవసరమైన ఆవర్జా ఖాతాలు తయారుచేసి B విరమణ తరువాత ఉన్న ఆస్తి అప్పుల పట్టా తయారు చేయండి.

(జవాబు : లాభం రూ.6,600 B అప్పు రూ.10,200 ఆస్తి అప్పుల పట్టీ మొత్తం రూ. 59,190)

పాఠం - 8

# భాగస్వామ్య ఖాతాలు - రద్దు

**Partnership Accounts - Dissolution**

**లక్ష్యాలు (Objectives) :**

ఈ అధ్యాయము చదువుట వలన మీరు

1. భాగస్వామ్య సంస్థ- రద్దు , సంస్థ ను రద్దు చేసే విధానాలు మరియు రద్దయినపుడు అనుసరించే గణక పద్ధతి వివరంగా తెలుసుకొనగలరు.

**నిర్మాణము లేదా ముఖ్యాంశాలు (Structure of the chapter)**

**8.1 భాగస్వామ్య సంస్థ రద్దు - విధానాలు**

**8.2.1 సంస్థ రద్దు అయినపుడు ఖాతాల పరిష్కారం**

**8.2.2. సంస్థ రద్దు అయినపుడు చిట్టా పద్దులు**

**8.2.3 ఉదాహరణలు**

**8.3.1 ఒక భాగస్తుడు దివాలా తీయడం - గార్నర్ Vs. ముర్రె**

**8.3.2 ఉదాహరణలు**

**8.4 ప్రశ్నలు**

**8.5 అభ్యాసాలు**

## 8.1 భాగస్వామ్య సంస్థ రద్దు :

భారత భాగస్వామ్య చట్టం 1932 సెక్షన్ 39 ప్రకారం అందరి భాగస్తుల మధ్య ఉన్న ఒప్పందము రద్దయినట్లయితే దానిని భాగస్వామ్య సంస్థ రద్దు అంటారు. అనగా భాగస్తులందరి మధ్య ఉన్న ఒప్పందము రద్దయి సంస్థ పూర్తిగా రద్దు అవడం చేత భాగస్తులు సంస్థను నిర్వహించరు. భాగస్వామ్య సంస్థ రద్దు అయినపుడు సంస్థ ఆస్తులను అమ్మి అప్పులను తీర్చడం జరుగుతుంది.

## సంస్థను రద్దు చేసే విధానాలు

**i)** ఒప్పందం ద్వారా రద్దు అందరు భాగస్తులు అంగీకరించినట్లయితే సంస్థ రద్దు అవుతుంది. ఒప్పందము ద్వారా భాగస్వామ్య సంస్థ ఏర్పాటు అవుతుంది. అదే విధంగా ఒప్పందము ద్వారా భాగస్వామ్య సంస్థను రద్దు కూడా చేయవచ్చు.

**ii)** ఆగంతుకాలు జరగడం ద్వారా రద్దు

**a)** నిర్ణయించిన కాలము ముగిసినప్పుడు

**b)** సంస్థ లక్ష్యం నెరవేరినపుడు

**c)** భాగస్తుడు చనిపోవుట లేక దివాలా తీయుట వలన

**iii)** అంగీకారంతో నోటీసు ద్వారా భాగస్వామ్య సంస్థ రద్దు

భాగస్వామ్యం అంగీకరిస్తే ఏ భాగస్తుడైనా సంస్థను రద్దు చేయటానికి నోటిసును మిగతా భాగస్తులకు వ్రాతపూర్వకంగా ఇచ్చినట్లయితే ఏ సమయంలోనైనా సంస్థ రద్దు కావచ్చు.

**iv)** న్యాయశాస్త్ర ఆపరేషన్ ద్వారా రద్దు:

**a)** ఒక్కరు తప్ప మిగతా అందరు భాగస్తులు దివాలా తీసినపుడు

**b)** అందరు భాగస్తులు దివాలా తీసినపుడు

**c)** చేస్తున్న వ్యాపారం చట్టవ్యతిరేకమైతే

**d)** సాధారణ వ్యాపారంలో 20 మందికి బ్యాంకింగ్ వ్యాపారంలో 10 మందికి మించి భాగస్తులున్నపుడు.

**v)** న్యాయస్థానం ద్వారా

ఏ భాగస్తుడైనా సంస్థను రద్దు చేయాల్సిందిగా న్యాయ స్థానానికి అర్జీ పెట్టుకుంటే కొన్ని పరిస్థితులలో సంస్థ రద్దుకు కోర్టు ఆజ్ఞాపిస్తుంది.

## 8.2.1 సంస్థ రద్దు అయినపుడు ఖాతాల పరిష్కారం.

సంస్థ ఆస్తులను దిగువ సూచించిన క్రమములో వినియోగించాలి.

**i)** సంస్థ బయటి వారికివ్వవలసిన బాకీలు తీర్చడానికి.

**ii)** భాగస్తులు మూలధనం కాకుండా అప్పులిచ్చివుంటే వాటిని చెల్లించడానికి.

**iii)** ప్రతి భాగస్తుని మూలధనం ఖాతాలో వున్న మొత్తాన్ని చెల్లించడానికి.

## 8.2.2. సంస్థ రద్దు అయినపుడు చిట్టా పద్దులు:

రద్దులో సంస్థ మూసివేయబడుతుంది. సంస్థ ఆస్తులను అమ్మి అప్పులను తీర్చడానికి తద్వారా వచ్చే లాభనష్టాలను కనుగొనటానికి ప్రత్యేకంగా ఒక ఖాతా తయారు చేయబడుతుంది. దానికి పరిష్కార ఖాతా అంటారు. ఆస్తి అప్పుల పట్టాలోని ఆస్తులు, అప్పులు పరిష్కార ఖాతాకు మళ్లించబడి పరిష్కారం చేయబడతాయి. చిట్టాపద్దులు క్రింది విధంగా ఉంటాయి.

♦ ఆస్తుల ఖాతాలు మూసివేయడానికి

పరిష్కార ఖాతా Dr

To వివిధ ఆస్తులు (విడివిడిగా)

**Note:** నగదు, బ్యాంకు, లాభ నష్టాల ఖాతా డెబిట్ నిల్వ మినహా మిగతా ఆస్తులను మళ్ళించాలి, ఋణగ్రస్తుల స్థూల విలువను మళ్ళించాలి. రాని బాకీలు నిధిని అప్పులతో కలిపి మళ్ళించాలి.

♦ అప్పుల ఖాతాలను ముగించడానికి

వివిధ అప్పుల ఖాతా (విడివిడిగా) Dr

To పరిష్కార ఖాతా

♦ ఆస్తులను భాగస్తుడు తీసుకొన్నపుడు

భాగస్తుని మూలధనం ఖాతా Dr

To పరిష్కార ఖాతా

♦ ఆస్తులను అమ్మినప్పుడు

నగదు ఖాతా Dr

To పరిష్కార ఖాతా

**Note:** పుస్తకాలలో చూపబడిన ఆస్తులపై వసూలైన మొత్తం కూడా ఇందులో చూపబడుతుంది.

- పరిష్కార ఖర్చులు చెల్లించినపుడు

    పరిష్కార ఖాతా Dr

        To నగదు ఖాతా

- బయటి వారి అప్పులు తీర్చినపుడు

    పరిష్కార ఖాతా Dr

        To నగదు ఖాతా

- అప్పులను భాగస్తుడు తీర్చడానికి ఒప్పుకున్నప్పుడు

    పరిష్కార ఖాతా Dr

        To భాగస్తుని మూలధనం ఖాతా

- పరిష్కార ఖాతాలో లాభం వచ్చినప్పుడు

    పరిష్కార ఖాతా Dr

        To భాగస్తుల మూలధనం ఖాతాలు

- పరిష్కార ఖాతాలో నష్టం వచ్చినప్పుడు

    భాగస్తుల మూలధనం ఖాతాలు Dr

        To పరిష్కార ఖాతా

- భాగస్తుల అప్పులు తీర్చినపుడు

    భాగస్తుల అప్పుల ఖాతా Dr

        To నగదు ఖాతా

- పంచుకోని లాభాలను భాగస్తులకు పంచినపుడు

    సాధారణ రిజర్వు ఖాతా Dr

    లాభనష్టాల ఖాతా Dr

        To భాగస్తుల మూలధనం ఖాతాలు

- లాభనష్టాల ఖాతా డెబిట్ నిల్వలు భాగస్తులకు పంచినపుడు

    భాగస్తుల మూలధనం ఖాతాలు Dr

        To లాభనష్టాల ఖాతా

- భాగస్తుల కరెంటు ఖాతాలను ముగింపు చేయటానికి

    (ఎ) కరెంటు ఖాతా క్రెడిట్ నిల్వ చూపితే

    భాగస్తుని కరెంటు ఖాతా Dr

        To భాగస్తుని మూలధనం ఖాతా

    (బి) కరెంటు ఖాతా డెబిట్ నిల్వ చూపితే

    భాగస్తుని మూలధనం ఖాతా Dr

        To భాగస్తుల కరెంటు ఖాతా

- ♦ భాగస్తులకు మూలధనం తిరిగి చెల్లించినపుడు
  భాగస్తుల మూలధనం ఖాతాలు Dr
  To నగదు ఖాతా
- ♦ భాగస్తుని మూలధనం ఖాతా డెబిట్ నిల్వ వుంటూ నగదు తెచ్చినపుడు
  నగదు ఖాతా Dr
  To భాగస్తుని మూలధనం ఖాతా

**8.2.3 ఉదాహరణలు**

**31-12-2003న ఒక సంస్థ ఆస్తి అప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| X మూలధనం | 5,000 | స్వాధీన ఆస్తి | 8,000 |
| Y మూలధనం | 4,000 | పెట్టుబడులు | 2,000 |
| Z మూలధనం | 3,000 | ఋణగ్రస్తులు | 1,000 |
| ఋణదాతలు | 2,000 | నగదు | 3,000 |
| | **14000** | | **14000** |

పై తేదీన సంస్థను రద్దు చేయడమైనది. ఋణదాతలకు 5% డిస్కౌంటుతో చెల్లించడమైనది. స్వాధీన ఆస్తిని X రూ 9000 లకు Y పెట్టుబడులను రూ 1500 లకు, Z ఋణగ్రస్తుల రూ 6000లకు తీసుకున్నారు. పరిష్కార ఖర్చులు రూ 110 సంస్థ పుస్తకాలను రద్దు చేయండి. చిట్టాపద్దులు, ఆవర్జా ఖాతాలు, క్రింది విధంగా వుంటాయి.

**జవాబు:**

| | చిట్టాపద్దులు | | రూ | రూ |
|---|---|---|---|---|
| 1. | పరిష్కార ఖాతా | Dr | 11,000 | |
| | To స్వాధీన ఆస్తి ఖాతా | | | 8,000 |
| | To పెట్టుబడుల ఖాతా | | | 2,000 |
| | To ఋణగ్రస్తుల ఖాతా | | | 1,000 |
| | (ఆస్తుల ఖాతాలు పరిష్కార ఖాతాకు మళ్ళించి రద్దు చేయటానికి) | | | |
| 2. | ఋణదాతల ఖాతా | Dr | 2,000 | |
| | To పరిష్కార ఖాతా | | | 2,000 |
| | (ఋణదాతల ఖాతాను పరిష్కార ఖాతాకు మళ్ళించి రద్దు చేయటానికి) | | | |
| 3. | X మూలధనం ఖాతా | Dr | 9,000 | |
| | Y మూలధనం ఖాతా | Dr | 1,500 | |
| | Z మూలధనం ఖాతా | Dr | 600 | |
| | To పరిష్కార ఖాతా | | | 11,000 |
| | (ఆస్తులను భాగస్తులు తీసుకున్నందున) | | | |

| | | | | |
|---|---|---|---|---|
| 4. | పరిష్కార ఖాతా | Dr | 110 | |
| | To నగదు | | | 110 |
| | (పరిష్కార ఖర్చులు చెల్లించినందున) | | | |
| 5. | పరిష్కార ఖాతా | Dr | 1,900 | |
| | To నగదు ఖాతా | | | 1,900 |
| | ( ఋణదాతలకు 5% డిస్కౌంటుతో చెల్లించినందున) | | | |
| 6. | పరిష్కార ఖాతా | Dr | 90 | |
| | To X మూలధనం ఖాతా | | | 30 |
| | To Y మూలధనం ఖాతా | | | 30 |
| | To Z మూలధనం ఖాతా | | | 30 |
| | (పరిష్కార ఖాతా లాభాన్ని భాగస్తులకు పంచటానికి) | | | |
| 7. | నగదు ఖాతా | Dr | 3,970 | |
| | To X మూలధనం ఖాతా | | | 3,970 |
| | ( X నగదు తెచ్చినందున) | | | |
| 8. | Y మూలధనం ఖాతా | Dr | 2,530 | |
| | To నగదు ఖాతా | | | 2,530 |
| | ( Y కి నగదు చెల్లించి ఖాతా పరిష్కారం చేసినందున) | | | |
| 9. | Z మూలధనం ఖాతా | Dr | 2,430 | |
| | To నగదు ఖాతా | | | 2,430 |
| | (Z కి నగదు చెల్లించి ఖాతా పరిష్కారం చేసినందున) | | | |

## పరిష్కార ఖాతా

| Dr | | రూ | | | రూ Cr |
|---|---|---|---|---|---|
| To | స్వాధీన ఆస్తి ఖాతా | 8,000 | By | ఋణదాతలు ఖాతా | 2,000 |
| To | పెట్టుబడులు ఖాతా | 2,000 | By | X మూలధనం ఖాతా | 9,000 |
| To | ఋణగ్రస్తులు ఖాతా | 1,000 | By | Y మూలధనం ఖాతా | 1,500 |
| To | నగదు ఖాతా | 2,010 | By | Z మూలధనం ఖాతా | 600 |
| To | X మూలధనం ఖాతా 30 | | | | |
| To | Y మూలధనం ఖాతా 30 | | | | |
| To | Z మూలధనం ఖాతా 30 | 90 | | | |
| | | **13,100** | | | **13,100** |

### X మూలధనం ఖాతా

| Dr Cr | రూ | | రూ |
|---|---|---|---|
| To పరిష్కార ఖాతా | 9,000 | By తెచ్చిన నిల్వ | 5,000 |
| | | By పరిష్కార ఖాతా | 30 |
| | | By నగదు ఖాతా | 3,970 |
| | **9,000** | | **9,000** |

### Y మూలధనం ఖాతా

Dr Cr

| రూ | | రూ | |
|---|---|---|---|
| To పరిష్కార ఖాతా | 1,500 | By తెచ్చిన నిల్వ | 4,000 |
| To నగదు ఖాతా | 2,530 | By పరిష్కార ఖాతా | 30 |
| | **4,030** | | **4,030** |

### Z మూలధనం ఖాతా

| Dr | | | Cr |
|---|---|---|---|
| | రూ | | రూ |
| రీTo పరిష్కార ఖాతా | 600 | By తెచ్చిన నిల్వ | 3,000 |
| To నగదు ఖాతా | 2,430 | By పరిష్కార ఖాతా | 30 |
| | **3,030** | | **3,030** |

### నగదు ఖాతా

Dr Cr

| | రూ | | రూ |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 3,000 | By పరిష్కార ఖాతా | 110 |
| To X మూలధనం ఖాతా | 3,970 | By పరిష్కార ఖాతా | 1,900 |
| | | By Y మూలధనం ఖాతా | 2,530 |
| | | By Z మూలధనం ఖాతా | 2,430 |
| | **6,970** | | **6,970** |

**ఉదా 2 :**

X, Y మరియు Z లు లాభనష్టాలను 5:3:2 నిష్పత్తిలో పంచుకుంటూ భాగస్వామ్యంలో ఉన్నారు. వారు తమ సంస్థను 1-1-2003న రద్దు చేసారు ఆ తేదీన వారి ఆస్తిఅప్పుల పట్టీ క్రింది విధంగా ఉంది.

| అప్పులు | రూ | ఆస్తులు | రూ |
|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | 1,82,000 | బ్యాంకులో నగదు | 18,000 |
| మూలధన ఖాతాలు | | వివిధ ఋణగ్రస్తులు | 1,52,000 |
| X 3,30,000 | | సరుకు | 60,000 |
| Y 1,30,000 | 4,60,000 | ఫిక్చర్లు, బిగింపులు | 10,000 |
| | | ప్లాంటు, యంత్రాలు | 2,90,000 |
| | | భూమి, భవనాలు | 80,000 |
| | | Z మూలధనం | 32,000 |
| | **6,42,000** | | **6,42,000** |

ఆస్తులు క్రింది విధంగా వసూలైనాయి.

భూమి, భవనాలు రూ 1,00,000/-, ప్లాంటు, యంత్రాలు రూ 2,50,00/- వివిధ ఋణగ్రస్తులు రూ 1,21,000, సరుకు రూ 47,000/-, ఫిక్చర్లు, బిగింపులు రూ 9,200/-, పరిష్కార ఖర్చులు రూ 3,600/-.

సంస్థ పుస్తకాలను ముగించడానికి చిట్టాపద్దులు ఆవర్జా ఖాతాలు క్రింది విధంగా ఉంటాయి.

| చిట్టావద్దులు | | | రూ | రూ |
|---|---|---|---|---|
| 1. | పరిష్కార ఖాతా | Dr | 5,92,000 | |
| | To వివిధ ఋణగ్రస్తుల ఖాతా | | | 1,52,000 |
| | To సరుకు ఖాతా | | | 60,000 |
| | To ఫిక్చర్లు, బిగింపులు ఖాతా | | | 10,000 |
| | To ప్లాంటు, యంత్రాల ఖాతా | | | 2,90,000 |
| | To భూమి భవనాల ఖాతా | | | 80,000 |
| | (ఆస్తుల ఖాతాలను పరిష్కార ఖాతాకు మళ్ళించి ముగించి నందున) | | | |
| 2. | వివిధ ఋణదాతల ఖాతా | Dr | 1,82,000 | |
| | To పరిష్కార ఖాతా | | | 1,82,000 |
| | (ఋణదాతలను పరిష్కార ఖాతాకు మళ్ళించి ముగించి నందున) | | | |

| | | | | |
|---|---|---|---|---|
| 3. | బ్యాంకు ఖాతా | Dr | 5,27,200 | |
| | To పరిష్కార ఖాతా | | | 5,27,200 |
| | (ఆస్తులపై సొమ్ము వసూలైనందున) | | | |
| | (1,00,000+ 2,50,000+1,21,000+47,000+9,200) | | | |
| 4. | పరిష్కార ఖాతా | Dr | 1,82,000 | |
| | To బ్యాంకు ఖాతా | | | 1,82,000 |
| | (ఋణదాతలకు చెల్లించినందున) | | | |
| 5. | పరిష్కార ఖాతా | Dr | 3,600 | |
| | To బ్యాంకు ఖాతా | | | 3,600 |
| | (పరిష్కార ఖర్చులు చెల్లించినందున) | | | |
| 6. | X మూలధనం ఖాతా | Dr | 34,200 | |
| | Y మూలధనం ఖాతా | Dr | 20,520 | |
| | Z మూలధనం ఖాతా | Dr | 13,680 | |
| | To పరిష్కార ఖాతా | | | 68,400 |
| | (పరిష్కార ఖాతాలో నష్టం భాగస్తులకు పంచినందున) | | | |
| 7. | X మూలధనం ఖాతా | Dr | 2,95,800 | |
| | To బ్యాంకు ఖాతా | | | 2,95,800 |
| | ( X కి నగదు చెల్లించి ఖాతా పరిష్కారం చేసినందున) | | | |
| 8. | Y ఖాతా | Dr | 1,09,480 | |
| | To బ్యాంకు ఖాతా | | | 1,09,480 |
| | ( Y కి నగదు చెల్లించి ఖాతా పరిష్కారం చేసినందున) | | | |
| 9. | బ్యాంకు ఖాతా | Dr | 45,680 | |
| | To Z మూలధనం ఖాతా | | | 45,680 |
| | ( Z నగదు తెచ్చినందున) | | | |

**పరిష్కార ఖాతా**

Dr | Cr

| | | రూ | | | | రూ |
|---|---|---|---|---|---|---|
| To | వివిధ ఋణగ్రస్తుల ఖాతా | 1,52,000 | By | వివిధ ఋణదాతలు ఖాతా | | 1,82,000 |
| To | సరుకు ఖాతా | 60,000 | By | బ్యాంకు ఖాతా | | 5,27,200 |
| To | ఫిక్చర్లు, బిగింపుల ఖాతా | 10,000 | By | X మూలధనం | 34200 | |
| To | ప్లాంటు, యంత్రాల ఖాతా | 2,90,000 | By | Y మూలధనం | 20520 | |
| To | భూమి, భవనాల ఖాతా | 80,000 | By | Z మూలధనం | 13680 | 68,400 |
| To | బ్యాంకు ఖాతా | 1,82,000 | | | | |
| To | బ్యాంకు ఖాతా | 3,600 | | | | |
| | | **7,77,600** | | | | **7,77,600** |

X మూలధనం ఖాతా

| Dr | రూ | | రూ Cr |
|---|---|---|---|
| To పరిష్కార ఖాతా | 34,200 | By తెచ్చిన నిల్వ | 3,30,000 |
| To బ్యాంకు ఖాతా | 2,95,800 | | |
| | **3,30,000** | | **3,30,000** |

Y మూలధనం ఖాతా

| Dr | రూ | | రూ Cr |
|---|---|---|---|
| To పరిష్కార ఖాతా | 20,520 | By తెచ్చిన నిల్వ | 1,30,000 |
| To బ్యాంకు ఖాతా | 1,09,480 | | |
| | **1,30,000** | | **1,30,000** |

Z మూలధనం ఖాతా

| Dr | రూ | | రూ Cr |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 32,000 | By బ్యాంకు ఖాతా | 45,680 |
| To పరిష్కార ఖాతా | 13,680 | | |
| | **45,680** | | **45,680** |

బ్యాంకు ఖాతా

| Dr | రూ | | రూ Cr |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 18,000 | By పరిష్కార ఖాతా | 1,82,000 |
| To పరిష్కార ఖాతా | 5,27,200 | By పరిష్కార ఖాతా | 3,600 |
| To Z మూలధనం ఖాతా | 45,680 | By X మూలధనం ఖాతా | 2,95,800 |
| | | By Y మూలధనం ఖాతా | 1,09,480 |
| | **5,90,880** | | **5,90,880** |

**ఉదా:3**

A మరియు B లు 2:1 నిష్పత్తిలో పంచుకొంటున్నారు. 31-12-2003 న వ్యాపారాన్ని రద్దు చేయటానికి నిర్ణయించినారు. ఆ రోజున సంస్థ స్థితి క్రింది విధంగా ఉన్నది.

| అప్పులు | రూ | ఆస్తులు | రూ |
|---|---|---|---|
| ఋణదాతలు | 15,000 | ప్లాంటు, యంత్రాలు | 25,000 |
| సాధారణ రిజర్వు | 10,000 | ఫర్నిచర్ | 4,000 |
| A మూలధనం | 22,000 | సరుకు | 10,000 |
| B మూలధనం | 22,000 | ఋణగ్రస్తులు | 20,000 |
| | | నగదు | 10,000 |
| | **69,000** | | **69,000** |

పరిష్కారం క్రింది విధంగా జరిగింది.

1. A ప్లాంటు, యంత్రాలు, ఫర్నిచర్‌ను పుస్తకపు విలువపై 10% తగ్గించి తీసుకున్నాడు.
2. B సరుకు, గుడ్‌విల్ రూ 17500 కు తీసుకున్నాడు.
3. ఋణగ్రస్తులపై 18,500 వసూలైనది
4. ఋణదాతలకు 5% డిస్కౌంటుతో చెల్లించడమైనది.

సంస్థ పుస్తకాలను రద్దు చేయటానికి చిట్టాపద్దులు, ఆవర్జా ఖాతాలు క్రింది విధంగా ఉంటాయి.

**జవాబు**

| | చిట్టాపద్దులు | | రూ | రూ |
|---|---|---|---|---|
| 1. | పరిష్కార ఖాతా | Dr | 5,90,000 | |
| | To ప్లాంటు యంత్రాల ఖాతా | | | 25,000 |
| | To ఫర్నిచర్ ఖాతా | | | 4,000 |
| | To సరుకు ఖాతా | | | 10,000 |
| | To ఋణగ్రస్తుల ఖాతా | | | 20,000 |
| | (ఆస్తులను పరిష్కార ఖాతాకు మళ్ళించి ముగించడానికి) | | | |
| 2. | ఋణదాతల ఖాతా | Dr | 15,000 | |
| | To పరిష్కార ఖాతా | | | 15,000 |
| | (ఋణదాతలను పరిష్కార ఖాతాకు మళ్ళించి ముగించడానికి) | | | |
| 3. | A మూలధనం ఖాతా | Dr | 26,100 | |
| | To పరిష్కార ఖాతా | | | 26,100 |
| | ( A ఆస్తులు తీసుకున్నందున) | | | |
| | (25000+4000=29000-2900=26100) | | | |
| 4. | B ఖాతా | Dr | 17,500 | |
| | To పరిష్కార ఖాతా | | | 17,500 |
| | ( B ఆస్తులను తీసుకున్నందున) | | | |
| 5. | నగదు ఖాతా | Dr | 18,500 | |
| | To పరిష్కార ఖాతా | | | 18,500 |
| | (ఋణగ్రస్తులపై నగదు వసూలైనందున) | | | |
| 6. | పరిష్కార ఖాతా | Dr | 14,250 | |
| | To నగదు | | | 14,250 |
| | (ఋణదాతలకు 5% డిస్కౌంటుతో చెల్లించినందున) | | | |
| 7. | పరిష్కార ఖాతా | Dr | 3,850 | |
| | To A మూలధనం ఖాతా | | | 2,567 |
| | To B మూలధనం ఖాతా | | | 1,283 |
| | (పరిష్కార ఖాతా లాభాన్ని భాగస్తులకు పంచినందున) | | | |

| | | | | |
|---|---|---|---|---|
| 8. | సాధారణ రిజర్వు ఖాతా | Dr | 10,000 | |
| | To A మూలధనం ఖాతా | | | 6,667 |
| | To B మూలధనం ఖాతా | | | 3,333 |
| | (సాధారణ రిజర్వును భాగస్తులకు పంచినందున) | | | |
| 9. | A మూలధనం ఖాతా | Dr | 5,134 | |
| | To నగదు ఖాతా | | | 5,134 |
| | ( A కి నగదు చెల్లించి ఖాతా పరిష్కారం చేసినందున) | | | |
| 10. | B మూలధనం ఖాతా | Dr | 9,116 | |
| | To నగదు ఖాతా | | | 9,116 |
| | ( B కి నగదు చెల్లించి ఖాతా పరిష్కారం చేసినందున) | | | |

## పరిష్కార ఖాతా

Dr Cr

| | | రూ | | | రూ |
|---|---|---|---|---|---|
| To | ప్లాంటు, యంత్రాల ఖాతా | 25,000 | By | ఋణదాతల ఖాతా | 15,000 |
| To | ఫర్నిచర్ ఖాతా | 4,000 | By | A మూలధనం ఖాతా | 26,100 |
| To | సరుకు ఖాతా | 10,000 | By | B మూలధనం ఖాతా | 17,500 |
| To | ఋణగ్రస్తుల ఖాతా | 20,000 | By | నగదు ఖాతా | 18,500 |
| To | నగదు ఖాతా | 14,250 | | | |
| To | A మూలధనం 2567 | | | | |
| To | B మూలధనం 1283 | 3,850 | | | |
| | | **77,100** | | | **77,100** |

## A మూలధనం ఖాతా

Dr Cr

| | | రూ | | | రూ |
|---|---|---|---|---|---|
| To | పరిష్కార ఖాతా | 26,100 | By | తెచ్చిన నిల్వ | 22,000 |
| To | నగదు ఖాతా | 5,134 | By | పరిష్కార ఖాతా | 2,567 |
| | | | By | సాధారణ రిజర్వు ఖాతా | 6,667 |
| | | **31,234** | | | **31,234** |

**B మూలధనం ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| | రూ | | రూ |
| To పరిష్కార ఖాతా | 17,500 | By తెచ్చిన నిల్వ | 22,000 |
| To నగదు ఖాతా | 9,116 | By పరిష్కార ఖాతా | 1,283 |
| | | By సాధారణ రిజర్వు ఖాతా | 3,333 |
| | **26,616** | | **26,616** |

**నగదు ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| | రూ | | రూ |
| To తెచ్చిన నిల్వ | 10,000 | By పరిష్కార ఖాతా | 14,250 |
| To పరిష్కార ఖాతా | 18,500 | By **A** మూలధనం ఖాతా | 5,134 |
| | | By **B** మూలధనం ఖాతా | 9,116 |
| | **28,500** | | **28,500** |

**ఉదా : 4**

P, Q మరియు R లు 2 : 2 : 1 నిష్పత్తిలో లాభ నష్టాలు పంచుకుంటున్నారు. 31-12-2003 న సంస్థ రద్దయింది. ఆ రోజున వారి ఆస్తి అప్పుల పట్టా క్రింది విధంగా ఉంది.

Dr Cr

| అప్పులు | రూ | ఆస్తులు | | రూ |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 20,300 | నగదు | | 4,500 |
| రిజర్వు నిధి | 10,000 | సరుకు | | 16,000 |
| ఉమ్మడి భీమాపాలసీ | 8,000 | ఋణగ్రస్తులు | 10,000 | |
| మూలధనం : | | **Less:** రానిబాకీల నిధి | 500 | 9,500 |
| P | 1,5000 | ఉమ్మడి భీమా పాలసీ | | 11,000 |
| Q | 15,000 | ఆవరణలు | | 30,300 |
| R | 3,000 | | | |
| | **71,300** | | | **71,300** |

**Note:** Z నుండి వచ్చిన రూ 1000 హుండీ ఒకటి బ్యాంకు వద్ద డిస్కౌంటు చేయబడివుంది.

నగదు మరియు భీమా పాలసీ మినహా ఆస్తులన్నియు ఒక కంపెనీకి రూ 65,000 నగదుకు అమ్మినారు. పాలసీని రూ 11,300 లకు రద్దు పరచినారు. 'Z' దివాలా తీయగా అతని స్వంత ఆస్తి నుండి 50% మాత్రమే వసూలైంది. ఋణదాతలకు పూర్తి పరిష్కారంగా రూ 19,500 చెల్లించబడింది. పరిష్కార ఖర్చులు రూ 3000 సంస్థ పుస్తకాలు రద్దు చేయటానికి ఆవర్జా ఖాతాలు క్రింది విధంగా ఉంటాయి.

జవాబు:

**Note:** 'Z' నుంచి వచ్చిన హుండీ డిస్కాంటు చేసినది, అనాదరణ పొందింది. ఆ మొత్తం రూ 1000 అప్పులతో కలిపి చెల్లించవలె. అతని నుండి పూర్తి పరిష్కారంగా వచ్చిన 50% అనగా రూ 500 ఆస్తులపై వచ్చిన నగదుతో కలిపి వేయవలె

**పరిష్కార ఖాతా**

| Dr | | రూ | | Cr | రూ |
|---|---|---|---|---|---|
| To సరుకు ఖాతా | | 16,000 | By | ఋణదాతల ఖాతా | 20,300 |
| To ఋణగ్రస్తుల ఖాతా | | 10,000 | By | భీమాపాలసీ నిధి | 8,000 |
| To ఉమ్మడి భీమా పాలసీ | | 11,000 | By | రానిబాకీల నిధి | 500 |
| To ఆవరణాల ఖాతా | | 30,300 | By | నగదు ఖాతా | 76,800 |
| To నగదు (ఖర్చులు) | | 3,000 | | (65000+11300+500) | |
| To నగదు (19500+1000) | | 20,500 | | | |
| To P మూలధనం | 5920 | | | | |
| To Q మూలధనం | 5920 | | | | |
| To R మూలధనం | 2960 | 14,800 | | | |
| | | **1,05,600** | | | **1,05,600** |

**P మూలధనం ఖాతా**

| Dr | రూ | | Cr | రూ |
|---|---|---|---|---|
| To నగదు ఖాతా | 24,920 | By | తెచ్చిన నిల్వ | 15,000 |
| | | By | పరిష్కార ఖాతా | 5,920 |
| | | By | రిజర్వు ఖాతా | 4,000 |
| | **24,920** | | | **24,920** |

**Q మూలధనం ఖాతా**

| Dr | రూ | | Cr | రూ |
|---|---|---|---|---|
| To నగదు ఖాతా | 24,920 | By | తెచ్చిన నిల్వ | 15,000 |
| | | By | పరిష్కార ఖాతా | 5,920 |
| | | By | రిజర్వు ఖాతా | 4,000 |
| | **24,920** | | | **24,920** |

**R మూలధనం ఖాతా**

| Dr | | Cr | |
|---|---|---|---|
| | రూ | | రూ |
| To నగదు ఖాతా | 7,960 | By తెచ్చిన నిల్వ | 3,000 |
| | | By పరిష్కార ఖాతా | 2,960 |
| | | By రిజర్వు ఖాతా | 2,000 |
| | **7,960** | | **7,960** |

**నగదు ఖాతా**

| Dr | | Cr | |
|---|---|---|---|
| | రూ | | రూ |
| To తెచ్చిన నిల్వ | 4,500 | By పరిష్కార ఖాతా (ఖర్చులు) | 3,000 |
| To పరిష్కార ఖాతా | 76,800 | By పరిష్కార ఖాతా | 20,500 |
| | | By **P** మూలధనం ఖాతా | 24,920 |
| | | By **Q** మూలధనం ఖాతా | 24,920 |
| | | By **R** మూలధనం ఖాతా | 7,960 |
| | **81,300** | | **81,300** |

**ఉదా: 5**

**A, B** మరియు **C** లు 3:2:1 నిష్పత్తిలో లాభ నష్టాలు పంచుకుంటున్నారు. 31-12-2003 న వారి ఆస్తి అప్పుల పట్టా క్రింది విధంగా ఉంది.

| Dr | | Cr | | |
|---|---|---|---|---|
| | రూ | | రూ | |
| ఋణదాతలు | 15,400 | నగదు | | 3,500 |
| చెల్లింపు హుండీలు | 3,600 | సరుకు | | 19,800 |
| **A** అప్పు | 10,000 | ఋణగ్రస్తులు | 15,000 | |
| మూలధనం | | **Less:** రానిబాకీల నిధి | 1,000 | 14,000 |
| **A** | 20,000 | ఉమ్మడి భీమా పాలసీ | | 4,000 |
| **B** | 16,000 | ప్లాంటు, యంత్రాలు | | 43,700 |
| **C** | 8,000 | | | |
| రిజర్వు నిధి | 12,000 | | | |
| | **85,000** | | | **85,000** |

ఆ రోజున సంస్థ రద్దు అయింది. ఉమ్మడి భీమా పాలసీ **A** రూ 5000 లకు తీసుకున్నాడు. సరుకుపై 18,000 ఋణగ్రస్తుల నుండి రూ 14,500, ప్లాంటు పై రూ 36,000 వసూలైంది. అప్పులు పూర్తిగా చెల్లించబడ్డాయి. అంతే కాక డిస్కౌంటు చేసిన రూ 700ల హుండీ ఒకటి అనాదరణ పొందడం చేత ఆ బాకీని కూడా సంస్థ చెల్లించవలసి వచ్చింది. ఖర్చులు లేవని భావించండి. సంస్థను రద్దు చేయటానికి.

ఆవర్జా ఖాతాలు క్రింది విధంగా ఉంటాయి.

**జవాబు:**

**Note:** **A** అప్పు: భాగస్తుల అప్పు పరిష్కార ఖాతాకు మళ్లించరాదు. బయటి వారి అప్పులు తీరిన తరువాత ఈ అప్పును తీర్చవలె. (నగదు ఖాతాలో క్రెడిట్ వైపుకు వస్తుంది).

(2) డిస్కౌంటు చేసిన హుండీలలో అనాదరణ పొందినవి ఆస్తి అప్పుల పట్టాలో లేని అప్పు. అందుచేత పరిష్కార ఖాతాకు మళ్ళించవలసిన అవసరము లేదు. కాని అప్పులు చెల్లించునపుడు ఇదికూడా చెల్లించవలె.

**పరిష్కార ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| | రూ | | రూ |
| To సరుకు ఖాతా | 19,800 | By ఋణదాతల ఖాతా | 15,400 |
| To ఋణగ్రస్తుల ఖాతా | 15,000 | By చెల్లింపు హుండీల ఖాతా | 3,600 |
| To ఉమ్మడి భీమా పాలసీ ఖాతా | 4,000 | By రాని బాకీల నిధి | 1,000 |
| To ప్లాంటు, యంత్రాలు | 43,700 | By మూలధనం ఖాతా | 5,000 |
| To నగదు ఖాతా (15400+3600+700) | 19,700 | By నగదు ఖాతా (18000+14500+36000) | 68,500 |
| | | By A మూలధనం 4350 | |
| | | By B మూలధనం 2900 | |
| | | By C మూలధనం 1450 | 8,700 |
| | **1,02,200** | | **1,02,200** |

**A మూలధనం ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| | రూ | | రూ |
| To పరిష్కార ఖాతా | 5,000 | By తెచ్చిన నిల్వ | 20,000 |
| To పరిష్కార ఖాతా | 4,350 | By రిజర్వు ఖాతా | 6,000 |
| To నగదు ఖాతా | 16,650 | | |
| | **26,000** | | **26,000** |

**B మూలధనం ఖాతా**

| Dr | | రూ | | | రూ | Cr |
|---|---|---|---|---|---|---|
| To | పరిష్కార ఖాతా | 2,900 | By | తెచ్చిన నిల్వ | 16,000 | |
| To | నగదు ఖాతా | 17,100 | By | రిజర్వు ఖాతా | 4,000 | |
| | | **20,000** | | | **20,000** | |

**C మూలధనం ఖాతా**

| Dr | | రూ | | | రూ | Cr |
|---|---|---|---|---|---|---|
| To | పరిష్కార ఖాతా | 1,450 | By | తెచ్చిన నిల్వ | 8,000 | |
| To | నగదు ఖాతా | 8,550 | By | రిజర్వు ఖాతా | 2,000 | |
| | | **10,000** | | | **10,000** | |

**నగదు ఖాతా**

| Dr | | రూ | | | రూ | Cr |
|---|---|---|---|---|---|---|
| To | తెచ్చిన నిల్వ | 3,500 | By | పరిష్కార ఖాతా | 19,700 | |
| To | పరిష్కార ఖాతా | 68,500 | By | A అప్పు ఖాతా | 10,000 | |
| | | | By | A మూలధనం ఖాతా | 16,650 | |
| | | | By | B మూలధనం ఖాతా | 17,100 | |
| | | | By | C మూలధనం ఖాతా | 8,550 | |
| | | **72,000** | | | **72,000** | |

**ఉదా 6:** **A, B** మరియు **C** లు 3:2:1 నిష్పత్తిలో లాభ నష్టాలు పంచుకుంటున్నారు. 31-12-2003 న వారు తమ వ్యాపారాన్ని రద్దు చేయటానికి నిశ్చయించారు. ఆ రోజున వారి ఆస్తి అప్పుల పట్టా క్రింది విధంగా ఉంది.

| **అప్పులు** | **రూ** | **ఆస్తులు** | **రూ** | |
|---|---|---|---|---|
| మూలధనం | | యంత్రాలు | | 40,500 |
| **A** | 40,000 | సరుకు | | 7,550 |
| **B** | **20,000** | పెట్టుబడులు | | 20,830 |
| శ్రీమతి **A** అప్పు | 10,000 | ఉమ్మడి భీమా పాలసీ | | 14,000 |
| ఋణదాతలు | 18,500 | ఋణగ్రస్తులు | 9300 | |
| భీమాపాలసి నిధి | 14,000 | **Less:** రానిబాకీల నిధి | 600 | 8,700 |
| | | C మూలధనం | | 11,500 |
| పెట్టుబడుల మార్పు నిధి | 6,000 | నగదు | | 5,420 |
| | **1,08,500** | | | **1,08,500** |

ఉమ్మడి భీమా పాలసీ రూ 12000 లకు రద్దు చేయబడినది. పెట్టుబడులను **A** రూ 17500 లకు తీసుకొన్నాడు. తన భార్య అప్పును కూడా తీర్చడానికి అంగీకరించినాడు. **B** సరుకంతటినీ రూ 7000 లకు ఋణగ్రస్తులలో రూ 5000 విలువైన వాటిని రూ 4,000 లకు తీసుకున్నాడు. యంత్రాలు రూ 55000 లకు అమ్మకమైనాయి. మిగిలిన ఋణగ్రస్తులపై వాటి పుస్తకపు విలువలో 50% వసూలైనవి. పరిష్కార ఖర్చులు రూ 600.

| (iii) | బ్రాంచి ముగింపు సరుకు ఇన్వాయిస్ ధర | = రు.13,000 |
| | తీ: దీనిలో ఇమిడి వున్న లాభము = 13000×25/125 | 2,600 |
| | బ్రాంచి ముగింపు సరుకు ఖరీదు | 10,400 |

**(a) సరుకును ఖరీదు ప్రకారం చూపించినపుడు**

రాయుడు అండ్ కో పుస్తకాలలో

నెల్లూరు బ్రాంచి ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2003 జ.1 | To తెచ్చిన నిల్వ | | 2003 | By బాంకు - నగదు వసూలు: | |
| | బ్రాంచి సరుకునిల్వ (15000-3000) | 12,000 | డి.31 | నగదు అమ్మకాలు: 8000 | |
| | బ్రాంచి ఋణగ్రస్తులు | 2,700 | | ఋణగ్రస్తులు నుండి వసూలు: 22000 | 30000 |
| | బ్రాంచి చిల్లర నగదు | 100 | | By బ్రాంచికి పంపిన సరుకు | |
| | | | | (సరుకు వాపసు) (1000-200) | 800 |

| | | | | |
|---|---|---|---|---|
| డి.31 | To బ్రాంచికి పంపిన సరుకు (26000-5200) | 20,800 | By తేల్చిన నిల్వ: | |
| | | | బ్రాంచి సరుకు నిల్వ (13000-2600) | 10,400 |
| | To బ్యాంకు - ఖర్చులు : | | బ్రాంచి ఋణగ్రస్తులు | 2,000 |
| | అద్దె 1200 | | బ్రాంచి చిల్లర నగదు | 50 |
| | వేతనాలు 500 | | | |
| | జీతాలు 2300 | 4,000 | | |
| | To లాభనష్టాల ఖాతా (లాభం) | 3,650 | | |
| | | **43,250** | | **43,250** |

**(B)సరుకును ఇన్వాయిస్ ధర ప్రకారం చూపించినపుడు**

**రాయుడు అండ్ కో పుస్తకాలలో**

**నెల్లూరు బ్రాంచి ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2003 | To తెచ్చిన నిల్వ: | రు. | 2003 | By బ్రాంచి సరుకు నిల్వ నిధి | |
| జ.1 | బ్రాంచి సరుకునిల్వ | 8,000 | జ.1 | (ప్రారంభ సరుకులోడింగ్) | |
| | బ్రాంచి ఋణగ్రస్తులు | 10,000 | | (8000 × 33 1/3 / 133 1/3) | 2,000 |
| | బ్రాంచి చిల్లర నగదు | 1,000 | డి.31 | By బాంకు-నగదు వసూలు | |
| | బ్రాంచి ఫర్నీచర్ | 2,000 | | నగదు అమ్మకాలు 50000 | |
| డి.31 | To బ్రాంచికి పంపిన సరుకు | 88,000 | | ఋణగ్రస్తుల నండి వసూలు 20000 | |
| | To బాంకు - ఖర్చులు : | | | భీమా క్లెయిమ్ 500 | 70,500 |
| | రవాణా 500 | | | By బ్రాంచికి పంపిన సరుకు వాపసు | 2,000 |
| | అద్దె 1000 | | | By బ్రాంచికి పంపిన సరుకు | |
| | జీతాలు 1000 | | | | |
| | ప్రకటనలు 200 | 5,600 | | లోడింగ్ (86000 × 33 1/3 /133 1/3) | 21,500 |
| | To బాంకు - చిల్లర నగదు | 2,000 | | By తేల్చిన నిల్వ : | |
| | To బ్రాంచి సరుకు నిల్వ నిధి | | | బ్రాంచి సరుకునిల్వ | 7,800 |
| | (ముగింపు సరుకులో లోడింగ్) | | | బ్రాంచి ఋణగ్రస్తులు | 25,150 |
| | (7800 × 33 1/3 /133 1/3) | 1,950 | | బ్రాంచి చిల్లరనగదు | 1,500 |
| | To లాభనష్టాల ఖాతా (లాభం) | 13,820 | | బ్రాంచి ఫర్నీచర్(2000-80) | 1,920 |
| | | **1,32,370** | | | **1,32,370** |

గమనిక: ఈ ఉదాహరణలో బ్రాంచి ముగింపు సరుకునిల్వను , ముగింపు ఋణగ్రస్తుల నిల్వను మరియు ముగింపు చిల్లర నగదు నిల్వను ఇవ్వలేదు. వీటిని దిగువ తెలిపిన మెమోరాండం ఖాతాల ద్వారా తెలుసుకొనవచ్చును.

**మెమోరాండం సరుకునిల్వ ఖాతా**

| | | | |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 8,000 | By నగదు అమ్మకాలు | 50,000 |
| To బ్రాంచికి పంపిన సరుకు | 88,000 | By అరువు అమ్మకాలు | 36,000 |
| To అమ్మకాల వాపసులు | 800 | By అగ్ని ప్రమాదానికి గురియైన సరుకు | 1,000 |
| | | By బ్రాంచి నుండి సరుకు వాపసు | 2,000 |
| | | By తేల్చిన నిల్వ | 7,800 |
| | **96,800** | | **96,800** |

మెమోరాండం ఋణగ్రస్తుల ఖాతా

| | | | |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 1,000 | By బాంకు (70500-50000-500) | 20,000 |
| To అరువు అమ్మకాలు | 36,000 | By అమ్మకాల వాపసులు | 800 |
| | | By రాని బాకీలు | 50 |
| | | By తేల్చిన నిల్వ | 25,150 |
| | **46,000** | | **46,000** |

మెమోరాండం చిల్లర నగదు ఖాతా

| | | | |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 1,000 | By చిల్లర ఖర్చులు-చెల్లించినవి | 1,500 |
| To బాంకు | 2,000 | By తేల్చిన నిల్వ | 1,500 |
| | **3,000** | | **3,000** |

### 11.5.2 సరుకు మరియు ఋణగ్రస్తుల పద్ధతి (Stock and Debtors System)

అస్వతంత్ర బ్రాంచీల వ్యవహారాలకు హెడ్డాఫీసు పుస్తకాలలో ఖాతాలను నిర్వహించుటలో ఇది రెండవ పద్ధతి. బ్రాంచి పెద్దదిగా వున్నప్పుడు మరియు బ్రాంచికి సరుకును ఇన్వాయిస్ ధర ప్రకారం సరఫరా చేయుచున్నప్పుడు ఈ పద్ధతి అనువైనది. ఈ పద్ధతి ప్రకారం హెడ్డాఫీసు పుస్తకాలలో బ్రాంచి ఖాతాను తయారు చేయరు. ప్రత్యామ్నాయంగా దిగువ తెలిపిన అనేక ఖాతాలను తయారు చేయుదురు.

**1. బ్రాంచి సరుకు నిల్వ ఖాతా (Branch Stock Account)**

బ్రాంచికి పంపిన సరుకు, బ్రాంచి వద్ద అమ్మిన సరుకు, సరుకు వాపసులు, సరుకులో తరుగు లేదా మిగులు, మొదలగు అంశములు ఈ ఖాతాలో నమోదగును. ఈ ఖాతాలోని తేల్చిన నిల్వ బ్రాంచి దగ్గర వున్న ముగింపు సరుకు ఇన్వాయిస్ ధరను తెలుపును.

**2. బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతా (Branch Debtors Account)**

బ్రాంచి దగ్గర అరువు అమ్మకాలు, అమ్మకాల వాపసులు, ఋణగ్రస్తుల నుండి నగదు వసూలు, రాని బాకీలు, ఇచ్చిన డిస్కౌంట్లు మొదలగు వ్యవహారములు ఈ ఖాతాలో నమోదగును. ఈ ఖాతాలోని తేల్చిన నిల్వ ఋణగ్రస్తుల ముగింపు నిల్వను సూచించును.

**3. బ్రాంచి ఖర్చుల ఖాతా(Branch Expenses Account)**

బ్రాంచి కోసం హెడ్డాఫీసు చెల్లించిన ఖర్చులతో పాటు రాని బాకీలు, ఇచ్చిన డిస్కౌంట్లు మొదలగునవి కూడా ఈ ఖాతాలో డెబిట్ చేయబడును. ముగింపులో ఈ ఖాతా నిల్వను బ్రాంచి లాభనష్టాల ఖాతాకు మళ్ళించుట జరుగును.

**4. బ్రాంచికి పంపిన సరుకుఖాతా(Goods sent to Branch Accounts)**

హెడ్డాఫీసు బ్రాంచికి పంపిన సరుకు, బ్రాంచి నుండి హెడ్డాఫీకు సరకు వాపసు మరియు పంపిన సరుకు విలువలో "లోడింగ్" ఈ ఖాతాకు నమోదగును. ఈ ఖాతాలోని తేల్చిన నిల్వ బ్రాంచికి పంపిన నికర సరుకు ఖరీదుకు సమానమగును. దీనిని కొనుగోలు ఖాతా లేదా వర్తకపు ఖాతాకు మళ్ళించి ముగించుట జరుగును.

**5. బ్రాంచికి సరుకు నిల్వ నిధి ఖాతా (Branch Stock Reserve Account)**

బ్రాంచి ప్రారంభ మరియు ముగింపు సరుకు నిల్వలలోని ఇన్వాయిస్ ధర వ్యత్యాసములు (లోడింగ్) ఈ ఖాతాకు నమోదగును. ఈ ఖాతాలోని తేల్చిన నిల్వ ముగింపు సరుకు నిల్వ నిధిని సూచించును.

**6. బ్రాంచి సర్దుబాటు ఖాతా (Branch Adjustment Account)**

బ్రాంచి ప్రారంభ మరియు ముగింపు సరుకునిల్వ నిధులు, బ్రాంచికి పంపిన సరుకు విలువలో "లోడింగు" బ్రాంచి సరుకు నిల్వల తరుగు లేదా మిగులులో "లోడింగ్" మొదలగు సర్దుబాట్లు ఈ ఖాతాలో నమోదగును. ఈ ఖాతాలోని తేల్చిన నిల్వ స్థూల లాభము / స్థూల నష్టముగా బ్రాంచి లాభనష్టాల ఖాతాకు మళ్ళించబడును.

**7. బ్రాంచి లాభనష్టాల ఖాతా (Branch Profit and Loss Account)**

బ్రాంచి స్థూల లాభ నష్టాలతో పాటు, బ్రాంచి ఖర్చులు, బ్రాంచి సరుకు నిల్వల తరుగు లేక మిగులు ఖరీదు మొదలగు అంశాలు ఈ ఖాతాకు నమోదగును. ఈ ఖాతాలోని తేల్చిన నిల్వను నికర లాభము/నికర నష్టముగా సాధారణ లాభనష్టాల ఖాతాకు మళ్ళించుట జరుగును. పైన తెలిపిన ఖాతాలే గాక అవసరమును బట్టి బ్రాంచి స్థిరాస్తుల ఖాతా బ్రాంచి నగదు ఖాతా అనే ఖాతాలను కూడా తయారుచేయవచ్చును.

**(ఎ) బ్రాంచి స్థిరాస్తుల ఖాతా: (Branch Fixed Assets Account)**

బ్రాంచి వద్ద వున్న స్థిరాస్తుల వివరాలు బ్రాంచి కోసం కొన్న స్థిరాస్తుల, తరుగుదల మొదలగునవి ఈ ఖాతాకు నమోదగును. ఈ ఖాతాలోని తేల్చిన నిల్వ బ్రాంచి స్థిరాస్తుల ముగింపు నిల్వను తెలియజేయును.

**(బి) బ్రాంచి నగదుఖాతా (Brach Cash Account)**

బ్రాంచికి పంపిన నగదు, బ్రాంచి నుండి వచ్చిన నగదు, అమ్మకాల ద్వారా బ్రాంచికి చేరిన నగదు మొదలగు వ్యవహారములు ఈ ఖాతాలో నమోదగును. ఈ ఖాతాలోని తేల్చిననిల్వ ముగింపులో బ్రాంచి వద్దనున్న నగదు నిల్వను తెలుపును.

గమనిక: అభ్యాసములో సాధారణంగా మొదటి ఏడు ఖాతాలు ఏర్పాటు చేయట జరుగును.

## నమూనా చిట్టాపద్దులు:-

సరుకు మరియు ఋణగ్రస్తుల పద్ధతిలో బ్రాంచి వ్యవహారములను నమోదు చేయుటకు హెడ్డాఫీసు పుస్తకాలలో ఈ క్రింది చిట్టాపద్దులు అవసరమగును.

1. బ్రాంచికి సరుకు పంపినందుకు (ఇన్వాయిస్ ధరతో)

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి సరుకు నిల్వ ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచికి పంపిన సరుకు ఖాతా | | | xxxx |

2. బ్రాంచి నుండి సరుకు వాపసు వచ్చినందుకు

| | | | |
|---|---|---|---|
| బ్రాంచికి పంపిన సరుకుఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి సరుకునిల్వ ఖాతా | | | xxxx |

3. బ్రాంచి సరుకును నగదుకు అమ్మినందుకు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి సరుకునిల్వ ఖాతా | | | xxxx |

4. బ్రాంచి సరుకును అరువుపై అమ్మినందుకు

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి సరుకు నిల్వ ఖాతా | | | xxxx |

5. ఋణగ్రస్తుల నుండి నగదు వసూలైనందుకు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతా | | | xxxx |

6. ఋణగ్రస్తుల నుండి సరుకు వాపసు వచ్చినందుకు

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి సరుకునిల్వ ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతా | | | xxxx |

7. ఋణగ్రస్తులకు డిస్కౌంట్ అనుమతించినందుకు

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి ఖర్చుల ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతా | | | xxxx |

8. రాని బాకీలను రద్దు పరచినందుకు

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి ఖర్చుల ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతా | | | xxxx |

9. బ్రాంచి కోసం స్థిరాస్తులను కొన్నందుకు

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి స్థిరాస్తుల ఖాతా | Dr | xxxx | |
| To బ్యాంకు ఖాతా | | | xxxx |

10. బ్రాంచి స్థిరాస్తులపై తరుగుదలను ఏర్పాటు చేసినందుకు

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి ఖర్చుల ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి స్థిరాస్తుల ఖాతా | | | xxxx |

11. బ్రాంచి సరుకునిల్వలో తరుగును సర్దుబాటు చేసినందుకు

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి సర్దుబాటు ఖాతా | Dr | xxxx | |
| బ్రాంచి లాభనష్టాల ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి సరుకునిల్వ ఖాతా | | | xxxx |

12. బ్రాంచి సరుకు నిల్వలో మిగులును సర్దుబాటు చేసినందుకు

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి సరుకునిల్వ ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి సర్దుబాటు ఖాతా | | xxxx | |
| To బ్రాంచి లాభనష్టాల ఖాతా | | | xxxx |

13. బ్రాంచికి పంపిన సరుకు విలువలోని లోడింగ్‌ను సర్దుబాటు చేసినందుకు (ఇన్వాయిస్ ధర ఆధిక్యత)

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి పంపిన సరుకు ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి సర్దుబాటు ఖాతా | | | xxxx |

| | | | |
|---|---|---|---|
| 14. బ్రాంచి ప్రారంభ సరుకు నిల్వలోని లోడింగ్‌ను సర్దుబాటు చేసినందుకు | | | |
| బ్రాంచి సరుకునిల్వ నిధి ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి సర్దుబాటు ఖాతా | | | xxxx |
| 15. బ్రాంచి ముగింపు సరుకు నిల్వలోని లోడింగ్‌ను సర్దుబాటు చేసినందుకు | | | |
| బ్రాంచి సర్దుబాటు ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి సరుకునిల్వ నిధి ఖాతా | | | xxxx |
| 16. బ్రాంచి స్థూల లాభమును మళ్ళించనందుకు | | | |
| బ్రాంచి సర్దుబాటు ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి లాభనష్టాల ఖాతా | | | xxxx |
| 17. బ్రాంచి స్థూల నష్టమును మళ్ళించినందుకు | | | |
| బ్రాంచి లాభనష్టాల ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి సర్దుబాటు ఖాతా | | | xxxx |
| 18. బ్రాంచి ఖర్చుల ఖాతాను ముగించినందుకు | | | |
| బ్రాంచి లాభనష్టాల ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి ఖర్చుల ఖాతా | | | xxxx |
| 19. బ్రాంచి నికర లాభనష్టాలను మళ్ళించినందుకు | | | |
| (ఎ) నికర లాభమయితే | | | |
| బ్రాంచి లాభనష్టాల ఖాతా | Dr | xxxx | |
| To సాధారణ లాభనష్టాల ఖాతా | | | xxxx |
| (బి) నికర నష్టమయితే | | | |
| సాధారణ లాభనష్టాల ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి లాభనష్టాల ఖాతా | | | xxxx |
| 20. బ్రాంచికి పంపిన సరుకు ఖాతాను ముగించినందుకు | | | |
| బ్రాంచికి పంపిన సరుకు ఖాతా | Dr | xxxx | |
| To కొనుగోలు ఖాతా / వర్తకపు ఖాతా | | | xxxx |

గమనిక: బ్రాంచి సరుకు నిల్వ ఖాతాను "బ్రాంచి స్టాక్ ఖాతా" అని మరియు బ్రాంచి సరుకునిల్వ నిధి ఖాతాను "బ్రాంచి స్టాక్ రిజర్వు ఖాతా" అని వ్యవహరించవచ్చును.

ఉదా:5: అలహాబాద్‌లోని అశోక్ లిమిటెడ్ వారికి జైపూర్‌లో ఒక బ్రాంచి వున్నది. సరుకును ఖరీదుపై 25% కలిపి ఇన్వాయిస్ ధరకు సరఫరా చేయుట జరుగును. 31.12.2003 తో అంతమయ్యే సంవత్సరమునకు బ్రాంచికి సంబంధించిన ఈ క్రింది వ్యవహారాలతో "సరుకు మరియు ఋణగ్రస్తుల" పద్ధతిలో హెడ్డాఫీస్ పుస్తకాలలో అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారుచేయండి.

| | రూ. |
|---|---|
| 1.1.2003 న బ్రాంచి సరుకునిల్వ (ఇన్వాయిస్ ధర) | 20,000 |
| 1.1.2003 న బ్రాంచి ఋణగ్రస్తుల నిల్వ | 10,000 |
| సంవత్సరంలో జరిగిన వ్యవహారములు :- | |
| బ్రాంచికి ఇన్వాయిస్ చేసిన సరుకు | 3,00,000 |
| నగదు అమ్మకాలు | 90,000 |
| అరువు అమ్మకాలు | 1,85,000 |
| ఋణగ్రస్తుల నుండి వసూలైన నగదు | 1,40,000 |
| ఖాతాదారులకు అనుమతించిన డిస్కౌంట్ | 5,000 |
| ఖాతాదారులు వాపసు చేసిన సరుకు | 6,000 |
| ఖర్చులకై బ్రాంచికి పంపిన నగదు: | |
| జీతాలు 5,600 | |
| అద్దె 2,400 | |
| ఇతర ఖర్చులు 2,000 | 10,000 |
| 31.12.2003 న బ్రాంచి సరుకు నిల్వ (ఇన్వాయిస్ ధర) | 50,000 |

జవాబు.

**అశోక్ లిమిటెడ్ పుస్తకాలలో**

**ఆవర్జా ఖాతాలు**

**బ్రాంచి సరుకు నిల్వ ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2003 | To తెచ్చిన నిల్వ: | 20,000 | 2003 | By బ్యాంక్ (నగదు అమ్మకాలు) | 90,000 |
| జ.1 | To బ్రాంచికి పంపిన నగదు | 3,00,000 | జ.1 | By బ్రాంచి ఋణగ్రస్తులు | |
| | To బ్రాంచి ఋణగ్రస్తులు | 6,000 | | (అరువు అమ్మకాలు) | 1,85,000 |
| | | | | By బ్రాంచి సర్దుబాటు ఖాతా | |
| | | | | (తరుగులో లోడింగు) | 200 |
| | | | | By బ్రాంచి లాభనష్టాల ఖాతా | |
| | | | | (తరుగు ఖరీదు) | 800 |
| | | | | By తేల్చిన నిల్వ | 50,000 |
| | | **3,26,000** | | | **3,26,000** |

**బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2003 | To తెచ్చిన నిల్వ | 10,000 | 2003 | By బ్యాంకు | 1,40,000 |
| జ.1 | To బ్రాంచి సరుకునిల్వ ఖాతా | 1,85,000 | డి.31 | By బ్రాంచి సరుకు నిల్వ వాపసు | 6,000 |
| | | | | By బ్రాంచి ఖర్చులు - డిస్కౌంటు | 5,000 |
| | | | | By తేల్చిన నిల్వ | 44,000 |
| | | **3,26,000** | | | **3,26,000** |

### బ్రాంచి ఖర్చుల ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2003 | To బ్యాంకు: | | 2003 | By బ్రాంచి లాభనష్టాల ఖాతా | 15,000 |
| డి.31 | జీతాలు 5600 | | డి.31 | | |
| | అద్దె 2400 | | | | |
| | ఇతర ఖర్చులు 2000 | 10,000 | | | |
| | To బ్రాంచి ఋణగ్రస్తులు | 5,000 | | | |
| | | **15,000** | | | **15,000** |

### బ్రాంచి సరుకు నిల్వ నిధి ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2003 | To బ్రాంచి సర్దుబాటు ఖాతా | 4,000 | 2003 | By తెచ్చిన నిల్వ 20000×25/125 | 4,000 |
| డి.31 | To తేల్చిన నిల్వ | 10,000 | జ.1 | | |
| | | | డి.31 | By బ్రాంచి సర్దుబాటు ఖాతా | |
| | | | | 50000×25/125 | 10,000 |
| | | **14,000** | | | **14,000** |

### బ్రాంచికి పంపిన సరుకు ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2003 | To బ్రాంచి సర్దుబాటు ఖాతా లోడింగ్ | | 2003 | By బ్రాంచి సరుకు నిల్వ ఖాతా | 3,00,000 |
| డి.31 | 3,00,000 × 25/125 | 60,000 | డి.31 | | |
| | To వర్తకపు ఖాతా | 2,40,000 | | | |
| | | **3,00,000** | | | **3,00,000** |

### బ్రాంచి సర్దుబాటు ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2003 | To బ్రాంచి సరుకు నిల్వ ఖాతా | | 2003 | By బ్రాంచి సరుకు నిల్వ నిధి | |
| డి.31 | (తరుగులో లోడింగు) | 200 | డి.31 | (ప్రారంభ సరుకు లోడింగ్) | 4,000 |
| | To బ్రాంచి సరుకునిల్వ నిధి ఖాతా | | | | |
| | (ముగింపు సరుకు లోడింగ్) | 10,000 | | By బ్రాంచి పంపిన సరుకు | |
| | | | | (పంపిన సరుకులో లోడింగ్) | 60,000 |
| | To బ్రాంచి లాభనష్టాల ఖాతా | | | | |
| | (స్థూల లాభం) | 53,800 | | | |
| | | **64,000** | | | **64,000** |

### బ్రాంచి లాభనష్టాల ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2003 | To బ్రాంచి సరుకు నిల్వ ఖాతా | | 2003 | By బ్రాంచి సర్దుబాటు ఖాతా | |
| డి.31 | (తరుగు ఖరీదు) | 800 | డి.31 | (స్థూల లాభం) | 53,800 |
| | To బ్రాంచి ఖర్చుల ఖాతా | 15,000 | | | |
| | To సాధారణ లాభనష్టాల ఖాతా | | | | |
| | (నికర లాభం) | 38,000 | | | |
| | | **53,800** | | | **53,800** |

గమనిక: ఖరీదు +25% గా ఇన్వాయిస్ ధర నిర్ణయించబడినది. ఖరీదు రు.100 అయితే ఇన్వాయిస్ ధర 100+25 = రు.125 ఇన్వాయిస్ ధరలో లోడింగ్ నిష్పత్తి = 25/125 అగును. అందుచేత సరుకు అంశాలలో లోడింగ్‌ను గణనచేయుటకు ఇన్వాయిస్ ధరలను 25/125 చేత గుణించవలెను.

**ఉదా:6:** భారత్ కాస్మటిక్స్ లిమిటెడ్ వారికి ఆగ్రా మరియు కాన్పూర్‌లలో రెండు బ్రాంచిలు వున్నవి. హెడ్డాఫీసు సరుకును ఖరీదు + 50% ధరకు బ్రాంచిలకు ఇన్వాయిస్ చేయుచుండును. బ్రాంచిలు తమ నగదు వసూళ్ళను ఎప్పటికప్పుడు హెడ్డాఫీసు ఖాతాలో జమ చేయుచుండును. బ్రాంచిల ఖర్చులను నేరుగా హెడ్డాఫీసు చెల్లించుచుండును. 2003, డిసెంబర్ 31 తో అంతమయ్యే సంవత్సరమునకు బ్రాంచిలకు సంబంధించిన ఈ క్రింది వ్యవహారాలతో హెడ్డాఫీస్ పుస్తకాలలో "సరుకు మరియు ఋణగ్రస్తుల పద్ధతి" లో అవసరమైన ఖాతాలను తయారు చేయండి.

| | ఆగ్రా | కాన్పూర్ |
|---|---|---|
| 2003 జనవరి 1 న బ్రాంచి సరుకు నిల్వ (ఇన్వాయిస్ ధర) | 9,300 | 15,600 |
| 2003 జనవరి 1 న బ్రాంచి ఋణగ్రస్తులు | 6,800 | 8,700 |
| బ్రాంచికి ఇన్వాయిస్ చేసిన సరుకు (ఖరీదు) | 34,000 | 36,000 |
| బ్రాంచిల దగ్గర అమ్మకాలు : | | |
| నగదు అమ్మకాలు | 25,010 | 35,000 |
| అరువు అమ్మకాలు | 31,000 | 30,100 |
| ఋణగ్రస్తుల నుండి వసూలైన నగదు | 30,400 | 29,800 |
| ఋణగ్రస్తుల నుండి సరుకు వాపసులు | 1,200 | 1,500 |
| బ్రాంచి నుండి హెడ్డాఫీసుకు సరుకు వాపసులు | 1,500 | - |
| కాన్పూర్ బ్రాంచి నుండి ఆగ్రా బ్రాంచికి సరుకు బదిలీ | 2,100 | 2,100 |
| సరుకు నిల్వలో మిగులు | - | 300 |
| సరుకు నిల్వలో తరుగు | 450 | - |
| ఖాతాదారులకు అనుమతించిన డిస్కౌంట్ | 200 | 350 |
| బ్రాంచిల వద్ద ఖర్చులు | 5,400 | 6,700 |

జవాబు:

**భారత్ కాస్మటిక్స్ లిమిటెడ్ పుస్తకాలలో**

**ఆవర్జా ఖాతా**

**బ్రాంచి సరుకు నిల్వ ఖాతా**

| తేది | | ఆగ్రా | కాన్పూర్ | తేది | | ఆగ్రా | కాన్పూర్ |
|---|---|---|---|---|---|---|---|
| 2003 | To తెచ్చిన నిల్వ | 9,300 | 15,600 | 2003 | By బాంకు - నగదు అమ్మకం | 25,010 | 35,000 |
| జ.1 | To బ్రాంచికి పంపిన సరకు | | | డి.31 | By బ్రాంచి -ఋణగ్రస్తులు | | |
| | (ఇన్వాయిస్ ధర) | 51,000 | 54,000 | | అరువు-అమ్మకాలు | 31,000 | 30,100 |
| | To బ్రాంచి ఋణగ్రస్తులు - | | | | బ్రాంచికి పంపిన | | |
| | వాపసులు | 1,200 | 1,500 | | By సరుకు వాపసు | 1,500 | - |
| | To బ్రాంచికి పంపిన సరుకు - | | | | బ్రాంచికి పంపిన సరకు | | |
| | సరుకు బదిలీ | 2,100 | - | | By సరుకు బదిలీ | - | 2,100 |
| | To బ్రాంచి సర్దుబాటు ఖాతా | | | | By బ్రాంచి సర్దుబాటు ఖాతా | | |
| | (సరుకు మిగులులో లోడింగ్) | - | 100 | | సరుకు తరుగుకై లోడింగ్ | 150 | - |
| | To బ్రాంచి లాభనష్టాల ఖాతా - | | | | By బ్రాంచి లాభనష్టాల ఖాతా | | |
| | మిగులు ఖరీదు | | 200 | | సరుకు తరుగు ఖరీదు | 300 | - |
| | | | | | By తేల్చిన నిల్వ | 5,640 | 4,200 |
| | | **63,600** | **71,400** | | | **63,600** | **71,400** |

**బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతా**

| తేది | | ఆగ్రా | కాన్పూర్ | తేది | | ఆగ్రా | కాన్పూర్ |
|---|---|---|---|---|---|---|---|
| 2003 | To తెచ్చిన నిల్వ | 6,800 | 8,700 | 2003 | By బాంకు-నగదు వసూలు | 30,400 | 29,800 |
| జ.1 | To బ్రాంచి సరుకునిల్వ | | | | | | |
| డి.31 | అరువు అమ్మకాలు | 31,000 | 30,100 | | By బ్రాంచి సరుకు నిల్వ | | |
| | | | | | అమ్మకపు వాపసులు | 1,200 | 1,500 |
| | | | | | By బ్రాంచి ఖర్చులు-డిస్కౌంట్ | 200 | 350 |
| | | | | | By తేల్చిన నిల్వ | 6,000 | 7,150 |
| | | **37,800** | **38,800** | | | **37,800** | **38,800** |

**బ్రాంచి ఖర్చుల ఖాతా**

| తేది | | ఆగ్రా | కాన్పూర్ | తేది | | ఆగ్రా | కాన్పూర్ |
|---|---|---|---|---|---|---|---|
| 2003 | To బాంకు | 5,400 | 6,700 | 2003 | By బ్రాంచి లాభనష్టాల ఖాతా | 5,600 | 7,050 |
| డి.31 | To బ్రాంచి ఋణగ్రస్తులు | 200 | 350 | డి.31 | | | |
| | | **5,600** | **7,050** | | | **5,600** | **7,050** |

### బ్రాంచి సరుకు నిల్వ నిధి ఖాతా

| తేది | | ఆగ్రా | కాన్పూర్ | తేది | | ఆగ్రా | కాన్పూర్ |
|---|---|---|---|---|---|---|---|
| 2003 | To బ్రాంచి సర్దుబాటు ఖాతా | 3,100 | 5,200 | 2003 | By తెచ్చిన నిల్వ | | |
| డి.31 | | | | జ.1 | (ప్రారంభ సరుకులో లోడింగ్) | 3,100 | 5,200 |
| | To తేల్చిన నిల్వ | 1,880 | 1,400 | డి.31 | By బ్రాంచి సర్దుబాటు ఖాతా | | |
| | | | | | (ముగింపు సరుకులో లోడింగ్) | 1,880 | 1,400 |
| | | **4,980** | **6,600** | | | **4,980** | **6,600** |

### బ్రాంచికి పంపిన సరుకు ఖాతా

| తేది | | ఆగ్రా | కాన్పూర్ | తేది | | ఆగ్రా | కాన్పూర్ |
|---|---|---|---|---|---|---|---|
| 2003 | To బ్రాంచి సరుకు ఖాతా-వాపసు | 1,500 | - | 2003 | By బ్రాంచి సరుకు నిల్వ | 51,000 | 54,000 |
| డి.31 | To బ్రాంచి సరుకు నిల్వ ఖాతా | | | డి.31 | | | |
| | బదిలీ | - | 2,100 | | By బ్రాంచి సరుకునిల్వ ఖాతా | | |
| | To బ్రాంచి సర్దుబాటు ఖాతా | | | | బదిలీ | 2,100 | - |
| | లోడింగ్ | 17,200 | 17,300 | | | | |
| | To వర్తకపు ఖాతా | 34,400 | 34,600 | | | | |
| | | **53,100** | **54,00** | | | **53,100** | **54,000** |

### బ్రాంచి సర్దుబాటు ఖాతా

| తేది | | ఆగ్రా | కాన్పూర్ | తేది | | ఆగ్రా | కాన్పూర్ |
|---|---|---|---|---|---|---|---|
| 2003 | To బ్రాంచి సరుకు నిల్వ -తరుగు | 150 | - | 2003 | By బ్రాంచి సరుకు నిల్వ నిధి | 3,100 | 5,200 |
| డి.31 | To బ్రాంచి సరుకు నిల్వ నిధి | | | డి.31 | By బ్రాంచి సరుకు నిల్వ మిగులు | - | 100 |
| | (ముగింపు) | 1,880 | 1,400 | | | | |
| | To బ్రాంచి లాభనష్టాల ఖాతా | 18,270 | 21,200 | | By బ్రాంచికి పంపిన సరుకు-లోడింగ్ | 17,200 | 17,300 |
| | (స్థూలలాభం) | | | | | | |
| | | **20,300** | **22,600** | | | **20,300** | **22,600** |

### బ్రాంచి లాభనష్టాల ఖాతా

| తేది | | ఆగ్రా | కాన్పూర్ | తేది | | ఆగ్రా | కాన్పూర్ |
|---|---|---|---|---|---|---|---|
| 2003 | To బ్రాంచి సరుకు నిల్వ ఖాతా | | | 2003 | By బ్రాంచి సర్దుబాటు ఖాతా | | |
| డి.31 | తరుగు | 300 | - | డి.31 | (స్థూలలాభం) | 18,270 | 21,200 |
| | To బ్రాంచి ఖర్చుల ఖాతా | 5,600 | 7,050 | | By బ్రాంచి సరుకు నిల్వ ఖాతా | - | 200 |
| | To సాధారణ లాభనష్టాల ఖాతా | | | | (మిగులు) | | |
| | (నికర లాభం) | 12,370 | 14,350 | | | | |
| | | **18,270** | **21,400** | | | **18,270** | **21,400** |

గమనిక : ఈ అభ్యాసములో బ్రాంచిలకు పంపిన సరుకు ఖరీదు ఇవ్వబడినది. ఆ సరుకు ఇన్వాయిస్ ధరలను ఈ క్రింది విధంగా కనుగొనుట జరిగింది. ఆగ్రా బ్రాంచికి పంపిన సరుకు ఇన్వాయిస్ ధర = 34,000× 150 / 100 = రూ. 51,000

కాన్పూరు బ్రాంచికి పంపిన సరుకు ఇన్వాయిస్ ధర = 36,000 × 150 / 100 = రూ. 54,000

ఇన్వాయిస్ ధరలో లోడింగ్ నిష్పత్తి = 50 / 150 =1/ 3

ఆగ్రా బ్రాంచికి పంపిన నికర సరుకు ఇన్వాయిస్ ధర = 51,000 + 2,100 - 1,500 = రూ. 51,600

దీనిపై లోడింగ్ =51,600 × 50/150= రూ. 17,200

కాన్పూరు బ్రాంచికి పంపిన నికర సరుకు ఇన్వాయిస్ ధర = 54,000 - 2,100 = రూ. 51,900

దీనిపై లోడింగ్ = 51,900 × 50/150 =రూ.17,300

### 11.5.3. ముగింపు ఖాతాల పద్ధతి (Final Accounts System)

అస్వంతంత్ర బ్రాంచి వ్యవహారములను హెడ్డాఫీసు పుస్తకాలలో ముగింపు ఖాతాల పద్ధతిలో కూడా నమోదు చేయవచ్చును. అనగా బ్రాంచి ద్వారా సంపాదించిన లాభనష్టాలను కనుగొనుటకు బ్రాంచి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాను తయారు చేయవచ్చును. అయితే ఈ పద్ధతిలో బ్రాంచికి పంపిన సరుకు బ్రాంచి ప్రారంభ మరియు ముగింపు సరుకు విలువలను ఖరీదు ప్రకారం నమోదు చేయవలెను. మెమోరాండం బ్రాంచి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా ద్వారా నికర లాభనష్టాలు కనుగొన్నప్పటికీ బ్రాంచి ఖాతాను కూడా తయారుచేయవలసి యుండును. ఇక్కడ బ్రాంచి ఖాతా ఋణగ్రస్తుల పద్ధతిలో వలె నామమాత్రపు ఖాతా లక్షణమును గాక వ్యక్తిగత ఖాతా లక్షణమును కలిగియుండును. సంవత్సరాంతంలో బ్రాంచి ఖాతా నిల్వ బ్రాంచి వద్ద నున్న నికర ఆస్తులు (ఆస్తులు - అప్పులు)గా పరిగణించబడి హెడ్డాఫీస్ ఆస్థి అప్పుల పట్టీలో ఆస్తుల వైపున చూపించబడును.

**ఉదా :-7 :**

అశ్వనీ అండ్ కో వారికి నాగపూర్‌లో ఒక బ్రాంచి వున్నది. బ్రాంచికి అవసరమైన సరుకును హెడ్డాఫీస్ ఖరీదుపై 25% లాభమును కలిపిన ఇన్వాయిస్ ధరకు సరఫరా చేయుచుండును. బ్రాంచి ఖర్చులన్నింటినీ హెడ్డాఫీస్ చెల్లించుచుండును.. బ్రాంచి తన అమ్మకాల ఆవర్జాను నిర్వహిస్తూ వారాంతమున హెడ్డాఫీస్‌కు నివేదికలను పంపుతూ, నగదు వసూళ్ళను ఎప్పటికప్పుడు హెడ్డాఫీస్ పేర జమ చేయుచుండును. 31.డిసెంబరు,2003 తో అంతమయ్యే సంవత్సరమునకు బ్రాంచి వ్యవహారములు ఈ క్రింది విధంగా వున్నవి.

| | |
|---|---|
| 1.1.2003న సరుకు నిల్వ (ఇన్వాయిస్ ధర) | 30,000 |
| నగదు అమ్మకాలు | 1,08,600 |
| అరువు అమ్మకాలు | 1,25,200 |
| అమ్మకాల వాపసులు | 2,300 |
| ఋణగ్రస్తులు 1.1.2003న | 28,000 |
| ఋణగ్రస్తులు 31.12.2003న | 34,000 |
| అద్దె , రేట్లు | 3,200 |
| జీతాలు | 16,000 |
| రాని బాకీలు | 6,000 |
| సాధారణ ఖర్చులు | 2,600 |
| హెడ్డాఫీస్ సరఫరా చేసిన సరుకు(ఇన్వాయిస్ ధర) | 1,50,000 |
| ప్రకటన ఖర్చులు | 7,500 |
| 31.12.2003న సరుకు నిల్వ (ఇన్వాయిస్ ధర) | 4,500 |
| 1.1.2003న బ్రాంచి ఫర్నీచర్ | 10,000 |

హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాను మరియు బ్రాంచి ఖాతాను తయారు చేయండి. ఫర్నిచర్ పై 10% తరుగుదల ఏర్పాటు చేయవలెను.

## అశ్వనీ అండ్ కో వారి పుస్తకాలలో

## 31.12.2003తో అంతమయ్యే సం॥నకు నాగపూర్ బ్రాంచి వర్తకపు మరియు లాభనష్టాలఖాతా

| | రూ. | | | రూ. |
|---|---|---|---|---|
| To ప్రారంభపు సరుకు (30,000×200/125) | 24,000 | By అమ్మకాలు | | |
| To హెడ్డాఫీస్ నుండి పంపిన సరుకు | | నగదు అమ్మకాలు | 1,08,600 | |
| (1,50,000×100/125) | 1,20,000 | అరువు అమ్మకాలు | 1,25,200 | |
| To స్థూలలాభం C/d | 1,23,500 | | 2,38,800 | |
| | | తీ: అమ్మకపు వాపసులు | 2,300 | 2,31,500 |
| | | By ముగింపు సరుకు (4,500×100/125) | | 36,000 |
| 2,67,500 | | | 2,67,500 | |
| To జీతాలు | 16,000 | By స్థూలలాభము | | 1,23,500 |
| To అద్దె ,రేట్లు | 3,200 | | | |
| To సాధారణ ఖర్చులు | 2,600 | | | |
| To ప్రకటన ఖర్చులు | 7,500 | | | |
| To రాని బాకీలు | 6,000 | | | |
| To తరుగుదల | 1,000 | | | |
| To నికరలాభం | | | | |
| (సాధారణ లాభనష్టాల ఖాతాకు | | | | |
| మళ్ళింపు) | 87,200 | | | |
| | **1,23,500** | | | **1,23,500** |

### నాగపూర్ బ్రాంచి ఖాతా

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 2003 | Toతెచ్చిన నిల్వ (ప్రారంభ ఆస్తులు) | | 2003 | | By బ్రాంచి సరుకు నిల్వ నిధి(30,000×25/125) | | 6,000 |
| జ.1 | To బ్రాంచి సరుకు నిల్వ | | 30,000 | జ.1 | By బాంకు- నగదు వసూలు | | |
| | To బ్రాంచి ఋణగ్రస్తులు | | 28,000 | | నగదు అమ్మకాలు | 10,860 | |
| | To బ్రాంచి ఫర్నీచర్ | | 10,000 | డి.31 | ఋణగ్రస్తుల నుండి వసూలు | 1,10,900 | 2,19,500 |
| డి.31 | To బ్రాంచికి పంపిన సరుకు | | 1,50,000 | | By బ్రాంచికి పంపిన సరుకు -లోడింగ్ | | |
| డి.31 | To బాంకు-ఖర్చులు | | | | (50,000×25/125) | | 30,000 |
| | జీతాలు | 16,000 | | | By తేల్చిన నిల్వ (ముగింపు ఆస్తులు) | | |
| | అద్దె ,రేట్లు | 3,200 | | | బ్రాంచి సరుకు నిల్వ | 45,000 | |
| | సాధారణ ఖర్చులు | 2,600 | | | బ్రాంచి ఋణగ్రస్తులు | 34,000 | |
| | ప్రకటన ఖర్చులు | 7,500 | 29,300 | | బ్రాంచి ఫర్నీచర్ | 10,000 | |
| | బ్రాంచి సరుకు నిల్వ నిధి | | 9,000 | | తీ: తరుగుదల | 1,000 | 9,000 |
| | 45,000 × 25/125 | | | | | | |
| | To లాభనష్టాలఖాతా (లాభం) | | 87,200 | | | | |
| | | | **3,43,500** | | | | **3,43,500** |

గమనిక :- బ్రాంచి ఋణగ్రస్తుల నుండి వసూలైన నగదును ఋణగ్రస్తుల ఖాతాను తయారు చేసి ఈ క్రింది విధంగా కనుగొనవచ్చును.

| | | | |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 28,000 | By బాంకు (వెరసుల వ్యత్యాసం ) | 1,10,900 |
| To అరువు అమ్మకాలు | 1,25,200 | By అమ్మకాలు వాపసులు | 2,300 |
| | | By రానిబాకీలు | 6,000 |
| | | By తేల్చిన నిల్వ | 34,000 |
| | **1,53,200** | | **1,53,200** |

## 9.5.4 : టోకు బ్రాంచి పద్ధతి (Whole sale Branch System)

ఉత్పాదక సంస్థలు తమ సరుకును టోకు వర్తకుల ద్వారా గాని, అనుమతించబడిన స్టాకిస్టుల ద్వారా గాని లేక స్వంత బ్రాంచిల ద్వారా గాని వినియోగదారులకు అమ్ముచుండును. స్వంత బ్రాంచిల ద్వారా గాని సరుకును వినియోగదారులకు అమ్ముట వలన ఉత్పాదక సంస్థ దిగువ తెలిపిన రెండు ప్రయోజనములను పొందును.

1. వినియోగదారులకు నాణ్యమైన సరుకును సరసమైన ధరలకు అందించవచ్చును.
2. టోకు వర్తకులు పొందే లాభములను తన స్వంత బ్రాంచిల ద్వారా తానే పొందుటకు వీలగును.

**ఉదా:-**

ఒక ఉత్పత్తి దారునికి ఒక వస్తువు ఖరీదు రు.100 పడినది. దాని టోకు ధర రు.125 మరియు చిల్లర ధర రు.160 అనుకొనుము. ఉత్పత్తిదారుడు ఆ వస్తువును టోకు వర్తకుని ద్వారా పంపిణీ చేసినట్లయితే టోకు వర్తకునికి రు.125 లకు అమ్ముట ద్వారా రు.25లు లాభం పొందును. టోకు వర్తకుడు దానిని వినియోగదారులకు రు.160లకు అమ్ముట ద్వారా రు.35లు లాభం పొందును. ఒక వేళ ఉత్పత్తిదారు తన స్వంత బ్రాంచి ద్వారా ఈ వస్తువును వినియోగదారునికి రు.160లకు అమ్మే ఏర్పాటు చేస్తే మొత్తం లాభం రు.60లు తనకే లభించును. ఈ విధంగా లాభమును పంచుకొనే మధ్య వ్యక్తులను నివారించవచ్చును. అయితే ఈ ఉదాహరణలో బ్రాంచి ఖర్చులు రు.35లకు మించకూడదు. ఒక వేళ మించినట్లయితే ఆ మేరకు లాభము తగ్గును. ఆ విశ్లేషణను చూపించుటకు వీలుగా టోకు బ్రాంచి పద్ధతిని అవలంబించెదరు.

టోకు బ్రాంచి పద్ధతిలో టోకు ధరను ఇన్వాయిస్ ధరగా పరిగణిస్తూ ఆ ధర ప్రకారం హెడ్డాఫీస్ బ్రాంచికి సరుకును సరఫరా చేయును. బ్రాంచి ఆ సరుకును చిల్లర ధరకు వినియోగదారులకు అమ్ముచుండును. సరుకు ఖరీదు కంటే టోకు ధర మరియు టోకు ధర కంటే చిల్లర ధర ఎక్కువగా వుండును. సరుకు ఖరీదు మరియు టోకు ధరల మధ్య వ్యత్యాసము హెడ్డాఫీస్ లాభముగాను, టోకు ధర మరియు చిల్లర ధరల వ్యత్యాసము బ్రాంచి లాభముగాను పరిగణించుట జరుగును.

ఒక నిర్ణీత కాలాంతానికి హెడ్డాఫీస్ సరఫరా చేసినా సరుకు మొత్తమును బ్రాంచి అమ్మి వేసినట్లయితే సర్దుబాట్లేమీ అవసరం లేదు. ఒక వేళ ముగింపులో కొంత సరుకు మిగిలి వున్నట్లయితే దానిని టోకు ధర ప్రకారం విలువ కట్టియుందురు. ఆ విలువలో హెడ్డాఫీస్ లెక్కకు తీసుకున్న లాభము కలిగియుండును. కనుక ఆ మేరకు సరుకు నిల్వ నిధిని (Stock Reserve) సర్దుబాటు చేస్తూ హెడ్డాఫీస్ పుస్తకాలలో క్రింది చిట్టా పద్దు అవసరమగును.

| | | | |
|---|---|---|---|
| లాభనష్టాలఖాతా | Dr | xxx | |
| To సరుకు నిల్వ నిధి ఖాతా | | | xxx |

ఒకవేళ ప్రారంభ సరుకు నిల్వ వుంటే దానికి కూడా ఈక్రింది పద్దు ద్వారా సరుకు నిల్వ నిధిని సర్దుబాటు చేయవలెను.

| | | | |
|---|---|---|---|
| సరుకు నిల్వ నిధి ఖాతా | Dr | xxx | |
| To లాభనష్టాల ఖాతా | | | xxx |

టోకు బ్రాంచి పద్ధతిలో హెడ్డాఫీస్ మరియు బ్రాంచికి వేరు వేరుగావర్తకపు లాభనష్టాల ఖాతాలను తయారు చేయవలెను.

ఉదా:-8

ఒక హెడ్డాఫీస్ వారు తమ బ్రాంచికి సరుకును పట్టీధర (Catalogue Price) కంటే 20% తక్కువకు ఇన్వాయిస్ చేయుట జరుగును. హెడ్డాఫీస్ మరియు బ్రాంచి తమ సరుకును ఖాతాదారులకు కాస్ట్ + 100 శాతంలో అమ్మట జరుగును. క్రింది వివరాల ఆధారంగా 31.12.2003తో అంతమయ్యే సం॥నికి హెడ్డాఫీస్ మరియు బ్రాంచి ఆర్జించిన లాభమును టోకు ధర పద్ధతిలో కనుగొనండి.

| | హెడ్డాఫీస్ రూ. | బ్రాంచి రూ. |
|---|---|---|
| ప్రారంభ సరుకు (బ్రాంచికి ఇన్వాయిస్ ధరలో ) | | 16,000 |
| కొనుగోళ్ళు | 40,000 | - |
| బ్రాంచికి పంపిన సరుకు- ఇన్వాయిస్ ధరలో | 96,000 | - |
| అమ్మకాలు | 6,00,000 | 80,000 |
| ఖర్చులు | 80,000 | 5,000 |

జవాబు:-

ఈ అభ్యాసములో హెడ్డాఫీస్ మరియు బ్రాంచి ముగింపు సరుకు నిల్వలను యివ్వలేదు.వాటిని కనుగొనుటకు క్రింది విశ్లేషణ అవసరమగును.

ఇక్కడ పట్టీధర అనగా హెడ్డాఫీస్ గానీ బ్రాంచి గానీ వినియోగదారులకు అమ్మే ధర అని అర్థం.

టోకు ధరచిల్లర ధర కంటే 20% తక్కువ అనగా 200×80/100=రూ. 160

హెడ్డాపీస్ దృష్ట్యా వస్తువు ఖరీదు = రూ. 100

బ్రాంచి దృష్ట్యా వస్తువు ఖరీదు (టోకు ధర)= రూ. 166

పట్టీధర లేదా చిల్లర ధర = రూ. 200

హెడ్డాఫీస్ ముగింపు సరుకు విలువ గణన:-

| | |
|---|---|
| ప్రారంభ సరుకు ఖరీదు | 40,000 |
| కూ: కొనుగోళ్ళు | 4,00,000 |
| | 4,40,000 |
| తీ: బ్రాంచికి పంపిన సరుకు ఖరీదు (96,000×100/100) | 60,000 |
| | 3,80,000 |
| తీ: అమ్మిన సరుకు ఖరీదు (60,000×100/200) | 3,00,000 |
| ముగింపు సరుకు ఖరీదు | 80,000 |

బ్రాంచి ముగింపు సరుకు గణన :-

| | |
|---|---|
| బ్రాంచి ప్రారంభ సరుకు టోకు ధర (ఇన్వాయిస్ ధర ) | 16,000 |
| కూ: హెడ్డాఫీస్ పంపిన సరుకు ఇన్వాయిస్ ధర | 96,000 |
| | 1,12,000 |
| తీ: అమ్మిన సరుకు ఇన్వాయిస్ ధర (8000×160/200) | 64,000 |
| బ్రాంచి ముగింపు ఇన్వాయిస్ ధర | 48,000 |

బ్రాంచి ప్రారంభసరుకు నిల్వ నిధి = 16,000×60/160= రూ. 6,000

బ్రాంచి ముగింపు సరుకు నిల్వ నిధి=48,000×60/160= రూ. 18,000

### 31.12.2003తో అంతమయ్యే సం॥నికి బ్రాంచి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా

| | | | |
|---|---|---|---|
| To ప్రారంభపు సరుకు | 16,000 | By అమ్మకాలు | 80,000 |
| To హెడ్డాఫీస్ నుండి సరుకు | 96,000 | By ముగింపు సరుకు | 48,000 |
| To స్థూలలాభం C/d | 16,000 | | |
| | 1,28,000 | | 1,28,000 |
| To ఖర్చులు | 5,000 | By స్థూలలాభం | 16,000 |
| To నికర లాభం | 11,000 | | |
| | **16,000** | | **16,000** |

### 31.12.2003తో అంతమయ్యే సం॥నికి హెడ్డాఫీస్ వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా

| | | | |
|---|---|---|---|
| To ప్రారంభ సరుకు | 40,000 | By అమ్మకాలు | 6,00,000 |
| To కొనుగోళ్ళు | 4,00,000 | By బ్రాంచికి పంపిన సరుకు | 96,000 |
| To స్థూలలాభం | 3,36,000 | By ముగింపు సరుకు | 80,000 |
| | 7,76,000 | | 7,76,000 |
| To ఖర్చులు | 80,000 | By స్థూలలాభం | 3,36,000 |
| To సరుకు నిల్వ నిధి (ముగింపు ) | 1,80,000 | By సరుకు నిల్వ నిధి (ప్రారంభం) | 6,000 |
| To నికర లాభం | 2,44,000 | | |
| | 3,42,000 | | 3,42,000 |

## 9.6. సారాంశం:-

1. ఒక వ్యార సంస్థ ఇతర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన తన శాఖనే బ్రాంచి అంటారు.
2. ఒక వ్యాపార సంస్థ బ్రాంచిల ద్వారా సరుకును అమ్మించుట వలన తన మార్కెట్‌ను విస్తరింప చేసుకొనును.
3.బ్రాంచిలు రెండు రకాలు : (a) అస్వతంత్ర బ్రాంచీలు
(b) స్వతంత్ర బ్రాంచీలు
4. అస్వతంత్ర బ్రాంచీలు స్వంత ఖాతా పుస్తకాలను నిర్వహించనవసరం లేదు.
5.అస్వతంత్ర బ్రాంచీల వ్యవహారాలన్నీ హెడ్డాఫీస్ పుస్తకాలలోనే రికార్డు చేయడును.
6.అస్వతంత్ర బ్రాంచీల ఖాతా నిర్వహణలో
(a) ఋణగస్తుల పద్ధతి మరియు
(b)సరుకు మరియు ఋణగ్రస్థుల పద్ధతి ముఖ్యమైనవి.

## 9.7 ప్రశ్నలు :-

(a) లఘు సమాధాన ప్రశ్నలు (Short Answer Questions)

1.అస్వతంత్ర బ్రాంచీ అనగా నేమి?

2.టోకు బ్రాంచి పద్ధతి అనగా నేమి?
3.ఇన్వాయిస్ ధరపై సరుకు సరఫరా చేస్తే అవసరమైన సర్దుబాట్లు ఏమిటి?
4.సరుకు నిల్వ నిధి అనగా నేమి?

(b) దీర్ఘసమాధాన ప్రశ్నలు (Essay Type Questions)
1.ఋణగ్రస్తుల పద్ధతిలో అస్వతంత్ర బ్రాంచిల ఖాతాల నిర్వహణను వివరించండి.
2."సరుకు మరియు ఋణగ్రస్తుల పద్ధతిలో బ్రాంచి ఖాతాల నిర్వహణను వివరించండి.

## 9.8 అభ్యాసములు:- (Excersise)

(a) లఘు సమాధాన అభ్యాసములు (Short Answer Excercises)

1. ఒక బ్రాంచి సంబంధించిన ఈ క్రింది వివరాలతో ఋణ గ్రస్తుల నుండి వసూలైన నగదును కనుగొనండి.

| | |
|---|---|
| ఋణగ్రస్తుల ప్రారంభపు నిల్వ | 25,000 |
| అరువు అమ్మకాలు | 1,52,000 |
| అమ్మకాల వాపసులు | 2,000 |
| ఇచ్చిన డిస్కౌంట్ | 1,500 |
| రానిబాకీలు | 3,500 |
| ఋణగ్రస్తుల ముగింపు నిల్వ | 3,000 |

(జవాబు:-1,14,000)

2. ఒక బ్రాంచికి సంబంధించిన ఈ క్రింది వివరాలతో ఋణగ్రస్తుల ప్రారంభనిల్వను కనుగొనండి.

| | |
|---|---|
| ఋణగ్రస్తుల నుండి వసూలైన నగదు | 85,000 |
| అమ్మకాల వాపసులు | 3,000 |
| రానిబాకీలు | 1,000 |
| ఇచ్చిన డిస్కౌంట్ | 500 |
| అరువు అమ్మకాలు | 1,00,000 |
| ఋణగ్రస్తుల ముగింపు నిల్వ | 40,500 |

(జవాబు:- 30,000)

3. ఒక అస్వతంత్ర బ్రాంచికి చెందిన చిల్లర నగదు వ్యవహారాలు ఈక్రింది విధంగా వున్నవి.

| | |
|---|---|
| ప్రారంభంలో చిల్లర నగదు నిల్వ | రు. 750 |
| బ్రాంచి చెల్లించిన చిల్లర ఖర్చులు | రు. 1,650 |
| ముగింపులో చిల్లర నగదు నిల్వ | రు. 800 |

ఈ కాలంలో చిల్లర ఖర్చుల కోసం చెల్లించిన చిల్లర నగదు ఎంతో తెలియ జేయండి.

4. ఒక హెడ్డాఫీస్ తన బ్రాంచికి ఖరీదుపై 20% కలిపిన ధరకు సరుకును ఇన్వాయిస్ చేయును. సరుకు వివరాలు ఇన్వాయిస్ ధరలో ఈ క్రింది విధంగా వున్నవి.

| | |
|---|---|
| బ్రాంచి ప్రారంభ సరుకు నిల్వ | 24,000 |
| బ్రాంచికి పంపిన సరుకు | 1,14,000 |
| బ్రాంచి ముగింపు సరుకు | 30,000 |

ఈ అంశాలలో ఇమిడి వున్న "లోడింగ్ "ను గణన చేయండి.

5. ఒక నిర్ణీత కాలంలో ఒక బ్రాంచికి సంబంధించిన సరుకు వివరాలు ఈ క్రింది విధంగా వున్నది.

| | |
|---|---|
| బ్రాంచి ప్రారంభసరుకు (ఇన్వాయిస్ ధర) | 40,000 |
| బ్రాంచికి పంపిన సరుకు (ఇన్వాయిస్ దర) | 1,25,000 |
| బ్రాంచి నుండి సరుకు వాపసు (ఇన్వాయిస్ ధర) | 5,000 |
| బ్రాంచి ముగింపు సరుకు (ఇన్వాయిస్ ధర) | 35,000 |

ఇన్వాయిస్ ధరపై 20% లాభం వుంగునట్లుగా ఇన్వాయిస్ ధర నిర్ణయించబడినది. ఈ అంశాలలో ఇమిడి వున్న 'లోడింగ్' లను గణన చేయండి.

(జవాబు :-రు. 8,000 ,రు.24,000, రు.7,000.

(b) దీర్ఘ సమాధాన అభ్యాసములు (Long Answers Exercises)

**ఋణగ్రస్తుల పద్ధతి:-**(Debtors System)

1. ఒక వ్యాపార సంస్థ విజయవాడలో ఒక బ్రాంచిని కలిగివుంది. హెడ్డాఫీస్ ఖరీదు ప్రకారం సరఫరా చేసిన సరుకును బ్రాంచి నగదుకు మాత్రమే అమ్ముచుండును. నగదు వసూళ్ళను యే రోజు కా రోజు హెడ్డాఫీస్ జమ చేయును.బ్రాంచి ఖర్చులన్నింటినీ నేరుగా హెడ్డాఫీస్ చెల్లించును. ఈ క్రింది వివరాలతో హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి ఖాతాను తయారుచేయండి.

| | | |
|---|---|---|
| జనవరి 1,2003న బ్రాంచి సరుకు నిల్వ | | 12,000 |
| జనవరి 1,2003న చిల్లర నగదు నిల్వ | | 300 |
| సంవత్సరంలో హెడ్డాఫీస్ బ్రాంచికి పంపిన సరుకు | | 60,000 |
| హెడ్డాఫీస్ చెల్లించిన బ్రాంచి ఖర్చులు | | |
| అద్దె | 6,000 | |
| జీతాలు | 9,600 | |
| ఇతర ఖర్చులు | 2,000 | |
| | | 17,600 |
| బ్రాంచి నుండి హెడ్డాఫీస్‌కు వచ్చిన నగదు | | 86,000 |
| హెడ్డాఫీస్‌కు బ్రాంచి నుండి సరుకు వాపసు | | 1,000 |
| డిసెంబరు 31, 2003 న బ్రాంచి సరుకు నిల్వ | | 22,000 |
| డిసెంబరు 31, 2003 న చిల్లర నగదు నిల్వ | | 200 |

(జవాబు:- లాభం రు. 19,300)

2.హైదరాబాదులోని వజీర్ అండ్ కో వారికి ఔరంగాబాద్‌లో ఒక బ్రాంచి వున్నది. బ్రాంచికి హెడ్డాఫీస్ సరుకును అసలు ధరకు సరఫరా చేయును. బ్రాంచి ఆ సరుకును నగదుకు మరియు అరువుకు కూడా అమ్ముతూ, వసూళ్ళను ఎప్పటి కప్పుడు హెడ్డాఫీస్ పేరుతో స్థానిక బాంకు ఖాతాలో జమ చేయును. బ్రాంచి ఖర్చులన్నింటినీ నేరుగా హెడ్డాఫీస్ చెల్లించును. ఈ క్రింది వివరాలతో హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి ఖాతాను తయారు చేయండి.

| 1.1.2003న నిల్వలు | రు. |
|---|---|
| బ్రాంచి సరుకునిల్వ | 15,000 |
| బ్రాంచి ఋణగ్రస్తులు | 20,000 |
| బ్రాంచి నగదు నిల్వ | 400 |

31.12.2003న నిల్వలు :

| | |
|---|---|
| బ్రాంచి సరుకు నిల్వ | 35,600 |
| బ్రాంచి నగదు నిల్వ | 200 |
| సం॥రంలో బ్రాంచికి పంపిన సరుకు | 80,000 |
| బ్రాంచి వద్ద నగదు అమ్మకాలు | 30,000 |
| అరువు అమ్మకాలు | 60,000 |
| ఖాతాదారుల నుండి వసూలైన నగదు | 50,000 |
| ఖాతాదారులకు అనుమతించిన డిస్కౌంట్ | 1,000 |
| ఖాతాదారుల నుండి సరుకు వాపసు | 1,500 |
| రానిబాకీలు | 500 |
| బ్రాంచి నుండి హెడ్డాఫీస్‌కు వాపసు చేసిన సరుకు | 1,600 |
| బ్రాంచి ఖర్చులు : జీతాలు, వేతనాలు10,000 | |
| అద్దె, పన్నులు 2,600 | |
| సాధారణ ఖర్చులు 800 | |
| | 13,400 |

(జవాబు : లాభము రు. 14,600; ఋణగ్రస్తుల ముగింపు నిల్వ రు. 26,000)

3. ముంబాయిలో ప్రధాన కార్యాలయం గల పవాల్ అండ్ బ్రదర్స్‌కు భువనేశ్వర్‌లో ఒక బ్రాంచి వున్నది. హెడ్డాఫీస్ సరుకును అసలు ధరపై 20% హెచ్చు ధరకు బ్రాంచికి ఇన్వాయిస్ జమ చేయబడునని, బ్రాంచి ఖర్చులన్నింటినీ హెడ్డాఫీస్ చెల్లించునని భావిస్తూ ఈ క్రింది వివరాలతో బ్రాంచి ఖాతాను తయారు చేయండి.

| | | |
|---|---|---|
| 1.4.2003న బ్రాంచి సరుకునిల్వ (ఇన్వాయిస్ ధర) | | 3,600 |
| 31.3.2004న బ్రాంచి సరుకు నిల్వ (ఇన్వాయిస్ ధర) | | 4,200 |
| 1.4.2003న బ్రాంచి ఋణగ్రస్తులు | | 56,000 |
| 31.4.2004న బ్రాంచి ఋణగ్రస్తులు | | 62,800 |
| 1.4.2003న చిల్లర నగదు నిల్వ | | 500 |
| 31.3.2004న చిల్లర నగదు నిల్వ | | 400 |
| సం॥రంలో బ్రాంచికి పంపిన సరుకు | | 3,00,000 |
| బ్రాంచి నుండి హెడ్డాఫీస్‌కు వాపసు వచ్చిన సరుకు | | 30,000 |
| నగదు అమ్మకాలు | | 50,000 |
| అరువు అమ్మకాలు | | 3,60,000 |
| ఖాతాదారుల నుండి సరుకు వాపసులు | | 10,000 |
| ఋణగ్రస్తుల నుండి వసూలైన నగదు | | 3,30,000 |
| రానిబాకీలు | | 1,200 |
| బ్రాంచి ఖర్చులు:- | | |
| జీతాలు | 60,000 | |
| అద్దె, పన్నులు | 24,000 | |
| ఇతర ఖర్చులు | 6,000 | |
| | | 90,000 |

(జవాబు :- లాభం 72,200 )

4. విష్ణుప్రియ లిమిటెడ్, హైదరాబాదు వారికి శ్రీనగర్‌లో ఒక బ్రాంచి వున్నది. అమ్మకపు ధరపై 20% లాభము వుండునట్లుగా సరుకును బ్రాంచికి ఇన్వాయిస్ చేయుదురు. వసూలైన నగదును బ్రాంచివారు హెడ్డాఫీసుకు జమ చేయవలెను మరియు బ్రాంచి ఖర్చులను హెడ్డాఫీసు నేరుగా చెల్లించును. చిల్లర ఖర్చులను మాత్రం బ్రాంచి వారే చెల్లించెదరు. ఈ క్రింది వివరాలతో ప్రధాన కార్యాలయ పుస్తకాలలో బ్రాంచి ఖాతాను తయారుచేయండి.

| | | | రూ. | |
|---|---|---|---|---|
| 1.1.2003 న బ్రాంచి దగ్గర వున్న సరుకు (ఇన్వాయిస్ ధర) | | | 15,000 | |
| 1.1.2003 న బ్రాంచి ఋణగ్రస్తులు | | | 9,000 | |
| 1.1.2003 న బ్రాంచి నగదునిల్వ | | | 400 | |
| 1.1.2003 న బ్రాంచి ఫర్నీచర్ | | | 1,200 | |
| సంవత్సరంలో బ్రాంచికి పంపిన సరుకు (ఇన్వాయిస్ ధర) | | | | 80,000 |
| బ్రాంచి నుండి హెడ్డాఫీసుకు సరుకు వాపసు | | | 1,000 | |
| అమ్మకాల వాపసులు | | | 480 | |
| ఖాతాదారుల నుండి వసూలైన నగదు | | | 30,000 | |
| నగదు అమ్మకాలు | | | 20 | |
| అరువు అమ్మకాలు | | | 280 | |
| చిల్లర ఖర్చులు - బ్రాంచి చెల్లించినది | | | | |
| హెడ్డాఫీసు చెల్లించిన బ్రాంచి ఖర్చులు :- | | | | |
| అద్దె | 1,200 | | | |
| జీతాలు | 2,400 | | | |
| స్టేషనరీ | 300 | 3,900 | | |
| ఫర్నిచర్ పై 10% తరుగుదల ఏర్పాటు చేయవలెను. | | | | |
| 31.12.2003 న బ్రాంచి సరుకునిల్వ (ఇన్వాయిస్ ధర) | | | 14,000 | |

(జవాబు : లాభం రు.11,200 , ముగింపు ఋణగ్రస్తులు : రు.8,500ముగింపు చిల్లర నగదు నిల్వ : రు.120)

5.ఢిల్లీలో ప్రధాన కార్యాలయం కలిగివున్న మార్టిన్ లిమిటెడ్ వారికి కర్నూల్‌లో ఒక బ్రాంచి వున్నది. హెడ్డాఫీస్ వారు ఇన్వాయిస్ ధర పై 20% లాభము వుండునట్లుగా సరుకును బ్రాంచికి ఇన్వాయిస్‌ని చేయుదురు.హెడ్డాఫీస్ అనుమతితో బ్రాంచి స్థానికంగా సరుకును కొనుగోలు చేయవచ్చును.బ్రాంచి ఖర్చులను హెడ్డాఫీస్ వారే చెల్లిస్తారు. అయితే చిల్లర నగదు కోసం బయానా భర్తీ పద్ధతిలో రు.500లనగదును బ్రాంచి తన దగ్గర వుంచు కొనవచ్చును. ఈ క్రింది వివరాలతో 31.3.2004తో అంతమయ్యే సంవత్సరానికి హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి ఖాతాను తయారు చేయండి.

| 1.4.2003న బ్రాంచి వద్ద నిల్వలు : | రు. |
|---|---|
| బ్రాంచి సరుకు నిల్వ (ఇన్వాయిస్ ధర ) | 50,000 |
| బ్రాంచి ఋణగ్రస్తులు | 10,000 |
| చిల్లర నగదు నిల్వ | 500 |
| ఫర్నీచర్ | 20,000 |
| ముందుగా చెల్లించిన అద్దె(30.6.2003వరకు) | 600 |
| బ్రాంచి ఋణదాతలు | 2,500 |

సంవత్సరంలో జరిగిన వ్యవహారములు :

| | |
|---|---|
| బ్రాంచికి పంపిన సరుకు (ఇన్వాయిస్ ధర) | 3,00,000 |
| నగదు అమ్మకాలు | 2,40,000 |
| ఋణగ్రస్తుల నుండి వచ్చిన నగదు | 90,000 |
| రానిబాకీలు | 800 |
| ఋణగ్రస్తులకు ఇచ్చిన అలవెన్స్‌లు | 1,200 |
| బ్రాంచి చెల్లించిన చిల్లర ఖర్చులు | 400 |
| హెడ్డాఫీస్ అనుమతితో బ్రాంచి నగదుకు కొన్న సరుకు | 20,000 |
| ఋణదాతలకు చెల్లించిన నగదు | 18,000 |
| అరువు కొనుగోళ్ళు | 25,500 |
| బ్రాంచి ఖర్చుల కోసం హెడ్డాఫీస్ చెల్లించిన నగదు : | |
| అద్దె (30.6.2004వరకు) | 3,600 |
| జీతాలు | 9,000 |
| భీమా (30.6.2004తో అంతమయ్యేసంııనకు) | 800 |
| అరువు అమ్మకాలు | 1,20,000 |
| 31.3.2004న బ్రాంచి వద్ద నిల్వలు: | |
| బ్రాంచి సరుకు నిల్వ (ఖరీదు ప్రకారం) | 20,000 |
| బ్రాంచి ఋణదాతలు | 10,000 |

ఫర్నీచర్ పై 10% తరుగుదలను రద్దు చేయవలెను.

(జవాబు :- లాభము రు.37,200)

గమనిక :-

(a) బ్రాంచి హెడ్డాఫీస్‌కు పంపిన నగదు

(2,40,000+90,000 - 20,000 - 18,000) రు.2,92,000

| | |
|---|---|
| (b) ముగింపులో ఋణగ్రస్తుల నిల్వ రు. | 38,000 |
| ముందుగా చెల్లించిన అద్దె | 900 |
| ముందుగా చెల్లించిన భీమా | 200 |

(c)బ్రాంచి ఖర్చులకు హెడ్డాఫీస్ చెల్లించిన మొత్తాలలో చిల్లర ఖర్చుల కోసం రు.400 కలపవలెను. ముగింపు చిల్లర నగదు నిల్వ రు.500

(d)ముగింపు సరుకు ఖరీదును ఇన్వాయిస్ ధరకు మార్చుకొనవలెను. (20,000 × 100/80) రు.25,000

6. కోల్ కత్తాలో హెడ్డాఫీస్ గల ఛటర్జీ అండ్ కో వారికి అనంతపూర్‌లో ఒక బ్రాంచి వున్నది. హెడ్డాఫీస్ బ్రాంచికి అవసరమైన సరుకును కాస్ట్ +25% గా ఇన్వాయిస్ ధరకు సరఫరా చేయును. బ్రాంచి నగదు వసూళ్ళను ఎప్పటికప్పుడు హెడ్డాఫీస్‌కు జమ చేయును. బ్రాంచి ఖర్చులన్నింటిని హెడ్డాఫీస్ చెల్లించును. అయితే చిల్లర ఖర్చులను బ్రాంచి చెల్లించును. దీనికి అవసరమైన మొత్తమును బ్రాంచి నగదు వసూళ్ళ నుండి వాడుకొనును. ఈ క్రింది వివరాలతో హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి ఖాతాను తయారు చేయండి.

| | |
|---|---|
| 1.1.2003న బ్రాంచి సరుకు నిల్వ (ఖరీదు) | 20,000 |
| 31.12.2003న బ్రాంచి సరుకునిల్వ (ఖరీదు) | 24,000 |
| 1.1.2003న బ్రాంచి ఋణగ్రస్తులు | 14,000 |

| | | |
|---|---|---|
| 31.12.2003న బ్రాంచి ఋణగ్రస్తులు | | 18,000 |
| సంవత్సరంలో నగదు అమ్మకాలు | 1,08,000 | |
| అరువు అమ్మకాలు | 70,000 | |
| బ్రాంచి హెడ్డాఫీస్‌కు చెల్లించిన నగదు | 1,50,000 | |
| హెడ్డాఫీస్ అనుమతితో బ్రాంచి మేనేజరు కొన్న ఫర్నీచర్ | 12,000 | |
| హెడ్డాఫీస్ బ్రాంచికి పంపిన సరుకు ఇన్వాయిస్ ధర | 1,82,000 | |
| హెడ్డాఫీస్ చెల్లించిన బ్రాంచి ఖర్చులు | 16,400 | |
| బ్రాంచి కోసం హెడ్డాఫీస్ కొన్న బీరువా | 13,000 | |

(జవాబు :-లాభం రు.18,8000

గమనిక :-

(a) ప్రారంభ సరుకు ఇన్వాయిస్ ధర = 20,000 × 125/100 = రు. 25,000

ముగింపు సరుకు ఇన్వాయిస్ ధర = 24,000 × 125/100 = రు. 30,000

(b) బ్రాంచి ఋణగ్రస్తుల నుండి వసూలైన నగదు = 14,000 +70,000 - 18,000 = రు. 66,000

(c) బ్రాంచి వద్ద నగదు ముగింపు నిల్వ = 1,08,000 + 66,000 - 1,50,000 - 12,000 - 1,200 = రు. 10,800

(d ) ఫర్నీచర్ మరియు బీరువాల విలువలను ముగింపు ఆస్తుల నిల్వలుగా కూడా చూపించవచ్చును.

## సరుకు మరియు ఋణగ్రస్తుల పద్ధతి (Stock of Debtors System )

7. హైదరాబాదులోని అనిల్ లిమిటెడ్ వారికి డిల్లీలో ఒక బ్రాంచి వున్నది. బ్రాంచికి సరుకును అసలు ధరకు 33 1/3% కలిపి ఇన్వాయిస్ చేస్తారు. బ్రాంచి వసూలు చేసిన మొత్తము నగదును హెడ్డాఫీస్‌కు జమ చేయుదురు. బ్రాంచి ఖర్చులన్నిటినీ నేరుగా హెడ్డాఫీస్ చెల్లించును. ఈ క్రింది వివరాలతో హెడ్డాఫీస్ పుస్తకాలలో "సరుకు మరియు ఋణగ్రస్తుల పద్ధతి" క్రింద అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

| | రూ. |
|---|---|
| 1.1.2003న బ్రాంచి సరుకు నిల్వ (ఇన్వాయిస్ ధర) | 2,400 |
| 1.1.2003న బ్రాంచి ఋణగ్రస్తులు | 6,000 |
| బ్రాంచి వద్ద అమ్మకాలు : నగదు | 3,000 |
| అరువు | 60,000 |
| హెడ్డాఫీస్ నుండి పంపిన సరుకు (ఇన్వాయిస్ ధర) | 72,000 |
| ఋణగ్రస్తుల నుండి వసూలైన నగదు | 57,600 |
| రానిబాకీలు | 300 |
| హెడ్డాఫీసు చెల్లించిన బ్రాంచి ఖర్చులు | 15,000 |
| 31-12-2003 న బ్రాంచి సరుకు నిల్వ (ఇన్వాయిస్ ధర) | 11,400 |

(జవాబు: స్థూల లాభం రు.15,750, నికర నష్టం రు.950)

8. 2003, జనవరి1 న లక్నోలోని సతీష్ అండ్ కో వారు భోపాల్‌లో ఒక బ్రాంచిని ప్రారంభించినారు. హెడ్డాఫీసు వారు సరుకును అసలు ధరపై 125% ఇన్వాయిస్ ధరతో బ్రాంచికి సరఫరా చేయుదురు. ఈ బ్రాంచికి సంబంధించిన ఈ క్రింది వివరాలతో 31.12.2003 తో అంతమయ్యే సంవత్సరానికి హెడ్డాఫీసు పుస్తకాలలో "సరుకు మరియు ఋణగ్రస్తుల పద్ధతి" లో అవసరమైన

ఖాతాలను తయారు చే ండి.

| | | |
|---|---|---|
| బ్రాంచికి పంపిన సరుకు (అసలు ధర) | | 2,00,000 |
| ఖాతాదారుల నుండి వసూలైన నగదు | | 80,000 |
| పాడైపోయిన సరుకు విలువ (ఇన్వాయిస్ ధర) | | 500 |
| నగదు అమ్మకాలు | | 1,10,000 |
| అరువు అమ్మకాలు | | 1,00,000 |
| ఖాతాదారులకు అనుమతించిన డిస్కౌంట్ | | 2,000 |
| బ్రాంచి ఖర్చుల కోసం పంపిన నగదు : | | |
| జీతాలు | 5,000 | |
| అద్దె | 1,800 | 6,800 |
| 31-12-2003 న సరుకు నిల్వ (ఇన్వాయిస్ ధర) | | 42,500 |

(జవాబు : స్థూల లాభం రు.41,400 , నికరలాభం రు.32,200)

సూచన: బ్రాంచికి పంపిన సరుకు ఇన్వాయిస్ ధర 2,00,000 × 125/100 = రు.2,50,000

సరుకు తరుగు ఇన్వాయిస్ ధర రు.500 లలో రు.100 లు బ్రాంచి సర్దుబాటు ఖాతాకు రు.400 లు బ్రాంచి లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేయవలెను.

9. ఏప్రిల్ 1, 2003 న హైదరాబాద్ లో హెడ్డాఫీసు గల ఒక సంస్థ గుంటూరులోని తన బ్రాంచిని ప్రారంభించి, రు.2,64,000 ల ఖరీదైన సరుకును అమ్మకపు ధర పై 25% స్థూల లాభము వుండునట్లుగా ఇన్వాయిస్ ధరకు సరఫరా చేసినారు. ఏప్రిల్ మాసాంతమున బ్రాంచి వారి నివేదికలు ఈ క్రింది వివరాలను తెలియజేస్తున్నవి.

| | |
|---|---|
| బ్రాంచి వద్ద అమ్మకాలు | రు.3,00,000 |
| బ్రాంచి నుండి హెడ్డాఫీసుకు వాపసు చేసిన సరుకు | రు. 2,400 |
| బ్రాంచి వద్ద వున్న ముగింపు సరుకు (ఇన్వాయిస్ధర) | రు. 48,000 |
| హెడ్డాఫీస్ చెల్లించిన బ్రాంచి ఖర్చులు | రు. 2,000 |

" సరుకు మరియు ఋణగ్రస్తుల పద్ధతిలో" హెడ్డాఫీస్ పుస్తకాలలో అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

(జవాబు: స్థూల లాభము రు.75,000; నికరలాభం రు.71,800)

సూచన:- (ఎ) బ్రాంచికి పంపిన సరుకు ఇన్వాయిస్ ధర 2,64,000 × 100/75 = రు.3,52,000

(బి) బ్రాంచి సరుకులో తరుగు రు.1,600 లలో లోడింగ్ రు.400 బ్రాంచి సర్దుబాటు ఖాతాకు, ఖరీదు రు.1,200 బ్రాంచి లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేయవలెను.

10. సుధీర్ లిమిటెడ్ వారికి విజయవాడలో ఒక బ్రాంచి వున్నది. సరుకు ఖరీదుపై 33 1/3 % కలిపి అమ్మకపు ధరగా నిర్ణయించి బ్రాంచికి ఇన్వాయిస్ చేయుట జరుగుతుంది. దిగువ నీయబడిన వివరాల నుండి "సరుకు మరియు ఋణగ్రస్తుల పద్ధతి" లో హెడ్డాఫీసు పుస్తకాలలో అవసరమైన ఖాతాలను తయారు చేయండి.

| | |
|---|---|
| 1.4.2003 న బ్రాంచి సరుకు నిల్వ (ఇన్వాయిస్ ధర) | 75,400 |
| 1.4.2003 న బ్రాంచి ఋణగ్రస్తులు | 57,000 |
| వర్తమాన సంవత్సరంలో బ్రాంచికి ఇన్వాయిస్ చేసిన సరుకు | 3,35,000 |

| | | |
|---|---|---|
| హెడ్డాఫీసు చెల్లించిన బ్రాంచి ఖర్చులు | | 33,500 |
| బ్రాంచి దగ్గర అమ్మకాలు : | | |
| నగదు | 1,55,000 | |
| అరువు | 1,87,000 | 3,42,000 |
| ఋణగ్రస్తుల నుండి వసూలైన నగదు | | 2,00,000 |
| రానిబాకీలు | | 1,250 |
| అనుమతించిన డిస్కౌంట్ | | 1,500 |
| 31.3.2004 న బ్రాంచి సరుకు నిల్వ (ఇన్వాయిస్ ధర) | | 67,400 |

(జవాబు : స్థూల లాభం రు.85,500; నికర లాభం రు.48,500)

సూచన: బ్రాంచి సరుకు ఖాతాలో తరుగు ఇన్వాయిస్ ధర రు.1,000 దీనిలో రు.250 లు బ్రాంచి సర్దుబాటు ఖాతాకు మరియు రు.750 లు బ్రాంచి లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేయవలెను.)

11. బెంగుళూరులోని రాయల్ అండ్ కో వారికి జలంధర్‌లో ఒక బ్రాంచి వున్నది. హెడ్డాఫీస్ బ్రాంచికి అసలు ధరకు 25% కలిపి సరుకులను ఇన్వాయిస్ చేయుదురు. బ్రాంచి వారు నగదు మరియు అమ్మకాలను కొనసాగిస్తారు. బ్రాంచి ఖర్చులన్నిటినీ ప్రధాన కార్యాలయం వారే చెల్లిస్తారు మరియు బ్రాంచి వసూళ్ళన్ని ప్రధాన కార్యాలయం వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం ఈ క్రింది వివరాలతో

2003 వ సంవత్సరమునకు ఈ క్రింది వివరాలతో హెడ్డాఫీస్ పుస్తకాలలో "సరుకు మరియు ఋణగ్రస్తుల పద్ధతి" లో అవసరమైన ఖాతాలను తయారుచేయండి.

| | | రూ. |
|---|---|---|
| 1.1.2003 న బ్రాంచి సరుకు నిల్వ (ఇన్వాయిస్ ధర) | | 12,000 |
| 1.1.2003 న ఋణగ్రస్తులు | | 14,400 |
| బ్రాంచికి పంపిన సరుకు (ఇన్వాయిస్ ధర) | | 1,20,000 |
| బ్రాంచి నుండి వాపసు వచ్చిన సరుకు | | 2,400 |
| నగదు అమ్మకాలు | | 40,000 |
| అరువు అమ్మకాలు | | 72,000 |
| ఋణగ్రస్తుల నుండి వసూలైన నగదు | | 64,000 |
| ఋణగ్రస్తులకు అనుమతించిన డిస్కౌంట్ | | 1,200 |
| రాని బాకీలు | | 800 |
| అమ్మకాల వాపసులు | | 1,600 |
| బ్రాంచి ఖర్చులు - జీతాలు, వేతనాలు | 12,000 | |
| అద్దె, పన్నులు | 3,600 | |
| ఇతర ఖర్చులు | 1,200 | 16,800 |
| 31.12.2003 న బ్రాంచి సరుకు నిల్వ (ఇన్వాయిస్ ధర) | | 24,000 |

(జవాబు: స్థూల లాభం రు.22,080; నికర లాభం రు.7,120)

సూచన: సరుకు నిల్వ ఖాతాలోని వ్యత్యాసం రూ.4,800 లను మిగులు (Surplus)గా పరిగణించవలెను. దీనిలోని రు.960 లను లోడింగ్‌గా బ్రాంచి వద్ద సర్దుబాటు ఖాతాకు మరియు రు.3,840 లను ఖరీదుగా బ్రాంచి లాభనష్టాల ఖాతాకు క్రెడిట్ చేయవలెను.

**12.** ఢిల్లీలో హెడ్డాఫీసు గల రజనీష్ లిమిటెడ్ వారికి శ్రీనగర్‌లో ఒక బ్రాంచి వున్నది. అసుల ధరపై 33 1/3 % కలిపి అమ్మకపు ధరగా

నిర్ణయించి సరుకును బ్రాంచికి ఇన్వాయిస్ చేస్తారు. 31.3.2004 తో అంతమయ్యే సంవత్సరమునకు బ్రాంచి వ్యవహారాలు ఈ క్రింది విధంగా వున్నవి. "సరుకు మరియు ఋణగ్రస్తుల పద్ధతి" లో హెడ్డాఫీస్ పుస్తకాలలో అవసరమైన ఖాతాలను తయారుచేయండి.

| | రూ. |
|---|---|
| బ్రాంచికి పంపిన సరుకు నిల్వ | 4,80,000 |
| 1.4.2003 న బ్రాంచి సరుకునిల్వ | 24,000 |
| 31.3.2004 న బ్రాంచి సరుకు నిల్వ | 48,000 |
| నగదు అమ్మకాలు | 1,80,000 |
| ఋణగ్రస్తుల నుండి సరుకు వాపసు | 6,000 |
| బ్రాంచి ఖర్చులకు హెడ్డాఫీసు చెల్లించిన నగదు | 53,500 |
| ఋణగ్రస్తుల నుండి వసూలైన నగదు | 2,70,000 |
| అనాదరించబడిన ఋణగ్రస్తుల నుండి వచ్చిన చెక్కులు | 5,000 |
| ఋణగ్రస్తులకు అనుమతించిన డిస్కౌంట్ | 1,000 |
| రాని బాకీలు | 500 |
| 1.4.2003 న ఋణగ్రస్తుల నిల్వ | 30,000 |
| 31.3.2004 న ఋణగ్రస్తుల నిల్వ | 36,500 |

(జవాబు : స్థూల లాభం రూ.1,13,500; నికరలాభం రూ.56,000)

సూచన: (ఎ) బ్రాంచి ఋణగ్రస్తుల ఖాతా ద్వారా అరువు అమ్మకాలు కనుగొనవలెను అరువు అమ్మకాలు రూ. 2,80,000

(బి) బ్రాంచి సరుకు ఖాతా రు. 2,000 తరుగును సూచిస్తుంది.

**13.** సదరన్ కంపెనీ వారికి జైపూర్ మరియు నాగపూర్‌లలో రెండు బ్రాంచిలు వున్నవి. బ్రాంచిలకు సరుకును అసలు ధరకు 50% కలిపి ఇన్వాయిస్ చేయుట జరుగుతుంది. బ్రాంచి వసూలు చేసిన నగదును హెడ్డాఫీస్ కు జమచేయవలెను. బ్రాంచి ఖర్చులను నేరుగా హెడ్డాఫీసు చెల్లించును. దిగువ నీయబడిన వివరాలతో 31.12.2003 తో అంతమయ్యే సంవత్సరమునకు "సరుకు మరియు ఋణగ్రస్తుల పద్ధతి" లో హెడ్డాఫీసు పుస్తకాలలోఅవసరమైన ఖాతాలను తయారు చేయండి.

| | జైపూర్ | నాగపూర్ |
|---|---|---|
| | రూ. | రూ. |
| 1.1.2003 న సరుకు నిల్వ (ఇన్వాయిస్ ధర) | 18,600 | 31,200 |
| 1.1.2003 న ఋణగ్రస్తులు | 13,600 | 17,400 |
| బ్రాంచికి ఇన్వాయిస్ చేసిన సరుకు (ఖరీదు) | 68,000 | 72,000 |
| అరువు అమ్మకాలు | 62,000 | 60,200 |
| నగదు అమ్మకాలు | 50,020 | 70,000 |
| ఋణగ్రస్తుల నుండి సరుకు వాపసులు | 2,400 | 3,000 |
| బ్రాంచి నుండి హెడ్డాఫీసుకు సరుకు వాపసులు | 3,000 | - |
| నాగపూర్ నుండి జైపూర్‌కు సరుకు బదిలీ | 4,200 | 4,200 |
| ఖాతాదారులకు అనుమతించిన డిస్కౌంట్ | 400 | 700 |
| బ్రాంచి ఖర్చులు | 10,800 | 1,34,000 |
| సరుకు నిల్వలో తరుగు(Shortage of Stock) | 700 | - |
| సరుకు నిల్వలో మిగులు (Surplus of Stock) | - | 600 |

(జవాబు: జైపూర్ బ్రాంచి: స్థూల లాభం రూ. 36,540; నికర లాభం రు.24,740

నాగపూర్ బ్రాంచి: స్థూల లాభం రూ. 42,400; నికరలాభం రు.28,700)

సూచన: బ్రాంచికి పంపిన సరుకు ఇన్వాయిస్ ధర - జైపూర్ రూ.1,02,000

నాగపూర్ రూ.1,08,000

టోకు మరియు చిల్లర లాభములు (Wholesale & Retailed Profits)

**14.** ఒక హెడ్డాఫీసు సరుకును పట్టీ ధర లేక క్యాటలాగ్ ధర కంటే 20% తక్కువకు బ్రాంచికి సరఫరా చేయును. సరుకును ఖరీదు+100% తో హెడ్డాఫీసు మరియు బ్రాంచిలలో అమ్మకాలు జరుపుదురు. ఈ క్రింది వివరాలతో "టోకు పద్ధతి" (Whole Sale Basis) లో హెడ్డాఫీస్ మరియు బ్రాంచి ఆర్జించిన లాభమును కనుగొనండి.

| | హెడ్డాఫీస్ | బ్రాంచి |
|---|---|---|
| సరుకు కొనుగోళ్ళు | 2,00,000 | - |
| బ్రాంచికి పంపిన సరుకు (ఇన్వాయిస్ ధర) | 80,000 | - |
| అమ్మకాలు | 1,70,000 | 80,000 |
| ఖర్చులు | 25,000 | 6,000 |

(జవాబు: లాభం హెడ్డాఫీస్ రూ. 84,000; బ్రాంచి రూ. 10,000)

సూచన: ముగింపు సరుకు నిల్వలుఫ హెడ్డాఫీస్ రూ. 65,000, బ్రాంచి రూ. 16,000 సరుకు నిల్వ నిధి రూ. 6,000)

**15.** శ్రీధర్ అండ్ కో వారికి నెల్లూరులో ఒక బ్రాంచి వున్నది. ఖాతాదారులకు సరుకును అసలు ధరను నిర్ణయించి ఈ టోకు ధర ప్రకారం హెడ్డాఫీస్ బ్రాంచికి సరుకును ఇన్వాయిస్ చేయుట జరిగినది. దిగువ నీయబడిన వివరాలతో హెడ్డాఫీస్ మరియు బ్రాంచి సంపాదించిన లాభములను గణన చేయండి.

| | హెడ్డాఫీస్ | బ్రాంచి |
|---|---|---|
| | రూ. | రూ. |
| 1.1.2003 న సరుకునిల్వ | 2,25,000 | - |
| కొనుగోళ్ళు | 21,50,000 | - |
| బ్రాంచికి ఇన్వాయిస్ చేసిన సరుకు (టోకు ధర) | 9,54,000 | - |
| అమ్మకాలు | 28,53,000 | 9,50,000 |
| ఖర్చులు | 1,50,000 | 25,000 |

హెడ్డాఫీసు దగ్గర అమ్మకాలన్నీ టోకు పద్ధతిలోను మరియు బ్రాంచి వద్ద అమ్మకాలన్నీ పట్టీధర (చిల్లర ధర) తోనే జరిగినట్లుగా భావించండి.

(జవాబు: నికర లాభం: హెడ్డాఫీసు రూ. 14,98,000, బ్రాంచి రూ. 70,000)

సూచన: ముగింపు సరుకు - హెడ్డాఫీసు రూ. 2,60,000

బ్రాంచి రూ. 99,000

సరుకు నిల్వ నిధి రూ. 44,000

**Bibliography :**

1. Advanced Accountancy - M.C. Shukla & T.S.Grawal
2. Advanced Accountancy - R.L.Gupta & M.Radhaswami
3. Advanced Accountancy - S.P. Jain & K.L.Narang
4. Advanced Accountancy - Dr. S.N.Maheshwari
5. Financial Accounting - S.P.Jain & K.L. Narang
6. Advanced Accounting - K.R.Paul

**పాఠం: 10**

# బ్రాంచి ఖాతాలు - రెండవ భాగము

# స్వతంత్ర బ్రాంచీలు

## Independent Branches

**లక్ష్యాలు (Objectives):**

1. స్వతంత్ర బ్రాంచిల లక్షణములు
2. స్వతంత్ర బ్రాంచి పుస్తకాలలో ఖాతాలను తయారు చేయు విధానము.
3. హెడ్డాఫీస్ పుస్తకాలలో ఖాతాలను వ్రాయు విధానము.
4 హెడ్డాఫీస్ మరియు బ్రాంచి మధ్య వ్యవహారములను నమోదు చేయు విధానము.
5. కొన్ని ప్రత్యేకమైన అంశాలను నమోదు చేయువిధానము.
6. హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి అంకణా విలీనము మొదలగు విషయాలను ఈ పాఠ్యంలో అధ్యయనం చేయగలరు.

**నిర్మాణము లేదా ముఖ్యాంశాలు ((Structure) :**

**10.1.** స్వతంత్ర బ్రాంచి లక్షణములు

**10.2.** హెడ్డాఫీస్ మరియు బ్రాంచి పుస్తకాలలో ఖాతాల నిర్వాహణ

**10.3.** హెడ్డాఫీస్ మరియు బ్రాంచి మధ్యవ్యవహారములు

**10.4.** కొన్ని ప్రత్యేక వ్యవహారముల నమోదు.

**10.5.** హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి అంకణా విలీనము.

**10.6.** ఏకీకృత ముగింపు ఖాతాలు.

**10.7.** సారాంశము

**10.8.** ప్రశ్నలు

**10.9** అభ్యాసములు.

## స్వతంత్ర బ్రాంచి లక్షణములు (Characteristis of An Independent Branch )

కొన్ని వ్యాపార సంస్థలు తమ బ్రాంచిలకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించవచ్చును. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన బ్రాంచి ప్రతి వ్యవహారమును హెడ్డాఫీస్ ఆదేశానుసారం నిర్వహించనవసరం లేదు. బ్రాంచి స్థాపన వరకే హెడ్డాఫీస్ ప్రమేయం అవసరముండును. ఆ తరువాత బ్రాంచి తన వ్యవహారాల విషయమై తానే స్వయం నిర్ణయాధికారమును కలిగియుండును. ఒక స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన బ్రాంచి అస్వతంత్ర బ్రాంచికి భిన్నంగా ఈ క్రింది లక్షణాలను కలిగియుండును.

(ఎ) హెడ్డాఫీస్ సరఫరా చేసిన సరుకును మాత్రమే బ్రాంచి అరీమ్మవలెనేనే నిబంధన వుండదు. బ్రాంచి తన అవసరాల కనుగుణంగా ఇతరుల నుండి కూడ సరుకును కొనుగోలు చేయవచ్చును. కొన్ని సందర్భాలలో బ్రాంచియే హెడ్డాపీస్‌కు సరుకును సరఫరా చేసే స్థితిలో కూడా వుండవచ్చును.

(బి) బ్రాంచి తన నగదు వసూళ్ళను ఎప్పటికప్పుడు హెడ్డాఫీస్‌కు జమ చేయనవసరం లేదు. బ్రాంచి తన పేరుతోనే బ్యాంకు ఖాతాను ఏర్పాటు చేసుకొని తన నగదు వసూళ్ళు మరియు చెల్లింపులను ఆఖాతాద్వారా నమోదు చేస్తూ తన నగదు నిల్వలను తానే నిర్వహించును.

(సి) బ్రాంచి ఖర్చులను హెడ్డాఫీస్ చెల్లించ నవసరం లేదు. బ్రాంచి తన ఖర్చులను తానే చెల్లించుచుండును. కొన్ని సందర్భాలలో హెడ్డాపీస్ ఖర్చులను కొన్నిటిని బ్రాంచియే చెల్లించవచ్చును.

(డి) బ్రాంచి వద్ద సరుకు అమ్మకాలు హెడ్డాఫీస్ ఆదేశాల ప్రకారం జరగనవసరం లేదు. బ్రాంచి తన అమ్మకాల విధానమును తానే స్వయంగా నిర్ణయించుకొనును.

ఈ లక్షణాలను పరిశీలించినట్లయితే బ్రాంచి ఖాతాపుస్తకాల నిర్వహణలో హెడ్డాఫీస్ ప్రమేయం వుండదని అర్ధమగుచున్నది. స్వతంత్ర బ్రాంచి తన ఖాతాపుస్తకాలను తానే స్వతంత్రంగా నిర్వహించుకొనును. బ్రాంచి తన సహాయక చిట్టాలను, ఆ వర్జాను సమగ్రంగా తానే స్వతంత్రంగా తయారు చేసుకొనును. ప్రతి సంవత్సరాంతంలో అంకణాను మరియు ముగింపు ఖాతాలను కూడా తానే తయారు చేసుకొని, తన లాభనష్టాలను మరియు ఆర్థిక స్థితిని తానే తెలుసుకొనును. కాబట్టి వ్యాపార నిర్వహణలో గాని, ఖాతా పుస్తకాల నిర్వాహణలోగాని బ్రాంచి ఒక స్వతంత్రమైన వ్యాపార సంస్థవలెనే వ్యవహరించును.

## 10.2. హెడ్డాఫీస్ మరియు బ్రాంచి పుస్తకాలలో పరస్పర ఖాతాలు :

పైన తెలిపిన విధంగా ఒక స్వతంత్ర బ్రాంచి తన సమగ్రమైన ఖాతాపుస్తకాలను తానే తయారు చేసుకొనును. బ్రాంచి వ్యవహారాలను ఎప్పటికప్పుడు హెడ్డాఫీస్ పుస్తకాలలో నమోదు చేయనవసరం లేదు. అయితే హెడ్డాఫీస్ మరియు బ్రాంచి మధ్య జరిగే వ్యవహారములను నమోదు చేయుటకు వీలుగా ఇరువురి పుస్తకాలలోను దిగువ తెలిపిన పరస్పర వ్యక్తిగత ఖాతాలు తయారు చేయబడును.

### 10.2.1 హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచిఖాతా :

హెడ్డాఫీస్ తాను బ్రాంచితో జరిపిన వ్యవహారాలను నమోదు చేయుటకు తన పుస్తకాలలో బ్రాంచి వ్యక్తిగత ఖాతాను తయారు చేయును. ఈ ఖాతాలో డెబిట్ వైపున తాను బ్రాంచికి పంపిన సరుకు , నగదు మొదలగునవి నమోదు చేయును. క్రెడిట్ వైపున బ్రాంచి నుండి తనకు వచ్చిన సరుకు, నగదు మొదలగు అంశాలను నమోదు చేయును. ఈ ఖాతా సాధారణంగా డెబిట్ నిల్వను కలిగి యుండును. ఈ నిల్వను హెడ్డాఫీస్ తన ఆస్తి అప్పులపట్టీలో ఆస్తిగా చూపించును.

### 10. 2.2 బ్రాంచి పుస్తకాలలో హెడ్డాపీస్ ఖాతా :

బ్రాంచి తాను హెడ్డాఫీస్‌తో జరిపిన వ్యవహారములను నమోదు చేయుటకు తన పుస్తకాలలో హెడ్డాఫీస్ వ్యక్తిగత ఖాతాను తయారు చేయును. ఈ ఖాతాలో డెబిట్ వైపున తాను బ్రాంచికి పంపిన సరుకు, నగదు మరియు క్రెడిట్ వైపున తనకు హెడ్డాఫీస్ నుండి వచ్చిన సరుకు, నగదు మొదలగు అంశాలను నమోదు చేయును. సాధారణంగా ఈఖాతా క్రెడిట్ నిల్వను కలిగియుండును. ఈ నిల్వను బ్రాంచి తన ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపున (మూలధానం ఖాతాతో సమానంగా) చూపించును.

పైన తెలిపిన రెండు ఖాతాలను ఒక దానికొకటి ఎదురు ఖాతాలు. ఒక ఖాతా డెబిట్ నిల్వను కలిగియుంటే, అంతే మొత్తంతో రెండవ ఖాతా క్రెడిట్ నిల్వను కలిగి యుండవలెను. ఈ రెండు ఖాతాల నిల్వలను బట్టి హెడ్డాఫీస్ మరియు బ్రాంచి మధ్య ఋణదాత మరియు ఋణగ్రస్తుని సంబంధము కనుపించును. బ్రాంచి పుస్తకాలలో సాధారణంగా మూలధనం ఖాతా వుండదు. హెడ్డాఫీస్ ఖాతాయే మూలధనం ఖాతాకు ప్రత్యామ్నాయంగా పరిగణించబడును. అందుచేత బ్రాంచి తన లాభనష్టాలను హెడ్డాఫీస్ ఖాతాకే మళ్ళించును.

## 10.3. హెడ్డాఫీస్ మరియు బ్రాంచి మధ్య వ్యవహారములు :

బ్రాంచి ఇతరులతో నమోదు జరిపిన వ్యవహారములను హెడ్డాఫీస్ పుస్తకాలలో ఎప్పటికప్పుడు నమోదు చేయనవసరం లేదు. అయితే హెడ్డాఫీస్ మరియు బ్రాంచి మధ్య జరిగిన వ్యవహారములను మాత్రం బ్రాంచి పుస్తకాలలోనే కాక, హెడ్డాఫీస్ పుస్తకాలలో కూడా ఎప్పటికప్పుడు నమోదు చేయవలెను. హెడ్డాఫీస్ మరియు బ్రాంచి మధ్య జరిగిన వ్యవహారములను ఇరువురి పుస్తకాలలోను నమోదు చేయుటకు అవసరమైన చిట్టాపద్దులు ఈ క్రింది విధంగా వుండును.

| | హెడ్డాఫీస్ పుస్తకాలలో | | బ్రాంచి పుస్తకాలలో | |
|---|---|---|---|---|
| **1.** | **హెడ్డాఫీస్ బ్రాంచికి సరుకు పంపినందుకు:** | | | |
| | బ్రాంచి ఖాతా | Dr | హెడ్డాఫీస్ నుండి వచ్చిన సరుకు ఖాతా | Dr |
| | To బ్రాంచికి పంపిన సరుకు ఖాతా | | To హెడ్డాఫీస్ ఖాతా | |
| **2.** | **బ్రాంచి నుండి హెడ్డాఫీస్‌కు సరుకు వచ్చినందుకు :** | | | |
| | బ్రాంచి నుండి సరుకు ఖాతా | Dr | హెడ్డాఫీస్ ఖాతా | Dr |
| | To బ్రాంచి ఖాతా | | To హెడ్డాఫీస్‌కు సరుకు వాపసు ఖాతా | |
| **3.** | **బ్రాంచి హెడ్డాఫీస్‌కు సరుకు వాపసు పంపినందుకు :** | | | |
| | బ్రాంచి నుండి సరుకు వాపసుఖాతా | Dr | హెడ్డాఫీస్ ఖాతా | Dr |
| | To బ్రాంచి ఖాతా | | To హెడ్డాఫీస్‌కు పంపిన సరుకు ఖాతా | |
| **4.** | **హెడ్డాఫీస్ నుండి బ్రాంచికి సరుకు వాపసు వచ్చినందుకు:** | | | |
| | బ్రాంచి ఖాతా | Dr | హెడ్డాఫీస్ నుండి సరుకువాపసు ఖాతా | Dr |
| | To బ్రాంచికి సరుకు వాపసు ఖాతా | | To హెడ్డాఫీస్ ఖాతా | |
| **5.** | **హెడ్డాఫీస్ బ్రాంచికి నగదు పంపినందుకు:** | | | |
| | బ్రాంచి ఖాతా | Dr | బ్యాంకు ఖాతా | Dr |
| | To బ్యాంకు ఖాతా | | To హెడ్డాఫీస్ ఖాతా | |
| **6.** | **బ్రాంచి హెడ్డాఫీస్‌కు నగదు పంపినందుకు** | | | |
| | బ్యాంకు ఖాతా | Dr | హెడ్డాఫీస్ ఖాతా | Dr |
| | To బ్రాంచి ఖాతా | | To బ్యాంకు ఖాతా | |
| **7.** | **బ్రాంచి ఖర్చులను హెడ్డాఫీస్ చెల్లించినందుకు :** | | | |
| | బ్రాంచి ఖాతా | Dr | ఖర్చు ఖాతా | Dr |
| | To బ్యాంకు ఖాతా | | To హెడ్డాఫీస్ ఖాతా | |

**8. హెడ్డాఫీస్ ఖర్చులను బ్రాంచి చెల్లించినందుకు :**

| | | | |
|---|---|---|---|
| ఖర్చు ఖాతా | Dr | హెడ్డాఫీస్ ఖాతా | Dr |
| To బ్రాంచి ఖాతా | | To బ్యాంకు ఖాతా | |

**9. హెడ్డాఫీస్ ఆదాయమును బ్రాంచి వసూలు చేసుకొన్నందుకు :**

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి ఖాతా | Dr | బ్యాంకు ఖాతా | Dr |
| To ఆదాయం ఖాతా | | To హెడ్డాఫీస్ ఖాతా | |

**10. బ్రాంచి ఆదాయమును హెడ్డాఫీస్ వసూలు చేసుకొన్నందుకు :**

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | హెడ్డాఫీస్ ఖాతా | Dr |
| To బ్రాంచి ఖాతా | | To ఆదాయం ఖాతా | |

**11. బ్రాంచి ఋణగ్రస్తులనుండి నగదును హెడ్డాఫీస్ వసూలు చేసుకొన్నందుకు :**

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | హెడ్డాఫీస్ ఖాతా | Dr |
| To బ్రాంచి ఖాతా | | To ఋణగ్రస్తుల ఖాతా | |

**12. హెడ్డాఫీస్ ఋణగ్రస్తులనుండి నగదును బ్రాంచి వసూలు చేసుకొన్నందుకు :**

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | బ్యాంకు ఖాతా | Dr |
| To ఋణగ్రస్తల ఖాతా | | To హెడ్డాఫీస్ ఖాతా | |

**13. బ్రాంచి ఋణదాతలకు హెడ్డాఫీస్ నగదు చెల్లించినందుకు :**

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి ఖాతా | Dr | ఋణదాతల ఖాతా | Dr |
| To బ్యాంకు ఖాతా | | To హెడ్డాఫీస్ ఖాతా | |

**14. హెడ్డాఫీస్ ఋణదాతలకు బ్రాంచి నగదు చెల్లించినందుకు :**

| | | | |
|---|---|---|---|
| ఋణదాతల ఖాతా | Dr | హెడ్డాఫీస్ ఖాతా | Dr |
| To బ్రాంచి ఖాతా | | To బ్యాంకు ఖాతా | |

**15. బ్రాంచి నికర లాభనష్టాలను హెడ్డాఫీస్ ఖాతాకు మళ్ళించినందుకు :**

(ఎ) లాభమయితే :

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి ఖాతా | Dr | లాభనష్టాల ఖాతా | Dr |
| To సాధారణ లాభనష్టాల ఖాతా | | To హెడ్డాఫీస్ ఖాతా | |

(బి) నష్టమయితే :

| | | | |
|---|---|---|---|
| సాధారణ లాభ నష్టాల ఖాతా | Dr | హెడ్డాఫీస్ ఖాతా | Dr |
| To బ్రాంచి ఖాతా | | To లాభనష్టాల ఖాతా | |

**ఉదా : 1డిల్లీలో హెడ్డాఫీస్ గల ఒక కంపెనీ లక్నోలో ఒక బ్రాంచిని కలిగియున్నది.**

**31.12.2003 నాటి బ్రాంచి అంకణా ఈ క్రింది విధంగా వున్నది.**

| డెబిట్ నిల్వలు | రూ. | క్రెడిట్ నిల్వలు | రూ. |
|---|---|---|---|
| కొనుగోళ్ళు | 28,560 | ఋణదాతలు | 2,110 |
| హెడ్డాఫీస్ నుండి వచ్చిన సరుకు | 16,800 | అమ్మకాలు | 56,550 |
| మోటారు కారు | 2,750 | వచ్చిన డిస్కౌంట్ | 190 |
| ఫర్నిచర్, బిగింపులు | 720 | హెడ్డాఫీస్ ఖాతా | 17050 |
| ఋణగ్రస్తులు | 10,750 | | |
| సరుకు నిల్వ (1.1.2003) | 7500 | | |
| చేతిలో నగదు | 1310 | | |
| అద్దె, పన్నులు | 930 | | |
| సాధారణ ఖర్చులు | 990 | | |
| కొనుగోలు రవాణా | 820 | | |
| వేతనాలు, జీతాలు | 4010 | | |
| ఇచ్చిన డిస్కౌంట్ | 760 | | |
| | **75,900** | | **75,900** |

31.12.2003న సరుకు నిల్వ రూ. 8250లు మోటారు కారుపై 10% మరియు ఫర్నిచర్, బిగింపులపై 5% చొప్పున తరుగుదల ఏర్పాటు చేయవలెను.

ఈ వివరాలతో బ్రాంచి పుస్తకాలలో ముగింపు ఖాతాలను మరియు హెడ్డాఫీస్ ఖాతాను మరియు హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి ఖాతాను తయారు చేయండి.

**లక్నో బ్రాంచి పుస్తకాలలో 31-12-2003తో అంతమయ్యే సంవత్సరమునకు**

**వర్తకపు మరియు లాభ నష్టాల ఖాతా**

| | రూ | | రూ |
|---|---|---|---|
| To ప్రారంభసరుకు | 7500 | By అమ్మకాలు | 56,550 |
| To కొనుగోళ్ళు | 28,560 | By ముగింపు సరుకు | 8,250 |
| To హెడ్డాఫీస్ నుండి సరుకు | 16,800 | | |
| To కొనుగోలు రవాణా | 820 | | |
| To వేతనాలు, జీతాలు | 4,010 | | |

| | | | |
|---|---|---|---|
| To స్థూల లాభం | 7,110 | | |
| | 64,800 | | 64,800 |
| To అద్దె, పన్నులు | 930 | By స్థూల లాభం b/d | 7,110 |
| To సాధారణ ఖర్చులు | 990 | By వచ్చిన డిస్కౌంట్ | 190 |
| To ఇచ్చిన డిస్కౌంట్ | 760 | | |
| To తరుగుదల : | | | |
| ఫర్నిచర్ 36 | | | |
| మోటారు కారు 275 | 311 | | |
| To నికర లాభం | 4309 | | |
| (హెడ్డాఫీస్ ఖాతాకు మళ్ళింపు) | | | |
| | 7300 | | 7300 |

## హెడ్డాఫీస్ ఖాతా

| | రూ | | రూ |
|---|---|---|---|
| | | By తెల్చిన నిల్వ | 17,050 |
| To తేల్చిన నిల్వ | 21,359 | By లాభనష్టాల ఖాతా | 4309 |
| | 21,359 | | 21,359 |

## 31.12.2003 నాటి ఆస్తి అప్పుల పట్టీ

| అప్పులు | మొత్తము | ఆస్తులు | మొత్తము |
|---|---|---|---|
| | రూ | | రూ |
| ఋణదాతలు | 2,100 | చేతిలో నగదు | 1310 |
| హెడ్డాఫీస్ | 21,359 | ఋణగ్రస్తులు | 10,750 |
| | | సరుకు, బిగింపులు 720 | |
| | | తీ, తరుగుదల 36 | 684 |
| | | మోటారు కారు 2750 | |
| | | తీ : తరుగుదల 275 | 2475 |
| | 23,469 | | 23,469 |

## హెడ్డాఫీస్ పుస్తకాలలో లక్నో బ్రాంచి ఖాతా

| | రూ | | రూ |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 17050 | | |
| To సాధారణ లాభనష్టాల ఖాతా | 4309 | By తేల్చిన నిల్వ | 21,359 |
| | 21,359 | | 21,359 |

**10. 4. కొన్ని ప్రత్యేక వ్యవహారముల నమోదు :** (Some Special transactions)

స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన బ్రాంచిల విషయంలో కొన్ని ప్రత్యేకమైన వ్యవహారములు కనుపించును. ఆ ప్రత్యేక మైన వ్యవహారములను ఈ క్రింది విధంగా విశ్లేషించడమైనది.

## 10.4.1 బ్రాంచి స్థిరాస్తుల కొనుగోలు మరియు వాటిపై తరుగుదల :

బ్రాంచి భవనాలు, యంత్రాలు మొదలగు కొన్ని స్థిరాస్తులను కలిగి యుండవచ్చును. బ్రాంచి స్థిరాస్తుల ఖాతాలు సాధారణంగా బ్రాంచి పుస్తకాలలోనే మేర్పాటు చేయబడును. అయితే కొన్ని సందర్భాలలో బ్రాంచి స్థిరాస్తుల ఖాతాలను హెడ్డాఫీస్ పుస్తకాలలో మేర్పాటు చేయవచ్చును. బ్రాంచి స్థిరాస్తి ఖాతాను ఎవరిపుస్తకాలలో మేర్పాటు చేశారనే దానిని బట్టి ఆస్థిరాస్తి కొనుగోలు మరియు ఆ ఆస్థిపై తరుగుదకు హెడ్డాఫీస్ మరియు బ్రాంచి పుస్తకాలలో అవసరమైన చిట్టాపద్దులు ఈ క్రింది విధంగా వుండును.

**హెడ్డాఫీస్ పుస్తకాలలో :** **బ్రాంచి పుస్తకాలలో :**

**(1) బ్రాంచి స్థిరాస్తి ఖాతాను బ్రాంచి పుస్తకాలలో మేర్పాటు చేసినప్పుడు :**

(ఎ) బ్రాంచి స్థిరాస్తిని హెడ్డాఫీస్ కొన్నందుకు :

| హెడ్డాఫీస్ పుస్తకాలలో | | బ్రాంచి పుస్తకాలలో | |
|---|---|---|---|
| బ్రాంచి ఖాతా | Dr | స్థిరాస్తి ఖాతా | Dr |
| To బ్యాంకు ఖాతా | | To హెడ్డాఫీస్ ఖాతా | |

(బి) బ్రాంచి స్థిరాస్తిని బ్రాంచి కొన్నందుకు :

| హెడ్డాఫీస్ పుస్తకాలలో | | బ్రాంచి పుస్తకాలలో | |
|---|---|---|---|
| పద్దులేదు | | స్థిరాస్తి ఖాతా | |
| | Dr | To బ్యాంకు ఖాతా | Dr |

(సి) స్థిరాస్తిపై తరుగుదలను యేర్పాటు చేసినందుకు :

| హెడ్డాఫీస్ పుస్తకాలలో | | బ్రాంచి పుస్తకాలలో | |
|---|---|---|---|
| పద్దులేదు | Dr | తరుగుదల ఖాతా | Dr |
| | | To స్థిరాస్తి ఖాతా | |

**2. బ్రాంచి స్థిరాస్తి ఖాతాను హెడ్డాఫీస్ పుస్తకాలలో యేర్పాటు చేసినపుడు :**

(ఎ) బ్రాంచి స్థిరాస్తిని హెడ్డాఫీస్ కొన్నందుకు :

| హెడ్డాఫీస్ పుస్తకాలలో | | బ్రాంచి పుస్తకాలలో | |
|---|---|---|---|
| స్థిరాస్తి ఖాతా | Dr | పద్దులేదు | Dr |
| To బ్యాంకు ఖాతా | | | |

(బి)బ్రాంచి స్థిరాస్తిని బ్రాంచి కొన్నందుకు :

| హెడ్డాఫీస్ పుస్తకాలలో | | బ్రాంచి పుస్తకాలలో | |
|---|---|---|---|
| స్థిరాస్తి ఖాతా | Dr | హెడ్డాఫీస్ ఖాతా | Dr |
| To బ్రాంచి ఖాతా | | To బ్యాంకు ఖాతా | |

(సి) స్థిరాస్తిపై తరుగుదలను యేర్పాటు చేసినందుకు :

| హెడ్డాఫీస్ పుస్తకాలలో | | బ్రాంచి పుస్తకాలలో | |
|---|---|---|---|
| బ్రాంచి ఖాతా | Dr | తరుగుదల ఖాతా | Dr |
| To స్థిరాస్తి ఖాతా | | To హెడ్డాఫీస్ ఖాతా | |

**గమనిక :-** బ్రాంచి స్థిరాస్తి ఖాతాను ఎవరి పుస్తకాలలో మేర్పాటు చేసినా, తరుగుదలను మాత్రం ఆ ఆస్తిని వుపయోగించుకొంటున్న బ్రాంచియే భరించవలెను.

### 10.4.2 హెడ్డాఫీస్ ఖర్చులలో బ్రాంచి వాటా సర్దుబాటు :

హెడ్డాఫీస్ సిబ్బంది అందించే సేవలలో కొంత భాగం బ్రాంచిల కోసం కూడ వినియోగించబడియుండవచ్చును. అదే విధంగా హెడ్డాఫీస్ చెల్లించి యుండే ప్రకటన ఖర్చులు, పరిశోధన -అభివృద్ధి ఖర్చు మొదలగు వాటి ప్రయోజనంలో కొంత భాగం బ్రాంచిలు కూడ పొందియుండును. అలాంటపుడు ఆ ఖర్చులలో కూడ కొంత భాగమును బ్రాంచిలు భరించ వలసియుండును. అందుచేత హెడ్డాఫీస్ తాను చెల్లించి యున్న ఈవిధమైన ఖర్చులో కొంత భాగమును సంవత్సరాంతంలో బ్రాంచికి విధిస్తూ సర్దుబాటు చేయును. ఈసర్దుబాటుకు ఈ క్రింది పద్దులు అవసరమగును.

(ఎ) హెడ్డాఫీస్ పుస్తకాలలో :

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి ఖాతా | Dr | ఖర్చు ఖాతా | Dr |
| To ఖర్చు ఖాతా | | To హెడ్డాఫీస్ ఖాతా | |

(బి) బ్రాంచి పుస్తకాలలో :

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి ఖాతా | Dr | ఖర్చు ఖాతా | Dr |
| To ఖర్చు ఖాతా | | To హెడ్డాఫీస్ ఖాతా | |

### 4.3. బ్రాంచిల మధ్య సరుకు లేదా నగదు తరలింపు : (Inter Branch Transfer of Goods or Cash)

హెడ్డాఫీస్ అనుమతితో ఒక బ్రాంచి మరొక బ్రాంచికి సరుకు లేదా నగదును తరలించవచ్చును. ఈ తరలింపు వ్యవహారమును నమోదు చేయుట ఈ క్రింది విధంగా వుండును.

(ఎ) సరుకు లేదా నగదును తరలింపు చేసిన బ్రాంచి ఆ సరుకు లేదా నగదును హెడ్డాఫీస్‌కు తరలించినట్లుగా పరిగణిస్తూ ఈ క్రింది చిట్టాపద్దును వ్రాయుము.

| | | | |
|---|---|---|---|
| హెడ్డాఫీస్ ఖాతా | Dr | హెడ్డాఫీస్ ఖాతా | Dr |
| | | To హెడ్డాఫీస్‌కు పంపిన సరుకు ఖాతా | |
| | **లేదా** | | |
| | | To హెడ్డాఫీస్‌కు పంపిన నగదు ఖాతా | |

(బి) సరుకు లేదా నగదును తరలింపు పొందిన బ్రాంచి ఆ సరుకు లేదా నగదును హెడ్డాఫీస్ నుండి పొందినట్లుగా పరిగణిస్తూ ఈక్రింది చిట్టాపద్దును వ్రాయుము.

హెడ్డాఫీస్ నుండి వచ్చిన సరుకుఖాతా Dr

**లేదా**

హెడ్డాఫీస్ నుండి వచ్చిన నగదు ఖాతా Dr

To హెడ్డాఫీస్ ఖాతా

(సి) ఈ తరలింపునకు హెడ్డాఫీస్ తన పుస్తకాలలో ఈ క్రింది పద్దును వ్రాయుము.

తరలింపు పొందిన బ్రాంచి ఖాతా Dr

To తరలింపు చేసిన బ్రాంచి ఖాతా

### 10.4.4. మార్గ మధ్యంలో వున్న సరుకు లేదా నగదు : (Goods or Cash in Transit)

అవసరాన్ని బట్టి హెడ్డాఫీస్ నుండి బ్రాంచికి గాని లేక బ్రాంచి నుండి హెడ్డాఫీస్‌కుగాని సరుకు మరియు నగదు తరచుగా పంపించబడుచుండును. సాధారణంగా సంవత్సర చివరి రోజులలో ఈ విధంగా హెడ్డాఫీస్ లేదా బ్రాంచి పంపిన సరుకు లేదా నగదు ముగింపు ఖాతాలను తయారు చేసే నాటికి ఇంకా గమ్యానికి చేరి యుండకపోవచ్చును. ఇలాంటి సరుకు లేదా నగదులే "మార్గమధ్యంలో వున్న సరుకు లేదా నగదు" అందురు. ఈ అంశములు వున్నట్లయితే ఈ మేరకు హెడ్డాఫీసు పుస్తకాలలో బ్రాంచి ఖాతా నిల్వ మరియు బ్రాంచి పుస్తకాలలో హెడ్డాఫీస్ ఖాతా నిల్వలు వ్యత్యాసమును సూచించును. ఈ వ్యత్యాసంను తొలగించి ఖాతాలను సమన్వయం చేయుటకు వీలుగా ముగింపు ఖాతాల సమయంలో మార్గమధ్యంలో వున్న సరుకు లేదా నగదును తగిన విధంగా సర్దుబాటు చేయవలెను. దీనికి అవసరమైన సర్దుబాటు పద్దును ఇరువురి పుస్తకాలలోను వ్రాయనవసరం లేదు. ఎవరో ఒకరి పుస్తకాలలో వ్రాసిన చాలును. సాధారణంగా సరుకు లేదా నగదును పంపిన వారి పుస్తకాలలోనే సర్దుబాటు పద్దును వ్రాయుట జరుగును. అయితే తుదకు బ్రాంచి అంకణా నకలు హెడ్డాఫీస్‌కే చేరును గనుక ఈ సర్దుబాటు పద్దులను హెడ్డాఫీస్ పుస్తకాలలోనే వ్రాయుట సమంజసమనే వాదన కూడవున్నది.

ఈ సర్దుబాటు పద్దులు ఈక్రింది విధంగా వుండును.

(ఎ) మార్గమధ్యంలో వున్న సరుకు లేదా నగదుకు హెడ్డాఫీస్ పుస్తకాలలో సర్దుబాటు పద్దు :

మార్గమధ్యంలో వున్న సరుకు ఖాతా Dr

**లేదా**

మార్గమధ్యంలో వున్న నగదు ఖాతా Dr

To బ్రాంచి ఖాతా

(బి) మార్గమధ్యంలో వున్న సరుకు లేదా నగదుకు బ్రాంచి పుస్తకాలలో సర్దుబాటు పద్దు :

మార్గమధ్యంలో వున్న సరుకు ఖాతా Dr

**లేదా**

మార్గమధ్యంలో వున్న నగదు ఖాతా Dr

To హెడ్డాఫీస్ ఖాతా

**ఉదా : 2 దిగువ తెలిపిన వ్యవహారములను హెడ్డాఫీన్ మరియు సంబంధిత బ్రాంచిల పుస్తకాలలో రికార్డు చేయుటకు అవసరమైన చిట్టా పద్దులను సూచించండి :**

1) హెడ్డాఫీస్ సూచనల మేరకు రూ. 2500ల ఖరీదైన సరుకు కర్నూలు బ్రాంచి నుండి చిత్తూరు బ్రాంచికి తరలించ బడినది.

2) హెడ్డాఫీస్ పుస్తకాలలో ఖాతాలను కలిగియున్న కర్నూలు బ్రాంచి యంత్రాలపై తరుగుదల రూ. 1000లు మరియు చిత్తూరు బ్రాంచి ఫర్నిచర్‌పై తరుగుదల రూ. 500లు.

3) కర్నూలు బ్రాంచి రూ. 3000ల నగదును డిసెంబర్ 25న హెడ్డాఫీస్‌కు పంపగా అది తదుపరి జనవరి 4న హెడ్డాఫీస్‌కు చేరినది.

4) హెడ్డాఫీస్ రూ.5000ల సరుకును డిసెంబర్ 28న చిత్తూరు బ్రాంచికి పంపగా అది జనవరి 3న చిత్తూరు బ్రాంచికి చేరినది.

5) హెడ్డాఫీస్ చెల్లించియున్న పరిపాలన ఖర్చులలో రూ. 4000లు కర్నూలు బ్రాంచికి మరియు రూ. 3000 ల చిత్తూరు బ్రాంచికి విధించవలెను.

**జవాబు :**

**చిట్టావద్దులు**

| | వివరాలు | | డెబిట్ రూ. | క్రెడిట్ రూ. |
|---|---|---|---|---|
| 1 | (ఎ) హెడ్డాఫీస్ పుస్తకాలలో : | | | |
| | చిత్తూరు బ్రాంచి ఖాతా | Dr | 2500 | |
| | To కర్నూలు బ్రాంచి ఖాతా | | | 2500 |
| | (కర్నూలు బ్రాంచి నుండి చిత్తూరు బ్రాంచికి సరుకును తరలించినందుకు) | | | |
| | (బి) కర్నూలు బ్రాంచి పుస్తకాలలో : | | | |
| | హెడ్డాఫీస్ ఖాతా | Dr | 2500 | |
| | To హెడ్డాఫీస్‌కు పంపిన సరుకుఖాతా | | | 2500 |
| | (హెడ్డాఫీస్ అనుమతితో చిత్తూరు బ్రాంచికి సరుకు పంపినందుకు) | | | |
| | (సి) చిత్తూరు బ్రాంచి పుస్తకాలలో : | | | |
| | హెడ్డాఫీస్ నుండి వచ్చిన సరుకు ఖాతా | Dr | 2500 | |
| | To హెడ్డాఫీస్ ఖాతా | | | 2500 |
| | (హెడ్డాఫీస్ అనుమతితో కర్నూలు బ్రాంచి నుండి సరుకు వచ్చినందుకు) | | | |
| 2 | (ఎ) హెడ్డాఫీస్ పుస్తకాలలో : | | | |
| | కర్నూలు బ్రాంచి ఖాతా | Dr | 1000 | |
| | చిత్తూరు బ్రాంచి ఖాతా | Dr | 500 | |
| | To కర్నూలు బ్రాంచి యంత్రాల ఖాతా | | | 1000 |
| | To చిత్తూరు బ్రాంచి ఫర్నిచర్ ఖాతా | | | 500 |
| | (బ్రాంచి స్థిరాస్తులపై తరుగుదలను మేర్పాటు చేసిననందుకు) | | | |
| | (బి) కర్నూలు బ్రాంచి పుస్తకాలలో : | | | |
| | తరుగుదల ఖాతా | Dr | 1000 | |
| | To హెడ్డాఫీస్ ఖాతా | | | 1000 |
| | (యంత్రాలపై తరుగుదలను యేర్పాటు చేసినందుకు) | | | |
| | (సి) చిత్తూరు బ్రాంచి పుస్తకాలలో : | | | |
| | తరుగుదల ఖాతా | Dr | 500 | |
| | To హెడ్డాఫీస్ ఖాతా | | | 500 |
| | (ఫర్నిచర్‌పై తరుగుదలను ఏర్పాటు చేసినందుకు) | | | |

| | | | |
|---|---|---|---|
| 3 | (ఎ) హెడ్డాఫీస్ పుస్తకాలలో అయితే : | | |
| | మార్గమధ్యంలో వున్న నగదు ఖాతా Dr | 3000 | |
| | To కర్నూలు బ్రాంచి ఖాతా | | 3000 |
| | (కర్నూలు బ్రాంచి నుండి మార్గమధ్యంలో వున్న నగదును సర్దుబాటు చేసినందుకు) | | |
| | (లేదా) | | |
| | (బి) కర్నూలు బ్రాంచి పుస్తకాలలో అయితే : | | |
| | మార్గమధ్యంలో వున్న నగదు ఖాతా Dr | 3000 | |
| | To హెడ్డాఫీస్ ఖాతా | | 3000 |
| | (మార్గమధ్యంలో వున్న నగదును సర్దుబాటు చేసినందుకు) | | |
| | గమనిక : పై రెండింటిలో ఎవరో ఒకరి పుస్తకాలలో సర్దుబాటు పద్దును వ్రాసిన చాలును. | | |
| 4 | (ఎ) హెడ్డాఫీస్ పుస్తకాలలో అయితే : | | |
| | మార్గమధ్యంలో వున్న సరుకు ఖాతా Dr | 5000 | |
| | To చిత్తూరు బ్రాంచి ఖాతా | | 5000 |
| | (మార్గమధ్యంలో వున్న సరుకును సర్దుబాటు చేసినందుకు) | | |
| | (బి) చిత్తూరు బ్రాంచి పుస్తకాలలో అయితే : | | |
| | మార్గమధ్యంలో వున్న సరుకు ఖాతా Dr | 5000 | |
| | To హెడ్డాఫీసు ఖాతా | | 5000 |
| | (చిత్తూరు బ్రాంచికి మార్గమధ్యంలో వున్న సరుకును సర్దుబాటు చేసినందుకు) | | |
| | గమనిక : పై రెండింటిలో ఎవరో ఒకరి పుస్తకాలలో సర్దుబాటు పద్దును వ్రాసిన చాలును. | | |
| 5 | (ఎ) హెడ్డాఫీస్ పుస్తకాలలో : | | |
| | కర్నూలు బ్రాంచి ఖాతా Dr | 4000 | |
| | చిత్తూరు బ్రాంచి ఖాతా Dr | 3000 | |
| | To పరిపాలన ఖర్చుల ఖాతా | | 7000 |
| | (హెడ్డాఫీస్ చెల్లించిన పరిపాలన ఖర్చులలో కొంత బ్రాంచిలకు విధించినందుకు) | | |
| | (బి) కర్నూలు బ్రాంచి పుస్తకాలలో : | | |
| | పరిపాలన ఖర్చుల ఖాతా Dr | 4000 | |
| | To హెడ్డాఫీస్ ఖాతా | | 4000 |
| | (హెడ్డాఫీస్ పరిపాలన ఖర్చులలో తనవాటాను సర్దుబాటు చేసినందుకు) | | |
| | (సి) చిత్తూరు బ్రాంచి పుస్తకాలలో : | | |
| | పరిపాలన ఖర్చుల ఖాతా Dr | 3000 | |
| | To హెడ్డాఫీస్ ఖాతా | | 3000 |
| | (హెడ్డాఫీస్ పరిపాలన ఖర్చులలో తన వాటాను సర్దుబాటు చేసినందుకు) | | |

**ఉదా : 3** హైదరాబాద్‌లో హెడ్డాఫీస్ గల ఒక సంస్థకు అదిలాబాద్ మరియు నిజామాబాద్‌లలో రెండు బ్రాంచిలు వున్నవి. 2003, డిసెంబర్ 31న హెడ్డాఫీస్ పుస్తకాలలో ఈ క్రింది సర్దుబాట్లు చేయక పూర్వం అదిలాబాద్ మరియు నిజామాబాద్ బ్రాంచిల ఖాతాలు వరుసగా రూ. 36000లు మరియు రూ. 54000 లు డెబిట్ నిల్వలను చూపించుచున్నవి.

(ఎ) హెడ్డాఫీస్ సూచనల మేరకు రూ. 3500 ల విలువైన సరుకును అదిలాబాద్ బ్రాంచి నుండి నిజామాబాద్ బ్రాంచికి తరలించడమైనది.

(బి) హెడ్డాఫీస్‌కు సంబంధించిన ఒక ఋణగ్రస్తునినుండి నిజామాబాద్ బ్రాంచి రూ. 6000లు నగదును వసూలు చేసినది.

(సి) హెడ్డాఫీస్ చేసిన కొనుగోళ్ళ బాకీ నిమిత్తం నిజామాబాద్ బ్రాంచి వారు రూ. 7500లు చెల్లించడమైనది.

(డి) డిసెంబర్ 29, 2003న అదిలాబాద్ బ్రాంచివారు హెడ్డాఫీస్‌కు పంపిన నగదు రూ.6000 లు జనవరి 3, 2004న హెడ్డాఫీస్‌కు చేరినది.

(ఇ) డిసెంబర్ 28, 2003న హెడ్డాఫీస్ అదిలాబాద్ బ్రాంచికి పంపిన రూ. 5000ల సరుకు జనవరి 5, 2004న బ్రాంచికి చేరినది.

(ఎఫ్) 2003 సంవత్సరానికి అదిలాబాద్ బ్రాంచి రూ. 4500ల నికరనష్టమును మరియు నిజామాబాద్ బ్రాంచి రూ. 9000ల నికర లాభమును ఆర్జించినవి.

*పై వ్యవహారములను సర్దుబాటు చేయుటకు హెడ్డాఫీస్ పుస్తకాలలో అవసరమైన చిట్టా పద్దులు వ్రాసి రెండు బ్రాంచిల ఖాతాలను తయారు చేయండి.*

**జవాబు :**

**హెడ్డాఫీస్ పుస్తకాలలో చిట్టా పద్దులు :**

| | వివరాలు | | డెబిట్ రూ. | క్రెడిట్ రూ. |
|---|---|---|---|---|
| (ఎ) | నిజామాబాద్ బ్రాంచి ఖాతా | Dr | 3500 | |
| | To అదిలాబాద్ బ్రాంచి ఖాతా | | | 3500 |
| | (అదిలాబాద్ బ్రాంచి నుండి నిజామాబాద్ బ్రాంచికి బదిలీ అయిన సరుకును సర్దుబాటు చేసినందుకు) | | | |
| (బి) | నిజామాబాద్ బ్రాంచి ఖాతా | Dr | 6000 | |
| | To ఋణగ్రస్తుని ఖాతా | | | 6000 |
| | (హెడ్డాఫీస్ ఋణగ్రస్తుని నుండి నిజామాబాద్ బ్రాంచి వసూలు చేసిన నగదును సర్దుబాటు చేసినందుకు) | | | |
| (సి) | ఋణదాత ఖాతా | Dr | 7500 | |
| | To నిజామాబాద్ బ్రాంచి ఖాతా | | | 7500 |
| | (హెడ్డాఫీస్ ఋణదాతకు నిజామాబాద్ బ్రాంచి చెల్లించిన నగదును సర్దుబాటు చేసినందుకు) | | | |
| (డి) | మార్గమధ్యంలో వున్న సరుకు ఖాతా | Dr | 6000 | |
| | To అదిలాబాద్ బ్రాంచి ఖాతా | | | 6000 |
| | (అదిలాబాద్ బ్రాంచి నుండి హెడ్డాఫీస్‌కు మార్గ మధ్యంలో | | | |

| | | | | |
|---|---|---|---|---|
| | వున్న నగదును సర్దుబాటు చేసినందుకు) | | | |
| (ఇ) | మార్గమధ్యంలోవున్న సరుకు ఖాతా | Dr | 5000 | |
| | To అదిలాబాద్ బ్రాంచి ఖాతా | | | 5000 |
| | (అదిలాబాద్ బ్రాంచికి మార్గమధ్యంలో వున్న సరుకును సర్దుబాటు చేసినందుకు) | | | |
| గమనిక : | మార్గమధ్యంలో వున్న నగదు మరియు సరుకులకు బ్రాంచిల పుస్తకాలలో సర్దుబాటు పద్దులు వ్రాయలేదని భావించడమైనది. | | | |
| (ఎఫ్. | 1) సాధారణ లాభనష్టాల ఖాతా | Dr | 4500 | |
| | To అదిలాబాద్ బ్రాంచి ఖాతా | | | 4500 |
| | (అదిలాబాద్ బ్రాంచి నికర నష్టమును సాధారణ లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు) | | | |
| (ఎఫ్. | 2) నిజామాబాద్ బ్రాంచి ఖాతా | Dr | 9000 | |
| | To సాధారణ లాభనష్టాల ఖాతా | | | 9000 |
| | ( నిజామాబాద్ బ్రాంచికి నికర లాభమును సాధారణ లాభనష్టాల ఖాతాకు మళ్ళించినందుకు) | | | |

**అదిలాబాద్ బ్రాంచి ఖాతా**

| | రూ | | రూ |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 36,000 | By నిజామాబాద్ బ్రాంచి ఖాతా | 3,500 |
| | | By మార్గమధ్యంలో వున్న నగదు ఖాతా | 6,000 |
| | | By మార్గమధ్యంలో వున్న సరుకు ఖాతా | 5,000 |
| | | By సాధారణ లాభనష్టాల ఖాతా | 4,500 |
| | | By తేల్చిన నిల్వ | 17,000 |
| | **36,000** | | **36,000** |

**నిజామాబాద్ బ్రాంచి ఖాతా**

| | రూ | | రూ |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 54,000 | By ఋణదాత ఖాతా | 7,500 |
| To అదిలాబాద్ బ్రాంచి ఖాతా | 35,000 | | |
| To ఋణగ్రస్తుని ఖాతా | 6,000 | | |
| To సాధారణ లాభనష్టాలఖాతా | 9,000 | By తేల్చిన నిల్వ | 65,000 |
| | 72,500 | | 72,500 |

## 5.హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి అంకణా విలీనం : (Incorporation of Branch Trial Balance in the Books of Head Office)

స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన బ్రాంచి తన ఖాతా పుస్తకాలను తానే స్వయంగా నిర్వహించుకొనును. సంవత్సరాంతంలో తన ఆవర్జాఖాతాల నిల్వల సహాయంతో అంకణాను మరియు ముగింపు ఖాతాలను కూడ తయారు చేసుకొనును. ఈ తరువాత బ్రాంచి తన అంకణాను మరియు ముగింపు ఖాతాలను హెడ్డాఫీస్ నివేదించును. బ్రాంచి వ్యవహారాలు ఎప్పటికప్పుడు హెడ్డాఫీస్ పుస్తకాలలో నమోదయి వుండవు. సంవత్సరాంతంలో బ్రాంచి నుండి వచ్చిన అంకణా సహాయంతో బ్రాంచి వ్యవహారాలన్నిటినీ హెడ్డాఫీస్ తన పుస్తకాలలో నమోదు చేసుకొనును. ఈ విధంగా నమోదు చేయుటనే "హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి అంకణా విలీనం" అందురు.

హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి అంకణాను దిగువ తెలిపిన రెండు పద్ధతులలో విలీనం చేయవచ్చును.

1. పూర్తి వివరాలతో విలీనం
2. సంగ్రహ విలీనం.

### 5.1 పూర్తి వివరాలతో విలీనం : (Detailed Incorporation) :

ఈ పద్ధతిలో బ్రాంచి అంకణాలోని అన్ని నిల్వలు హెడ్డాఫీస్ పుస్తకాలలో నమోదు చేయబడును. దీని కోసం హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి వర్తకపు లాభనష్టాల ఖాతాను తయారు చేసి ఆ ఖాతా ద్వారా బ్రాంచికి సంబంధించిన రాబడి అంశాలన్నిటినీ విలీనం చేయుట జరుగును. బ్రాంచి ఆస్తి అప్పులను బ్రాంచి ఖాతా ద్వారా విలీనం చేసుకొని ఏకీకృత ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయుట జరుగును. ఈ పద్ధతిలో బ్రాంచి అంకణా విలీనమునకు హెడ్డాఫీస్ పుస్తకాలలో ఈక్రింది చిట్టా పద్దులు అవసరమగును.

(ఎ) బ్రాంచి వర్తకపు ఖాతాలోని డెబిట్ అంశాలను విలీనం చేసుకొన్నందుకు: (ప్రారంభ సరుకు, కొనుగోళ్ళు, కొనుగోలు రవాణా, వేతనాలు మొదలగునవి)

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి వర్తకపు ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి ఖాతా | | | xxxx |

(బి) బ్రాంచి వర్తకపు ఖాతాలోని క్రెడిట్ అంశాలను విలీనం చేసుకొన్నందుకు : (అమ్మకాలు, ముగింపు సరుకు మొదలగునవి)

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి వర్తకపు ఖాతా | | | xxxx |

(సి) బ్రాంచి స్థూల లాభమునకు :

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి వర్తకపు ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి లాభనష్టాల ఖాతా | | | xxxx |

సూచన : స్థూలనష్టమయితే పై పద్దును త్రిప్పి వ్రాయవలెను.

(డి) బ్రాంచి లాభనష్టాల ఖాతాలోని డెబిట్ అంశాలను విలీనం చేసుకొన్నందుకు (జీతాలు, అద్దె, పన్నులు, అమ్మకాలరవాణా, ఇచ్చిన డిస్కౌంట్ మొదలగునవి)

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి లాభనష్టాల ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి ఖాతా | | | xxxx |

(ఇ) బ్రాంచి లాభ నష్టాల ఖాతాలోని క్రెడిట్ అంశాలను విలీనం చేసుకొన్నందుకు (వచ్చిన అద్దె, వచ్చిన డిస్కౌంట్, వచ్చిన కమిషన్ మొదలగునవి)

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి లాభ నష్టాల ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి లాభనష్టాల ఖాతా | | | xxxx |

(ఎఫ్) బ్రాంచి నికర లాభమునకు :

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి ఖాతా | Dr | xxxx | |
| To సాధారణ లాభనష్టాల ఖాతా | | | xxxx |

సూచన : నికర నష్టమయితే పై పద్దును త్రిప్పి వ్రాయవలెను.

(జి) బ్రాంచి ఆస్తులను విలీనం చేసుకొన్నందుకు :

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి ఆస్తుల ఖాతాలు (విడివిడిగా) | Dr | xxxx | |
| To బ్రాంచి ఖాతా | | | xxxx |

(హెచ్) బ్రాంచి అప్పులను విలీనం చేసుకొన్నందుకు :

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి అప్పుల ఖాతాలు (విడివిడిగా) | | | xxxx |

**సూచన :** పైన తెలిపిన ఎనిమిది చిట్టాపద్దులను బ్రాంచి ఖాతాలో నమోదు చేస్తే బ్రాంచి ఖాతానిల్వ రద్దు అగును. తదుపరి సంవత్సర ప్రారంభంలో చివరి రెండు పద్దులను త్రిప్పివ్రాసి, బ్రాంచి ఖాతాలో నమోదు చేస్తే మరలా బ్రాంచి ఖాతాలో డెబిట్ ఖాతాలో నమోదు చేస్తే మరలా బ్రాంచి ఖాతాలో డెబిట్ నిల్వ చేర్పాటగును. ఈ నిల్వయే తరుపరి సంవత్సరమునకు బ్రాంచి ఖాతా ప్రారంభ నిల్వయగును.

**ఉదా : 4.** విజయవాడలో హెడ్డాఫీస్ గల ఒక సంస్థ గుడివాడలో ఒక స్వతంత్ర బ్రాంచిని కలిగి యున్నది. బ్రాంచికి సంబంధించిన ఈ క్రింది వివరాల నుండి

(1) బ్రాంచి పుస్తకాలలో ముగింపు ఖాతాలను,

(2) హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి అంకణా విలీనం చేయుటకు అవసరమైన చిట్టాపద్దులను మరియు (3)

(3) హెడ్డాఫీస్పుస్తకాలలో బ్రాంచి ఖాతాను చూపించండి.

**31,12.2003న గుడివాడ బ్రాంచి అంకణా**

| | రూ | | రూ |
|---|---|---|---|
| కొనుగోళ్ళు | 18,000 | అమ్మకాలు | 46,000 |
| హెడ్డాఫీస్ నుండి వచ్చిన సరుకు | 8,500 | హెడ్డాఫీస్ ఖతా | 7,600 |
| అమ్మకాల రవాణా | 2,500 | ఋణదాతలు | 2,200 |
| కొనుగోలు రవాణా | 1,500 | వచ్చిన డిస్కౌంట్ | 50 |
| అద్దె, పన్నులు | 1200 | వచ్చిన వడ్డీ | 250 |
| జీతాలు | 4,000 | | |
| ఇచ్చిన డిస్కౌంట్ | 100 | | |
| ఫర్నిచర్ | 5,000 | | |
| చేతిలో నగదు | 150 | | |
| బాంకులో నగదు | 1250 | | |
| ఋణగ్రస్తులు | 6400 | | |
| సరుకు నిల్వ (1.1.2003) | 7500 | | |
| | **56,100** | | **56,100** |

డిసెంబర్ 31, 2003న సరుకు నిల్వ రూ. 8500లు ఈ తేదీనాటికి హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి ఖాతా రూ. 8450ల డెబిట్ నిల్వను కలిగి యున్నది. మరియు బ్రాంచికి పంపిన సరుకు ఖాతా రూ. 9350ల నిల్వను చూపించుచున్నది. ఋణ గ్రస్తులపై 5% రానిబాకీల నిధి అవసరము. ఫర్నిచర్‌పై 10% తరుగుదలను యేర్పాటు చేయవలెను.

**జవాబు :**

**1. గుడివాడ బ్రాంచి పుస్తకాలలో 31.12.2003తో అంతమయ్యే సం॥కు వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా**

| | రూ | | రూ |
|---|---|---|---|
| To ప్రారంభ సరుకు | 7,500 | By అమ్మకాలు | 46,000 |
| To కొనుగోళ్ళు | 18,000 | By ముగింపు సరుకు | 8,500 |
| To హెడ్డాఫీస్ నుండి వచ్చిన సరుకు | 8,500 | | |
| To కొనుగోలు రవాణా | 1,500 | | |
| To స్థూల లాభం C/d | 19,000 | | |
| | **54,500** | | **54,500** |
| To జీతాలు | 4,000 | By స్థూల లాభం b/d | 19,000 |
| To అద్దె, పన్నులు | 1,200 | By వచ్చిన డిస్కాంట్ | 50 |
| To అమ్మకాల రవాణా | 2,500 | By వచ్చిన వడ్డీ | 250 |
| To ఇచ్చిన డిస్కాంట్ | 100 | | |
| To రానిబాకీల నిధి | 320 | | |
| To తరుగుదల: ఫర్నిచర్ | 500 | | |
| To నికరలాభం (హెడ్డాఫీస్ ఖాతాకు మళ్ళింపు | 10,680 | | |
| | **19,300** | | **19,300** |

**31.12.2003 నాటి ఆస్తి అప్పుల పట్టీ**

| అప్పులు | | మొత్తము | ఆస్తులు | | మొత్తము |
|---|---|---|---|---|---|
| | | రూ. | | | రూ |
| ఋణదాతలు | | 2200 | చేతిలో నగదు | | 150 |
| హెడ్డాఫీస్ ఖాతా | 7600 | | బాంకులో నగదు | | 1,250 |
| కూ: నికర లాభం | 10680 | 18,280 | ఋణ గ్రస్తులు | 6400 | |
| | | | తీ: రానిబాకీలనిధి | 320 | 6,080 |
| | | | సరుకు నిల్వ | | 8,500 |
| | | | ఫర్నిచర్ | 5000 | |
| | | | తీ: తరుగుదల | 500 | 4,500 |
| | | 20,480 | | | 20,480 |

2. హెడ్డాఫీస్ పుస్తకాలలో గుడివాడ బ్రాంచి అంకణా విలీనం పద్దులు

| | వివరాలు | | డెబిట్ రూ. | క్రెడిట్ రూ. |
|---|---|---|---|---|
| (ఎ) | బ్రాంచి వర్తకపు ఖాతా | Dr | 35,500 | |
| | To గుడివాడ బ్రాంచి ఖాతా | | | 35,500 |
| | (బ్రాంచి వర్తకపు ఖాతాలోని డెబిట్ అంశాలను విలీనం చేసుకొన్నందుకు) | | | |
| (బి) | గుడివాడ బ్రాంచి ఖాతా | Dr | 54,500 | |
| | To బ్రాంచి వర్తకపు ఖాతా | | | 54,500 |
| | (బ్రాంచి వర్తకపు ఖాతాలోని క్రెడిట్ అంశాలను విలీనం చేసుకొన్నందుకు) | | | |
| (సి) | బ్రాంచి వర్తకపు ఖాతా | Dr | 19,000 | |
| | To బ్రాంచి లాభనష్టాల ఖాతా | | | 19,000 |
| | (బ్రాంచి స్థూల లాభమును మళ్ళించినందుకు) | | | |
| (డి) | బ్రాంచి లాభనష్టాల ఖాతా | Dr | 8620 | |
| | To గుడివాడ బ్రాంచి ఖాతా | | | 8620 |
| | (బ్రాంచి లాభనష్టాల ఖాతాలోని డెబిట్ అంశాలను విలీనం చేసుకొన్నందుకు) | | | |
| (ఇ) | గుడివాడ బ్రాంచి ఖాతా | Dr | 300 | |
| | To బ్రాంచి లాభనష్టాల ఖాతా | | | 300 |
| | (బ్రాంచి లాభనష్టాల ఖాతాలోని క్రెడిట్ అంశాలను విలీనం చేసుకొన్నందుకు) | | | |
| (ఎఫ్) | బ్రాంచి లాభనష్టాల ఖాతా | Dr | 10,680 | |
| | To సాధారణ లాభనష్టాల ఖాతా | | | 10,680 |
| | (బ్రాంచి నికర లాభమును మళ్ళించినందుకు) | | | |
| (జి) | నగదు ఖాతా | Dr | 150 | |
| | బాంకు ఖాతా | Dr | 1,250 | |
| | ఋణగ్రస్తుల ఖాతా | Dr | 6400 | |
| | సరుకు నిల్వ ఖాతా | Dr | 8500 | |
| | ఫర్నిచర్ ఖాతా | Dr | 4500 | |
| | To గుడివాడ బ్రాంచి ఖాతా | | | 20,800 |
| | (బ్రాంచి ఆస్తులను విలీనం చేసుకొన్నందుకు) | | | |
| (హెచ్) | గుడివాడ బ్రాంచి ఖాతా | Dr | 2520 | |
| | To ఋణదాతల ఖాతా | | 2200 | |
| | To రాని బాకీల నిధిఖాతా | | 320 | |
| | (బ్రాంచి అప్పులను విలీనం చేసుకొన్నందుకు) | | | |

| | | | | |
|---|---|---|---|---|
| (ఐ) | మార్గమధ్యంలో వున్న సరుకు ఖాతా | Dr | 850 | |
| | To గుడివాడ బ్రాంచి ఖాతా | | | 850 |
| | (మార్గమధ్యంలో వున్న సరుకును సర్దుబాటు చేసినందుకు) | | | |

## గుడివాడ బ్రాంచి ఖాతా

| | రూ | | రూ |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 8,450 | By బ్రాంచి వర్తకపు ఖాతా | 35,500 |
| To బ్రాంచి వర్తకపు ఖాతా | 54,500 | By బ్రాంచి లాభనష్టాల ఖాతా | 8620 |
| To బ్రాంచి లాభనష్టాల ఖాతా | 300 | By నగదు ఖాతా | 150 |
| To ఋణదాతల ఖాతా | 2200 | By బాంకు ఖాతా | 1250 |
| To రాని బాకీల నిధి ఖాతా | 320 | By ఋణగ్రస్తుల ఖాతా | 6400 |
| | | By సరుకు నిల్వ ఖాతా | 8500 |
| | | By ఫర్నిచర్ ఖాతా | 4500 |
| | | By మార్గమధ్యంలో వున్న సరుకు ఖాతా | 850 |
| | 65,770 | | 65,770 |

సూచన : మార్గమధ్యంలో వున్న సరుకు నిల్వను ఈక్రింది విధంగా కనుగొనుట జరిగినది.

| | |
|---|---|
| హెడ్డాఫీస్ పుస్తకాల ప్రకారం బ్రాంచికి పంపిన సరుకు | : రూ. 9350 |
| తీ : బ్రాంచి పుస్తకాల ప్రకారం హెడ్డాఫీస్ నుండి వచ్చిన సరుకు | : రూ. 8500 |
| మార్గమధ్యంలో వున్న సరుకు విలువ | 850 |

### 12.5.2 సంగ్రహ విలీనం (Abridged Incorporation)

బ్రాంచి అంకణాను సంగ్రహరూపంలో కూడ హెడ్డాఫీస్ పుస్తకాలలో విలీనం చేయవచ్చును. ఈ పద్ధతి ప్రకారము హెడ్డాఫీస్ పుస్తకాలలో మెమొరాండం పద్ధతిలో బ్రాంచి వర్తకపు లాభనష్టాల ఖాతాను తయారు చేసి బ్రాంచి నికరలాభము లేదా నికర నష్టమును కనుగొనుట జరుగును. ఆ నికరలాభము లేదా నికర నష్టమును ఈ క్రింది పద్దు ద్వారా హెడ్డాఫీస్ పుస్తకాలలో నమోదు చేయుదురు.

(ఎ) నికర లాభం అయితే :

| | | | |
|---|---|---|---|
| బ్రాంచి ఖాతా | Dr | xxxx | |
| To సాధారణ లాభనష్టాల ఖాతా | | | xxxx |

(బి) నికర నష్టం అయితే :

| | | | |
|---|---|---|---|
| సాధారణ లాభనష్టాల ఖాతా | Dr | xxxx | |
| To బ్రాంచి ఖాతా | | | xxxx |

బ్రాంచి వర్తకపు లాభనష్టాల ఖాతాలోని అన్ని అంశములకు బదులుగా ఈ ఒక్క చిట్టా పద్దు సరిపోతుంది. బ్రాంచి ఆస్తులు మరియు అప్పులను కూడా పూర్తిగా విడివిడిగా విలీనం చేయనవసరం లేదు. బ్రాంచి నికర లాభము లేదా నష్టమును విలీనం చేసుకొన్న తరువాత బ్రాంచి ఖాతా నిల్వయే బ్రాంచి ఆస్తులు మరియు అప్పుల నికర నిల్వకు సమానమవుతుంది. అనగా బ్రాంచి వ్యవహారాలన్నిటికి బదులుగా బ్రాంచి నికర లాభనష్టాలను బ్రాంచి ఖాతాలో నమోదు చేస్తే ఈ సంగ్రహవిలీనం పూర్తియగును. ఈ క్రింది ఉదాహరణ ద్వారా సంగ్రహవిలీనంను సులభంగా అర్థం చేసుకొనవచ్చును.

**ఉదా: 5** ముంబయిలో హెడ్డాఫీస్‌గల ఒక సంస్థ ఢిల్లీలో ఒక స్వతంత్ర బ్రాంచిని కలిగియున్నది. 31.3.2004తో అంతమయ్యే సంవత్సరమునకు బ్రాంచి వ్యవహారాలు ఈక్రింది విధంగా వున్నవి.

| | | | |
|---|---|---|---|
| హెడ్డాఫీస్ బ్రాంచికి పంపిన సరుకు | | | 20,000 |
| బయటి నుండి కొనుగోళ్ళు | అరువు | 25,500 | |
| | నగదు | 3,000 | 28,500 |
| అమ్మకాలు ............... | అరువు | 35,000 | |
| | నగదు | 14,600 | 49,600 |
| ఖాతాదారుల నుండి వసూలైన నగదు | | | 30,400 |
| ఋణదాతలకు చెల్లించిన నగదు | | | 14,200 |
| బ్రాంచి చెల్లించిన ఖర్చులు | | | 8,000 |
| బ్రాంచి అరువుపై కొన్న ఫర్నిచర్ | | | 4,000 |
| హెడ్డాఫీస్ నుండి బ్రాంచి పొందిన నగదు | | | 6,000 |
| బ్రాంచి హెడ్డాఫీస్‌కు చెల్లించిన నగదు | | | 12,000 |

ఈక్రింది అంశాలను లెక్కలోనికి తీసుకొంటూ హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి వర్తకపు లాభనష్టాల ఖాతాను తయారు చేస్తూ బ్రాంచి అంకణా విలీనం తర్వాత బ్రాంచి ఖాతాను తయారు చేయండి.

(ఎ) బ్రాంచి స్థిరాస్తుల ఖాతాలు హెడ్డాఫీస్ పుస్తకాలలో నిర్వహించబడుచున్నవి.

(బి) ఫర్నిచర్‌పై 5% తరుగుదలను యేర్పాటు చేయవలెను.

(సి) బ్రాంచి హెడ్డాఫీస్‌కు పంపిన నగదు రూ. 2,000లు మార్గమధ్యంలో వున్నది.

(డి) బ్రాంచి ముగింపు సరుకు నిల్వ రూ. 15,000లు.

**జవాబు :** ముంబయి హెడ్డాఫీస్ పుస్తకాలలో 31.3.2004తో అంతమయ్యే సంవత్సరమునకు ఢిల్లీ బ్రాంచి వర్తకపు మరియు లాభనష్టాలఖాతా

| | రూ | | రూ |
|---|---|---|---|
| To కొనుగోళ్ళు : | | By అమ్మకాలు : | |
| అరువు : 25500 | | అరువు : 35,000 | |
| నగదు : 3000 | 28,500 | నగదు : 14,600 | 49,600 |
| To హెడ్డాఫీస్ నుండి సరుకు | 20,000 | By ముగింపు సరుకు | 15,000 |
| To స్థూల లాభం c/d | 16,100 | | |
| | 64,600 | | 64,600 |
| To ఖర్చులు | 8,000 | By స్థూల లాభం b/d | 16,100 |
| To తరుగుదల - ఫర్నిచర్‌పై | 200 | | |
| To నికర లాభం (సాధారణ లాభాల | | | |
| నష్టాల ఖాతాకు మళ్ళింపు | 7,900 | | |
| | 16,100 | | 16,100 |

### ఢిల్లీ బ్రాంచి ఖాతా

| | | | | |
|---|---|---|---|---|
| To బ్రాంచికి పంపిన సరుకు ఖాతా | 20,000 | By బ్యాంకు ఖాతా | 12,000 | |
| To బ్యాంకు ఖాతా | 6,000 | తీ: మార్గమధ్యంలో నగదు | 2000 | 10,000 |
| To బ్రాంచి ఫర్నిచర్ తరుగుదల | 200 | By ఫర్నిచర్ ఖాతా | | 4,000 |
| To సాధారణ లాభనష్టాల ఖాతా | 7900 | By తేల్చిన నిల్వ | | 20,100 |
| | 34,100 | | | 34,100 |

**సూచన:** బ్రాంచి ఖాతా నిల్వ రూ. 20,100లు బ్రాంచి ఆస్తులు మరియు అప్పుల నికర విలువకు సమాన మగును. ఈ విషయమును ఈ క్రింది విధంగా నిరూపించవచ్చును.

| | |
|---|---|
| **బ్రాంచి ఆస్తులు :** | **రు.** |
| ముగింపు సరుకు......... | 15,000 |
| ఋణగ్రస్తులు (35000-30400) | 4,600 |
| మార్గమధ్యంలో నగదు | 2,000 |
| నగదు నిల్వ (14600+30400+6000 -14200-8000-3000-12000 | 13,800 |
| | 35,400 |
| తీ : బ్రాంచి అప్పులు : | |
| ఋణదాతలు (25,500-14,200) = 11,300 | |
| ఫర్నిచర్ కొనుగోలుకై ఋణదాతలు= 4,000 | 15,300 |
| బ్రాంచి నికర ఆస్తులు = బ్రాంచి ఖాతా ముగింపు నిల్వ | 20,100 |

## 10.6 ఏకీకృత ముగింపు ఖాతాలు (Consolidated Final Accounts)

కొన్ని అభ్యాసములలో హెడ్డాఫీస్ మరియు బ్రాంచి అంకణాలను రెండింటినీ ఇస్తూ ఏకీకృత లేదా ఉమ్మడి ముగింపు ఖాతాలను తయారు చేయమని అడగవచ్చును. అలాంటపుడు ఈ క్రింది విధానమును పాటించవలెను.

1. హెడ్డాఫీస్ మరియు బ్రాంచి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాలను వరుసల పద్ధతి (Columnar system) లో తయారు చేయవలెను.
2. ఆస్తి అప్పుల పట్టీని ఉమ్మడిగా అనగా ఏకీకృత ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయవలెను. హెడ్డాఫీస్ మరియు బ్రాంచి ఆస్తి అప్పులన్నిటినీ ఒకే ఆస్తి అప్పుల పట్టీలో నమోదు చేస్తే అది ఏకీకృత ఆస్తి అప్పుల పట్టీయగును.

**సూచన:** ఏకీకృత ఆస్తి అప్పుల పట్టీలో ఈ క్రింది రెండు నిల్వలను చూపించనవసరం లేదు.

(ఎ) హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి ఖాతా డెబిట్ నిల్వ మరియు

(బి) బ్రాంచి పుస్తకాలలో హెడ్డాఫీస్‌ఖాతా క్రెడిట్ నిల్వ ఈ రెండు నిల్వలు రెండు ఆఫీసుల మధ్య వ్యవహారంగా ఒక దానితో ఒకటి చెల్లు వేయబడి ఏకీకృత ఆస్తి అప్పుల పట్టీలో కనిపించవు.

**ఉదా : 6:** డిసెంబర్ 31, 2003న ఒక వ్యాపార సంస్థయొక్క హెడ్డాఫీస్ మరియు బ్రాంచిల అంకణాలు ఈ క్రింది విధంగా వున్నవి

| డెబిట్ నిల్వలు | హెడ్డాఫీస్ | బ్రాంచి | క్రెడిట్ నిల్వలు | హెడ్డాఫీస్ | బ్రాంచి |
|---|---|---|---|---|---|
| | రూ, | రూ. | | రూ. | రూ. |
| ప్రారంభ సరుకు | 60,000 | 30,000 | అమ్మకాలు | 4,50,000 | 1,00,000 |
| కొనుగోళ్ళు | 2,40,000 | 35,000 | వివిధ ఋణదాతలు | 55,000 | 5,000 |
| వేతనాలు | 65,000 | 12,000 | బ్రాంచికి పంపిన సరుకు | 20,000 | - |
| ఉత్పత్తి ఖర్చులు | 40,000 | 10,000 | హెడ్డాఫీస్ ఖాతా | - | 30,000 |
| యంత్రాలు : హెడ్డాఫీస్ | 1,00,000 | | మూలధనం | 2,00,000 | |
| బ్రాంచి | 60,000 | | | | |
| ఫర్నిచర్ : హెడ్డాఫీస్ | 10,000 | | | | |
| బ్రాంచి | 5,000 | | | | |
| జీతాలు | 28,000 | 12,000 | | | |
| అద్దె | 10,000 | 4,000 | | | |
| ఋణగ్రస్తులు | 35,000 | 9,000 | | | |
| ప్రకటన ఖర్చులు | 20,000 | 5,000 | | | |
| హెడ్డాఫీస్ నుండి వచ్చినసరుకు | | 16,000 | | | |
| నగదు, బ్యాంకు నిల్వ | 12,000 | 2000 | | | |
| బ్రాంచి ఖాతా | 40,000 | | | | |
| | 7,25,000 | 1,35,000 | | 7,25,000 | 1,35,000 |

ముగింపు సరుకు - హెడ్డాఫీస్ రూ. 40,000 మరియు బ్రాంచి రూ. 30,000లు. బ్రాంచిలో ఇంకనూ చెల్లించవలసిన అద్దె రూ. 2000లు. యంత్రాలు మరియు ఫర్నిచర్‌పై 10% తరుగుదలను యేర్పాటు చేయవలెను.

ఈ వివరాలతో హెడ్డాఫీస్ పుస్తకాలలో వరుసల పద్ధతిలో వర్తకపు , లాభనష్టాల ఖాతాలను మరియు ఉమ్మడి ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

హెడ్డాఫీస్ పుస్తకాలలో

**31.12.2003తో అంతమయ్యే సంవత్సరమునకు వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా**

| | హెడ్డాఫీస్ | బ్రాంచి | | హెడ్డాఫీస్ | బ్రాంచి |
|---|---|---|---|---|---|
| | రూ, | రూ. | | రూ. | రూ. |
| To ప్రారంభ సరుకు | 60,000 | 30,000 | By అమ్మకాలు | 4,50,000 | 1,00,000 |
| To కొనుగోళ్ళు | 2,40,000 | 35,000 | By బ్రాంచికి పంపిన సరుకు | 20,000 | |
| To హెడ్డాఫీస్ నుండి వచ్చిన | - | | | | |
| సరుకు | | 16,000 | By ముగింపు సరుకు | 40,000 | 30,000 |
| To వేతనాలు | 65,000 | 12,000 | | | |
| To ఉత్పత్తి ఖర్చులు | 40,000 | 10,000 | | | |
| To స్థూల లాభం c/d | 1,05,000 | 27,000 | | | |
| | 5,10,000 | 1,30,000 | | 5,10,000 | 1,30,000 |
| To జీతాలు | 28,000 | 12,000 | By స్థూలలాభం b/d | 1,05,000 | 27,000 |
| To అద్దె (చెల్లించవలసిన | | | | | |
| దానితో సహా) | 10,000 | 6,000 | By నికర నష్టం | | |
| To ప్రకటన ఖర్చులు | 20,000 | 5,000 | (మూలధనం ఖాతాకు మళ్ళింపు | | 2,500 |
| To తరుగుదల : | | | | | |
| ఫర్నిచర్ పై | 1000 | 500 | | | |
| యంత్రాలపై | 10,000 | 6,000 | | | |
| To నికర లాభం | | | | | |
| (మూలధనం ఖాతాకు మళ్ళింపు | 36,000 | | | | |
| | 1,05,000 | 29,500 | | 1,05,000 | 29,500 |

## 31.12.2003 నాటి ఏకీకృత ఆస్తి అప్పుల పట్టీ

| అప్పులు | | మొత్తము | ఆస్తులు | | మొత్తము |
|---|---|---|---|---|---|
| | | రూ. | | | రూ. |
| ఋణ దాతలు : | | | నగదు, బ్యాంకు నిల్వ : | | |
| హెడ్డాఫీస్ | 55,000 | | హెడ్డాఫీస్ | 12,000 | |
| బ్రాంచి | 5,000 | 60,000 | బ్రాంచి | 2,000 | |
| | | | మార్గమధ్యంలో | 6,000 | 20,000 |
| చెల్లించవలసిన అద్దె (బ్రాంచి) | | 2,000 | ఋణగ్రస్తులు : | | |
| | | | హెడ్డాఫీస్ | 35,000 | |
| | | | బ్రాంచి | 9,000 | 44,000 |
| మూలధనం | 2,00,000 | | సరుకు నిల్వ : | | |
| కూ : నికర లాభం | 36,000 | | హెడ్డాఫీస్ | 40,000 | |
| | 2,36,000 | | బ్రాంచి | 30,000 | |
| | | | మార్గమధ్యంలో | 4,000 | 74,000 |
| తీ: నికర నష్టం | | | ఫర్నిచర్ : హెడ్డాఫీస్ | 10,000 | |
| (బ్రాంచి) | 2,500 | 2,33,500 | బ్రాంచి | 5,000 | |
| | | | | 15,000 | |
| | | | తీ : తరుగుదల | 1500 | 13,500 |
| | | | యంత్రాలు : | | |
| | | | హెడ్డాఫీస్ | 1,00,000 | |
| | | | బ్రాంచి | 60,000 | |
| | | | | 1,60,000 | |
| | | | తీ: తరుగుదల | 16,000 | 1,44,000 |
| | | 2,95,500 | | | 2,95,500 |

**సూచన :** హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచికి పంపిన సరుకు రూ. 20,000లు వుండగా, బ్రాంచి పుస్తకాలలో హెడ్డాఫీస్ నుండి వచ్చిన సరుకు రూ. 16,000లు వున్నది. ఈ వ్యత్యాసమును మార్గమధ్యంలో వున్న సరుకుగా పరిగణించడమైనది. మార్గమధ్యంలో వున్న నగదును ఈ క్రింది విధంగా కనుగొనుట జరిగినది.

| | | |
|---|---|---|
| హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి ఖాతా డెబిట్ నిల్వ | = | 40,000 |
| తీ : బ్రాంచి పుస్తకాలలో హెడ్డాఫీస్ ఖాతా క్రెడిట్ నిల్వ | = | 30,000 |
| మొత్తం వ్యత్యాసం | = | 10,000 |
| తీ : మార్గమధ్యంలో వున్న సరుకు | = | 4,000 |
| మార్గమధ్యంలో వున్న నగదు | = | 6,000 |

## 10.7. సారాంశము:

1. స్వతంత్ర బ్రాంచిలు తమ వ్యవహారాల నిర్వహణపై స్వయం నిర్ణయాధికారములను కలిగి యుండును.
2. ఈ బ్రాంచిలు స్వతంత్రంగా సమగ్రమైన ఖాతా పుస్తకాలను నిర్వహించును.
3. హెడ్డాఫీస్ మరియు బ్రాంచి మధ్య జరిగే వ్యహారాల మేరకు ఈ రెండు ఆఫీసులు ఋణదాత, ఋణ గ్రస్తుని సంబంధమును కలిగియుండును.
4. సంవత్సరాంతంలో బ్రాంచి తన ముగింపు ఖాతాలను తానే తయారు చేసుకొని, తన అంకణా మరియు ముగింపు ఖాతాలను హెడ్డాఫీస్‌కు నివేదించును.
5. సంవత్సరాంతంలో బ్రాంచి అంకణాను హెడ్డాఫీస్ తన ఖాతా పుస్తకాలలోనికి విలీనం చేసుకొనును.
6. హెడ్డాఫీస్ మరియు బ్రాంచి అంకణాల సహాయంతో వరుసల పద్ధతిలో వర్తకపు లాభనష్టాల ఖాతాలను మరియు ఏకీకృత ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయవచ్చును.

## 10. 8 ప్రశ్నలు (Questions)

I. లఘు సమాధాన ప్రశ్నలు : (Short Answer Questions)

1. స్వతంత్ర బ్రాంచిల లక్షణాలేమిటి?
2. హెడ్డాఫీస్ పుస్తకాలలో "బ్రాంచి ఖాతా" మరియు బ్రాంచి పుస్తకాలలో "హెడ్డాఫీస్ ఖాతా"ల ప్రాముఖ్యతను వివరించండి.
3. మార్గమధ్యంలో వున్న సరుకు మరియు నగదు అనగానేమి?
4. బ్రాంచి స్థిరాస్తుల ఖాతాలు హెడ్డాఫీస్ పుస్తకాలలో నిర్వహిస్తే వాటి కొనుగోలు మరియు తరుగుదలలను ఎట్లు నమోదు చేయుదురు?

II. దీర్ఘ సమాధాన ప్రశ్నలు : (Long Answer Questions)

1. స్వతంత్ర బ్రాంచిల లక్షణాలను వివరిస్తూ, హెడ్డాఫీస్ మరియు బ్రాంచి మధ్య జరిగే వ్యవహారాలకు ఇరువురి పుస్తకాలలో చిట్టా పద్దులను చూపించండి.
2. హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి అంకణా విలీనమును మరియు దానికి హెడ్డాఫీస్ పుస్తకాలలో అవసరమైన పద్దులను వివరించండి.

## 10.9 అభ్యాసములు: (Exercises)

**I. లఘు సమాధాన ప్రశ్నలు : (Short Answer Questions)**

1. ఈ క్రింది వ్యవహారములకు హెడ్డాఫీస్ పుస్తకాలలో అవసరమైన చిట్టాపద్దులు వ్రాయండి.

   (ఎ) హెడ్డాఫీస్ బ్రాంచికి పంపిన రూ. 5000ల సరుకు ఇంకా బ్రాంచికి చేరలేదు.

   (బి) బ్రాంచి హెడ్డాఫీస్‌కు పంపిన నగదు రూ. 3000లు ఇంకా హెడ్డాఫీస్‌కు చేరలేదు.

   (సి) హెడ్డాఫీస్ పుస్తకాలలో ఖాతా కలిగిన బ్రాంచి యంత్రాలపై తరుగుదల రూ. 1000లు.

   (డి) హెడ్డాఫీస్ కొన్న ప్లాంటు ఖరీదు రూ 20,000లను బ్రాంచి వారు చెల్లించినారు.

2. ఈ క్రింది వ్యవహారములకు హెడ్డాఫీస్ పుస్తకాలలో చిట్టా పద్దులు వ్రాయండి.

(ఎ) హెడ్డాఫీస్ చెల్లించియున్న ప్రకటన ఖర్చులలో రూ. 2000లు గుంటూరు బ్రాంచిపై విధించవలెను.

(బి) హెడ్డాఫీస్ ఆదేశానుసారం రూ. 5000ల సరుకు విజయవాడ బ్రాంచి నుండి గుడివాడ బ్రాంచికి తరలించబడినది.

(సి) కాకినాడ బ్రాంచికి చెందిన ఒక ఋణ దాత బాకీ రూ. 2500లను హెడ్డాఫీస్ చెల్లించినది.

(డి) హెడ్డాఫీస్ తరుపున ఒక వాటా దారుకు రూ. 500ల డివిడెండును నెల్లూరు బ్రాంచి చెల్లించినది.

3. ఈ క్రింది వ్యవహారాలకు హెడ్డాఫీస్ పుస్తకాలలో అవసరమైన చిట్టా పద్దులు వ్రాయండి.

(ఎ) హెడ్డాఫీస్ పుస్తకాలలో ఖాతాను కలిగియుండే "బ్రాంచి యంత్రాలను" రూ. 30,000లకు కర్నూలు బ్రాంచి కొనుగోలు చేసినది.

(బి) కడప బ్రాంచికి చెందిన ఒక ఋణగ్రస్తుని నుండి రూ. 3000లను హెడ్డాఫీస్ వసూలు చేసుకొన్నది.

(సి) హెడ్డాఫీస్‌కు చెందిన ఒక ఉద్యోగి జీతాల తేదీ నాటికి గుంటూరు బ్రాంచి దగ్గర వుండగా అతని జీతం రూ. 5000లను బ్రాంచి చెల్లించినది.

(డి) హెడ్డాఫీస్ చెల్లించియున్న ఆడిట్ ఫీజులో రూ. 1000లను విశాఖ బ్రాంచికి విధించవలెను.

## II. దీర్ఘ సమాధాన అభ్యాసములు : (Long Answer Exercises)

**1. దిగువ తెలిపిన వ్యవహారములను హెడ్డాఫీస్ పుస్తకాలలో నమోదు చేయుటకు అవసరమైన చిట్టాపద్దులు వ్రాయండి.**

(ఎ) హెడ్డాఫీస్ ఆదేశాను సారం కర్నూలు బ్రాంచివారు నల్గొండ బ్రాంచికి బదిలీ చేసిన సరుకు విలువ రూ 2000లు.

(బి) హెడ్డాఫీస్ చిత్తూరు బ్రాంచికి డిసెంబర్ 28న రూ. 10,000ల సరుకును పంపగా అది డిసెంబర్ 31నాటికి బ్రాంచికి చేరలేదు.

(సి)హెడ్డాఫీస్‌కు చెందిన ఒక ఋణగ్రస్తుని నుండి నెల్లూరు బ్రాంచి వసూలు చేసిన నగదు రూ. 4000లు.

(డి)గుంటూరులో ప్రధాన కార్యాలయం వారు చేసిన కొనుగోళ్ళకు గుంటూరు బ్రాంచి చెల్లించిన నగదు రూ. 7500లు.

(ఇ)అమరావతి బ్రాంచి డిసెంబర్ 29న హెడ్డాఫీస్‌కు పంపిన నగదు రూ. 8000లు ఇంకా హెడ్డాఫీస్‌కు అందలేదు.

(ఎఫ్)హెడ్డాఫీస్ చెల్లించియున్న పరిపాలన ఖర్చులలో రూ. 6000లను తెనాలి బ్రాంచిపై విధించడమైనది.

(జి)హెడ్డాఫీస్ పుస్తకాలలో ఖాతా నిర్వహించబడే నెల్లూరు బ్రాంచి యంత్రాలపై తరుగుదల రూ. 1500లు.

(హెచ్)వరంగల్ బ్రాంచి తరపున హెడ్డాఫీస్ చెల్లించిన రవాణా ఖర్చులు రూ. 500లు.

**2. ఢిల్లీలో హెడ్డాఫీస్ గల ఒక సంస్థ ఆగ్రా మరియు కాన్పూరులలో రెండు స్వతంత్ర బ్రాంచిలను కలిగి యున్నది. 31.12.2003న ఈ క్రింది అంశాలను లెక్కలోనికి తీసుకొనక పూర్వం హెడ్డాఫీస్ పుస్తకాలలో ఆగ్రాబ్రాంచి ఖాతా రూ. 30450లు మరియు కాన్పూరు బ్రాంచి ఖాతా రూ. 45600ల డెబిట్ నిల్వలను చూపించుచున్నవి.**

(ఎ) హెడ్డాఫీస్ సూచనల మేరకు ఆగ్రా బ్రాంచి రూ. 2000ల సరుకును కాన్పూరు బ్రాంచికి తరలించినది.

(బి)హెడ్డాఫీస్‌కు చెందిన ఒక ఖాతా దారునుండి రూ. 2500లను ఆగ్రా బ్రాంచి వసూలు చేసినది.

(సి)హెడ్డాఫీస్ కాన్పూరులో కొనుగోలు చేసిన సరుకు ఖరీదు రూ. 5000లను కాన్పూరు బ్రాంచి చెల్లించినది.

(డి)ఆగ్రా బ్రాంచి 29.12.2003న పంపిన నగదు రూ. 5000లు హెడ్డాఫీస్‌కు 2.1.2004న చేరినది.

(ఇ)హెడ్డాఫీస్ 28.12.2003న కాన్పూరు బ్రాంచికి బట్వాడా చేసిన రూ. 8000ల సరుకు 3.1.2004న కాన్పూరు బ్రాంచికి చేరినది.

(ఎఫ్)హెడ్డాఫీస్ పుస్తకాలలో ఖాతాలు నిర్వహింపబడుతున్న ఆగ్రా బ్రాంచి స్థిరాస్తులపై తరుగుదల రూ. 2000లు మరియు కాన్పూరు బ్రాంచి స్థిరాస్తులపై తరుగుదల రూ. 1500లు.

(జి)కాన్పూరులోని ఒక కంపెనీ నుండి హెడ్డాఫీస్‌కు చెందవలసిన డెవిడెండు రూ. 1500లను కాన్పూరు బ్రాంచి వసూలు చేసినది.

(హెచ్)31.12.2003తో అంతమయ్యే సంవత్సరమునకు ఆగ్రాబ్రాంచి రూ. 1750ల నికర నష్టమును మరియు కాన్పూరు బ్రాంచి రూ. 4500ల నికర లాభమును సూచించుచున్నవి.

ఈ వ్యవహారములను హెడ్డాఫీస్ పుస్తకాలలో నమోదు చేయుటకు అవసరమైన చిట్టాపద్దులు వ్రాసి, రెండు బ్రాంచిల ఖాతాలను తయారు చేయండి.

(జవాబు : బ్రాంచి ఖాతాల ముగింపు నిల్వలు : ఆగ్రా రూ. 26200; కాన్పూరు రూ. 42100)

**3. గుడ్‌విల్ లిమిటెడ్ వారికి గౌహతిలో ఒక స్వతంత్ర బ్రాంచి వున్నది. ఆబ్రాంచి డిసెంబర్ 31, 2003న హెడ్డాఫీస్‌కు నివేదించిన అంకణా ఈక్రింది విధంగా వున్నది.**

| డెబిట్ నిల్వలు | రూ. | క్రెడిట్ నిల్వలు | రూ. |
|---|---|---|---|
| వివిధ ఋణగ్రస్తులు | 24,000 | వివిధ ఋణదాతలు | 17,200 |
| చేతిలో నగదు | 12,500 | అమ్మకాలు | 2,25,000 |
| ఫర్నిచర్ - బిగింపులు | 3,800 | హెడ్డాఫీస్‌కు వాపసు చేసిన సరుకు | 4,500 |
| ప్రారంభసరుకు | 4,500 | హెడ్డాఫీస్ ఖాతా | 20,500 |
| కొనుగోళ్ళు | 1,32,900 | | |
| వేతనాలు, జీతాలు | 11,000 | | |
| సాధారణ ఖర్చులు | 10,500 | | |
| హెడ్డాఫీస్ నుండి వచ్చిన సరుకు | 68,000 | | |
| | 2,67,200 | | 2,67,200 |

డిసెంబర్ 31, 2003న సరుకు నిల్వ రూ. 10,400లు ఋణగ్రస్తులపై 5% రాని బాకీల నిధిని మరియు ఫర్నిచర్ - బిగింపులపై 10% తరుగుదలను ఏర్పాటు చేస్తూ బ్రాంచి పుస్తకాలలో ముగింపు ఖాతాలను తయారు చేయండి. హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి అంకణాను విలీనం చేయుటకు అవసరమైన చిట్టా పద్దులను వ్రాసి బ్రాంచి ఖాతాను తయారు చేయండి.

(జవాబు : స్థూల లాభం రూ. 23500; నికర లాభం రూ. 11420 బ్రాంచి ఆస్తి అప్పుల పట్టీ వెరసి రూ. 49,120లు)

**4. మార్చి 31, 2004న జైపూర్ బ్రాంచి తన అంకణాను ఈ క్రింది విధంగా తయారు చేసినది.**

| | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|
| | రూ. | రూ. |
| హెడ్డాఫీస్ ఖాతా (ముంబయి) | 3,240 | |
| సరుకు నిల్వ (1.4.2003న) | 6,000 | |
| కొనుగోళ్ళు మరియు అమ్మకాలు | 17,800 | 38,000 |
| హెడ్డాఫీస్ నుండి వచ్చిన సరుకు | 9,000 | |
| హెడ్డాఫీస్‌కు సరఫరా చేసిన సరుకు జీతాలు | 1500 | 6,000 |
| ఋణగ్రస్తులు మరియు ఋణదాతలు | 3700 | 1850 |
| అద్దె, పన్నులు | 960 | |
| ఆఫీసు ఖర్చులు | 470 | |
| ఫర్నిచర్ | 1400 | |
| బ్యాంకులో నగదు | 1780 | |
| | 45,850 | 45,850 |

ముగింపు సరుకు విలువ రూ. 2700లు మార్చి 31, 2004న హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి ఖాతా రూ. 460ల డెబిట్ నిల్వను చూపించుచున్నది. 28.3.2004న హెడ్డాఫీస్ పంపిన రూ. 2500ల విలువైన సరుకు బ్రాంచికి 3.4.2004న చేరినది. అదే విధంగా 29.3.2004న బ్రాంచి పంపిన నగదు రూ. 1200లు హెడ్డాఫీస్‌కు 2.4.2004న చేరినది.

ఈ వివరాలతో (ఎ) బ్రాంచి పుస్తకాలలో ముగింపు ఖాతాలను మరియు హెడ్డాఫీస్ ఖాతాను, (బి) హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి అంకణాను విలీనం చేస్తూ చిట్టా పద్దులను మరియు బ్రాంచి ఖాతాను చూపించండి.

(జవాబు : స్థూల లాభం రూ. 13,900 ; నికర లాభం రూ. 10,970; హెడ్డాఫీస్ ఖాతానిల్వ రూ. 8930 (Cr); ఆస్తి అప్పులపట్టీ వెరసి రూ. 10,780)

సూచన: మార్గమధ్యంలో వున్న సరుకునకు హెడ్డాఫీస్ పుస్తకాలలోను మరియు మార్గమధ్యంలో వున్న నగదుకు బ్రాంచి పుస్తకాలలోను సర్దుబాటు పద్దులు వ్రాసినట్లుగా పరిగణించడమైనది.

**5. డిసెంబర్ 31, 2003తో అంతమయ్యే సంవత్సరమునకు ఒక బ్రాంచి పుస్తకాల నుండి సంగ్రహించిన నిల్వలు ఈ క్రింది విధంగా వున్నవి.**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| హెడ్డాఫీస్ ఖాతా (క్రెడిట్) | 40,000 | చేతిలో నగదు | 500 |
| వివిధ ఋణగ్రస్తులు | 30,000 | ప్రారంభసరుకు | 10,000 |
| వివిధ ఋణదాతలు | 9,800 | అద్దె, పన్నులు | 2,500 |
| కొనుగోళ్ళు | 30,000 | ఆఫీసు ఖర్చులు | 1500 |
| అమ్మకాలు | 1,00,000 | వేతనాలు | 5,000 |
| హెడ్డాఫీస్ నుండి వచ్చిన సరుకు | 50,000 | జీతాలు | 8,000 |
| కొనుగోలు రవాణా | 2,000 | బ్యాంకులో నగదు | 10,500 |

31.12.2003న బ్రాంచి దగ్గర వున్న సరుకు నిల్వ రూ. 40,000. హెడ్డాఫీస్ వారు బ్రాంచికి డిసెంబర్ 30, 2003న రూ. 7000ల విలువైన సరుకును పంపగా, అది జనవరి 5, 2004న బ్రాంచికి చేరినది. డిసెంబర్ 29, 2003న బ్రాంచి వారు హెడ్డాఫీస్‌కు పంపిన రూ. 3000ల నగదు జనవరి 3, 2004న హెడ్డాఫీస్‌కు చేరినది. 31.12.2003న హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి ఖాతా రూ. 50,000ల డెబిట్ నిల్వను చూపించుచున్నది. హెడ్డాఫీస్ పుస్తకాలలో ఖాతాలు నిర్వహించబడుచున్న బ్రాంచి ప్లాంటు-యంత్రాల నిల్వ రూ. 60,000లుగా వున్నది. దీనిపై 10% తరుగుదలను ఏర్పాటు చేయవలెను.

ఈ వివరాలతో బ్రాంచి పుస్తకాలలో వర్తకపు లాభనష్టాల ఖాతాను మరియు ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి. అవసరమైన సర్దుబాటు పద్దులను వ్రాస్తూ హెడ్డాఫీస్ ఖాతాను చూపించండి. హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి అంకణాను పొందుపరుస్తూ అవసరమైన చిట్టా పద్దులు వ్రాసి బ్రాంచి ఖాతాను తయారు చేయండి.

(జవాబు : స్థూల లాభం రూ. 43000; నికర లాభం రూ. 25,200; హెడ్డాఫీస్ ఖాతానిల్వ రూ. 74,200 (Cr); ఆస్తి అప్పుల పట్టీ వెరసి రూ. 84,000

సూచన : మార్గమధ్యంలో వున్న సరుకు లేదా నగదులకు సర్దుబాటు పద్దులను వాటిని పంపిన వారి పుస్తకాలలో వ్రాసినట్లుగా పరిగణించడమైనది

**6. 2004, మార్చి 31న ఒక బ్రాంచి అంకణా ఈ క్రింది విధంగా వున్నది.**

| | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|
| | రూ. | రూ. |
| సరుకు నిల్వ (1.4.2003) | 30,000 | |
| ఉత్పత్తి ఖర్చులు | 10,000 | |
| జీతాలు | 10,000 | |
| వేతనాలు | 40,000 | |
| చేతిలో నగదు | 2,000 | |
| కొనుగోళ్ళు | 80,000 | |
| హెడ్డాఫీస్ నుండి వచ్చిన సరుకు | 15,000 | |
| అద్దె | 4,000 | |
| సాధారణ ఖర్చులు | 5,000 | |
| అమ్మకాలు | | 1,50,000 |
| కొనుగోలు వాపసులు | | 1,000 |
| వచ్చిన డిస్కౌంట్ | | 1,000 |
| ఋణగ్రస్తులు | 15,000 | |
| ఋణదాతలు | | 5,000 |
| హెడ్డాఫీస్ ఖాతా | | 54,000 |
| | 2,11,000 | 2,11,000 |

ముగింపు సరుకు రూ. 30,000లు . 31.3.2004న హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి ఖాతా నిల్వ రూ. 62,000 (Dr)గా వున్నది. 2004, మార్చి నెల చివరి వారంలో హెడ్డాఫీస్ బ్రాంచికి పంపిన సరుకు రూ. 4,500లు మరియు బ్రాంచి హెడ్డాఫీస్‌కు పంపిన నగదు రూ. 3,500లు మార్చి 31 నాటికి గమ్యానికి చేరలేదు. హెడ్డాఫీస్ పుస్తకాలలో ఖాతాలను కలిగియున్న బ్రాంచి యంత్రాలు రూ. 50,000లపై 20% చొప్పున మరియు బ్రాంచి ఫర్నిచర్ రూ. 3,000లపై 15% చొప్పున తరుగుదల యేర్పాటు చేయవలెను. బ్రాంచి ఇంకను చెల్లించవలసిన అద్దె రూ. 500లు.

ఈ వివరాలతో హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి అంకణా విలీనం పద్దులను వ్రాసి బ్రాంచి ఖాతాను తయారు చేయండి.

(జవాబు: స్థూలలాభం రూ. 6,000 ; నికర నష్టం రూ. 22,950లు. హెడ్డాఫీస్ ఖాతానిల్వ రూ. 45,000(Cr) ; ఆస్తి అప్పుల పట్టీ వెరసి రూ. 50,500)

సూచన: హెడ్డాఫీస్ పుస్తకాలలో విలీనం పద్దులను వ్రాయుటకు వీలుగా మొదట బ్రాంచి పుస్తకాలలో ముగింపు ఖాతాలను తయారు చేయవలెను.

**7. ఢిల్లీలో హెడ్డాఫీస్ మరియు బెంగుళూరులో బ్రాంచిగల ఒక వ్యాపార సంస్థ యొక్క ఖాతా పుస్తకాలు డిసెంబర్ 31, 2003న ఈ క్రింది నిల్వలను చూపించుచున్నది.**

| హెడ్డాఫీస్ పుస్తకాలలో ఖాతాల నిల్వలు | రూ. | బ్రాంచి పుస్తకాలలో ఖాతాల నిల్వలు | రూ |
|---|---|---|---|
| మూలధనం | 22,600 | హెడ్డాఫీస్ నుండి వచ్చిన సరుకు | 19,800 |
| బ్రాంచికి పంపిన సరుకు | 19,800 | ప్రారంభ సరుకు | 3,000 |
| ప్రారంభ సరుకు | 10,000 | కొనుగోళ్ళు | 12,000 |
| కొనుగోళ్ళు | 47,500 | కొనుగోలు రవాణా | 100 |
| కొనుగోలు రవాణా | 200 | అమ్మకాలు | 39,500 |
| అమ్మకాలు | 49,200 | జీతాలు | 3,500 |
| జీతాలు | 4,000 | అద్దె, పన్నులు | 300 |
| అద్దె, పన్నులు | 2,450 | అనుమతించిన డిస్కౌంట్ | 150 |
| అనుమతించిన డిస్కౌంట్ | 200 | బాంకులో నగదు | 2,000 |
| పోస్టేజ్ | 300 | ఋణగ్రస్తులు | 5,000 |
| చేతిలో నగదు | 250 | ఋణదాతలు | 6,000 |
| బాంకులో నగదు | 5,300 | ఫర్నిచర్ | 1,000 |
| ఋణగ్రస్తులు | 12,000 | వసూలు బిల్లులు | 1,250 |
| ఋణదాతలు | 8,000 | హెడ్డాఫీస్ ఖాతా | 2,600 |
| ఫర్నిచర్ | 4,800 | ముగింపు సరుకు | 5,000 |
| యంత్రాలు | 10,000 | | |
| బ్రాంచి ఖాతా | 2,600 | | |
| ముగింపుసరుకు | 12,000 | | |

వరుసల పద్ధతిలో హెడ్డాఫీస్ మరియు బ్రాంచి వర్తకపు లాభనష్టాల ఖాతాలను మరియు ఉమ్మడి ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

(జవాబు : స్థూలలాభం : హెడ్డాఫీస్ రూ. 23,300 ; బ్రాంచి రూ. 9,600;

నికర లాభం ; హెడ్డాఫీస్ రూ. 16,350 ; బ్రాంచి రూ. 5,650

ఉమ్మడి ఆస్తి అప్పుల పట్టీ వెరసి రూ. 58,600)

**8. డిసెంబర్ 31, 2003న జైన్ లిమిటెడ్ వారి హెడ్డాఫీస్ మరియు బ్రాంచి పుస్తకాల నుండి ఈక్రింది నిల్వలు సంగ్రహించబడినవి.**

| డెబిట్ నిల్వలు | హెడ్డాఫీస్ | బ్రాంచి | క్రెడిట్ నిల్వలు | హెడ్డాఫీస్ | బ్రాంచి |
|---|---|---|---|---|---|
| | రూ, | రూ. | | రూ. | రూ. |
| ప్రారంభ సరుకు | 50,000 | 20,000 | వాటా మూలధనం | 3,00,000 | - |
| కొనుగోళ్ళు | 1,20,00 | 50,000 | (30,000వాటాలు, | | |
| వేతనాలు | 40,000 | 5,000 | వాటా 1కి రూ. 10చొ॥న) | | |
| ఉత్పత్తి ఖర్చులు | 15,000 | 7,000 | ఋణ దాతలు | 30,000 | 30,000 |
| యంత్రాలు: | | | బ్రాంచికి పంపిన సరుకు | 35,000 | |
| హెడ్డాఫీస్ | 1,00,000 | - | అమ్మకాలు | 2,00,000 | 94,400 |
| బ్రాంచి | 40,000 | - | డిస్కౌంట్ | 1000 | 600 |
| ఫర్నిచర్ : | | | హెడ్డాఫీస్ ఖాతా | | 25,000 |
| హెడ్డాఫీస్ | 40,000 | - | | | |
| బ్రాంచి | 8,000 | - | | | |
| అద్దె | 3,000 | 1500 | | | |
| జీతాలు | 20,000 | 12,000 | | | |
| సాధారణ ఖర్చులు | 6,000 | 4,000 | | | |
| ఋణగ్రస్తులు | 54,000 | 20,000 | | | |
| హెడ్డాఫీస్ నుండి వచ్చినసరుకు | - | 25,000 | | | |
| బ్యాంకులో నగదు | 30,000 | 5,500 | | | |
| బ్రాంచి ఖాతా | 40,000 | - | | | |
| | 5,66,000 | 1,50,000 | | 5,66,000 | 1,50,000 |

ముగింపు సరుకు : హెడ్డాఫీసు రూ. 50,000 మరియు బ్రాంచి రూ. 30,000లు ఇంకను చెల్లించవలసిన అద్దె: హెడ్డాఫీస్ రూ.600 మరియు బ్రాంచి రూ. 500లు యంత్రాలపై 10% మరియు ఫర్నిచర్ పై 15% చొప్పున తరుగుదలను యేర్పాటు చేయవలెను.

ఈ వివరాలతో హెడ్డాఫీస్ పుస్తకాలలో వరుసల పద్ధతిలో వర్తకపు లాభ నష్టాల ఖాతాను మరియు ఉమ్మడి ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

(జవాబు : హెడ్డాఫీస్ : స్థూల లాభం రూ. 60,000 ; నికర లాభం రూ. 15,400; బ్రాంచి : స్థూల లాభం రూ. 17,400; నికర నష్టం రూ. 5,200. సాధారణ లాభనష్టాల ఖాతా క్రెడిట్ నిల్వ (మొత్తం నికరలాభం) రూ. 10,200. ఉమ్మడి ఆస్తి అప్పుల పట్టీ వెరసి రూ. 3,71,300)

| | |
|---|---|
| సూచన : హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి ఖాతా డెబిట్‌నిల్వ | రూ. 40,000 |
| తీ : బ్రాంచి పుస్తకాలలో హెడ్డాఫీస్ ఖాతా క్రెడిట్ నిల్వ | రూ. 25,000 |
| మార్గమధ్యంలో వున్న సరుకు + నగదు. | రూ. 15,000 |
| తీ : మార్గమధ్యంలో వున్న సరుకు (35,000-25,000) | రూ. 10,000 |

9. ఢిల్లీలో హెడ్డాఫీస్ గల ఒక లిమిటెడ్ కంపెనీకి పాట్నాలో ఒక స్వతంత్ర బ్రాంచి వున్నది. బ్రాంచి కూడ తన ఖాతా పుస్తకాలను స్వంతగా తయారు చేసుకొనును. మార్చి 31, 2004న హెడ్డాఫీస్ మరియు బ్రాంచి పుస్తకాల నుండి తయారు చేయబడిన అంకణాలు ఈ క్రింది విధంగా వున్నవి

| | హెడ్డాఫీస్ | | బ్రాంచి | |
|---|---|---|---|---|
| | డెబిట్ | క్రెడిట్ | డెబిట్ | క్రెడిట్ |
| | రూ | రూ | రూ | రూ |
| వాటా మూలధనం | - | 30,000 | - | - |
| స్థిరాస్తులు | 16,000 | - | 8,000 | - |
| లాభనష్టాలఖాతా (1.4.2003) | - | 4,000 | - | - |
| ప్రారంభ సరుకు (ఖరీదు) | 14,000 | - | 1900 | - |
| ఋణగ్రస్తులు మరియు ఋణదాతలు | 17,000 | 10,000 | 1500 | 2050 |
| నగదు | 3,000 | - | 1000 | - |
| కొనుగోళ్ళు మరియు అమ్మకాలు | 1,20,000 | 1,40,000 | 6,750 | 22,500 |
| వివిధ ఖర్చులు | 15,000 | - | 2250 | - |
| హెడ్డాఫీస్ నుండి సరుకు | - | 12,000 | 11,500 | - |
| కరెంట్ ఖాతాలు | 11,000 | - | - | 32,900 |
| | 1,96,000 | 1,96,00 | 32,900 | 32,900 |

స్థిరాస్తులపై 10% తరుగుదలను యేర్పాటు చేయవలెను. 31.3.2004న హెడ్డాఫీస్ సరుకు నిల్వ రూ. 10,000లు మరియు బ్రాంచి సరుకు నిల్వ రూ. 2,100లు.

ఈ వివరాలతో హెడ్డాఫీస్ పుస్తకాలలో 2004, మార్చి 31తో అంతమయ్యే సంవత్సరమునకు వరుసల పద్ధతిలో వర్తకపు, లాభ నష్టాల ఖాతాను మరియు ఆ తేదీ నాటి ఉమ్మడి ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

(జవాబు: హెడ్డాఫీస్ స్థూలలాభం రూ. 28,000 ; నికర లాభం రూ. 11,400. బ్రాంచి : స్థూల లాభం రూ. 4,450 ; నికర లాభం రూ. 1,400. సాధారణ లాభనష్టాల ఖాతా ముగింపు నిల్వ రూ. 16,800

ఉమ్మడి ఆస్థి అప్పుల పట్టీ వెరసి రూ. 58,850)

సూచన : కరెంట్ ఖాతాలు అనగా హెడ్డాపీస్ పుస్తకాలలో బ్రాంచి ఖాతా నిల్వ మరియు బ్రాంచి పుస్తకాలలో హెడ్డాఫీస్ ఖాతా నిల్వ అని అర్థము. ఈ రెండు ఖాతాల నిల్వల వ్యత్యాసమును మార్గమధ్యంలో వున్న సరుకు మరియు నగదుగా భావించవలెను.

| | |
|---|---|
| హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి ఖాతా డెబిట్ నిల్వ = | రూ. 11,000 |
| తీ: బ్రాంచి పుస్తకాలలో హెడ్డాఫీస్ ఖాతా క్రెడిట్ నిల్వ = | రూ. 8,350 |
| మార్గమధ్యంలో వున్న సరుకు + నగదు = | రూ. 2,650 |
| తీ : మార్గమధ్యంలో వున్న సరుకు (12,000-11,500) = | రూ. 500 |
| మార్గమధ్యంలో వున్న నగదు = | 2,150 |

10. ఒక వ్యాపార సంస్థకు చెందిన హెడ్డాఫీస్ మరియు బ్రాంచి వారు తమ ఖాతా పుస్తకాలను స్వయంగా నిర్వహించుకొంటూ, తమ తమ లాభనష్టాల ఖాతాలను తామే తయారు చేసుకొందురు. 2003 సంవత్సరమునకు లాభనష్టాల ఖాతాను తయారు చేసిన తరువాత, 2003, డిసెంబర్ 31న ఇరువురి పుస్తకాలలోని ఖాతాల నిల్వలు ఈ క్రింది విధంగా వున్నవి.

| | హెడ్డాఫీస్ | | బ్రాంచి | |
|---|---|---|---|---|
| | డెబిట్ రూ | క్రెడిట్ రూ. | డెబిట్ రూ. | క్రెడిట్ రూ |
| మూలధనం | - | 1,00,000 | - | - |
| స్థిరాస్తులు | 36,000 | - | 16,000 | - |
| సరుకు నిల్వ (31.12.2003) | 34,200 | - | 10,740 | - |
| ఋణగ్రస్తులు, ఋణదాతలు | 7,820 | 3,960 | 4,840 | 1,920 |
| నగదు | 10,740 | - | 1,420 | - |
| లాభనష్టాల ఖాతా | - | 14,660 | - | 3,060 |
| బ్రాంచి ఖాతా | 29,860 | - | - | - |
| హెడ్డాఫీస్ ఖాతా | - | - | - | 28,020 |
| | 1,18,620 | 1,18,620 | 33,000 | 33,000 |

అయితే లాభనష్టాల ఖాతాలలో ఈక్రింది అంశాలను పరిగణన లోనికి తీసుకొనకుండానే లాభాలను కనుగొనుట జరిగినది.

(ఎ) 2003, డిసెంబర్ 30న బ్రాంచి హెడ్డాఫీస్‌కు పంపిన రూ. 1000ల చెక్కును హెడ్డాఫీస్ పొందలేదు మరియు మరుసటి నెల వరకు ఈ మొత్తమునకు జమ వ్రాయలేదు.

(బి) రూ. 440ల విలువైన సరుకును హెడ్డాఫీస్ వారు డిసెంబర్ 28న బ్రాంచికి సరఫరా చేయగా, అది మరుసటి నెలవరకు బ్రాంచి పుస్తకాలలో నమోదు కాలేదు.

(సి) వర్తమాన సంవత్సరములో హెడ్డాఫీస్ వారు బ్రాంచికి అందించిన పరిపాలనా సేవల నిమిత్తం రూ. 300లు బ్రాంచి వారిపై చార్జి చేయుటకు నిర్ణయించడమైనది.

(డి) హెడ్డాఫీస్ వారు బ్రాంచికి సరుకును పంపుచున్నపుడు మార్గమధ్యంలో దొంగిలించబడిన రూ. 400ల ఖరీదైన సరుకును నమోదు చేయుటకు బ్రాంచి మేనేజర్ బాధ్యత తీసుకొనలేదు. అందుచేత ఈ మొత్తము బ్రాంచి పుస్తకాలలో హెడ్డాఫీస్ ఖాతాకు క్రెడిట్ చేయబడలేదు. ఈ సరుకును భీమా చేయలేదు.

(ఇ) హెడ్డాఫీస్ పుస్తకాలలో ఖాతా నిర్వహింపబడుతున్న బ్రాంచి స్థిరాస్తులపై తరుగుదల రూ. 250లను ఇంకా యేర్పాటు చేయలేదు.

(ఎఫ్)బ్రాంచి నికర లాభమును హెడ్డాఫీస్ ఖాతాకు మళ్ళించవలెను.

పై వ్యవహారములకు ఇరువురి పుస్తకాలలోను అవసరమైన సర్దుబాటు పద్దులు వ్రాస్తూ, 2003, డిసెంబర్ 31న సంస్థ యొక్క ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

(**జవాబు :** సర్దుబాటు చేసిన తరువాత :

| | | | |
|---|---|---|---|
| హెడ్డాఫీస్ నికర లాభం | రూ. | 14,560 | |
| బ్రాంచి నికర లాభం | రూ. | 2,510 | |
| హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి ఖాతా ముగింపునిల్వ | రూ. | 32,080 | Dr |
| బ్రాంచి పుస్తకాలలో హెడ్డాఫీస్ ఖాతా ముగింపు నిల్వ | రూ. | 32.080 | Cr |
| ఉమ్మడి ఆస్తి అప్పుల పట్టీ వెరసి | రూ. | 1,22,950 | |

**సూచన:** సర్దుబాట్ల తర్వాత నిల్వలను కనుగొనుటకు వీలుగా హెడ్డాఫీస్ పుస్తకాలలో లాభనష్టాల ఖాతాను మరియు బ్రాంచి ఖాతాను మరియు బ్రాంచి పుస్తకాలలో లాభనష్టాల ఖాతాను మరియు హెడ్డాఫీస్ ఖాతాను తయారు చేయవలెను.

11. ఆనంద్ మరియు బాలాజీ అనువారు ఎ.బి. అండ్‌కో అనే ఒక భాగస్వామ్య సంస్థలో భాగస్తులు. వీరికి గుంటూరు మరియు చిత్తూరులలో రెండు బ్రాంచిలు వున్నవి. ఆనంద్ గుంటూరు బ్రాంచిని మరియు బాలాజీ చిత్తూరు బ్రాంచిని నిర్వహిస్తూ లాభనష్టాలను వరుసగా $2/3$ మరియు $1/3$ నిష్పత్తిలో పంచుకొందురు. 2004, మార్చి, 31న ఖాతాల నిల్వలు ఈ క్రింది విధంగా వున్నవి.

| | గుంటూరుబ్రాంచి<br>రూ. | చిత్తూరు బ్రాంచి<br>రూ. |
|---|---|---|
| ప్రారంభసరుకు | 54,000 | 39,000 |
| చిత్తూరు బ్రాంచి Dr | 22,500 | - |
| గుంటూరు బ్రాంచి Cr | - | 18,000 |
| ఆనంద్ మూలధనం | 1,02,000 | - |
| బాలాజీ మూలధనం | - | 24,000 |
| కొనుగోళ్ళు | 96,000 | 51,000 |

| | | |
|---|---|---|
| అమ్మకాలు | 1,56,000 | 72,000 |
| ఋణగ్రస్తులు | 22,500 | 15,000 |
| ఋణదాతలు | 21,000 | 6,000 |
| వేతనాలు | 18,000 | 12,000 |
| రవాణా | 2,700 | 1,200 |
| యంత్రాలు : గుంటూరు | 36,000 | - |
| చిత్తూరు | 24,000 | - |
| చేతిలో నగదు | 3,300 | 1,800 |
| ముగింపు సరుకు | 50,400 | 42,600 |

చిత్తూరు బ్రాంచి 31.3.2004న రూ. 4,500ల నగదును గుంటూరు బ్రాంచికి పంపుతూ ఆ బ్రాంచి ఖాతాకు డెబిట్ చేసినది. అయితే ఆమొత్తమును గుంటూరు బ్రాంచి 3.4.2004న పొందినది.

భాగస్తుల మూలధనాలపై 5% చొప్పున వడ్డీని మరియు యంత్రాలపై 5% చొప్పున తరుగుదలను ఆయా బ్రాంచిలకు విధించవలెను. సర్దుబాట్లకు అవసరమైన చిట్టా పద్దులను వ్రాస్తూ రెండు బ్రాంచీల వర్తకపు లాభనష్టాల ఖాతాలను మరియు ఆస్తి అప్పుల పట్టీలను వరుసల పద్ధతిలో తయారు చేయండి.

| **జవాబు :** | **గుంటూరుబ్రాంచి** | **చిత్తూరు బ్రాంచి** |
|---|---|---|
| | రూ. | రూ. |
| స్థూల లాభం | 35,700 | 11,400 |
| నికర లాభం | 28,800 | 9,000 |
| ఆస్తి అప్పుల పట్టీ వెరసి | 1,53,300 | 63,900 |
| చిత్తూరు బ్రాంచి ఖాతా నిల్వ | 20,100 | Cr |
| గుంటూరు బ్రాంచి ఖాతా నిల్వ | - | 20,100Dr |
| ఆనంద్ మూలధనం ఖాతానిల్వ | 1,32,300 | - |
| బాలాజీ మూలధనం ఖాతా నిల్వ | | 37,800 |

12. చెన్నైలో హెడ్ ఆఫీస్ కలిగిన మురుగన్ ట్రేడర్సు వారికి సేలంలో ఒక స్వతంత్ర బ్రాంచి వున్నది. 2004, మార్చి 31న హెడ్డాఫీస్ మరియు బ్రాంచి అంకణాలు ఈ క్రింది విధంగా వున్నవి.

| | చెన్నైహెడ్డాఫీస్ | | సేలం బ్రాంచి | |
|---|---|---|---|---|
| | డెబిట్ రూ | క్రెడిట్ రూ. | డెబిట్ రూ. | క్రెడిట్ రూ |
| మూలధనం | - | 1,33,500 | - | - |
| కొనుగోళ్ళు, అమ్మకాలు | 1,00,000 | 1,08,000 | 38,500 | 96,000 |
| హెడ్డాఫీస్ బ్రాంచికి పంపిన సరుకు | - | 48,000 | 40,500 | - |
| ప్రారంభ సరుకు | 50,000 | - | 35,000 | - |
| ఋణగ్రస్తులు, ఋణదాతలు | 22,000 | 21,000 | 15,000 | 6,000 |
| వేతనాలు | 10,000 | - | 7,000 | - |

| | | | | |
|---|---|---|---|---|
| కొనుగోలు రవాణా | 4,700 | - | 2,200 | - |
| జీతాలు | 3,000 | - | 2,500 | - |
| అద్దె, పన్నులు | 1,800 | - | 1,200 | - |
| ఆఫీస్ ఖర్చులు | 1,200 | - | 300 | - |
| యంత్రాలు : హెడ్డాఫీస్ | 36,000 | - | - | - |
| బ్రాంచి | 24,000 | - | - | - |
| చేతిలో నగదు | 650 | - | 400 | - |
| బాంకులో నగదు | 3,150 | - | 1,400 | - |
| కరెంట్ ఖాతాలు | 54,000 | - | - | 42,000 |
| | 3,10,500 | 3,10,500 | 1,44,00 | 1,44,00 |

**ముగింపు సరుకు :**

హెడ్డాఫీస్ రూ. 55,000 లు , బ్రాంచి రూ. 45,000లు. యంత్రాలపై 5% చొప్పున తరుగుదలను యేర్పాటు చేయవలెను. వరుసల పద్ధతిలో వర్తకపు లాభనష్టాల ఖాతాను మరియు ఏకీకృత ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి. హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి అంకణా విలీనం పద్దులను వ్రాసి బ్రాంచి ఖాతాను తయారు చేయండి.

(జవాబు : హెడ్డాఫీస్ స్థూల లాభం రూ. 46,300 ; నికర లాభం రూ. 38,500. బ్రాంచి స్థూలలాభం రూ. 17,800; నికర లాభం రూ. 12,600. ఉమ్మడి ఆస్తి అప్పుల పట్టీ వెరసి రూ. 2,11,600లు)

సూచన : హెడ్డాఫీస్ పుస్తకాలలో బ్రాంచి ఖాతా డెబిట్ నిల్వ రూ. 54,000

తీ: బ్రాంచి పుస్తకాలలో హెడ్డాఫీస్ ఖాతా క్రెడిట్ నిల్వ రూ. 42,000

మార్గమధ్యంలో వున్న సరుకు + నగదు రూ. 12,000

తీ : మార్గమధ్యంలో వున్న సరుకు (48,000-40,500) రూ. 7,500

మార్గమధ్యంలో వున్న నగదు రూ. 4,500

**BIBLIOGRAPHY :**


1. Advanced Accountancy - M.C. Shukla & T.S. Grawal
2. Advanced Accountancy - R.L. Gupta & M.Radhaswami
3. Advanced Accountancy - S.P. Jain & K.L. Narang
4. Advanced Accountancy - Dr. S.N. Maheswari
5. Financial Accounting - S.P. Jain & K.L.Narang
6. Advanced Accounting - K.R.Paul

పాఠం: 11

# విభాగ వ్యవస్థల ఖాతాలు

( DEPARTMENTAL ACCOUNTS )

**లక్ష్యాలు (Objectives):**

1. విభాగ వ్యవస్థ అనగా నేమి?
2. విభాగ వ్యవస్థలో సహాయక చిట్టాలను ఎట్లు తయారు చేయుదురు?
3. వివిధ విభాగాల మధ్య ఖర్చుల కేటాయింపు మరియు పంపిణీ.
4. విభాగాల వారీగా లాభనష్టాలను కనుగొనుట.
5. అంతర్విభాగ తరలింపులను నమోదు చేయుట.
6. విభాగాల వారీగా ఖాతాలను తయారు చేయుట వలన ప్రయోజనాలు .

మొదలగు విషయాలను ఈ పాఠంలో మనం అధ్యయనం చేయగలము.

**నిర్మాణము లేదా ముఖ్యాంశాలు (Structure)**

**11.1.** విభాగ వ్యవస్థ అర్థము.

**11.2.** విభాగ వ్యవస్థల ఖాతాల ఆవశ్యకత

**11.3.** అకౌంటింగ్ విధానము

**11.4.** ఖర్చుల కేటాయింపు మరియు పంపిణీ

**11.5.** ఆదాయాల పంపిణీ

**11.6.** అంతర్విభాగ తరలింపులు

**11.7** వివిధ రకాల ఉదాహరణలు.

**11.8** సారాంశము

**11.9** ప్రశ్నలు

**11.10** అభ్యాసములు

## 11.1. విభాగ వ్యవస్థ అర్థము : (Meaning of Departmental Organisation)

ఒక వ్యాపార సంస్థ అనేక రకాల వస్తువులను కొనుగోలు చేసి లేక ఉత్పత్తి చేసి అమ్ముచుండవచ్చును. అది ఒక భారీ వ్యాపార సంస్థ అయితే తన వ్యాపారం మొత్తమును కొన్ని "డిపార్టుమెంట్లు"గా విభజించి ఒక్కొక్క విభాగమునకు ఒక్కొక్క వస్తువుకు సంబంధించిన వ్యాపారభాధ్యతను అప్పగించును. ఉదాహరణకు ఒక పెద్దవ్యాపార సంస్థ వస్త్రాలు (Textiles), స్టేషనరీ (Stationery), ఔషధాలు (Medicines), ప్రావిజన్స్ (Provisions), మొదలగు అనేక రకాల వస్తువుల వ్యాపారమును ఒకే చోట చేస్తున్నట్లయితే, సంస్థమొత్తంను నాలుగు డిపార్టుమెంట్లుగా విభజించి, ఒక్కొక్క డిపార్టుమెంటుకు ఒక్కొక్క వస్తువు యొక్క వ్యాపారమును కేటాయించవచ్చును. అదే విధంగా ఒక భారీ వస్త్రవ్యాపారి (Textiles Trader), రెడీమేడ్ (Ready Made) దుస్తులను అమ్ముచున్నట్లయితే తన వ్యాపారం మొత్తమును పురుషుల దుస్తులు (Gents wear), స్త్రీ దుస్తులు (Ladies wear) మరియు చిన్న పిల్లల దుస్తులు (Kids wear) అనే పేర్లతో మూడు విభాగాల క్రింద నిర్వహించవచ్చును.

ఈ విధంగా ఒక వ్యాపార సంస్థ తన వ్యాపారం మొత్తమును అనేక విభాగాలుగా విభజించి, ఒక్కొక్క విభాగం ద్వారా ఒక్కొక్క వస్తువును మాత్రమే విక్రయిస్తున్నట్లయితే, ఆ సంస్థను "విభాగ వ్యవస్థ" (Departmental Organisation) అందురు

## 11.2. విభాగ వ్యవస్థల ఖాతాల ఆవశ్యకత : (Need of Depart mental Accounting)

ఒక సంస్థ తన వ్యాపారమును విభాగీకరణ చేయుటలో ముఖ్య ఉద్దేశం వికేంద్రీకరణ మరియు శ్రమ విభజన వ్యవస్థ అనే ప్రక్రియల ప్రయోజనం పొందుటయే. అందుచేత ఒక విభాగ వ్యవస్థ సంస్థయొక్క మొత్తం లాభనష్టాలను తెలుసు కొనుటయే గాక ప్రతి విభాగము ఆర్జించిన లాభనష్టాలను వేర్వేరుగా తెలుసుకొనవలసిన అవసరమున్నది. వివిధ విభాగాలు ఒకే రకమయిన సామర్థ్యంను కలిగి యుండక పోవచ్చును. వాటి సాపేక్ష ఆర్జన శక్తిని తెలుసుకొనుటకు వీలుగా ప్రతి విభాగపు లాభము లేక నష్టమును కనుగొన వలసియుండును. అందుచేతనే ప్రతి విభాగవ్యవస్థ విభాగాల వారీగా లాభనష్టాలను తెలుసుకొనుటకు వీలుగా తన వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాను వరుసల పద్ధతి (Columnar System) లో తయారు చేయును.

విభాగాలవారీ (Department wise) వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాలో ప్రతివైపున మొత్తము వరుసతో పాటు ప్రతి విభాగమునకు వేర్వేరు వరుసలను యేర్పాటు చేయుట జరుగును. వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాను వరుసల పద్ధతిలో తయారు చేయుట ద్వారా సంస్థ మొత్తము లాభనష్టాలతో పాటు, ఆ సంవత్సరానికి ప్రతి విభాగము ఆర్జించిన స్థూల మరియు నికర లాభనష్టాలను కూడ సాపేక్షకంగా తెలుసుకొనవచ్చును. ఒక విభాగ వ్యవస్థ ఈ విధంగా తయారు చేసిన ప్రత్యేకమైన ఖాతాలద్వారా లభించే సమాచారం సహాయంతో యాజమాన్యం వివిధ విభాగాల పని తీరును విశ్లేషించుటకు, తద్వారా ఈ క్రింది ప్రయోజనములను పొందుటకు వీలగును.

(ఎ) ఒక విభాగపు వర్తకపు ఫలితాలను మరొక విభాగపు వర్తకపు ఫలితాలతో పోల్చి సాపేక్ష సామర్థ్యంను తెలుసుకొనవచ్చును.

(బి) వివిధ కాలాలలో ఒక విభాగపు సామర్థ్యంలోని మార్పులను అధ్యయనం చేయవచ్చును.

(సి) తగినంత లాభాలను ఆర్జించని విభాగాల సామర్థ్యంను పెంపొందించుటకు వీలుగా ప్రణాళికను రూపొందించవచ్చును.

(డి) ఉత్తమ ఫలితాలను సాధించిన విభాగాలలోని నిర్వాహకులను మరియు సిబ్బందిని తగిన విధంగా ప్రోత్సహించే వీలుండును.

(ఇ) ఫలితాల సాధనలో విభాగాల మధ్య ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించి ఆర్జన శక్తిని వృద్ధి చేయవచ్చును.

(ఎఫ్) వివిధ విభాగాల పని తీరుపై యాజమాన్యం తగినంత నియంత్రణ కలిగి యుండుట వలన అశ్రద్ధకు తావుండదు.

## 11.3. అకౌంటింగ్ విధానము : (Accounting Procedure)

విభాగ వ్యవస్థలలో వర్తకపు లాభనష్టాల ఖాతాలను వరుసల పద్ధతిలో తయారు చేయుదురు గనుక, ఈ ఖాతాలలో నమోదు చేయవలసిన కొనుగోళ్ళు, అమ్మకాలు, వ్యయాలు మరియు ఆదాయాలకు సంబంధించిన సమాచారము విభాగాలా వారీగా లభ్యం కావలెను. ఈ అవసరానికి అనుగుణంగానే సహాయక చిట్టాలను కూడ వరుసల పద్ధతిలోనే తయారు చేయుదురు. ముఖ్యంగా కొనుగోలు చిట్టా, అమ్మకాల చిట్టా, కొనుగోలు వాపసుల చిట్టా మరియు అమ్మకాల వాపసుల చిట్టాలను వరుసల పద్ధతిలో నిర్వహించెదరు. ప్రతి చిట్టాలోను ఒక మొత్తము వరుసతో పాటు విభాగాల మొత్తాలను రికార్డు చేయుటకు వీలుగా అదనపు వరుసలు కూడా యేర్పాటు చేయబడును. నగదు కొనుగోళ్ళు మరియు నగదు అమ్మకాలు భారీ మొత్తాలలో వున్నట్లయితే వాటిని కూడ విభాగాల వారీగా చూపించుటకు వీలుగా నగదు చిట్టాలో కూడా అదనపు వరుసలను యేర్పాటు చేయవచ్చును. ఉదాహరణకు వరుసల పద్ధతిలో తయారు చేయబడిన కొనుగోలు చిట్టాను ఈ క్రింది నమూనా ద్వారా గమనించవచ్చును.

విభాగాల వారీ కొనుగోలు చిట్టా నమూనా

| తేది | వివరాలు | ఇన్‌వాయిస్ సంఖ్య | ఆవర్జా పుట | మొత్తము (రూ.) | విభాగము A రూ. | విభాగము B రూ. | విభాగము C రూ. | మొత్తము రూ. |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

ఈ విధంగానే అమ్మకాలచిట్టా, కొనుగోలు మరియు అమ్మకాల వాపసుల చిట్టాలను కూడ తయారు చేయుదురు. ఈ చిట్టాలు మరియు ఇతర రికార్డులు అందించే సమాచారంతో విభాగాల వారీ వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాలను తయారు చేయవచ్చును.

## 11.4. ఖర్చుల కేటాయింపు మరియు పంపిణీ: (Allocation and Apportionment of Expenses)

విభాగాల వారీగా వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాలను తయారు చేయుటకు వీలుగా ఖర్చులను కూడ విభాగాల వారీగా విధించవలెను. కొన్ని ఖర్చులను ప్రత్యేకించి కొన్ని విభాగాల కోసమే చెల్లించుట జరుగును. అలాంటి ఖర్చులను నేరుగా ఆయా విభాగాలకు కేటాయించవచ్చును. ఉదాహరణకు కొనుగోలు రవాణా, వేతనాలు మొదలగు ప్రత్యక్ష ఖర్చులు నేరుగా ఆయా విభాగాల కోసమే చెల్లించబడి యుండవచ్చును. వాటిని నేరుగా సంబంధిత విభాగాలకే విధించవచ్చును. అయితే ఖర్చులలో ఎక్కువభాగం సంస్థ మొత్తమునకు ఉమ్మడిగా చెల్లించబడియుండును. ఈ వ్యయాల ప్రయోజనమును అన్ని విభాగాలు పొంది యుండును. ఇలాంటి ఉమ్మడి వ్యయాలను తగిన ప్రాతిపదిక ఆధారంగా వివిధ విభాగాల మధ్య పంపిణీ చేయవలసి యుండును.

వివిధ విభాగాలకు నేరుగా కేటాయించుటకు వీలుకాని ఉమ్మడి వ్యయాలను సాధారణంగా ఈ క్రింది ప్రాతిపదకలపై వివిధ విభాగాల మధ్య పంపిణీ చేయుదురు.

### 11.4.1. కొనుగోళ్ళపై ఖర్చులు :

కొనుగోలు రవాణా, ఫ్రైట్, దిగుమతి సుంకము, ఆక్ట్రాయ్ మొదలగు ఖర్చులను ఉమ్మడిగా ఇచ్చినట్లయితే వాటని వివిధ విభాగాల నికర కొనుగోళ్ళ నిష్పత్తిలో పంపిణీ చేయవలెను. నికర కొనుగోళ్ళు అనగా స్థూల కొనుగోళ్ళ నుండి కొనుగోలు వాపసులను తగ్గించగా వచ్చిన మొత్తం అని అర్థము. అయితే కొనుగోళ్ళలో అంతర్విభాగ తరలింపులను చేర్చకూడదు.

### 11.4.2. అమ్మకాలపై ఖర్చులు:

అమ్మకాల రవాణా, అమ్మకాల సిబ్బంది జీతాలు, ప్రయాణపు ఖర్చులు, ఇచ్చిన కమీషన్, ఇచ్చిన డిస్కౌంట్లు, రాని బాకీలు, సంశయాత్మక బాకీల యేర్పాటు, ఋణగ్రస్తుల డిస్కౌంట్ కై యేర్పాటు, అమ్మకపు పన్ను మొదలగు అమ్మకము పంపిణీ ఖర్చులను వివిధ విభాగాల మధ్య నికర అమ్మకాల నిష్పత్తిలో పంపిణీ చేయవలెను. నికర అమ్మకాలు అనగా స్థూల అమ్మకాల నుండి అమ్మకాల వాపసులను తగ్గించగా వచ్చిన మొత్తము అని అర్థము. అయితే అంతర్విభాగతరలింపులను అమ్మకాలలో చేర్చకూడదు. ప్రకటన ఖర్చులను కూడ సాధారణంగా నికర అమ్మకాల నిష్పత్తిలోనే పంపిణీ చేయవచ్చును. అయితే ప్రకటనలో ప్రతి విభాగం ఆక్రమించిన స్థల విస్తీర్ణము (Space occupied in the Advertisement)ను బట్టి ప్రకటన ఖర్చులను పంపిణీ చేయుట అభిలషణీయము.

**11.4.3. భవనాలపై ఖర్చులు :**

అద్దె, రేట్లు, పన్నులు, భవనాల మరమ్మత్తులు, భవనాలపై తరుగుదల మొదలగు ఖర్చులను భవనాలు ఆక్రమించిన స్థల విస్తీర్ణం నిష్పత్తిలో పంపిణీ చేయవలెను.

**11.4.4. యంత్రాలపై ఖర్చులు :**

యంత్రాలపై తరుగుదల, మరమ్మత్తులు మొదలగు ఖర్చులను వివిధ విభాగాలలో వున్న యంత్రాల విలువల నిష్పత్తిలో పంపిణీ చేయవలెను.

**11.4.5. లైటింగ్ ఖర్చులు:**

సాధారణ లైటింగ్ ఖర్చులను వివిధ విభాగాలలో వున్న మీటర్ రీడింగ్స్ ప్రకారంగాని లేక లైటింగ్ పాయింట్లను బట్టిగాని పంపిణీ చేయవలెను.

**11.4.6. శక్తి : (Power)**

యంత్రాలను నడుపుటకు వుపయోగించే పవర్ చార్జీలను ప్రతి విభాగంలోను అమర్చిన ప్రత్యేక మీటర్లలోని రీడింగ్స్ ప్రకారం పంపిణీ చేయవచ్చును. ప్రత్యేక మీటర్ల సదుపాయం లేనపుడు వివిధ విభాగాలలో వున్న యంత్రాల హార్స్ పవర్ (Horse Power ) ను బట్టి పవర్ ఖర్చును పంపిణీ చేయవచ్చును. యంత్రపు పని గంటల సంఖ్యను బట్టి కూడ పంపిణీ చేయవచ్చును.

**11.4.7 బీమా ప్రీమియం:**

వివిధ రకాల బీమా ప్రీమియంలను ఈ క్రింది విధంగా పంపిణీ చేయవలెను.

(ఎ) భవనాలపై బీమా ప్రీమియంను ఆక్రమించిన స్థల విస్తీర్ణమును బట్టి పంపిణీ చేయవలెను.

(బి) యంత్రాలపై బీమా ప్రీమియంను యంత్రాల విలువల నిష్పత్తిలో పంపిణీ చేయవలెను.

(సి) సరుకుపై బీమా ప్రీమియంను ఆయా విభాగాలలోని సరుకు నిల్వల నిష్పత్తిలో పంచవలెను.

(డి) కార్మికుల నష్టపరిహార బీమా ప్రీమియంను వివిధ విభాగాల వేతనాల నిష్పత్తిలో పంపిణీ చేయవలెను.

(ఇ) లాభాల నష్టపాలసీపై ప్రీమియంను వివిధ విభాగాల గత కాలపు లాభాల నిష్పత్తిలో పంపిణీ చేయవలెను.

**11.4.8. వర్క్స్ మేనేజర్ జీతము :**

వర్క్స్ మేనేజర్ జీతమును ప్రతి విభాగమునకు అతడు వెచ్చించిన తన పని కాలము నిష్పత్తిలోగాని, వివిధ విభాగాల శ్రామిక గంటల నిష్పత్తిలోగాని, యంత్రపుగంటల నిష్పత్తిలో గాని లేక వేతనాల నిష్పత్తిలో గాని పంపిణీ చేయవచ్చును.

**11.4.9. కార్మిక సంక్షేమ ఖర్చులు :**

ఫలహారశాల (Canteen) నిర్వహణ ఖర్చులు, వైద్యశాల (Dispensary) నిర్వహణ ఖర్చులు మొదలగు కార్మిక సంక్షేమ ఖర్చులను వివిధ విభాగాలలోని కార్మికులు మరియు ఉద్యోగుల సంఖ్యను బట్టి పంపిణీ చేయవలెను.

**11.4.10 పంపిణీ చేయుటకు వీలుకాని ఖర్చులు:**

జనరల్ మేనేజర్ జీతము, డైరెక్టర్ల ఫీజు, సాధారణ పరిపాలన ఖర్చులు, ఆఫీస్ సిబ్బంది జీతాలు, ఆడిటర్ల పారితోషికం, మూలధనంపై వడ్డీ, డిబెంచర్లపై మరియు ఇతర ఋణాలపై వడ్డీ, ఆస్తుల అమ్మకంపై నష్టము మొదలగు ఖర్చులకు పంపిణీ చేయుటకు తగిన ప్రాతిపదికను నిర్ణయించుట కష్టము. అందుచేత ఈ విధమైన ఖర్చులను విభాగాల మధ్య పంపిణీ చేయకుండా, నేరుగా మొత్తం వరుసలో నమోదు చేయుట ద్వారా సాధారణ లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేయుట జరుగును.

## 11.5. ఆదాయాల పంపిణీ: (Apportionment of Incomes)

లాభనష్టాల ఖాతాకు క్రెడిట్ చేయబడే కొన్ని ఆదాయములుండవచ్చును. వాటిని వివిధ విభాగాల మధ్య ఈ క్రింది విధంగా పంపిణీ చేయవచ్చును.

(ఎ) కొనుగోళ్ళతో సంబంధం వుండే వచ్చిన డిస్కౌంట్, ఋణదాతల డిస్కౌంట్‌నిధి మొదలగు ఆదాయాలను నికర కొనుగోళ్ళ నిష్పత్తిలో పంపిణీ చేయవలెను.

(బి) అమ్మకాలపై ఆర్జించిన కమీషన్‌ను నికర అమ్మకాల నిష్పత్తిలో పంపిణీ చేయవలెను.

(సి) వచ్చిన డివిడెండ్లు, వచ్చిన వడ్డీ, వసూలైన బదిలీఫీజు, ఆస్తుల అమ్మకంపై లాభము మొదలగు ఆదాయాల పంపిణీకి తగిన ప్రాతిపదికను నిర్ణయించుట కష్టము గనుక వీటిని నేరుగా సాధారణ లాభనష్టాల ఖాతాను క్రెడిట్ చేయవలెను.

## 11.6. అంతర్విభాగ తరలింపులు: (Inter Departmental Transfersor)

కొన్ని సందర్భాలలో ఒకే సంస్థలోని ఒక విభాగము మరొక విభాగమునకు సరుకును బదిలీ చేసినట్లయితే దీనిని "అంతర్విభాగ తరలింపు" అందురు. అంతర్విభాగ తరలింపు జరిగినపుడు తరలింపు ధర (Transfer Price) తో ఆ సరుకు విలువను తరలింపు చేసిన విభాగం దృష్ట్యా అమ్మకాలుగాను మరియు తరలింపు పొందిన విభాగం దృష్ట్యా కొనుగోళ్ళు గాను పరిగణించవలెను. అనగా ఈ సరుకు విలువను తరలింపుచేసిన విభాగపు వర్తకపు ఖాతాకు క్రెడిట్ చేస్తూ, తరలింపు పొందిన విభాగపు వర్తకపు ఖాతాకు డెబిట్ చేయవలెను.

అయితే ఈ అంతర్విభాగ తరలింపు సరుకు ఖరీదు ప్రకారంగాని లేక మార్కెట్ ధర (అమ్మకపు ధర) ప్రకారంగాని జరిగియుండవచ్చును.

### 11.6.1. ఖరీదుపై సరుకు తరలింపు : (Transfer of Goods at cost Price)

ఒక విభాగము తాను కొన్న ఖరీదుకే సరుకును మరొక విభాగమునకు బదిలీ చేయవచ్చును. ఖరీదు ప్రకారం సరుకు తరలింపు జరిగితే తరలింపు చేసిన విభాగం ఆసరుకుపై లాభమును తీసుకొనలేదని అర్థము. ఖరీదుపై అంతర్విభాగ తరలింపు జరిగినపుడు అదనంగా సర్దుబాట్లు యేమీ చేయనవసరం లేదు.

### 11.6.2. మార్కెట్ ధరపై సరుకు తరలింపు: (Transfer of Goods at Market Price)

మార్కెట్ ధర అనగా అమ్మకపు ధర అని అర్థము. ఈ ధరలో నిర్ణీత శాతం స్థూలలాభం కూడ కలిసి యుండును. ఒక విభాగము మర్కెట్ ధరకు అనగా బయటి వ్యక్తులకు అమ్మేధరకే మరొక విభాగమునకు సరుకును తరలించవచ్చును. ఈ బదిలీధర సరుకును తరలించిన విభాగం దృష్ట్యా అమ్మకపు ధర అయినా, తరలింపు పొందిన విభాగము దృష్ట్యా ఖరీదుగా పరిగణించబడును. అంతర్విభాగ తరలింపు మార్కెట్ ధర ప్రకారం జరిగియుండి, ఆ సరుకును తరలింపు పొందిన విభాగం పూర్తిగా బయటి వ్యక్తులకు అమ్మివేసినట్లయితే సర్దుబాట్లు యేమీ చేయనవసరం లేదు. ఒక వేళ అలాంటి సరుకులో కొంతభాగం తరలింపు పొందిన విభాగపు ముగింపు సరుకులో చేరియున్నట్లయితే, ఆ విధంగా మిగిలిన సరుకు విలువలో తరలింపు చేసిన విభాగం లెక్కకు తీసుకొన్న స్థూలలాభమును "అపరిష్కృత లాభం" (Unrealised profit)గా గణన చేసి, దానిని "సరుకునిల్వ నిధి" (Stock Reserve) పేరుతో సాధారణ లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేస్తూ, ఆస్తి అప్పుల పట్టీలో సరుకు నిల్వ నుండి ఈ రిజర్వును తగ్గింపుగా చూపించవలెను. గత సంవత్సరాంతంలో కూడ ఈ విధమైన సర్దుబాటు జరిగివుంటే, ప్రారంభ సరుకు నిల్వనిధి (Opening stock reserve) కూడా వుండవచ్చును. దీనిని సాధారణ లాభనష్టాల ఖాతాకు క్రెడిట్ చేయవచ్చును. ఈ విధంగా ప్రారంభ మరియు ముగింపు సరుకు విలువలలో ఇమిడి వుండే రిజర్వులేదా "లోడింగ్"ను సర్దుబాటు చేయుటకు ఈక్రింది చిట్టాపద్దులు అవసరమగును.

(ఎ) ప్రారంభ సరుకు నిల్వలోని లోడింగ్‌ను సర్దుబాటు చేసినందుకు

| | | | |
|---|---|---|---|
| సరుకు నిల్వ నిధి ఖాతా | Dr | xxxxxx | |
| To సాధారణ లాభనష్టాలఖాతా | | | xxxxx |

(బి) ముగింపు సరుకు నిల్వలోని లోడింగ్‌ను సర్దుబాటు చేసినందుకు

| | | | |
|---|---|---|---|
| సాధారణ లాభనష్టాల ఖాతా | Dr | xxxxx | |
| To సరుకు నిల్వ నిధి ఖాతా | | | xxxxxx |

ఉదా : ఒక సంస్థలోని విభాగము ఎ అమ్మకపు ధరపై 20% స్థూల లాభంతో విభాగం 'బి' కి సరుకును తరలించినది. విభాగం 'బి' ప్రారంభసరుకులో రూ. 10,000ల ఖరీదైనది మరియు ముగింపు సరుకులో రూ. 15,000ల ఖరీదైనది విభాగం 'ఎ' నుండి పొందినది కలిసి యున్నది. ప్రారంభ మరియు ముగింపు సరుకు రిజర్వును గణన చేయండి మరియు అవసరమైన సర్దుబాటు పద్దులు వ్రాయండి.

జవాబు : ప్రారంభ సరుకులో రిజర్వు 10,000 × 20/100 = రూ. 2,000

ముగింపు సరుకులో రిజర్వు 15,000 × 20/100 = రూ. 3,000

సర్దుబాటు పద్దులు :

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| (ఎ) | సరుకు నిల్వ నిధి ఖాతా | Dr | 2,000 | |
| | To సాధారణ లాభనష్టాల ఖాతా | | | 2,000 |
| | (ప్రారంభ సరుకు నిల్వలోని లోడింగ్‌ను సర్దుబాటు చేసినందుకు) | | | |
| (బి) | సాధారణ లాభనష్టాల ఖాతా | Dr | 3,000 | |
| | To సరుకు నిల్వ నిధి ఖాతా | | | 3,000 |
| | (ముగింపు సరుకు నిల్వలోని లోడింగ్‌ను సర్దుబాటు చేసినందుకు) | | | |

## 11.7. వివిధ రకాల ఉదాహరణలు : (Illustrations of Different Types)

విభాగవ్యవస్థల అభ్యాసములకు సమాధానములు వ్రాయుటలో అనేక సమస్యలు వుత్పన్నం కావచ్చును. ఆ సమస్యలను అర్థం చేసుకొనుటకు వీలుగా కొన్ని ఉదాహరణలను దిగువ నీయడమైనది.

### 11.7.1. ఖర్చుల కేటాయింపు మరియు పంపిణీకి సంబంధించిన ఉదాహరణ :

ఉదా 1 ఒక వ్యాపార సంస్థ "ఎ" మరియు 'బి' అనే రెండు విభాగములను కలిగియున్నది. దిగువ నీయబడిన ఆ సంస్థ యొక్క అంకణా మరియు ఇతర సమాచారం ఆధారంతో విభాగాల వారీ వర్తకపు లాభనష్టాల ఖాతాను మరియు ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

**31.12.2003 నాటి అంకణా**

| | | డెబిట్ రూ. | క్రెడిట్ రూ. |
|---|---|---|---|
| జనవరి 1, 2003న సరుకు నిల్వ : | | | |
| | ఎ విభాగము | 10,800 | |
| | బి విభాగము | 9,800 | |
| కొనుగోళ్ళు : | ఎ విభాగము | 19,600 | |
| | బి విభాగము | 14,700 | |
| అమ్మకాలు : | ఎ విభాగము | | 33,800 |
| | బి విభాగము | | 27,040 |
| వేతనాలు : | ఎ విభాగము | 2,680 | |
| | బి విభాగము | 480 | |
| అద్దె | | 3,740 | |
| జీతాలు | | 2,640 | |
| వెలుతురు, వేడి | | 840 | |
| డిస్కౌంట్లు | | 882 | 266 |
| ప్రకటనలు | | 1,476 | |
| కొనుగోలు రవాణా | | 938 | |
| ఫర్నిచర్ | | 1,200 | |
| యంత్రాలు | | 8,400 | |
| వివిధ ఋణగ్రస్తులు | | 3,640 | |
| వివిధ ఋణ దాతలు | | | 7,474 |
| మూలధనము | | | 19,060 |
| సొంత వాడకాలు | | 1,800 | |
| చేతిలో నగదు | | 64 | |
| బాంకులో నగదు | | 3,960 | |
| | | **87,640** | **87,640** |

**అదనపు సమాచారము :**

(ఎ) అద్దె, జీతాలు, వెలుతురు, వేడి మరియు తరుగుదలలను 2:1 నిష్పత్తిలో 'ఎ' మరియు 'బి' విభాగముల మధ్య పంపిణీ చేయవలెను.

(బి) ఇతర ఖర్చులు మరియు ఆదాయాలను 'ఎ' మరియు 'బి' మధ్య తగిన నిష్పత్తిలో పంపిణీ చేయవలెను.

(సి) ఈ క్రింది సర్దుబాట్లను చేయవలెను.

ముందుగా చెల్లించిన అద్దె రూ. 740 ; చెల్లించవలసిన వెలుతురు రూ. 360 ; యంత్రాలు మరియు ఫర్నిచర్‌పై తరుగుదల సంవత్సరానికి 10%.

(డి) డిసెంబర్ 31, 2003న సరుకు నిల్వ :

'ఎ' విభాగము రూ. 5496

'బి' విభాగము రూ. 4802

**జవాబు :**

**31.12.2003తో అంతమయ్యే సం॥కు**

**విభాగాల వారీ వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా**

| | విభాగము 'ఎ' | విభాగము 'బి' | మొత్తము 'సి' | | విభాగము 'ఎ' | విభాగము 'బి' | మొత్తము 'సి' |
|---|---|---|---|---|---|---|---|
| To ప్రారంభసరుకు | 10,800 | 9800 | 20,600 | By అమ్మకాలు | 33,800 | 27,040 | 60,840 |
| To కొనుగోళ్ళు | 19,600 | 14,700 | 34,300 | By ముగింపు సరుకు | 5,496 | 4,802 | 10,298 |
| To కొనుగోలు రవాణా | 536 | 402 | 938 | | | | |
| To వేతనాలు | 2,680 | 480 | 3,160 | | | | |
| To స్థూల లాభం c/d | 5,680 | 6,460 | 12,140 | | | | |
| | **39,296** | **31,842** | **71,138** | | **39,296** | **31,842** | **71,138** |
| To అద్దె (ముందుగా చెల్లించినదిపోను) | 2,000 | 1,000 | 3,000 | By స్థూల లాభం b/b | 5,680 | 6,460 | 12,140 |
| To జీతాలు | 1,760 | 880 | 2,640 | By వచ్చిన డిస్కౌంట్ | 152 | 114 | 266 |
| To వెలుతురు, వేడి (చెల్లించవలసినది కలిపి) | 800 | 400 | 1,200 | By నికరనష్టం | 678 | ---- | ---- |
| To ప్రకటనలు | 820 | 656 | 1,476 | | | | |
| To ఇచ్చిన డిస్కౌంట్ | 490 | 392 | 882 | | | | |
| To తరుగుదల : ఫర్నిచర్ | 80 | 40 | 120 | | | | |
| యంత్రాలు | 560 | 280 | 840 | | | | |
| To నికరలాభం | | 2,926 | 2,248 | | | | |
| | **6,510** | **6,574** | **12,406** | | **6,510** | **6,574** | **12.406** |

**31.12.2003 నాటి ఆస్తి అప్పుల పట్టీ**

| అప్పులు | | మొత్తము | ఆస్తులు | | మొత్తము |
|---|---|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | | 7,474 | చేతిలో నగదు | | 64 |
| చెల్లించవలసిన వెలుతురు | | 360 | బాంకులో నగదు | | 3,960 |
| మూలధనము | 19060 | | వివిధ ఋణగ్రస్తులు | | 3,640 |
| కూ॥ నికరలాభం | 2248 | | సరుకు నిల్వ : | | |
| | 21,308 | | 'ఎ' విభాగము : | 5496 | |
| తీ ॥ సొంతవాడకాలు | 1800 | 19,508 | 'బి' విభాగము : | 4802 | 10,298 |
| | | | ముందుగా చెల్లించిన అద్దె | | 740 |
| | | | ఫర్నిచర్ | 1200 | |
| | | | తీ ॥ తరుగుదల | 120 | 1080 |
| | | | యంత్రాలు | 8,400 | |
| | | | తీ ॥ తరుగుదల | 840 | 7,560 |
| | | **27,342** | | | **27,342** |

సూచన: (ఎ) ఇచ్చిన డిస్కౌంట్ మరియు ప్రకటన ఖర్చులను అమ్మకాల నిష్పత్తిలో పంపిణీ చేయడమైనది.
(బి) కొనుగోలు రవాణా మరియు వచ్చిన డిస్కౌంట్‌లను కొనుగోళ్ళ నిష్పత్తిలో పంపిణీ చేయడమైనది.

### 11.7.2 ఖరీదుపై అంతర్విభాగ తరలింపులకు ఉదాహరణ : (Illustration Regarding Inter-Departmental Transfer at cost Price)

ఉదా : 2 అవుట్ ఫిట్టర్స్ లిమిటెడ్ అనే సంస్థ మూడు విభాగాలను కలిగియున్నది. ఈ క్రింది సమాచారం ఆధారంతో విభాగాల వారీ వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాలకు తయారు చేయండి.

| | టైలరింగ్ (Tailoring) రూ/- | స్త్రీల దుస్తులు (Ladies wear) రూ/- | అవుట్ ఫిట్టింగ్ (Out Fitting) రూ/- |
|---|---|---|---|
| 1.1.2003న సరుకు నిల్వ | 41,280 | 33,975 | 93,721 |
| 31.12.2003న సరుకు నిల్వ | 32,840 | 43,828 | 81,626 |
| సంవత్సరంలో కొనుగోళ్ళు | 2,10,342 | 75,296 | 1,39,109 |
| కొనుగోలు వాపసులు | 14,382 | 5,629 | 1,823 |
| సంవత్సరంలో అమ్మకాలు | 4,00,173 | 1,54,085 | 3,62,189 |
| అమ్మకాల వాపసులు | లేవు | 3,259 | 11,217 |
| వేతనాలు | 72,823 | 30,084 | 24,613 |

సరుకు బదిలీలు ఈ క్రింది విధంగా జరిగినవి (అన్నీ ఖరీదుకే)

| | |
|---|---|
| టైలరింగ్ నుండి స్త్రీల దుస్తులకు | రూ. 389 |
| మరియు అవుట్ ఫిట్టింగ్‌కు | రూ. 6,679 |
| స్త్రీల దుస్తుల నుండి టైలరింగ్‌కు | రూ. 5,315 |
| అవుట్ ఫిట్టింగ్ నుండి టైలరింగ్‌కు | రూ. 4,271 |
| మరియు స్త్రీల దుస్తులకు | రూ. 5,801 |

సమానంగా పంపిణీ చేయదగిన ఖర్చులు :

స్టేషనరీ రూ. 921 ; పోస్టేజ్ రూ. 663 ; సాధారణ ఖర్చులు రూ. 39,627 ; బీమా రూ. 1785 ; తరుగుదల రూ. 5460.

దిగువనీయబడిన అదనపు ఖర్చులను మీకు తోచిన న్యాయమైన పద్ధతిలో పంపిణీ చేస్తూ వివరణ ఇవ్వండి.

ఎస్టాబ్లిష్‌మెంట్ రూ. 63,395 ; రాని బాకీలు రూ. 19,823 ; ప్రకటన ఖర్చులు రూ. 7,293 ;

ఆదాయపు పన్ను రూ. 11,028. అద్దె, పన్నులు రూ. 45,437లను ఆక్రమించిన స్థల విస్తీర్ణమును బట్టి పంపిణీ చేయవలెను. అది టైలరింగ్ 4, స్త్రీల దుస్తులు 2, అవుట్ ఫిట్టింగ్ 3 మరియు ఇతర స్థలము 2 గా వున్నది. అవసరమైన చోట్ల సర్దుబాట్లు చేసుకొంటూ యేదయినా చిల్లర నిల్వ వున్నట్లయితే దానిని అవుట్ ఫిట్టింగ్ విభాగానికి విధించండి.

**జవాబు : ఖర్చుల పంపిణీ వివరణ : (Working of Apportionment of Expenses)**

(ఎ) ఎస్టాబ్లిష్ మెంట్, రాని బాకీలు మరియు ప్రకటన ఖర్చులను నికర అమ్మకాల నిష్పత్తిలో పంపిణీ చేయడమైనది. ఈ నిష్పత్తిని ఈ క్రింది విధంగా నిర్ణయించడమైనది.

| | టైలరింగ్ | | స్త్రీల దుస్తులు | | అవుట్ ఫిట్టింగ్ |
|---|---|---|---|---|---|
| | రూ/- | | రూ/- | | రూ/- |
| స్థూల అమ్మకాలు | 4,00,173 | | 1,54,085 | | 3,62,189 |
| తీ ॥ అమ్మకాల వాపసులు | ----- | | 3,259 | | 11,217 |
| నికర అమ్మకాలు | 4,00,173 | | 1,50,826 | | 3,50,972 |
| దగ్గర పదివేలకు సవరిస్తే | 4,00,000 | | 1,50,000 | | 3,50,000 |
| నికర అమ్మకాల నిష్పత్తి | 8 | : | 3 | : | 7 |

(బి) ఆదాయపు పన్నును పన్ను విధించక పూర్వం వున్న నికర లాభాల నిష్పత్తిలో పంపిణీ చేయడమైనది.

| | | | | | |
|---|---|---|---|---|---|
| పన్నుకు పూర్వం నికరలాభాలు | రూ. 44,776 | | రూ. 17,802 | | రూ. 1,13,874 |
| సర్దుబాటు చేసిన నికరలాభాలు | 45,000 | | 18,000 | | 1,14,000 |
| నికర లాభాల నిష్పత్తి | 45 | : | 18 | : | 114 |

(సి) అద్దె పన్నులను ఆక్రమించిన స్థల విస్తీర్ణమును బట్టి పంపిణీ చేస్తూ ఇతర స్థలమునకు చెందిన అద్దెను మూడు విభాగాలను సమానంగా పంపిణీ చేయడమైనది.

## 31-12-2003తో అంతమయ్యే సం॥కు అవుట్ ఫట్టర్స్ లిమిటెడ్ వారి వర్తకపు లాభనష్టాల ఖాతా

| | ట్రైలరింగ్ | స్త్రీల దుస్తులు | అవుట్ ఫిట్టింగ్ | మొత్తము | | ట్రైలరింగ్ | స్త్రీల దుస్తులు | అవుట్ ఫిట్టింగ్ | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|---|
| To ప్రారంభ సరుకు | 41280 | 33975 | 93721 | 168976 | By అమ్మకాలు | 400173 | 154085 | 362189 | 916447 |
| To కొనుగోళ్ళు | 210342 | 75296 | 139109 | 424747 | By కొనుగోలు వాపసులు | 14382 | 5629 | 1823 | 21834 |
| To అమ్మకాలు | | 3259 | 112117 | 14476 | By అంతర్విభాగ తరలింపులు | 7068 | 5315 | 10072 | 22455 |
| To అంతర్విభాగ తర॥లు | 9586 | 6190 | 6679 | 22455 | By ముగింపు సరుకు | 32840 | 43828 | 81626 | 158294 |
| To వేతనాలు | 72823 | 30084 | 24613 | 127520 | | | | | |
| To స్థూల లాభం c/d | 120432 | 60053 | 180371 | 360856 | | | | | |
| | 454463 | 208857 | 455710 | 1119030 | | 454463 | 208857 | 455710 | 1119030 |
| To ఎస్టాబ్లిష్‌మింట్ | 28176 | 10565 | 24654 | 63395 | By స్థూల లాభం b/d | 120432 | 60053 | 180371 | 360856 |
| To అద్దె, పన్నులు | 19277 | 11015 | 15145 | 45437 | | | | | |
| To ప్రకటనలు | 3241 | 1215 | 2837 | 7293 | | | | | |
| To రానిబాకీలు | 8810 | 3304 | 7709 | 19823 | | | | | |
| To స్టేషనరీ | 307 | 307 | 307 | 307 | | | | | |
| To పోస్టేజ్ | 221 | 221 | 221 | 663 | | | | | |
| To సాధారణ ఖర్చులు | 13209 | 13209 | 13209 | 39627 | | | | | |
| To భీమా | 595 | 595 | 595 | 1785 | | | | | |
| To తరుగుదల | 1820 | 1820 | 1820 | 5460 | | | | | |
| To నికరలాభం c/d | | | | | | | | | |
| (పన్నుకు పూర్వం | 44776 | 17802 | 113874 | 176452 | | | | | |
| | 120432 | 60053 | 180371 | 360856 | | 120432 | 60053 | 180371 | 360856 |
| To ఆదాయపు పన్ను | 2804 | 1121 | 7103 | 11028 | By నికరలాభం b/d | 44776 | 17802 | 113874 | 176452 |
| To నికరలాభం పన్ను తర్వాత) | 41972 | 16681 | 106771 | 165424 | (పన్నుకు పూర్వం) | | | | |
| | 44776 | 17802 | 113874 | 176452 | | 44776 | 17802 | 113874 | 176452 |

| | | ట్రైలరింగ్ | | స్త్రీల దుస్తులు | | అవుట్ ఫిట్టింగ్ | |
|---|---|---|---|---|---|---|---|
| | | Dr | Cr | Dr | Cr | Dr | Cr |
| (ఎ) | ట్రైలరింగ్ నుండి బదిలీ | | 389 | 389 | | 6679 | |
| (బి) | స్త్రీల దుస్తుల నుండి బదిలీ | 5315 | | | 5315 | | 4271 |
| (సి) | అవుట్ ఫిట్టింగ్ నుండి బదిలీ | 4271 | | 5801 | | | 5801 |
| | మొత్తము బదిలీ | **9,586** | **7,068** | **6,190** | **5,315** | **6,679** | **10,072** |

### 11.7.3 మార్కెట్ ధరపై అంతర్విభాగ తరలింపులకు ఉదాహరణ: (Illustration Regarding Inter Departmental Transfer at Market Price)

ఉదా : 3 కామత్ అండ్ కో వారికి x మరియు y అనే రెండు విభాగములున్నవి. x విభాగమువారు y విభాగమువారికి సరుకును సాధారణ అమ్మకపు ధరకు బదిలీ చేయుదురు. దిగువ నీయబడిన వివరాలనుండి డిసెంబర్ 31, 2003తో అంతమయ్యే సంవత్సరమునకు విభాగాల వర్తకపు లాభనష్టాల ఖాతాను తయారు చేసి ఆస్తి అప్పుల పట్టీకి మళ్ళించే నికర లాభమును కనుగొనండి.

| **వివరాలు** | **విభాగముx** | **విభాగము y** |
|---|---|---|
| | **రూ.** | **రూ.** |
| ప్రారంభ సరుకు | 1,00,000 | లేదు |
| x విభాగము నుండి y విభాగమునకు తరలించిన సరుకు | 7,00,000 | 7,00,000 |
| వేతనాలు | 1,00,000 | 1,60,000 |
| కొనుగోళ్ళు | 23,00,000 | 2,00,000 |
| అమ్మకాలు | 23,00,000 | 15,00,000 |
| ముద్రణ, స్టేషనరీ | 20,000 | 16,000 |
| ప్రయాణపు ఖర్చులు | 10,000 | 1,40,000 |
| ముగింపు సరుకు (ఖరీదుకు) | 5,00,000 | 1,80,000 |

సంస్థ ఈ క్రింది ఖర్చులను కూడ చెల్లించినదికాని, ఇంకా విభాగాల మధ్య పంపిణీ చేయలేదు.

జీతాలు రూ. 2,70,000; ప్రకటన ఖర్చులు రూ. 90,00; సాధారణ ఖర్చులు రూ. 8,00,000; యంత్రాల విలువ రూ. 48,000 లపై తరుగుదల 25%.

ప్రకటన ఖర్చులను విభాగాల మధ్య అమ్మకాల నిష్పత్తిలో పంపిణీ చేయవలెను.

జీతాలను 2:1 నిష్పత్తిలోను, తరుగుదలను 1:3 నిష్పత్తిలోను మరియు సాధారణ ఖర్చులను 3:1 నిష్పత్తిలో పంపిణీ చేయవలెను.

**జవాబు :**

**31.12.2003తో అంతమయ్యే సం॥కు**

**విభాగాల వారీ వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా**

| | విభాగము x | విభాగము y | మొత్తము | | విభాగము x | విభాగము y | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. | | రూ. | రూ. | రూ. |
| To ప్రారంభసరుకు | 1,00,000 | ----- | 1,00,000 | By అమ్మకాలు | 23,00,000 | 15,00,000 | 38,00,000 |
| To కొనుగోళ్ళు | 23,00,000 | 2,00,000 | 25,00,000 | By అంతర్విభాగ తరలింపు | 7,00,000 | | 7,00,000 |
| To అంతర్విభాగ తరలింపు | | 7,00,000 | 7,00,000 | By ముగింపు సరుకు | 5,00,000 | 1,80,000 | 6,80,000 |
| To వేతనాలు | 1,00,000 | 1,60,000 | 2,60,000 | | | | |
| To స్థూల లాభం C/d | 10,00,000 | 6,20,000 | 16,20,000 | | | | |
| | **35,00,000** | **16,80,000** | **51,80,000** | | **35,00,000** | **16,80,000** | **51,80,000** |
| To జీతాలు | 1,80,000 | 90,000 | 2,70,000 | By స్థూల లాభం b/d | 10,00,000 | 6,20,000 | 16,20,000 |
| To ముద్రణ, స్టేషనరీ | 20,000 | 16,000 | 36,000 | | | | |
| To సాధారణ ఖర్చులు | 6,00,000 | 2,00,000 | 8,00,000 | | | | |
| To ప్రయాణపు ఖర్చులు | 10,000 | 1,40,000 | 1,50,000 | | | | |
| To ప్రకటనలు | 54,474 | 35,526 | 90,000 | | | | |
| To తరుగుదల | 3,000 | 9,000 | 12,000 | | | | |
| To నికరలాభం | 1,32,526 | 1,29,474 | 2,62,000 | | | | |
| | **10,00,000** | **6,20,000** | **16,20,000** | | **10,00,000** | **6,20,000** | **16,20,000** |
| To సరుకు నిల్వనిధి | | | 46,667 | By నికరలాభం b/d | | | 2,62,000 |
| To నికరలాభం (ఆస్తి అప్పుల పట్టీకి మళ్ళింపు) | | 2,15,333 | | | | | |
| | | | 2,62,000 | | | | 2,62,000 |

సూచన : y విభాగపు ముగింపు సరుకు విలువలో లోడింగ్‌ను ఈ క్రింది విధంగా గణన చేయడమైనది.

x విభాగపు అమ్మకాలపై స్థూల లాభపు రేటు = 10,00,000/30,00,000 × 100 = $33\frac{1}{3}$%

| | | |
|---|---|---|
| y విభాగపు ముగింపు సరుకు మొత్తము | = | రూ. 1,80,000 |
| y విభాగము కొనుగోళ్ళు : | | |
| బయటి వ్యక్తుల నుండి | = | రూ. 2,00,000 |
| × విభాగము నుండి | = | రూ. 7,00,000 |
| మొత్తము | = | రూ. 9,00,000 |

ముగింపు సరుకులో కలిసి యున్న × విభాగం నుండి కొన్న సరుకు

= 1,80,000/9,00,000 × 7,00,000 = రూ. 1,40,000

దీనిలో × లెక్కకు తీసుకొన్న స్థూల లాభము

= $1{,}40{,}00 \times 33\frac{1}{3}/100$ = రూ. 46,667

ముగింపులో సరుకు నిల్వ నిధి (లోడింగ్) = రూ. 46,667

**ఉదా : 4** ఒక వ్యాపార సంస్థలో రెండు విభాగాలు వున్నవి. అవి క్లాత్ విభాగము మరియు రెడీమేడ్ విభాగము. రెడీమేడ్ విభాగమునకు అవసరమైన క్లాత్‌ను క్లాత్ విభాగము వారు అమ్మకపు ధరకు సరఫరా చేయుదురు. ఈ క్రింది వివరాల సహాయంతో డిసెంబర్ 31, 2003తో అంతమయ్యే సంవత్సరమునకు విభాగాల వర్తకపు లాభనష్టాల ఖాతాలను తయారు చేయండి.

| | క్లాత్ విభాగము | రెడీమేడ్ విభాగము |
|---|---:|---:|
| | రూ. | రూ. |
| 1.1.2003 నాటి సరుకు నిల్వ | 3,00,000 | 50,000 |
| కొనుగోళ్ళు | 20,00,000 | 15,000 |
| అమ్మకాలు | 22,00,000 | 4,50,000 |
| రెడీమేడ్ విభాగానికి బదిలీ | 3,00,000 | ----- |
| ఖర్చులు : ఉత్పత్తి | ----- | 60,000 |
| అమ్మకాలు | 20,000 | 6,000 |
| 31.12.2003 నాటి సరుకు నిల్వ | 2,00,000 | 60,000 |

రెడీమేడ్ దుస్తుల విభాగంలో వున్న సరుకు నిల్వలో 75% వస్త్రంగాను, 25% ఇతర ఖర్చులుగాను పరిగణించవలెను. 2002 సంవత్సరంలో క్లాత్ విభాగము 15% స్థూల లాభమును ఆర్జించినది. సంస్థయొక్క మొత్తము సాధారణ ఖర్చులు రూ. 1,10,000లు అయినవి.

జవాబు :

31.12.2003తో అంతమయ్యే సం॥కు

విభాగాల వారీ వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా

| | క్లాత్ విభాగము | రెడీమేడ్ విభాగము | మొత్తము | | క్లాత్ విభాగము | రెడీమేడ్ విభాగము | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|
| To ప్రారంభసరుకు | 3,00,000 | 50,000 | 3,50,000 | By అమ్మకాలు | 22,00,000 | 4,50,000 | 26,50,000 |
| To కొనుగోళ్ళు | 20,00,000 | 15,000 | 20,15,000 | By రెడీమేడ్ విభాగమునకు బదిలీ | 3,00,000 | ----- | 3,00,000 |
| To క్లాత్ విభాగం నుండి బదిలీ | ----- | 3,00,000 | 3,00,000 | By ముగింపు సరుకు | 2,00,000 | 60,000 | 2,60,000 |
| To ఉత్పత్తి ఖర్చులు | ----- | 60,000 | 60,000 | | | | |
| To స్థూల లాభం C/d | 4,00,000 | 85,000 | 4,85,000 | | | | |
| | **27,00,000** | **5,10,000** | **32,10,000** | | **27,00,000** | **5,10,000** | **32,10,000** |
| To అమ్మకపు ఖర్చులు | 20,000 | 6,000 | 26,000 | By స్థూలలాభం b/d | 4,00,000 | 85,000 | 4,85,000 |
| To నికర లాభం సాధారణ లా॥న॥ ఖాతాకు మళ్ళింపు | 3,80,000 | 79,000 | 4,59,000 | | | | |
| | **4,00,000** | **85,000** | **4,85,000** | | **4,00,000** | **85,000** | **4,85,000** |

## సాధారణ లాభనష్టాల ఖాతా

| | రూ. | | | రూ |
|---|---|---|---|---|
| To సాధారణ ఖర్చులు | 1,10,000 | By నికర లాభం : | | |
| | | క్లాత్ విభాగం | 3,80,000 | |
| | | రెడీమేడ్ విభాగం | 79,000 | 4,59,000 |
| To సరుకు నిల్వ నిధి (లోడింగ్) | 1575 | | | |
| To నికర లాభం (ఆస్తి అప్పుల పట్టీకి మళ్ళింపు) | 3,47,425 | | | |
| | 4,59,000 | | | 4,59,000 |

సూచన : సరుకు నిల్వ నిధిని ఈక్రింది విధంగా గణన చేయడమైనది.

| | | |
|---|---|---|
| క్లాత్ విభాగములో అమ్మకాలపై స్థూల లాభపు రేటు | 2003లో = 4,00,000/25,00,000×100 = | 16% |
| | 2002లో = ఇవ్వబడినది = | 15% |
| రడీమేడ్ విభాగపు ముగింపు సరుకులో క్లాత్ విలువ | = 60,000 × 75/100 | = రూ. 45,000 |
| రెడీమేడ్ విభాగపు ప్రారంభ సరుకులో క్లాత్ విలువ | = 50,000 × 75/100 | = రూ. 37,500 |
| ముగింపు సరుకు నిల్వనిధి | = 45,000 × 16/100 | = రూ. 7,200 |
| ప్రారంభ సరుకు నిల్వ నిధి | = 37,500 × 15/100 | = రూ. 5,625 |
| సర్దుబాటు చేయవలసిన అదనపు నిధి | | = రూ. 1,575 |

సాధారణ లాభనష్టాల ఖాతాకు ప్రారంభసరుకు నిల్వ నిధిని క్రెడిట్ మరియు ముగింపు సరుకు నిల్వ నిధిని డెబిట్ చేసే బదులు వాటి నికర మొత్తమును డెబిట్ చేయుట జరిగినది.

### 11.7.4 విభాగముల కొనుగోళ్ళను కనుగొనుటకు సంబంధించిన ఉదాహరణ : (Calculation of Departmental Purchases)

ఉదా : 5 శ్రీరాం అనే వ్యాపారి తన మూడు విభాగాల కోసం సరుకును ఈ క్రింది విధంగా కొనుగోలు చేసినాడు.

| | | |
|---|---|---|
| విభాగము A | 200 వస్తువులు | |
| విభాగము B | 1400 వస్తువులు | మొత్తము ఖరీదు రూ. 5100 |
| విభాగము C | 400 వస్తువులు | |

మూడు విభాగాల అమ్మకాలు ఈ క్రింది విధంగా వున్నవి.

| | |
|---|---|
| విభాగము A | 180 వస్తువులు, వస్తువు 1కి రూ. 15 చొప్పున |
| విభాగము B | 1500 వస్తువులు, వస్తువు 1కి రూ. 18 చొప్పున |
| విభాగము C | 450 వస్తువులు, వస్తువు 1కి రూ. 6 చొప్పున |

ప్రారంభ సరుకు నిల్వలకు సంబంధించిన సమాచారం ఈక్రింది విధంగా వున్నవి.

| | |
|---|---|
| విభాగము A | 100 వస్తువులు |
| విభాగము B | 400 వస్తువులు |
| విభాగము C | 60 వస్తువులు |

అన్ని విభాగములలోను స్థూల లాభపు రేటు ఒకే విధంగా వున్నదని శ్రీరాం తెలియజేస్తున్నాడు.

మూడు విభాగాలకు వర్తకపు ఖాతాను తయారు చేయండి.

జవాబు : ఈ ఉదాహరణలో మూడు విభాగాల కొనుగోళ్ళ పరిమాణములు విడిగా ఇచ్చినా, వాటి ఖరీదు ఒకే మొత్తంగా ఇవ్వబడినది. విభాగాల వారీగా కొనుగోళ్ళ ఖరీదును కనుగొనవలెను. మూడు విభాగాలలోను, స్థూల లాభపురేటు ఒకే విధంగా వున్నందున, అమ్మకపు ధరల నిష్పత్తివలెనే కొనుగోలు ధరల నిష్పత్తి కూడ వుండును. అయితే కొనుగోలు పరిమాణములలో వ్యత్యాసము వున్నందున సంయుక్త నిష్పత్తి సహాయంతో మూడు విభాగాల కొనుగోళ్ళను ఈ క్రింది విధంగా గణన చేయవచ్చును.

| | | విభాగములు | | | | |
|---|---|---|---|---|---|---|
| | | **A** | | **B** | | **C** |
| అమ్మకపు ధరల నిష్పత్తి | = | 15 | : | 18 | : | 6 |
| | = | 5 | : | 6 | : | 2 |
| కొనుగోలు ధరల నిష్పత్తి | = | 5 | : | 6 | : | 2 |
| కొనుగోలు పరిమాణముల నిష్పత్తి | = | 200 | : | 1400 | : | 400 |
| | = | 2 | : | 14 | : | 4 |
| | = | 1 | : | 7 | : | 2 |
| మిశ్రమ నిష్పత్తి | = | 5×1 | : | 6×7 | : | 2×2 |
| | = | 5 | : | 42 | : | 4 |

మొత్తము కొనుగోళ్ళ ఖరీదు రూ. 5100లను పై నిష్పత్తిలో పంపిణీ చేయగా

| | | | | |
|---|---|---|---|---|
| విభాగము A కొనుగోళ్ళు | = | 5100 × 5/51 | = | రూ. 500 |
| విభాగము B కొనుగోళ్ళు | = | 5100 × 42/51 | = | రూ. 4200 |
| విభాగము C కొనుగోళ్ళు | = | 5100 × 4/51 | = | రూ. 400 |
| | | మొత్తము | | **రూ. 5,100** |

వస్తువు 1కి కొనుగోలు ధరల గణన :

| | | | | |
|---|---|---|---|---|
| విభాగము A | = | 500/200 | = | రూ. 250 |
| విభాగము B | = | 4200/1400 | = | రూ. 3.00 |
| విభాగము C | = | 400/400 | = | రూ. 1.00 |

ప్రారంభ సరుకు విలువల గణన :

| | | | | |
|---|---|---|---|---|
| విభాగము A | = | 100 × 2.50 | = | రూ. 250 |
| విభాగము B | = | 400 × 3.00 | = | రూ. 1200 |
| విభాగము C | = | 60 × 1.00 | = | రూ. 60 |

ముగింపు సరుకు పరిమాణముల గణన :

| | | | | |
|---|---|---|---|---|
| విభాగము A | = | 100 +200 - 180 | = | 120 వస్తువులు |
| విభాగము B | = | 400 + 1400 -1500 | = | 300 వస్తువులు |
| విభాగము C | = | 60 + 400 - 450 | = | 10 వస్తువులు |

ముగింపు సరుకు విలువల గణన :

| | | | | |
|---|---|---|---|---|
| విభాగము A | = | 120 × 2.50 | = | రూ. 300 |
| విభాగము B | = | 300 × 3.00 | = | రూ. 900 |
| విభాగము C | = | 10 × 1.00 | = | రూ. 10 |

అమ్మకాల విలువల గణన :

| | | | | |
|---|---|---|---|---|
| విభాగము A | = | 180 × 15 | = | రూ. 2,700 |
| విభాగము B | = | 1,500 × 18 | = | రూ. 27,000 |
| విభాగము C | = | 450 × 6 | = | రూ 2,700 |

**శ్రీరాం యొక్క**

**విభాగాల వారి వర్తకపు ఖాతా**

| | విభాగము A | విభాగము B | విభాగము C | | విభాగము A | విభాగము B | విభాగము C |
|---|---|---|---|---|---|---|---|
| To ప్రారంభసరుకు | 250 | 1,200 | 60 | By అమ్మకాలు | 2,700 | 27,000 | 2,700 |
| To కొనుగోళ్ళు | 500 | 4,200 | 400 | By ముగింపు సరుకు | 300 | 900 | 10 |
| To స్థూలలాభం | 2250 | 22,500 | 2250 | | | | |
| | **3,000** | **27,900** | **2,710** | | **3,000** | **27,900** | **2,710** |

ఉదా : 6 హరిహర లిమిటెడ్ వారు A,B మరియు C అనే మూడు విభాగములను కలిగి యున్నారు. దిగువ నీయబడిన వివరాల సహాయంతో

(ఎ) డిసెంబర్ 31, 2003 నాటి సరుకు నిల్వ విలువను మరియు

(బి) డిసెంబర్ 31, 2003తో అంతమయ్యే సంవత్సరమునకు విభాగాల వర్తకపు ఖాతాను తయారు చేయండి

| (1) | విభాగం A | విభాగం B | విభాగం C |
|---|---|---|---|
| | రూ | రూ | రూ |
| జనవరి 1, 2003న సరుకు నిల్వ | 24,000 | 36,000 | 12,000 |
| కొనుగోళ్ళు | 1,46,000 | 1,24,000 | 48,000 |
| వాస్తవ అమ్మకాలు | 1,72,500 | 1,59,400 | 74,600 |
| సాధారణ అమ్మకపు ధరపై స్థూలలాభపురేటు | 20% | 25% | 33⅓ % |

(2)ఈ సంవత్సరములో కొంత సరుకు డిస్కౌంట్‌తో అమ్మివేయబడినది. ఈ డిస్కౌంట్లుపైన తెలిపిన అమ్మకాలలో తగ్గించబడి యున్నవి. డిస్కౌంట్ అమ్మబడిన అంశాల వివరాలు ఈ క్రింది విధంగా వున్నవి.

| | | | |
|---|---|---|---|
| సాధారణ ధరతో అమ్మకాలు | 10,000 | 3,000 | 1,000 |
| వాస్తవ ధరతో అమ్మకాలు | 7,500 | 2,400 | 600 |

**జవాబు :**

**హరిహర లిమిటెడ్ పుస్తకాలలో**

**31.12.2003 తో అంతమయ్యే సం॥కు**

**విభాగాల వర్తకపు ఖాతా**

| | విభాగము A | విభాగము B | విభాగము C | | విభాగము A | విభాగము B | విభాగము C |
|---|---|---|---|---|---|---|---|
| To ప్రారంభసరుకు | 24,000 | 36,000 | 12,000 | By అమ్మకాలు | 1,72,500 | 1,59,400 | 74,600 |
| To కొనుగోళ్ళు | 1,46,000 | 1,24,000 | 48,000 | By ముగింపు సరుకు | 30,000 | 40,000 | 10,000 |
| To స్థూలలాభం | 32,500 | 39,400 | 24,600 | | | | |
| | 2,02,500 | 1,99,400 | 84,600 | | 2,02,500 | 1,99,400 | 84,600 |

**WORKING NOTES :-**

పై ఉదాహరణలో ముగింపు సరుకు నిల్వలను ఇవ్వలేదు. వాటిని ఈ క్రింది విధంగా గణన చేయడమైనది.

| | విభాగములు | | |
|---|---|---|---|
| | A | B | C |
| | రూ. | రూ. | రూ |
| (1) అమ్మిన సరుకు ఖరీదు గణన : | | | |
| వాస్తవ ధరలతో అమ్మకాలు | 1,72,500 | 1,59,400 | 74,600 |
| కూ ॥ డిస్కౌంట్లు | 2,500 | 600 | 400 |
| సాధారణ ధరలతో అమ్మకాలు | 1,75,000 | 1,60,000 | 75,000 |
| సాధారణ ధరలతో లాభాలు | 20% | 25% | 33% |
| అమ్మకాలపై అమ్మిన సరుకు ఖరీదు శాతము | 80% | 75% | 66⅔ % |
| అమ్మిన సరుకు ఖరీదు | 1,40,000 | 1,20,000 | 50,000 |
| (2) ముగింపు సరుకు గణన : - | | | |
| ప్రారంభ సరుకు | 24,000 | 36,000 | 12,000 |
| కూ ॥ కొనుగోళ్ళు | 1,46,000 | 1,24,000 | 48,000 |
| | **1,70,000** | **1,60,000** | **60,000** |
| తీ ॥ అమ్మిన సరుకు ఖరీదు | 1,40,000 | 1,20,000 | 50,000 |
| ముగింపు సరుకు విలువ | 30,000 | 40,000 | 10,000 |

## 11.8 సారాంశము :

1. ఒక సంస్థ అనేక రకాల వస్తువులను అమ్ముచున్నపుడు సంస్థను కొన్ని డిపార్టుమెంట్లుగా విభజించును.
2. ఒక్కొక్క విభాగమునకు ఒక్కొక్క వస్తువు యొక్క వ్యాపార బాధ్యతను అప్పగించును.
3. విభాగాల వారీగా లాభనష్టాలను తెలుసుకొనుటకు వీలుగా వర్తకపు లాభనష్టాల ఖాతాను వరుసల పద్ధతిలో తయారు చేయుట జరుగును.
4. ఆస్తి అప్పుల పట్టీని వరుసల పద్ధతిలో తయారు చేయనవసరం లేదు. ఉమ్మడి ఆస్తి, అప్పుల పట్టీని తయారు చేయుదురు.
5. ఒక విభాగము మరొక విభాగమునకు సరుకును బదిలీ చేయవచ్చును. దీనిని అంతర్విభాగ తరలింపు అందురు. దీనిని సరుకు బదిలీ చేసిన విభాగం అమ్మకముగాను, బదిలీ పొందిన విభాగము కొనుగోలుగాను పరిగణించును.
6. అంతర్విభాగ తరలింపు ఖరీదుపై గాని, మార్కెట్ ధర ప్రకారంగాని జరగవచ్చును. మార్కెట్ ధరపై సరుకు బదిలీ జరిగినపుడు సరుకు నిల్వలలో లోడింగ్‌ను సర్దుబాటు చేయవలసియుండును.
7. విభాగాల వర్తకపు లాభనష్టాల ఖాతాను తయారు చేయునపుడు ఉమ్మడి ఖర్చులను తగిన నిష్పత్తిలో వివిధ విభాగాల మధ్య పంపిణీ చేయవలెను.
8. తగిన నిష్పత్తిలో పంపిణీ చేయుటకు వీలుకాని ఖర్చులను సాధారణ లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేయుదురు.

**11.9 ప్రశ్నలు : (Questions)**

**I లఘు సమాధాన ప్రశ్నలు (Short Answer Questions)**

1. విభాగ వ్యవస్థలు అనగానేమి?

2. విభాగాల వారీగా లాభనష్టాలను కనుగొనుట వలన ప్రయోజనము లేవి?

3. అంతర్విభాగ తరలింపులు అనగానేమి?

4. సరుకు నిల్వనిధి (Stack Reserve) అనగానేమి? దానిని ఎట్లు సర్దుబాటు చేయుదురు?

**II వ్యాసరూప ప్రశ్నలు (Essay Type Questions)**

1. విభాగ వ్యవస్థలు అనగానేమి? విభాగ వ్యవస్థల అకౌంటింగ్ ప్రత్యేకతలను వివరించుము.

2. విభాగాల వారీగా లాభనష్టాలను యే విధంగా తెలుసుకొంటారు? వ్యయాలను యే విధంగా కేటాయింపు లేక పంపిణీ చేయుదురు.

**11.10 అభ్యాసములు : (Exercises)**

**I లఘు సమాధాన అభ్యాసములు (Short Answer Exercises)**

1. ఒక వ్యాపార సంస్థలో P,Q మరియు R అనే మూడు విభాగములున్నవి. ఈ క్రింది వివరాలతో విభాగాల వర్తకపు ఖాతాను తయారు చేయుము.

| వివరాలు | **విభాగములు** | | |
|---|---|---|---|
| | **P** | **Q** | **R** |
| | రూ. | రూ. | రూ. |
| కొనుగోళ్ళు | 50,000 | 75,000 | 33,500 |
| అమ్మకాలు | 80,000 | 1,05,000 | 62,500 |
| వేతనాలు | 5,000 | 12,000 | 2,000 |
| ప్రారంభసరుకు | 25,000 | 34,000 | 7,500 |
| ముగింపు సరుకు | 30,000 | 28,000 | 8,000 |

**జవాబు :** స్థూలలాభం - విభాగం P రూ. 30,000 ; విభాగం Q రూ. 12,000 ; విభాగం R రూ. 27,500

2. ఒక వర్తకుడు x,y మరియు z అనే మూడు విభాగాలను కలిగి యున్నాడు. ఆ మూడు విభాగాల స్థూల లాభాలు వరుసగా రూ. 65,000 ; రూ. 30,000 మరియు రూ. 6,000లుగా వున్నవి. ఉమ్మడి ఖర్చులు ఈ క్రింది విధంగా వున్నవి.

(ఎ) జీతాలు రూ. 12,000; అద్దె పన్నులు రూ. 6,000 ; సాధారణ ఖర్చులు రూ. 2,400; ఈ ఖర్చులను 3:2:1 నిష్పత్తిలో పంపిణీ చేయవలెను.

(బి) ప్రకటన ఖర్చులు రూ. 10,000 ; అమ్మకాల రవాణా రూ. 2,000 ; తరుగుదల రూ. 4,000 వీటిని 2:1:1 నిష్పత్తిలో పంపిణీ చేయవలెను.

(సి) వచ్చిన కమీషన్ రూ. 600; వచ్చిన డివిడెండ్లు రూ. 750లను మూడు విభాగాలకు సమానంగా పంపిణీ చేయవలెను. ఈ వివరాలతో మూడు విభాగాల నికర లాభాలను తేల్చండి.

**జవాబు :** నికర లాభం, విభాగం x రూ. 47,250 ; విభాగం y రూ. 19,650 ; నికర నష్టం - విభాగం z రూ. 950

3. ఒక విభాగ వ్యవస్థలో A మరియు B అనే రెండు విభాగములున్నవి. డిసెంబర్ 31, 2003తో అంతమయ్యే సంవత్సరానికి విభాగాల లాభనష్టాలను కనుగొనగా, విభాగము A రూ.17,500 మరియు విభాగము B రూ. 12,000ల నికర లాభములను చూపించుచున్నవి. విభాగము A ఖరీదుపై 25% లాభమును కలిపిన మార్కెట్ ధరకు విభాగము B కి సరుకును బదిలీ చేసియున్నది. విభాగము B ప్రారంభ సరుకులో రూ. 12,000 విలువైనది మరియు ముగింపు సరుకులో రూ. 15,000 విలువైనది విభాగము A నుండి పొందిన సరుకు కలిసియున్నది. 2002 సంవత్సరంలో A విభాగము సరుకును ఖరీదు +20% గా అమ్మినది. ఈ వివరాలతో సాధారణ లాభనష్టాల ఖాతాను తయారు చేసి సంస్థ యొక్క నికర లాభమును తేల్చండి. (జవాబు: ప్రారంభ సరుకు నిల్వనిధి రూ. 2,000; ముగింపు సరుకు నిల్వనిధి రూ. 3,000; సరుకు నిల్వల లోడింగ్‌ను సర్దుబాటు చేసిన తరువాత సంస్థ యొక్క నికరలాభం రూ. 28,500.)

## II దీర్ఘ సమాధాన అభ్యాసములు (Essay Type Questions)

1. గుడ్ విల్ స్టోర్సు వారి ఖాతా పుస్తకాలనుండి లభ్యమయ్యే ఈ క్రింది అంకణా మరియు ఇతర సమాచారంతో డిసెంబర్ 31, 2003తో అంతమయ్యే సంవత్సరమునకు విభాగపు వర్తకపు లాభనష్టాల ఖాతాను వరుసల పద్ధతిలోను మరియు ఆ తేదీనాటి ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

| | | Dr | Cr |
|---|---|---|---|
| | | రూ. | రూ. |
| ప్రారంభ సరుకు : | విభాగము ఎ | 24,000 | |
| | విభాగము బి | 18,000 | |
| కొనుగోళ్ళు : | విభాగము ఎ | 32,000 | |
| | విభాగము బి | 28,000 | |
| అమ్మకాలు : | విభాగము ఎ | | 60,000 |
| | విభాగము బి | | 56,000 |
| కొనుగోలు రవాణా: | విభాగము ఎ | 800 | |
| | విభాగము బి | 400 | |
| యంత్రాలు : | విభాగము ఎ | 4,000 | |
| | విభాగము బి | 3,200 | |
| జీతాలు | | 12,000 | |
| అద్దె | | 2,400 | |
| మరమ్మత్తులు | | 6,000 | |
| ఋణగ్రస్తులు, ఋణదాతలు | | 9,000 | 12,000 |
| మూల ధనము | | | 32,000 |
| చేతిలో నగదు | | 2,400 | |
| వసూలు బిల్లులు, చెల్లింపు బిల్లులు | | 3,000 | 1,200 |
| సొంత వాడకాలు | | 4,000 | |
| భవనాలు | | 12,000 | |
| | | **1,61,200** | **1,61,200** |

**అదనపు సమాచారము :**

(ఎ) ముగింపు సరుకు - విభాగము ఎ రూ. 28,000 ; విభాగము బి రూ. 24,000

(బి) జీతాలను 7:3 నిష్పత్తిలోను మరియు మరమ్మత్తులను 2:3 నిష్పత్తి లోను ఎ మరియు బి మధ్య పంపిణీ చేయవలెను.

(సి) భవనాలు ఆక్రమించిన స్థలవిస్తీర్ణపు నిష్పత్తి 3:2

(డి) భవనాలపై 5% మరియు యంత్రాలపై 10% వార్షిక తరుగుదలను యేర్పాటు చేయవలెను.

స్థూల లాభాలు - విభాగము A రూ. 31,200 ; విభాగము B రూ. 33,600

**జవాబు :** నికర లాభాలు - విభాగము ఎ రూ. 18,200; విభాగము బి రూ. 24,880 ఆస్తి, అప్పుల పట్టీ వెరసి రూ. 84,280

2. దీపక్ అండ్ కో వారు రెండు విభాగములను కలిగియున్నారు. డిసెంబర్ 31, 2003న వారి అంకణా ఈ క్రింది విధంగా వున్నది.

| | | డెబిట్ రూ. | క్రెడిట్ రూ. |
|---|---|---|---|
| ప్రారంభ సరుకు : | విభాగము A | 50,000 | |
| | విభాగము B | 38,000 | |
| కొనుగోళ్ళు | విభాగము A | 92,960 | |
| | విభాగము B | 44,100 | |
| వేతనాలు | విభాగము A | 23,200 | |
| | విభాగము B | 10,720 | |
| కొనుగోలు రవాణా | విభాగము A | 15,060 | |
| | విభాగము B | 6,460 | |
| కొనుగోలు వాపసులు | విభాగము A | | 2,320 |
| | విభాగము B | | 1,400 |
| అమ్మకాలు | విభాగము A | | 1,60,000 |
| | విభాగము B | | 80,000 |
| మూల ధనము | | | **1,30,000** |
| పాల్లంటు- యంత్రాలు (తరుగుదల పోను) | | 30,000 | |
| జీతాలు | | 18,900 | |
| అద్దె, రేట్లు | | 7,500 | |
| ప్రకటనలు | | 7,500 | |
| డిస్కౌంట్లు, వడ్డీ | | 4,080 | |
| వివిధ ఖర్చులు | | 3,060 | |
| తరుగుదల | | 1,500 | |
| ఋణగ్రస్తులు, ఋణదాతలు | | 25,060 | 13,140 |
| బాంకులో నగదు | | 8,760 | |
| | | **3,86,860** | **3,86,860** |
| ముగింపు సరుకు | విభాగము A | 60,000 | |
| | విభాగము B | 41,000 | |

ఉమ్మడి ఖర్చులను అమ్మకాల నిష్పత్తిలో A మరియు B మధ్య పంపిణీ చేస్తూ 31.12.2003తో అంతమయ్యే సంవత్సరమునకు విభాగాల వర్తకపు లాభనష్టాల ఖాతాను మరియు ఆ తేదీనాటి ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

**జవాబు :** విభాగము A : స్థూల లాభం రూ. 41,100; నికర లాభం రూ. 12,740

విభాగము B : స్థూలలాభం రూ. 23,120 ; నికర లాభం రూ. 8,940.

(ఆస్తి అప్పుల పట్టీ వెరసి రూ. 1,64,820)

3. రఘునాథ్ ట్రేడర్స్ వారు A మరియు B అనే రెండు విభాగములను కలిగి యున్నారు. డిసెంబర్ 31, 2003న వారి ఖాతా పుస్తకాల నుండి ఈ క్రింది నిల్వలు లభ్యమగుచున్నవి.

| | విభాగము A | విభాగము B |
|---|---|---|
| | రూ. | రూ. |
| 1.12003న సరుకు నిల్వ | 25,000 | 20,000 |
| కొనుగోళ్ళు | 2,30,000 | 1,90,000 |
| కొనుగోలు వాపసులు | 2,000 | 1,000 |
| అమ్మకాలు | 6,33,000 | 4,92,000 |
| అమ్మకపు వాపసులు | 3,000 | 2,000 |
| వేతనాలు | 1,80,000 | 1,60,000 |
| ఇతర ప్రత్యక్ష ఖర్చులు | 35,000 | 32,000 |

సంస్థ మొత్తమునకు సంబంధించిన ఇతర నిల్వలు ఈ క్రింది విధంగా వున్నవి.

| | |
|---|---|
| ప్లాంటు యంత్రాలు | రూ. 2,40,000 |
| భవనాలు | 1,20,000 |
| కౌలుదారీ ఆస్తులు | 80,000 |
| ఫర్నిచర్, బిగింపులు | 48,000 |
| వివిధ ఋణగ్రస్తులు | 1,90,000 |
| వివిధ ఋణదాతలు | 1,73,000 |
| ఆఫీసు మరియు అమ్మకపు ఖర్చులు | 1,28,000 |
| చేతిలో నగదు | 8,000 |
| బాంకులో నగదు | 1,10,000 |
| మూల ధనము | 5,00,000 |

భవనాలపై 2%, కౌలుదారీ ఆస్తులపై 10%, ప్లాంటు - యంత్రాలపై 10% మరియుత ఫర్నిచర్, బిగింపులపై 5% చొప్పున తరుగుదల ఏర్పాటు చేయవలెను. పంపిణీ చేయని అన్ని ఖర్చులను నికర అమ్మకాల నిష్పత్తిలో రెండు విభాగాల మధ్య పంపిణీ చేయవలెను. 31.12.2003న సరుకు నిల్వ : విభాగము A రూ. 26,000 మరియు విభాగము B రూ. 24,000.

31.12.2003 తో అంతమయ్యే సంవత్సరమునకు విభాగాల వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాను మరియు ఆ తేదీ నాటి ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

**జవాబు** : స్థూల లాభం : విభాగము A రూ. 1,88,000 ; విభాగము B రూ. 1,13,000

నికరలాభం : విభాగము A రూ. 95,300 ; విభాగము B రూ. 40,900

ఆస్తి అప్పుల పట్టీ వెరసి రూ. 8,09,200

4. దివ్య ఎలక్ట్రానిక్స్ వారు X,Y మరియు Z అనే మూడు విభాగములను కలిగి యున్నారు. X విభాగములో ట్రాన్సిస్టర్లు మరియు Y విభాగములో టేఫ్‌రికార్డర్లు కొనుగోలు మరియు అమ్మకము చేయబడును. Z విభాగములో మరమ్మత్తులు మరియు సర్వీసింగ్ చేయబడును.

మార్చి 31, 2004తో అంతమయ్యే సంవత్సరమునకు వారి వర్తకపు లాభనష్టాల ఖాతా ఈ క్రింది విధంగా వున్నది.

| | రూ | | రూ |
|---|---|---|---|
| కొనుగోళ్ళు : | | అమ్మకాలు : | |
| ట్రాన్సిస్టర్లు (X) | 1,60,000 | ట్రాన్సిస్టర్లు (X) | 1,75,000 |
| టేపురికార్డర్లు (Y) | 1,25,000 | టేపురికార్డర్లు (Y) | 1,40,000 |
| రిపేర్లు, సర్వీసింగ్ (Z) (విడిభాగాలు) | 80,000 | రిపేర్లు, సర్వీసింగ్ (Z) | 35,000 |
| జీతాలు, వేతనాలు | 48,000 | 31.3.2004న సరుకునిల్వ : | |
| అద్దె | 10,800 | ట్రాన్సిస్టర్లు (X) | 60,100 |
| వివిధ ఖర్చులు | 11,000 | టేపురికార్డర్ల (Y) | 20,300 |
| లాభము | 40,200 | రిపేర్లు, సర్వీసింగ్ విడిభాగాలు (Z) | 44,600 |
| | **4,75,000** | | **4,75,000** |

ఈ క్రింది వివరాలను పరిగణనలోనికి తీసుకొంటూ X,Y మరియు Z అనే మూడు విభాగాలకు వేర్వేరుగా లాభనష్టాలను కనుగొనుటకు వీలుగా వర్తకపు లాభనష్టాల ఖాతాలను తయారు చేయండి.

(ఎ)ట్రాన్సిస్టర్లు మరియు టేపురికార్డర్లను షోరూమ్‌లో అమ్ముట జరుగుతుంది. రిపేర్లు మరియు సర్వీసింగ్ వర్క్‌షాప్‌లో జరుగును.

(బి) జీతాలు మరియు వేతనాలలో : వంతు షోరూముకు మరియు 3 వంతు వర్క్ షాపుకు కేటాయించవలెను. షోరూమ్ జీతాలు. వేతనాలను X మరియు Y విభాగముల మధ్య 1:2 నిష్పత్తిలో పంపిణీ చేయవలెను.

(సి)వర్క్‌షాపు అద్దె నెలకు రూ. 500లు. షోరూము అద్దెను X మరియు Y విభాగాల మధ్య సమానంగా పంపిణీ చయవలెను.

(డి) వివిధ ఖర్చులను విభాగాల మధ్య అమ్మకాల నిష్పత్తిలో పంపిణీ చేయవలెను.

జవాబు : స్థూల లాభం : X రూ. 75,100 ; Y రూ. 35,300 ; Z రూ. 400 (స్థూల నష్టం)

నికర లాభం : X రూ. 55,200 ; Y రూ. 4,500 ; Z రూ. 19,500 (నికర నష్టం)

సూచన : ఖర్చులలో X,Y మరియు Z వాటాలు.

జీతాలు వేతనాలు : రూ. 12,000 ; రూ. 24,000 ; రూ. 12,000లు

అద్దె రూ. 2,400 ; రూ. 2,400 ; రూ. 6,000 లు.

వివిధ ఖర్చులు : రూ. 5,500 ; రూ. 4,400 ; రూ. 1,100లు.

5. మూడు విభాగాలను కలిగియున్న ఒక వ్యాపార సంస్థ ఒక సంవత్సరంలో చేసిన కొనుగోళ్ళు ఈక్రింది విధంగా వున్నవి.

| | | |
|---|---|---|
| విభాగము A | 1000 యూనిట్లు | |
| విభాగము B | 2000 యూనిట్లు | మొత్తము ఖరీదు రూ. 1,00,000లు |
| విభాగము C | 2400 యూనిట్లు | |

ప్రారంభసరుకు నిల్వలు :

| | |
|---|---|
| విభాగము A | 120 యూనిట్లు |
| విభాగము B | 80 యూనిట్లు |
| విభాగము C | 152 యూనిట్లు |

సంవత్సరంలో అమ్మకాలు ఈ క్రింది విధంగా వున్నవి :

| | |
|---|---|
| విభాగము A | 1020 యూనిట్లు , యూనిట్ 1కి రూ. 20 చొప్పున |
| విభాగము B | 1920 యూనిట్లు, యూనిట్ 1కి రూ. 22.50 చొప్పున |
| విభాగము C | 2459 యూనిట్లు, యూనిట్ 1కి రూ. 25 చొప్పున |

మూడు విభాగములలోను స్థూలలాభపు రేట్లు ఒకే రకంగా వున్నవి.

విభాగాల వర్తకపు ఖాతాను తయారు చేయండి.

జవాబు : ముగింపు సరుకు : A 100 యూనిట్లు, రూ 1600 ; B రూ. 160 యూనిట్లు, రూ. 2,880; C 56 యూనిట్లు , రూ. 1120.

స్థూల లాభము : A రూ. 4,080 ; B రూ. 8,640 ; C రూ. 12,480

సూచన : యూనిట్ 1కి ఖరీదు : A రూ. 16 ; B రూ. 18; C రూ. 20

6. ఆంధ్రా ట్రేడర్స్ వారు మూడు విభాగములను కలిగియున్నారు. మార్చి 31, 2004తో అంతమయ్యే సంవత్సరానికి వారి ఖాతా పుస్తకాలనుండి ఈ క్రింది వివరాలు లభ్యమగుచున్నవి.

1.4.2003న సరుకు నిల్వ :

| | |
|---|---|
| విభాగము X | 150 యూనిట్లు |
| విభాగము Y | 200 యూనిట్లు |
| విభాగము Z | 250 యూనిటు |

31.3.2004తో అంతమయ్యే సంవత్సరములో కొనుగోళ్ళు

| | |
|---|---|
| విభాగము X | 1500 యూనిట్లు |
| విభాగము Y | 2500 యూనిట్లు వీటి మొత్తము ఖరీదు రూ.1,18,000లు |
| విభాగము Z | 3000 యూనిటు |

ఈ సంవత్సరంలో అమ్మకాలు

| | |
|---|---|
| విభాగము X | 1400 యూనిట్లు, యూనిట్ 1కి రూ. 18లు |
| విభాగము Y | 2400 యూనిట్లు, యూనిట్ 1కి రూ. 24లు |
| విభాగము Z | 2700 యూనిట్లు, యూనిట్ 1కి రూ. 30లు |

అన్ని విభాగాలలోను స్థూల లాభపు రేటు సమానమే.

ఇతర వ్యయాలు ఈక్రింది విధంగా వున్నవి.

జీతాలు రూ. 18,200 ; ముద్రణ, స్టేషనరీ రూ. 4,550; అద్దె రూ.2,000 ; చెల్లించిన వడ్డీ రూ. 2,730 ; తరుగుదల రూ. 3,640.

అద్దెను 2:2:1 నిష్పత్తిలోను, ఇతర వ్యయాలను విభాగాల స్థూల లాభపు నిష్పత్తిలోను మూడు విభాగాల మధ్య పంపిణీ చేయవలెను. విభాగాల వర్తకపు లాభనష్టాల ఖాతాను తయారు చేయండి.

(జవాబు : ముగింపు సరుకు : X 250 యూనిట్లు, రూ. 3,000

Y 300 యూనిట్లు, రూ. 4,800

Z 550 యూనిట్లు, రూ. 11,000

స్థూల లాభం : X రూ. 8400 ; Y రూ. 19,200 ; Z రూ. 27,000

నికర లాభం : X రూ. 3,120 ; Y రూ.8,160 ; Z రూ. 12,200)

సూచన : యూనిట్ 1కి ఖరీదు : X రూ. 12 ; Y రూ. 16 ; Z రూ. 20.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| యూనిట్ 1కి అమ్మకపు ధరల నిష్పత్తి | = 18 | : | 24 | : | 30 |
| | = 3 | : | 4 | : | 5 |
| శ్రమ నిష్పత్తి | = 3 × 1500 | : | 4 × 2500 | : | 5 × 3,000 |
| | = 45 | : | 100 | : | 150 |
| | = 9 | : | 20 | : | 30 |

కొనుగోలు ఖరీదు మొత్తమును 9 : 20 : 30 నిష్పత్తిలో X ,Y మరియు Z ల మధ్య పంపిణీ చేయవలెను.

## అంతర్విభాగ తరలింపులు (Inter - Departmental Trasfers)

7. ఒక వ్యాపార సంస్థ A మరియు B అనే రెండు విభాగాలను కలిగియున్నది. B విభాగము తనకు కావలసిన ముడి పదార్థాలను A విభాగము నుండి పొందును. ఈ ముడి సరుకును A విభాగము వారు అసలు ధర (ఖరీదు) కే B విభాగమునకు సరఫరా చేయుదురు. దిగువనీయబడిన వివరాలతో డిసెంబర్ 31, 2003తో అంతమయ్యే సంవత్సరమునకు విభాగాల వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాను తయారు చేయండి.

| | విభాగము A | విభాగము B |
|---|---:|---:|
| | రూ | రూ |
| 1.1.2003న సరుకు నిల్వ | 2,50,000 | 75,000 |
| బయటి సప్లయర్ల నుండి కొనుగోలు | 10,00,000 | 20,000 |
| బయటి ఖాతాదార్లకు అమ్మకాలు | 12,00,000 | 3,00,000 |
| 31.12.2003న సరుకు నిల్వ | 1,50,000 | 50,000 |

ఈ క్రింది సమాచారమును కూడ పరిగణనలోనికి తీసుకొనవలెను.

(ఎ) A విభాగము నుండి B విభాగమునకు అసలు ధరపై తరలింపబడిన సరుకు విలువ రూ. 2,50,000లు.

(బి) B విభాగములో ఉత్పత్తి జరుగును. ఉత్పత్తి ఖర్చుల మొత్తము రూ. 10,000లు.

(సి) అమ్మకపు ఖర్చులమొత్తము రూ. 15,000లు. వీటిని A మరియు B విభాగాల మధ్య అమ్మకాల నిష్పత్తిలో పంపిణీ చేయవలెను.

(డి) A విభాగము ▯ మరియు B విభాగము ▯ వంతు ఆక్రమించుకొన్న మొత్తం భవనాల విలువ రూ. 1,05,000లు. భవనాలపై సంవత్సరానికి 20% తరుగుదలను ఏర్పాటు చేయవలెను.

(ఇ) మొత్తము వ్యాపార సంస్థకు సంబంధించిన సాధారణ ఖర్చుల మొత్తము రూ. 58,000లు.

జవాబు: స్థూల లాభం : A విభాగము రూ. 3,50,000; B విభాగము రూ. 5,000 (స్థూలనష్టము)

నికర లాభం : A విభాగము రూ. 3,24,000; B విభాగము రూ. 15,000 (నికర నష్టము)

సంస్థ మొత్తం నికర లాభము : రూ. 2,51,000)

8. అరవింద్ టెక్స్‌టైల్స్ వారు కట్‌పీస్ మరియు టైలరింగ్ అని రెండు విభాగాలను కలిగియున్నారు. టైలరింగ్ విభాగమునకు కావలసిన బట్టలను కట్ ఫీస్ విభాగము వారు మార్కెట్ ధరకు సరఫరా చేయుదురు. దిగువ నీయబడిన వివరాల నుండి మార్చి 31, 2004తో అంతమయ్యే సంవత్సరమునకు విభాగాల వర్తకపు లాభనష్టాల ఖాతాలను తయారు చేయండి. పై తేదీ నాటి ఆస్తి అప్పుల పట్టీని కూడ తయారు చేయండి.

| | కట్‌పీస్ | టైలరింగ్ |
|---|---|---|
| | రూ | రూ. |
| ప్రారంభసరుకు | 20,000 | లేదు |
| కొనుగోళ్ళు | 2,20,000 | 10,000 |
| కట్‌ఫీస్ నుండి టైలరింగ్‌కు | | |
| బదిలీ అయిన సరుకు (మార్కెట్ ధర) | 60,000 | 60,000 |
| వేతనాలు | 600 | 6,400 |
| జీతాలు | 4,800 | 1,200 |
| అమ్మకాలు | 2,43,000 | 1,36,000 |
| ముగింపు సరుకు (విభాగాల ఖరీదుతో) | 38,600 | 14,000 |
| ముద్రణ స్టేషనరీ | 1,000 | 600 |
| యంత్రాలు | ----- | 12,000 |

## అదనపు సమాచారం :

ప్రకటనలు రూ. 10,000 ; సాధారణ జీతాలు రూ. 18,000 ; మూలధనము రూ. 1,20,000 ; ఋణ గ్రస్తులు రూ. 54,000; ఋణ దాతలు రూ. 7,000 ; బాంకులో నగదు రూ. 41,000 ; చేతిలో నగదు రూ. 6400 ; సొంత వాడకాలు రూ. 1,00,000లు యంత్రాలపై 10% తరుగుదలను యేర్పాటు చేయండి. పంపిణీ చేయని సాధారణ ఖర్చులను 3 : 2 నిష్పత్తిలో కట్‌పీస్ మరియు టైలరింగ్ విభాగాల మధ్య పంపిణీ చేయవలెను.

**జవాబు** :స్థూలలాభం : కట్ ఫీస్ రూ. 1,01,000 ; టైలరింగ్ రూ. 73,600

నికరలాభం : కట్ ఫీస్ రూ. 78,400 ; టైలరింగ్ రూ. 59,400

సర్దుబాటు చేసిన మొత్తం నికర లాభం రూ. 1,33,800

ఆస్తి అప్పుల పట్టీ వెరసి రూ. 1,60,800)

**సూచన** : కట్‌పీస్ విభాగపు స్థూలలాభపు రేటు = 1,01,000/ 3,03,000 × 100 = 33[illegible] %

ముగింపు సరుకుతో లోడింగ్ = 14,000 × 60,000/70,000 × 33[illegible]/100 = రూ. 4,000

9. ఒక వ్యాపార సంస్థ పుస్తకాలనుండి లభ్యమయ్యే ఈ క్రింది నిల్వల సహాయంతో డిసెంబర్ 31, 2003తో అంతమయ్యే సంవత్సరమునకు విభాగాల వర్తకపు లాభనష్టాల ఖాతాను మరియు సాధారణ లాభనష్టాల ఖాతాను తయారు చేయండి. పై తేదీ నాటి ఆస్తి అప్పుల పట్టీని కూడ తయారు చేయండి.

| | రూ | | రూ |
|---|---|---|---|
| బాంకులో నగదు- | 80,000 | మూల ధనము | 30,00 |
| చేతిలో నగదు | 20,000 | అమ్మకాలు | |
| ప్రారంభ సరుకు | | విభాగము A | 2,00,000 |
| విభాగము A | 3,000 | విభాగము B | 3,20,000 |
| విభాగము B | 4,000 | ఋణదాతలు | 10,000 |
| కొనుగోళ్ళు | | | |
| విభాగము A | 10,00,000 | | |
| విభాగము B | 1,50,000 | | |
| సాధారణ ఖర్చులు | 1,40,000 | | |
| ఋణగ్రస్తులు | 20,000 | | |
| సొంతవాడకాలు | 28,000 | | |
| ఫర్నిచర్ | 2,500 | | |
| భూమి, భవనాలు | 12,500 | | |
| | 5,60,000 | | 5,60,000 |

**అదనపు సమాచారం :**

(ఎ) A మరియు B విభాగములోని ప్రారంభసరుకులో B మరియు A విభాగముల నుండి అసలు ధరకు (ఖరీదుకు) బదిలీ చేయబడిన సరుకు వరుసగా రూ. 1000లు మరియు రూ. 1500ల విలువైనది కలిసి యున్నవి.

(బి) A విభాగము ముగింపు సరుకు రూ. 13,000 ఇందులో B విభాగము నుండి మార్కెట్ ధరకు A ఖరీదు చేసిన రూ. 4,000ల సరుకు కలిసియున్నది .

(సి) B విభాగము ముగింపు సరుకు రూ. 26,000లు. ఇందులో A విభాగము నుండి మార్కెట్ ధరకు B విభాగము ఖరీదు చేసిన రూ. 9,000ల సరుకు కలిసియున్నది.

(డి) A విభాగపు అమ్మకాలలో B విభాగమునకు మార్కెట్ ధరపై బదిలీ చేసిన రూ 20,000 ల సరుకు మరియు B విభాగపు అమ్మకాలలో A విభాగమునకు మార్కెట్ ధరపై బదిలీ చేసిన రూ. 30,000ల సరుకు కలిసియున్నవి.

(ఇ) ఫర్నిచర్పై 10% మరియు భూమి భవనాలపై 5% చొప్పున తరుగుదలను యేర్పాటు చేయవలెను.

(జవాబు: స్థూలలాభం : A విభాగము రూ. 1,10,000 ; B విభాగము రూ. 1,92,000లు

మూల ధనం ఖాతాకు మళ్ళించిన నికర లాభం రూ. 1,53,775 లు

ఆస్తి అప్పుల పట్టీ వెరసి రూ. 1,65,775)

సూచన : (ఎ) సాధారణ ఖర్చులు మరియు తరుగుదలలను సాధారణ లాభనష్టాల ఖాతాకు విధించడమైనది.

(బి) ప్రారంభ సరుకు నిల్వలలో "లోడింగ్" వుండదు.

(సి) ముగింపు సరుకు నిల్వలలోని లోడింగ్‌లను స్థూల లాభాల రేట్లను బట్టి నిర్ణయించవలెను.

(1) B విభాగపు స్థూల లాభపురేటు 60%

A విభాగపు ముగింపు సరుకు నిల్వలో లోడింగ్ = 4,000 × 60/100 = రూ. 2,400

(2) A విభాగము స్థూలలాభపు రేటు 55%

B విభాగపు ముగింపు సరుకు నిల్వలో లోడింగ్ = 9,000 × 55/100 = రూ. 4,950

10. యూనివర్సల్ లిమిటెడ్ వారికి A,B మరియు C అనే మూడు విభాగములు వున్నవి. వారి ఖాతా పుస్తకాల నుండి ఈ క్రింది సమాచారము లభ్యమగుచున్నది.

| | విభాగము A | విభాగము B | విభాగము C |
|---|---|---|---|
| | రూ/- | రూ/- | రూ/- |
| సరుకు నిల్వ (1.4.2003) | 6,000 | 8,000 | 12,000 |
| వినియోగించిన ప్రత్యక్ష మెటీరియల్స్ | 16,000 | 24,000 | ----- |
| వేతనాలు | 10,000 | 20,000 | ----- |
| సరుకు నిల్వ (31.3.2004) | 8,000 | 28,000 | 16,000 |
| అమ్మకాలు | ----- | ----- | 68,000 |

ప్రతి విభాగపు సరుకును ఆవిభాగపు ఖరీదు ప్రకారం విలువ కట్టుట జరిగినది. A విభాగపు సరుకును ఖరీదుపై 50% లాభంతో B విభాగమును బదిలీ చేయుట జరిగినది. B విభాగపు సరుకును ఖరీదుపై 10% లాభంతో C విభాగమునకు బదిలీ చేయుట జరిగినది.

ఇతర ఖర్చులు : జీతాలు రూ. 4,000 ; ముద్రణ - స్టేషనరీ రూ. 20,000;

అద్దె రూ. 12,000 ; బీమా రూ. 8,000 ; తరుగుదల రూ. 6,000. ఈ ఖర్చులను విభాగాల మధ్య స్థూల లాభాల నిష్పత్తిలో పంపిణీచేయవలెను.

ప్రారంభ మరియు ముగింపు సరుకు నిల్వలలోని అపరిష్కృతలాభములు (సరుకు నిల్వ రిజర్వులు) ఈ క్రింది విధంగా వున్నవి.

| | ప్రారంభ సరుకు | ముగింపు సరుకు |
|---|---|---|
| | రూ. | రూ. |
| విభాగము B | 2,000 | 4,200 |
| విభాగము C | 4,000 | 3,636 |

మార్చి 31, 2004తో అంతమయ్యే సంవత్సరమునకు విభాగాల వర్తకపు లాభనష్టాల ఖాతాను తయారు చేయండి.

**(జవాబు :** స్థూల లాభం : విభాగము A రూ. 12,000; విభాగము B రూ. 6,000; విభాగము C రూ. 6,000

నికర నష్టం: విభాగము A రూ. 4,000; విభాగము B రూ. 2,000; విభాగము C రూ. 2,000

ఆస్తి అప్పుల పట్టీకి మళ్ళించిన నికర నష్టము రూ. 9,836)

**సూచన :** అంతర్విభాగ తరలింపులను ఈ క్రింది విధంగా కనుగొనవచ్చును.

| (ఎ) విభాగము విభాగము A నుండి విభాగము B కి సరుకు తరలింపు : | రూ |
|---|---|
| విభాగము A ప్రారంభ సరుకు | 6,000 |
| కూ : వినియోగించిన మెటీరియల్స్ | 16,000 |

| | |
|---|---|
| వేతనాలు | 10,000 |
| | 32,000 |
| తీ : ముగింపు సరుకు | 8,000 |
| తరలించిన సరుకు ఖరీదు | 24,000 |
| కూ : స్థూల లాభము (ఖరీదుపై 50%) | 12,000 |
| A నుండి B కి తరలించిన సరుకు విలువ | **36,000** |

(బి) విభాగము B నుండి విభాగము C కి సరుకు తరలింపు

| | |
|---|---|
| విభాగం B ప్రారంభసరుకు | 8,000 |
| కూ : వినియోగించిన మెటీరియల్స్ | 24,000 |
| కూ : A నుండి తరలించిన సరుకు | 36,000 |
| వేతనాలు | 20,000 |
| | **88,000** |
| తీ : ముగింపు సరుకు | 28,000 |
| తరలించిన సరుకు ఖరీదు | 60,000 |
| కూ : స్థూల లాభము (ఖరీదుపై 10%) | 6,000 |
| B నుండి C కి తరలించిన సరుకు విలువ | 66,000 |

**BIBLIOGRAPHY :**


1. Advanced Accountancy - M.C. Shukla & T.S. Grawal
2. Advanced Accountancy - R.L.Gupta & M.Radhaswami
3. Advanced Accountancy - S.P. Jain & K.L. Narang
4. Advanced Accountancy - Dr. S.N. Maheswari
5. Financial Accounting - S.P. Jain & K.L.Narang
6. Advanced Accounting - K.R. Paul

పాఠం: 12

# జాయింట్ స్టాక్ కంపెనీలు - వాటాల జారీ

**లక్ష్యం :**

1. కంపెనీ యొక్క ముఖ్యలక్షణాలేమిటి?
2. కంపెనీ వాటాలు ఎన్ని రకాలు? వాటిని జారీ చేసే పద్ధతులేమిటి?
3. వాటాల్ని వివిధ ధరల్లో ఎలా కేటా యిస్తారు? వాటి గణక పద్ధతులేమిటి? ఇత్యాది ప్రశ్నలకు సమాధానాలు తెలియపరచడమే ఈ పాఠం లక్ష్యం.

పరిచయము

**12.1** కంపెనీ ముఖ్య లక్షణాలు

**12.2** మూలధన వర్గీకరణ

**12.3** వాటాలు - వర్గీకరణ

**12.4** వాటాల జారీ

వాటాలను సమమూల్యానికి జారీ చేయుట

వాటామూల్యము మొత్తాన్ని ఒకే పర్యాయం వసూలు చేయుట

వాటా మూల్యమును వాయిదాలలో వసూలు చేయుట

ఆధిక్యపు వాటాలు మరియు వాటాల జారీ

వాటాలను ప్రీమియంకు జారీ చేయుటము

వాటాలను డిస్కౌంటుకు జారీ చేయడము

**12.5** అధిక చందా - పిలుపు బకాయిలు

**12.6** ముందు వచ్చిన పిలుపులు

**12.7** వాటాల జప్తు

జప్తు చేసిన వాటాలను తిరిగి జారీ చేయడము

నగదేతర ప్రతిఫలానికి వాటాల జారీ

వాటాలను ప్రొరేటా పద్ధతిలో కేటాయించడము.

**12.8** ప్రశ్నలు

**12.9** అభ్యాసము

# జాయింట్ స్టాక్ కంపెనీలు

## వాటాల జారీ (Issue of Shares)

## పరిచయం :

వివిధ రకాల వ్యాపారాలలో కంపెనీ వ్యాపారము ఒకటి. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో భారీ వ్యాపారాన్ని నిర్వహించడానికి, అధిక మూల ధన సేకరణకు కంపెనీ వ్యాపారమే మిక్కిలి అనువైనది.

సమిష్టి ధ్యేయం కోసం ఏర్పడిన వ్యక్తుల సముదాయమే కంపెనీ. ఇది చట్ట పూర్వకంగా సృష్టించబడుతుంది. భౌతిక స్వరూపం లేని, చట్టపూర్వక మైన ఒక వ్యక్తి యే కంపెనీ. ఇది స్థిర, చర ఆస్తులను కలిగి ఉండగలదు, కొనగలదు, అమ్మగలదు అప్పులను చేయగలదు, చెల్లించగలదు. ఒక వ్యక్తి వలె కోర్టులో లావాదేవీలను నడుపగలదు మరియు బ్యాంకులో ఖాతాలను తెరువగలదు.

భారత కంపెనీల చట్టం 1956 కంపెనీని క్రింది విధంగా నిర్వచించినది. సమిష్టి మూలధనము, పరిమిత ఋణ బాధ్యత, పారంపర్యాధికారం అధికార ముద్ర కలిగి ఉండి నమోదైన స్వచ్ఛందమైన సంఘమే కంపెనీ.

దానిని రద్దు చేయాలన్నా చట్టపూర్వకంగా జరగాలే తప్ప మరే విధంగా కూడదు.

## 12.1 కంపెనీ ముఖ్యలక్షణాలు

1. న్యాయ సమ్మతమైన వ్యక్తిత్వము (Legal Perosonality)
2. న్యాయ సత్వము (Legal Entity)
3. పరిమిత ఋణ బాధ్యత (Limited Liability)
4. అధికార ముద్ర (Common Seal)
5. పారం పర్యాధికారము (Perpetual Succession)
6. యజమానికి, నిర్వహణకుగల సంబంధము (Relationship between ownership and Management)
7. భారీ మూల ధన సేకరణ (Opportunity for rising capital on Large scale)
8. కంపెనీ నమోదు (Registration of a Company)
9. వాటాల బదిలీ (Transfer of Shares)

## 12.2 మూలధన వర్గీకరణ (Classification of Capital)

కంపెనీ ఏర్పాటుకు, మనుగడకు ప్రాణాధారము మూల ధనం. భారీస్థాయిలో మూలధనాన్ని సమకుర్చుకునేందుకే కంపెనీ వ్యాపారమును ప్రారంభించడం సాధారణంగా జరుగుతుంటుంది.

కంపెనీ తనకు కావాలసిన మూలధనాన్ని వాటాలను (Shares) జారీ చేయడం ద్వారా సమకూర్చుకుంటుంది. మూలధన సేకరణలోని వివిధ అంశములను బట్టి కంపెనీ మూలధనాన్ని క్రింది విధాలుగా చెప్పవచ్చును.

### 1. అధికృత మూలధనం (Authorised Capital)

కంపెనీ సంస్థాపన పత్రంలో పేర్కొన్న మూలధనాన్ని అధికృత మూల ధనం అందురు. ఈ పరిమితి మించి వాటాలను జారీ చేయు అధికారము డైరెక్టర్లకు లేదు. అధికృత మూల ధన పరిమితికి మించి మూల ధన సేకరణ జరగాలంటే కంపెనీల చట్టం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది.

**2. జారీ మూల ధనము (Issued Capital)**

అధికృత మూలధనంలో ప్రజలకు చందాదారుకు జారీచేసిన మూలధనమును జారీ మూలధనము అందురు.

**3. చందా మూలధనము (Subscribed Capital)**

జారీ చేసిన మూల ధనములో చందా సమకూర్చడానికి ప్రజలు ధరఖాస్తు ద్వారా సంసిద్దత తెలియజేసిన మొత్తాని చందా మూలధనము అందురు.

**4. పిలిచిన మూలధనము (Called up Capital)**

చందామూలధనములో ప్రజలను చెల్లించమని కంపెనీ కోరిన మూల ధనమును పిలిచిన మూలధనము అందురు.

**5. చెల్లించిన మూలధనము (Paid up Capital)**

కంపెనీ కోరిక పిలుపులపై వాటా దారులు యాదార్ధంగా చెల్లించిన మొత్తాన్ని చెల్లించిన మూలధనము అందురు.

**6. పిలుపు బకాయిలు (Calls in Arrears)**

కంపెనీ తన వాటాదారులను వారి వాటాలపై చెల్లించవలసిన మూలధనమును చెల్లించమని కోరినప్పటికి, కొంతమొత్తాన్ని చెల్లించక పోయే అవకాశం ఉంది. ఉంటారు. ఆ విధంగా చెల్లించకుండా ఉన్న మొత్తాన్ని "పిలుపు బకాయిలు" అందురు.

**7. ముందుగా వచ్చిన పిలుపులు (Calls received in advance)**

కంపెనీ తన వాటాదారులను వారి వాటాలపై కొంత మొత్తాన్ని మాత్రమే చెల్లించమని కోరినపుడు, కొన్ని సందర్భాల్లో పిలిచిన దానికన్నా అదనపు మొత్తాన్ని చెల్లించుతారు. అలాంటి మొత్తాన్ని "ముందువచ్చిన పిలుపులు" అందురు.

## 12.3 వాటాలు - వర్గీకరణ (Classification of Shares)

కంపెనీ మొత్తం మూలధనాన్ని భిన్నవిలువలతో కూడిన అనేక చిన్న చిన్న భాగాలుగా విభజించడం జరుగుతుంది. అలా విభజించబడిన మూలధనపు చిన్న భాగాలనే వాటాలు అంటారు. వాటాల రూపంలో మూలధనాన్ని సమకూర్చిన వ్యక్తులనే వాటాదారులు. వీరే కంపెనీ సభ్యులు.

1956 కంపెనీల చట్టానికి పూర్వము కంపెనీలు మూడు రకాల వాటాలను జారీ చేస్తుండేవి.

1. ఆధిక్యపు వాటాలు (Preference Shares)
2. ఈక్విటి వాటాలు (Equity Shares)
3. విలంబిత వాటాలు (Defered Shares)

### 1.ఆధిక్యపు వాటాలు

డివిడెండును పొందడంలోను, కంపెనీ పరిసమాప్తి సమయంలో ఈక్విటీ వాటాల కంటే ముందుగా మూలధనము తిరిగి పొందడములోను ఆదిక్యత కలిగిన వాటాలను ఆధిక్యపు వాటాలు అందురు. వీటిపై స్థిరమైన రేటు ప్రకారము డివిడెండు లభిస్తుంది. వీటిని క్రింది విధంగా విభజింపవచ్చును.

(ఎ) సంచిత ఆధిక్యపు వాటాలు (Cumulative Preference Shares)

(బి) అసంచిత ఆధిక్యపు వాటాలు (Non-Cumilative Preference Shares)

(సి) మిళ్ళీ భాగాన్ని పంచుకునే ఆధిక్యపు వాటాలు (Partcipating Preference Shares)

(డి) మిళ్ళీ భాగాన్ని పంచుకోనే ఆదిక్యపు వాటాలు (Non-Participating Preference Shares)

(ఇ) మార్పుకు వీలున్న ఆదిక్యపు వాటాలు (Convertible Preference shares)

(ఎఫ్) మార్పుకు వీలులేని ఆదిక్యపు వాటాలు (Non-Convertible Preference Shares)

(జి) విమోచనీయ ఆధిక్యపు వాటాలు (Preference Shares)

(హెచ్)అవిమోచనీయ ఆధిక్యపు వాటాలు (Non Preference Shares)

**ఈక్విటి వాటాలు ( Equity Shares )** : వీటినే సాధారణ వాటాలు అని కూడా అందురు. ఆధిక్యపు వాటాదారులను డివిడెండును చెల్లించిన తర్వాతనే మిగిలిన లాభాలను పంచుకునే హక్కు గలగిన వాటాలను ఈక్విటి వాటాలు అంటారు. ఈ వాటాలుగల వాటాదారులకు ఓటుహక్కు ఉంటుంది. లాభాలను బట్టి వీటిపై డివిడెంటు మారుతూ ఉంటుంది. లాభాలు రాకపోతే డివిడెండు ప్రసక్తే ఉండదు.

**విలంబిత వాటాలు ( Deferred Shares )** : కంపెనీ లాభాలలో డివిడెండును గాని, మూల ధనాన్ని తిరిగి చెల్లించడంలోగాని ఈక్విటి వాటాదారుల తరువాతనే ప్రాధాన్యతను పొందే వాటాలను విలంబిత వాటాలు అంటారు. వీటినే వ్యవస్థాపక వాటాలు, నిర్వాహక వాటాలు అని పిలుస్తారు. కంపెనీ చట్టము 1956 అమలులోనికి వచ్చిన తరువాత మన దేశంలో ఇలాంటి వాటాలను జారీ చేయడానికి వీలు లేదు.

**12.4 వాటాల జారీ (Issue of Shares) :**

వాటాల జారీని జారీ చేయు మూల్యమును బట్టి క్రింది విధముగా చెప్పవచ్చును.

1. వాటాలను సమమూల్యమునను జారీ చేయడం (Issue of Shares at par)
2. వాటాలను ప్రీమియంతో జారీ చేయడం ( Issece of Shares at Premium)
3. వాటాలను డిస్కౌంటుతో జారీ చేయడం ( Issece of Shares at Discount )

## 12.4.1 వాటాలను సమమూల్యమునకు జారీ చేయడం

వాటా ముద్రిత విలువను కంపెనీ వాటాను జారీ చేస్తే సమమూల్యానికి జారీ చేయడం అంటారు. రూ. 10 ముద్రిత మూల్యము గల వాటాను కంపెనీ రూ. 10లను జారీ చేస్తే సమమూల్యానికి జారీ చేయడము అంటారు.

జారీ చేసిన వాటా విలువ మొత్తాన్ని ఒకే వాయిదాలోగాని, లేదా భిన్న వాయిదాలలోగాని వసూలు చేసుకోవచ్చు. భిన్న వాయిదాలలో వసూలు చేసుకోవాల్సినపుడు మొదటి వాయిదా దరఖాస్తు పైనవని, రెండవ దానిని కేటాయింపు మొత్తమని, మూడవ వాయిదాను మొదటి పిలుపు అని, నాల్గవదానిని రెండవ పిలుపు అని, ఐదవ దానిని మూడవ పిలుపు అని, చివరి వాయిదాను తుది పిలుపు అని వ్యవహరించుతారు.

కంపెనీ జారీ చేసిన వాటాలపై తన అవసరాలకు అనుగుణంగా పిలుపుల రూపంలో వాటా మూల్యమును వసూలు చేస్తుంది. ఆ విధంగా వసూలు చేసినపుడు కంపెనీ క్రింది పద్దులను వ్రాసుకొంటుంది.

**నమూనా చిట్టాపద్దులు**

| తేది | వివరాలు | | Dr | Cr |
|---|---|---|---|---|
| 1. | వాటా ధరఖాస్తుతో పాటు ధరఖాస్తు సొమ్మువసూలైనపుడు | | | |
| | బ్యాంకు ఖాతా | Dr | xxxxx | |
| | To వాటా ధరఖాస్తు ఖాతా | | | xxxxx |
| 2. | ధరఖాస్తు సొమ్మును వాటామూలధనం ఖాతాను మళ్ళించినపుడు | | | |
| | వాటా దరఖాస్తు ఖాతా | Dr | xxxxx | |
| | To వాటా మూలధనం ఖాతా | | | xxxxx |
| 3. | తిరస్కరించిన ధరఖాస్తులపై ధరఖాస్తు సొమ్మును వాపసు చేసినపుడు | | | |

| | | | |
|---|---|---|---|
| వాటా దరఖాస్తు ఖాతా | Dr | xxxxx | |
| To బ్యాంకు ఖాతా | | | xxxxx |

4. వాటా ధరఖాస్తుపై అధికంగా వచ్చిన సొమ్మును వాటా కేటాయింపు ఖాతాను మళ్ళించినపుడు

| | | | |
|---|---|---|---|
| వాటా దరఖాస్తు ఖాతా | Dr | xxxxx | |
| To వాటా కేటాయింపు ఖాతా | | | xxxxx |

5. కేటాయించిన వాటాలపై కేటాయింపు సొమ్ము రావలసినపుడు

| | | | |
|---|---|---|---|
| వాటా కేటాయింపు ఖాతా | Dr | xxxxx | |
| To వాటా మూలధనం ఖాతా | | | xxxxx |

6. కేటాయింపు సొమ్మువసూలైనపుడు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | xxxxx | |
| To వాటా కేటాయింపు ఖాతా | | | xxxxx |

7. వాటాలపై మొదటి పిలుపు సొమ్మును చెల్లించమని కోరినపుడు

| | | | |
|---|---|---|---|
| వాటా మొదటి పిలుపు ఖాతా | Dr | xxxxx | |
| To వాటా మూలధనం ఖాతా | | | xxxxx |

8. మొదటి పిలుపు సొమ్మువసూలైనపుడు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | xxxxx | |
| To వాటా మొదటి పిలుపు ఖాతా | | | xxxxx |

**సూచన:** వాటాలపై రెండవ పిలుపు, మూడవ పిలుపు అని యిచ్చినట్లైతే మొదటి పిలుపు స్థానము రెండవ పిలుపు, మూడవ పిలుపు అని వ్రాయుట ద్వారా చేయవచ్చును.

9. వాటాలపై తుది పిలుపు సొమ్ము చెల్లించమని కోరినపుడు

| | | | |
|---|---|---|---|
| వాటా తుది పిలుపు ఖాతా | Dr | xxxxx | |
| To వాటా మూలధనం ఖాతా | | | xxxxx |

10. వాటా తుది పిలుపు సొమ్ము వసూలైనపుడు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | xxxxx | |
| To వాటా తుది పిలుపు ఖాతా | | | xxxxx |

11. పిలుపు సొమ్ము ముందుగా వచ్చినపుడు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | xxxxx | |
| To ముందుగా వచ్చిన పిలుపు ఖాతా | | | xxxxx |

12. పిలుపులపై సొమ్ము బకాయి ఉన్నపుడు

| | | | |
|---|---|---|---|
| పిలుపు బకాయిల ఖాతా | Dr | xxxxx | |
| To వాటా పిలుపుల ఖాతా | | | xxxxx |

13. పిలుపు బకాయిలపై వడ్డీ వచ్చినపుడు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | xxxxx | |
| To వడ్డీ ఖాతా | | | xxxxx |

14. పిలుపు బకాయిలపై వడ్డీ రావలసినపుడు

| | | | |
|---|---|---|---|
| రావలసిన వడ్డీ ఖాతా | Dr | xxxxx | |
| To వడ్డీ ఖాతా | | | xxxxx |

15. పిలుపు బకాయిలపై రావలసిన వడ్డీ వచ్చినపుడు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | xxxxx | |
| To రావలసిన వడ్డీ ఖాతా | | | xxxxx |

16. ముందువచ్చిన పిలుపులపై వడ్డీని చెల్లించినపుడు

| | | | |
|---|---|---|---|
| వడ్డీ ఖాతా | Dr | xxxxx | |
| To బ్యాంకు ఖాతా | | | xxxxx |

17. ముందువచ్చిన పిలుపులపై వడ్డీ చెల్లించవలసినపుడు

| | | | |
|---|---|---|---|
| వడ్డీ ఖాతా | Dr | xxxxx | |
| To చెల్లించవలసిన వడ్డీఖాతా | | | xxxxx |

18. చెల్లించవలసిన ముందు పిలుపులపై వడ్డీని చెల్లించినపుడు

| | | | |
|---|---|---|---|
| చెల్లించవలసిన వడ్డీ ఖాతా | Dr | xxxxx | |
| To బ్యాంకు ఖాతా | | | xxxxx |

**12.4.2. వాటా మూల్యము మొత్తాన్ని కంపెనీ ఒకే పర్యాయము వసూలు చేయట - నమూనా పద్దులు**

1. వాటాదారుల నుండి వాటా సొమ్ము వసూలైనపుడు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | xxxxx | |
| To వాటాదారుల ఖాతా | | | xxxxx |

2. వాటాదారుల ఖాతాలోని నిల్వను వాటామూల ధనం ఖాతాను మళ్ళించినపుడు

| | | | |
|---|---|---|---|
| వాటాదారుల ఖాతా | Dr | xxxxx | |
| To వాటా మూల ధనము ఖాతా | | | xxxxx |

వాటా మూల్యమంతటిని దరఖాస్తుపైకే వసూలు చేయడం.

ఉదా : రాజా కంపెనీ లిమిటెడ్ వాటా 1కి రూ. 20% విలువలగల 40,000 ఈక్విటి వాటాలతో నమోదైనది. 20,000 వాటాలను మూలధనం కొరకు జారీ చేసింది. జారీ చేసిన అన్ని వాటాలు చందా అయినాయి. కంపెనీ డైరెక్టరు వాటా మూల్యమంతటిని దరఖాస్తు పైనే చెల్లించమని కోరివారు వాటాదారులు మొత్తం సొమ్ము చెల్లించినారు.

అవసరమైన చిట్టాపద్దులు, ఆవర్జా ఖాతాలు మరియు ఆస్తి అప్పుల పట్టీని చూపండి.

**జవాబు : రాజాకంపెనీ పుస్తకాలలో చిట్టాపద్దులు**

| తేది | వివరములు | | L.F | Dr | Cr |
|---|---|---|---|---|---|
| 1. | బ్యాంకు ఖాతా | Dr | | 4,00,000 | |
| | To ఈక్విటి ఖాతాదారుల ఖాతా | | | | 4,00,000 |
| | (20,000 వాటాలపై వాటా 1కి రూ. 20 చొప్పున సొమ్ము వసూలైనందున) | | | | |
| 2. | ఈక్విటి వాటాదారుల ఖాతా | Dr | | 4,00,000 | |
| | To ఈక్విటి వాటా మూలధనం ఖాతా | | | | 4,00,000 |
| | (ఈక్విటి వాటాదారుల ఖాతాలోని నిల్వను మూలధనం ఖాతాను మళ్ళించినందున) | | | | |

**బ్యాంకు ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| To ఈక్విటి వాటాదారుల ఖాతా | 4,00,000 | By తేల్చిన నిల్వ | 4,00,000 |
| | 4,00,000 | | 4,00,000 |
| To తెచ్చిన నిల్వ | 4,00,000 | | |

**ఈక్విటి వాటాదారుల ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| To ఈక్విటి వాటామూలధనము ఖాతా | 4,00,000 | By బ్యాంకు ఖాతా | 4,00,000 |
| | 4,00,000 | | 4,00,000 |

**ఈక్విటి వాటా మూల ధనము ఖాతా**

| | | | |
|---|---|---|---|
| To తేల్చిన ఖాతా | 4,00,000 | By ఈక్విటి వాటాదారుల ఖాతా | 4,00,000 |
| | 4,00,000 | | 4,00,000 |
| | | By తెచ్చిన నిల్వ | 4,00,000 |

## రాజాకంపెనీల ఆస్తి అప్పుల పట్టీ

| అప్పులు | మొత్తం రూ. | ఆస్తులు | మొత్తం రూ. |
|---|---|---|---|
| వాటామూల ధనము | | బ్యాంకులో నగదు ఖాతా | 4,00,000 |
| అధికృత మూల ధనము | | | |
| రూ. 20 విలువగల 40,000 వాటాలు | 8,00,000 | | |
| జారీ మూలధనము | | | |
| రూ.20 విలువగల 20,000 వాటాలు | 4,00,000 | | |
| చందా మూలధనము | | | |
| రూ. 20 విలువగల 20,000 వాటాలు | 4,00,000 | | |
| పిలచిన మూలధనము | | | |
| వాటా 1కి రూ.20 చొప్పున 20,000 వాటాలు | 4,00,000 | | |
| చెల్లించిన మూల ధనము | 4,00,000 | | |
| వాటా 1కి రూ. 20 చొప్పున 20,000 | | | |
| వాటాలపైన | 4,00,000 | | 4,00,000 |

**12.4.3. సమమూల్యానికి జారీచేసిన వాటాలపై సొమ్మును వాయిదాలపై వసూలు చేయడము.**

**ఉదా :** తేజ కంపెనీ లిమిటెడ్ వాటా 1కి రూ. 10/- విలువగలిగిన 20,000 ఈక్విటి వాటాలలో అధికృతమైనది. ఈక్విటి వాటాలను మూలధన నిమిత్తము ప్రజలకు జారీ చేసింది. వాటా మూల్యమును దిగువ చెల్లించమని కోరినది.

ధరఖాస్తుపై రూ. 2/-

కేటాయింపుపై రూ. 2/-

మొదటి పిలుపుపై రూ. 3/-

తుది పిలుపుపై మిగతా మొత్తాన్ని వసూలు చేసినది. అన్ని వాటాలు చందా అయినాయి. పూర్తి మొత్తము వసూలు అయినది.

అవసరమైన చిట్టా పద్దులు వ్రాసి, ఖాతాలుతెరచి ఆస్తి అప్పుల పట్టీ చూపండి.

**చిట్టా పద్దులు**

| తేది | వివరములు | L.F | Dr | Cr |
|---|---|---|---|---|
| 1. | బ్యాంకు ఖాతా Dr | | 40,000 | |
| | To ఈక్విటి వాటా ధరఖాస్తు ఖాతా | | | 40,000 |
| | (వాటా 1కి రూ.2/- చొప్పున 20,000 వాటాలపై దరఖాస్తు సొమ్ము వచ్చినందున) | | | |
| 2. | ఈక్విటి వాటా ధరఖాస్తు ఖాతా Dr | | 40,000 | |
| | To ఈక్విటి వాటా మూల ధనము ఖాతా | | | 40,000 |
| | (ఈక్విటి వాటా దరఖాస్తు సొమ్ముకు ఈక్విటి వాటా మూలధనం ఖాతాను మళ్ళించినందున) | | | |

| | | | | |
|---|---|---|---|---|
| 3. | ఈక్విటి వాటా కేటాయింపు ఖాతా | Dr | 40,000 | |
| | To ఈక్విటి వాటా మూలధనము ఖాతా | | | 40,000 |
| | (వాటా 1కిరూ.2 చొప్పున 20,000 వాటాలపై కేటాయింపు సొమ్ము చెల్లింపును కోరినందున) | | | |
| 4. | బ్యాంకు ఖాతా | Dr | 40,000 | |
| | To ఈక్విటి వాటా కేటాయింపు ఖాతా | | | 40,000 |
| | (కేటాయింపు సొమ్ము వసూలైనందున) | | | |
| 5. | ఈక్విటి వాటా మొదటిపిలుపు ఖాతా | Dr | 60,000 | |
| | To ఈక్విటి వాటామూల ధనము ఖాతా | | | 60,000 |
| | (వాటా 1కి రూ.3 చొప్పున 20,000 వాటాలపై మొదటి పిలుపు సొమ్ము చెల్లించమని కోరినందున) | | | |
| 6. | బ్యాంకు ఖాతా | Dr | 60,000 | |
| | To ఈక్విటి వాటా మొదటి పిలుపు ఖాతా | | | 60,000 |
| | (మొదటి పిలుపు సొమ్ము వసూలైనందున) | | | |
| 7. | ఈక్విటి వాటా తుది పిలుపు ఖాతా | Dr | 60,000 | |
| | To ఈక్విటి వాటా మూలధనము ఖాతా | | | 60,000 |
| | (వాటా 1కి రూ. 3 చొప్పున 20,000 వాటాలపై తుది పిలుపు సొమ్ము చెల్లించమని కోరినందున) | | | |
| 8. | బ్యాంకు ఖాతా | Dr | 60,000 | |
| | To ఈక్విటి వాటా తుది పిలుపు ఖాతా | | | 60,000 |
| | (20,000 వాటాలపై తుది పిలుపు సొమ్ము వసూలైనందున) | | | |

### ఈక్విటి వాటా మూలధనం ఖాతా

**Dr** **Cr**

| వివరము | మొత్తము | వివరము | మొత్తము |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 2,00,000 | By ఈక్విటి వాటాధరఖాస్తు ఖాతా | 40,000 |
| | | By ఈక్విటి వాటాకేటాయింపు ఖాతా | 40,000 |
| | | By ఈక్విటి వాటా మొదటి పిలుపు ఖాతా | 60,000 |
| | | By ఈక్విటి వాటా తుది పిలుపు ఖాతా | 60,000 |
| - | 2,00,000 | | 2,00,000 |
| | | By తెచ్చిన నిల్వ | 2,00,000 |

బ్యాంకు ఖాతా

Dr | | | Cr

| వివరము | మొత్తము | వివరము | మొత్తము |
|---|---|---|---|
| To ఈక్విటి వాటా దరఖాస్తు ఖాతా | 40,000 | By తేల్చిన నిల్వ | 2,00,000 |
| To ఈక్విటి వాటా కేటాయింపు ఖాతా | 40,000 | | |
| To ఈక్విటి వాటా మొదటి పిలుపు ఖాతా | 60,000 | | |
| To ఈక్విటి వాటా తుది పిలుపు ఖాతా | 60,000 | | |
| | 2,00,000 | | 2,00,000 |
| To తెచ్చిన నిల్వ | 2,00,000 | | |

తేజ కంపెనీ లిమిటెడ్ ఆస్తి అప్పుల పట్టీ

| అప్పులు | మొత్తం | ఆస్తులు | మొత్తం |
|---|---|---|---|
| వాటా మూలధనము | | బ్యాంకులో నగదు | 2,00,000 |
| అధీకృత మూలధనము | | | |
| వాటా 1కి రూ.10 విలువగల 20,000 | | | |
| ఈక్విటి వాటాలు | 2,00,000 | | |
| జారీ మూలధనము | | | |
| వాటా 1కి రూ.10 విలువగల 20,000 | | | |
| ఈక్విటి వాటాలు | 2,00,000 | | |
| చందా మూలధనము | | | |
| 2,00,000 వాటాలు వాటా 1కి రూ.10 చొప్పున | 2,00,000 | | |
| పిలిచిన మూల ధనము | | | |
| 20,000 వాటాలు వాటా 1కి రూ. 10 చొప్పున | 2,00,000 | | |
| చెల్లించిన మూల ధనము | | | |
| 20,000 వాటాలు వాటా 1కి రూ.10 చొప్పున | 2,00,000 | | |
| | **2,00,000** | | **2,00,000** |

## 12.4.4 ఆధిక్యపు వాటాలను మరియు ఈక్విటి వాటాలను జారీ చేయు విధానము - పద్దులు

ఆదిక్యపు వాటాలను, ఈక్విటి వాటాలను రెండింటిని ఒక కంపెనీ జారీ చేయునపుడు ధరఖాస్తు సొమ్ము, కేటాయింపు సొమ్ము పిలుపు సొమ్ము ప్రతి తరహా మూల ధనానికి విడివిడిగా లెక్కవ్రాయడం అవసరము. అలాంటి సందర్భములో ఈక్విటి, ఆధిక్యతా అనే మాటలను అవసరమైన చోట తప్పని సరిగా వ్రాయాల్సి ఉంటుంది.

**ఉదా :** XYZ కంపెనీ లిమిటెడ్ రూ. 2,00,000, 10% ఆధిక్యపు వాటా మూలధనముతోను రూ. 3,00,000 ఈక్విటి వాటా మూల ధనముతోను నమోదైనది. ఆధిక్యపు వాటా విలువ రూ. 20 కాగా ఈక్విటి వాటా విలువ రూ. 10లు కంపెనీ అన్ని వాటాలను జారీ చేయుటకు తీర్మానించింది. క్రింది విధంగా వాటా సొమ్ము చెల్లించమని కోరింది.

| | ఆధిక్యపు వాటాపై | ఈక్విటి వాటాపై |
|---|---|---|
| ధరఖాస్తుతో | రూ. 5 | రూ. 2 |
| కేటాయింపుపై | రూ. 8 | రూ. 3 |
| తుది పిలుపుపై | రూ. 7 | రూ. 5 |

అన్ని వాటాలు చందా అయినాయి పిలుపుల మేరకు సొమ్ము వసూలు అయినది. కంపెనీ పుస్తకాలలో పద్దులు వ్రాసి, ఆస్తి అప్పుల పట్టీని చూపండి.

**జవాబు :** XYZ కంపెనీ పుస్తకాలలో చిట్టా పద్దులు

| తేది | వివరములు | | L.F | Dr | Cr |
|---|---|---|---|---|---|
| 1. | బ్యాంకు ఖాతా | Dr | | 1,10,000 | |
| | To ఆదిక్యపు వాటా ధరఖాస్తు ఖాతా | | | | 50,000 |
| | To ఈక్విటి వాటా ధరఖాస్తు ఖాతా | | | | 60,000 |
| | (వాటా 1కి రూ. 5 చొప్పున 10,000 ఆదిక్యపు వాటాలపైన, వాటా 1కి రూ.2 చొప్పున 30,000 ఈక్విటి వాటాలపైన దరఖాస్తు సొమ్ము వసూలు అయినందున) | | | | |
| 2. | ఆదిక్యపు వాటా ధరఖాస్తు ఖాతా | Dr | | 50,000 | |
| | ఈక్విటి వాటా ధరఖాస్తు ఖాతా | Dr | | 60,000 | |
| | To 10% ఆధిక్యపు వాటా మూలధనం ఖాతా | | | | 50,000 |
| | To ఈక్విటి వాటా మూలధనం ఖాతా | | | | 60,000 |
| | (ధరఖాస్తు ఖాతాలను ఆయామూల ధన ఖాతాలను మళ్ళించినందున) | | | | |
| 3. | ఆధిక్యపు వాటా కేటాయింపు ఖాతా | Dr | | 80,000 | |
| | ఈక్విటి వాటా కేటాయింపు ఖాతా | Dr | | 90,000 | |
| | To 10% ఆధిక్యపు వాటా మూలధనము ఖాతా | | | | 80,000 |
| | To ఈక్విటి వాటా మూలధనము ఖాతా | | | | 90,000 |
| | (ఆధిక్యపు వాటా 1కి రూ.8 చొప్పున, ఈక్విటి వాటా 1కి రూ.3 చొప్పున కేటాయింపు సొమ్ము చెల్లించమని కోరినందున) | | | | |
| 4. | బ్యాంకు ఖాతా | Dr | | 1,70,000 | |
| | To ఆధిక్యపు వాటా కేటాయింపు ఖాతా | | | | 80,000 |
| | To ఈక్విటి వాటా కేటాయింపు ఖాతా | | | | 90,000 |
| | (కేటాయింపు సొమ్ము వసూలైనందున) | | | | |
| 5. | ఆధిక్యపు వాటా తుది పిలుపు ఖాతా | Dr | | 70,000 | |
| | ఈక్విటి వాటా తుది పిలుపు ఖాతా | Dr | | 1,50,000 | |
| | To 10% ఆదిక్యపు వాటా మూలధనము ఖాతా | | | | 70,000 |
| | To ఈక్విటి వాటా మూలధనము ఖాతా | | | | 1,50,000 |
| | (ఆదిక్యపు వాటా 1కిరూ.7 చొప్పున, ఈక్విటి వాటా 1కి రూ.5 చొప్పున తుది పిలుపు సొమ్ము చెల్లించమని కోరినందున) | | | | |

| | | | | |
|---|---|---|---|---|
| 6. | బ్యాంకు ఖాతా Dr | | 2,20,000 | |
| | To ఆదిక్యపు వాటా తుది పిలుపు ఖాతా | | | 70,000 |
| | To ఈక్విటి వాటా తుది పిలుపు ఖాతా | | | 1,50,000 |
| | (ఆదిక్యపు మరియు ఈక్విటి వాటాలపై తుది పిలుపు సొమ్ము వసూలు అయినందున) | | | |

**XYZ కంపెనీ లిమిటెడ్ ఆస్తి అప్పుల పట్టి**

| అప్పులు | మొత్తము | ఆస్తులు | మొత్తము |
|---|---|---|---|
| అధికృత మూలధనము | | బ్యాంకులో నగదు | 5,00,000 |
| 10,000, 10% ఆదిక్యపు వాటాలు, వాటా 1కి రూ.20 చొప్పున | 2,00,000 | | |
| 30,000 ఈక్విటి వాటాలు, వాటా 1కి రూ. 10 చొప్పున | 3,00,000 | | |
| జారీ చేసిన, చందా అయిన, పిలిచి చెల్లించిన మూలధనము | | | |
| వాటా 1కి రూ.20 చొప్పున 10,000ల 10% ఆదిక్యపు వాటాలు | 2,00,000 | | |
| వాటా 1కి రూ.10 చొప్పున 30,000 ఈక్విటి వాటాలు | 3,00,000 | | |
| | 5,00,000 | | 5,00,000 |

## 12.4.5 వాటాలను ప్రీమియంకు జారీ చేయుట (Issue of Shares at a Premium)

మంచిపేరు ప్రతిష్టలు కలిగిన కంపెనీలు తమ వాటాలను ముద్రిత మూల్యము కన్న అధిక విలువలను జారీ చేస్తాయి. ఇలా జారీ చేయడాన్ని అధిక మూల్యమునకు జారీ చేయడము అంటారు. ఉదాహరణకు ఒక కంపెనీ వాటా ముద్రిత మూల్యము రూ. 10 దానిని జారీ చేసిన విలువ రూ. 14లు. అధికంగా వసూలు చేసిన ఈ రూ. 4లనే ప్రీమియం అందురు.

వాటా ప్రీమియం వ్యాపార నిర్వహణలో వచ్చిన లాభముకాదు దీనిని మూలధన లాభంగా పరిగణించి ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపు చూపాలి.

**వాటాలను ప్రీమియంతో జారీ చేయునపుడు నమూనా చిట్టా పద్దులు**

ఈ ప్రీమియం మొత్తాన్ని ధరఖాస్తుతో గాని, కేటాయింపుతోగాని వసూలు చేయవచ్చు. సర్వసాదారణంగా ఈ మొత్తాన్ని కేటాయింపుతో వసూలు చేస్తారు.

| తేది | వివరాలు | L.F | Dr | Cr |
|---|---|---|---|---|
| 1. | వాటా ధరఖాస్తుతో ప్రీమియం వసూలైనపుడు | | | |
| | బ్యాంకు ఖాతా Dr | | xxxxx | |
| | To వాటా ధరఖాస్తు ఖాతా | | | xxxxx |
| | To వాటా ప్రీమియం ఖాతా | | | xxxxx |

| | | | | |
|---|---|---|---|---|
| 2. | వాటా ధరఖాస్తు మొత్తాన్ని మూలధనం ఖాతాను మళ్ళించినపుడు | | | |
| | వాటా ధరఖాస్తు ఖాతా Dr | | xxxxx | |
| | To వాటా మూలధనం ఖాతా | | | xxxxx |
| 3. | ప్రీమియం మొత్తాన్ని కేటాయింపుతో పిలిచినపుడు | | | |
| | వాటా కేటాయింపు ఖాతా Dr | | xxxxx | |
| | To వాటా మూలధనం ఖాతా | | | xxxxx |
| | To వాటా ప్రీమియం ఖాతా | | | xxxxx |
| 4. | ప్రీమియంతో కలిపి కేటాయింపు సొమ్ము వసూలైనపుడు | | | |
| | బ్యాంకు ఖాతా Dr | | xxxxx | |
| | To వాటా కేటాయింపు ఖాతా | | | xxxxx |

ఉదాహరణ : కోమలి కంపెనీ లిమిటెడ్ రూ. 10 విలువగల వాటాలను 20% ప్రీమియంతో 1,00,000 వాటాలను జారీ చేసింది. చెల్లింపు సొమ్మును క్రింది విధంగా కోరినది. ధరఖాస్తుపై రూ. 2

కేటాయింపుపై రూ. 5 ప్రీమియంతో సహా మిగిలిన మొత్తాన్ని చివరి పిలుపుపై చెల్లించాలి. అన్ని వాటాలు ధరఖాస్తు అయినాయని, అన్ని పిలుపులు వసూలు అయినాయని భావించి చిట్టాపద్దులు వ్రాయుము.

**జవాబు :**

## కోమలి కం.లి. పుస్తకాలలో చిట్టా పద్దులు

| తేది | వివరాలు | L.F | Dr | Cr |
|---|---|---|---|---|
| 1. | బ్యాంకు ఖాతా Dr | | 2,00,000 | |
| | To వాటా ధరఖాస్తు ఖాతా | | | 2,00,000 |
| | (వాటా 1కి రూ.2/- 1,00,000 వాటాలపై ధరఖాస్తు సొమ్ము వసూలైనందున. | | | |
| 2. | వాటా ధరఖాస్తు ఖాతా Dr | | 2,00,000 | |
| | To వాటా మూలధనం ఖాతా | | | 2,00,000 |
| | (ధరఖాస్తు సొమ్ము మూలధనం ఖాతాను మళ్ళించినందున) | | | |
| 3. | వాటా కేటాయింపు ఖాతా Dr | | 5,00,000 | |
| | To వాటా మూలధనం ఖాతా | | | 3,00,000 |
| | To వాటా ప్రీమియం ఖాతా | | | 2,00,000 |
| | (వాటా 1కి రూ.3 మూలధనం రూ.2 ప్రీమియం సొమ్మును కేటాయింపులో చెల్లించవని, 1,00,000 వాటాలపై కోరినందున) | | | |
| 4. | బ్యాంకు ఖాతా Dr | | 5,00,000 | |
| | To వాటా కేటాయింపు ఖాతా | | | 5,00,000 |
| | (కేటాయింపు సొమ్ము పూర్తిగా వసూలు అయినందున) | | | |

| | | | | |
|---|---|---|---|---|
| 5. | వాటా తుది పిలుపు ఖాతా Dr | | 5,00,000 | |
| | To వాటా మూలధనం ఖాతా | | | 5,00,000 |
| | (వాటా 1కి రూ.5 చొప్పున 1,00,000లపై తుది పిలుపు సొమ్ము కోరినందున) | | | |
| 6. | బ్యాంకు ఖాతా Dr | | 5,00,000 | |
| | To వాటా తుది పిలుపు ఖాతా | | | 5,00,000 |
| | (తుదిపిలుపు సొమ్ము వసూలు అయినందున) | | | |

**బ్యాంకు ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| To వాటా ధరఖాస్తు ఖాతా | 2,00,000 | By తేల్చిన నిల్వ | 12,00,000 |
| To వాటా కేటాయింపు ఖాతా | 5,00,000 | | |
| To వాటా తుది పిలుపు ఖాతా | 5,00,000 | | |
| | 12,00,000 | | 12,00,000 |
| To తెచ్చిన నిల్వ | 12,00,000 | | |

**ఈక్విటి వాటా మూలధనము ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 5,00,000 | By వాటా ధరఖాస్తు ఖాతా | 2,00,000 |
| | | By వాటా కేటాయింపు ఖాతా | 3,00,000 |
| | | By వాటా తుది పిలుపు ఖాతా | 5,00,000 |
| | 10,00,000 | | 10,00,000 |
| | | By తెచ్చిన నిల్వ | 10,00,000 |

**ఈక్విటి వాటా ప్రీమియం ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 2,00,000 | By వాటా కేటాయింపు ఖాతా | 2,00,000 |
| | 2,00,000 | | 2,00,000 |
| | | By తెచ్చిన నిల్వ | 2,00,000 |

**కోమలి కంపెనీ లిమిటెడ్ ఆస్తి అప్పుల పట్టీ**

| అప్పులు | మొత్తం | ఆస్తులు | మొత్తం |
|---|---|---|---|
| అధికృత మూల ధనము | | బ్యాంకులో నగదు | 12,00,000 |
| వాటా 1కి రూ.10 విలువగల 1,00,000 | | | |
| ఈక్విటి వాటాలు | 1,00,000 | | |
| జారీ, చందా, పిలిచిన, చెల్లించిన మూలధనము | | | |
| వాటా 1కి రూ. 10 చెల్లించిన ఈక్విటి వాటా | | | |
| మూలధనం | 1,00,000 | | |
| రిజర్వులు మరియు మిగులు | | | |
| వాటా ప్రీమియము | 2,00,000 | | |
| | **12,00,000** | | **12,00,000** |

### 12.4.6. వాటాలను డిస్కౌంటుకు జారీ చేయడము (Issue of shares at a Discount)

కంపెనీ తనవాటాలను ముద్రిత విలువకంటే తక్కువ విలువకు జారీచేస్తే ఆ విధంగా జారీ చేయుటను డిస్కౌంటును జారీ చేయుట అని అందురు. ఉదా:- రూ. 20 ముద్రిత మూల్యము గలవాటాను రూ. 19లకే జారీ చేస్తే దానినే డిస్కౌంటుకు జారీ అని, ముద్రిత విలువకు జారీ విలువకుగల వ్యత్యాసమును డిస్కౌంటు అంటారు. ముద్రిత విలువ రూ.10 - 9 (జారీ విలువ) = 1రూ డిస్కౌంటు అంటారు. ఇలాంటి మొత్తమును వాటాల మీద డిస్కౌంటు ఖాతాలో చూపించుతారు. ఇది మూలధన నష్టము. ఈ ఖాతాను ఆస్తి అప్పుల పట్టీతో ఆస్తులవైపున చూపించుతారు.

వాటా డిస్కౌంటును ఏ వాయిదాతో అనుమతించింది చెప్పనపుడు కేటాయింపుతో అనుమతించినట్లుగా భావించాలి.

**వాటా డిస్కౌంటు విషయంలో నమూనా చిట్టా పద్దులు**

| | వివరాలు | | L.F | Dr | Cr |
|---|---|---|---|---|---|
| 1. | వాటా కేటాయింపుతో డిస్కౌంటును అనుమతించినపుడు | | | | |
| | వాటా కేటాయింపు ఖాతా | Dr | | xxxxx | |
| | వాటాల జారీ మీద డిస్కౌంటు ఖాతా | Dr | | xxxxx | |
| | To వాటా మూలధనము ఖాతా | | | | xxxxx |
| 2. | కేటాయింపు సొమ్ము వసూలైనపుడు | | | | |
| | బ్యాంకు ఖాతా | Dr | | xxxxx | |
| | To వాటా కేటాయింపు ఖాతా | | | | xxxxx |

ఉదా :- కళ్యాణి కంపెనీ లిమిటెడ్ వాటా 1కి రూ. 10 విలువగల 30,000 ఈక్విటి వాటాలను 10% డిస్కౌంటును జారీ చేసినది. ధరఖాస్తుపై రూ. 3 కేటాయింపు రూ. 2 (డిస్కౌంటు) మరియు తుదిపిలుపుపై రూ. 4 అన్ని వాటాలు ధరఖాస్తు అయినాయి అన్ని పిలుపులు వసూలు అయినాయి.

కంపెనీ పుస్తకాలలో పద్దులు, ఖాతాలు మరియు ఆస్తి అప్పుల పట్టీ చూపండి.

**జవాబు :**

**కళ్యాణి కంపెనీ లిమిటెడ్ పుస్తకాలలో చిట్టా పద్దులు**

| తేది | వివరాలు | | Dr | Cr |
|---|---|---|---|---|
| 1. | బ్యాంకు ఖాతా | Dr | 90,000 | |
| | To వాటా ధరఖాస్తు ఖాతా | | | 90,000 |
| | (వాటా 1కి రూ. 3 వంతున 30,000 వాటాలపై ధరఖాస్తు సొమ్ము వచ్చినందున) | | | |
| 2. | వాటా ధరఖాస్తు ఖాతా | Dr | 90,000 | |
| | To వాటా మూలధనము ఖాతా | | | 90,000 |
| | (ధరఖాస్తు ఖాతాను మూల ధనం ఖాతాను మళ్ళించినందున) | | | |
| 3. | వాటా కేటాయింపు ఖాతా | Dr | 60,000 | |
| | వాటాల జారీపై డిస్కౌంటు ఖాతా | Dr | 30,000 | |
| | To వాటాల మూలధనం ఖాతా | | | 90,000 |

| | | | |
|---|---|---|---|
| | (వాటా 1కి రూ. 1-00 డిస్కౌంటును అనుమతిస్తు, కేటాయింపుపై వాటాను రూ. 2 చెల్లించమని కోరినందున) | | |
| 4. | బ్యాంకు ఖాతా Dr | 60,000 | |
| | To వాటా కేటాయింపు ఖాతా | | 60,000 |
| | (కేటాయింపు సొమ్ము వసూలైనందున) | | |
| 5. | వాటా తుది పిలుపు ఖాతా Dr | 1,20,000 | |
| | To వాటా మూలధనం ఖాతా | | 1,20,000 |
| | (వాటా తుది పిలుపు వాటా 1కి రూ.4 చొప్పున పిలిచినందున) | | |
| 6. | బ్యాంకు ఖాతా Dr | 1,20,000 | |
| | To వాటా తుది పిలుపు ఖాతా | | 1,20,000 |
| | (తుదిపిలుపు సొమ్ము వసూలైనందున) | | |

## ఈక్విటి వాటా మూలధనము ఖాతా

| Dr | | | Cr |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 3,00,000 | By వాటా ధరఖాస్తు ఖాతా | 90,000 |
| | | By వాటా కేటాయింపు ఖాతా | 60,000 |
| | | By వాటాల జారీపై డిస్కౌంటు ఖాతా | 30,000 |
| | | By వాటా తుదిపిలుపు ఖాతా | 1,20,000 |
| | 3,00,000 | | 3,00,000 |
| | | By తెచ్చిన నిల్వ | 3,00,000 |

## బ్యాంకు ఖాతా

| Dr | | | Cr |
|---|---|---|---|
| To వాటా ధరఖాస్తు ఖాతా | 90,000 | By తేల్చిన నిల్వ | 2,70,000 |
| To వాటా కేటాయింపు ఖాతా | 60,000 | | |
| To వాటా తుదిపిలుపు ఖాతా | 1,20,000 | | |
| | **2,70,000** | | **2,70,000** |
| To తెచ్చిన నిల్వ | 2,70,000 | | |

## వాటాల జారీపై డిస్కౌంటు ఖాతా

| Dr | | | Cr |
|---|---|---|---|
| To వాటా మూలధనము ఖాతా | 30,000 | By తేల్చిన నిల్వ | 30,000 |
| | 30,000 | | 30,000 |
| To తెచ్చిన నిల్వ | 30,000 | | |

## కళ్యాణి కంపెనీ లిమిటెడ్ ఆస్తి అప్పుల పట్టీ

| అప్పులు | మొత్తం | ఆస్తులు | మొత్తం |
|---|---|---|---|
| అధికృత మూలధనము | | బ్యాంకులో నగదు | 2,70,000 |
| వాటా 1కి రూ.30 విలువగల 30,000 | | | |
| ఈక్విటీ వాటాలు | 3,00,000 | వాటాల జారీపై డిస్కౌంటు ఖాతా | 30,000 |
| జారీ చేసిన, చందా అయిన చెల్లించిన | | | |
| మూలధనము | | | |
| వాటా 1కి రూ.10 చొప్పున జారీ చేసిన | | | |
| 30,000 వాటాలు | 3,00,000 | | |
| | 3,00,000 | | 3,00,000 |

### 12.5. అధిక చందా (Over Subsription)

కంపెనీ జారీ చేసిన వాటాల కన్న మిగులుగా చందాతో ధరఖాస్తులు వస్తే దానిని అధిక చందా అందురు.

### పిలుపు బకాయిలు (Calls in Arrears)

వాటా కేటాయింపు మీదగాని, పిలుపు మీద గాని ఏదైనా మొత్తాన్ని చెల్లించమని కంపెనీ వాటా దారులను కోరినపుడు వాటాదారులు గడువు తేదిలోగా చెల్లించక పోతే ఆ మొత్తాన్ని పిలుపు బకాయిలు అందురు. అలాంటి పిలుపు బకాయిలపై డైరెక్టర్లు కోరుకుంటే, కంపెనీ నియమావళి అనుమతిస్తే ఆబకాయి కాలాన్ని బట్టి వడ్డీ కూడా వసూలు చేయవచ్చును. ఈ పిలుపు బకాయిలను ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపు పిలిచిన మూలధనం నుండి తీసివేయాలి.

### 12.6 ముందుగా వచ్చిన పిలుపులు (Calls received in Advance)

కంపెనీ వారు చెల్లించమని కోరిన మొత్తాన్ని చెల్లిస్తూ దానితో పాటు భవిష్యత్తులో చెల్లించాల్సిన పిలుపు మొత్తాలను కూడా ముందుగా చెల్లించడం జరిగితే అలాంటి మొత్తాన్ని ముందుగా వచ్చిన పిలుపుల ఖాతా పేరుతో ప్రత్యేక ఖాతా ప్రారంభించుతారు. ఆ మొత్తంతో ఆఖాతాను క్రెడిట్ చేస్తారు. దీనిని అప్పులవైపు విడిగా చూపించుతారు. ఇలాంటి మొత్తం మీద నిబంధనల మేరకు వడ్డీ లెక్కించుతారు. ఈ మొత్తానికి డివిడెండుతో హక్కులేదు.

ఉదా :- రామేశ్వర్ కంపెనీ లిమిటెడ్ రూ.100 విలువగల 20,000 ఈక్విటీ వాటాలతో నమోదు అయింది. 10,000 ఈక్విటీ వాటాలను కంపెనీ జారీ చేసింది. వాటా విలువను క్రింది విధంగా చెల్లించాలి.

ధరఖాస్తులో రూ.20
కేటాయింపుపై రూ.20
మొదటి పిలుపుపై రూ. 20
రెండవ పిలుపుపై రూ. 20

మిగిలిన మొత్తాన్ని డైరెక్టర్లు కోరినపుడు చెల్లించాలి. వాటాలన్ని చందా అయినాయి. ఎ అనువాడు తనకున్న 500 వాటాలపై మొదటి మరియు రెండవ పిలుపులు చెల్లించలేదు. బి అనువ్యక్తి తనకున్న 1,000 వాటాలపై మొదటి పిలుపుతో పాటు వాటాలపై మొత్తం సొమ్ము చల్లించినాడు. పైబకాయి తప్ప మిగిలిన సొమ్మంతా వసూలు అయింది. చిట్టా పద్దులు వ్రాసి, అవసరమైన ఖాతాలు చూపి, కంపెనీ ఆస్తి అప్పుల పట్టీని చూపండి.

జవాబు :

చిట్టా పద్దులు

| తేది | వివరాలు | | | Dr | Cr |
|---|---|---|---|---|---|
| 1. | బ్యాంకు ఖాతా | Dr | | 2,00,000 | |
| | To వాటా ధరఖాస్తు ఖాతా | | | | 2,00,000 |
| | (వాటా 1కి రూ. 20 చొప్పున 10,000 వాటాలపై ధరఖాస్తు సొమ్ము వచ్చినందున) | | | | |
| 2. | వాటా ధరఖాస్తు ఖాతా | Dr | | 2,00,000 | |
| | To వాటా మూలధనము ఖాతా | | | | 2,00,000 |
| | (ధరఖాస్తు ఖాతాను మూలధనం ఖాతాను మళ్ళించినందున) | | | | |
| 3. | వాటా కేటాయింపు ఖాతా | Dr | | 2,00,000 | |
| | To వాటా మూలధనము ఖాతా | | | | 2,00,000 |
| | (10,000 వాటాలపై వాట 1కి రూ.20 కేటాయింపు సొమ్ము చెల్లించమని కోరినందున) | | | | |
| 4. | బ్యాంకు ఖాతా | Dr | | 2,00,000 | |
| | To వాటా కేటాయింపు ఖాతా | | | | 2,00,000 |
| | (కేటాయింపు సొమ్ము వసూలు అయినందున) | | | | |
| 5. | వాటా మొదటి పిలుపు ఖాతా | Dr | | 2,00,000 | |
| | To వాటా మూలధనము ఖాతా | | | | 2,00,000 |
| | (వాటాకు రూ. 20, వంతున 10,000 వాటాలపై మొదటి పిలుపు సొమ్ము పిలిచినందున) | | | | |
| 6. | బ్యాంకు ఖాతా | Dr | | 2,30,000 | |
| | To వాటా మొదటి పిలుపు ఖాతా | | | | 1,90,000 |
| | To ముందు వచ్చిన పిలుపుల ఖాతా | | | | 40,000 |
| | (9500 వాటాలపై వాటా 1కి రూ. 20 వంతున మొదటి పిలుపు సొమ్ము, 1000 వాటాలపై వాటా 1కి రూ.20 రెండవ పిలుపు రూ. 20 తుది పిలుపు సొమ్ము వచ్చినందున) | | | | |
| 7. | వాటా రెండవ పిలుపు ఖాతా | Dr | | 2,00,000 | |
| | To వాటా మూలధనం ఖాతా | | | | 2,00,000 |
| | (వాటా 1కి రూ.20 వంతున రెండవ పిలుపు పిలిచినందున) | | | | |
| 8. | బ్యాంకు ఖాతా | Dr | | 1,70,000 | |
| | To వాటా రెండవ పిలుపు ఖాతా | | | | 1,70,000 |
| | (8500 వాటాలపై వాటా 1కి రూ.20 చొప్పున రెండవ పిలుపు వసూలైననందున) | | | | |
| 9. | ముందువచ్చిన పిలుపు ఖాతా | Dr | | 20,000 | |
| | To వాటా రెండవ పిలుపు ఖాతా | | | | 20,000 |
| | (1000 వాటాలపై వాటా 1కి రూ.20 వంతున వచ్చిన ముందు పిలుపు సొమ్మును రెండవ పిలుపును మళ్ళించినందున) | | | | |

### బ్యాంకు ఖాతా

| Dr | | | Cr |
|---|---|---|---|
| To వాటా ధరఖాస్తు ఖాతా | 2,00,000 | By తేల్చిన నిల్వ | 8,00,000 |
| To వాటా కేటాయింపు ఖాతా | 2,00,000 | | |
| To వాటా మొదటిపిలుపు ఖాతా | 1,90,000 | | |
| To ముందు వచ్చిన పిలుపుల ఖాతా | 40,000 | | |
| To వాటా రెండవ పిలుపు ఖాతా | 1,70,000 | | |
| | 8,00,000 | | 8,00,000 |
| To తెచ్చిన నిల్వ | 8,00,000 | | |

### ఈక్విటి వాటా మూలధనము ఖాతా

| Dr | | | Cr |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 8,00,000 | By వాటా ధరఖాస్తు ఖాతా | 2,00,000 |
| | | By వాటా కేటాయింపు ఖాతా | 2,00,000 |
| | | By వాటా మొదటి పిలుపు ఖాతా | 2,00,000 |
| | | By వాటా రెండవ పిలుపు ఖాతా | 2,00,000 |
| | 8,00,000 | | 8,00,000 |
| | | By తెచ్చిన నిల్వ | 8,00,000 |

### వాటా ధరఖాస్తు ఖాతా

| Dr | | | Cr |
|---|---|---|---|
| To వాటా మూలధనం ఖాతా | 2,00,000 | By బ్యాంకు ఖాతా | 2,00,000 |
| | 2,00,000 | | 2,00,000 |

### వాటా కేటాయింపు ఖాతా

| Dr | | | Cr |
|---|---|---|---|
| To వాటా మూలధనం ఖాతా | 2,00,000 | By బ్యాంకు ఖాతా | 2,00,000 |
| | 2,00,000 | | 2,00,000 |

### వాటా మొదటి పిలుపు ఖాతా

| Dr | | | Cr |
|---|---|---|---|
| To వాటా మూలధనం ఖాతా | 2,00,000 | By బ్యాంకు ఖాతా | 1,90,000 |
| | | By తేల్చిన నిల్వ | 10,000 |
| | 2,00,000 | | 2,00,000 |
| To తెచ్చిన నిల్వ | 10,000 | | |

### వాటా రెండవ పిలుపు ఖాతా

| Dr | | | Cr |
|---|---|---|---|
| To వాటా మూలధనం ఖాతా | 2,00,000 | By బ్యాంకు ఖాతా | 1,70,000 |
| | | By ముందుగా వసూలైన పిలుపు ఖాతా | 20,000 |
| | | By తేల్చిన నిల్వ | 10,000 |
| | 2,00,000 | | 2,00,000 |
| To తెచ్చిన నిల్వ | 10,000 | | |

### ముందు వచ్చిన పిలుపుల ఖాతా

| Dr | | | Cr |
|---|---|---|---|
| To వాటా రెండవ పిలుపు ఖాతా | 20,000 | By బ్యాంకు ఖాతా | 40,000 |
| To తేల్చిన నిల్వ | 20,000 | | |
| | 40,000 | | 40,000 |
| | | By తెచ్చిన నిల్వ | 20,000 |

### రామేశ్వర్ కంపెనీ లిమిటెడ్ అప్పుల పట్టీ

| అప్పులు | మొత్తం | ఆస్తులు | మొత్తం |
|---|---|---|---|
| అధికృత మూలధనం | 10,00,000 | బ్యాంకు ఖాతా | 8,00,000 |
| వాటా 1కి రూ.100లుగల 10,000 | | | |
| ఈక్విటి వాటాలు | | | |
| పిలిచిన మూలధనం | | | |
| వాటా 1కి రూ.80 చొప్పున 10,000 | | | |
| వాటాలు | 8,00,000 | | |
| చెల్లించిన మూలధనము | | | |
| వాటా 1కి రూ.80 చొప్పున 10,000 | | | |
| వాటాలపై 8,00,000 | | తీ ॥ పిలుపు బకాయి 20,000 | 7,80,000 |
| ముందు వచ్చిన పిలుపుల వాటా 1కి రూ.20 | | | |
| చొప్పున 1000 వాటాలపై | 20,000 | | |
| | 8,00,000 | | 8,00,000 |

ఉదా : రాజేష్ కంపెనీ లిమిటెడ్ రూ. 5,00,000 అధికృత మూలధనంతో నమోదైనది. వాటా 1కి రూ.10 విలువగల ఈక్విటి వాటాలను రూ. 4 ప్రీమియంతో జారీ చేసింది.

| | | |
|---|---|---|
| ధరఖాస్తుతో | రూ. 1 | |
| కేటాయింపుపై | రూ. 6 | (ఇందులో రూ. 2 ప్రీమియం కొరకు) |
| తుది పిలుపుపై | రూ. 7 | (ఇందులో రూ. 2 ప్రీమియం కొరకు) |

చెల్లించవలయును. ధరఖాస్తు మీద వచ్చిన హెచ్చు సొమ్మును కేటాయింపును సర్దుబాటు చేయాలి.

మొత్తం 13,000 వాటాలు హెచ్చుచందా అయినాయి. అధికంగా వచ్చిన దరఖాస్తులలో 11,000 ధరఖాస్తు దార్లకు కేవలం 1000 వాటాలను మాత్రం కేటాయించి, 2000 వాటా దార్లను తిరస్కరించి పంపినారు. కేటాయింపు, తుది పిలుపు సొమ్ము వసూలైంది.

కంపెనీ పుస్తకాలలో అవసరమైన చిట్టా పద్దులు వ్రాయండి.

**రాజేష్ కంపెనీ లిమిటెడ్ పుస్తకాలలో చిట్టాపద్దులు**

| తేది | వివరాలు | | L.F | Dr | Cr |
|---|---|---|---|---|---|
| 1. | బ్యాంకు ఖాతా | Dr | | 63,000 | |
| | To వాటా ధరఖాస్తు ఖాతా | | | | 63,000 |
| | (63,000 వాటాలపై వాటా 1కి రూ.1 చొప్పున ధరఖాస్తు మొత్తం వచ్చినందున) | | | | |
| 2. | వాటా ధరఖాస్తు ఖాతా | Dr | | 63,000 | |
| | To వాటా మూలధనము ఖాతా | | | | 50,000 |
| | To వాటా కేటాయింపు ఖాతా | | | | 6,000 |
| | To వాటా పిలుపు ఖాతా | | | | 5,000 |
| | To బ్యాంకు ఖాతా | | | | 2,000 |
| | (11,000 ధరఖాస్తుల మిగులు సొమ్మును కేటాయింపు, పిలుపు ఖాతాలను మళ్ళించి, ధరఖాస్తు సొమ్మును కేటాయింపు ఖాతాను మళ్ళించి మిగులు 2000 ధరఖాస్తుల సొమ్మును త్రిప్పిపంపినందున) | | | | |
| 3. | వాటా కేటాయింపు ఖాతా | Dr | | 3,00,000 | |
| | To వాటా మూలధనము ఖాతా | | | | 2,00,000 |
| | To వాటా ప్రీమియం ఖాతా | | | | 1,00,000 |
| | (50,000 వాటాలపై రూ.4 చొప్పున కేటాయింపు రూ. 2 చొప్పున ప్రీమియంను పిలిచినందున) | | | | |
| 4. | బ్యాంకు ఖాతా | Dr | | 2,94,000 | |
| | To వాటా కేటాయింపు ఖాతా | | | | 2,94,000 |
| | (వాటా కేటాయింపు మొత్తం వసూలైనందున) | | | | |
| 5. | వాటా మొదటి, తుది పిలుపు ఖాతా | Dr | | 3,50,000 | |
| | To వాటా మూలధనం ఖాతా | | | | 2,50,000 |
| | To వాటా ప్రీమియం ఖాతా | | | | 1,00,000 |
| | (50,000 వాటాలపై రూ.5 చొప్పున పిలుపు మొత్తము రూ.2 చొప్పున ప్రీమియం మొత్తం చెల్లించమని కోరినందున) | | | | |
| 6. | బ్యాంకు ఖాతా | Dr | | 3,45,000 | |
| | To వాటా మొదటి, తుది పిలుపు ఖాతా | | | | 3,45,000 |
| | (ముందు వచ్చిన రూ. 5000 పోను మిగిలిన మొత్తం వసూలైనందున. | | | | |

## 12.7. వాటాల జప్తు (Forfeiture of Shares)

వాటాదారులు పిలుపు మొత్తాలను సకాలములో చెల్లించని యెడల కంపెనీవారు నియమనిబంధనలకు లోబడి సదరు వాటాలను

జప్తు చేయవచ్చును. ఒకసారి జప్తు చేస్తే అవి కంపెనీ ఆస్తి అయిపోతాయి. జప్తు తరువాత వాటాదారుడు కంపెనీ సభ్యత్వాన్ని కోల్పోతాడు.

జప్తునాటికి వాటాదారుడు వాటాలపై చెల్లించిన సొమ్ము కంపెనీకి చెందుతుంది. ఇది కంపెనీకి లాభము. ఇలాంటి లాభము మూలధన లాభము దీనిని వాటాల జప్తు ఖాతాలో క్రెడిట్ వ్రాస్తారు. ఈ ఖాతాను ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపు చూపడమౌతుంది.

**నమూనా చిట్టా పద్దులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | సమమూలోనికి జారీ చేసిన వాటాలను జప్తు చేసినపుడు | | | |
| | వాటాల మూలధనం ఖాతా Dr | | xxxxx | |
| | To వాటా పిలుపుల ఖాతా (పిలుపుల బకాయి మొత్తం మేరకు) | | | xxxxx |
| | To వాటాల జప్తు ఖాతా (చెల్లించిన మొత్తం మేరకు) | | | xxxxx |
| 2. | ప్రీమియంతో జారీ చేసిన వాటాలను జప్తు చేసినపుడు | | | |
| | వాటా మూలధనం ఖాతా Dr | | xxxxx | |
| | వాటాల ప్రీమియం ఖాతా Dr | | xxxxx | |
| | To వాటా పిలుపుల ఖాతా | | | xxxxx |
| | To వాటాల జప్తు ఖాతా | | | xxxxx |
| 3. | డిస్కాంటుతో జారీ చేసిన వాటాలను జప్తు చేసినపుడు | | | |
| | వాటా మూలధనం ఖాతా Dr | | xxxxx | |
| | To వాటాల పిలుపుల ఖాతా | | | xxxxx |
| | To వాటాల జారీపై డిస్కాంటు ఖాతా | | | xxxxx |
| | To వాటాల జప్తు ఖాతా | | | xxxxx |

## 12.7.1 జప్తు చేసిన వాటాలను తిరిగి జారీ చేయడము. (Re - issue of Forfeited Shares)

జప్తు చేసిన వాటాలను కంపెనీ సమమూల్యానికి గాని, డిస్కాంటుతోగాని, ప్రీమియంతోగాని తిరిగి జారీ చేయవచ్చును. అనుమతించిన డిస్కాంటు ఇంతకు ముందు జప్తు చేసిన వాటాలమీద వసూలు అయిన సొమ్మును మించరాదు.

**నమూనా చిట్టా పద్దులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | జప్తు చేసిన వాటాలను డిస్కాంటుతో తిరిగి జారీ చేసినపుడు | | | |
| | బ్యాంకు ఖాతా Dr | | | |
| | వాటాల జప్తు ఖాతా (తిరిగి జారీలో అనుమతించిన డిస్కాంటు మేరకు) | | Dr | xxxxx |
| | To వాటా మూలధనం ఖాతా (వాటాల చెల్లింపు విలువ) | | | xxxxx |
| 2. | జప్తు చేసిన వాటాలను ప్రీమియంతో జారీ చేసినపుడు | | | |
| | బ్యాంకు ఖాతా Dr | | xxxxx | |
| | వాటాల జప్తు ఖాతా Dr | | xxxxx | |
| | To వాటా మూలధనం ఖాతా | | | xxxxx |
| | To వాటా ప్రీమియం ఖాతా | | | xxxxx |
| 3. | జప్తు ఖాతాలోని నిల్వను మూలధన రిజర్వు ఖాతాను మళ్ళింపు | | | |
| | వాటాల జప్తు ఖాతా Dr | | xxxxx | |
| | To మూలధన రిజర్వు ఖాతా | | | xxxxx |

ఉదా :- ధరఖాస్తుతో రూ.3 కేటాయింపుతో రూ.4, పిలుపుతో రూ.3 చెల్లించే విధంగా రూ.10 విలువగల 55,000 వాటాలను ఒక కంపెనీ జారీ చేసింది. అన్నీ వాటాలు చందా అయినాయి వసూలు అయినాయి, కొన్ని 820 వాటాలపై పిలుపు సొమ్ము వసూలు కాలేదు. అందువల్ల కంపెనీ తగు నోటీసు యిచ్చి వాటాలను జప్తు చేసింది. తర్వాత ఆ వాటాలను వాటా 1కి రూ.6లను తిరిగి జారీ చేసింది.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | బ్యాంకు ఖాతా Dr<br>To వాటా ధరఖాస్తు ఖాతా<br>(55,000 వాటాలపై రూ. 3 చొప్పున ధరఖాస్తు సొమ్ము వచ్చినందున) | | 1,65,000 | <br>1,65,000 |
| 2. | వాటా ధరఖాస్తు ఖాతా Dr<br>To వాటా మూలధనం ఖాతా<br>(ధరఖాస్తు ఖాతాను మూలధనం ఖాతాను మళ్ళించినందున) | | 1,65,000 | <br>1,65,000 |
| 3. | వాటా కేటాయింపు ఖాతా Dr<br>To వాటా మూలధనం ఖాతా<br>(వాటాను రూ. 4 చొప్పున కేటాయింపు సొమ్ము పిలుచినది) | | 2,20,000 | <br>2,20,000 |
| 4. | బ్యాంకు ఖాతా Dr<br>To వాటా కేటాయింపు ఖాతా<br>(కేటాయింపు మొత్తం వసూలు అయినందున) | | 2,20,000 | <br>2,20,000 |
| 5. | వాటా పిలుపు ఖాతా Dr<br>To వాటా మూలధనం ఖాతా<br>(వాటాకు రూ. 3 చొప్పున పిలుపు సొమ్ము కోరినందున) | | 1,65,000 | <br>1,65,000 |
| 6. | బ్యాంకు ఖాతా Dr<br>To వాటా ధరఖాస్తు ఖాతా<br>(54,180 వాటాలపై వాటా 1కి రూ.31 ప్రకారం పిలుపు సొమ్ము వచ్చినందున) | | 1,62,540 | <br>1,62,540 |
| 7. | వాటా మూలధనం ఖాతా Dr<br>To వాటా ధరఖాస్తు ఖాతా<br>To వాటాల జప్తు ఖాతా<br>(పిలుపు బకాయిల కారణంగా 820 వాటాలను జప్తు చేసినందున) | | 8,200 | <br>2,460<br>5,740 |
| 8. | బ్యాంకు ఖాతా Dr<br>వాటాల జప్తు ఖాతా Dr<br>To వాటా మూలధనం ఖాతా<br>(జప్తు చేసిన 820 వాటాలను వాటా 1కి రూ.6 వంతున తిరిగి జారీ చేసినందున) | | 4,920<br>3,280 | <br><br>8,200 |
| 9. | వాటాల జప్తు ఖాతా Dr<br>To మూలధన రిజర్వు ఖాతా<br>(వాటాల జప్తు ఖాతాలోని నిల్వను మూలధన రిజర్వు ఖాతాను మళ్ళించినందున) | | 2,460 | <br>2,460 |

## నగదేతర ప్రతి ఫలానికి వాటాల జారీ

ఒక్కోసారి  కంపెనీ నగదుకే కాకుండా ఇతరత్రమైన ప్రతిఫలానికి కూడా వాటాలను జారీ చేయవచ్చు. దానిని నగదేతర ప్రతిఫలానికి వాటాల జారీ అంటారు. కంపెనీ ఋణదాతలను వ్యవస్థాపకులను, సాంకేతిక నిపుణులను మొదలైన వారికి ఇలాంటి జారీ జరుగుతుంది. ఇలాంటి వాటాలను జారీ చేసినపుడు సదరు విషయాన్ని ఆస్తి అప్పుల పట్టీలో స్పష్టముగా పేర్కొనాలి. నగదును జారీ చేసిన వాటాలతో ఈ వాటాలను కలిపి చూపకూడదు. ఈ వాటాలను కూడా సమమూల్యానికి, ప్రీమియంకు లేదా డిస్కౌంటుకు జారీ చేయవచ్చును.

కంపెనీ అవసరమైనపుడు ఆస్తులను అరువుపై కొని నగదు చెల్లింపుకు బదులుగా ఋణదాతలను వాటాలను జారీ చేసినపుడు

**నమూనా చిట్టావద్దులు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | అరువుపై ఆస్తులను కొనుగోలు చేసినపుడు | | | | |
| | వివిధ ఆస్తుల ఖాతా | Dr | | xxxxx | |
| | To ఋణ దాతల ఖాతా | | | | xxxxx |
| 2. | ఋణదాతలకు బాకీ పరిష్కారము నిమిత్తము | | | | |
| | వాటాలను జారీ చేసినపుడు | | | | |
| | ఋణదాతల ఖాతా | Dr | | xxxxx | |
| | To వాటా మూలధనం ఖాతా | | | | xxxxx |

ఉదా : K.V.R. India Ltd వారు రూ. 7,20,000 ఆస్తులను గాయత్రి & కో వారి నుండి కొనుగోలు చేసినారు. కొనుగోలు ప్రతిఫలంగా రూ. 10 విలువగల వాటాలను పూర్తి చెల్లింపు చెల్లించినదిగా జారీ చేసింది. క్రింది సందర్భములలో చిట్టాపద్దులు వ్రాయుము.

ఎ) వాటాలను ముద్రిత మూల్యమునకు జారీ చేసినపుడు

బి) 10% డిస్కౌంటును జారీ చేసినపుడు

సి) 20% ప్రీమియంకు జారీ చేసినపుడు

**జవాబు :**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | ఆస్తుల ఖాతా | Dr | 7,20,000 | |
| | To గాయత్రి & కో ఖాతా | | | 7,20,000 |
| | (ఆస్తులను 6 రూ.పై కొనుగోలు చేసినందున) | | | |
| ఎ) | గాయత్రి & కో ఖాతా | Dr | 7,20,000 | |
| | To వాటా మూలధనం ఖాతా | | | 7,20,000 |
| | (రూ. 10% వాటాలను సమమూలోనికి జారీ చేసినందున) | | | |
| బి) | గాయత్రి & కో ఖాతా | Dr | 7,20,000 | |
| | వాటాల జారీపై డిస్కౌంటు ఖాతా | Dr | 80,000 | |
| | To వాటా మూలధనం ఖాతా | | | 8,00,000 |
| | (రూ. 10% వాటాలను 10% డిస్కౌంటును 80,000 | | | |
| | వాటాలను జారీ చేసినందున) | | | |
| సి) | గాయత్రి & కో ఖాతా | Dr | 7,20,000 | |
| | To వాటా మూలధనం ఖాతా | | | 6,00,000 |
| | To వాటాల జారీపై ప్రీమియం ఖాతా | | | 1,20,000 |
| | (రూ. 10% విలువ గల 60,000 వాటాలను 20% ప్రీమియంతో జారీ చేసినందున) | | | |

## 12.7.2 వాటాలను ప్రొరేటా పద్ధతిలో కేటాయించడము (Allotment of Shares on Pro-rata system)

ఒక్కొక్క పర్యాయం కంపెనీ జారీ చేసిన వాటాలకంటే ఎక్కువ వాటాలు కావాలని ధరఖాస్తులు రావచ్చును. ఆ విధంగా జారీ చేసిన వాటాలకంటే ఎక్కువ వాటాలు కావాలని రావడాన్ని "హెచ్చుచందా (Over Subscription) అందురు. కంపెనీ డైరెక్టర్లు ఎక్కువగా వచ్చిన వాటా ధరఖాస్తులను ఏకారణము చూపకుండా తిరస్కరించవచ్చును. లేదా ప్రొరేటా (Pro-rata) పద్ధతిలో కేటాయించవచ్చును. ధరఖాస్తు దారులు కోరిన వాటాలను, జారీచేసిన వాటాలను నిష్పత్తి కనుగొని ఆనిష్పత్తిలోనే వాటాలను కేటాయింపు చేసినట్లైతే అలాంటి కేటాయింపును " ప్రొరేటా పద్ధతిలో కేటాయింపు" అందురు. ఏధరఖాస్తుదారునికి వాటాలను కేటాయించడము జరుగలేదో ఆధరఖాస్తు దారులను తిరిగి వారి ధరఖాస్తు సొమ్మును వాపసు చేయడం జరుగుతుంది. కొన్ని సందర్భములలో ధరఖాస్తుదారుడు కోరిన అన్ని వాటాలను కాకుండా, కొన్ని వాటాలను మాత్రమే అతనికి కేటాయించినపుడు మిగిలిన అతని ధరఖాస్తు సొమ్మును అతని పేరిట కేటాయింపు ఖాతాను మళ్ళించుతారు.

**నమూనా చిట్టా పద్దులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | ధరఖాస్తు సొమ్ము వసూలు అయినపుడు | | | |
| | బ్యాంకు ఖాతా | Dr | xxxxx | |
| | To వాటా ధరఖాస్తు ఖాతా | | | xxxxx |
| 2. | తిరస్కరించిన వాటా ధరఖాస్తుల మొత్తాన్ని వాటా దారులకు తిప్పి పంపినపుడు | | | |
| | వాటా ధరఖాస్తు ఖాతా | Dr | xxxxx | |
| | To బ్యాంకు ఖాతా | | | xxxxx |
| 3. | ధరఖాస్తు ఖాతాలోని మిగులు సొమ్మును కేటాయింపు ఖాతాకు మళ్ళించినపుడు | | | |
| | వాటా ధరఖాస్తు ఖాతా | Dr | xxxxx | |
| | To వాటా కేటాయింపు ఖాతా | | | xxxxx |

ఉదా :- జీవన్ ప్రకాష్ కంపెనీ లిమిటెడ్ రూ. 10 ల 1,00,000 ఈక్విటి వాటాలతో స్థాపించబడినది. 80,000 వాటాలను వాటా 1కి ధరఖాస్తుతో రూ. 2 కేటాయింపుపై రూ.3 మిగిలిన సొమ్మును రెండు వాయిదాలలో వాయిదా 1కి రూ.2.50ల చొప్పున చెల్లించేటట్లుగా జారీ చేసినారు. కంపెనీకి 1,00,000లకు ధరఖాస్తులు వచ్చినాయి. అధికముగా వసూలు అయిన సొమ్ములో రూ. 20,000 లను ధరఖాస్తు దారులను త్రిప్పిపంపారు, మిగిలిన సొమ్మును కేటాయింపు ఖాతాను సర్దుబాటు చేసినారు. రామన్ తన 1000 వాటాల మీద తుది పిలుపు చెల్లించలేదు. కంపెనీ వారు అతని వాటాలను జప్తు చేసి, 500 వాటాలను తిరిగి రూ. 4,000 లను జారీ చేసినారు. చిట్టాపద్దులు వ్రాయండి.

**జవాబు :**

**చిట్టాపద్దులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | బ్యాంకు ఖాతా | Dr | 2,00,000 | |
| | To వాటా ధరఖాస్తు ఖాతా | | | 2,00,000 |
| | (వాటా 1కి రూ.2 చొప్పున 1,00,000 వాటాలపై ధరఖాస్తు సొమ్ము వచ్చినందున) | | | |
| 2. | వాటా ధరఖాస్తు ఖాతా | Dr | 20,000 | |
| | To బ్యాంకు ఖాతా | | | 20,000 |
| | (తిరస్కరించిన ధరఖాస్తు మొత్తాన్ని త్రిప్పి పంపినందున) | | | |

| | | | | |
|---|---|---|---|---|
| 3. | వాటా ధరఖాస్తు ఖాతా | Dr | 1,80,000 | |
| | To వాటా మూలధనం ఖాతా | | | 1,60,000 |
| | To వాటా కేటాయింపు ఖాతా | | | 20,000 |
| | (80,000 వాటాలపై వాటా 1కి ధరఖాస్తు సొమ్ము రూ.2/- లకు మూలధనం ఖాతాను మిగిలిన రూ.20,000 కేటాయింపు ఖాతాను మళ్ళించినందున) | | | |
| 4. | వాటా కేటాయింపు ఖాతా | Dr | 2,40,000 | |
| | To వాటా మూలధనం ఖాతా | | | |
| | (80,000 వాటాలపై వాటా 1కి రూ.3 కేటాయింపు మొత్తం రావలసినందున) | | | |
| 5. | బ్యాంకు ఖాతా | Dr | 2,20,000 | |
| | To వాటా కేటాయింపు ఖాతా | | | 2,20,000 |
| | (కేటాయింపు సొమ్మువసూలు అయినందున) | | | |
| 6. | వాటా మొదటి పిలుపు ఖాతా | Dr | 2,00,000 | |
| | To వాటా మూల ధనం ఖాతా | | | 2,00,000 |
| | (80,000 వాటాలపై రూ. 2.50 చొప్పున సొమ్ము రావలసినందున) | | | |
| 7. | బ్యాంకు ఖాతా | Dr | 2,00,000 | |
| | To వాటా మొదటి పిలుపు ఖాతా | | | 2,00,000 |
| | (మొదటి పిలుపు సొమ్మువసూలైనందున) | | | |
| 8. | వాటా తుది పిలుపు ఖాతా | Dr | 2,00,000 | |
| | To వాటా మూలధనం ఖాతా | | | 2,00,000 |
| | (80,000 వాటాలపై రూ. 2.50 చొప్పున తుది పిలుపు చెల్లింపు కోరినందున) | | | |
| 9. | బ్యాంకు ఖాతా | Dr | 1,97,500 | |
| | To వాటా తుది పిలుపు ఖాతా | | | 1,97,500 |
| | (79 వాటాలపై తుది పిలుపు మొత్తం వచ్చినందున) | | | |
| 10. | వాటా మూలధనం ఖాతా | Dr | 10,000 | |
| | To వాటాల జప్తు ఖాతా | | | 7,500 |
| | To వాటా తుది పిలుపు ఖాతా | | | 25,000 |
| | (తుది పిలుపు బకాయి ఉన్న 10,000 వాటాల జప్తు చేసినందున) | | | |
| 11. | వాటా జప్తు ఖాతా | Dr | 1,000 | |
| | బ్యాంకు ఖాతా | Dr | 4,000 | |
| | To వాటా మూలధనం ఖాతా | | | 5,000 |
| | (జప్తు చేసిన వాటాలలో 500 వాటాలను రూ. 4,000లను జారీ చేసినందున) | | | |
| 12. | వాటాల జప్తు ఖాతా | Dr | 2,750 | |
| | To మూలధన రిజర్వు ఖాతా | | | 2,750 |
| | (జారీ చేసిన 500 వాటాల సంబంధించి జప్తు ఖాతాలో ఉన్న నిల్వను మూలధన రిజర్వు ఖాతాకు మళ్ళించినందున) | | | |

## 12.8 ప్రశ్నలు :

1. కంపెనీ అనగా నేమి? కంపెనీ లక్షణాలను వివరించండి.
2. వాటా అనగానేమి? వివిధ రకాలైన వాటాలను విశదీకరించుము?
3. వాటాల జప్తు అనగానేమి? జప్తు చేసిన వాటాలను తిరిగి జారీ చేయునపుడు పాటించవలసిన వివిధ అంశములను వివరింపుము.
4. వాటాల జారీపై డిస్కౌంటు మరియు వాటా జారీపై ప్రీమియంలను విశదీకరించుము.
5. వాటాల కేటాయింపులో పిలుపు బకాయిలు మరియు ముందు వచ్చిన పిలుపులు ఏర్పడినపుడు అవసరమైన చిట్టా పద్దులను వ్రాయుము.
6. వాటాల జప్తుకు కారణాలు, లక్షణాలు తెలుపండి.

## 12.9 అభ్యాసములు :

1. చెన్నై ఆయిల్స్ లిమిటెడ్ వారు 1,00,000 ఈక్విటి వాటాలను వాటా 1కి రూ.10 చొప్పున జారీ చేసింది. సొమ్మును క్రింది విధంగా చెల్లించమని కోరింది.

   ధరఖాస్తు పై రూ. 2.50 లు.
   కేటాయింపు పై రూ. 3.00 లు.
   మొదటి పిలుపు పై రూ. 2.50 లు.
   రెండవ పిలుపు పై రూ. 2.00 లు.

   1,00,000 వాటాలకు ధరఖాస్తులు స్వీకరించి వాటాలను కేటాయించడమైనది. అన్ని వాటాలపై సొమ్ము పూర్తి వసూలు అయినది. కంపెనీ పుస్తకాలలో పద్దులు వ్రాసి, ఆస్తి అప్పుల పట్టాని చూపండి.

2. కర్నూల్ మైనింగ్ కంపెనీ వారు 60,000 ఈక్విటి వాటాలను రూ. 10 విలువగల వాటిని ఒక్కొక్క వాటాకు రూ. 4 లు ప్రీమియంతో జారీ చేసినది. మూల్యమును క్రింది విధంగా చెల్లించవలయును.

   ధరఖాస్తుపై రూ. 2 లు.
   కేటాయింపు పై రూ. 7 లు. (ప్రీమియంతో సహా)
   మొదటి పిలుపుపై రూ. 2లు.
   తుది పిలుపు పై రూ. 3 లు.
   అన్నీ వాటాలు చందా అయినాయి, పూర్తి మొత్తం వసూలు అయినది. చిట్టాపద్దులు వ్రాసి ఆస్తి అప్పుల పట్టీని చూపుము.

3. తనూజ లిమిటెడ్ వారు 40,000 ఈక్విటి వాటాలను వాటా 1కి రూ. 20% విలువగల వాటిని 5% డిస్కౌంటును జారీ చేసి, క్రింది విధంగా చెల్లింపు కోరినది.

   ధరఖాస్తు పై రూ. 5 లు.

   కేటాయింపు పై రూ. 7.00 లు (డిస్కౌంటును అనుమతి)

   మొదటి, తుది పిలుపుపై రూ. 7.00 లు.

   అన్ని వాటాలను ధరఖాస్తులు స్వీకరించి, పూర్తి సొమ్మును వసూలు చేసింది. చిట్టాపద్దులు వ్రాసి, ఆస్తి అప్పుల పట్టి చూపుము.

4. కావేరి లిమిటెడ్ వారు 10,00,000 ఈక్విటి వాటాలను రూ. 10 విలువగలవాటితో అధికృతమైయున్నది. ఇందులో 8,00,000 వాటాలను జారీ చేసింది. వాటాలపై చెల్లించవలసిన మొత్తాలు దిగువ విధంగా ఉన్నాయి.

   ధరఖాస్తు పై రూ. 3.00 లు
   కేటాయింపు పై రూ. 5.00 (ప్రీమియంతో)

మొదటి పిలుపు పై రూ. 2.00

రెండవ పిలుపుపై రూ. 2.00

మొత్తం 12,00,000 వాటాలను ధరఖాస్తులు రాగా క్రింది విధంగా కేటాయింపు జరిగినది.

| | |
|---|---|
| ఎ) 5,00,000 వాటాలను ధరఖాస్తు చేసిన వారికి కేటాయించిన వాటాలు | 5,00,000 |
| బి) 3,20,000 వాటాలను ధరఖాస్తు చేసిన వారికి కేటాయించిన వాటాలు | 2,00,000 |
| సి) 2,40,000 వాటాలను ధరఖాస్తు చేసిన వారికి కేటాయించిన వాటాలు | 80,000 |
| డి) 1,00,000 వాటాలను ధరఖాస్తు చేసిన వారికి కేటాయించిన వాటాలు | 20,000 |

ఇ) 40,000 వాటాలను ధరఖాస్తు చేసిన వారికి కేటాయింపు జరుగ లేదు.

ధరఖాస్తుతో అదనముగా వచ్చిన సొమ్ము మిగతా వాయిదాలను సర్దుబాటు చేయబడినది. అన్ని పిలుపులమీద సొమ్ము వసూలు అయినది. పై వ్యవహారములకు చిట్టాపద్దులు వ్రాసి, ఆస్తి అప్పుల వాటాని చూపుము.

5. సన్‌రైజ్ యాడ్స్ లిమిటెడ్ వారు 40,000 ఈక్విటి వాటాలను ఒక్కొక్కటి రూ. 20 వంతున క్రింది విధంగా జారీ చేసినది.

ధరఖాస్తుపై రూ. 2.00లు

కేటాయింపు పై రూ. 4.00

మొదటి పిలుపుపై రూ.6.00లు

చివరి పిలుపుపై రూ. 8.00 లు

అన్ని పిలుపులపై సొమ్మురాగా 250 వాటాలున్న × మొదటి మరియు చివరి పిలుపు మీద, 600 వాటాలున్న Y చివరి పిలుపు మీద సొమ్మును చెల్లించలేక పోయెను. వీటిని జప్తు చేయడమైనది.

X,Y వాటాల జప్తుకు సంబంధించిన పద్దులు వ్రాయండి.

6. కాకతీయ ఇంజనీర్, కంపెనీ లిమిటెడ్ వారు రూ. 10 విలువగల 2,000 వాటాలను వాటా ఒక్కింటికి రూ. 2ల ప్రీమియంతో జారీ చేసినారు. సొమ్ము క్రింది విధంగా చెల్లించాలి.

ధరఖాస్తుతో రూ. 2.00

కేటాయింపు పై రూ 5.00 (ప్రీమియంతో)

మొదటి పిలుపు రూ. 3.00

తుది పిలుపు రూ. 2.00

3,000 వాటాలకై దరఖాస్తులు వచ్చినాయి. 2400 వాటాలు ధరఖాస్తు చేసిన వారికి వాటాల న్నింటిని ప్రొరేటా పద్ధతిలో కేటాయింపు జరిగింది. శ్రీనుకు 40 వాటాలను కేటాయిస్తే, అతను కేటాయింపు సొమ్ము చెల్లించలేదు. అతని వాటాలను మొదటి పిలుపు తరువాత జప్తు చేసినారు. వేణుకు 60 వాటాలు కేటాయిస్తే అతడు రెండు పిలుపులు చెల్లించలేదు. రెండవ పిలుపు తరువాత అతని వాటాలను జప్తు చేసినారు. వాటిలో 80 వాటాలను గురుమూర్తి అనువానికి రూ. 9 చొప్పున తిరిగి జారీ చేసినారు. వీటితో శ్రీను వాటాలు అన్నీ ఉన్నాయి.

అవసరమైన చిట్టా పద్దులు వ్రాయుము.

7. ఒక కంపెనీ వారు రూ. 10 విలువగల 1,00,000 వాటాలను వాటా 1కి రూ.11 చొప్పున జారీ చేసినారు. ధరఖాస్తుపై రూ.5లు, కేటాయింపుపై రూ. 3.50 లు (ప్రీమియంతో) మిగిలినది పిలుపుల మీద చెల్లించమని కోరినారు. 1,50,000 వాటాలను ధరఖాస్తులు రాగా 25,000 వాటాల ధరఖాస్తులను తిరస్కరించి సొమ్ము తిప్పిపంపినారు. మిగతా ధరఖాస్తుదారులను ప్రొరేటాగా వాటాలను కేటాయించినారు. అధికంగా వచ్చిన సొమ్మును కేటాయింపును సర్దుబాటు చేసినారు. చంద్రస్వామి తనకు కేటాయించిన 300 వాటాల మీద కేటాయింపు సొమ్ము చెల్లించలేదు. అతని వాటాలను జప్తు చేసి వాటా 1కి రూ. 8.50 వంతున తిరిగి జాకబ్‌కు జారీ చేసినారు. కంపెనీ పుస్తకాలలో పద్దులు వ్రాయుము.

Chapter - 13

పాఠం: 13

# కంపెనీ ఖాతాలు - డిబెంచర్లు

లక్ష్యాలు:

ఈ పాఠం చదువుట వలన మీరు

1. డిబెంచరు అంటే ఏమిటి ? అవి ఎన్ని రకాలు ?
2. డిబెంచర్లను జారీ చేసే వివిధ రకాలు - వాటి గణక పద్ధతులు ఏమిటి ?
3. డిబెంచర్లను వాటాలలోకి మార్చే విధానం ఏమిటి ?

ఇత్యాది అంశాల గురించి వివరాలతో తెలిసికొనగలరు.

13.1. పరిచయం

13.2. వివిధ రకాల డిబెంచర్లు

13.3.1 డిబెంచర్ల జారీ

13.3.2 డిబెంచర్ల మొత్తమును వాయిదాలలో వసూలు చేయుట

13.3.3 డిబెంచర్ల మొత్తమును ఒకే పర్యాయం వసూలు చేయుట

13.4.1 డిబెంచర్లను ప్రీమియంతో జారీ చేయుట

13.4.2 డిబెంచర్లను డిస్కౌంటుకు జారీ చేయుట

13.5.1 డిబెంచర్లను సమమూల్యానికి జారీ - సమమూలోనికి విమోచనము

13.5.2 డిబెంచర్లు సమమూలోనికి జారీ - ప్రీమియంకు విమోచన

13.5.3 డిబెంచర్లు డిస్కౌంటుకు జారీ - ప్రీమియంకు విమోచన

13.6. డిబెంచర్ల మీద వడ్డీ

13.7. నగదు చెల్లింపు లేకుండా డిబెంచర్ల జారీ.

13.8. డిబెంచర్లను వాటాలలోనికి మార్చడము.

13.9. ప్రశ్నలు.

13.10 అభ్యాసాలు.

## డిబెంచర్లు (Debentures)

### 13.1 పరిచయం

కంపెనీ తన వ్యాపారకార్యకలాపములను విస్తృత పరచుకోవడానికి, అభివృద్ధి పరచుకోవడానికి మూలధనమును పెంచకుండానే అదనపు నిధులను సమకూర్చుకోవలసిన పరిస్థితులు ఏర్పడవచ్చును. నిర్దిష్ట కాలానికి, నిర్దేశిత వడ్డీ రేటు ప్రకారము తనను అప్పు రూపంలో సొమ్మును సమకూర్చవలసినదిగా బహిరంగ ప్రకటన ద్వారా కంపెనీ ప్రజలను కోరవచ్చును. కంపెనీ కోరే

ఇలాంటి అప్పునే డిబెంచరు అప్పు అందురు. సూక్ష్మంగా చెప్పాలంటే, ప్రజల నుండి కంపెనీ వారు స్వీకరించిన దీర్ఘకాలక ఋణమే డిబెంచరు.

కంపెనీ తీసుకున్న దీర్ఘకాలిక ఋణాన్ని అంగీకరిస్తూ కంపెనీ అధికార ముద్ర వేసి ఋణ దాతలను జారీ చేసే పత్రాన్ని డిబెంచరు లేదా ఋణ పత్రము అందురు.

**నిర్వచనము :**

"దీర్ఘ కాలిక ప్రాతిపదికపై అప్పులను స్వీకరించి, ఆ అప్పులను అంగీకరిస్తూ, అధికారముద్రవేసి కంపెనీ ఇచ్చిన రాత పూర్వక పత్రమే డిబెంచరు" అని నిర్వచించవచ్చును. డిబెంచరు ద్వారా ఋణాన్ని సమకూర్చిన వారిని డిబెంచరు దారు అంటారు. వీరు కంపెనీకి ఋణదాతలు. కంపెనీ యొక్క లాభనష్టములతో సంబంధం లేకుండా వీరికి స్థిరశాతంలో వడ్డీ లభించుతుంది. సాధారణంగా 6 నెలల కొక పర్యాయం వడ్డీ చెల్లించబడుతుంది. డిబెంచర్ల అసలు మొత్తాన్ని కంపెనీల చట్టం, 1956 ప్రకారము జారీ చేసిన తేది నుండి 10 సంవత్సరముల లోపుగాని నిర్దిష్ట గడువు తేదిగాని ఏది తక్కువైతే అపుడు తిరిగి చెల్లించడం జరుగుతుంది.

## 13.2 వివిధ రకాల డిబెంచర్లు

1. **సాధారణ డిబెంచర్లు (Simple Debenture) :** కంపెనీ ఆస్తుల మీద ఏవిధమైన హామీ లేకుండా జారీచేసే ఋణ పత్రాలను సాధారణ ఋణ పత్రాలు అంటారు.

2. **తాకట్టు డిబెంచర్లు (Mortgage Debentures) :** కంపెనీ తమ ఆస్తులను తాకట్టు పెట్టు డిబెంచర్లను జారీ చేస్తే అలాంటి డిబెంచర్లను తాకట్టు డిబెంచర్లు అందురు.

3. **స్థిరమైన డిబెంచర్లు (Fixed Debentures) :** కంపెనీ తన స్థిరాస్తులను తాకట్టు పెట్టి డిబెంచర్లను జారీచేస్తే వాటిని స్థిరమైన డిబెంచర్లు అందురు.

4. **ఫ్లోటింగ్ డిబెంచర్లు (Floating Debentures) :** కంపెనీ తన చరాస్తులను తాకట్టు పెట్టి ఋణపత్రాలను జారీచేస్తే ఆ డిబెంచర్ల ఫ్లోటింగ్ డిబెంచర్లు అందురు.

5. **విమోచనీయ డిబెంచర్లు (Redeemable Debentures) :** నిర్ణీత కాలం దాటిన తరువాత తిరిగి చెల్లింపు జరిపే ఋణ పత్రాలను విమోచనీయ డిబెంచర్లు అందురు.

6. **అవిమోచనీయ డిబెంచర్లు (Irredeemable Debentures) :** కంపెనీ రద్దయితే తప్ప తిరిగి చెల్లింపు చేయలేని డిబెంచర్లను అవిమోచనీయ డిబెంచర్లు అందురు. కంపెనీ రద్దయినపుడు మాత్రమే వీటిపై సొమ్ము చెల్లించాలి.

7. **నమోదు చేసిన డిబెంచర్లు (Registered Debentures) :** ఈ డిబెంచర్లును జారీ చేయునపుడు కంపెనీ యొక్క పుస్తకాలలో నమోదు చేయుదురు. డిబెంచరుదారు పేరు మరియు చిరునామా వ్రాయుదురు. వీటి బదిలీ విధిగా కంపెనీ దృష్టికి రావలయును.

8. **బేరర్ డిబెంచర్లు (Bearer Debentures) :** ఈ డిబెంచర్లు ఎవరి వద్ద ఉంటే వారే హక్కుదారుగా భావించి వారికి అసలు మొత్తంగాని వడ్డీ మొత్తంగాని చెల్లించబడుతుంది. వీటిని స్వేచ్ఛగా బదిలీ చేయవచ్చును.

9. **మారక యోగ్యమైన డిబెంచర్లు (Convertible Debentures) :** సందర్భము వచ్చినపుడు వాటాలుగా మార్చుకునే వీలున్న డిబెంచర్లను మారకయోగ్యమైన డిబెంచర్లు అందురు.

## 13.3.1 డిబెంచర్ల జారీ (Issue of Debentures)

డిబెంచర్లను ప్రజలకు అమ్మజూపడమే డిబెంచర్ల జారీ. అంటే డిబెంచర్ల జారీ ద్వారా కంపెనీకి అవసరమైన దీర్ఘ కాలక ఋణాలను

సేకరించడం జరుగుతుంది.

**డిబెంచర్లను క్రింది విధముగా జారీ చేయవచ్చును.**

(ఎ) డిబెంచర్లను సమమూల్యానికి జారీ చేయడము.

(బి) డిబెంచర్లను ప్రీమియంతో జారీ చేయడము.

(సి) డిబెంచర్లను డిస్కౌంటుతో జారీ చేయడము.

(డి) డిబెంచర్లను సమమూల్యానికి జారీ చేసి ప్రీమియంతో విమోచనము చేయడము.

(ఇ) డిబెంచర్లను డిస్కౌంటుతో జారీ చేసి ప్రీమియంతో విమోచనము చేయడము.

**13.3.2 డిబెంచర్ల మొత్తమును వాయిదాలలో వసూలు చేయుట**

కంపెనీ వారు వాటాలవలెనే డిబెంచర్ల పైనకూడా రావలసిన మొత్తాన్ని ఒకే దఫా చెల్లించమని కోరవచ్చు లేదా ధరఖాస్తుపై కొంత, కేటాయింపు పై కొంత, మరియు పిలుపులుగా మిగిలిన మొత్తాన్ని చెల్లించమని కోరవచ్చును.

డిబెంచర్ల సొమ్మును అవసరాలకు అనుగుణంగా దఫ దఫాలుగా చెల్లించమని కోరినపుడు వ్రాసే పద్దులు క్రింది విధంగా ఉంటాయి.

**డిబెంచర్లను సమమూలోనికి జారీ చేయడము**

**నమూనా చిట్టా పద్దులు**

1. కంపెనీకి డిబెంచరు ధరఖాస్తుతో పాటు డిబెంచరు సొమ్ము వచ్చినపుడు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | xxxxx | |
| To డిబెంచరు ధరఖాస్తు ఖాతా | | | xxxxx |

2. ధరఖాస్తు ఖాతాను డిబెంచర్ల ఖాతాకు మళ్ళించుటను

| | | | |
|---|---|---|---|
| డిబెంచరు ధరఖాస్తు ఖాతా | Dr | xxxxx | |
| To డిబెంచర్ల ఖాతా | | | xxxxx |

3. డిబెంచర్ల పై కేటాయింపు సొమ్ము చెల్లించమని కోరినపుడు

| | | | |
|---|---|---|---|
| డిబెంచర్ల కేటాయింపు ఖాతా | Dr | xxxxx | |
| To డిబెంచర్ల ఖాతా | | | xxxxx |

4. కేటాయింపు సొమ్ము వసూలైనపుడు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | xxxxx | |
| To డిబెంచర్ల కేటాయింపు ఖాతా | | | xxxxx |

5. డిబెంచర్ల పై మొదటి పిలుపు చెల్లించమని కోరినపుడు

| | | | |
|---|---|---|---|
| డిబెంచర్ల మొదటి పిలుపు ఖాతా | Dr | xxxxx | |

| | | | |
|---|---|---|---|
| To డిబెంచర్ల ఖాతా | | | xxxxx |

6. మొదటి పిలుపు మొత్తం వసూలైనపుడు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | xxxxx | |
| To డిబెంచర్ల మొదటి పిలుపు ఖాతా | | | xxxxx |

7. డిబెంచర్ల పై తుది పిలుపు సొమ్ము చెల్లించమని కోరినపుడు

| | | | |
|---|---|---|---|
| డిబెంచర్ల తుది పిలుపు ఖాతా | Dr | xxxxx | |
| To డిబెంచర్ల ఖాతా | | | xxxxx |

8. తుది పిలుపు సొమ్ము వసూలైనపుడు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | xxxxx | |
| To డిబెంచర్ల తుది పిలుపు ఖాతా | | | xxxxx |

### 13.3.3 డిబెంచరు మొత్తం ఒకే పర్యాయము వసూలు చేయడం

1. డిబెంచరుదారుల నుండి పూర్తి మొత్తం వసూలు అయినపుడు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | xxxxx | |
| To డిబెంచరుదారుల ఖాతా | | | xxxxx |

2. డిబెంచరుదారులకు డిబెంచర్లను జారీ చేసినపుడు

| | | | |
|---|---|---|---|
| డిబెంచరు దారుల ఖాతా | Dr | xxxxx | |
| To డిబెంచర్ల ఖాతా | | | xxxxx |

ఉదా : గోవా కంపెనీ లిమిటెడ్ రూ. 100 విలువ గల 10% 10,000 డిబెంచర్లను దిగువ విధంగా డిబెంచరు సొమ్ము చెల్లించమని అన్ని డిబెంచర్లను జారీ చేసింది.

| | |
|---|---|
| ధరఖాస్తుపై | రూ. 20/- |
| కేటాయింపుపై | రూ. 30/- |
| మొదటి పిలుపుపై | రూ. 25/- |
| తుది పిలుపుపై | రూ. 25/- |

అన్ని డిబెంచర్లు చందా అయినాయి. సొమ్మంతా వసూలు అయింది. చిట్టా పద్దులు, జీతాలు మరియు ఆస్తి అప్పు పట్టి చూపండి.

**జవాబు :**

**గోవా కంపెనీలిమిటెడ్ పుస్తకాలలో చిట్టా పద్దులు**

| తేది | వివరములు | L.F | Dr. | Cr. |
|---|---|---|---|---|
| 1. | బ్యాంకు ఖాతా | Dr | 2,00,000 | |
| | To డిబెంచర్ల ధరఖాస్తు ఖాతా | | | 2,00,000 |
| | (10,000 డిబెంచర్లపై , డిబెంచరు 1కి రూ.20 ధరఖాస్తు సొమ్ము వసూలైనందున) | | | |
| 2. | డిబెంచరు ధరఖాస్తు ఖాతా | Dr | 2,00,000 | |
| | To డిబెంచర్ల ఖాతా | | | 2,00,000 |
| | (డిబెంచరు ధరఖాస్తు ఖాతాను డిబెంచర్ల ఖాతాకు మళ్ళించినందున) | | | |
| 3. | డిబెంచరు కేటాయింపు ఖాతా | Dr | 3,00,000 | |
| | To డిబెంచర్ల ఖాతా | | | 3,00,000 |
| | (డిబెంచరు 1కి రూ. 30 కేటాయింపు సొమ్ము పిలిచినందున) | | | |
| 4. | బ్యాంకు ఖాతా | Dr | 3,00,000 | |
| | To డిబెంచరు కేటాయింపు ఖాతా | | | 3,00,000 |
| | (కేటాయింపు మొత్తం వచ్చినందున) | | | |
| 5. | డిబెంచరు మొదటి పిలుపు ఖాతా | Dr | 2,50,000 | |
| | To డిబెంచర్ల ఖాతా | | | 2,50,000 |
| | (రూ. 25 చొప్పున 10,000 డిబెంచర్లపై మొదటి పిలుపు కోరినందున) | | | |
| 6. | బ్యాంకు ఖాతా | Dr | 2,50,000 | |
| | To డిబెంచరు మొదటి పిలుపు ఖాతా | | | 2,50,000 |
| | (మొదటి పిలుపు సొమ్ము వచ్చినందున) | | | |
| 7. | డిబెంచరు తుది పిలుపు ఖాతా | Dr | 2,50,000 | |
| | To డిబెంచర్ల ఖాతా | | | 2,50,000 |
| | (డిబెంచరు 1కి రూ. 25 చొప్పున తుదిపిలుపు కోరినందున) | | | |
| 8. | బ్యాంకు ఖాతా | Dr | 2,50,000 | |
| | To డిబెంచరు తుది పిలుపు ఖాతా | | | 2,50,000 |
| | (తుది పిలుపు సొమ్ము వచ్చినందున) | | | |

**బ్యాంకు ఖాతా**

| | | | |
|---|---|---|---|
| To డిబెంచరు ధరఖాస్తు ఖాతా | 2,00,000 | By తెచ్చిన నిల్వ | 10,00,000 |
| To డిబెంచరు కేటాయింపు ఖాతా | 3,00,000 | | |

| | | | |
|---|---|---|---|
| To డిబెంచరు మొదటిపిలుపు ఖాతా | 2,50,000 | | |
| To డిబెంచరు తుది పిలుపు ఖాతా | 2,50,000 | | |
| To తెచ్చిన నిల్వ | 10,00,000 | | |

**డిబెంచర్ల ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 10,00,000 | By డిబెంచర్ల ధరఖాస్తు ఖాతా | 2,00,000 |
| | | By డిబెంచర్ల కేటాయింపు ఖాతా | 3,00,000 |
| | | By డిబెంచర్ల మొదటి పిలుపుఖాతా | 2,50,000 |
| | | By డిబెంచర్ల రెండవ పిలుపు ఖాతా | 2,50,000 |
| | **10,00,000** | | |
| | | By తెచ్చిన నిల్వ | 10,00,000 |

**గోవా కంపెనీ లిమిటెడ్ ఆస్తి అప్పుల పట్టి**

| అప్పులు | మొత్తం | ఆస్తులు | మొత్తం |
|---|---|---|---|
| వాటా మూలధనము | | బ్యాంకులో నగదు | 10,00,000 |
| డిబెంచర్లు | | | |
| 10% 10,000 డిబెంచర్లు రూ. 100/- | | | |
| చొప్పున | 10,00,000 | | |
| | 10,00,000 | | 10,00,000 |

**డిబెంచరు మొత్తాన్ని ఒకే పర్యాయం వసూలు చేయడం**

ఉదా : ఒక కంపెనీ వారు రూ. 2,00,000ల డిబెంచర్ల సొమ్ము సమకూర్చుకోవాలనుకున్నారు. ఇందుకుగాను రూ. 20/- విలువ గల 10,000ల 8% డిబెంచర్లను జారీ చేసి పూర్తి మెత్తము ధరఖాస్తు చెల్లించమని కోరినారు. పూర్తి మొత్తము డిబెంచరు దారులు చెల్లించారు. అవసరమైన పద్దులు వ్రాయండి.

**జవాబు** **చిట్టా పద్దులు**

| Dr | | | Cr |
|---|---|---|---|
| 1. బ్యాంకు ఖాతా | Dr | 2,00,000 | |
| To డిబెంచరుదారుల ఖాతా | | | 2,00,000 |
| (ధరఖాస్తుతో పాటు రూ. 20/- చొప్పున 10,000 డిబెంచర్లపై పూర్తి మొత్తం వచ్చినందున) | | | |

2. 8% డిబెంచర్ల దారుల ఖాతా Dr 2,00,000

To డిబెంచర్ల ఖాతా 2,00,000

(డిబెంచరు దారులకు డిబెంచర్లను జారీ చేసినందున

### 13.4.1 డిబెంచర్లను ప్రీమియంతో జారీ చేయడము

డిబెంచర్లను ముద్రితమూల్యము కన్న అధిక మూల్యమునకు జారీ చేసినట్లైతే దానిని ప్రీమియంకు జారీ చేయుట అందురు. డిబెంచర్లను ప్రీమియంకు జారీ చేసినపుడు వసూలు అయిన ప్రీమియంను డిబెంచరు ప్రీమియం అంటారు. ఇలాంటి మొత్తాన్ని డిబెంచరు ప్రీమియం ఖాతాలో జమ వ్రాయాలి. ఇది మూల ధన రాబడి. డిబెంచరు ప్రీమియం ఖాతాను ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపు చూపుతారు.

ఉదా : కీర్తిలాల్ & కో 2,000, 7% రూ. 100 విలువ గల డిబెంచర్లను 5% ప్రీమియంతో జారీ చేయ నిశ్చయించినారు డిబెంచరు మొత్తాన్ని క్రింది విధముగా వసూలు చేయదలచినారు.

ధరఖాస్తు పై 30%

కేటాయింపుపైన 55% (ప్రీమియంతో సహా)

మొదటి పిలుపుపై 20%

**జవాబు :**

**కీర్తి లాల్ & కో పుస్తకాలలో చిట్టాపద్దులు**

| Dr | | | | Cr |
|---|---|---|---|---|
| 1. | బ్యాంకు ఖాతా | Dr | 60,000 | |
| | To డిబెంచరు ధరఖాస్తు ఖాతా | | | 60,000 |
| | (డిబెంచరు 1కి రూ. 30 చొప్పున 2,000 డిబెంచర్లపై దరఖాస్తు సొమ్ము వచ్చినందున) | | | |
| 2. | డిబెంచరు ధరఖాస్తు ఖాతా | Dr | 60,000 | |
| | To డిబెంచర్ల ఖాతా | | | 60,000 |
| | (దరఖాస్తు ఖాతాను డిబెంచర్ల ఖాతాను మళ్ళించినందున) | | | |
| 3. | డిబెంచర్ల కేటాయింపు ఖాతా | Dr | 1,10,000 | |
| | To డిబెంచర్ల ఖాతా | | | 1,00,000 |
| | To డిబెంచర్ల ప్రీమియం ఖాతా | | | 10,000 |
| | (కేటాయింపు సందర్భములో డిబెంచరు 1కి రూ. 5/- ప్రీమియంతో 2,000 డిబెంచర్లపై డిబెంచరు 1కి రూ. 55/- చొప్పున కోరినందున) | | | |
| 4. | బ్యాంకు ఖాతా | Dr | 1,10,000 | |

To డిబెంచరు కేటాయింపు ఖాతా 1,10,000

(కేటాయింపు సొమ్ము వసూలు అయినందున)

5. డిబెంచరు మొదటి తుది పిలుపు ఖాతా Dr 40,000

To డిబెంచర్ల ఖాతా 40,000

(డిబెంచర్లు 1కి రూ. 20 పిలుపు సొమ్ము కోరినందున)

6. బ్యాంకు ఖాతా Dr 40,000

To డిబెంచరు మొదటి తుది పిలుపు ఖాతా 40,000

(పిలుపు సొమ్ము వసూలయినందున)

## 13.4.2 డిబెంచర్లను డిస్కౌంట్‌కు జారీ చేయడము

డిబెంచర్లను ముద్రిత మూల్యము కన్న తక్కువ మొత్తమునకు జారీ చేసినట్లయితే ఇలాంటి జారీని డిస్కౌంట్ తో జారీ అంటారు. డిబెంచర్లను డిస్కౌంటుకు జారీ చేయవచ్చును. డిస్కౌంటుకు జారీ ద్వారా వచ్చే నష్టము మూలధన నష్టముగా పరిగణించాలి. దీనిని డిబెంచర్ల జారీపై డిస్కౌంటు ఖాతాలో వ్రాస్తారు. ఈ ఖాతాను ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు చూపాలి.

ఉదా : ఒక కంపెనీ రూ. 100/-ల, 5,000 , 6% డిబెంచర్లను 5% డిస్కౌంటుకు జారీ చేయగా పూర్తిగా చందా అయినాయి. సొమ్ము వసూలు అయింది. చిట్టా పద్దు వ్రాయండి.

జవాబు :బ్యాంకు ఖాతా Dr 4,75,000

డిబెంచర్ల జారీపై డిస్కౌంట్ ఖాతా Dr 25,000

To డిబెంచర్ల ఖాతా 5,00,000

(రూ. 100ల 5,000 డిబెంచర్లను 5% డిస్కౌంటుకు జారీ చేసినందున)

## 13.5.1 సమమూలోనికి జారీ చేసిన డిబెంచర్లను గడువు తేదీన సమమూలోనికి విమోచనము చేయడం

**ఈ సందర్భములో క్రింది పద్దు వ్రాయవలెను.**

(ఎ)డిబెంచర్ల ఖాతా నిల్వను డిబెంచరు దారుల ఖాతాను మళ్ళించుటను

డిబెంచర్ల ఖాతా Dr xxxxx

To డిబెంచరు దారుల ఖాతా xxxxx

(బి) డిబెంచరుదారులను సొమ్ము చెల్లించినపుడు

డిబెంచరు దారుల ఖాతా Dr xxxxx

To బ్యాంకు ఖాతా xxxxx

ఉదా : A లిమిటెడ్ ఒక్కొక్కటి రూ. 100/-ల 8% డిబెంచర్లను సమమూలోనికి జారీ చేసింది. 500 డిబెంచర్లను సమమూలోనికి విమోచనము చేయడమైనది. చిట్టా పద్దులు వ్రాయండి.

| | | | |
|---|---|---|---|
| 1. 8% డిబెంచర్ల ఖాతా | Dr | 50,000 | |
| To డిబెంచరుదారుల ఖాతా | | | 50,000 |
| (500 డిబెంచర్లను డిబెంచరుదారుల ఖాతాకు మళ్ళించినందున) | | | |
| 2. డిబెంచరు దారుల ఖాతా | Dr | 50,000 | |
| To బ్యాంకు ఖాతా | | | 50,000 |
| (500 డిబెంచర్లను సమమూలోనికి విమోచనములై సొమ్ము చెల్లించినందున) | | | |

**13.5.2 డిబెంచర్లను సమమూలోనికి జారీ చేసి ప్రీమియంను విమోచనము చేయడము.**

**ఈ సందర్భములో క్రింది పద్దులు వ్రాయవలెను.**

**డిబెంచర్లను జారీ చేసినపుడు**

| | | | |
|---|---|---|---|
| 1. బ్యాంకు ఖాతా | Dr | xxxxx | |
| డిబెంచర్ల జారీపై నష్టం ఖాతా | Dr | xxxxx | |
| To డిబెంచర్ల ఖాతా | | | xxxxx |
| To డిబెంచర్ల విమోచన ప్రీమియం ఖాతా | | | xxxxx |

**డిబెంచర్లను విమోచనము చేసినపుడు**

| | | | |
|---|---|---|---|
| 1. డిబెంచర్ల ఖాతా | Dr | xxxxx | |
| డిబెంచర్ల విమోచన ప్రీమియం ఖాతా | Dr | xxxxx | |
| To డిబెంచరు దారుల ఖాతా | | | xxxxx |
| 2. డిబెంచరుదారులను సొమ్ము చెల్లించినపుడు | | | |
| డిబెంచరు దారుల ఖాతా | Dr | xxxxx | |
| To బ్యాంకు ఖాతా | | | xxxxx |
| (పిలుపు సొమ్ము వసూలయినందున) | | | |

ఉదా : x లిమిటెడ్ ఒక్కొక్కటి రూ.1,000/-ల 10% 1,000 డిబెంచర్లను జారీ చేసినారు. వీటిని 5 సంవత్సరముల తరువాత 5% ప్రీమియంతో విమోచనము చేయు షరతుపై జారీ చేయడమైనది. జారీ మరియు విమోచనమునకు పద్దులు వ్రాయుము.

**జవాబు**

| | | | |
|---|---|---|---|
| 1. బ్యాంకు ఖాతా | Dr | 10,00,000 | |
| డిబెంచర్ల జారీ పై నష్టం ఖాతా | Dr | 50,000 | |
| To డిబెంచర్ల ఖాతా | | | 10,00,000 |

| | | | |
|---|---|---|---|
| To డిబెంచర్ల వియోచన ప్రీమియం ఖాతా | | | 50,000 |

(5% ప్రీమియంతో విమోచనము చేయు షరతుపై డిబెంచర్లను జారీ చేసినందున)

**విమోచనమునకు పద్దులు**

| | | | |
|---|---|---|---|
| **2.** డిబెంచర్ల ఖాతా | Dr | 10,00,000 | |
| డిబెంచర్ల విమోచన ప్రీమియం ఖాతా | Dr | 50,000 | |
| To డిబెంచరు దారుల ఖాతా | | | 10,50,000 |
| (డిబెంచర్లను, విమోచన ప్రీమియం ఖాతాలను డిబెంచరు దారుల ఖాతాకు మళ్ళించినందున) | | | |
| 3. డిబెంచరుదారుల ఖాతా | Dr | 10,50,000 | |
| To బ్యాంకు ఖాతా | | | 10,50,000 |

**13.5.3 డిబెంచర్లను, డిస్కౌంట్‌తో జారీ చేసి ప్రీమియంతో విమోచనము చేయడము.**

డిబెంచర్లను సమమూలోనికి జారీ చేసి ప్రీమియంకు విమోచనము చేసినపుడు వ్రాసిన పద్దులనే యిచట వ్రాయవచ్చును.

ఉదా : Y లిమిటెడ్ ఒక్కొక్కటి రూ.100/-ల 7% 1,000 డిబెంచర్లను జారీ చేసినారు. ఆ డిబెంచర్లను 10% డిస్కౌంట్‌ను జారీచేసి 10% ప్రీమియంతో విమోచనము చేయవలసిన సందర్భములో అవసరమైన పద్దులు వ్రాయండి.

**జవాబు**

| | | | |
|---|---|---|---|
| 1. బ్యాంకు ఖాతా | Dr | 90,000 | |
| డిబెంచర్ల జారీపై డిస్కౌంటు ఖాతా | Dr | 20,000 | |
| To డిబెంచర్ల ఖాతా | | | 1,00,000 |
| To డిబెంచర్ల విమోచన ప్రీమియం ఖాతా | | | 10,000 |
| (1,000 డిబెంచర్లను 10% డిస్కౌంటుతో జారీ చేసి 10% ప్రీమియంతో విమోచనం చేయునట్లు జారీ చేసినందున) | | | |
| 2. డిబెంచర్ల ఖాతా | Dr | 10,00,000 | |
| డిబెంచర్ల విమోచన ప్రీమియం ఖాతా | Dr | 10,000 | |
| To డిబెంచరుదారుల ఖాతా | | | 1,10,000 |
| (డిబెంచర్లు, డిబెంచర్ల విమోచన ప్రీమియం ఖాతాలను డిబెంచరుదారులకు మళ్ళించినందున) | | | |
| 3. డిబెంచరుదారుల ఖాతా | Dr | 1,10,000 | |
| To బ్యాంకు ఖాతా | | | 1,10,000 |

(డిబెంచరుదారులకు సొమ్ము చెల్లించినందున)

ఉదా : క్రింది వ్యవహారములను డిబెంచర్లను జారీ చేయునపుడు, విమోచనము చేయునపుడు చిట్టా పద్దులు వ్రాయండి.

(ఎ) ఒక డిబెంచరును రూ. 95/-లకు జారీ చేసి రూ.100కు విమోచనము చేయుటకు.

(బి) ఒక డిబెంచరును రూ. 95/-లకు జారీ చేసి రూ. 105లకు విమోచనము చేయుటకు.

(సి)ఒక డిబెంచరును రూ. 100/- జారీ చేసి రూ. 105లకు విమోచనము చేయుటకు.

(డి) ఒక డిబెంచరును రూ. 105/- జారీ చేసి రూ. 100లకు విమోచనము చేయుటకు

డిబెంచరు యొక్క ముద్రిత మూల్యము రూ.100/-

**జవాబు** :

(ఎ)జారీ చేయునపుడు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | 95 | |
| డిబెంచరు జారీపై డిస్కౌంటు ఖాతా | Dr | 5 | |
| To డిబెంచర్ల ఖాతా | | | 100 |
| (రూ. 100 డిబెంచరుకు రూ. 5 డిస్కౌంటుతో జారీ చేసినందున) | | | |
| విమోచనము చేయునపుడు | | | |
| డిబెంచర్ల ఖాతా | Dr | 100 | |
| To బ్యాంకు ఖాతా | | | 100 |
| (సమమూలోనికి విమోచనము చేయుట) | | | |

(బి) జారీ చేయుటకు

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | 95 | |
| డిబెంచర్ల జారీపై నష్టం ఖాతా | Dr | 10 | |
| To డిబెంచర్ల ఖాతా | | | 100 |
| To డిబెంచర్ల విమోచన ప్రీమియం ఖాతా | | | 5 |
| (రూ. 100 డిబెంచరుకు 5% డిస్కౌంటుకు జారీచేసి 5% ప్రీమియంతో విమోచనము చేయాల్సినందున) | | | |
| విమోచనము చేయునపుడు | | | |
| డిబెంచర్ల ఖాతా | Dr | 100 | |
| డిబెంచర్ల విమోచన ప్రీమియం ఖాతా | Dr | 5 | |

| | | | |
|---|---|---|---|
| To బ్యాంకు ఖాతా | | | 105 |
| (5% ప్రీమియంతో విమోచనము) | | | |
| (సి)జారీ చేయుటకు | | | |
| బ్యాంకు ఖాతా | Dr | 100 | |
| డిబెంచర్ల జారీపై నష్టం ఖాతా | Dr | 5 | |
| To డిబెంచర్ల ఖాతా | | | 100 |
| To డిబెంచర్ల జారీపై ప్రీమియం ఖాతా | | | 5 |
| (రూ. డిబెంచరును సమమూలోనికి జారీచేసి ప్రీమియంతో విమోచనము చేయుటకు) | | | |
| విమోచనము చేయునపుడు | | | |
| డిబెంచర్ల ఖాతా | Dr | 100 | |
| డిబెంచర్ల విమోచన ప్రీమియం ఖాతా | Dr | 5 | |
| To బ్యాంకు ఖాతా | | | 105 |
| (5% ప్రీమియంతో విమోచనము చేసినందున) | | | |
| (డి) | జారీ చేయుటకు | | |
| బ్యాంకు ఖాతా | Dr | 105 | |
| To డిబెంచర్ల ఖాతా | | | 100 |
| To డిబెంచర్ల జారీపై ప్రీమియం ఖాతా | | | 5 |
| (రూ. 100/- డిబెంచరును రూ. 5/- ప్రీమియంతో జారీ చేసినందున) | | | |
| విమోచనము చేయునపుడు | | | |
| డిబెంచర్ల ఖాతా | Dr | 100 | |
| To బ్యాంకు ఖాతా | | | 100 |
| (డిబెంచర్లను విమోచనము సమమూల్యంతో చేసినందున) | | | |

## 13.6 డిబెంచర్ల మీద వడ్డీ

డిబెంచర్ల ద్వారా సేకరించిన మొత్తంపై కంపెనీ వడ్డీని డిబెంచరుదారులకు చెల్లించాల్సి ఉంటుంది. ఈ విధముగా చెల్లించే వడ్డీని లాభనష్టాల ఖాతాకు ఖర్చు వ్రాస్తారు. డిబెంచరుదారులకు వడ్డీని చెల్లించేటపుడు ఆదాయపు పన్నును తగ్గించవలసిన బాధ్యత కంపెనీపై ఉంటుంది.

డిబెంచర్ల పై వడ్డీ చెల్లింపుకు నమూనా చిట్టాపద్దులు

Chapter - 13

1. డిబెంచర్ల మీద వడ్డీ చెల్లించాల్సినపుడు Dr xxxxx

   To ఆదాయపు పన్ను ఖాతా (ఆదాయం పన్నుతో) xxxxx

   To డిబెంచరు దారుల ఖాతా (నికర మొత్తంలో) xxxxx

2. వడ్డీని చెల్లించినపుడు

   డిబెంచరుదారుల ఖాతా Dr xxxxx

   To బ్యాంకు ఖాతా xxxxx

ఉదా : దేవేంద్ర కంపెనీ లిమిటెడ్ వారు 1.1.2001న రూ. 1,000/-ల, 1,000, 7% డిబెంచర్లను జారీ చేసింది. అమ్మకపుధరను 94%గా నిర్ణయించి రూ. 50% ధరఖాస్తు మీద రూ. 500% కేటాయింపు మీద మరియు మిగిలిన మొత్తము 1.5.2001న చెల్లించవలసినదిగా కోరినది. డిబెంచర్ల మీద ప్రతి 6 నెలలకు కంపెనీ వడ్డీ చెల్లించుతుంది. ప్రతి సంవత్సరము జూన్ 30న మరియు డిసెంబరు 31న వడ్డీ చెల్లింపు జరుగుతుంది. రూ. 20,000 వడ్డీని జూన్ 30న చెల్లించారు. జారీ చేసిన డిబెంచర్లన్నీ చందా అయి సొమ్ము వసూలు అయింది. పద్దులు వ్రాయుము.

జవాబు

**1.1.2001**

| | | | |
|---|---|---|---|
| బ్యాంకు ఖాతా | Dr | 50,000 | |
| To డిబెంచరు ధరఖాస్తు ఖాతా | | | 50,000 |
| (రూ. 50% చొప్పున 1,000 డిబెంచర్ల ధరఖాస్తు సొమ్ము వచ్చినందున) | | | |
| డిబెంచరు ధరఖాస్తు ఖాతా | Dr | 50,000 | |
| To డిబెంచరు ఖాతా | | | 50,000 |
| (డిబెంచరు ధరఖాస్తు ఖాతాకు డిబెంచర్ల ఖాతాకు మళ్ళించినందున) | | | |
| డిబెంచర్ల కేటాయింపు ఖాతా (1,000×500) | Dr | 5,00,000 | |
| డిబెంచర్ల జారీపై డిస్కౌంటు ఖాతా (1,000×60) | Dr | 60,000 | |
| To డిబెంచర్ల ఖాతా | | | 5,60,000 |
| (1,000 డిబెంచర్లపై డిబెంచరు 1కి రూ. 500 ప్రకారము కేటాయింపు సొమ్ముకోరి డిసెంబరు 1కి రూ.60 డిస్కౌంటు అనుమతించినందున) | | | |
| బ్యాంకు ఖాతా | Dr | 5,00,000 | |
| To డిబెంచర్ల కేటాయింపు ఖాతా | | | 5,00,000 |
| (డిబెంచర్ల కేటాయింపు సొమ్ము వచ్చినందున) | | | |

**2001 మే 5**

| | | | |
|---|---|---|---|
| డిబెంచరు ప్రథమ, తుది పిలుపు ఖాతా | Dr | 3,90,000 | |
| To డిబెంచర్ల ఖాతా | | | 3,90,000 |
| (డిబెంచరు 1కి రూ. 390 చొప్పున 1,000 డిబెంచర్లపై తుది పిలుపు కోరినందుకు) | | | |
| బ్యాంకు ఖాతా | Dr | 3,90,000 | |
| To డిబెంచరు ప్రథమ మరియు తుది పిలుపు ఖాతా | | | 3,90,000 |
| (పిలుపు సొమ్ము వసూలు అయినందున) | | | |

**2001 జూన్ 30**

| | | | |
|---|---|---|---|
| డిబెంచర్లపై వడ్డీ ఖాతా | Dr | 20,000 | |
| To బ్యాంకు ఖాతా | | | 20,000 |
| (రూ. 20,000/- వడ్డీని డిబెంచరు దారులకు చెల్లించినందున | | | |

## 13.7 నగదు చెల్లింపు లేకుండా డిబెంచర్ల జారీ

కొన్ని సందర్భములలో కంపెనీలు ఆస్తుల అమ్మకందార్లకు కొనుగోలు ప్రతిఫలముగా నగదుకు బదులుగా డిబెంచర్లను జారీ చేయడం జరుగుతుంటుంది. దీనినే నగదు చెల్లింపు లేకుండా డిబెంచర్ల జారీ అనవచ్చును. ఈ సందర్భములో క్రింది చిట్టాపద్దులు వ్రాయాలి.

### నమూనా చిట్టా పద్దులు

1. ఆస్తులను కొనుగోలు చేసినపుడు

| | | | |
|---|---|---|---|
| వివిధ ఆస్తుల ఖాతా | Dr | xxxxx | |
| To అమ్మకందారు ఖాతా | | | xxxxx |

2. ఆస్తుల కొనుగోలుకు ప్రతిఫలంగా డిబెంచర్ల జారీ

| | | | |
|---|---|---|---|
| అమ్మకందారు ఖాతా | Dr | xxxxx | |
| To డిబెంచర్ల ఖాతా | | | xxxxx |

ఉదా : ఒక కంపెనీలో జరిగిన క్రింది వ్యవహారములకు చిట్టాపద్దులు వ్రాయుము.

(ఎ) రూ. 7,00,000 ఆస్తులను కొని, వాటితోపాటు రూ. 60,000 అప్పులను కూడా తీసుకున్నది రూ. 6,60,000 కొనుగోలు ప్రతిఫలంగా నిర్ణయించినది. అమ్మకందారుకు ఒక్కొక్కటి రూ.100 గల డిబెంచర్లను 10% ప్రీమియంతో జారీ చేయుటకు అంగీకరించింది.

(బి) రూ. 3,60,000 ఆస్తులను కొని వాటితో పాటు రూ. 35,000 అప్పులను కూడా తీసుకున్నది. రూ.3,34,950లు కొనుగోలు ప్రతి ఫలంగా ఒక్కొక్కటి రూ.100 గల డిబెంచర్లను 10% ప్రీమియం చొప్పున జారీ చేయడానికి, నగదు రూ.65 లు చెల్లించడానికి అంగీకరించినది.

(సి)రూ. 30,000ల అప్పులతో పాటు రూ. 3,80,000ల ఆస్తులను రూ. 3,33,000ల విలువకు కొనుగోలు చేసింది. 10% డిస్కౌంటుకు డిబెంచర్లను పూర్తి కొనుగోలు ప్రతిఫలంగా జారీ చేసింది.

**జవాబు**

## చిట్టావద్దులు

| | | | |
|---|---|---|---|
| (ఎ)వివిధ ఆస్తుల ఖాతా | Dr | 7,00,000 | |
| గుడ్‌విల్ ఖాతా (అధిక కొనుగోలు ధర) | Dr | 20,000 | |
| To అప్పుల ఖాతా | | | 60,000 |
| To అమ్మకందారు ఖాతా | | | 6,60,000 |
| (ఆస్తులను, అప్పులను తీసుకున్నందున) | | | |
| అమ్మకం దారు ఖాతా | Dr | 6,60,000 | |
| To డిబెంచర్ల ఖాతా | | | 6,00,000 |
| To డిబెంచర్ల జారీ మీద ప్రీమియం ఖాతా | | | 60,000 |
| (కొనుగోలు ప్రతిఫలమును డిబెంచర్లకు 10% ప్రీమియంతో జారీ చేసి చెల్లించినందున) | | | |
| (బి) | వివిధ ఆస్తుల ఖాతా | Dr | 3,60,000 |
| గుడ్‌విల్ ఖాతా | Dr | 10,015 | |
| To అమ్మకందారు ఖాతా | | | 3,34,950 |
| To వివిధ అప్పుల ఖాతా | | | 35,000 |
| (ఆస్తులను, అప్పులను తీసుకున్నందున) | | | |
| అమ్మకందారు ఖాతా | Dr | 3,35,015 | |
| To డిబెంచర్ల ఖాతా | | | 3,04,500 |
| To డిబెంచర్ల జారీమీద ప్రీమియం ఖాతా | | | 30,450 |
| To నగదు ఖాతా | | | 65 |
| (కొనుగోలు ప్రతిఫలాన్ని 10% ప్రీమియంతో డిబెంచర్ల జారీ ద్వారా మరియు నగదు రూపంలో చెల్లించినందున) | | | |
| (సి)వివిధ ఆస్తుల ఖాతా | Dr | 3,80,000 | |
| To వివిధ అప్పుల ఖాతా | | | 30,000 |
| To అమ్మకందారుల ఖాతా | | | 3,33,000 |

| | | | |
|---|---|---|---|
| To మూలధన రిజర్వు ఖాతా (ఆస్తుల కొనుగోలులో | | | |
| సంక్రమించిన లాభం) | | | 17,000 |
| ఆస్తులను, అప్పులను తీసుకున్నందున | | | |
| అమ్మకందారు ఖాతా | Dr | 3,33,000 | |
| డిబెంచర్ల జారీపై డిస్కౌంటు ఖాతా | Dr | 37,000 | |
| To డిబెంచర్ల ఖాతా | | | 3,70,000 |
| (డిబెంచర్లను 10% డిస్కౌంటుతో జారీ చేసినందున) | | | |

## 13.8 డిబెంచర్లను వాటాలలోకి మార్చడము (Conversion of Debentures into Shares)

కంపెనీ డిబెంచర్లను జారీ చేయునపుడు వాటిని నిర్ణీత కాలములోగా వాటాలలోనికి మార్చుకునే స్వేచ్ఛను డిబెంచరు దారులకు యిస్తుంది. మార్చుకోవడానికి వీలైన డిబెంచర్లను జారీ చేయాలంటే వాటాదారుల సమ్మతి అవసరము. పరిచయ పత్రములో ఈ మార్పుకు సంబంధించిన షరతులు పేర్కొనబడి ఉండవలయును. గడువు దాటిన తరువాత డిబెంచర్లను వాటాలుగా మార్చడం ద్వారా విమోచనము చేయడాన్ని "డిబెంచర్లును వాటాలుగా మార్చడం" అంటారు. డిబెంచర్లు వాటాలుగా మార్చే సందర్భములో వాటాలను సమమూల్యానికి గాని, ప్రీమియంకుగాని లేదా డిస్కౌంటుకుగాని జారీ చేయవచ్చును.

### నమూనా చిట్టా పద్దులు

1. వాటాలను సమమూల్యానికి జారీచేస్తూ డిబెంచర్లును వాటాలలోనికి మార్పు చేయుటకు

| | | | |
|---|---|---|---|
| డిబెంచర్ల ఖాతా | Dr | xxxxx | |
| To వాటా మూలధనం ఖాతా | | | xxxxx |

2. వాటాలకు ప్రీమియంను జారీ చేస్తూ డిబెంచర్లను వాటాలలోనికి మార్పు చేయుటకు

| | | | |
|---|---|---|---|
| డిబెంచర్ల ఖాతా | Dr | xxxxx | |
| To వాటా మూలధనం ఖాతా | | | xxxxx |
| To వాటా జారీపై ప్రీమియం ఖాతా | | | xxxxx |

3. వాటాలను డిస్కౌంటుకు జారీ చేస్తూ డిబెంచర్లను వాటాలలోనికి మార్పు చేయుటకు

| | | | |
|---|---|---|---|
| డిబెంచర్ల ఖాతా | Dr | xxxxx | |
| వాటాల జారీపై డిస్కౌంట్ ఖాతా | Dr | xxxxx | |
| To వాటా మూలధనం ఖాతా | | | xxxxx |

4. వాటాలను సమమూలోనికి జారీచేస్తూ, ప్రీమియంతో విమోచనము చేయవలసిన డిబెంచర్లను వాటాలలోనికి మార్పు చేయుటకు

| | | | |
|---|---|---|---|
| డిబెంచర్ల ఖాతా | Dr | xxxxx | |
| డిబెంచర్ల విమోచనపై ప్రీమియం ఖాతా | Dr | xxxxx | |
| To వాటా మూల ధనం ఖాతా | | | xxxxx |

5. వాటాలను ప్రీమియంకు జారీ చేస్తూ ప్రీమియంతో విమోచనము చేయాల్సిన డిబెంచర్లను వాటాలలోనికి మార్పు చేయుటకు

| | | | |
|---|---|---|---|
| డిబెంచర్ల ఖాతా | Dr | xxxxx | |
| డిబెంచర్ల విమోచనంపై ప్రీమియం ఖాతా | Dr | xxxxx | |
| To వాటా మూల ధనం ఖాతా | | | xxxxx |
| To వాటాల జారీపై ప్రీమియం ఖాతా | | | xxxxx |

6. వాటాలను డిస్కౌంటుకు జారీ చేస్తూ, ప్రీమియంతో విమోచనము చేయాల్సిన డిబెంచర్లను వాటాలలోనికి మార్పు చేయుటకు

| | | | |
|---|---|---|---|
| డిబెంచర్ల ఖాతా | Dr | xxxxx | |
| డిబెంచర్ల విమోచనపై ప్రీమియం ఖాతా | Dr | xxxxx | |
| డిబెంచర్ల జారీపై డిస్కౌంటు ఖాతా | Dr | xxxxx | |
| To వాటా మూలధనం ఖాతా | | | xxxxx |

ఉదా : డింపుల్ కంపెనీ లిమిటెడ్ 4,000, 5% ఒక్కొక్కటి రూ.100 విలువగల డిబెంచర్లను 5% ప్రీమియంకు జారీ చేస్తూ వాటిని ఒక సంవత్సరములోగా ఒక్కొక్కటి 8% ఆధిక్యపు వాటా రూ.100 అది రూ.105ల ఆధిక్యపు వాటాలుగా మార్పు చేసుకునే హక్కు యిచ్చినది. 210 డిబెంచర్లను డిబెంచరుదారులు వాటి మార్పిడికై వారి హక్కును వినియోగించుకున్నారు. చిట్టా పద్దులు వ్రాయండి.

**జవాబు :**

| | | | |
|---|---|---|---|
| 1. బ్యాంకు ఖాతా | Dr | 4,20,000 | |
| To 5% డిబెంచర్ల ఖాతా | | | 4,00,000 |
| To డిబెంచర్ల ప్రీమియం ఖాతా | | | 20,000 |
| (4,000 డిబెంచర్లను ఒక్కొక్కటి రూ.100 వాటిని 5% ప్రీమియంతో జారీ చేసినందున) | | | |
| 2. 5% డిబెంచర్ల ఖాతా | Dr | 21,000 | |
| To 8% ఆధిక్యపు వాటా మూల ధనం ఖాతా | | | 20,000 |
| To ఆధిక్యపు వాటా ప్రీమియం ఖాతా | | | 1,000 |
| (రూ.100ల, 210 డిబెంచర్లను ఒక్కొక్కటి రూ.100 విలువగల 200 ఆధిక్యపు వాటాలను 5% ప్రీమియంతో ఆధిక్యపు వాటాలుగా మార్చినందున) | | | |

## 13.9 ప్రశ్నలు

Chapter - 13

1. డిబెంచర్లు అనగా నేమి? వాటిలోని రకాలను తెలుపండి?

2. డిబెంచర్ల జారీకి సంబంధించిన నమూనా చిట్టా పద్దులను వ్రాయుము.

3. విమోచనీయ డిబెంచర్లు అనగా నేమి?

## 13.10 అభ్యాసములు

1. స్వామి లిమిటెడ్ ఒక్కొక్కటి రూ.100/-ల 1,000, 6% డిబెంచర్లను జారీ చేసినది. ధరఖాస్తు మీద రూ. 20లు కేటాయింపు మీద రూ. 30లు, మిగతా మొత్తాన్ని రెండు సమాన వాయిదాలలో చెల్లించవలయును. అన్ని డిబెంచర్లను ధరఖాస్తులు వచ్చినాయి. సొమ్మంతా వసూలు అయినది. చిట్టాపద్దులు వ్రాయుము.

2. ఒక లిమిటెడ్ కంపెనీ రూ. 30,00,000/-, 12% డిబెంచర్లను ఒక్కొక్కటి రూ. 1,000 చొప్పున జారీ చేసినది. ధరఖాస్తు పై 20% కేటాయింపుపై 20% మొదటి పిలుపు పై 30% మిగిలినది తుది పిలుపు పై చెల్లించాలి. 400 డిబెంచర్లపై కేటాయింపుసొమ్ము, 600 డిబెంచర్లపై పిలుపుల సొమ్ము మినహా అన్ని డిబెంచర్లపై సొమ్ము వసూలు అయింది. పై వ్యవహారాలకు చిట్టా పద్దులు వ్రాయండి.

3. ఒక కంపెనీ రూ. 2,00,000ల 6% డిబెంచర్లను 5% ప్రీమియంతో 5 సంవత్సరాల తరువాత చెల్లించేటట్లు ముద్రిత మూల్యమునకు జారీ చేసింది. అవసరమైన చిట్టాపద్దులు వ్రాయుము.

4. ఒక కంపెనీ రూ. 3,00,000ల 8% డిబెంచర్లను 6% ప్రీమియంతో 10 సంవత్సరాల తరువాత చెల్లించునట్లు 5% డిస్కౌంటుతో జారీ చేసింది. జారీ మరియు విమోచనమునకు అవసరమైన పద్దులు వ్రాయుము.

5. ఒక్కొక్కటి రూ. 1,000 విలువ గల 500 డిబెంచర్లను × లిమిటెడ్ జారీ చేసినది. క్రింది సందర్భములలో జారీ మరియు విమోచనముకు సంబంధించిన చిట్టాపద్దులు వ్రాయుము.

   A డిబెంచరును రూ. 950కి జారీ చేసి రూ. 1,000 తిరిగి చెల్లించేట్లతే .

   B డిబెంచరును రూ. 950 కి జారీ చేసి రూ. 1,050 తిరిగి చెల్లించేట్లతే.

   C డిబెంచరును రూ. 1,000కి జారీ చేసి రూ. 1,050 తిరిగి చెల్లించేట్లతే.

   D డిబెంచరును రూ. 1,050కి జారీ చేసి రూ. 1,000 తిరిగి చెల్లించేట్లతే.

   జారీపై పూర్తి మొత్తం వసూలు అయిందని భావింపుము.

*Chapter - 14*

# పాఠం: 14

## కంపెనీ ముగింపు లెక్కలు

**లక్ష్యం :**

ఈ పాఠం చదువుట వలన జాయింట్ స్టాక్ కంపెనీల్లో తయారు చేయవలసిన లాభనష్టాల ఖాతా, ఆస్థి అప్పుల పట్టీ ఎలా ఉండాలో అందులోని సర్దుబాట్లు ఎలా ఉండాలో విశదంగా తెలిసికొన గలుగుతారు.

**14.1** **పరిచయము**

**14.2** **కంపెనీ లాభనష్టాల ఖాతా**

**14.3** **కంపెనీ లాభనష్టాల వినియోగిత ఖాతా**

**14.4** **కంపెనీ ఆస్తి అప్పుల పట్టీ**

**14.5** **ముఖ్యమైన అంశాలు మరియు సర్దుబాట్లు వివరణ**

**14.6** **లాభనష్టాల ఖాతాలోని నిల్వ**

**14.7** **ప్రశ్నలు**

**14.8** **అభ్యాసాలు**

*Chapter - 14*

## కంపెనీ ముగింపు లెక్కలు (Company Final Accounts)

### 14.1. పరిచయం

ముగింపు లెక్కలను తప్పనిసరిగా తయారు చేయాలనే శాసనాత్మక నిబంధన సొంత వ్యాపారము లేదా భాగస్వామ్య సంస్థల విషయములో లేదు. కాని ఒక నిర్ణీత కాలానికి అంటే సంవత్సరానికి ముగింపు ఖాతాలను తయారు చేస్తాయి. అయితే జాయింటుస్టాకు కంపెనీల విషయానికి వస్తే అవి తప్పని సరిగా శాసనాత్మక నిబంధనల మేరకు ముగింపు లెక్కలను తయారు చేయాలి. ప్రతి లిమిటెడ్ కంపెనీ 1956 కంపెనీల చట్టము సెక్షన్ 211 షెడ్యూల్ 6కు అనుగుణంగా ముగింపు లెక్కలను తయారు చెయ్యవలె.

లాభనష్టాల ఖాతా కంపెనీకి సంబంధించిన లాభం లేదా నష్టమును చూపుతుంది. అదే విధంగా ఆస్తి అప్పుల పట్టి కంపెనీ యధార్ధ న్యాయస్థితిని ప్రతిబింపచేయ్యాలి. ప్రతి లిమిటెడ్ కంపెనీ కంపెనీల చట్టము 1956, పార్టు 2, షెడ్యూలు 6లో నిర్దేశించిన విధంగా సంవత్సరానికి లాభనష్టాల ఖాతా తయారు చేయాలి. అలాగే పార్టు - 1, షెడ్యూలు 6లో నిర్ధేశించిన విధంగా నిర్ణీత నమూనాలో ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయాలి.

### 14.2 లాభనష్టాల ఖాతా (Profit and Loss Account)

కంపెనీ ముగింపు లెక్కలలో ప్రధానంగా కన్పించేవి వర్తకపు ఖాతా, లాభనష్టాల ఖాతా, లాభనష్టాల వినియోగిత ఖాతా మరియు ఆస్తి అప్పుల పట్టి. అయితే వర్తకపు ఖాతా లాభనష్టాల ఖాతా, లాభనష్టాల వినియోగిత ఖాతా అని వేర్వేరుగా తయారుచేయనవసరం లేదు. మూడింటిని విడివిడిగా చూపించడము కంపెనీల చట్టానికి వ్యతిరేకము కాదు. అయితే సౌలభ్యం దృష్ట్యా వేరువేరుగా చూపించడము అనుకూలంగా ఉంటుంది. లాభనష్టాల ఖాతాలోని వివరములు నిర్దిష్టమైన వరుస క్రమంలో ఉండాలని చట్టం ఎలాంటి ఆంక్షలు విధించలేదు. అయితే లాభనష్టాల ఖాతాలో మూడవ భాగాన్ని లాభనష్టాల వినియోగిత ఖాతా పేరుతో విడిగా చూపడము పరిపాటి అయింది.

**కంపెనీ తేదీలో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు లాభనష్టాల ఖాతా**

**Dr** **Cr**

| వివరాలు | | మొత్తం | వివరాలు | | మొత్తం |
|---|---|---|---|---|---|
| To ప్రారంభ సరుకు | | ××××× | By అమ్మకాలు | ××××× | |
| To కొనుగోళ్ళు | ××××× | | తీ ॥ అమ్మకాల వాపసు | ××××× | ××××× |
| తీ ॥ కొనుగోలు వాపసులు | ××××× | ××××× | By ముగింపు సరుకు | | ××××× |
| To కొనుగోలు రవాణా | | ××××× | | | |
| To వేతనాలు | | ××××× | | | |
| To ఉత్పత్తి వ్యయాలు | | ××××× | | | |
| To స్థూల లాభము (తేల్చిననిల్వ) | | ××××× | | | |
| | | ××××× | | | ××××× |

| | | | |
|---|---|---|---|
| To జీతాలు | xxxxx | By స్థూల లాభము | xxxxx |
| To అద్దెలు | xxxxx | By ఆదాయాలు | xxxxx |
| To న్యాయాత్మక వ్యయాలు | xxxxx | By అద్దెలు | xxxxx |
| To ఆడిట్ ఖర్చులు | xxxxx | By కమీషన్లు | xxxxx |
| To అమ్మకపు ఖర్చులు | xxxxx | | |
| To అడ్వర్టైజ్‌మెంటు | xxxxx | | |
| To కమీషన్లు | xxxxx | | |
| To రాని బాకీలు | xxxxx | | |
| To మరమ్మతులు | xxxxx | | |
| To నిర్వాహణ వ్యయాలు | xxxxx | | |
| To తరుగుదల | xxxxx | | |
| To వడ్డీలు | xxxxx | | |
| To పన్నులు | xxxxx | | |
| To పెనాల్టీలు | xxxxx | | |
| To ఇతర వ్యయాలు | xxxxx | | |
| To నికర లాభము | xxxxx | | |
| | xxxxx | | xxxxx |

### 14.3 లాభనష్టాల వినియోగిత ఖాతా (Profit and Loss Appropriation Account)

ప్రతి కంపెనీ ఆర్జించిన లాభమును చట్టనియమ నిబంధనలకు అనుగుణంగా ఉపయోగించవలయును. లాభాన్ని ఏవిధంగా వినియోగించినది తెలుసుకోవడానికి లాభనష్టాల వినియోగిత ఖాతాను తయారు చెయ్యాలి. లాభనష్టాల ఖాతాలో నికర లాభాన్ని లాభనష్టాల వినియోగిత ఖాతాను మళ్ళించి దానిని ఏవిధంగా వినియెగించడం జరుగుతోంది. ఏఏ నిధులను ఎంత మొత్తము మళ్ళించుచున్నది. ఏఏ నిధుల నుండి ఎంత మొత్తము నుండి ఉపసంహరించుచున్నది. వాటాదారులకు ఎంత మొత్తమును డివిడెండుగా చెల్లించుచున్నది. తెలియజేయునది లాభనష్టాల వినియోగిత ఖాతా.

### 14.4 ఆస్తి అప్పుల పట్టీ (Balance Sheet)

కంపెనీల చట్టము సెక్షన్ 210 ప్రకారము ప్రతి వార్షిక సమావేశములో డైరెక్టర్ల బోర్డు సంవత్సరాంతానికి చెందిన ఆస్తి అప్పుల పట్టీని సమర్పించాలి. సెక్షన్ 211 (1) ప్రకారం కంపెనీ ఆస్తి అప్పుల పట్టీని కంపెనీల చట్టం 6వ షెడ్యూలులోని 1వ భాగములో యివ్వబడిన నమూనా ప్రకారము తయారు చేయాలి. ఆస్తి అప్పుల పట్టీని నిర్దేశించడంలో ఉద్దశ్యం ఏమిటి అంటే ఆస్తి అప్పుల పట్టీలో

కంపెనీ వ్యవహారాలు సమంజసంగాను, వాస్తవంగాను, వాస్తవస్థితి కంటే మంచి స్థితిలో ఉన్నట్లుగా చూపడానికి, లేదా రహస్య నిధులను అంటే వాస్తవిక స్థితి కంటె శిడ్డస్థితిలో ఉన్నట్లు చూపడానికి తావుండకుండా చేయడము.

ఆస్తులు అప్పులు కంపెనీల చట్టము పార్టు 1, షెడ్యూలు 6లో నిర్దేశించిన ప్రొపార్మాలో వుండాలి.

**లాభనష్టాల వినియోగిత ఖాతా**

| Dr | | | Cr |
|---|---|---|---|
| To డివిడెంటు ఈక్విలైజేషన్ నిధి (సర్దుబాటులో ఇచ్చినది) | xxxxx | By తెచ్చిన నిల్వ (గత సంవత్సరం లాభము) | xxxxx |
| To డిబెంచర్ల విమోచన నిధి | xxxxx | By నికర లాభము ప్రస్తుత సంవత్సరం లాభము | xxxxx |
| To సాదారణ రిజర్వు (సర్దుబాటులో ఇచ్చినది) | xxxxx | By రద్దు పరచిన రిజర్వులు | xxxxx |
| To మూలధన రిజర్వు (సర్దుబాటులో ఇచ్చినది) | xxxxx | By ఆదాయపు పన్ను ఏర్పాటు (అంకణాలో యిచ్చిన గత సంవత్సరం తాలూకు) | xxxxx |
| To డివిడెంట్లు (చల్లించినవి మరియు చెల్లించవలసినవి) | xxxxx | | |
| To మధ్యకాలక డివిడెంటు (అంకణాలో యిచ్చినది) | xxxxx | | |
| To వాటాదారులకు బోనస్ (లాభాలు నుండి బోనస్ వాటాలను జారీ చేస్తే) | xxxxx | | |
| To మిగులు (ఆస్తి అప్పుల పట్టిని మళ్ళింపు) | xxxxx | | |
| | xxxxx | | xxxxx |

**కంపెనీ .......... తేదినాటి ఆస్తి అప్పుల పట్టి**

| అప్పులు | మొత్తం | ఆస్తులు | మొత్తం |
|---|---|---|---|
| వాటా మూలధనం | | స్థిరాస్తులు | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఎ) అధికృత మూలధనం | | xxxxx | ఎ) గుడ్‌విల్ | | xxxxx |
| బి) జారీ చేసిన మూలధనం | | xxxxx | బి) భూములు | | xxxxx |
| సి) చందా మూలధనం | | xxxxx | సి) భవనాలు | | xxxxx |
| డి) పిలిచిన మూలధనం | | xxxxx | డి) కౌలుదారి ఆస్తి | | xxxxx |
| ఇ) చెల్లించిన మూలధనం | xxxxx | xxxxx | ఇ) ప్లాంటు యంత్రాలు | | xxxxx |
| తీ॥ పిలుపు బకాయిలు | xxxxx | | ఎఫ్) ఫర్నిచర్, బిగింపులు | | xxxxx |
| కూ ॥ జప్తు చేసినవాటాలు | xxxxx | xxxxx | జి) పేడెంట్లు, ట్రేడ్ మార్క్కులు | | xxxxx |
| **రిజర్వులు, మిగుళ్ళు** | | | హెచ్) పశుగణాలు | | xxxxx |
| ఎ) మూలధన రిజర్వు | | xxxxx | ఐ) వాహనాలు | | xxxxxx |
| బి) మూలధన విమోచన రిజర్వు | | xxxxx | **పెట్టుబడులు** | | |
| సి) వాటా ప్రీమియం ఖాతా | | xxxxx | ఎ) ప్రభుత్వ సెక్యూరిటీలు | | xxxxx |
| డి) ఇతర రిజర్వులు | xxxxx | | బి) వాటాలు, డిబెంచర్లు | | xxxxx |
| తీ॥లాభనష్టాల ఖాతా | | | సి) స్థిరాస్తులలో పెట్టుబడులు | | xxxxx |
| డెబిట్ నిల్వ | xxxxx | xxxxx | డి) భాగస్వామ్య సంస్థలలో పెట్టుబడులు | | xxxxx |
| ఇ) లాభనష్టాల వినియోగిత ఖాతా | | xxxxx | **ప్రస్తుత ఆస్తులు, ఋణాలు అడ్వాన్సులు** | | |
| ఎఫ్) నిక్షేప నిధినిల్వ | xxxxx | | **ఎ ప్రస్తుత ఆస్తులు** | | |
| **హామీగల ఋణాలు** | | | 1. పెట్టుబడులపై సంచిత వడ్డీ | | xxxxx |
| ఎ) డిబెంచర్లు | xxxxx | | 2.స్టోర్స్ | | xxxxx |
| కూ॥ చెల్లించాల్సిన వడ్డీ | xxxxx | xxxxx | 3. విడిపరికరాలు | | xxxxx |
| బి) బ్యాంకుల నుండి అప్పులు | | xxxxx | 4. సరుకు నిల్వ | | xxxxx |
| సి) అనుబంధ సంస్థల నుండి ఋణాలు | | xxxxx | 5. జరుగుతున్న పని | | xxxxx |
| డి) ఇతర ఋణాలు, అడ్వాన్సులు | | xxxxx | 6. ఋణగ్రస్తులు | xxxxx | |
| **హామీ లేని ఋణాలు** | | | తీ॥ రాని బాకీల నిధి | xxxxx | xxxxx |
| ఎ) ఫిక్స్‌డ్ డిపాజిట్లు | | xxxxx | 7. చేతిలో నగదు | | xxxxx |
| బి) స్వల్ప కాలిక ఋణాలు | | xxxxx | 8. బ్యాంకులో నగదు | | xxxxx |
| సి) ఇతర ఋణాలు, అడ్వాన్సులు | | xxxxx | **బి ఋణాలు, అడ్వాన్సులు** | | |
| **ప్రస్తుత అప్పులు ఏర్పాట్లు** | | | 1. సబ్సిడయరీలకు అడ్వాన్సులు | | xxxxx |
| ఎ) చెల్లింపు హుండీలు | | xxxxx | 2. వసూలు హుండీలు | | xxxxx |

| | | | |
|---|---|---|---|
| బి) ఋణదాతలు | xxxxx | 3. ముందు చెల్లించిన వ్యయాలు | xxxxx |
| సి) ముందు వచ్చిన ఆదాయం | xxxxx | **చిల్లర వ్యయాలు** | |
| డి) క్లైమ్ చేయని డివిడెండు | xxxxx | ఎ) ప్రాథమిక ఖర్చులు | xxxxx |
| ఇ) ఇతర అప్పులు | xxxxx | బి) వాటాలు, డిబెంచర్ల జారీపై డిస్కౌంటు | xxxxx |
| ఎఫ్) అప్పులపై సంచిత వడ్డీ | xxxxx | సి) చందా పూచీ కమీషన్ | xxxxx |
| **ఏర్పాట్లు** | | డి) నిర్మాణ సమయంలో మూలధనం | |
| ఎ) పన్నులకు ఏర్పాటు | xxxxx | నుండి చెల్లించిన వడ్డీ | xxxxx |
| బి) ప్రతిపాదిత డివిడెండ్లు | xxxxx | ఇ) సర్దుబాటు చేయని అభివృద్ధి వ్యయము | xxxxx |
| సి) కంటిజిన్సీ ఏర్పాట్లు | xxxxx | **లాభనష్టాల ఖాతా** | |
| డి) ప్రావిడెంటు మరియు పెన్షన్ | | సాదారణ రిజర్వులో సర్దుబాటు చేయగా | xxxxx |
| కోసం ఏర్పాట్లు | xxxxx | మిగిలిన నష్టము. | xxxxx |
| | xxxxx | | xxxxx |

కంపెనీ వ్యవహారాల విభాగము కంపెనీలు తమ ఆస్తి అప్పుల పట్టీని సమతల రూపంలో గాని, ఊర్ధ్వ రూపంలోగాని సమర్పించవచ్చునని వివరణ యిచ్చింది. ఊర్ధ్వ రూపంలో ఆస్తి అప్పుల పట్టీ తయారీని అనుసరించి లెక్కలు తయారు చేయడమైనదిగా గమనించవలెను.

### 14.5 ముఖ్యమైన అంశాలు మరియు సర్దుబాట్లు వివరణ

**Q®Ç Θ=` Ȼ¡ ê J ꟻ+ ° (Previous Years)**

కంపెనీల చట్ట ప్రకారము ఆస్తి అప్పుల పట్టీ తయారీలో ప్రస్తుత సంవత్సరపు అంకెల ప్రక్కనే గత సంవత్సరపు అంకెలను కూడా చూపాల్సి ఉంటుంది. అయితే లెక్కలకు సంబంధించినంత వరకు గత సంవత్సరపు అంకెలు యివ్వడం జరగదు కాబట్టి వాటిని ప్రత్యేక వరుసలో చూపాల్సిన అవసరము లేదు.

**వాటాలు, డిబెంచర్ల జారీకి చేసిన ఖర్చులు (Cost of Issue of Shares and Debentures)**

వాటాల జారీకి అయిన వ్యయాలను మూలధనీకరణ చేసి చూపాలి. మూల ధనీకరణ చేసిన ఈ వ్యయాలను చిల్లర వ్యయాల శీర్షిక క్రింద వాటిని రద్దు చేసే వరకు చూపాలి. ప్రతి సంవత్సరము కొంత మొత్తాన్ని లాభనష్టాల ఖాతాను డెబిట్ చేసి రద్దు చెయ్యాలి. మిగిలిన మొత్తాన్ని ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు " చిల్లరవ్యయాల" శీర్షికలో చూపవలెను.

**ప్రారంభ ఖర్చులు (Preliminary Expenses)**

కంపెనీ ప్రారంభించడానికి, నమోదు చేయడానికి వ్యయపరచిన మొత్తాలను ప్రారంభఖర్చులు అంటారు. వీటిని ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "ప్రారంభఖర్చుల ఖాతా"ను డెబిట్ చేయాలి. వీటిని మూలధనీకరణ చేసి రద్దు చేసే వరకు ఆస్తి అప్పుల పట్టీలో చూపాలి. ప్రారంభ ఖర్చులను కొన్ని నిర్ణీత సంవత్సరాలలో రద్దు చేయాలి.

**డిబెంచర్లపై చెల్లించవలసిన వడ్డీ (Out Standing interest on debentures)**

ప్రతి సంవత్సరము డిబెంచర్లపై వడ్డీని లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేయాలి. డిబెంచర్ల ప్రక్కన యిచ్చిన శాతం ఆధారంగా దీనిని లెక్కించాలి. అంకణాలో వడ్డీ చెల్లించినట్లు లేకపోతే అందుకు ఏర్పాటు చేయాలి. సంవత్సరకాలానికి వడ్డీ చెల్లించాలి. అంకణాలో అర్థసంవత్సరానికి చెల్లించినట్లు ఉంటే మిగిలిన అర్ధ సంవత్సరానికి లెక్కకట్టి చెల్లించాల్సిన వడ్డీగా చూపాలి. సర్దుబాట్లలో వడ్డీని లెక్క కట్టమని చెప్పకపోయినా వడ్డీని లెక్కించాలి.

**డిబెంచర్ల జారీ వ్యయము, డిస్కౌంట్లు**

డిబెంచర్ల జారీపై డిస్కౌంటు, కమీషన్ తదితర వ్యయాలు ఇందులో చేరి ఉంటాయి. దీనిని ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు చిల్లరవ్యయాలు అనే శీర్షిక క్రింద చూపించవలయును. ఈ వ్యయాన్ని తక్కువ కాలంలో రద్దు చేయాలి అయితే ఎట్టి పరిస్థితులలో డిబెంచర్ల జీవిత కాలాన్ని మించి పుస్తకాలలో ఉండనీయరాదు. రద్దు పరచిన మొత్తాన్ని లాభనష్టాల ఖాతాను డెబిట్ చేయాలి. మిగిలిన పోయిన మొత్తాన్ని ఆస్తి అప్పుల పట్టీతో "చిల్లరవ్యయాలు" క్రింద చూపాలి.

**ఆగంతుక ఋణ బాధ్యతలు (Contingent Liabilities)**

కొన్ని ఋణాలు ప్రస్తుతము లేకపోయిన భవిష్యత్‌లో ఋణాలుగా రూపొందే అవకాశముంటుంది. అలాంటి ఋణాలను ఆగంతుక ఋణాలు అంటారు. అలాంటి వాటి కోసము తగిన ఏర్పాటు చేయడము చాలా అవసరము. ఉదాహరణకు డిస్కౌంటు చేసుకున్న హుండీలను స్వీకర్త అనాదరణ చేయవచ్చు, చేయకపోవచ్చు. ఆదరణ చేస్తే ఋణ బాధ్యత ఉండదు. అవాదరణ చేస్తే ఋణ బాధ్యత ఉంటుంది. ఇలాంటి ఆగంతుక ఋణాలను ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపు చూపాలి గాని ఎంత మాత్రము కూడరాదు.

లేదా ఆస్తి అప్పుల పట్టి క్రింది Foot Note గా చూపాలి.

**క్లెమ్ చేయని డివిడెండ్లు (Unclaimed devidends)**

ప్రకటించిన డివిడెండ్లలో వాటాదారులను చెల్లించాల్సిన డివిడెండ్లను క్లెమ్ చేయని డివిడెండ్లు అందురు. అంకణాలో యిచ్చిన వీటిని ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపున "ప్రస్తుత అప్పులు మరియు ఏర్పాట్లు" అనే అంశము క్రింద చూపాలి.

**ప్రతిపాదిత డివిడెండ్లు (Proposed Dividends)**

ప్రతి సంవత్సరము డైరెక్టర్ల బోర్డు వాటాదారులను వార్షిక సమావేశములో ఎంతశాతము డివిడెండుగా చెల్లించనున్నారో, ఆ మొత్తాన్ని ప్రతిపాదిస్తారు. దానిని ప్రతిపాదిత డివిడెండు అందురు. ప్రతిపాదిత డివిడెండును చెల్లించిన మూలధనము మీద లెక్కించాలి. దీనినే తుది డివిడెండుగా (Final Dividends) వ్యవహరిస్తారు.

**ఈ అంశమును సర్దుబాట్లలో యిచ్చినపుడు :-**

ఎ) ప్రతిపాదిత డివిడెండును లాభనష్టాల వినియోగిత ఖాతాలో డెబిట్ వైపు చూపాలి.

బి) అదే మొత్తాన్ని ఆస్తి అప్పుల పట్టితో అప్పుల వైపున "ప్రస్తుత అప్పులు మరియు ఏర్పాట్లు" అనే అంశము క్రింద చూపాలి.

**మధ్య కాలిక డివిడెండు (Interim Dividend)**

రెండు వార్షిక సమావేశముల మధ్య చెల్లించిన ప్రకటించిన డివిడెండుకు మధ్య కాలక డివిడెంటు అందురు. లాభములు పుష్కలంగా ఉన్నాయని భావించినపుడు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు మధ్య కాలిక డివిడెండును ప్రకటించుతారు. ఇది అంకణాలో డెబిట్ వైపున ఉంటుంది. దీనిని లాభనష్టాల వినియోగిత ఖాతాలో డెబిట్ వైపున చూపవలయును.

**పెట్టుబడులపై వడ్డీ (Intecest on Investinents)**

